आरोह ఆరోహ, పు. ఎక్కుట; చెట్టు మొదటనుండి కొనకెగఁబ్రాఁకెడి తీఁగ; నిడుపు; ఉత్తమస్త్రీ పిఱుఁదు; పొడవు.

आरोहक ఆరోహక, పు. ఎక్కెడువాఁడు.

आरोहण ఆరోహణ, న. ఎక్కుట; నిచ్చెన; మొలక.

आर्जक ఆర్జక, వి. సంపాదించేవాఁడు.

आर्जन ఆర్జన, న. సంపాదనము, గడన.

आर्जव ఆర్జవ, న. ఋజుభావము; చక్కన.

आर्त ఆర్త, వి. దుఃఖమునొందినది.

आर्तगल ఆర్తగల, వి. నల్లగోరంట.

आर्तव ఆర్తవ, న. స్త్రీఋతువు, పుష్పము. వి. ఋతుసంబంధమైనది.

आर्ति ఆర్తి, స్త్రీ. వ్యాధి; దుఃఖము; వింటికొప్పు.

आर्त्विज्य ఆర్త్విజ్య, న. ఋత్విజునిభావము.

आर्द्र ఆర్ద్ర, వి. తడిసినది.

आर्द्रक ఆర్ద్రక, న. శృంగబేరము, అల్లము.

आर्द्रा ఆర్ద్రా, స్త్రీ. ఒక నక్షత్రము.

आर्य ఆర్య, వి. పూజ్యుఁడు.

आर्यपुत्र ఆర్యపుత్ర, పు. (నాట్యపరిభాషయందు) పెనిమిటి.

आर्या ఆర్యా, స్త్రీ. పార్వతి; పూజ్యురాలగుస్త్రీ; పదునాలేండ్లప్రాయముగలయాఁడుది ; ఒకవిధమగు వృత్తము.

आर्यावर्त ఆర్యావర్త, పు. వింధ్యమునకును హిమవంతమునకును మధ్యదేశము.

आर्ष ఆర్ష, పు. ధర్మార్థము వరునివలన గోమిథునము పుచ్చుకొని కన్యక నిచ్చి యథాశాస్త్రముగాఁ జేయు వివాహము. వి. ఋషిసంబంధమైనది.

आर्षभ्य ఆర్షభ్య, వి. ముందు అఁబోతు కాఁదగిన కోడె.

आर्हत ఆర్హత, పు. ఒకానొకజైనుఁడు; జైనమతస్థుఁడు.

आल ఆల, న. హరిదలము.

आलम्बन ఆలమ్బన, న. అవలంబము, ఊఁత.

आलम्भ ఆలమ్భ, పు. చంపుట, వధము, కొల.

आलय ఆలయ, పు. ఇల్లు, గృహము.

आलवाल ఆలవాల, పు. చెట్టుపాది.

आलस्य ఆలస్య, న. సోమరితనము, జోగు. వి. సోమరి. పు. నీరుపంది.

आलान ఆలాన, న. ఏనుగును కట్టు కంబము.

आलाप ఆలాప, పు. నిందుమాట; రాగాలాపము.

आलावर्त ఆలావర్త, న. ఆలవట్టము.

आलि ఆలి, స్త్రీ. పంక్తి; చెలికత్తె.

आलिङ्गन ఆలిఙ్గన, న. కౌఁగిలి, ఉపగూహనము.

आलिङ्ग्य ఆలిఙ్గ్య, పు. గోపుచ్ఛము వంటి ఆకారముగల మృదంగము.

आली ఆలీ, స్త్రీ. చెలికత్తె; ఎఱ్ఱతేలు.

आलीढ ఆలీఢ, న. విలుకాని యుద్ధమప్పటి నిలుపు. వి. నాకఁబడినది.

आलीन ఆలీన, వి. కూడుకొనినది, అంటుకొనినది.

आलु ఆలు, స్త్రీ. ఉరలగడ్డ, బంగాళాదుంప.

आलुञ्चन ఆలుఞ్చన, న. చించుట; ముక్కలు ముక్కలుగాఁ జీల్చుట.

आलू ఆలూ, స్త్రీ. గెనుసుగడ్డ, చిలగడదుంప.

आलेख ఆలేఖ, పు. వ్రాయుట; చిత్తరువు వ్రాయుట.

आलेख्य ఆలేఖ్య, న. చిత్తరువు; వ్రాఁత.

आलोक ఆలోక, పు. చూపు; ఎండ; బట్టువాఁడు చేయుస్తోత్రము.

आलोकन ఆలోకన, న. చూచుట.

आलोल ఆలోల, వి. కదలినది; కలఁగినది.

आवपन ఆవపన, న. విత్తనములు చల్లుట; కడవ గంపమొదలైనది.

आवरण ఆవరణ, న. ఆచ్ఛాదనము, మూఁత.

आवर्त ఆవర్త, పు. గుఱ్ఱపుసుడి; నీటిసుడి; మరలుట; పాఠముయొక్క పల్లె.

आवर्तक ఆవర్తక, పు. నీటిసుడి; ప్రళయకాలపు మేఘము.

आवर्तन ఆవర్తన, న. మరలుట, పాత ముయొక్కవల్లె.

आवलि ఆవలి, స్త్రీ. పంక్తి, వరుస.

आवली ఆవలీ, స్త్రీ. పంక్తి, వరుస.

आवसथ ఆవసథ, పు. ఇల్లు, గృహము.

आवसथ्य ఆవసథ్య, పు. ఇల్లు, గృహము.

आवसित ఆవసిత, వి. నిశ్చయింపఁబడినది. న. నులిచినధాన్యము.

आवाप ఆవాప, పు. పాదు; విత్తుట; ఆవము; పరరాష్ట్రచింతన; ఆఁడుదాని చేతిగాజు.

आवापक ఆవాపక, పు. ఆఁడుదానిచేతి మట్టిగాజు, సూడిగము.

आवायक ఆవాయక, పు. ఆవాపకము.

आवाल ఆవాల, న. ఆలవాలము, పాదు.

आवास ఆవాస, పు. సదనము, ఇల్లు.

आविग्न ఆవిగ్న, పు. కలివి. వి. ఆవేగము నొందినది.

आविद्ध ఆవిద్ధ, వి. చక్కఁగా త్రోలువఁబడినది. [నము.

आविध ఆవిధ, పు. తొలిచెడు సాధ

आविर्भाव ఆవిర్భావ, పు. ప్రభవము, పుట్టుక.

आविर्भूत ఆవిర్భూత. వి. ప్రభూతము, పుట్టినది.

आविल ఆవిల, వి. కలఁకఁబాఱినది.

आविश ఆవిశ, పు. పరమాత్మ.

आविष्कृति ఆవిష్కృతి, స్త్రీ. ప్రకటనము, ఆవిష్కరణము.

आविष्ट ఆవిష్ట, వి. చొచ్చినది; ఆవేశము గొన్నది.

आवुक ఆవుక, పు. (నాట్యపరిభాషయందు) తండ్రి.

आवुत्त ఆవుత్త, పు. (నాట్యపరిభాషయందు) బావ. [సోదరి.

आवृत् ఆవృత్, స్త్రీ. అనుక్రమము,

आवृत ఆవృత, వి. వలయితము, చుట్టుకొనఁబడినది.

आवृत्ति ఆవృత్తి, స్త్రీ. తడవ; తిరుగుడు; వల్లె.

आवेग ఆవేగ, పు. త్రొట్రుపాటు, తొందర; కలఁత.

आवेगी ఆవేగీ, స్త్రీ. బొద్దిగూర.

आवेदक ఆవేదక, వి. తెలిపెడువాఁడు; వాది. [ఫిర్యాదు.

आवेदन ఆవేదన, న. తెలుపుట;

आवेदित ఆవేదిత, వి. తెలుపఁబడినది.

आवेश ఆవేశ, పు. ఒళ్లెఱుఁగమి; సు మాళము; వేగిరపాటు.

आवेशन ఆవేశన, న. పట్టడ; ప్రవేశ ము; ఒళ్లెఱుఁగమి.

आवेशिक ఆవేశిక, వి. అతిథి, విందు.

आवेष्टक ఆవేష్టక, పు. ముండ్లకంచె.

आशंसन ఆశంసన, న. కోరుట.

आशंसा ఆశంసా, స్త్రీ. కోరుట.

आशंसित ఆశంసిత, వి. కోరఁబడినది.

आशंसितृ ఆశంసితృ, వి. కోరువాఁడు.

आशंसु ఆశంసు, వి. ఆశంసిత, కోరు వాఁడు. [ఆధారము; మనస్సు.

आशय ఆశయ, పు. అభిప్రాయము ;

आशर ఆశర, పు. అగ్ని; రాక్షసుఁడు.

आशा ఆశా, స్త్రీ. ఆస; దిక్కు.

आशासन ఆశాసన, న. ఆశీర్వాదము.

आशास्य ఆశాస్య, వి. ఆశీర్వదింపఁ దగి నది; ప్రార్థింపఁ దగినది.

आशित ఆశిత, వి. తినఁబడినది ; అంత కుముందు ఆవులను మేపినది.

आशी ఆశీ, స్త్రీ. పాముయొక్క కోఱ.

आशीविष ఆశీవిష, పు. సర్పము, పాము.

आशीस् ఆశీస్, స్త్రీ. ఆశీర్వాదము ; పాముయొక్క కోఱ.

आशु ఆశు, అ. తొందరగా, వెంటనే.

आशुग ఆశుగ, పు. వాయువు, గాలి; అమ్ము; బాణము.

आशुशुक्षणि ఆశుశుక్షణి, పు. అగ్ని, నిప్పు.

आशोचनि ఆశోచని, పు. నిప్పు; చం ద్రుఁడు.

आशौच ఆశౌచ, న. అశుచిత్వము; అంటు, సూతకము.

आश्चर्य ఆశ్చర్య, న. అద్భుతరసము; అచ్చెరువు. వి. అచ్చెరువైనది.

आश्रम ఆశ్రమ, పు. పర్ణశాల; బ్రహ్మ చర్యాద్యాశ్రమము ; మఠము; అడవి.

आश्रय ఆశ్రయ, పు. అండ; బలవంతు నాశ్రయించుట; ఇల్లు.

आश्रयाश ఆశ్రయాశ, పు. అగ్ని. వి. ప్రాపు చెఱచువాఁడు.

आश्रव ఆశ్రవ, వి. అంగీకారము; క్లే శము.

आश्रुत ఆశ్రుత, వి. అంగీకరింపఁబడి నది, సమాహితము.

आश्लिष्ट ఆశ్లిష్ట, వి. ఆలింగితము, కవుఁ గిలింపఁబడినది.

आश्लेष ఆశ్లేష, పు. ఆలింగనము, కౌఁగలి.

आश्लेषा ఆశ్లేషా, స్త్రీ. ఒక నక్షత్రము.

आश्व ఆశ్వ, న. గుఱ్ఱములగుంపు, అశ్వీయము.

आश्वत्थ ఆశ్వత్థ, న. రావిపండు.

आश्वयुज ఆశ్వయుజ, పు. ఒకమాసము.

आश्वास ఆశ్వాస, పు. ఊఱట; ఆఖ్యాయిక పరిచ్ఛేదము.

आश्विन ఆశ్విన, పు. ఆశ్వయుజమాసము.

आश्विनेयौ ఆశ్వినేయౌ, పు. ద్వి. అశ్వినీదేవతలు, అశ్వులు.

आश्वीन ఆశ్వీన, వి. గుఱ్ఱము ఒక దినము నడవఁదగినది.

आश्वीय ఆశ్వీయ, న. గుఱ్ఱములగుంపు.

आषाढ ఆషాఢ, పు. ఒకమాసము.

आस ఆస, పు. పీఁట, ఆసనము; విల్లు.

असक्त ఆసక్త, వి. ఆసగొన్నవాఁడు.

आसक्ति ఆసక్తి, స్త్రీ. అపేక్ష, ఆస.

आसङ्ग ఆసఙ్గ, పు. ఆశ్రయము; ఆసక్తి.

आसन ఆసన, న. కూర్చుండుట; పీఁట; స్వస్తికాది; బలాద్యపేక్షచే దండెత్తిపోక నిలుచుట; ఏనుఁగుమూపు.

आसना ఆసనా, స్త్రీ. పీఁట, ఆసనము.

आसन्दी ఆసన్దీ, స్త్రీ. పేమునఁజేసిన చెక్కడము; పెండ్లిపీఁట; శవవాహనము.

आसन्न ఆసన్న, న. దాపు. వి. దాపైనది.

आसव ఆసవ, పు. పక్వముకాని చెఱకు రసమునఁ జేసినకల్లు; చెఱకురసమునఁ జేసినకల్లు; పూఁదేనె.

आसादन ఆసాదాన, న. ప్రాప్తి, పొందు.

आसादित ఆసాదిత, వి. ప్రాప్తము, పొందఁబడినది.

आसाद्य ఆసాద్య, వి. ప్రాప్యము, పొందఁదగినది.

आसार ఆసార, పు. జడివాన; వడిగలవాన; మిత్రబలము; అంతట సేన వ్యాపించుట. [కూర్చుండినది.

आसित ఆసిత, న. ఉనికిపట్టు. వి.

आसीन ఆసీన, వి. కూర్చున్నవాఁడు.

आसुर ఆసుర, వి. ధనమిచ్చి కన్యకను దీసి చేసికొనెడి యొకవివాహము. పు. నిరృతి, మూలచేఁడు.

आसुरी ఆసురీ, స్త్రీ. కృష్ణిక, నల్లావలు.

असुरीण ఆసురీణ, వి. నల్లావలు పండునది. (పొలము)

आसेक ఆసేక, పు. చేల్లుట, తడుపుట.

आसेचन ఆసేచన, న. చేల్లుట, తడుపుట. వి. కోరఁబడినది.

आसेचनक ఆసేచనక, వి. ఎంత చూచినను తనివితీఱనిది.

आसेध ఆసేధ, పు. నిరోధము, అడ్డగింత.

आस्कन्दन ఆస్కన్దన, న. యుద్ధము; ఇంకుట; తిరస్కారము.

आस्कन्दित ఆస్కన్దిత, వి. అతివేగమును అతిమందమును గాక నడితరముగాఁ బాఱెడి యొకయశ్వధార, రవగాలు.

आस्तर ఆస్తర, పు. పఱపు; ఆసనము; ఎఱ్ఱకంబళి.

आस्तरण ఆస్తరణ, న. ఆసనము; ఎఱ్ఱకంబళి; ఏనుఁగుమీఁద పఱచెడి యెఱ్ఱకంబళి; పఱపు.

आस्तिक ఆస్తిక, వి. భగవంతుఁడున్నాఁడని నమ్మువాఁడు; శ్రద్ధగలవాఁడు.

आस्तिक्य ఆస్తిక్య, న. ఆస్తికుని భావము.

आस्था ఆస్థా, స్త్రీ. ఆస్థానము; ప్రయత్నము.

आस्थान ఆస్థాన, న. సభ; రాజసభ.

आस्थानी ఆస్థానీ, స్త్రీ. సభ; రాజసభ.

आस्थित ఆస్థిత, వి. వసించిన; చెందిన; మూయఁబడిన.

आस्पद ఆస్పద, పు. చోటు; పని.

आस्फालन ఆస్ఫాలన, న. చేఱపు.

आस्फोट ఆస్ఫోట, పు. జిల్లేడు.

आस्फोटन ఆస్ఫోటన, న. చేఱపు; పోటు; చీలిక.

आस्फोटनी ఆస్ఫోటనీ, స్త్రీ. రత్నములకు బెజ్జము వేసెడుసూది, పిడిసాన.

आस्फोटा ఆస్ఫోటా, స్త్రీ. అడవిమల్లె; దింటెన.

आस्फोटित ఆస్ఫోటిత, వి. చేఱవఁబడినది; పొడువఁబడినది; చీల్పఁబడినది. [యొక్క.

आस्माक ఆస్మాక, వి. మనది; మనయొక్క.

आस्य ఆస్య, న. ముఖము; నోరు.

आस्या ఆస్యా, స్త్రీ. ఉనికి; కూర్చుండుట.

आस्र ఆస్ర, న. కన్నీరు; నెత్తురు. పు. వెండ్రుక.

आस्रव ఆస్రవ, పు. క్లేశము, అలసట.

आस्वाद ఆస్వాద, పు. అనుభవించుట; చవిచూఁచుట; ఆస్వాదనము.

आहत ఆహత, పు. తప్పెట. వి. కలుగనేరనిది; కొట్టఁబడినది; క్రొత్తది; ప్రాఁతది, రెట్టింపఁబడినది.

आहतलक्षण ఆహతలక్షణ, వి. గుణములచేత ప్రసిద్ధిఁ జెందినవాఁడు, కృతలక్షణుఁడు.

आहति ఆహతి, స్త్రీ. దెబ్బ; చంపుట; పెంచుట; గుణించుట.

आहर ఆహర, పు. అపహరించుట; తీసికొనివచ్చుట; నెఱవేర్చుట.

आहरण ఆహరణ, న. అపహరించుట; తీసికొనివచ్చుట; నెఱవేర్చుట; స్త్రీధనము.

आहर्तृ ఆహర్తృ, వి. అపహరించువాఁడు.

आहव ఆహవ, పు. యుద్ధము; పిలుపు; యజ్ఞము.

आहवनीय ఆహవనీయ, పు. ఒక శ్రౌతాగ్ని.

आहार ఆహార, పు. భోజనము, వంటకము; అపహరణము.

आहाव ఆహావ, పు. పశువులు నీరు త్రావుటకై నూతియొద్ద ఏర్పఱచిన తొట్టి; యుద్ధము.

आहिक ఆహిక, పు. విడిచివిడిచి వంతు ప్రకారము వచ్చెడు జ్వరము.

आहिताग्नि ఆహితాగ్ని, పు. అగ్నిహోత్రము నుంచుకొని యుండువాఁడు.

आहितुण्डिक ఆహితుండిక, పు. పాములవాఁడు.

आहुत ఆహుత, వి. వేల్వఁబడినది.

अहुति ఆహుతి, స్త్రీ. అగ్నియందు వేల్చుట.

आहूत ఆహూత, వి. పిల్వఁబడినవాఁడు; పేరు పెట్టఁబడినవాఁడు.

आहेय ఆహేయ, వి. పాముకు సంబంధించిన ఎముక, విషము మొదలగునవి.

आहोपुरुषिका ఆహోపురుషికా, స్త్రీ. గర్వమువలనఁ దనయం దప్రతిహతమైనశక్తి గలదని తలఁచుట.

आह्निक ఆహ్నిక, న. పగలు చేయఁదగిన కర్మము; ఆహారము; ప్రకరణ సమూహము. వి. పగలు చేయఁదగినది.

आह्लाद ఆహ్లాద, పు. సంతోషము.

आह्वय ఆహ్వయ, పు. అభిధానము, పేరు. [పిలుపు.

आह्वा ఆహ్వా, స్త్రీ. అభిధానము, పేరు;

आह्वान ఆహ్వాన, న. హూతి, పిలుపు.

आह्वायक ఆహ్వాయక, పు. దూత.

इ

इ ఇ, స్వరవర్ణములలోని మూఁడవ యక్షరము.

इक्षु ఇక్షు, పు. చెఱకు.

इक्षुगन्धा ఇక్షుగన్ధా, స్త్రీ. పల్లేరు; గొలిమిడి; కాకిచెఱకు; నల్లనేల గుమ్మడు; జెల్లుకసవు.

इक्षुधन्वा ఇక్షుధన్వా, పు. మన్మథుఁడు, ఇంచేవిల్తుఁడు.

इक्षुर ఇక్షుర, పు. ములుగొలిమిడి; కాకిచెఱకు.

इक्षुवण ఇక్షువణ, న. చెఱకుతోఁట.

इक्षुशाकट ఇక్షుశాకట, న. చెఱకుపండెడు పొలము. [ము.

इक्षूद ఇక్షూద, పు. చెఱకుసముద్ర

इक्ष्वाकु ఇక్ష్వాకు, పు. సూర్యవంశపు రాజులలో నొకఁడు. స్త్రీ. చేఁదుసొర; వదరుచెట్టు.

इङ्ग ఇఙ్గ, పు. అభిప్రాయము; ఆశ్చర్యము; తెలివి. వి. తిరుగునది.

इङ्गित ఇఙ్గిత, న. అభిప్రాయము; బొమముడిలోనగు వికారము.

इङ्गुद ఇఙ్గుద, పు. గారచెట్టు.

इङ्गुदी ఇఙ్గుదీ, స్త్రీ. గారచెట్టు.

इच्छा ఇచ్ఛా, స్త్రీ. కోరిక, ఇచ్ఛ.

इच्छावती ఇచ్ఛావతీ, స్త్రీ. సురతవ్యతిరిక్తములైన పుష్పాదులయందు నిచ్ఛగల స్త్రీ, సంభోగము తక్క తక్కినవిషయములందు ఇచ్ఛగల స్త్రీ, కాముక.

इच्छावसु ఇచ్ఛావసు, పు. కుబేరుఁడు.

इज्य ఇజ్య, పు. బృహస్పతి; గురువు.

इज्या ఇజ్యా, స్త్రీ. పూజ; ఆవు; యజ్ఞము; సంగమము; కుంటెనకత్తె.

इज्याशील ఇజ్యాశీల, పు. పలుమాఱు యాగము సేయువాఁడు.

इट्चर ఇట్చర, పు. ఆఁబోతు, షండము.

इडा ఇడా, స్త్రీ. నేల; ఆవు; మాట; బుధునిభార్య; ఒకనాడి; యజ్ఞమునందలి భక్షణపాత్రము.

इतर ఇతర, పు. అన్యుఁడు; అధముఁడు; ప్రకృతార్థముకంటె వేఱైనది.

इतरथा ఇతరథా, అ. లేనిచో; పక్షాంతరమున.

इतरेतर ఇతరేతర, వి. పరస్పరము, ఒండొకటి.

इतरेद्युस् ఇతరేద్యుస్, అ. మఱునాఁడు.

इतस् ఇతస్, అ. ఇంకమీఁద, ఇచ్చోట నుండి.

इतस्ततस् ఇతస్తతస్, అ. ఇక్కడ నక్కడ.

इति ఇతి, అ. కారణము; ప్రకరణము; ప్రకాశము; ముగియుంట; మాదిరి; అని; ఇట్లు.

इति ఇతి, స్త్రీ. పోవుట.

इतिवृत्त ఇతివృత్త, న. నడచినది; కబురు.

इतिह ఇతిహ, అ. పారంపర్యముచేతనైన యుపదేశము; ఐతిహ్యము.

इतिहास ఇతిహాస, పు. ప్రాచీనచరిత్ర బోధక వ్యాసాదిప్రణీతములైన భారతాదులు.

इत्थं ఇత్థం, అ. ఈమాదిరి; ఇట్టులు.

इत्यर्थ ఇత్యర్థ, పు. భావము; సారము.

इत्वर ఇత్వర, పు. ఇట్చరము, ఆఁబోతు.

इत्वरी ఇత్వరీ, స్త్రీ. అసతి, అంకుటాలు.

इदं ఇదం, స. (అయం, పు. ఇయం, స్త్రీ. ఇదం. న.) ఇతఁడు; ఈమె; ఇది.

इदन्तन ఇదన్తన, వి. నేఁటికాలపుది; క్షణికమైనది.

इदन्ता ఇదన్తా, స్త్రీ. ఏకరీతినుండుట.

इदानीं ఇదానీం, అ. ఇప్పుడు.

इद्ध ఇద్ధ, పు. ప్రకాశము. వి. పరిశుద్ధము; ప్రకాశితము.

इध्म ఇధ్మ, న. సమిధ; చిదుగు; వంటచెఱకు.

इन ఇన, పు. సూర్యుఁడు; రాజు; మగఁడు.

इन्दिन्दिर ఇన్దిన్దిర, పు. తుమ్మెద, భ్రమరము.

इन्दिरा ఇన్దిరా, స్త్రీ. రమ, లక్ష్మి.

इन्दीवर ఇన్దీవర, న. నల్లగలువ; తామర.

इन्दीवरी ఇన్దీవరీ, స్త్రీ. పిల్లపీఁచర.

इन्दु ఇన్దు, పు. చంద్రుఁడు, చేందమామ.

इन्दुकान्त ఇన్దుకాన్త, పు. చంద్రకాంతము.

इन्दुमौलि ఇన్దుమౌలి, పు. ఈశ్వరుఁడు, నెలతాలుపు. [ము.

इन्दुवासर ఇన్దువాసర, పు. సోమవార

इन्दूर ఇన్దూర, పు. ఎలుక; చిట్టెలుక.

इन्द्र ఇన్ద్ర, పు. వేల్పుఱేఁడు; ఒక ఆదిత్యుఁడు; అంతరాత్మ.

इन्द्रक ఇన్ద్రక, న. సభకూడెడు చోటు; రచ్చకొట్టము.

इन्द्रगोप ఇన్ద్రగోప, పు. ఆరుద్ర పురుగు. [విద్య.

इन्द्रजाल ఇన్ద్రజాల, న. కనుకట్టు

इन्द्रजालिक ఇన్ద్రజాలిక, పు. ఇంద్రజాలము చేయువాఁడు.

इन्द्रतूल ఇన్ద్రతూల, పు. దూదిప్రోవు.

इन्द्रद्रु ఇన్ద్రద్రు, పు. ఏఱుమద్ది.

इन्द्रधनुस् ఇన్ద్రధనుస్, న. విన్నువిల్లు, ఇంద్రాయుధము.

इन्द्रनील ఇన్ద్రనీల, పు. నీలమణి, నల్లఱాయి. [య.

इन्द्रयव ఇన్ద్రయవ, పు. కొడిసెకా

इन्द्रलुप्तक ఇన్ద్రలుప్తక, న. బట్టతల.

इन्द्रवल्ली ఇన్ద్రవల్లీ, స్త్రీ. ఇల్లింద.

इन्द्रवारुणी ఇన్ద్రవారుణీ, స్త్రీ. పెద్ద పాఁపర.

इन्द्रसुरसा ఇన్ద్రసురసా, స్త్రీ. వావిలి.

इन्द्रा ఇన్ద్రా, స్త్రీ. ఇంద్రాణి, ఇంద్రుని భార్య.

इन्द्राणिका ఇన్ద్రాణికా, స్త్రీ. ఇంద్రుని భార్య. [భార్య.

इन्द्राणी ఇన్ద్రాణీ, స్త్రీ. ఇంద్రుని

इन्द्राणीमह ఇన్ద్రాణీమహ, పు. పెండ్లియూరేగింపు.

इन्द्रायुध ఇన్ద్రాయుధ, న. మేఘములందు నానావర్ణమై ప్రతిఫలించుచు ధనురాకారముగాఁ గానఁబడెడి సూర్యకిరణము, రతనపువిల్లు.

इन्द्रारि ఇన్ద్రారి, పు. అసురుఁడు, వేల్పుదాయ.

इन्द्रावरज ఇన్ద్రావరజ, పు. విష్ణువు; ఉపేంద్రుఁడు.

इन्द्रिय ఇన్ద్రియ, న. త్వగాదీంద్రియములు; రేతస్సు.

इन्द्रियार्थ ఇన్ద్రియార్థ, పు. శబ్దాదివిషయము.

इन्धन ఇన్ధన, న. చిదుగు, వంటచెఱకు.

इभ ఇభ, పు. ద్విపము, ఏనుఁగు.

इभ्या ఇభ్యా, స్త్రీ. ఆందుగు; ఆఁడే నుఁగు. వి. ఒడయురాలు.

इयत्ता ఇయత్తా, స్త్రీ. కొలఁది, ప్రమాణము, ఎల్ల.

इरण ఇరణ, న. ఎడారి, చేవుటినేల.

इरम्मद ఇరమ్మద, పు. మేఘమునందలి యగ్ని.

इरा ఇరా, స్త్రీ. కల్లు; నీళ్లు; నేల; మాట; మేర.

इरावण ఇరావణ, పు. ఇంద్రునియేనుఁగు.

इरावत् ఇరావత్, పు. కడలి; మేఘము; రాజు.

इरिण ఇరిణ, న. చేవుటినేల, ఎడారి.

इर्वारु ఇర్వారు, స్త్రీ. దోసచెట్టు.

इला ఇలా, స్త్రీ. భూమి, నేల.

इलावृत ఇలావృత, పు. భారతాదివర్షములలో నొకటి, ఒకద్వీపము.

इल्वला ఇల్వలా, స్త్రీ. మృగశీర్షపైనుండు చిన్నచుక్కలు.

इव ఇవ, అ. పోలిక, ఉపమానము.

इष ఇష, పు. ఆశ్వయుజమాసము.

इषव्य ఇషవ్య, వి. విలువిద్దెయందు గడిదేఱినవాఁడు.

इषीका ఇషీకా, స్త్రీ. ముండ్లదుబ్బు; చిత్తరువువ్రాసెడికుంచె; ఏనుఁగు కనుగ్రుడ్డు; ఏనుఁగుభ్రూభంగము; జెల్లు.

इषु ఇషు, పు. స్త్రీ. బాణము, అమ్ము.

इषुधि ఇషుధి, పు. స్త్రీ. తూణీరము, అమ్ములపొది.

इष्ट ఇష్ట, న. యజ్ఞకర్మము; సంస్కారము. పు. యజ్ఞము. వి. కోరఁబడినది; ప్రియమైనది; పూజింపఁబడినది.

इष्टका ఇష్టకా, స్త్రీ. ఇటికతాయి.

इष्टकापथ ఇష్టకాపథ, పు. నీటివట్టివేరు.

इष्टगन्ध ఇష్టగన్ధ, పు. నూఁగుదోస. వి. మంచివాసనగలది.

इष्टापत्ति ఇష్టాపత్తి, స్త్రీ. అనుకూలమైన సంభవము.

इष्टापूर्त ఇష్టాపూర్త, న. యజ్ఞదానాదులు చేయుంట.

इष्टि ఇష్టి, స్త్రీ. యజ్ఞము; కత్తి; కోరిక; సంగ్రహశ్లోకము.

इष्टिका ఇష్టికా, స్త్రీ. ఇటికరాయి.

इष्वसन ఇష్వసన, న. విల్లు, ధనువు.

इष्वास ఇష్వాస, పు. ధనుస్సు, విల్లు; విలుకాఁడు, ధానుష్కుఁడు.

इह ఇహ, అ. ఇక్కడ, ఈలోకము నందు.

ई

ई ఈ, స్వరవర్ణములలోని నాల్గవ యక్షరము.

ई ఈ, పు. మన్మథుఁడు. అ. ఆహా, అయ్యో, ఔరా.

ईक्ष ఈక్ష, స. క్రి. ౧. ఆ. చూచుట.

ईक्षण ఈక్షణ, న. కన్ను; చూపు.

ईक्षणिका ఈక్షణికా, స్త్రీ. దైవజ్ఞ, వేల్పుసాని.

ईक्षति ఈక్షతి, స్త్రీ. చూపు.

ईडा ఈడా, స్త్రీ. స్తోత్రము.

ईडित ఈడిత, వి. పొగడఁబడినది.

ईति ఈతి, స్త్రీ. అతివృష్ట్యాది; (ఇవి యాఱు:—వాన, వఱపు, ఎలుక, చిలుక, మిడుత, చేరువరాజు) ఉపద్రవము; ఊరువిడిచిపోవుట.

ईदृक्ता ఈదృక్తా, స్త్రీ. ఇట్టులుండుట.

ईदृक्ष ఈదృక్ష, వి. ఇటువంటిది.

ईदृश् ఈదృశ్, వి. ఇటువంటిది.

ईदृश ఈదృశ, వి. ఇటువంటిది.

ईप्सा ఈప్సా, స్త్రీ. ఇచ్ఛ, కోరిక.

ईप्सु ఈప్సు, వి. పొందఁగోరెడివాఁడు.

ईर् ఈర్, స. క్రి. ౧. ప. పోవుట; కదలుట.

ईरण ఈరణ, న. పోవుట, కదలుట; మాట.

ईरिण ఈరిణ, న. చేవుటినేల; ఎడారి.

ईरित ఈరిత, వి. త్రోయఁబడినది.

ईर्म ఈర్మ, న. వ్రణము, పుండు.

ईर्या ఈర్యా, స్త్రీ. ధ్యానమౌనాది వ్రతములయందు చాంచల్యము లేక స్థిరుఁడై యుండుట.

ईर्वारु ఈర్వారు, స్త్రీ. దోసచెట్టు.

ईर्षा ఈర్షా, స్త్రీ. ఓర్వలేనితనము, ఈరసము.

ईर्ष्या ఈర్ష్యా, స్త్రీ. ఓర్వలేనితనము, ఈరసము.

ईर्ष्यालु ఈర్ష్యాలు, పు. ఈర్ష్యపడు స్వభావముగలవాఁడు, ఉడుకుఁబోతు.

ईलिका ఈలికా, స్త్రీ. కత్తిపీఁట; చూరకత్తి.

ईलित ఈలిత, వి. పొగడఁబడినది.

ईली ఈలీ, స్త్రీ. తులువకత్తి.

ईश ఈశ, పు. శివుఁడు; దిక్పాలకులలోనొకఁడు; ఈషయొక్క రూపాంతరము.

ईशत्व ఈశత్వ, న. అష్టైశ్వర్యములలో నొకటి.

ईशान ఈశాన, పు. శివుఁడు, ముక్కంటి. న. ప్రకాశము, వెలుతురు.

ईशिता ఈశితా, స్త్రీ. ప్రాభవము; మాహాత్మ్యము; అష్టైశ్వర్యసంపన్నత్వము.

ईशितृ ఈశితృ, వి. ప్రభువు; ఒడయఁడు; ఏలువాఁడు.

ईश्वर ఈశ్వర, పు. శివుఁడు; ఏలువాఁడు; మన్మథుఁడు; ఒకసంవత్సరము. వి. ఒడయఁడు; ధనవంతుఁడు.

ईश्वरप्रिय ఈశ్వరప్రియ, పు. ఊరఁబిచ్చుక.

ईश्वरा ఈశ్వరా, స్త్రీ. పార్వతి, గట్రాచూలి.

ईश्वरी ఈశ్వరీ, స్త్రీ. పార్వతి, గట్రాచూలి.

ईष ఈష, పు. నాఁగటియేఁడికోల.

ईषत् ఈషత్, అ. ఇంచుకంత.

ईषत्पाण्डु ఈషత్పాణ్డు, వి. బూడిదరంగు.

ईषा ఈషా, స్త్రీ. నాఁగటియేఁడికోల.

ईषिका ఈషికా, స్త్రీ. తూలిక, వాగఱ; ఏనుఁగు కనుగుడ్డు; బాణము.

ईषिर ఈషిర, పు. నిప్పు, అగ్ని.

ईहा ఈహా, స్త్రీ. కోరిక; కడక.

ईहामृग ఈహామృగ, పు. తోఁడేలు; నాటకవిశేషము.

ईहित ఈహిత, వి. కోరఁబడినది.

उ

उ ఉ, స్వరవర్ణములలోని యైదవయక్షరము. [రెండవ యక్షరము.

उ ఉ, పు. శివుఁడు; ఓంకారమందలి

उ ఉ, అ. పిలుచుటను, కోపమును, ఆజ్ఞను, అంగీకారమును దెలిపెడి అశ్చర్యార్థకశబ్దము.

उं ఉం, అ. ప్రశ్న.

उक्त ఉక్త, న. పదము; వాక్యము. వి. చెప్పఁబడినది.

उक्ता ఉక్తా, స్త్రీ. ఒక చ్ఛందస్సు.

उक्ति ఉక్తి, స్త్రీ. మాట, సరస్వతి.

उक्थ ఉక్థ, న. వాక్యము; స్తోత్రము; సామవేదము.

उक्षण ఉక్షణ, న. నీళ్లు చిలుకరించుట; ప్రోక్షణము.

उक्षतर ఉక్షతర, పు. పెద్దయెద్దు, గొప్పవృషభము.

उक्षन् ఉక్షన్, పు. ఋషభము, ఎద్దు.

उखा ఉఖా, స్త్రీ. వంటకుండ, లోవి.

उख्य ఉఖ్య, వి. ఉఖయందు వండఁబడినది; పైఠరము.

उग्र ఉగ్ర, పు. శివుఁడు; రౌద్రరసము; శూద్రస్త్రీకిని క్షత్రియునికిని బుట్టినవాఁడు. వి. భయంకరుఁడు.

उग्रगन्धा ఉగ్రగన్ధా, స్త్రీ. ఒకదినుసు ఓమము.

उग्रा ఉగ్రా, స్త్రీ. ఒకదినుసు ఓమము; వస.

उचित ఉచిత, వి. తగినది; ఉంచఁబడినది; ఎఱుఁగఁబడినది.

उच्च ఉచ్చ, వి. ఉన్నతము; పొడవు.

उच्चकैस् ఉచ్చకైస్, అ. ఉన్నతము; పొడవు.

उच्चटा ఉచ్చటా, స్త్రీ. వట్రువముస్తె.

उच्चण्ड ఉచ్చణ్డ, వి. ఆగ్రహముగలది; వడిగలది.

उच्चन्द्र ఉచ్చన్ద్ర, పు. అపరరాత్రము.

उच्चय ఉచ్చయ, పు. సమూహము; పోఁకముడి.

उच्चलत् ఉచ్చలత్, వి. పైకెగిరిపోయెడి.

उच्चाटन ఉచ్చాటన, న. ఒకవిధవిద్య, వేళ్లతోఁబెరుకుట.

उच्चार ఉచ్చార, పు. పురీషము, విష్ఠ.

उच्चारण ఉచ్చారణ, న. ఉచ్చరించుట.

उच्चावच ఉచ్చావచ, వి. బహుప్రకారము గలది.

उच्चैर्घुष्ट ఉచ్చైర్ఘుష్ట, న. బెట్టుగాఁ బలుకఁబడునది.

उच्चैःश्रवस् ఉచ్చైశ్శ్రవస్, పు. ఇంద్రునిగుఱ్ఱము.

उच्चैस् ఉచ్చైస్, అ. మీఁద, పైఁగా; బిగ్గరగా; అధికముగా.

उच्चैस्तरां ఉచ్చైస్తరాం, అ. మిక్కిలి పైఁగా; మిక్కిలిబిగ్గరగా; మిక్కిలి అధికముగా.

उच्छिरस् ఉచ్ఛిరస్, వి. గొప్పతనముగల; పైకెత్తఁబడిన మెడగల.

उच्छिष्ट ఉచ్ఛిష్ట, వి. భుజింపఁగా మిగిలినది; ఎంగిలి.

उच्छीर्षक ఉచ్ఛీర్షక, న. తలగడ, ఉపధానము.

उच्छून ఉచ్ఛూన, వి. దట్టము.

उच्छृङ्खल ఉచ్ఛృఙ్ఖల, వి. అడ్డపాటు లేనిది.

उच्छ्रय ఉచ్ఛ్రియ, పు. ఉత్సేధము; పొడవు.

उच्छ्राय ఉచ్ఛ్రాయ, పు. ఉత్సేధము; పొడవు.

उच्छ्रित ఉచ్ఛ్రిత, వి. పెరిగినది; పొడవైనది; పుట్టినది.

उच्छ्वास ఉచ్ఛ్వాస, పు. ఊపిరి వెలికిఁ బుచ్చుట.

उज्जट ఉజ్జట, పు. నీరులేని భూమి.

उज्जयिनी ఉజ్జయినీ, స్త్రీ. అవంతీ పట్టణము.

उज्जासन ఉజ్జాసన, న. వధము, కొల, [చేంపుట.

उज्जीवन ఉజ్జీవన, న. జీవనము, బ్రదుకు.

उज्जृम्भण ఉజ్జృమ్భణ, న. ఆవులింత; రంధ్రము; పెరుగుట; వ్యాపించుట.

उज्जृम्भित ఉజ్జృమ్భిత, వి. విరిసినది.

उज्ज्वल ఉజ్జ్వల, పు. సింగారము. వి. వెలుఁగునది; తెల్లనిది; విరియునది.

उञ्छ ఉఞ్ఛ, పు. రోళ్ల మొదట వడ్ల గింజెల నేరుకొని బ్రతుకుట.

उञ्छवृत्ति ఉఞ్ఛవృత్తి, వి. ధాన్యమే ఱికొని బ్రదికెడి జీవనము.

उञ्छशील ఉఞ్ఛశీల, వి. ధాన్యమేఱికొని బ్రదికెడివాఁడు, లేఁకివాఁడు.

उट ఉట, న. పచ్చిక; ఆకు.

उटज ఉటజ, పు. ఆకుటిల్లు; గుడిసె; మునులయాశ్రమము.

उडु ఉడు, న. నక్షత్రము; నీరు.

उडुप ఉడుప, న. ప్లవము, తెప్ప మ్రాను.

उडुपुष्प ఉడుపుష్ప, న. దానానిచెట్టు.

उडुराज ఉడురాజ, పు. చంద్రుఁడు.

उड्डन ఉడ్డన, న. మీఁదికిఁ బారుట.

उड्डामर ఉడ్డామర, వి. ఇంపైనది; శ్రేష్ఠమైనది; ప్రబలమైనది.

उड्डीन ఉడ్డీన, వి. మీఁదికిఁ బారుట.

उत ఉత, వి. నేయఁబడినది, ఊతము. అ. దృఢార్థము; ప్రశ్న; వికల్పము; కాదేని.

उतथ्यानुज ఉతథ్యానుజ, పు. బృహస్పతి.

उताहो ఉతాహో, అ. వికల్పము; కాదేని, లేనియెడల; ఎంతమట్టుకు.

उत्क ఉత్క, పు. ప్రియమైన వస్తు వెపుడు గలుగునో యను త్వరగలిగినవాఁడు.

उत्कट ఉత్కట, పు. ఏనుఁగు మదము; లవంగపుచెట్టు; వి. మదించినది; అధికమైనది; భయంకరమైనది.

उत्कण्ठा ఉత్కణ్ఠా, స్త్రీ. ఇష్టవస్తు ప్రాప్తియందలి వేగిరపాటు; తహతహ.

उत्कर ఉత్కర, పు. సమూహము; రాశి; అంబారము.

उत्कर्ष ఉత్కర్ష, పు. శ్రేష్ఠ్యము; మేలు.

उत्कल ఉత్కల, పు. ఓఢ్రదేశము. వి. ధురీణుఁడు; నిర్వాహకుఁడు.

उत्कलिका ఉత్కలికా, స్త్రీ. ఉత్కంఠ; పెద్దఅల; హేల.

उत्कलित ఉత్కలిత, వి. కట్టఁబడనిది; క్లేశపడునది; వికసించినది.

उत्कषण ఉత్కషణ, న. చింపుట; లాగుట; దున్నుట.

उत्कार ఉత్కార, పు. ధాన్యము తూర్పెత్తుట; ప్రోగుచేయుట.

उत्कुल ఉత్కుల, వి. తనకులమును జెఱచెడివాఁడు.

उत्कूल ఉత్కూల, వి. గట్లు నిండినది; గట్లు ఒరసికొని పోవునది.

उत्कृष्ट ఉత్కృష్ట, వి. శ్రేష్ఠము; మేలుచేయు ; బైటికి లాగఁబడినది ; దున్నఁబడినది.

उत्कोच ఉత్కోచ, పు. లంచము.

उत्क्रान्ति ఉత్క్రాన్తి, స్త్రీ. మీఁదికిఁబోవుట.

उत्क्रोश ఉత్క్రోశ, పు. లకుముకిపిట్ట; గోరువంక; పెన్నదపులుఁగు.

उत्क्षिप्त ఉత్క్షిప్త, వి. ఎగఁజిమ్మఁబడినది.

उत्क्षेप ఉత్క్షేప, పు. ఎగఁజిమ్ముట.

उत्खचित ఉత్ఖచిత, వి. పొదుగఁబడినది; కలుపఁబడినది; కలిపినేయఁబడినది.

उत्खात ఉత్ఖాత, న. గజక్రీడ; విషమస్థలము. వి. పెల్లగింపఁబడినది.

उत्त ఉత్త, వి. తడిసినవస్తువు, ఆర్ద్రము.

उत्तंस ఉత్తంస, పు. పూఁగమ్మ; సిగబంతి.

उत्तप्त ఉత్తప్త, వి. ఎండినమాంసము; కదలినది; కాచఁబడినది.

उत्तम ఉత్తమ, వి. ప్రధానుఁడు.

उत्तमर्ण ఉత్తమర్ణ, వి. అప్పిచ్చినవాఁడు.

उत्तमा ఉత్తమా, స్త్రీ. ఉత్తమస్త్రీ; ఉత్తమురాలు; చిఱుపాల. వి. ముఖ్యము; (వ్యాకరణమందు)కడపటిది.

उत्तमाङ्ग ఉత్తమాఙ్గ, న. తల, శిరస్సు.

उत्तम्भन ఉత్తమ్భన, న. నిలుపుట; పొడిగించుట.

उत्तम्भित ఉత్తమ్భిత, వి. నిలుపఁబడినది; పొడిగింపఁబడినది.

उत्तर ఉత్తర, పు. సామంతుని చేరువనున్నరాజు; విరాటునికొడుకు. న. అడిగినదానికి జవాబు చెప్పుట. వి. మీఁద; ఉత్తరదేశము; శ్రేష్ఠము.

उत्तरक्रिया ఉత్తరక్రియా, స్త్రీ. మృతులకుఁ జేసెడి అపరకర్మము.

उत्तरङ्ग ఉత్తరఙ్గ, న. కడపకుసరిమీదికమ్మి. వి. లేచునట్టి అలలుగలది.

उत्तरण ఉత్తరణ, న. దాఁటుట.

उत्तरतर ఉత్తరతర, వి. ఇంకయుముందు; దూరమునందు.

उत्तरत्र ఉత్తరత్ర, అ. వెనుక; మున్ముందు; క్రిందు.

उत्तरपक्ष ఉత్తరపక్ష, పు. ఉత్తరపార్శ్వము; కృష్ణపక్షము; సిద్ధాంతము.

उत्तरफल्गुनी ఉత్తరఫల్గునీ, స్త్రీ. నక్షత్రవిశేషము.

उत्तरभद्रपदा ఉత్తరభద్రపదా, స్త్రీ. నక్షత్రవిశేషము.

उत्तरवास ఉత్తరవాస, న. ఉత్తరీయము.

उत्तरसाक्षी ఉత్తరసాక్షీ, పు. సాక్షులగుటకు సాక్షి.

उत्तरा ఉత్తరా, స్త్రీ. ఉత్తరపుదిక్కు; నక్షత్రవిశేషము; విరాటుని కూఁతురు.

उत्तरायण ఉత్తరాయణ, న. అక్షరేఖకుత్తరమునఁ గల సూర్యుని మార్గము.

उत्तराषाढा ఉత్తరాషాఢా, స్త్రీ. నక్షత్ర విశేషము.

उत्तरासङ्ग ఉత్తరాసఙ్గ, పు. ఉత్తరీయము, బయిరవాసము.

उत्तरीय ఉత్తరీయ, న. ఉత్తరీయము, బయిరవాసము.

उत्तरेद्युस् ఉత్తరేద్యుస్, అ. మఱునాఁడు. [మఱిమఱి.

उत्तरोत्तर ఉత్తరోత్తర, వి. పై పై;

उत्तान ఉత్తాన, వి. లోఁతులేనిది; వెలికిలినది.

उत्तानशय ఉత్తానశయ, పు. వెలికిలి పరుండు బిడ్డ, డింభుఁడు.

उत्तारक ఉత్తారక, వి. దాఁటించువాఁడు; రక్షకుఁడు; శివుఁడు.

उत्ताल ఉత్తాల, వి. పొడవైనది; మేలైనది; కఠినమైనది. పు. తోఁకలేని కోఁతి, వాలిఁడి.

उत्तीर्ण ఉత్తీర్ణ, వి. దాఁటఁబడినది.

उत्तुङ्ग ఉత్తుఙ్గ, వి. పొడవైనది.

उत्तेजक ఉత్తేజక, వి. ప్రేరేపకుఁడు; వాఁడిచేయువాఁడు; నడపువాఁడు.

उत्तेजन ఉత్తేజన, న. ప్రేరేఁచుట; వాఁడిచేయుట; నడపుట; పుచ్చుట.

उत्तेजित ఉత్తేజిత, వి. ప్రేరేపఁబడినది; వాఁడిచేయఁబడినది; నడపఁబడినది; పుచ్చఁబడినది. [ము.

उत्त्रास ఉత్త్రాస, పు. మిక్కిలి భయ

उत्थ ఉత్థ, వి. నిలిచినది; పుట్టినది.

उत्थान ఉత్థాన, న. కూర్చుండిలేచుట; పురుషప్రమాణము; ప్రయత్నము; ముంగిలి; యుద్ధము; మలమున్జారెడిరోగవిశేషము; సంతోషము; సమాప్తి; సైన్యము.

उत्थापक ఉత్థాపక, వి. లేపునది.

उत्थापन ఉత్థాపన, న. లేపుట.

उत्थापित ఉత్థాపిత, వి. లేపఁబడినది.

उत्थित ఉత్థిత, వి. లేచినది; పుట్టినది; పెరిగినది; యత్నించినది.

उत्थिति ఉత్థితి, స్త్రీ. లేచుట ; వృద్ధిఁబొందుట; పుట్టుక. [పుట్టుక.

उत्पतन ఉత్పతన, న. ఎగయుట ;

उत्पतित ఉత్పతిత, వి. ఎగసినది; పుట్టినది.

उत्पतितृ ఉత్పతితృ, వి. ఎగిరెడు స్వభావముగలవాఁడు.

उत्पतिष्णु ఉత్పతిష్ణు, వి. ఎగిరెడు స్వభావముగలవాఁడు.

उत्पत्ति ఉత్పత్తి, స్త్రీ. జననము,పుట్టుక.

उत्पथ ఉత్పథ, పు. తప్పుదారి, కాని త్రోవ. [నది.

उत्पन्न ఉత్పన్న, వి. ఉత్థితము, పుట్టి

उत्पल ఉత్పల, న. కలువ; చెంగల్వ కోష్టు. [మామెన.

उत्पलशारिबा ఉత్పలశారిబా, స్త్రీ.

उत्पलिनी ఉత్పలినీ, స్త్రీ. నల్లకలువ.

उत्पाटन ఉత్పాటన, న. పెఱుకుట.

उत्पाटित ఉత్పాటిత, వి. పెఱుకఁబడినది.

उत्पात ఉత్పాత, పు. అవశకునము.

उत्पादक ఉత్పాదక, పు. కలిగించేవాఁడు; తండ్రి; శరభము. వి. కలిగించేనది. [కలిగించుట.

उत्पादन ఉత్పాదన, పు. ఆపాదనము,

उत्पादित ఉత్పాదిత, వి. ఆపాదితము, కలిగింపఁబడినది.

उत्पिञ्जर ఉత్పిఞ్జర, వి. గూటినుండి తప్పినది; మిక్కిలి తాఱుమాఱైనది.

उत्पिञ्जल ఉత్పిఞ్జల, వి. గూటినుండి తప్పినది; మిక్కిలి తాఱుమాఱైనది.

उत्पिब ఉత్పిబ, పు. చకోరపక్షి, వెన్నెలపులుఁగు.

उत्पीड ఉత్పీడ, పు. పితుకుట; వెల్లువ; కారుట; నురుఁగు.

उत्प्रसव ఉత్ప్రసవ, పు. గర్భస్రావము, కడుపుదిగఁబడుట.

उत्प्रास ఉత్ప్రాస, పు. మర్మము దూఁటిపోఁఱ నాడెడు పరిహాసము.

उत्प्रेक्षा ఉత్ప్రేక్షా, స్త్రీ. ఒక అర్థాలంకారము; హెచ్చరికలేమి.

उत्फाल ఉత్ఫాల, పు. గంతు, దుముకు; దూఁకుటకు సిద్ధమై యుండెడి వైఖరి.

उत्फुल्ल ఉత్ఫుల్ల, వి. వికసించినది; బలిసినది.

उत्स ఉత్స, పు. ఊట, చెలమ, నీటిపట్టు.

उत्सङ्ग ఉత్సఙ్గ, పు. ఒడి; తొడ; అభినయహస్తవిశేషము.

उत्सर्ग ఉత్సర్గ, పు. త్యాగము; దానము; న్యాయము; విడుపు; సామాన్యము.

उत्सर्गतस् ఉత్సర్గతస్, అ. సామాన్యముగ, సామాన్యవిధిగ.

उत्सर्जन ఉత్సర్జన, న. త్యాగము; విడుపు.

उत्सर्जित ఉత్సర్జిత, వి. విడువఁబడినది.

उत्सर्पिन् ఉత్సర్పిన్, వి. పైకెగయునది; అసించునది.

उत्सव ఉత్సవ, పు. పండుగ; కోరి కలుకొనసాగుట; గర్వము; కోపము. [గించుట; పైకెత్తుట.

उत्सादन ఉత్సాదన, న. నలుఁగు; పెల్ల

उत्सादित ఉత్సాదిత, వి. నలుఁగు పెట్టఁబడినది; పెల్లగింపఁబడినది; పైకెత్తఁబడినది.

उत्सारक ఉత్సారక, పు. రక్షకభటుఁడు; ద్వారపాలకుఁడు.

उत्सारण ఉత్సారణ, న. కదలించుట.

उत्सारित ఉత్సారిత, వి. కదలింపఁబడినది.

उत्साह ఉత్సాహ, పు. ప్రయత్నము; సూత్రము. [రసము.

उत्साहवर्धन ఉత్సాహవర్ధన, న. వీర

उत्साहा ఉత్సాహా, స్త్రీ. ఇత్తడి.

उत्सिक्त ఉత్సిక్త, వి. అతిశయించినది; గర్వించినది; పొంగినది; ప్రోక్షింపఁబడినది.

उत्सुक ఉత్సుక, వి. ఇష్టమైనకార్యమునందు ఉద్యోగించినవాఁడు.

उत्सूत्र ఉత్సూత్ర, వి. కట్టఁబడనిది; వదులైనది.

उत्सृष्ट ఉత్సృష్ట, వి. ఇయ్యఁబడినది; విడువఁబడినది.

उत्सेक ఉత్సేక, పు. అతిశయము; గర్వము; పొంగు; ప్రోక్షణము.

उत्सेध ఉత్సేధ, పు. శరీరము; పొడవు.

उदक् ఉదక్, అ. మీఁదు; ఉత్తరపు దిక్కుగా.

उदक ఉదక, న. జలము, నీరు.

उदक्त ఉదక్త, వి. చేదఁబడినది.

उदक्या ఉదక్యా, స్త్రీ. రజస్వల, ముట్టుది. [యణము.

उदगयन ఉదగయన, న. ఉత్తరా

उदग्र ఉదగ్ర, వి. పొడవైనది; భయంకరమైనది.

उदङ्मुख ఉదఙ్ముఖ, వి. ఉత్తరాభిముఖుఁడు, ఉత్తరపుదిక్కుఁ జూచెడి ముఖముగలవాఁడు. [దిక్కు-ది.

उदच् ఉదచ్, వి. మీఁది; ఉత్తరపు

उदज ఉదజ, పు. పసులఁద్రోలుట. వి. నీటఁ బుట్టినది.

उदञ्चन ఉదఞ్చన, న. మూఁకుడు; విజృంభించుట; పైకివైచుట.

उदञ्चित ఉదఞ్చిత, వి. విజృంభించినది; పైకి వైవఁబడినది.

उदधि ఉదధి, పు. సముద్రము, కడలి.

उदधिमेखला ఉదధిమేఖలా, స్త్రీ. భూమి, నేల.

उदन् ఉదన్, న. జలము, నీరు.

उदन्त ఉదన్త, పు. వృత్తాంతము, సుద్ది.

उदन्या ఉదన్యా, స్త్రీ. నీళ్లుతాఁగ నిచ్ఛ, నీరువట్టు.

उदन्वत् ఉదన్వత్, పు. సముద్రము, కడలి.

उदपान ఉదపాన, పు. న. కూపము, నుయ్యి.

उदय ఉదయ, పు. పుట్టుక; ఉన్నతి; తూర్పుకొండ; పొడవు.

उदयन ఉదయన, న. లేచేట; పైకి వచ్చేట.

उदयनीया ఉదయనీయా, స్త్రీ. సమాప్తేష్టి.

उदर ఉదర, న. కడుపు; యుద్ధము.

उदरिल ఉదరిల, వి. పెద్దకడుపున్న వాఁడు, తుందిలుఁడు.

उदर्क ఉదర్క, పు. రాఁగలకాలము; రాఁగలఫలము; ఉమ్మెత్తముల్లు.

उदर्चिस् ఉదర్చిస్, పు. అగ్ని. వి. పైకెగయుచుమంటలుగలది.

उदवसित ఉదవసిత, న. గృహము, ఇల్లు.

उदश्वित् ఉదశ్విత్, పు. సగము నీళ్లు చేర్చిన మజ్జిగ.

उदस्त ఉదస్త, వి. తొలఁగింపఁబడిన వాఁడు.

उदाकर ఉదాకర, పు. సముద్రము, [కడలి.

उदात्त ఉదాత్త, పు. వేదమునందలి స్వరవిశేషము; ఒక అర్థాలంకారము. వి. గొప్పవాఁడు; దయగలవాఁడు; ఇచ్చువాఁడు; ఒప్పిదము గలవాఁడు.

उदान ఉదాన, పు. కంఠమునందలి గాలి; పాము; బొడ్డు.

उदारं ఉదారం, అ. బిగ్గరగా ; ఆక్షేపణలతో.

उदार ఉదార, పు. ధాన్యవిశేషము; ఊదరలు. వి. ఇచ్చువాఁడు;గొప్పవాఁడు; తిన్నదనముగలవాఁడు.

उदारक ఉదారక, పు. కొఱ్ఱలు.

उदावर्त ఉదావర్త, పు. ప్రేవుల ప్రతిబంధకమువలనఁగల్గెడి మలమూత్ర సంబంధమగు రోగవిశేషము.

उदास ఉదాస, పు. తగులమి, అక్కఱలేమి.

उदासीन ఉదాసీన, పు. దండెత్తిపోవువానికి మిత్రుఁడగువాని దేశమునకు నావలిదేశపురాజు. వి. తగులనివాఁడు; అక్కఱలేనివాఁడు.

उदास्थित ఉదాస్థిత, పు. వాకిటికావలివాఁడు; స్వకర్మమును వదలిన ముని; వేగులవాఁడు.

उदाहरण ఉదాహరణ, న. చెప్పెడి యర్థమునకు సరితూఁగునట్లు ఎత్తి చూపెడు అర్థాంతరము, తెలివిడి.

उदाहार ఉదాహార, పు. ఉదాహరణము.

उदाहृत ఉదాహృత, వి. ఉదాహరింపఁబడినది. [నది.

उदित ఉదిత, వి. చెప్పఁబడినది; పుట్టి

उदीची ఉదీచీ, స్త్రీ. ఉత్తరపుదిక్కు.

उदीचीन ఉదీచీన, వి. ఉత్తరపుదిక్కుది.

उदीच्य ఉదీచ్య, న. కురువేరు. పు. శరావతీనదియెల్లగాఁగల పశ్చిమోత్తరముల మధ్యదేశము. వి. ఉత్తరపు దిక్కుది.

उदीर्ण ఉదీర్ణ, వి. ఉదారము, గొప్పది.

उदुम्बर ఉదుమ్బర, పు. మేడి; గడప; కుష్ఠభేదము; నపుంసకుఁడు, పేడి. న. రాగి; ఇత్తడి.

उदुम्बरपर्णी ఉదుమ్బరపర్ణీ, స్త్రీ. దంతి.

उदूखल ఉదూఖల, పు. ఱోలు; గుగ్గిలపుచెట్టు.

उदूढ ఉదూఢ, వి. పెండ్లియయినది; బలిసినది; వహింపఁబడినది.

उदेष्यत् ఉదేష్యత్, వి. వృద్ధిఁజెందెడిది; పైకిలేచునది.

उद्गत ఉద్గత, వి. భేదించుకొని వెలికురికినది.

उद्गम ఉద్గమ, పు. ఎగపు; పుట్టుక; నిలువుగ నిలఁబడుట.

उद्गमनीय ఉద్గమనీయ, న. ఉదికిన వస్త్రము. వి. ఎగయఁదగినది.

उद्गरण ఉద్గరణ, న. క్రక్కుడు; త్రేఁపు.

उद्गाढं ఉద్గాఢం, అ. మిక్కిలిగా, అధికముగా.

उद्गाढ ఉద్గాఢ, వి. వెల్లు, అధికము.

उद्गातृ ఉద్గాతృ, పు. యజ్ఞమునందు సామవేదతంత్రము నడపువాఁడు.

उद्गार ఉద్గార,పు. క్రక్కుడు; త్రేఁపు; ఉమ్మి, ఎంగిలి.

उद्गाल ఉద్గాల, పు. క్రక్కుడు; ఉమ్మి.

उद्गीथ ఉద్గీథ, పు. సామవేదగానము; సామవేదముయొక్క రెండవ భాగము.

उद्गूर्ण ఉద్గూర్ణ, వి. పైకెత్తఁబడినది.

उद्ग्राह ఉద్గ్రాహ, పు. ఉగ్గము; ఎగఁబట్టుట.

उद्ग्रीव ఉద్గ్రీవ, వి. పైకెత్తఁబడిన మెడగలవాఁడు; గర్వముగలవాఁడు.

उद्घ ఉద్ఘ, వి. ప్రశస్తమైనది,గొప్పది.

उद्घन ఉద్ఘన, పు. చెక్కెడుమ్రానికి ఊఁతగా క్రిందనుంచుకొనెడి బల్ల లోనగునది, దాయి.

उद्घाटन ఉద్ఘాటన, న. ఏతము; ఉగ్గడించుట; భేదించుట; బీగము, తాళపుచెవి. వి. తెఱచేనట్టిది; తాళము తీయునట్టిది.

उद्घाटित ఉద్ఘాటిత, వి. ఉగ్గడింపఁబడినది; భేదింపఁబడినది.

उद्घात ఉద్ఘాత, పు. ఇనుపగుదియ; కాలితొట్రుపాటు; దెబ్బ; ప్రారంభము.

उद्घुष्ट ఉద్ఘుష్ట, వి. ఉద్ఘోషింపఁబడినది.

उद्दंश ఉద్దంశ, పు. మత్కుణము, నల్లి.

उद्दण्ड ఉద్దణ్డ, పు. పొడవైనది; [ఎక్కువైనది.

उद्दान ఉద్దాన, న. కట్టు; మరుపుట.

उद्दाम ఉద్దామ, పు. వరుణుఁడు; యముఁడు. వి. కట్టులేనివాఁడు; స్వతంత్రుఁడు.

उद्दाल ఉద్దాల, వి. విగిగి చెట్టు.

उद्दित ఉద్దిత, వి. బద్ధము, కట్టఁబడినది.

उद्दिन ఉద్దిన, న. పట్టపగలు.

उद्दिष्ट ఉద్దిష్ట, వి. ఉద్దేశింపఁబడినది.

उद्दीपक ఉద్దీపక, పు. కొండచీమ. వి. వెలిఁగించునది.

उद्दीपन ఉద్దీపన న. వెలుఁగుట; విభావభేదము; ఆలంబనగుణాదికము.

उद्देश ఉద్దేశ, పు. గుఱి, లక్ష్యము; సంగ్రహవివరణము.

उद्देश्य ఉద్దేశ్య, వి. గుఱింపఁదగినది.

उद्द्राव ఉద్ద్రావ, పు. ఈడఁబోక; పాఱిపోవుట; తొలఁగుట.

उद्धत ఉద్ధత, వి. గర్వించినది.

उद्धति ఉద్ధతి, స్త్రీ. ఆధిక్యము; మదము, గర్వము.

उद्धरण ఉద్ధరణ, న. పెకలించుట; మీఁదికెత్తుట; వాంతియొత్తిన యన్నము.

उद्धरणी ఉద్ధరణీ, స్త్రీ. నీళ్లెత్తి చేతఁబోసికొనెడు లోహసాధనవిశేషము.

उद्धर्तृ ఉద్ధర్తృ, పు. ఉద్ధరించువాఁడు.

उद्धर्ष ఉద్ధర్ష, పు. ఉత్సవము, పండుగ.

उद्धव ఉద్ధవ, పు. పండుగ; యజ్ఞవహ్ని; ఒకయాదవుఁడు.

उद्धान ఉద్ధాన, న. పొయ్యి.

उद्धार ఉద్ధార, పు. ఉద్దరువు; అప్పు; పైకెత్తుట; లేవనెత్తుట.

उद्धारक ఉద్ధారక, వి. ఉద్ధరించువాఁడు.

उद्धारण ఉద్ధారణ, న. ఉద్ధరించుట.

उद्धुर ఉద్ధుర, వి. బరువైనది; దట్టమైనది; నిలుకడైనది.

उद्धूत ఉద్ధూత, వి. మీఁదికి కదలింపఁబడినది.

उद्धूलन ఉద్ధూళన, న. పొడివిభూతి నలఁదికొనుట; పొడిని చిలుకరించుట.

उद्धृत ఉద్ధృత, వి. పయికెత్తఁబడినది; చేఁదఁబడినది; అనుభవించివిడువఁబడినది.

उद्धृति ఉద్ధృతి, స్త్రీ. గర్వము; పైకెత్తుట.

उद्बन्ध ఉద్బన్ధ, పు. ఉరితీయుట.

उद्बन्धन ఉద్బన్ధన, న. ఉరితీయుట.

उद्बुद्ध ఉద్బుద్ధ, వి. తలఁపునకు వచ్చినది; మేలుకొన్నది; వికసించినది.

उद्बोध ఉద్బోధ, పు. తలఁపు; మేలుకొలు; వికాసము.

उद्बोधक ఉద్బోధక, పు. సూర్యుఁడు. వి. తలఁపునకుఁదెచ్చువాఁడు; మేలుకొలుపువాఁడు.

उद्बोधन ఉద్బోధన, న. తలఁపునకుఁదెచ్చుట.

उद्भट ఉద్భట, పు. సూర్యుఁడు; తాఁబేలు. వి. అధికుఁడు.

उद्भव ఉద్భవ, పు. జననము, పుట్టుక.

उद्भावयितृ ఉద్భావయితృ, వి. పైకి లేపునది; ఔన్నత్యమునందఁజేయునది.

उद्भासित ఉద్భాసిత, వి. ప్రకాశితము, వెలిఁగింపఁబడినది.

उद्भिज ఉద్భిజ్జ, వి. భూమిని భేదించుకొనిపుట్టునది, తరుగుల్మాది.

उद्भित् ఉద్భిత్, వి. భూమిని భేదించుకొనిపుట్టునది, తరుగుల్మాది.

उद्भिद ఉద్భిద, వి. భూమిని భేదించుకొనిపుట్టునది, తరుగుల్మాది.

उद्भिन्न ఉద్భిన్న, వి. విరిసినది.

उद्भूत ఉద్భూత, వి. పుట్టినది; పొడవైనది.

उद्भूति ఉద్భూతి, స్త్రీ. జనించుట, పుట్టు.

उद्भेद ఉద్భేద, పు. ఎగవచ్చుట; పుట్టుక.

उद्भ्रम ఉద్భ్రమ, పు. ఉబ్బించుట, ఊర్ధ్వభాగమును కదలించుట; అవ్యవస్థితచిత్తత; చమత్కారము.

उद्भ्रान्त ఉద్భ్రాన్త, వి. తిరుగుడుపడినది.

उद्यत ఉద్యత, వి. యత్నించినది; పైకెత్తఁబడినది.

उद्यति ఉద్యతి, స్త్రీ. యత్నము, కడక.

उद्यम ఉద్యమ, పు. యత్నము, కడక.

उद्यान ఉద్యాన, న. రాజుయొక్క సాధారణపుతోఁట; ప్రయోజనము; వెడలుట.

उद्यापन ఉద్యాపన, న. వెడలించుట.

उद्युक्त ఉద్యుక్త, వి. ఉద్యోగించినది.

उद्योग ఉద్యోగ, పు. యత్నము, కడక.

उद्योत ఉద్యోత, పు. ప్రకాశము, వెలుఁగు.

उद्र ఉద్ర, పు. నీరుపిల్లి.

उद्रिक्त ఉద్రిక్త, వి. ఉద్రేకించినది.

उद्रेक ఉద్రేక, పు. విజృంభణము; అతిశయము.

उद्वर्तन ఉద్వర్తన, న. ఎగయుట; నలుఁగు; రాయిడి. వి. అతిక్రమించిన నడతగలది.

उद्वह ఉద్వహ, పు. కొడుకు; పెండ్లి. వి. పైకెత్తువాఁడు.

उद्वहन ఉద్వహన, న. ఎగఁబట్టుట; పెండ్లాడుట.

उद्वहा ఉద్వహా, స్త్రీ. కూఁతురు.

उद्वान्त ఉద్వాన్త, పు. మదములేని యేనుఁగు. వి. క్రక్కఁబడినది; భేదించుకొని వెలికుఱికినది.

उद्वासन ఉద్వాసన, న. తొలఁగించుట; వధించుట.

उद्वाह ఉద్వాహ, పు. వివాహము, పెండ్లి.

उद्वाहन ఉద్వాహన, న. పెండ్లాడుట; ఉత్కంఠ. [త్రాడు.

उद्वाहिनी ఉద్వాహినీ, స్త్రీ. రజ్జువు,

उद्विग्न ఉద్విగ్న, వి. వ్యవస్థతప్పినది; వెఱపునొందినది.

उद्वीक्षण ఉద్వీక్షణ, న. మీఁదుచూచుట.

उद्वृत्त ఉద్వృత్త, వి. గర్వించినది.

उद्वृत्ति ఉద్వృత్తి, స్త్రీ. ఉద్ధతి, గర్వము.

उद्वेग ఉద్వేగ, పు. ఉబ్బించుట; ఊర్ధ్వభాగమును కదలించుట; అవ్యవస్థితచిత్తత; చమత్కారము; వెఱపు. న. పోఁక.

उद्वेजन ఉద్వేజన, న. వెఱపు; కలఁత.

उद्वेजित ఉద్వేజిత, వి. వెఱపింపఁబడినది; కలఁతపెట్టఁబడినది.

उद्वेप ఉద్వేప, పు. కదలుట, వణఁకు.

उद्वेल ఉద్వేల, వి. అగ్గలము.

उद्वेष्टन ఉద్వేష్టన, న. చుట్టుకొనుట.

उद्वेष्टित ఉద్వేష్టిత, వి. చుట్టుకోఁబడినది.

उध्य ఉధ్య, పు. పడమటనుండి తూర్పునకు ప్రవహించు ఏఱు.

उन्दुरु ఉన్దురు, పు. ఎలుక; పందికొక్కు; చుంచు.

उन्नत ఉన్నత, వి. పొడవైనది.

उन्नतानत ఉన్నతానత, వి. స్వభావముచేత పొడవై ఉపాధివశమున నించుకవంగినది. [పొడవు.

उन्नति ఉన్నతి, స్త్రీ. ఔన్నత్యము,

उन्नद्ध ఉన్నద్ధ, వి. పొడవైనది.

उन्नमन ఉన్నమన, న. పైకెత్తుట.

उन्नमित ఉన్నమిత, వి. పైకెత్తఁబడినది.

उन्नम्र ఉన్నమ్ర, వి. ఉన్నతమైన.

उन्नय ఉన్నయ, పు. మీఁదికెత్తుట; ఊహించుట.

उन्नाय ఉన్నాయ, పు. మీఁదికెత్తుట; ఊహించుట.

उन्नाह ఉన్నాహ, న. పుల్లనీళ్లు.

उन्निद्र ఉన్నిద్ర, వి. మేలుకొన్నది; వికసించినది.

उन्नेतृ ఉన్నేతృ, పు. యాగమందలి పదునార్గురు హోతలలో నొకఁడు.

उन्मज्जन ఉన్మజ్జన, న. మునిఁగి లేచుట.

उन्मत्त ఉన్మత్త, పు. ఉమ్మెత్త. వి. వెఱ్ఱెత్తినది.

उन्मदन ఉన్మదన, వి. మరులుగొన్నవాఁడు, కామాతురుఁడు.

उन्मदित ఉన్మదిత, వి. ఉమ్మాదము పట్టినవాఁడు.

उन्मदिष्णु ఉన్మదిష్ణు, వి. ఉమ్మాదము పట్టినవాఁడు.

उन्मनस् ఉన్మనస్, వి. ఉత్కంఠకలవాఁడు.

उन्मन्थ ఉన్మన్థ, పు. చంపుట; చిలుకుట.

उन्मन्थन ఉన్మన్థన, న. కదలించుట; చంపుట. [నది.

उन्मन्थित ఉన్మన్థిత, వి. కదలింపఁబడి

उन्मयूख ఉన్మయూఖ, వి. ప్రకాశమైనది.

उन्माथ ఉన్మాథ, పు. వధించువాఁడు; చంపుట; బోను.

उन्माद ఉన్మాద, పు. ఉమ్మాదము; భూతావేశాదులచేతఁ గలిగిన చిత్తచాంచల్యము.

उन्मादक ఉన్మాదక, వి. ఉన్మదితుఁడు.

उन्मादवत् ఉన్మాదవత్, వి. వెఱ్ఱియెత్తినవాఁడు.

उन्मान ఉన్మాన, న. తులామానము, తూనిక. [త్రోవ.

उन्मार्ग ఉన్మార్గ, వి. చెడ్డనడత; తప్పు

उन्मार्जन ఉన్మార్జన, న. ప్రాయశ్చిత్తము; కడుగుట.

उन्मिषित ఉన్మిషిత, వి. విరిసినది.

उन्मीलन ఉన్మీలన, న. వికసించుట, విరియుట.

उन्मीलित ఉన్మీలిత, వి. విరిసినది.

उन्मुख ఉన్ముఖ, వి. మీఁదు చూచునది.

उन्मुद्र ఉన్ముద్ర, వి. విరిసినది.

उन्मूल ఉన్మూల, వి. వేరు తెగినది; అడుగుతోఁ జెడినది.

उन्मूलित ఉన్మూలిత, వి. వేరు త్రెంపఁబడినది; అడుగుతోఁ జెరుపఁబడినది.

उन्मेष ఉన్మేష, పు. వికాసము; సంతసము; ఱెప్పపాటు.

उप ఉప, అ. సమీపము; దాపు.

उपकण्ठ ఉపకణ్ఠ, న. దాపు. వి. దాపైనది. [గొఱిమట్టు.

उपकरण ఉపకరణ, న. సాధనము,

उपकर्तृ ఉపకర్తృ, పు. ఉపకరించువాఁడు, మేలుచేయువాఁడు.

उपकार ఉపకార, పు. మేలు; చెదరిన పువ్వులోనగునది.

उपकारिका ఉపకారికా, స్త్రీ. ఉపకారముచేసెడు స్త్రీ; ఉప్పరిగ; ఉక్కళి.

उपकारिन् ఉపకారిన్, వి. ఉపకారము చేయువాఁడు, ఉపకర్త.

उपकार्या ఉపకార్యా, స్త్రీ. ఉప్పరిగ. వి. ఉపకరింపఁదగినది.

उपकुञ्चिका ఉపకుఞ్చికా, స్త్రీ. చిట్టేలకి; నల్లజీలకఱ్ఱ.

उपकुल्या ఉపకుల్యా, స్త్రీ. పిప్పలి.

उपकृत ఉపకృత, న. ప్రయోజనము. వి. ఉపకరింపఁబడినది.

उपकृति ఉపకృతి, స్త్రీ. ఉపకారము, మేలు.

उपक्रम ఉపక్రమ, పు. ఉపాయము నెఱింగి ప్రారంభించుట; చికిత్స; మంత్రులులోనగువారిఁ బరీక్షించుట; విక్రమము.

उपक्रमणिका ఉపక్రమణికా, స్త్రీ. అవతారిక, ఉపోద్ఘాతము.

उपक्रोश ఉపక్రోశ, పు. నింద, దూఱు.

उपक्रोशन ఉపక్రోశన, న. నింద, దూఱు.

उपगत ఉపగత, వి. అంగీకరింపఁబడినది.

उपगति ఉపగతి, స్త్రీ. ప్రాప్తి, పొందు.

उपगम ఉపగమ, పు. అంగీకారము; సమీపించుట.

उपगातृ ఉపగాతృ, పు. ఉద్గాతతోఁ జేరిన పురోహితుఁడు.

उपगूढ ఉపగూఢ, వి. కౌఁగిలింపఁబడినది; దాఁచఁబడినది.

उपगूहन ఉపగూహన, న. కౌఁగిలింత; దాఁచుట.

उपग्रह ఉపగ్రహ, పు. అనుకూలించుట; ఉపయోగము; చెఱఁబడ్డది; చెఱ; సూర్యాది గ్రహణము.

उपग्रहण ఉపగ్రహణ, న. క్రిందనుండి

లాఁగి పట్టుకొనుట, పట్టుకొనుట; లోఁబఱచుకొనుట; వేదాధ్యయనము.

उपग्राह ఉపగ్రాహ, పు. బహుమతి యొసఁగుట; బహుమతి, కానుక.

उपग्राह्य ఉపగ్రాహ్య, న. బహుమతి; ఉపహారము, కానుక.

उपघात ఉపఘాత, పు. ఒరపిడి; నష్టము; విఘ్నము, అడ్డి. [ము, ప్రాపు.

उपघ्न ఉపఘ్న, పు. సమీపాశ్రయ

उपचक्षुस् ఉపచక్షుస్, న. ముక్కద్దము, సులోచనము.

उपचय ఉపచయ, పు. ప్రోవు, రాశి; పొడవు; వృద్ధి.

उपचर ఉపచర, పు. చికిత్స; దగ్గఱఁజేరుట; గోమహిష్యాది గర్భగ్రహణము, వెద; గోమహిష్యాది ప్రథమగర్భము.

उपचरित ఉపచరిత, వి. సేవింపఁబడినవాఁడు, ఉపాసితుఁడు.

उपचार ఉపచార, పు. సమ్మానము; ఊడిగము; లంచము; వాడుక.

उपचित ఉపచిత, వి. కాలినది; కూడఁబెట్టినది; వర్ధిల్లినది.

उपचित्रा ఉపచిత్రా, స్త్రీ. ఎలుకజీడి.

उपच्छन्दन ఉపచ్ఛన్దన, న. సమాధానము చేయుట.

उपजन ఉపజన, పు. వృద్ధి, మిక్కుటముగాఁ జేరుట. [యము.

उपजाप ఉపజాప, పు. భేదోపా

उपजापक ఉపజాపక, పు. భేదము పుట్టించువాఁడు; రాజద్రోహి.

उपजिह्विका ఉపజిహ్వికా, స్త్రీ. కొండనాలుక.

उपजीवक ఉపజీవక, పు. ఒకరిననుసరించి జీవించువాఁడు.

उपजीवन ఉపజీవన, న. జీవనము, బ్రదుకు.

उपजीविका ఉపజీవికా, స్త్రీ. జీవనోపాయము.

उपजीविन् ఉపజీవిన్, పు. ఒకరి ననుసరించిజీవించువాఁడు.

उपज्ञा ఉపజ్ఞా, స్త్రీ. ఉపదేశములేక తనంతట మొట్టమొదట పుట్టెడు జ్ఞానము.

उपतप्तृ ఉపతప్తృ, పు. రోగము, తెవులు.

उपताप ఉపతాప, పు. సంతాపము; రోగము; తొందర. [వనేల.

उपत्यका ఉపత్యకా, స్త్రీ. కొండచేరు

उपदंश ఉపదంశ, పు. ఊరుగాయ; కొఱుకురోగము.

उपदा ఉపదా, స్త్రీ. ఉపగ్రాహ్యము, కానుక. [నది.

उपदिष्ट ఉపదిష్ట, వి. ఉపదేశింపఁబడి

उपदेश ఉపదేశ, పు. హితవచనము.

उपदेष्टृ ఉపదేష్టృ, పు. ఉపదేశించువాఁడు, ఉపదేశకుఁడు. [వడి.

उपद्रव ఉపద్రవ, పు. విప్లవము, వ్యా

उपद्रष्टृ ఉపద్రష్టృ, పు. కార్యముల విచారించుకొనువాఁడు. [ధర్మము.

उपधर्म ఉపధర్మ, పు. పాషండ

उपधर्माध्यक्ष ఉపధర్మాధ్యక్ష, పు. రెండవన్యాయాధిపతి.

उपधा ఉపధా, స్త్రీ. ధర్మార్థకామములచేత మంత్రులోనగువారి చిత్తమును పరీక్షించుట; (వ్యాకరణమున) కడపటియక్షరమునకు ముందటి యక్షరము.

उपधान ఉపధాన, న. తలగడ; విషము; స్నేహము.

उपधि ఉపధి, పు. కపటము; బండికల్లు.

उपनक्षत्र ఉపనక్షత్ర, న. క్రిందినక్షత్రము. [ప్రదేశము.

उपनगर ఉపనగర, న. పేఁట; పరిసర

उपनय ఉపనయ, పు. దగ్గఱకుఁదెచ్చుట; వడుగు, ఉపనాయము.

उपनयन ఉపనయన, న. దగ్గఱకుఁదెచ్చుట; వడుగు. [పేరు.

उपनामन् ఉపనామన్, న. ఇంటి

उपनायक ఉపనాయక, పు. నాటకాదికావ్యములం దవ్యవహితుండగు రెండవనాయకుఁడు; జారుఁడు, అంకుమగఁడు.

उपनाह ఉపనాహ, పు. తంతిచుట్టెడుబిరడ; పుంటిమీఁద పూసెడు మందు.

उपनिक्षेप ఉపనిక్షేప, పు. ఒకరియొద్ద భద్రముగానిచ్చియున్నధనము.

उपनिधि ఉపనిధి, స్త్రీ. చెప్పక చూపక యుంచినయిల్లడ, వాడిక.

उपनिपातिन् ఉపనిపాతిన్, వి. ఆకస్మికముగావచ్చునది.

उपनिवेशित ఉపనివేశిత, వి. స్థాపితమైనది; పెట్టఁబడినది.

उपनिषद् ఉపనిషద్, స్త్రీ. వేదాంతము; ధర్మము; ఏకాంతము.

उपनिष्कुर ఉపనిష్కుర, న. శత్రువును బట్టుటకై పొంచెడు పొంచే; ఉక్కుళము.

उपनीत ఉపనీత, వి. వడుగైనవాఁడు, సమీపమునకు తేఁబడినవాఁడు.

उपनेतृ ఉపనేతృ, పు. సమీపమునకుఁ దెచ్చెడివాఁడు; ఉపనయనము చేసెడిగురువు.

उपन्यास ఉపన్యాస, పు. ఏదేనియొక విషయము నెత్తి విస్తరించిచెప్పుట; దగ్గఅనుంచుట. [మగఁడు.

उपपति ఉపపతి, పు. జారుఁడు, ఱంకు

उपपत्ति ఉపపత్తి, స్త్రీ. కలిమి; అంతము; అర్హత; కారణము; దృష్టాంతము; పుట్టుక; వృత్తాంతము.

उपपद ఉపపద, వి. ఉపసర్గము; క్రియావిశేషము; ముందుగా చేరుచున్నపదము. [పుట్టినది.

उपपन्न ఉపపన్న, వి. ఉపపత్తికలది;

उपप्लव ఉపప్లవ, పు. ఉత్పాతము; ఉపద్రవము; రాహువు.

उपप्लविन् ఉపప్లవిన్, వి. ఉపద్రవమును గలిగిన.

उपबर्ह ఉపబర్హ, పు. తలగడ; ఉపధానము.

उपबर्हण ఉపబర్హణ, న. తలగడ; ఉపధానము.

उपबृंहण ఉపబృంహణ, న. చక్కఁగా పెరుగుట, సంవృద్ధి.

उपबृंहित ఉపబృంహిత, వి. చక్కఁగా పెరిగినది, సంవర్ధితము.

उपभुक्त ఉపభుక్త, వి. అనుభవింపఁబడినది.

उपभृत् ఉపభృత్, స్త్రీ. స్రుగ్భేదము.

उपभोग ఉపభోగ, పు. అనుభవము.

उपभोग्य ఉపభోగ్య, వి. అనుభవింపఁదగినది. [కష్టము.

उपमर्द ఉపమర్ద, పు. ఒరయిక; నింద;

उपमा ఉపమా, స్త్రీ. పోలిక; పోల్పదగిన చంద్రాది; ఒకయర్థాలంకారము.

उपमातृ ఉపమాతృ, స్త్రీ. దాది. వి. ఉపమానము చెప్పెడువాఁడు.

उपमान ఉపమాన, న. పోలిక; పోల్పఁదగిన చంద్రాది.

उपमिति ఉపమితి, స్త్రీ. ఉపమానము, పోలిక.

उपमेय ఉపమేయ, న. పోలికయందలి విషయము. వి. పోల్పఁదగినది.

उपयन्तृ ఉపయన్తృ, పు. పెనిమిటి, మగఁడు. [పెండ్లి.

उपयम ఉపయమ, పు. ఉద్వాహము,

उपयमिनी ఉపయమినీ, స్త్రీ. యజ్ఞీయమైనగరిఁటె.

उपयाचित ఉపయాచిత, న. అభీష్టసిద్ధికై దేవతలకీఁబడు ద్రవ్యము, మ్రొక్కుబడి.

उपयाम ఉపయామ, పు. ఉపయమము.

उपयुक्त ఉపయుక్త, వి. ఒదవుబడియైనది.

उपयोग ఉపయోగ, పు. ఒదవుబడి.

उपरक्त ఉపరక్త, వి. రాహువుచేపట్టఁబడినవాఁడు; (చంద్రుఁడు లేక సూర్యుఁడు) వ్యసనార్తుఁడు.

उपरक्षण ఉపరక్షణ, న. బెత్తములవారు సందడిలేక తొలఁగించుట; శిబిరరక్షణముకొఱకు చుట్టుఁబెట్టిన వెలుగులో నగునది (అనికొందఱు.)

उपरत ఉపరత, వి. ఉడిగినది.

उपरति ఉపరతి, స్త్రీ. ఉడుకువ; పురుషాయితము.

उपरम ఉపరమ, పు. ఉడుకువ.

उपराम ఉపరామ, పు. ఉడుకువ.

उपरि ఉపరి, అ. పయిన; తరువాత.

उपरिष्टात् ఉపరిష్టాత్, అ. పయిన.

उपरुद्ध ఉపరుద్ధ, వి. అడ్డగింపఁబడినది.

उपरोध ఉపరోధ, పు. అవరోధము, అడ్డగింత.

उपल ఉపల, పు. ఱాయి; రత్నము.

उपलक्षण ఉపలక్షణ, న. ఒకటినుద్దేశించి చెప్పఁబడినది సామాన్యధర్మముచే నితరస్థలములందుఁ గూడఁ బ్రవర్తించుట.

उपलब्ध ఉపలబ్ధ, వి. పొందఁబడినది; తెలియఁబడినది.

उपलब्धार्था ఉపలబ్ధార్థా, స్త్రీ. ఆఖ్యాయిక.

उपलब्धि ఉపలబ్ధి, స్త్రీ. తెలివి; పొందు.

उपलम्भ ఉపలమ్భ, పు. అనుభవించుట.

उपला ఉపలా, స్త్రీ. కల్వపుగుండు; పాత్రము; మొరపఱాయి.

उपलालन ఉపలాలన, న. బుజ్జగము.

उपवन ఉపవన, న. ఆరామము, తోఁట.

उपवर्तन ఉపవర్తన, న. దేశము, విలాతి.

उपवसथ ఉపవసథ, పు. గ్రామము, ఊరు.

उपवस्त ఉపవస్త, న. ఉపవాసము.

उपवास ఉపవాస, పు. పస్తు.

उपवाह्य ఉపవాహ్య, పు. రాజెక్కెడి యేనుఁగు, ఔపవాహ్యము.

उपवाह्या ఉపవాహ్యా, స్త్రీ. రాజెక్కెడి యాఁడేనుఁగు.

उपविषा ఉపవిషా, స్త్రీ. అతివస.

उपवीत ఉపవీత, న. ఎడమభుజము మీఁదుగా కుడిపార్శ్వమున వ్రేలెడు జందెము. [డుట.

उपवेश ఉపవేశ, పు. ఆసన, కూర్చుం

उपवैणव ఉపవైణవ, న. మూఁడు సంధ్యాకాలములు.

उपशय ఉపశయ, పు. వలయొడ్డి రూ చెంత తాను దాఁగియుండుటకై త్రవ్విన పల్లము, మాటు.

उपशल्य ఉపశల్య, న. గ్రామముచేరువ నేల. [ఓర్పు.

उपशान्ति ఉపశాన్తి, స్త్రీ. అడఁగుట;

उपशाय ఉపశాయ, పు. కావలివారు వరుసక్రమమున పండుకొనుట; వరుస.

उपशिष्य ఉపశిష్య, పు. శిష్యునకు శిష్యుఁడు. [చినది.

उपशोभित ఉపశోభిత, వి. ప్రకాశిం

उपश्रुत ఉపశ్రుత, వి. సమ్మతింపఁబడినది, ఒడఁబడినది.

उपश्रुति ఉపశ్రుతి, స్త్రీ. తమభాషణమప్పుడు డబ్బాటునఁ గలిగెడి శుభాశుభ సూచకమగు అన్య సంభాషణశ్రవణము; ఒడఁబాటు.

उपसंख्यान ఉపసంఖ్యాన, న. అనుబంధము; చేరిక.

उपसंव्यान ఉపసంవ్యాన, న. పరిధానము, దోవతి.

उपसंहार ఉపసంహార, పు. మరలించుట; సంహారము; ముగింపు.

उपसङ्ग्रह ఉపసఙ్గ్రహ, పు. అడుగులను బుడుకుచు మ్రొక్కుట; పుచ్చుకొనుట; అనుబంధము.

उपसङ्ग्रहण ఉపసఙ్గ్రహణ, న. అడుగులను బుడుకుచు మ్రొక్కుట; పుచ్చుకొనుట; అనుబంధము.

उपसदन ఉపసదన, న. గురుసమీపమునఁ గూర్చుండుట, శిష్యుఁడగుట.

उपसम्पन्न ఉపసమ్పన్న, వి. యజ్ఞార్థము చంపఁబడినది; (పశ్వాది) నీళ్లు పోసి వండినది.

उपसर ఉపసర, పు. సమీపించుట; గో మహిష్యాదిగర్భగ్రహణము, వెద.

उपसर्ग ఉపసర్గ, పు. (క్రియాయోగమున) ప్రాది; ఉత్పాతము; ఒకానొకరోగము.

उपसर्जन ఉపసర్జన, న. అప్రధానము.

उपसर्पण ఉపసర్పణ, న. ఆశ్రయము, ప్రాపు.

उपसर्या ఉపసర్యా, స్త్రీ. తొలిచూలావు.

उपसूर्यक ఉపసూర్యక, న. సూర్యపరివేషము.

उपसृष्ट ఉపసృష్ట, పు. సూర్యచంద్రుల గ్రహణము. న. సంభోగము.

उपसेक ఉపసేక, పు. నీరుపార్చుట; నీరుచిలుకుట.

उपसेचन ఉపసేచన, న. నీరుపార్చుట; నీరుచిలుకుట.

उपस्कर ఉపస్కర, పు. సంబారము.

उपस्कार ఉపస్కార, పు. అలంకరించుట; ఆభరణము.

उपस्तम्भ ఉపస్తమ్భ, పు. ఆధారము; సహాయము; ఉత్సాహము.

उपस्तम्भन ఉపస్తమ్భన, న. ఆధారము; సహాయము; ఉత్సాహము.

उपस्तरण ఉపస్తరణ, న. పఱచుట; మూఁత; పడక.

उपस्त्री ఉపస్త్రీ, స్త్రీ. ఉంపుడుగత్తె.

उपस्थ ఉపస్థ, పు. ఒడి; మధ్యభాగము; ఆఁడుమగలగుఱి.

उपस्थान ఉపస్థాన, న. చేరిక; సేవ.

उपस्थित ఉపస్థిత, వి. చేరినది.

उपस्थिति ఉపస్థితి, స్త్రీ. చేరిక; తోఁచుట.

उपस्पर्श ఉపస్పర్శ, పు. ఆచమనము; స్పర్శము; స్నానము.

उपहत ఉపహత, వి. ఉపద్రవము నొందినది; నాశమునొందినది.

उपहति ఉపహతి, స్త్రీ. ఉపద్రవము; నాశము.

उपहस्तिका ఉపహస్తికా, స్త్రీ. తమలపాకులపెట్టె; అడపము.

उपहार ఉపహార, పు. ఉపాయనము, కానుక.

उपहास ఉపహాస, పు. పరిహాసము.

उपहित ఉపహిత, వి. ఉంచఁబడినది.

उपह्वर ఉపహ్వర, న. ఏకాంతము; సమీపము.

उपांशु ఉపాంశు, అ. ఏకాంతము. పు. జపభేదము.

उपाकरण ఉపాకరణ, న. సంస్కార పూర్వకముగా వేదమును గ్రహించుట.

उपाकर्मन् ఉపాకర్మన్, న. సంస్కార పూర్వకముగా వేదమును గ్రహించుట.

उपाकृत ఉపాకృత, పు. యజ్ఞమునందు అభిమంత్రించి చంపఁబడిన పశువు.

उपाकृति ఉపాకృతి, స్త్రీ. సంస్కార పూర్వకముగా వేదమును గ్రహించుట.

उपाख्यान ఉపాఖ్యాన, న. ఇతిహాసము.

उपागत ఉపాగత, వి. పొందఁబడినది; వచ్చినది. [ఒప్పుకొనుట.

उपागम ఉపాగమ, పు. అంగీకారము;

उपाङ्ग ఉపాఙ్గ, న. సులివోసెడి తిత్తి; మీమాంసాది.

उपात्त ఉపాత్త, వి. పొందఁబడినది; అపహరింపఁబడినది.

उपात्यय ఉపాత్యయ, పు. అతిక్రమణము; తుటారము.

उपादान ఉపాదాన, న. కారణము; విషయములవలన పాఱెడు ఇంద్రియములను మరలించుట.

उपादेय ఉపాదేయ, వి. గ్రహింపఁదగినది.

उपाधि ఉపాధి, పు. ధర్మచింత; కపటము; కుటుంబమునందు మిక్కిలి యాసగలవాఁడు; విశేషణము.

उपाध्याय ఉపాధ్యాయ, పు. వేదమును చేదివించువాఁడు; వేదువుచెప్పువాఁడు.

उपाध्याया ఉపాధ్యాయా, స్త్రీ. ఉపాధ్యాయత్వముచేసెడు ఆఁడుది.

उपाध्यायानी ఉపాధ్యాయానీ, స్త్రీ. ఉపాధ్యాయుని పెండ్లాము.

उपाध्यायी ఉపాధ్యాయీ, స్త్రీ. ఉపాధ్యాయత్వము చేసెడి ఆఁడుది; ఉపాధ్యాయుని పెండ్లాము.

उपानह् ఉపానహ్, స్త్రీ. చెప్పు, పాదరక్ష.

उपान्त ఉపాన్త, పు. సమీపము; మూల. వి. సమీపించినది.

उपान्त्य ఉపాన్త్య, న. సమీపము; వి. చివరకు ముందటిది.

उपाय ఉపాయ, పు. వెరవు, పొందు; సామాదిచతురుపాయములు.

उपायन ఉపాయన, న. ఉపహారము, కానుక.

उपार्जन ఉపార్జన, న. సంపాదనము, గడన.

उपार्जित ఉపార్జిత, వి. గడింపఁబడినది.

उपालब्ध ఉపాలబ్ధ, వి. మర్మముదూఱి పాఱినాడఁబడినది.

उपालम्भ ఉపాలమ్భ, పు. మర్మము దూఱిపాఱనాడుట.

उपावृत्त ఉపావృత్త, వి. పలుమాఱు నేలఁబొర్లాడినది. (గుఱ్ఱము.)

उपाश्रय ఉపాశ్రయ, పు. ప్రాపు; ఆనిక.

उपाश्रित ఉపాశ్రిత, వి. ఆశ్రయింపఁబడినది.

उपासक ఉపాసక, పు. సేవకుఁడు.

उपासङ्ग ఉపాసఙ్గ, పు. అమ్ముల పొది.

उपासन ఉపాసన, న. సేవ; శరాభ్యాసము; పీఁట.

उपासना ఉపాసనా, స్త్రీ. సేవ.

उपासित ఉపాసిత, వి. ఉపాసింపఁబడినవాఁడు; సేవితుఁడు.

उपासितृ ఉపాసితృ, వి. ఉపాసించువాఁడు.

उपासीन ఉపాసీన, వి. సమీపమందుఁ గూర్చున్నవాఁడు.

उपास्ति ఉపాస్తి, స్త్రీ. ఉపాసనము, [సేవ.

उपास्य ఉపాస్య, వి. ఉపాసింపఁదగినవాఁడు, సేవ్యుఁడు.

उपाहार ఉపాహార, పు. ఉపహారము, కానుక.

उपाहित ఉపాహిత, పు. తోఁకచుక్క. వి. ఆరోపితము.

उपाहृत ఉపాహృత, వి. గ్రహింపఁబడినది; పట్టుపడినది.

उपेक्षा ఉపేక్షా, స్త్రీ. అశ్రద్ధ, ఒప్పరికము.

उपेतृ ఉపేతృ, వి. ఉపాయములు పన్నువాఁడు ; సమీపించువాఁడు.

उपेन्द्र ఉపేన్ద్ర, పు. హరి, వెన్నుఁడు.

उपोढ ఉపోఢ, వి. దాపునకుఁ దేఁబడినది ; పెండ్లాడినది ; సేనావ్యూహము.

उपोदका ఉపోదకా, స్త్రీ. దుంప బచ్చలి చెట్టు.

उपोद्घात ఉపోద్ఘాత, పు. ఉదాహరణము; ప్రారంభము; పీఠిక.

उपोषण ఉపోషణ, న. ఉపవాసము, పస్తు.

उपोषित ఉపోషిత, వి. పస్తున్నవాఁడు.

उपोष्य ఉపోష్య, వి. పస్తుండఁదగినది.

उप्त ఉప్త, వి. విత్తఁబడినది; (నేల).

उप्तकृष्ट ఉప్తకృష్ట, వి. విత్తఁబడిన వెనుక దున్నఁబడినది.

उप्ति ఉప్తి, స్త్రీ. విత్తుట, వెద.

उभ ఉభ, వి. రెండు, ద్విసంఖ్య.

उभय ఉభయ, స. ద్వి. రెండవయవములుగలది ; గుడియుత్సవపుఁగట్టడ.

उभयतस् ఉభయతస్, అ. ఇరుప్రక్కల.

उभयथा ఉభయథా, అ. రెండువిధములుగా.

उभयद्युस् ఉభయద్యుస్, అ. రెండు దినములును.

उभयवेतन ఉభయవేతన, వి. ఇరుపక్షములనుండి కూలితీసికొనువాఁడు; ద్రోహి.

उभयेद्युस् ఉభయేద్యుస్, అ. రెండు దినములును.

उमा ఉమా, స్త్రీ. పార్వతి ; నూనెయగిసె; కాంత; పసుపు; యశము.

उमापति ఉమాపతి, పు. శివుఁడు, ముక్కంటి.

उमासुत ఉమాసుత, పు. వినాయకుఁడు.

उरग ఉరగ, పు. సర్పము, పాము.

उरगाशन ఉరగాశన, పు. గరుత్మంతుఁడు; నెమలి.

उरण ఉరణ, పు. మేషము, గొఱ్ఱె, పొట్టేలు.

उरणाक्ष ఉరణాక్ష, పు. తగిరిసచెట్టు.

उरभ्र ఉరభ్ర, పు. ఉరణము, పొట్టేలు.

उररी ఉరరీ, అ. విస్తారము; అంగీకారము.

उररीकृत ఉరరీకృత, వి. అంగీకరింపఁబడినది, ఇయ్యకొనఁబడినది.

उररीकृति ఉరరీకృతి, స్త్రీ. అంగీకారము, ఇయ్యకోలు.

उरश्छद ఉరశ్ఛద, పు. జోడు, జీరా, కవచము, బొందలము.

उरस् ఉరస్, న. ఱొమ్ము.

उरसिज ఉరసిజ, పు. స్తనము, చన్ను.

उरसिल ఉరసిల, వి. ఘనమైన ఱొమ్ము గలవాఁడు; ఱొమ్ముబలముగల వాఁడు.

उरस्त्राण ఉరస్త్రాణ, న. ఉరశ్ఛదము, బొందలము.

उरस्वत् ఉరస్వత్, వి. ఘనమైనఱొమ్ముగలవాఁడు.

उरस्सूत्रिका ఉరస్సూత్రికా, స్త్రీ. ముత్యాలదండ.

उरु ఉరు, వి. విశాలమైనది ; పెద్దది.

उरुक्रम ఉరుక్రమ, పు. విష్ణువు.

उरुगाय ఉరుగాయ, పు. విష్ణువు.

उरुबूक ఉరుబూక, పు. ఆముదపుఁ జెట్టు.

उरुवल्ली ఉరువల్లీ, స్త్రీ. కాఁకరచెట్టు.

उरोज ఉరోజ, పు. కుచము, చన్ను.

उर्वरा ఉర్వరా, స్త్రీ. ఎల్లపైరులచే నిండిననేల; నేల.

उर्वरित ఉర్వరిత, న. అధికమైనది.

उर्वशी ఉర్వశీ, స్త్రీ. ఒకానొక అప్సరః స్త్రీ.

उर्वारु ఉర్వారు, స్త్రీ. దోసచెట్టు.

उर्वी ఉర్వీ, స్త్రీ. భూమి, నేల.

उलप ఉలప, పు. న. ఒకటితో నొకటి పెనఁగొన్న ద్రాక్షలోనగునది. పు. దర్భవిశేషము.

उलूक ఉలూక, పు. గుడ్లగూబ; ఇంద్రుఁడు; భరతవంశమునందలి యొకానొక యోధుఁడు.

उलूखल ఉలూఖల, న. ఉదూఖలము, ఱోలు. [జెట్టు.

उलूखलक ఉలూఖలక, న. గుగ్గిలపుఁ

उलूपिन् ఉలూపిన్, పు. ఉలుచేమీను.

उलूपी ఉలూపీ, స్త్రీ. ఒకనాగకన్యక.

उल्का ఉల్కా, స్త్రీ. ఆకసమందుండి పడునట్లగపడు నక్షత్రమువంటి జ్యోతి; మంటలేని కట్టెనిప్పు; కొఱవి; నిప్పు; దివటీ.

उल्ब ఉల్బ, న. గర్భపిండము, మావి.

उल्बण ఉల్బణ, న. పొంగు; అతిశయము. వి. అతిశయించినది; స్పష్టమైనది.

उल्मुक ఉల్ముక, పు. అలాతము, కొఱవి.

उल्लङ्घन ఉల్లఙ్ఘన, న. అతిక్రమణము.

उल्लङ्घित ఉల్లఙ్ఘిత, వి. అతిక్రమింపఁబడినది.

उल्लङ्घ्य ఉల్లఙ్ఘ్య, వి. అతిక్రమింపఁదగినది.

उल्लसित ఉల్లసిత, వి. ప్రకాశితము.

उल्लाघ ఉల్లాఘ, వి. నేర్పరి; రోగము దీఱినవాఁడు, నిరామయుఁడు.

उल्लाप ఉల్లాప, పు. శోకభీత్యాదులఁ చేతఁ గలిగిన ధ్వనివికారముతోఁ జెప్పఁబడినమాట.

उल्लास ఉల్లాస, పు. సంతోషము; ప్రకాశము; గ్రంథాధ్యాయము.

उल्लु ఉల్లు, పు. కందగడ్డ.

उल्लुञ्चन ఉల్లుఞ్చన, న. కత్తిరించుట; ఊడఁదీయుట.

उल्लुण्ठन ఉల్లుణ్ఠన, న. ఉపాలంభము; పొరలుట.

उल्लून ఉల్లూన, పు. ఒకదినుసుదర్భ, ఉలపము.

उल्लेख ఉల్లేఖ, పు. ఊహించుట; ఉచ్చారణము; ఒకయర్థాలంకారము.

उल्लेखन ఉల్లేఖన, న. వృత్తాంతము; చెప్పుట; రంగువేయుట; వాంతిచేయుట; వ్రాయుట. [మేలుకట్టు.

उल्लोच ఉల్లోచ, పు. ఉల్లాభము,

उल्लोल ఉల్లోల, పు. పెద్దయల, కడలు. వి. మిక్కిలి చలించునది.

उशती ఉశతీ, స్త్రీ. అశుభమైనవాక్కు.

उशनस् ఉశనస్, పు. భార్గవుఁడు, శుక్రుఁడు.

उशि ఉశి, పు. వట్టివేరు.

उशिज् ఉశిజ్, పు. నిప్పు; నెయ్యి.

उशीर ఉశీర,పు.న.నలదము, వట్టివేరు.

उषण ఉషణ. న. మిరియము; సొంటి.

उषणा ఉషణా, స్త్రీ. పిప్పలితీఁగె.

उषर्बुध ఉషర్బుధ, పు. వైశ్వానరుఁడు, అగ్ని.

उषस् ఉషస్, స్త్రీ. ఉదయము, ప్రొద్దుపొడుపు; సంధ్యాధిదేవత. న. ప్రాతఃకాలము; తెల్ల వాఱుటకు ముందు నాలుగుగడియలకాలము.

उषा ఉషా, స్త్రీ. ప్రాతఃకాలము; బాణునికూఁతురు.

उषापति ఉషాపతి, పు. అనిరుద్ధుఁడు.

उषित ఉషిత, న. చలిదె. వి. కాల్పఁబడినది; వాసముచేయఁబడినది.

उष्ट्र ఉష్ట్ర, పు. క్రమేలకము, ఒంటె.

उष्ट्रिका ఉష్ట్రికా, స్త్రీ. ఆఁడుఒంటె; ఒకదినుసుకుండ.

उष्ण ఉష్ణ, పు. ఎండ; వేసంగికాలము. వి. వేఁడియైనది; నేర్పుగలది.

उष्णक ఉష్ణక, పు. వేసంగికాలము. వి. చొరవకలవాఁడు; వ్యాధిగ్రస్తుఁడు.

उष्णरश्मि ఉష్ణరశ్మి, పు. సూర్యుఁడు. వేఁడివెలుఁగు.

उष्णालु ఉష్ణాలు, వి. కాఁకచే బాధపడుచుండెడివాఁడు.

उष्णिका ఉష్ణికా, స్త్రీ. యవాగువు, కాఁపుడుగంజి.

उष्णीष ఉష్ణీష, న. తలపాగ; కిరీటము; తల.

उष्णोपगम ఉష్ణోపగమ, పు. వేసంగికాలము.

उष्म ఉష్మ, పు. వేసంగికాలము;ఎండ; వెట్ట ; వేఁడిమి.

उष्मन् ఉష్మన్, పు. వేసంగికాలము ; వెట్ట, వేఁడి; ఆవిరి.

उस्र ఉస్ర, పు. ఎద్దు; కిరణము.

उस्रा ఉస్రా, స్త్రీ. ఆవు; ఎలుకజీడిచెట్టు.

उह्र ఉహ్ర, పు. ఎద్దు.

ऊ

ऊ ఊ, స్వరవర్ణములలోని యాఱవయక్షరము.

ऊं ఊం, అ. ఒప్పుకొనుట.

ऊढ ఊఢ, పు. పెండ్లాడినవాఁడు.

ऊढा ఊఢా, స్త్రీ. పెండ్లాము. వి. పెండ్లాడినది; వహింపఁబడినది.

ऊत ఊత, వి. దారముచేత కుట్టఁబడినది. (వస్త్రాది)

ऊति ఊతి, స్త్రీ. కుట్టు; రక్షణము.

ऊधन्य ఊధన్య, న. క్షీరము, పాలు.

ऊधस् ఊధస్, న. పాల పొదుగు.

ऊधस्य ఊధస్య, న. క్షీరము, పాలు.

ऊन ఊన, వి. తక్కువైనది.

ऊय् ఊయ్, స. క్రి. ౧. ఆ. నేయుట; కుట్టుట.

ऊररी ఊరరీ, అ. విస్తారము; అంగీకారము.

ऊरव्य ఊరవ్య, పు. వైశ్యుఁడు, కోమటి.

ऊरी ఊరీ, పు. విస్తారము; అంగీకారము.

ऊरीकृत ఊరీకృత, వి. అంగీకరింపఁబడినది, ఒప్పుకొనఁబడినది.

ऊरु ఊరు, పు. సక్థి, తొడ.

ऊरुज ఊరుజ, పు. వైశ్యుఁడు, కోమటి.

ऊरुपर्वन् ఊరుపర్వన్, న. జానువు, మోఁకాలు.

ऊर्ज ఊర్జ, పు. కార్తికమాసము; పూనిక; బలము; ఊపిరివెలికిఁబుచ్చుట.

ऊर्जस् ఊర్జస్, న. బలము; ఉత్సాహము.

ऊर्जस्वल ఊర్జస్వల, వి. మిక్కిలియుత్సాహముగలవాఁడు; మిక్కిలి బలముగలవాఁడు.

ऊर्जस्विन् ఊర్జస్విన్, వి. మిక్కిలి యుత్సాహముగలవాఁడు; మిక్కిలి బలముగలవాఁడు.

ऊर्जित ఊర్జిత, వి. దృఢము, గట్టి.

ऊर्णनाभ ఊర్ణనాభ, పు. సాలెపురుగు; అభినయహస్తవిశేషము; అయిదు వ్రేళ్లను గొంచెమువంచి కొనలు కూడక పట్టినది.

ऊर्णनाभि ఊర్ణనాభి, పు. సాలెపురుగు.

ऊर्णवाहि ఊర్ణవాహి, పు. సాలెపురుగు.

ऊर्णा ఊర్ణా, స్త్రీ. గొఱ్ఱెలోనగువాని బొచ్చు; తుప్పొడు ; నూలు; కనుబొమ్మల నడిమిసుడి.

ऊर्णायु ఊర్ణాయు, పు. పొట్టేలు; గొఱ్ఱెతుప్పటికంబళి; సాలెపురుగు.

ऊर्ध्व ఊర్ధ్వ, వి. పొడవైనది; మీఁది కెత్తఁబడినది; మీఁదిది.

ऊर्ध्वक ఊర్ధ్వక, పు. యవమధ్యము వంటి మధ్యముగల మృదంగము.

ऊर्ध्वजानु ఊర్ధ్వజాను, వి. పొడవైన మోఁకాళ్లుగలవాఁడు.

ऊर्ध्वज्ञु ఊర్ధ్వజ్ఞు, వి. గొంగకాళ్ల వాఁడు; లేచినవాఁడు.

ऊर्ध्वरेतस् ఊర్ధ్వరేతస్, పు. ఋషి; శివుఁడు.

ऊर्मि ఊర్మి, పు. స్త్రీ. అల; పెద్దఅల; ఉమ్మి; తహతహ; నొప్పి; పరంపర; వస్త్రపుముడుత; ప్రకాశము; ప్రవాహము; వంకర.

ऊर्मिका ఊర్మికా, స్త్రీ. అల; ఉంగరము; వస్త్రపుముడుత.

ऊर्मिमत् ఊర్మిమత్, పు. సముద్రము, కడలి. వి. వంకర.

ऊर्मिमालिन् ఊర్మిమాలిన్, పు. సముద్రము, కడలి.

ऊर्मिला ఊర్మిలా, స్త్రీ. జనకమహారాజుకూఁతురు; మగనిఎడఁబాసిన స్త్రీ.

ऊर्वशी ఊర్వశీ, స్త్రీ. ఒకయప్సరస్త్రీ.

ऊर्वारु ఊర్వారు, స్త్రీ. దోసచెట్టు.

ऊष ఊష, పు. చేవుడు; వేకువ.

ऊषण ఊషణ, న. మిరియము.

ऊषणा ఊషణా, స్త్రీ. పిప్పలి.

ऊषर ఊషర, వి. చేవుటిది. (నేల)

ऊषवत् ఊషవత్, వి. చేవుటిది.(నేల)

ऊष्म ఊష్మ, పు. ఉమ్మ; వేసంగి.

ऊष्मक ఊష్మక, పు. నిదాఘము, వేసంగి.

ऊष्मन् ఊష్మన్, పు. ఉమ్మ; వేసంగి; (వ్యాకరణమున) శషసహాలు.

ऊष्मप ఊష్మప, పు. నిప్పు; పితృవర్గము.

ऊष्मागम ఊష్మాగమ, పు. గ్రీష్మము, వేసంగి.

ऊह् ఊహ్, స. క్రి. ౧. ఉ. ఊహిం చేట, తర్కించేట.

ऊह ఊహ, పు. అపూర్వార్థమును తెప్పించుట; లేనిమాటలుకొన్నిటిని దెచ్చుకొనుట.

ऊहनी ఊహనీ, స్త్రీ. చీపురుకట్ట.

ऊहिनी ఊహినీ, స్త్రీ. సమూహము, గుంపు.

ऋ

ऋ ఋ, స్వరవర్ణములలోని యేడవ యక్షరము.

ऋक्थ ఋక్థ, న. ధనము, విడిముడి.

ऋक्ष ఋక్ష, పు. ఎలుంగుగొడ్డు; ఒకానొకకొండ ; దుండిగపు చెట్టు. న. నక్షత్రము. వి. గ్రువ్వంబడినది.

ऋक्षगन्धा ఋక్షగన్ధా, స్త్రీ. బొద్దికూర.

ऋक्षगन्धिका ఋక్షగన్ధికా, స్త్రీ. నల్లనేలగుమ్ముడు; పాలగుమ్ముడు.

ऋच् ఋచ్, స్త్రీ. ఒకవేదము; వేదభాగ విశేషము.

ऋजीष ఋజీష, న. పిండివంటచేసెడు పాత్రము; బూరెలమూకుడు.

ऋजु ఋజు, వి. ప్రగుణము, చేక్కనైనది.

ऋण ఋణ, న. పర్యుదంచనము, అప్పు. (ఋణత్రయము:- దేవఋణము, ఋషి ఋణము, పితృఋణము.) [వాడు.

ऋणकर्तृ ఋణకర్తృ, వి. అప్పుచేసెడి

ऋणार्ण ఋణార్ణ, న. అప్పుతీర్చుటకై తీసిన అప్పు.

ऋणिक ఋణిక, వి. అధమర్ణుఁడు, అప్పులకాఁపు.

ऋणिन् ఋణిన్, వి. అధమర్ణుఁడు, అప్పులకాఁపు.

ऋत ఋత, న. శిలోంఛవృత్తి; నీళ్లు. వి. సత్యమైనది. (మాట) పూజింపఁబడినది; ప్రకాశమొందినది.

ऋति ఋతి, స్త్రీ. త్రోవ; పోటి; రోఁత; శుభము.

ऋतीया ఋతీయా, స్త్రీ. జుగుప్స, రోఁత.

ऋतु ఋతు, పు. వసంతములోనగునది. (అవి ఆఱు:— వసంతము, గ్రీష్మము, వర్షము, శరత్తు, హేమంతము, శిశిరము) ఆర్తవము; వెలుఁగు. [ముట్టుది.

ऋतुमती ఋతుమతీ, స్త్రీ. పుష్పవతి,

ऋतुस्नाता ఋతుస్నాతా, స్త్రీ. ముట్టు నీళ్లుపోసికొన్న స్త్రీ.

ऋते ఋతే, అ. వాక; లేక; లేనిచో.

ऋत्विज् ఋత్విజ్, పు. యజ్ఞకర్త చేత ధనముఁ బుచ్చుకొని యజ్ఞము చేయించువాఁడు, ఒజ్జ. (వీరు పదియాఱుగురు.)

ऋद्ध ఋద్ధ, వి. నుఱిచినది. (ధాన్యము); పెరిఁగినది.

ऋद्धि ఋద్ధి, స్త్రీ. సమృద్ధి; గంధద్రవ్యవిశేషము.

ऋबीसपक्व ఋబీసపక్వ, న. ఆవిరియందుడికిన ఇడ్డెన.

ऋभु ఋభు, పు. నిర్జరుఁడు, వేల్పు.

ऋभुक्षिन् ఋభుక్షిన్, పు. ఇంద్రుఁడు.

ऋश्य ఋశ్య, పు. మనుబోతు.

ऋश्यप्रोक्ता ఋశ్యప్రోక్తా, స్త్రీ. దూలగొండి, పిల్లపీచర.

ऋष् ఋష్, స. క్రి. ఉ. ప. పోవుట; హింసించుట.

ऋषणी ఋషణీ, స్త్రీ. తుమ్మ.

ऋषभ ఋషభ, పు. ఎద్దు; ఓషధి విశేషము; తిరుమల; కర్ణరంధ్రము; ఒకస్వరము ; ఉత్తరపదమైనచో శ్రేష్ఠుఁడు.

ऋषभी ఋషభీ, స్త్రీ. ఆవు; దూలగొండి; మాచకమ్మ ; ముండ.

ऋषि ఋషి, పు. వసిష్ఠాది; వేదము; వెలుఁగు. (సప్తర్షులు:— మరీచి, అత్రి, అంగిరుఁడు, పులస్త్యుఁడు, పులహుఁడు, క్రతువు, వసిష్ఠుఁడు)

(మఱియొకక్రమమున:—కశ్యపుఁడు, అత్రి, భరద్వాజుఁడు, విశ్వామిత్రుఁడు, గౌతముఁడు, జమదగ్ని, వసిష్ఠుఁడు.)

ऋष्टि ఋష్టి, పు. కత్తి, ఖడ్గము.

ऋष्य ఋష్య, పు. మనుఁబోతు.

ॠ

ॠ ౠ, స్వరవర్ణములలోని యెనిమిదవయక్షరము.

ॠ ౠ, అ. భయమును, జ్ఞాపకమును, నిందను, జాలిని దెల్పెడి యనుకరణము.

ॠ ౠ, పు. భైరవుఁడు; రక్కసుఁడు.

ॠ ౠ, స. క్రి. ౯. ప. పోవుట; కదలుట.

ए

ए ఏ, స్వరవర్ణములలోని పదునొకండవ యక్షరము.

एक ఏక, వి. సజాతీయసహాయములేనిది; ప్రధానమైనది; ప్రకృతమైన దానికంటె వేఱైనది.

एकक ఏకక, వి. సజాతీయసహాయములేనిది; అసహాయుఁడు, ఎక్కటి.

एककुण्डल ఏకకుణ్డల, పు. బలరాముఁడు; కుబేరుఁడు.

एकचर ఏకచర, పు. అడవిపంది; ఒంటిగాఁడు. వి. ఏకాంతమైనది.

एकतम ఏకతమ, వి. అనేకమందొక్కటి.

एकतर ఏకతర, వి. రెంటిలో నొకటి.

एकतस् ఏకతస్, అ. ఒకవైపుననుండి.

एकता ఏకతా, స్త్రీ. ఒకటేస్థితి.

एकतान ఏకతాన, వి. ఒకటమనసు చెల్లినవాఁడు, ఏకాగ్రుఁడు.

एकताल ఏకతాల, పు. గీతవాద్యలయసామ్యము; లయతోడికూడిక; తాలభేదము; (నాలుగక్షరముల కాలము.)

एकत्र ఏకత్ర, అ. ఒకచోట.

एकत्व ఏకత్వ, న. ఒకటేస్థితి.

एकदन्त ఏకదన్త, పు. వినాయకుఁడు, ఒంటికొమ్ము వేలుపు.

एकदा ఏకదా, అ. ఒకానొకప్పుడు.

एकदृष्टि ఏకదృష్టి, పు. కాకి. వి. ఒకచూపుకలది.

एकदेश ఏకదేశ, పు. అంశము, భాగము.

एकधा ఏకధా, అ. ఒకకాలమునందు; ఒంటరిగా; వెంటనే.

एकधुर ఏకధుర, పు. నాఁగటినైనను బండినైనను మరిదేనినైనను ఒక్కటిని లాగెడియెద్దులోనగునది.

एकधुरावह ఏకధురావహ, పు. ఒక భారమునే వహించునది.

एकधुरीण ఏకధురీణ, పు. ఒకభారమునే వహించునది. [తి.

एकपत्नी ఏకపత్నీ, స్త్రీ. పతివ్రత; సవ

एकपद ఏకపద, న. ఒకేసమయము.

एकपदी ఏకపదీ, స్త్రీ. మార్గము, త్రోవ.

एकपर्णा ఏకపర్ణా, స్త్రీ. పార్వతి.

एकपिङ्ग ఏకపిఙ్గ, పు. కుబేరుఁడు.

एकयष्टिका ఏకయష్టికా, స్త్రీ. ఒంటి సరముగల హారము.

एकल ఏకల, వి. అసహాయము.

एकसर्ग ఏకసర్గ, వి. ఏకతానుఁడు.

एकहायनी ఏకహాయనీ, స్త్రీ. ఒకయేఁడు ఈడుగల ఆవుపెయ్య.

एकाकिन् ఏకాకిన్, వి. ఏకకుఁడు, అసహాయుఁడు. [కన్నుగలది.

एकाक्ष ఏకాక్ష, పు. కాకి. వి. ఒక

एकाग्र ఏకాగ్ర, వి. ఒకట మనసు చెల్లినవాఁడు; కలఁకఁబాఱని వాఁడు.

एकादश ఏకాదశ, వి. పదునొకండవది.

एकादशन् ఏకాదశన్, వి. పదునొకండు.

एकादशी ఏకాదశీ, స్త్రీ. పదునొకండవ తిథి; పదునొకండు తంత్రులుగల పరివాదిని యనువీణ.

एकान्त ఏకాన్త, న. అత్యంతము, ముఖ్యమైన నిశ్చయముగలది. వి. మిక్కిలి; ఇద్దఱకంటె నెక్కువ జనములేనిది. (చోటు)

एकाब्दा ఏకాబ్దా, స్త్రీ. ఒకయేఁడు వయస్సుగలయావు.

एकायन ఏకాయన, వి. ఏకతానుఁడు.

एकायनगत ఏకాయనగత, వి. ఏకతానుఁడు.

एकावली ఏకావలీ, స్త్రీ. ఒక యర్థాలంకారము; ఒంటిపేటహారము.

एकाष्ठील ఏకాష్ఠీల, పు. ఒకపుష్పము.

एकाष्ठीला ఏకాష్ఠీలా, స్త్రీ. చిఱుబొద్ది.

एकैक ఏకైక, వి. ఒక్కొకఁడు.

एकैकशस् ఏకైకశస్, అ. ఒక్కొక్క టిగా. [వాఁడు.

एड ఏడ, పు. పొట్టేలు. వి. చెవిటి

एडक ఏడక, పు. పొట్టేలు.

एडका ఏడకా, స్త్రీ. గొఱ్ఱె.

एडगज ఏడగజ, పు. తగిరిసచెట్టు.

एडमूक ఏడమూక, వి. చెవిటిమూఁగ; మోసకాఁడు.

एडूक ఏడూక, న. లోపల ఎముక లుంచి పెట్టినగోడ.

एण ఏణ, పు. పెద్దకన్నులుగల నల్ల యిఱ్ఱి. [లేడి.

एणी ఏణీ, స్త్రీ. పెద్దకన్నులుగల నల్ల

एत ఏత, వి. చిత్రవర్ణముగలది; వచ్చినది. పు. చిత్రవర్ణము.

एतद् ఏతద్, స. (ఏషః, పు ఏషా, స్త్రీ. ఏతత్, న.) ఇతఁడు, ఈమె, ఇది.

एतर्हि ఏతర్హి. అ. ఇప్పుడు.

एतादृश् ఏతాదృశ్, వి. ఇట్టిది.

एतावत् ఏతావత్, వి. ఇంతమాత్రము.

एध् ఏధ్, అ. క్రి. ౧. ఆ. వర్ధిలుట, పెరుఁగుట.

एध ఏధ, పు. చిదుగు, వంటచెఱకు.

एधस् ఏధస్, న. సమిధ, చిదుగు.

एधा ఏధా, స్త్రీ. ధనాదిసమృద్ధి.

एधित ఏధిత, వి. వృద్ధిపొందినది.

एनस् ఏనస్, న. అపరాధము; పాపము.

एरण्ड ఏరణ్డ, పు. ఆముదపుఁజెట్టు.

एर्वारु ఏర్వారు, స్త్రీ. దోసచెట్టు.

एला ఏలా, స్త్రీ. పెద్దయేలకి.

एलापर्णी ఏలాపర్ణీ, స్త్రీ. కారేలకి.

एलावालुका ఏలావాలుకా, స్త్రీ. నూఁగుదోసచెట్టు.

एवं ఏవం, అ. ఈలాగున, ఇట్టులే.

एव ఏవ, అ. నిశ్చయముగ; ఆలాగే.

एष् ఏష్, స. క్రి. ౧. ఆ. పోవుట.

एषण ఏషణ, న. ఇచ్ఛ, ఆశ.

एषणा ఏషణా, స్త్రీ. ఇచ్ఛ; ఆశ.

एषणी ఏషణీ, స్త్రీ. అగసాలెవాని త్రాసు.

एषा ఏషా, స్త్రీ. ఇచ్ఛ, ఆశ.

एष्यत् ఏష్యత్, వి. కాఁగలది.

ऐ

ऐ ఐ, స్వరవర్ణములలోని పండ్రెండవ యక్షరము.

ऐ ఐ, అ. సంబోధనమును, స్మరణమును, ఆహ్వానమును సూచించును.

ऐककण्ठ्य ఐకకణ్ఠ్య, న. ఏకకంఠత్వము, ఒద్దిక.

ऐकद्यं ఐకద్యం, అ. వెంటనే.

ऐकध्यं ఐకధ్యం, అ. వెంటనే.

ऐकध्य ఐకధ్య, న. కాలముయొక్కగాని సంభవముయొక్కగాని యేకత్వము.

ऐकपत्य ఐకపత్య, న. ఏకప్రభుత్వము.

ऐकपद्य ఐకపద్య, న. పదములయైక్యము.

ऐकमत्य ఐకమత్య, న. ఏకమతిత్వము, ఒద్దిక.

ऐकागारिक ఐకాగారిక, పు. చోరుఁడు, దొంగ; ఒక్కటేయిల్లుగలవాఁడు.

ऐकाग्र ఐకాగ్ర, వి. ఏకతానుఁడు.

ऐकाग्र्य ఐకాగ్ర్య, న. ఒక్కవిషయమునందే మనస్సుంచుట.

ऐकात्म्य ఐకాత్మ్య, న. ఒద్దిక; సాయుజ్యము.

ऐकाधिकरण्य ఐకాధికరణ్య, న. ఒకేచోటనుండుట.

ऐकान्तिक ఐకాన్తిక, వి. ప్రత్యేకమైన, నిండిన.

ऐक्य ఐక్య, న. ఏకీభావము, ఒరిమ.

ऐक्षव ఐక్షవ, న. చేక్కెర.

ऐङ्गुद ఐఙ్గుద, వి. గారపండు.

ऐच्छिक ఐచ్ఛిక, వి. ఇష్టమైనది.

ऐण ఐణ, వి. ఏణముయొక్క చర్మము మొదలైనది. (ఏణము=ఇఱ్ఱి)

ऐणेय ఐణేయ, వి. ఏణియొక్కచర్మము మొదలైనది.

ऐतिहासिक ఐతిహాసిక, పు. ఇతిహాసము తెలిసినవాఁడు.

ऐतिह्य ఐతిహ్య, న. పారంపర్యముచేనగు ఉపదేశము.

ऐदम्पर्य ఐదమ్పర్య, న. ఇదేయర్థము.

ऐन्दव ఐన్దవ, వి. ఇందుసంబంధమైనది. (ఇందు=చంద్రుఁడు)

ऐन्द्र ఐన్ద్రి, పు. ఒకగ్రహయోగము; మాలకాకి.

ऐन्द्रजालिक ఐన్ద్రజాలిక, పు. ఇంద్రజాలవిద్యనేర్చినవాఁడు.

ऐन्द्रियक ఐన్ద్రియక, వి. చక్షురాదీంద్రియగోచరమైనది, ప్రత్యక్షము.

ऐरावण ఐరావణ, పు. ఇంద్రుని యేనుఁగు.

ऐरावत ఐరావత, పు. వంపులేని నిడుపాటియింద్రధనుస్సు, ఇంద్రుని యేనుఁగు; ఒకానొకసామము; మబ్బుమీఁదవచ్చెడి మబ్బు, (దీనిని రాజమేఘమందరు.) నారదబ్బ; నిమ్మ.

ऐरावती ఐరావతీ, స్త్రీ. మెఱుపు; కోలమెఱుపు.

ऐलबिल ఐలబిల, పు. కుబేరుఁడు; పైఁడిఱేఁడు.

ऐलेय ఐలేయ, న. నూఁగుదోస.

ऐश्वर्य ఐశ్వర్య, న. అణిమాది, (అవి యెనిమిది:— అణిమ, మహిమ; గరిమ; లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్యము; ఈశత్వము, వశిత్వము) సంపద.

ऐषमस् ఐషమస్, అ. నడచునట్టియేఁడు.

ऐहिक ఐహిక, వి. ఇహలోకసంబంధమయినది.

ओ

ओ ఓ, స్వరవర్ణములలోని పదుమూఁడవ యక్షరము.

ओं ఓం, అ. వేదపఠనారంభావసానములందుచ్చరింపఁబడు ప్రణవము; అంగీకారమును దెల్పును.

ओ ఓ, అ. సంబోధనమును; సంతాపమును సూచించును.

ओक ఓక, పు. ఇల్లు, ప్రాపు; పక్షి; శూద్రుఁడు.

ओकण ఓకణ, పు. నల్లి.

ओकणि ఓకణి, పు. నల్లి.

ओकस् ఓకస్, న. ఇల్లు, స్థానము.

ओघ ఓఘ, పు. సమూహము.

ओङ्कार ఓఙ్కార, పు. ప్రణవము.

ओजस् ఓజస్, న. తేజము; బలము; ఉత్సాహము; వెలుఁగు; ఎండ.

ओड्याण ఓడ్యాణ, న. భూషావిశేషము; ఆసనవిశేషము.

ओढ्र ఓఢ్ర, పు. దాసనము; ఒకానొక దేశము; ఓఢ్రదేశస్థుఁడు.

ओढ्रपुष्प ఓఢ్రపుష్ప, పు. దాసనము.

ओत ఓత, వి. నేయఁబడినది; కుట్టఁబడినది.

ओतप्रोत ఓతప్రోత, వి. అడ్డమునను పొడవునను కుట్టఁబడినది.

ओतु ఓతు, పు. మార్జాలము, పిల్లి.

ओदन ఓదన, పు.న. అన్నము, వంటకము.

ओष ఓష, పు. కాలుట; కాల్చుట.

ओषधि-धी ఓషధి-ధీ, స్త్రీ. ఫలించిన తోడనే నశించెడి యరఁటిలోనగు నది; మందుచెట్టు.

ओषधीश ఓషధీశ, పు. చంద్రుఁడు.

ओष्ठ ఓష్ఠ, పు. అధరము, పెదవి.

ओह ఓహ, పు. ధ్యానము.

औ

औ ఔ, స్వరవర్ణములలోని పదునాల్గవయక్షరము.

औक्ष ఔక్ష, న. ఉక్షముల సమూహము. (ఉక్షము-ఎద్దు.)

औक्षक ఔక్షక, న. ఉక్షముల సమూహము.

औचिती ఔచితీ, స్త్రీ. ఉచితత్వము, యోగ్యత.

औचित्य ఔచిత్య, న. ఔచితి; సత్యము.

औजस ఔజస, న. బంగారు, స్వర్ణము.

औज्ज्वल्य ఔజ్జ్వల్య, న. ఉజ్జ్వలత్వము.

औडव ఔడవ, పు. ఐదుస్వరములతోఁ గూడిన రాగము.

औत्कण्ठ्य ఔత్కంఠ్య, న. ఉత్కంఠ, తహతహ.

औत्कृष्ट्य ఔత్కృష్ట్య, న. ఉత్కర్షము, మేలు.

औत्तानपादि ఔత్తానపాది, పు. ధ్రువుఁడు. [మైనది.

औत्सर्गिक ఔత్సర్గిక, వి. సామాన్య

औत्सुक्य ఔత్సుక్య, న. ప్రియస్మరణాదులచేఁ గాలవిళంబము నోర్వలేమి; ఉత్సుకత్వము.

औदनिक ఔదనిక, వి. వంటవాఁడు.

औदरिक ఔదరిక, వి. పొట్టపోసికొనువాఁడు, ఉదరంభరి.

औदार्य ఔదార్య, న. ఉదారత్వము; ఒకశబ్దగుణము.

औदुम्बर ఔదుమ్బర, న. ఒకలోహము, రాగి; మేడిపండు.

औद्दालक ఔద్దాలక, న. పుట్టలో పెట్టిన తేనె.

औद्धत्य ఔద్ధత్య, న. ఉద్ధతత్వము, ఏపు.

औद्भिद ఔద్భిద, న. చెలమనీరు; జాతి యుప్పు.

औद्भिद्य ఔద్భిద్య, న. చెట్లయుత్పత్తి.

औधस ఔధస, న. పాలు.

औधस्य ఔధస్య, న. పాలు, క్షీరము.

औन्नत्य ఔన్నత్య, న. పొడుగు, ఎత్తు.

औपकार्य ఔపకార్య, న. వసతి; గుడారము.

औपगवक ఔపగవక, న. ఔపగవముల సమూహము. (ఔపగవములు=ఉపగువునపత్యములు.)

औपचारिक ఔపచారిక, వి. ఉపచారమువలనఁ గలిగినది.

औपदेशिक ఔపదేశిక, వి. ఉపదేశించి జీవించెడివాఁడు.

औपधर्म्य ఔపధర్మ్య, పు. పాషండధర్మము.

औपनिषत्क ఔపనిషత్క, వి. ఉపనిషత్తులు బోధించి జీవించెడివాఁడు.

औपनिषद ఔపనిషద, వి. ఉపనిషత్తు తెలిసినవాఁడు.

औपपत्तिक ఔపపత్తిక, వి. చేతిలోనిది; యుక్తమైనది, తగినది.

औपयिक ఔపయిక, వి. న్యాయముతోఁ గూడినది, యుక్తము.

औपवस्त ఔపవస్త, న. పస్తు, ఉపవాసము.

औपवासिक ఔపవాసిక, వి. ఉపవాస[మునకుఁ దగిన.

औपवाह्य ఔపవాహ్య, పు. రాజెక్కెడి యేనుఁగు.

औपवेशिक ఔపవేశిక, వి. నవుకరిచేసి జీవించెడివాఁడు.

औपस्थानिक ఔపస్థానిక, వి. ఒకరి ననుసరించి జీవించువాఁడు.

औपासन ఔపాసన, న. గృహస్థుఁడగు బ్రాహ్మణుఁడు ప్రాతఃకాలమునందు చేయు అగ్నియుపాసన. వి. ఉపాసన సంబంధమైనది.

औम् ఔమ్, అ. శూద్రులుచర్చించు ప్రణవము.

औमीन ఔమీన, వి. ఉమలు పండెడునది; (పొలము)(ఉమ=పసుపు.)

औरभ्रक ఔరభ్రక, న. ఉరభ్రముల సమూహము. (ఉరభ్రము=గొఱ్ఱె.)

औरस ఔరస, పు. తనకు ధర్మపత్ని యందుఁ బుట్టిన కొడుకు.

औरस्य ఔరస్య, పు. తనకు ధర్మపత్ని యందుఁ బుట్టిన కొడుకు.

और्ध्वकालिक ఔర్ధ్వకాలిక, వి. తరువాతి కాలమునకు సంబంధించినది.

और्ध्वदैहिक ఔర్ధ్వదైహిక, న. అపర్దానము, ఉత్తరక్రియ. వి. ఊర్ధ్వదేహమందుఁ గలుగునది.

और्व ఔర్వ, పు. బడబాగ్ని, వార్వపుటగ్ని.

और्वशेय ఔర్వశేయ, పు. అగస్త్యముని.

औशर ఔశర, పు. చామరము; యోగము; చామరదండము; నివేశము.

औशीर ఔశీర, న. చామరదండము; శయనము; ఆసనము. వి. వట్టివేరువలనఁ బుట్టినది.

औषध ఔషధ, న. అగదము, మందు.

औषधि ఔషధి, స్త్రీ. అగదము, మందు.

औष्ट्रक ఔష్ట్రక, న. ఉష్ట్రముల సమూహము. (ఉష్ట్రము=ఒంటె.)

क

क క, వ్యంజన వర్ణములలోని మొదటి యక్షరము.

क క, పు. బ్రహ్మ; విష్ణువు; మన్మథుఁడు; అగ్ని; వాయువు; యముఁడు; శరీరము; మేఘము; సూర్యుఁడు; ఆత్మ; మనస్సు. న. శిరస్సు; ఉదకము; సుఖము.

कंस కంస, పు. ఒకరాక్షసుఁడు. పు. న. కంచు; కంచుగిన్నె; మానవిశేషము.

कंसाराति కంసారాతి, పు. కృష్ణుఁడు, వెన్నుఁడు.

ककुद् కకుద్, స్త్రీ. ఆఁబోతుమూపురము; రాజచిహ్నము. వి. శ్రేష్ఠము.

ककुद కకుద, పు. ప్రధానము; రాజచిహ్నము; ఆఁబోతుమూపురము.

ककुद्मत् కకుద్మత్, పు. ఎద్దు. వి. గొప్పమూపురముగలది.

ककुद्मती కకుద్మతీ, స్త్రీ. శ్రోణి, పిఱుఁదు.

ककुभ् కకుభ్, స్త్రీ. దిక్కు; శోభ; సంపెఁగదండ; అల్లినజడ.

ककुभ కకుభ, పు. ఏఱుమద్ది; వీణకరివె; రాగభేదము.

कक्कोल కక్కోల, పు. తక్కోలపుచెట్టు.

कक्खटी కక్ఖటీ, స్త్రీ. సున్నము.

कक्ष కక్ష, పు. చంక; తృణము; తీఁగెపొద; ఎండినయడవి; గడ్డి; కసవు.

कक्षपाला కక్షపాలా, స్త్రీ. కకపాల.

कक्षा కక్షా, స్త్రీ. కచ్చ; పోటి.

कक्षीवत् కక్షీవత్, పు. గాడిద.

कक्ष्या కక్ష్యా, స్త్రీ. తొట్టికట్టు; మొలనూలు; ఏనుఁగునడుమునఁ గట్టెడుమోకు; వాఁకుడు; ఉత్తరీయము.

कङ्क కఙ్క, పు. రాపులుఁగు.

कङ्कट కఙ్కట, పు. కవచము, బొందలము.

कङ्कण కఙ్కణ, పు. ముత్తెములు పగడములు లోనగువానిఁ జేర్చి గ్రువ్వఁబడిన చేసరము ; చేతఁ గట్టుకొనెడు తోరము ; నీటిబొట్టు.

कङ्कत కఙ్కత, పు. దువ్వెన.

कङ्कतिका కఙ్కతికా, స్త్రీ. దువ్వెన.

कङ्कपत्र కఙ్కపత్ర, పు. బాణము, అమ్ము.

कङ्कमुख కఙ్కముఖ, పు. కాఁచినలోహము నెత్తెడుసాధనము, పటుకాఱు.

कङ्काल కఙ్కాల, పు. చర్మమాంసరహితమయిన యొడలియెముకలగూడు, డొక్క.

कङ्केलि కఙ్కేలి, పు. అశోకవృక్షము.

कङ्कोलक, కఙ్కోలక, పు. జాజికాయ.

कङ्गु కఙ్గు స్త్రీ. ప్రియంగువు, కొఱ్ఱలు.

कङ्गुल కఙ్గుల, పు. చేయి, హస్తము.

कच కచ, పు. వెండ్రుక; కట్టు; ఎండినపుండు; బృహస్పతికొడుకు.

कचा కచా, స్త్రీ. ఆఁడేనుఁగు.

कचेल కచేల, న. జొబుమడుపు.

कचोल కచోల, పు. మానవిశేషము.

कच्चर కచ్చర, వి. మయిలది.

कच्चित् కచ్చిత్, అ. ఇష్టార్థప్రశ్న.

कच्चोर కచ్చోర, పు. గంధకచోరము.

कच्छ కచ్ఛ, పు. నీళ్లు తరుచుగాఁగల నదీసరస్సులసమీపప్రదేశము; వెనుకచెక్కుకొనెడు దోవతికొంగు ; గోఁచి; కసెము ; ఓడ యంగము; దరి; ఘూఁదోఁట; ప్రక్క; నందివృక్షము.

कच्छटिका కచ్ఛటికా, స్త్రీ. కౌపీనము, గోఁచి.

कच्छप కచ్ఛప, పు. తాఁబేలు; మల్లబంధవిశేషము; నవనిధులలో నొకటి.

कच्छपी కచ్ఛపీ, స్త్రీ. ఆఁడుతాఁబేలు; సరస్వతియొక్క వీణ.

कच्छुर కచ్ఛుర, వి. గజ్జిగలవాఁడు ; జారుఁడు, అంకుఁబోతు.

कच्छुरा కచ్ఛురా, స్త్రీ. తీఁటకసింద.

कच्छू కచ్ఛూ, స్త్రీ. గజ్జి, తీఁట.

कज्जल కజ్జల, పు. మేఘము, మబ్బు. న. కాటుక; చీఁకటి.

कञ्चुक కఞ్చుక, పు. అవిక; కుబుసము; పాముయొక్క కుబుసము; కవచము.

कञ्चुकिन् కఞ్చుకిన్, పు. అంతఃపురపు కావలివాఁడు; విటుఁడు; పాము; అగరుమ్రాను.

कञ्चुलिका కఞ్చులికా, స్త్రీ. కంచుకము; అవిక; కవచము.

कञ्ज కఞ్జ, పు. బ్రహ్మ; వెండ్రుక. న. తామర; అమృతము.

कञ्जज కఞ్జజ, పు. బ్రహ్మ, తమ్మిచూలి.

कट కట, పు. ఏనుఁగుచెక్కిలి; చాఁప; అతిశయము; పీనుఁగు; ప్రతిజ్ఞ; మొల, శ్మశానము; పాడె.

कटक కటక. పు. న. కొండనడుము, మేఖల; కడియము; ఏనుఁగుకొమ్ము నకు వేసెడుపొన్ను; రాజధాని; సముద్రమునందుఁగలి గెడియుప్పు.

कटकार కటకార, పు. చాఁపలల్లు వాఁడు; మేదరవాఁడు.

कटकिन् కటకిన్, పు. కొండ. [త్రము.

कटकी కటకీ, స్త్రీ. గానుగ, తైలయం

कटप्रू కటప్రూ, పు. శివుఁడు; దయ్యము.

कटभी కటభీ, స్త్రీ. ఎఱ్ఱుఁడు దీఁగె; మెఱుపుఁదీఁగె; ఒకానొకమ్రాను.

कटम्भरा కటమ్భరా, స్త్రీ. ఆఁడేనుఁగు; కటుకరోహిణి, అశోకరోహిణి; గొంతెమగోరు చెట్టు. [టిచూపు.

कटाक्ष కటాక్ష, పు. కడకన్ను; కడకం

कटाह కటాహ, పు. బహుద్రవ్యాధారమైన మృణ్మయాది భాండవిశేషము; నూనెలోనగునవి కాఁచెడి కడవ; కప్పెర; తాఁబేటివెన్నుచిప్ప; నూయి; ఒకానొకదీవి.

कटि కటి, స్త్రీ. పిఱుఁదు; మొల.

कटिन కటిన, న. పత్రఫలాదులుంచెడుబుట్ట.

कटिप्रोथ కటిప్రోథ, పు. పిఱుఁదుల మీఁది యున్నతప్రదేశము.

कटिल्लक కటిల్లక, పు. కప్పు; కాఁకర; నల్లగగ్గెర.

कटी కటీ, స్త్రీ. పిఱుఁదు; మొల.

कटीर కటీర, పు. మొల, నడుము.

कटु కటు, పు. కారము; వాసన. న. కానిపని. వి. ఇంపుకానిది; కారము గలది; మచ్చరము గలది; వాఁడిమి గలది; వాసనగలది.

कटुक కటుక, న. సొంటి పిప్పలి మిరియములు.

कटुका కటుకా, స్త్రీ. కటుకరోహిణి.

कटुतुम्बी కటుతుమ్బీ, స్త్రీ. చేదుసొర, వదరుచెట్టు.

कटुम्भरा కటుమ్భరా, స్త్రీ. కటుకరోహిణి.

कटुरोहिणी కటురోహిణీ, స్త్రీ. కటుకరోహిణి, అశోకరోహిణి.

कटुशर्करा కటుశర్కరా, స్త్రీ. సున్నము.

कटूत्कट కటూత్కట, పు. సొంటి; అల్లము.

कटोलवीणा కటోలవీణా, స్త్రీ. మాలవీణె, కిన్నెర.

कट्फल కట్ఫల, పు. పినగుమ్ముడు.

कट्वङ्ग కట్వఙ్గ, పు. దుండిగము.

कठ కఠ, పు. కంఠస్వరము; ఒకానొక ఋషి; ఆఋషిచెప్పిన ఋక్కులను జదువువాఁడు; ఆఋక్కులను దెలిసినవాఁడు.

कठिञ्जर కఠిఞ్జర, పు. నల్లగగ్గెర.

कठिन కఠిన, న. వంటకుండ. వి. గట్టి.

कठिना కఠినా, స్త్రీ. బెల్లపుచెక్కెర.

कठिनी కఠినీ, స్త్రీ. ఖటిక, బలపము.

कठिल्लक కఠిల్లక, పు. కప్పు; కాఁకర; నల్లగగ్గెర.

कठोर కఠోర, వి. కఠినము, గట్టి.

कडङ्गर కడఙ్గర, పు. పొల్లు; పొల్లుకసవు.

कडङ्गरीय కడఙ్గరీయ, పు. పొల్లుకసవు మేసెడి యెద్దు.

कडम्ब కడమ్బ, పు. కలంబము, కూర నార.

कडार కడార, పు. గోరోజనమువంటి వర్ణము. వి. గోరోజనమువంటి వర్ణముగలది.

कण కణ, పు. నీటిబొట్టు; నూక; లేశము.

कणजीर కణజీర, పు. జిలకఱ్ఱ.

कणय కణయ, పు. కుంతవిశేషము; శరవిశేషమని కొందఱు.

कणशस् కణశస్, అ. బొట్టుబొట్టుగా.

कणा కణా, స్త్రీ. ఒకానొక యీఁగ; జిలకఱ్ఱ; పిప్పలి.

कणाद కణాద, పు. వైశేషికమును స్థాపించిన ఒక ఋషి.

कणामूल కణామూల, న. మోడి.

कणि కణి, పు. శబ్దము.

कणिका కణికా, స్త్రీ. నీటిబొట్టు; గోదుమరవ; అత్యంత సూక్ష్మవస్తువు. నెల్లి.

कणिश కణిశ, న. సస్యమంజరి, ఎన్ను.

कणिष्ठ కణిష్ఠ, వి. కడుఁగొంచెము.

कणीयस् కణీయస్, వి. కడుఁగొంచెము.

कण्टक కణ్టక, పు. క్షుద్రశత్రువు. పు. న. ముల్లు చేపలోనగువాని యెముక; శాకి; రోమాంచము; వెదురు; సూదిమొన.

कण्टकफल కణ్టకఫల, పు. పనసచెట్టు.

कण्टका కణ్టకా, స్త్రీ. ఎఱ్ఱతుమ్మెద, కడుఁదురీఁగ.

कण्टकारी కణ్టకారీ, స్త్రీ. ముండ్లములక.

कण्टकारिका కణ్టకారికా, స్త్రీ. వాఁకుడుచెట్టు.

कण्ठ కణ్ఠ, పు. కుత్తుక; కుత్తుకయొక్క ధ్వని; సమీపము; మంగచెట్టు.

कण्ठगुणिका కణ్ఠగుణికా, స్త్రీ. వల్లకి, వీణ.

कण्ठभूषा కణ్ఠభూషా, స్త్రీ. కంటె.

कण्ठिका కణ్ఠికా, స్త్రీ. కంటె; మెఱుపు.

कण्ठी కణ్ఠీ, స్త్రీ. కంటె; మెఱుపు.

कण्ठीरथ కణ్ఠీరథ, పు. బాలకాదుల క్రీడాశకటము, డయనము.

कण्ठीरव కణ్ఠీరవ, పు. సింహము, సింగము.

कण्ठेकाल కణ్ఠేకాల, పు. శివుఁడు, కఱకంఠుఁడు.

कण्डन కణ్డన, న. కంబూకము, తవుడు.

कण्डनी కణ్డనీ, స్త్రీ. ఉలూఖలము; ఱోలు.

कण्डार కణ్డార, న. కెందమ్మి, ఎఱ్ఱ తామర.

कण्डु కణ్డు, పు. ఒక ఋషి.

कण्डू కణ్డూ, స్త్రీ. ఖర్జువు, తీఁట.

कण्डूति కణ్డూతి, స్త్రీ. ఖర్జువు, తీఁట.

कण्डूयनी కణ్డూయనీ, స్త్రీ. ఖర్జువు, తీఁట.

कण्डूया కణ్డూయా, స్త్రీ. ఖర్జువు, [తీఁట.

कण्डूर కణ్డూర, పు. కంద.

कण्डूरा కణ్డూరా, స్త్రీ. దూలగొండి.

कण्डोल కణ్డోల, పు. పిటము, గంప.

कण्डोलवीणा కణ్డోలవీణా, స్త్రీ. మాలవీణ, కిన్నెర.

कण्व కణ్వ, న. పాపము. పు. ఒకానొక ఋషి.

कत కత, న. నీరు, జలము.

कतक కతక, పు. చిల్ల, ఇండుగు.

कतम కతమ, వి. అనేకములం దొకటి.

कतर కతర, వి. రెంటిలో నొకటి.

कति కతి, వి. ఎన్ని.

कतिपय కతిపయ, వి. కొన్ని, కొందఱు.

कत्तृण కత్తృణ, న. కామంచిపూరి.

कथ् కథ్, స. క్రి. ౧౦. ఉ. చెప్పుట, తెలుపుట.

कथं కథం, అ. ఎట్టు, ఏలాగున.

कथक కథక, వి. కథచెప్పెడువాఁడు; చెప్పెడువాఁడు.

कथङ्कारं కథఙ్కారం, అ. ఎట్లు.

कथञ्चन కథఞ్చన, అ. ఎట్టులైనను కష్టపడి.

कथञ्चित् కథఞ్చిత్, అ. ఎట్టులైనను కష్టపడి.

कथन కథన, న. చెప్పుట.

कथमपि కథమపి, అ. ఎట్టులైనను కష్టపడి.

कथम्भूत కథమ్భూత, వి. ఎట్టివాఁడు.

कथा కథా, స్త్రీ. ఇంచుక సత్యమైన కల్పిత ప్రబంధము.

कथित కథిత, వి. చెప్పఁబడినది.

कदध्वन् కదధ్వన్, పు. కాపథము, చెడుత్రోవ.

कदन కదన, న. పాపము; యుద్ధము; హింస.

कदन्न కదన్న, న. చెడ్డకూడు.

कदम्ब కదమ్బ, పు. కడపచెట్టు; తెల్లావలు. న. గుంపు.

कदम्बक కదమ్బక, న. కడపచెట్టు; తెల్లావలు. న. గుంపు.

कदर కదర, పు. వెలిచంద్ర; రోగవిశేషము; అంపము.

कदर्थ కదర్థ, వి. నిరుపయోగమగు వస్తువు.

कदर्य కదర్య, వి. పిసినిగొట్టు.

कदल కదల, పు. అరఁటిచెట్టు. స్త్రీ. కోలపొన్న; దొండ; బూరుగు.

कदली కదలీ, స్త్రీ. అరఁటిచెట్టు.

कदाचन కదాచన, అ. ఒకప్పుడైనను.

कदाचित् కదాచిత్, అ. ఒకానొకప్పుడు. [ఇంచుక వేఁడిగలది.

कदुष्ण కదుష్ణ, న. ఇంచుక వేఁడి. వి.

कद्रु కద్రు, పు. గోరోజనమువంటి వర్ణము. వి. గోరోజనమువంటి వర్ణముగలది.

कद्रू కద్రూ, స్త్రీ. పన్నగులతల్లి.

कद्वद కద్వద, వి. నిందింపఁదగు మాట లాడువాఁడు.

कनक కనక, న. బంగారు. పు. ఉమ్మెత్త; సంపెఁగ; కాంచేనపుఁజెట్టు; నల్ల అగలు; నాగకేసరము; మోదుగు.

कनकच्छदा కనకచ్ఛదా, స్త్రీ. గేదఁగి; పచ్చేపూమొగలి.

कनकाक्षी కనకాక్షీ, స్త్రీ. పయిఁడి కంటిపక్షి.

कनकाध्यक्ष కనకాధ్యక్ష, పు. బంగారమునం దధికారముగలవాఁడు.

कनकालुका కనకాలుకా, స్త్రీ. బంగారుగిండి.

कनकाह्वय కనకాహ్వయ, పు. ఉమ్మెత్త.

कनिष्ठ కనిష్ఠ, పు. తమ్ముఁడు.

कनिष्ठा కనిష్ఠా, స్త్రీ. చిటికెనవ్రేలు; పు. కొలఁదికి రెండరత్నులు కొఱవడిన యేనుఁగు. వి. తమ్ముఁడు; మిక్కిలి యల్పుఁడు; మిక్కిలి తక్కువ వయసుగలవాఁడు.

कनिष्ठिका కనిష్ఠికా, స్త్రీ. చిటికెనవ్రేలు.

कनीनिका కనీనికా, స్త్రీ. కంటినల్లగుడ్డు; చిటికెనవ్రేలు.

कनीयस् కనీయస్, వి. మిక్కిలియల్పుఁడు; తమ్ముఁడు; మిక్కిలి కొంచెమైన వయస్సుగలవాఁడు.

कन्तु కన్తు, పు. మన్మథుఁడు, మరుఁడు.

कन्था కన్థా, స్త్రీ. చింపిగుడ్డలను గూర్చి కుట్టినబొంత; చింపిగుడ్డ; మట్టిగోడ.

कन्थावाट కంథావాట, పు. ప్రాకారము.

कन्द కన్ద, పు. కందగడ్డ; గడ్డ; మబ్బు; తామర లోనగువానిదుంప.

कन्दर కన్దర, న. గుహ; అంకుశము.

कन्दराल కన్దరాల, పు. కొండగొనుగు; కలజువ్వి.

कन्दरी కన్దరీ, స్త్రీ. గుహ.

कन्दर्प కన్దర్ప, పు. మన్మథుఁడు, మరుఁ[డు.

कन्दल కన్దల, పు. క్రొత్తమొలక; అవ్యక్తమధురధ్వని, ఉపరాగము; కపాలము.

कन्दलिन् కన్దలిన్, పు. ఇరువదియంగులముల నిడివిగల లేడి.

कन्दली కన్దలీ, స్త్రీ. ఒకవిధమగు అరఁటి; టెక్కెము ; ఒకవిధమగు ఇఱ్ఱి.

कन्दाय కన్దాయ, పు. సంవత్సరము నందు మూఁడవభాగము.

कन्दु కన్దు, స్త్రీ. పెనము.

कन्दुक కన్దుక, పు. ఆడెడుచెండు, బంతి.

कन्दोट కన్దోట, పు. తెల్లతామర; నల్ల కలువ.

कन्धर కన్ధర, పు. మెడ; మబ్బు.

कन्धरा కన్ధరా, స్త్రీ. మెడ.

कन्धि కన్ధి, పు. సముద్రము, కడలి.

कन्यका కన్యకా, స్త్రీ. పెండ్లికాని పడుచు; చెల్లెలు; పెద్దయేలకి.

कन्यकाजात కన్యకాజాత, పు. పెండ్లి కానిపడుచుకొడుకు.

कन्यसा కన్యసా, స్త్రీ. చెల్లెలు.

कन्या కన్యా, స్త్రీ. పెండ్లికానిపడుచు; కూఁతురు; ఒకరాశి; అఁడుది; కల బంద; పొట్ల.

कन्याकुब्ज కన్యాకుబ్జ, న. పురవిశేష ము. పు. కొమ్ముపొట్ల.

कपट కపట, పు. న. కపటము, కవుడు.

कपर्द కపర్ద, పు. గవ్వ; శివునిజెడముడి.

कपर्दिन् కపర్దిన్, పు. శివుఁడు, జెడ ముడిజెంగము.

कपर्दिका కపర్దికా, స్త్రీ. చిన్నగవ్వ. (పూర్వమిది నాణెముగా నుపయో గింపఁబడుచుండెను.)

कपाट కపాట, పు. న. కవాటము యొ క్క రూపాంతరము.

कपाल కపాల, పు.న. తలపుఱ్ఱె; కుండ లోనగువాని పెంచిక; గుంపు.

कपालभृत् కపాలభృత్. పు. శివుఁడు, పునుకతాల్పు.

कपालिन् కపాలిన్, పు. శివుఁడు, పునుకతాలుపు.

कपि కపి, పు. కోఁతి; చిల్లమడ్డి; విష్ణువు.

कपिकच्छू కపికచ్ఛూ, స్త్రీ. ఎలుకజీడి; దూలగొండి.

कपिचूत కపిచూత, పు. అంబాళము.

कपिञ्जल కపిఞ్జల, పు. పక్షివిశేషము; కముఁజు.

कपित्थ కపిత్థ, పు. వెలఁగ; అభినయ హస్తవిశేషము.

कपिल కపిల, పు. ఒకానొకముని ; విష్ణువు; అగ్ని; గోరోజనమువంటి

వర్ణము. వి. గోరోజనమువంటి వర్ణముగలది.

कपिला కపిలా, స్త్రీ. ఆగ్నేయదిశ యందలి యాఁడేనుఁగు ; పుల్లావు; ఇరుగుడు; కంపుటిరుగుడు; రేణుక యను గంధద్రవ్యము.

कपिलोह కపిలోహ, న. ఆరకూటము; ఇత్తడి.

कपिवल्ली కపివల్లీ, స్త్రీ. గజపిప్పలి.

कपिश కపిశ, పు. చిల్లమడ్డి; పసుపు మీఁటిన యెఱుపు. వి. పసుపు మీఁటిన యెఱుపుగలది.

कपिशा కపిశా, స్త్రీ. చిన్న యెఱ్ఱచీమ.

कपिशीर्ष కపిశీర్ష, న. కోటకొమ్మ; గోడ పైచివర.

कपीतन కపీతన, పు. అంబాళము ; కలుజువ్వి; దిరిసెనము; రావి.

कपोणी కపోణీ, పు. స్త్రీ. కూర్పరము, మోఁచేయి.

कपोत కపోత, పు. గువ్వ; పావురము అభినయహస్తవిశేషము.

कपोतपालिका కపోతపాలికా, స్త్రీ. కొణిగయందు ఏర్పఱచిన పావురపు గూఁడు.

कपोतपाली కపోతపాలీ, స్త్రీ. కొణిగ యందు ఏర్పఱచిన పావురపుగూఁడు.

कपोतवर्णा కపోతవర్ణా, స్త్రీ. ఏలకి.

कपोताङ्घ्री కపోతాఙ్ఘ్రీ), స్త్రీ. గువ్వ గుత్తిచెట్టు.

कपोल కపోల, పు. గండము,చెక్కిలి.

कफ కఫ, పు. శ్లేష్మము, తెమడ.

कफान्तक కఫాన్తక, పు. ముల్లంగి.

कफिन् కఫిన్, పు. కఫరోగముగల వాఁడు.

कफोणि కఫోణి, స్త్రీ. మణిబంధము.

कबन्ध కబన్ధ, పు. న. తల తెగి త్రుళ్లెడు శరీరము ; సముద్రము ; ఒకానొక రాక్షసుఁడు; కేతువు. న.నీరు.

कबर కబర, వి. మిశ్రము, కలసినది.

कबरी కబరీ, స్త్రీ. కొప్పు; వాయింట; ఇంగువమ్రాను.

कबल కబల, పు. గ్రాసము, కడి.

कबलन కబలన, న. మ్రింగుట.

कम् కమ్, స. కి. ౧. ఆ. కోరుట, ఇచ్ఛగించుట.

कमठ కమఠ, న. భిక్షాపాత్రము. పు. తాఁబేలు.

कमठी కమఠీ, స్త్రీ. ఆఁడుతాఁబేలు; డులి.

कमण्डलु కమణ్డలు, స్త్రీ. సన్యాసులుంచుకొను గిండివంటి పాత్రము.

कमन కమన, వి. ఇచ్ఛేగలవాఁడు, కాముకుఁడు.

कमनीय కమనీయ, వి. మనోహరము, ఇంపైనది.

कमल కమల, న. తామర; ఎఱ్ఱతామర; నీరు; మందు; కడుపులోనొక ప్రక్కనుండెడి యెఱ్ఱని మాంసము; రాగి. పు. శివుని చేతి యిఱ్ఱి; బ్రహ్మ.

कमलच्छद కమలచ్ఛద, పు. పక్షివిశేషము; రాపులుఁగు.

कमलवल्लभा కమలవల్లభా, స్త్రీ. పిన్నవర గోఁగు.

कमला కమలా, స్త్రీ. లక్ష్మీ; ఉత్తమ రాలు. [లను.

कमलाकर కమలాకర, పు. తామరకొ

कमलासन కమలాసన, పు. బ్రహ్మ, నలువ.

कमलिनी కమలినీ, స్త్రీ. తామరకొలను, తామరతీఁగ.

कमलोत्तर కమలోత్తర, న. కుసుమ పువ్వు.

कमितृ కమితృ, న. ఇచ్ఛేగలవాఁడు. వి. కాముకుఁడు.

कम्प కమ్ప, పు. వేపథువు; వణఁకు.

कम्पण కమ్పణ, పు. ఆయుధవిశేషము.

कम्पन కమ్పన, న. కదలుట; వణఁకుట. వి. కదలునది; వణఁకునది.

कम्पित కమ్పిత, వి. వణఁకెత్తినది.

कम्प्र కమ్ప్ర, వి. కదలునది; వణఁకునది.

कम्बल కమ్బల, పు. గొంగళి; ఉత్తరీయము; గొంగళిపురుగు; గంగడోలు; ఎనుఁగుపక్కెర; ఒకసర్పరాజు. న. నీరు.

कम्बलिन् కమ్బలిన్, పు. ఎద్దు, ఋషభము.

कम्बलिवाह्यक కమ్బలివాహ్యక, న. దిద్దినయెద్దులు దీయుబండి.

कम्बी కమ్బీ, స్త్రీ. వెదురుకమ్మి; గరిటె.

कम्बु కమ్బు, పు. శంఖము; మెడ; ఏనుఁగు; కడియము; నత్తగుల్ల.

कम्बुग्रीवा కమ్బుగ్రీవా, స్త్రీ. మూఁడు రేఖలుగల మెడ.

कम्बूक కమ్బూక, పు. కండనము;తవుడు.

कम्र కమ్ర, వి. ఇంపైనది; ఇచ్ఛకలది.

कर కర, పు. కిరణము; వ్యవసాయదారులచే రాజునకుఁ గట్టఁదగిన యప్పనము; చేయి; తొండము; కప్పము; వడగల్లు.

करक కరక, పు. దానిమ్మచెట్టు; కమండలు; వడగల్లు; కొక్కెరపక్షి.

करका కరకా, స్త్రీ. వడగల్లు; హరీతకి, కరక.

करङ्क కరఙ్క, పు. లోపల నేమియు లేని బొండ్లపుఁజిప్ప; డొక్క; తల.

करज కరజ, న. పులిగోరుచెట్టు. పు. కానుగుచెట్టు; గోరు.

करञ्ज కరఞ్జ, న. పులిగోరుచెట్టు. పు. కానుగు.

करञ्जक కరఞ్జక, పు. కానుగుచెట్టు.

करट కరట, పు. కాకి; కుసుమపువ్వు; గోదురుఁగప్ప; ఏనుఁగుచెక్కిలి; నింద్యశరీరము; ఇంద్రియములు.

करटक కరటక, పు. ఎండ్రకాయ.

करटा కరటా, స్త్రీ. ప్రయాసముచేతఁ బిదుకఁదగిన యావు; అబ్బ; కాంచిచెట్టు.

करटिन् కరటిన్, పు. గజము; ఏనుఁగు.

करण కరణ, పు. లెక్కవ్రాయువాఁడు; దినభాగము; కొలముట్టు; ఇంద్రియము; కారణము; పని; శరీరము; క్షేత్రము.

करणीय కరణీయ, వి. చేయఁదగినది.

करण्ड కరణ్డ, పు. కత్తి; తేనెపెర; కరాటము, బరణి.

करण्डी కరణ్డీ, స్త్రీ. చిన్న వెదురుపెట్టె.

करतोया కరతోయా, స్త్రీ. గౌరీవివాహకాలమున దారవోయుఁనపుడీశ్వరునిహస్తమువలనఁ బుట్టిన యేఱు.

करपत्र కరపత్ర, న. క్రకచము, ఱంపము.

करपोणि కరపోణి, పు. పడవ.

करफल కరఫల, పు. గుబ్బమును దోమెడు గొలపము.

करभ కరభ, పు. మనికట్టు మొదలు చిటికెనవ్రేలి మొదలు వఱకుఁగల చేతివెలుపలిభాగము; లొట్టిపిట్టపిల్ల, ఏనుఁగుపిల్ల; ఏనుఁగుతొండము.

करभूषण కరభూషణ, న. మాణిక్యాదులతోఁ గూడిన కడియము.

करमर्दक కరమర్దక, పు. కలివెచెట్టు.

करम्ब కరమ్బ, పు. కంపిల్లము; మేళనము. [పిండి.

करम्भ కరమ్భ, పు. పెరుగుకలిపిన పేల

कररुह కరరుహ, పు. నఖము, గోరు.

करवाल కరవాల, పు. ఖడ్గము, కత్తి.

करवालिका కరవాలికా, స్త్రీ. కత్తిపీట; చురకత్తి.

करवीर కరవీర, పు. కత్తి; గన్నేరు; ఒకానొకరాక్షసుఁడు.

करशाखा కరశాఖా, స్త్రీ. అంగుళి, వ్రేలు.

करशीकर కరశీకర, పు. ఏనుఁగు తొండమువలనఁబుట్టిన తుంపురులు.

करहाट కరహాట, పు. తామరదుంప; మంగచెట్టు.

करहाटक కరహాటక, న. మంగచెట్టు.

कराल కరాల, వి. ఒడ్డుమిట్టయినది; పొడవైనది; వెఱపుబుట్టించునది. పు. సజ్జరసమునూనె. న. నల్లగగ్గెర; వెన్నెముక.

कराली కరాలీ, స్త్రీ. అగ్నిజ్వాల.

करिखल కరిఖల, పు. వేడుకగా నాడెడు జోదము.

करिगर्जित కరిగర్జిత, న. ఏనుఁగయొక్క గీఁక.

करिणी కరిణీ, స్త్రీ. ధేనుక; ఆఁడేనుఁగు.

करिन् కరిన్, పు. ఏనుఁగు; కోఁతి.

करिपिप्पली కరిపిప్పలీ, స్త్రీ. గజపిప్పలి.

करिमाचल కరిమాచల, పు. సింహము.

करिमुख కరిముఖ, పు. ఏనుఁగుమోము వేల్పు, విఘ్నేశ్వరుఁడు.

करिशावक కరిశాబక, పు. ఏనుఁగు గున్న.

करीर కరీర, పు. కుండ; వెణుతురు. న. వెదురుమొలక.

करीरिका కరీరికా, స్త్రీ. ఏనుఁగుకొమ్ము మొదలు; చిమ్మట.

करीष కరీష, పు. న. ఎరువు; ఏఱు పిడక; పిడక.

करीषिणी కరీషిణీ, స్త్రీ. ధనదేవత, లక్ష్మి.

करुण కరుణ, పు. ఒకానొకచెట్టు; ఒకరసము.

करुणा కరుణా, స్త్రీ. కనికరము.

करूश కరూశ, పు. ఒకానొకదేశము.

करेकर కరేకర, న. పిడికిటిపోటు.

करेटु కరేటు, పు. పెద్దకక్కెర.

करेणु కరేణు, స్త్రీ. ఆఁడేనుఁగు. పు. ఏనుఁగు; కొండగోఁగు.

करोटक కరోటక, న. వస్త్రములు పెట్టెడు పెట్టె, బొక్కెస.

करोटि కరోటి, స్త్రీ. తలయెముక, పుఱ్ఱె.

कर्क కర్క, పు. అందము; అద్దము; ఎండ్రి; కుండ; తెల్లగుఱ్ఱము; నిప్పు. వి. తెల్లనిది; మంచిది.

कर्कट కర్కట, పు. ఎండ్రి; కక్కెర, చెఱకు; నూఁగుదోస; బూరుగు కాయ; ఒకరాశి; అభినయహస్త విశేషము.

कर्कटी కర్కటీ, స్త్రీ. గొడ్డుకాఁకర; దోస.

कर्कन्धू కర్కన్ధూ, స్త్రీ. రేఁగు; గంగ రేఁగు.

कर्कर కర్కర, న. కంకరఱాయి. పు. అద్దము. వి. కఱకైనది.

कर्करी కర్కరీ, స్త్రీ. దోసచెట్టు; గిండి వంటి మట్టిపాత్రము.

कर्करेटु కర్కరేటు, పు. పెద్దకక్కెర,

कर्कश కర్కశ, వి. కనికరములేనిది; కఱకైనది; గట్టిది; తెగువగలది; నొప్పించునది. పు. కంపిల్లము; కసింద; చెఱకు.

कर्कारु కర్కారు, పు. గుమ్మడి.

कर्कोट కర్కోట, పు. మట్టుకాఁకర.

कर्कोलक కర్కోలక, న. తక్కోలపుఁ జెట్టు.

कर्चू కర్చూ, స్త్రీ. ఒకవిధమగుచెట్టు.

कर्चूर కర్చూర, పు. గంట్లకచోరము. న. బంగారు.

कर्चूरक కర్చూరక, పు. గంధకచోరము.

कर्ण కర్ణ, పు. చెవి; కన్నము; చుక్కాను; కుంతిమొదటికొడుకు.

कर्णजलूका కర్ణజలూకా, స్త్రీ. చెవిఁ జోరుపాము.

कर्णजलौकस् కర్ణజలౌకస్, పు. చెవిఁ జోరుపాము.

कर्णधार కర్ణధార, పు. ఓడనడపువాఁడు, ఆరకాటి.

कर्णपत्र కర్ణపత్ర, న. కర్ణిక, చెవికమ్మ.

कर्णपूर కర్ణపూర, పు. కంకేలిచెట్టు, కడపచెట్టు; పుష్పాదులచేఁ జేయఁబడిన చెవికమ్మ; దిరిసెనము; నల్లగలువ.

कर्णपोटी కర్ణపోటీ, స్త్రీ. దుర్గయొక్క-రూపాంతరము.

कर्णलता కర్ణలతా, స్త్రీ. చెవితమ్మె.

कर्णवेष्ट కర్ణవేష్ట, పు. కుండలము; పోఁగులు.

कर्णाकर्णि కర్ణాకర్ణి, అ. వినికివరుస.

कर्णाट కర్ణాట, పు. ఒకానొకదేశము.

कर्णिका కర్ణికా, స్త్రీ. చెవికమ్మ; తొండము చివర; తామరదుద్దు; చేతి నడిమివ్రేలు; బాణవిశేషము.

कर्णिकार కర్ణికార, పు. కొండగోఁగు; ఱేల.

कर्णीरथ కర్ణీరథ, పు. బాలకాది [క్రీడాశకటము.

कर्णेजप కర్ణేజప, వి. సూచకుఁడు, కొండెకాఁడు.

कर्तन కర్తన, న. కత్తరించుట; స్త్రీలు రాట్నమువడుకుట; కయిపడిముస్తె.

कर्तनी కర్తనీ, స్త్రీ. కత్తి; కత్తెర.

कर्तरी కర్తరీ, స్త్రీ. కత్తెర; భరణి మూఁడునాలుగు పాదములయందును కృత్తికనాలుగు పాదములయందును, రోహిణి మొదటిపాదమందును సూర్యుఁడుండు కాలము.

कर्तरीमुख కర్తరీముఖ, పు. అభినయహస్తవిశేషము.

कर्तव्य కర్తవ్య, వి. చేయఁదగినది.

कर्तारी కర్తారీ, స్త్రీ. కత్తెరవంగ.

कर्तृ కర్తృ, పు. బ్రహ్మ, విష్ణు, ఈశ్వరుఁడు. వి. చేయువాఁడు.

कर्दन కర్దన, న. హింసచేయుట.

कर्दम కర్దమ, పు. పంకము, అడుసు.

कर्पट కర్పట, పు. వస్త్రము; చినిఁగిన వస్త్రము; మాసినవస్త్రము; ఎఱ్ఱని వస్త్రము.

कर्पर కర్పర, పు. తలపుఱ్ఱె; కొప్పెర; శస్త్రభేదము.

कर्पराल కర్పరాల, పు. కొండగొనుగు.

कर्परी కర్పరీ, స్త్రీ. మ్రానిపసుపున వండిన అంజనవిశేషము.

कर्पास కర్పాస, పు. ప్రత్తిచెట్టు.

कर्पूर కర్పూర, పు. న. ఘనసారము, కప్పురము.

कर्पूरगन्धी కర్పూరగన్ధీ, స్త్రీ. కప్పురగంది.

कर्पूरभोगिन् కర్పూరభోగిన్, న. కప్పురభోగియను సస్యవిశేషము.

कर्बुर కర్బుర, న. నీరు; బంగారు. పు. పాపము; చిత్రవర్ణము; రాక్షసుఁడు. వి. చిత్రవర్ణముగలది.

कर्मकर కర్మకర, వి. పనివాఁడు; కూలి తీసుకొని పనిచేయువాఁడు.

कर्मकार కర్మకార, పు. కమ్మరవాఁడు. వి. కూలియడుగక పనిచేయువాఁడు.

कर्मक्षम కర్మక్షమ, వి. అనాయాసముగఁ గార్యమును జేయువాఁడు.

कर्मठ కర్మఠ, వి. ఫలపర్యంతము కార్యమును జేయు తెగువగలవాఁడు.

कर्मण्यभुज् కర్మణ్యభుజ్, వి. కూలి దీసుకుని పనిచేయువాఁడు.

कर्मण्या కర్మణ్యా, స్త్రీ. కూలి; జీతము.

कर्मदेव కర్మదేవ, పు. పుణ్యముచే దేవత్వమందినవాఁడు.

कर्मन् కర్మన్, న. చేయుట; కారకవిశేషము; పని; పంచవిధకర్మములు; షట్కర్మములు; షోడశకర్మములు.

कर्मन्दिन् కర్మన్దిన్, పు. వ్యాసముని; సన్న్యాసి. [చారిక.

कर्ममोटी కర్మమోటీ, స్త్రీ. శివపరి

कर्मशील కర్మశీల, వి. కార్యముఁజేయుటయే స్వభావముగాఁ గలవాఁడు.

कर्मशूर కర్మశూర, వి. కార్యముఁజేయుటయందు తెగువగలవాఁడు.

कर्मसचिव కర్మసచివ, పు. ఆలోచన చెప్పు మంత్రి.

कर्मसाक्षिन् కర్మసాక్షిన్, పు. సూర్యుఁడు, చెయువులసాకిరి.

कर्मार కర్మార, పు. న. వెదురు. పు. కమ్మరవాఁడు.

कर्मिन् కర్మిన్, వి. పనిచేయువాఁడు.

कर्मेन्द्रिय కర్మేన్ద్రియ, న. పాయూపస్థపాణిపాద వాక్కులలో నేదేనొకటి.

कर्वट కర్వట, పు. పట్టణము.

कर्वेट కర్వేట, పు. గ్రామము.

कर्ष కర్ష, పు. న. పదునాఱుమాషముల యెత్తు. పు. ఒరయిక.

कर्षक కర్షక, వి. ఈడ్చువాఁడు; దున్నుకొని బ్రదుకువాఁడు.

कर्षण కర్షణ, న. ఈడ్చుట; దున్నుట; ఒరయుట.

कर्षफल కర్షఫల, పు. తాండ్రచెట్టు.

कर्षित కర్షిత, వి. ఈడువఁబడినది; దున్నఁబడినది; ఒరయఁబడినది.

कर्षू కర్షూ, స్త్రీ. కాలువ; యజ్ఞార్థమైన దుక్కి; వంగ. పు. పిడకనిప్పు.

कर्हि కర్హి, అ. ఎప్పుడు.

कल కల, వి. అవ్యక్తమధురము (ధ్వని) అజీర్ణము. న. రేతస్సు.

कलकण्ठ కలకణ్ఠ, పు. అవ్యక్త మధుర ధ్వని; కోకిలము; పావురము; హంస.

कलकल కలకల, పు. గుంపునఁబుట్టిన పెద్దమ్రోఁత, అలబలము; సజ్జెరసము.

कलङ्क కలఙ్క, పు. గుఱుతు; ఇనుప చిట్టెము; దూఱు.

कलञ्ज కలఞ్జ, పు. గంజాయి.

कलत्र కలత్ర, న. పెండ్లాము; పిఱుఁదు; కోట.

कलधौत కలధౌత, న. వెండి; బంగారు; అవ్యక్తమధురధ్వని.

कलध्वनि కలధ్వని, పు. అవ్యక్తమధుర ధ్వని; కోకిలము; నెమలి; పావురము.

कलभ కలభ, పు. ఏనుఁగు గున్న, ముప్పదియేండ్ల యేనుఁగు; పోతము; ఒంటెపిల్ల.

कलम కలమ, పు. వ్రాసెడుకలము; వరి పైరు; లత్తుక; చోరుఁడు, దొంగ.

कलम्ब కలమ్బ, పు. కూరనార; బాణము; కదంబవృక్షము.

कलम्बी కలమ్బీ, స్త్రీ. తీఁగబచ్చలి.

कलरव కలరవ, పు. పారావతము, పావురము.

कलल కలల, పు. న. గర్భపిండము; మావి.

कलविङ्क కలవిఙ్క, పు. ఊరఁబిచ్చిక.

कलश కలశ, పు. న. ఘటము; కుండ.

कलशाब्धि కలశాబ్ధి, పు. పాలసముద్రము.

कलशी కలశీ, స్త్రీ. పెరుఁగుఁ జిలికెడు కుండ; కోలపొన్న.

कलशोदधि కలశోదధి, పు. పాలసముద్రము.

कलहंस కలహంస, పు. ధూమ్రవర్ణములైన ముక్కుకాళ్లు టెక్కలుగల హంస; రాజహంస.

कलह కలహ, పు. న. జేగడము. పు. యుద్ధము; కత్తియొఱ; మార్గము.

कलहान्तरिता కలహాన్తరితా, స్త్రీ. ముందుకోపముచేఁ బ్రియుని విడనాడి వెనుక పరితాపము నొందెడు నాయిక.

कलहाशन కలహాశన, పు. నారదుఁడు.

कला కలా, స్త్రీ. ముప్పది కాష్ఠలకాలము; చంద్రునిలోఁ బదునాఱవ

భాగము; భాగము; స్త్రీరజస్సు, మొదలిసొమ్ము వడ్డి; శిల్పము.

कलाची కలాచీ, స్త్రీ. తమ్మపడిగము.

कलाद కలాద, పు. అగసాలెవాఁడు; చంద్రుఁడు.

कलानिधि కలానిధి, పు. చంద్రుఁడు.

कलाप కలాప, పు. ఇరువదియైదు పేటలుగల స్త్రీలయొడ్డాణము; నెమలిపురి; అమ్ములపొది; భూషణము; సమూహము; బాణము.

कलापक కలాపక, పు. ఏనుఁగుమెడ సంకెల.

कलापिन् కలాపిన్, పు. నెమలి; జువ్వి.

कलाय కలాయ, పు. గుండ్రని సెనగలు.

कलि కలి, పు. జగడము; ఒక యుంగము; యుద్ధము, శూరుఁడు.

कलिका కలికా, స్త్రీ. మొగ్గ; కళ్లెము.

कलिकार కలికార, పు. కూఁకటి మూఁగ యనుపక్షి; పచ్చపిట్ట; నెమలి యడుగుచెట్టు.

कलिङ्ग కలిఙ్గ, పు. ఒకానొక దేశము; కూకటిమూఁగ యను పక్షి. పు. కొడిసెపండు.

कलिद्रुम కలిద్రుమ, పు. తాండ్రచెట్టు.

कलिमारक కలిమారక, పు. నెమలి యడుగుచెట్టు.

कलिल కలిల, వి. ఎఱుఁగరానిది; చేరరానిది.

कलुष కలుష, న. పాపము. పు. దున్నపోతు. వి. కలఁకఁబారినది.

कलेबर కలేబర, న. శరీరము, మేను.

कल्क కల్క, పు. న. కపటము; పాపము; నెయ్యి నూనె లోనగువాని యందు అడుగుననిలిచినమడ్డి; మలము; మలసామాన్యము; తాండ్ర చెట్టు పు. పాపాత్ముఁడు.

कल्प కల్ప, పు. బ్రహ్మదినము; న్యాయము; ప్రళయము; వేదాంగమైన విధి; శాస్త్రము.

कल्पन కల్పన, న. క్లప్తి; రచన; నిర్మాణము.

कल्पना కల్పనా, స్త్రీ. రచన; నిర్మాణము; భావము; క్రొత్తకల్పన.

कल्पवृक्ष కల్పవృక్ష, పు. కోరినవస్తువులిచ్చెడు దేవవృక్షసామాన్యము, వేల్పుమ్రాను.

कल्पान्त కల్పాన్త, పు. ప్రళయము, తుంగుడు.

कल्मष కల్మష, న. పాపము. పు. నరక విశేషము; నలుపు. వి. నల్లనిది.

कल्माष కల్మాష, వి. చిత్రవర్ణము కలది. పు. చిత్రవర్ణము; నలుపు; రాక్షసుఁడు.

कल्य కల్య, న. వేకువ. వి. చెవిటి మూఁగ; నేర్పరి; ఉపాయము కలది; శుభమైనది; రోగములేనిది; సంపాదింపఁబడినది.

कल्यवर्त కల్యవర్త, పు. ప్రాతరోభ్జనము.

कल्या కల్యా, స్త్రీ. మద్యము.

कल्याण కల్యాణ, న. శుభము; చోక్కపు బంగారు.

कल्लोल కల్లోల, పు. పెద్దయల; సంతోషము; శత్రువు.

कल्ह కల్హ, పు. తెలియఁబడనిమాట.

कल्हार కల్హార, న. ఇంచుక యెఱుపును దెలుపునుగలిగి మిక్కిలి పరిమళముగలకలువ, సౌగంధికము.

कव కవ, పు. శబ్దము.

कवक కవక, పు. కుక్కగొడుగు.

कवच కవచ, పు. బొందలము; తప్పెట; కలజువ్వి.

कवचित కవచిత, వి. కవచముధరించిన వాఁడు.

कवल కవల, పు. గ్రాసము, కడి.

कवाट కవాట, పు. తలుపు.

कवि కవి, పు. కవిత్వము చెప్పువాఁడు; పండితుఁడు; శుక్రుఁడు; వాల్మీకి.

कविक కవిక, న. ఖలీనము, కళ్లెము.

कविका కవికా, స్త్రీ. ఖలీనము, కళ్లెము.

कविता కవితా, స్త్రీ. కవనము.

कवी కవీ, స్త్రీ. ఖలీనము, కళ్లెము.

कवोष्ण కవోష్ణ, న. ఇంచుకవేఁడిగలది. వి. ఇంచుకవేఁడి.

कव्य కవ్య, న. పితృదేవతలకియ్యఁ బగిన యన్నము.

कव्यवाह కవ్యవాహ, పు. అగ్ని.

कशा కశా, స్త్రీ. గుఱ్ఱములోనగువానిఁ గొట్టునట్టి చబుకు.

कशार्ह కశార్హ, వి. అపరాధమువలన చబుకుపెట్లకుఁ దగినవాఁడు.

कशिपु కశిపు, పు. అన్నము; వస్త్రము; అన్నవస్త్రములు; పఱుపు.

कशेरु కశేరు, పు. వెన్నెముక, కొట్టిగడ్డ.

कशेरुक కశేరుక, న. కమ్మరేఁగు; కొట్టి గడ్డ.

कशेरुका కశేరుకా, స్త్రీ. వెన్నుముక.

कश्मल కశ్మల, న. మూర్ఛ. వి. మలినము.

कश्य కశ్య, న. గుఱ్ఱమునడుము; మద్యము. వి. కశకుఁ దగినది.

कश्यप కశ్యప, పు. ఒకముని; తాఁబేలు.

कष కష, పు. ఒరగల్లు; సాన; సానపెట్టుట మొదలగు పనులచే జీవించెడు నొకనికృష్టపు జాతివాఁడు.

कषण కషణ, న. ఒరయిక.

कषाय కషాయ, పు. న. ఒగరు; ఔషధరసము; పూసికొనెడు చందనాది; చందనాదులపూఁత. వి. ఎఱ్ఱనిది; వాసనగలది.

कषायिका కషాయికా, స్త్రీ. నీరుదోమ.

कषिका కషికా, స్త్రీ. పండ్లలోనియీఁగ.

कष्ट కష్ట, న. దుఃఖము; పాపము. వి. దుఃఖముగలది; పాపముగలది. చేరరానిది; (అష్టకష్టములు:— దేశాంతరగమనము, భార్యావియోగము, ఆపత్కాలమందు బంధుదర్శనము; ఉచ్ఛిష్టభక్షణము, శత్రుస్నేహము, పరాన్న ప్రతీక్షణము, భంగము, దారిద్ర్యము.)

कस्तीर కస్తీర, న. తగరము.

कस्तूरी కస్తూరీ, స్త్రీ. మృగమదము, కస్తురి.

कहार కహార, పు. గృహ విశేషముయొక్కనడిమి కంబము, నిట్రాడు.

कह्व కహ్వ, పు. బకము, పక్కికొంగ.

का

कांस्य కాంస్య, న. కంచు; ఇత్తడితోఁ జేయఁబడిన పానపాత్రము.

कांस्याकार కాంస్యకార, పు. కంచెరవాఁడు.

काक కాక, పు. కాకి. న. కాకులసమూహము.

काकचिञ्चा కాకచిఞ్చా, స్త్రీ. గురిజె [చెట్టు.

काकचिञ्ची కాకచిఞ్చీ, స్త్రీ. గురిజె చెట్టు.

काकजङ्घा కాకజఙ్ఘా, స్త్రీ. కాకిదొండ చెట్టు.

काकतालीय కాకతాలీయ, వి. కాకి వ్రాలఁగా తాటిపండు పడినవిధమువంటిది.

काकतिन्दुक కాకతిన్దుక, పు. కాకితుమ్మికచెట్టు.

काकतुण्ड కాకతుణ్డ, పు. అగరువు; కాహళమను వాద్యవిశేషము; బాణవిశేషము.

काकतुण्डफला కాకతుణ్డఫలా, స్త్రీ. కాకిదొండచెట్టు.

काकनासिका కాకనాసికా, స్త్రీ. కాకిదొండచెట్టు.

काकपक्ष కాకపక్ష, పు. కూఁకటి; పిల్లజెట్టు.

काकपीलुक కాకపీలుక, పు. కాకితుమ్మిక.

काकमल्ली కాకమల్లీ, స్త్రీ. అడవిమల్లె.

काकमाची కాకమాచీ, స్త్రీ. కాఁచి.

काकमुद्रा కాకముద్గా, స్త్రీ. కాకిపెసర.

काकरुह కాకరుహ, పు. నువ్వులు.

काकल కాకల, పు. కాగితము.

काकली కాకలీ, స్త్రీ. సూక్ష్మమైనయవ్యక్తమధురధ్వని.

काकाक्षिन्याय కాకాక్షిన్యాయ, పు. కాకిచూపువలె నేదేనొకప్రకర్షాలగుట.

काकाङ्गी కాకాఙ్గీ, స్త్రీ. కాకిదొండ.

काकादनी కాకాదనీ, స్త్రీ. పెద్దకాఁచి.

काकिणी కాకిణీ, స్త్రీ. కర్షమునందు నాలవపాలు; కొలిచెడుకోల; ఒకగవ్వ; తూనికభాగము ; ఎఱ్ఱగురిజెచెట్టు.

काकिनी కాకినీ, స్త్రీ. కర్షమునందు నాలవపాలు; ఒకగవ్వ; తూనికభాగము; కాఁచిచెట్టు.

काकु కాకు, స్త్రీ. శోకభయాదులచేఁగలిగెడు ధ్వనివికారము.

काकु కాకు, పు. పిచ్చుకకుంటు.

काकुद కాకుద, న. తాలువు, దవుడ.

काकृत्य కాకృత్య, న. అకార్యము; పశ్చాత్తాపము.

काकेन्दु కాకేన్దు, పు. కాకితుమ్మిక.

काकोदर కాకోదర, పు. సర్పము, పాము. [కాకిమేడి.

काकोदुम्बरिका కాకోదుమ్బరికా, స్త్రీ.

काकोल కాకోల, పు. నరకవిశేషము; పాము; మాలకాకి; కుమ్మరి.

काकोली కాకోలీ, స్త్రీ. కారుకొల్లిచెట్టు. [కందిచెట్టు.

काक्षी కాక్షీ, స్త్రీ. అడవితొగరితీఁగ;

काङ्क्ष् కాఙ్క్ష్, స. క్రి. ౧ ప. కోరుట.

काङ्क्षा కాఙ్క్షా, స్త్రీ. కోరిక; ఇచ్ఛ.

काङ्क्षित కాఙ్క్షిత, వి. కోరఁబడినది.

काच కాచ, న. గాజుప్పు. పు. గాజుపూస; గాజుమన్ను; కావడియుట్టి; నేత్రరోగవిశేషము.

काचकार కాచకార, పు. గాజుపనివాఁడు.

काचस्थाली కాచస్థాలీ, స్త్రీ. కలిగొట్టుచెట్టు.

काचित కాచిత, వి. కావడియుట్టియందుంచఁబడినది.

काञ्चन కాఞ్చన, న. బంగారు; కింజల్కము, అకరువు. పు. ఉమ్మెత్త; సంపెఁగ; కాంచనము; నాగకేసరము; పొన్న; మట్టి.

काञ्चनार కాఞ్చనార, పు. కాంచనపుఁజెట్టు, కోవిదారవృక్షము.

काञ्चनाह्वय కాఞ్చనాహ్వయ, పు. నాగకేసరము.

काञ्चनी కాఞ్చనీ, స్త్రీ. హరిద్ర, పసుపు.

काञ्चिक కాఞ్చిక, న. కాఁడి, పులికడుగు.

काञ्ची కాఞ్చీ, స్త్రీ. ఒంటిపేటగల ఆఁడుదాని మొలనూలు; సప్తపుణ్యపట్టణములలో నొకటి.

काञ्जिक కాఞ్జిక, న. ఆరనాళము,కలి.

काटिका కాటికా, స్త్రీ. వనము, అడవి.

काठिन కాఠిన, న. గట్టిగానుండుట; క్రూరహృదయము.

काठिन्य కాఠిన్య, న. గట్టిగానుండుట; క్రూరహృదయము.

काण కాణ, వి. ఒంటికంటివాఁడు; భిన్నమయినది.

काणेलीमातृ కాణేలీమాతృ, వి. పెండ్లికానిపడుచుకుఁ బుట్టినవాఁడు.

काण्ड కాణ్డ, పు. న. కావ్యపరిచ్ఛేదము; కొమ్మ; భాగము; బాణము; జలము; సమూహము.

काण्डपट కాణ్డపట, పు. తిరస్కరిణి, తెర.

काण्डपृष्ठ కాణ్డపృష్ఠ, పు. ఆయుధములచేత బ్రదుకువాఁడు, శస్త్రజీవుఁడు; స్వీకారము చేయఁబడినవాఁడు; నీళ్లు.

काण्डवत् కాణ్డవత్, పు. అమ్ముపట్టినవాఁడు.

काण्डीर కాణ్డీర, పు. అమ్ముపట్టినవాఁడు.

काण्डेक्षु కాణ్డేక్షు, పు. గొలిమిడిచెట్టు; కాకిచెఱకు పేళ్లని కొందఱు.

कातर కాతర, వి. వ్యసనాదులచేత వ్యాకులపడినవాఁడు.

कात्यायनी కాత్యాయనీ, స్త్రీ. పార్వతీదేవి, కత్యుఁడనుఋషికూఁతురి వలె నుండునది; సగముపయస్సు చెల్లి కావిచీర కట్టినవిధవ.

कादम्ब కాదమ్బ, పు. ధూమ్రవర్ణము లైన ముక్కుకాళ్లు ఱెక్కలుగల హంస; బాణము.

कादम्बरी కాదమ్బరీ, స్త్రీ. ఒకానొక కావ్యము; ఆఁడుకోయిల; గోరువంక; మద్యము, సరస్వతి.

कादम्बिनी కాదమ్బినీ, స్త్రీ. మేఘపంక్తి.

कादाचित्क కాదాచిత్క, వి. ఒకానొకప్పుడు కలుగునది.

काद्रवेय కాద్రవేయ, పు. కద్రువకొడుకు, పాము.

कान కాన, పు. శబ్దము.

कानन కానన, న. అడవి; ఇల్లు; బ్రహ్మముఖము.

कानीन కానీన, పు. పెండ్లికాని పడుచుకొడుకు, కన్యకకొడుకు; వ్యాసుఁడు; కర్ణుఁడు.

कान्त కాన్త, పు. ఇనుము; చంద్రుఁడు; మగఁడు, కాముకుఁడు, ప్రియుఁడు. వి. ఒప్పిదముగలవాఁడు; చక్కని వస్తువు.

कान्तलक కాన్తలక, పు. నందివృక్షము.

कान्ता కాన్తా, స్త్రీ. కోరఁదగిన ఆఁడుది; ఆఁడుది; పెండ్లము; ప్రేంకణపుఁజెట్టు.

कान्तार కాన్తార, పు. న. పెరడవి; పోరానిత్రోవ. పు. తెలుపుకలసిన పచ్చ చెఱకు.

कान्तारक కాన్తారక, పు. ఒకవిధమగు చెఱకు.

कान्ति కాన్తి, స్త్రీ. జిగి; కోరిక.

कान्दविक కాన్దవిక, వి. పిండివంటలు చేయువాఁడు.

कान्दिशीक కాన్దిశీక, వి. వెఱపుచేఁ బాఱెడువాఁడు.

कापटिक కాపటిక, వి. కపటముగలవాఁడు; మోసగాఁడు.

कापथ కాపథ, పు. కుత్సితపుత్రోవ. న. నీటి వట్టివేరు.

कापिल కాపిల, న. సాంఖ్యశాస్త్రము.

कापिशायन కాపిశాయన, న. మద్యము; కల్లు.

कापिशेय కాపిశేయ, పు. పిశాచము.

कापुरुप కాపురుష, పు. కుత్సిత పురుషుఁడు.

कापेय కాపేయ, న. కపిస్వభావము.

कापोत కాపోత, న. కపోతముల సమూహము; అంజనవిశేషము; సజ్జాకారము.

कापोताञ्जन కాపోతాఞ్జన, న. సౌవీరాంజనము.

कामं కామం, అ. మనస్సురాక యంగీకరించుట.

कामंगामिन् కామంగామిన్, పు. యుద్ధాదులలో స్వేచ్ఛగా నేఁగువాఁడు.

काम కామ, పు. ఇచ్ఛ; మన్మథుఁడు, మరుఁడు. న. కామ్యము; రేతస్సు. వి. ఇచ్ఛవచ్చినట్లు.

कामतस् కామతస్, అ. ఇష్టముచొప్పున.

कामधेनु కామధేను, స్త్రీ. కోరినవస్తువులిచ్చెడివేల్పుటావు.

कामन కామన, వి. ఇచ్ఛగలది; చక్కనిది. పు. అశోకవృక్షము.

कामना కామనా, స్త్రీ. ఇచ్ఛ.

कामपाल కామపాల, పు. హలి, బలరాముఁడు.

कामयितृ కామయితృ, వి. కాముకుఁడు.

कामल కామల, పు. మరుభూమి; వసంతఋతువు. వి. కాముకుఁడు.

कामला కామలా, స్త్రీ. కామాల.

कामिनी కామినీ, స్త్రీ. ప్రియసంగమమునందు మిక్కిలి యాసగలయాఁడుది; ఆఁడుది; ఆఁడు జెక్కువ; ఆఁడుపావురము ; బదనిక.

कामुक కాముక, పు. ఇచ్ఛగలవాఁడు; కామాతురుఁడు; అశోకవృక్షము.

कामुका కాముకా, స్త్రీ. ధనమును గోరునాఁడుది.

कामुकी కాముకీ, స్త్రీ. సంభోగమునం దిచ్ఛగలయాఁడుది.

काम्पिल्य కామ్పిల్య, పు. కంపిల్లము.

काम्बल కామ్బల, వి. కమ్బలిచేతఁ గప్పఁబడినది.

काम्बविक కామ్బవిక, పు. సంకుపూసలులోనగునవి చేసి యమ్మెడువాఁడు.

काम्भोज కామ్భోజ, పు. ఒకానొక దేశము; కామ్భోజదేశపు గుఱ్ఱము.

काम्भोजी కామ్భోజీ, స్త్రీ. ఒకానొక రాగము; వెలిచంద్ర; కారుమినుము; బండిగురివెంద.

काम्य కామ్య, వి. కోరఁదగినది. న. అగ్నిహోత్రాది.

काम्यदान కామ్యదాన, న. కోరినవస్తువును తానొక ఫల మపేక్షించి యిచ్చుట.

काम्या కామ్యా, స్త్రీ. కోరిక, ఇచ్ఛ.

काय కాయ, పు. పులస్త్యాది ప్రజాపతులు దేవతలుగాఁ గలిగినది; శరీరము; సమూహము; స్వభావము; గుఱి. వి. ఋషి దేవతాకము.

कायज కాయజ, పు. మన్మథుఁడు, మరుఁడు.

कायजल కాయజల, న. మూత్రము.

कायमान కాయమాన, న. పందిరి.

कायस्थ కాయస్థ, పు. కరణమువాఁడు; పరమాత్ముఁడు.

कायस्था కాయస్థా, స్త్రీ. ఉసిరికచెట్టు; కరకచెట్టు.

कायिका కాయికా, స్త్రీ. నానాఁటి వడ్డి, వి. శరీరసంబంధ మయినది.

कारक కారక, న. కర్తృకర్మాదికారకషట్కము. వి. చేయునది.

कारण కారణ, న. హేతువు; కొలముట్టు; వధము.

कारणा కారణా, స్త్రీ. యాతన; బాధ.

कारणिक కారణిక, వి. పరీక్షకుఁడు.

कारण्डव కారణ్డవ, పు. కన్నెలేడియనుపక్షి.

कारम्भा కారమ్భా, స్త్రీ. ప్రేంకణపుచెట్టు.

कारयितृ కారయితృ, వి. చేయించువాఁడు.

कारवी కారవీ, స్త్రీ. ఇంగువమ్రాను; ఓమము; నల్లజీలకఱ్ఱ; సదాప.

कारवेल्ल కారవేల్ల, పు. కాఁకర.

कारा కారా, స్త్రీ. బంధనగృహము, చెఱసాల.

कारिका కారికా, స్త్రీ. సూత్రాది వివరణ శ్లోకము; యాతన; చేయు

ట; మంగలిలోనగువానిపని; నట్టువనిపెండ్లాము.

कारिता కారితా, స్త్రీ. అప్పుతీసికొన్నవాఁడు తనయక్కఱ కొలఁదిని తానుగా నేర్పఱచుకొన్న వడ్డి, ఒడఁబాటువడ్డి.

करीष కారీష, న. కరీషముల సమూహము. (కరీషము=ఎఱుపిడక.)

कारु కారు, పు. విశ్వకర్మ. వి. శిల్పి; చేయువాఁడు.

कारुज కారుజ, పు. ఏనుఁగ; స్వర్గము; దగ్గు; తుమ్ము.

कारुणिक కారుణిక, వి. కనికరము గలవాఁడు, కృపాళువు. [ము.

कारुण्य కారుణ్య, న. దయ, కనికర

कारोत्तम కారోత్తమ, పు. కల్లుతేట.

कार्कश्य కార్కశ్య, న. కఱకుఁదనము.

कार्तस्वर కార్తస్వర, న. స్వర్ణము, బంగారు.

कार्तान्तिक కార్తాన్తిక, పు. జోస్యుఁడు.

कार्तिक కార్తిక, పు. ఒకానొకనెల.

कार्तिकिक కార్తికిక, పు. కార్తికము.

कार्तिकेय కార్తికేయ, పు. కుమారస్వామి, కందుఁడు.

कार्त्स्न्य కార్త్స్న్య, న. అంతయును, సమస్తము.

कार्पण्य కార్పణ్య, న. కృపణత్వము.

कार्पास కార్పాస, పు. ప్రత్తి. వి. నూలిచేత వేయఁబడినది.

कार्पासी కార్పాసీ, స్త్రీ. ప్రత్తిచెట్టు.

कार्म కార్మ, వి. కర్మశీలుఁడు.

कार्मण కార్మణ, న. మూలికచేతఁ జేసెడి యుచ్చాటనాదిక్రియ, చిల్లంగి. వి. నెఱవేఱుదాఁకఁ బని చేయునది.

कार्मुक కార్ముక, న. విల్లు; వెదురు. వి. పనియందు నేర్పరి.

कार्य కార్య, న. పని; హేతువు.

कार्यतस् కార్యతస్, అ. ఆవశ్యకముగా; ఒకయుద్దేశముతో.

कार्यदर्शिन् కార్యదర్శిన్, వి. పని నిర్వహించువాఁడు.

कार्श्य కార్శ్య, న. బక్కఁన, సన్నన.

कार्ष కార్ష, పు. దున్నుకొని బ్రదుకువాఁడు, కాఁపువాఁడు.

कार्षापण కార్షాపణ, పు. న. పదియా

ఋపణములరొత్తు; కర్ష మెత్తు వెండిటంకము.

कार्षिक కార్షిక, పు. కర్ష మెత్తు వెండి టంకము.

कार्ष्य కార్ష్య, పు. మద్ది చెట్టు.

काल కాల, పు. సమయము; నలుపు; యముఁడు; చావు. వి. నల్లనిది.

कालक కాలక, పు. పుట్టుమచ్చ.

कालकण्ठ కాలకణ్ఠ, పు. శివుఁడు ; యముఁడు; ఊరఁబిచ్చుక; కాటుక పిట్ట ; కూకురుగుండెంగ; నెమలి; వేగిస.

कालकण्ठिका కాలకణ్ఠికా, స్త్రీ. అలక్ష్మి, పెద్దమ్మ.

कालकूट కాలకూట, పు. విష భేదము.

कालखण्ड కాలఖణ్డ, పు. కాలిజేము.

कालज्ञ కాలజ్ఞ, పు. జోస్యుఁడు ; కోడి ; కోయిల.

कालधर्म కాలధర్మ, పు. మరణము, చావు.

कालनिर्यास కాలనిర్యాస, పు. గుగ్గిలము.

कालपत्री కాలపత్రీ, స్త్రీ. గచ్చచెట్టు.

कालपृष्ठ కాలపృష్ఠ, న. కర్ణునివిల్లు ; విల్లు. పు. ఒకదినుసు ఇఱ్ఱి; రాపులుఁగుపక్షి.

कालमेषिका కాలమేషికా, స్త్రీ. నల్లతెగడ; మంజిడి.

कालमेषी కాలమేషీ, పు. కారుగచ్చ.

कालयुक्ति కాలయుక్తి, పు. అఱువది వత్సరములలో నొకటి.

कालव्यापिन् కాలవ్యాపిన్, పు. వికారములేక యొకలాగుననే నిరవధిక కాలముండు నాత్మ.

कालशाक కాలశాక, పు. కలివేము.

कालशेय కాలశేయ, న. గోరసము ; చల్ల.

कालसूत्र కాలసూత్ర, న. ఇరుప తంతులుగల నరకవిశేషము.

कालस्कन्ध కాలస్కన్ధ, పు. చీఁకటి మ్రాను; తుమ్మిక; వేఁగిస.

कालस्थाली కాలస్థాలీ, స్త్రీ. కలిగొట్టుచెట్టు.

काला కాలా, స్త్రీ. కలిగొట్టు, నల్ల జిలకఱ్ఱ, నల్లతెగడ; నీలి; మంజిడి.

कालागुरु కాలాగురు, పు. అగురు.

कालानुसार्य కాలానుసార్య, న. ఇరుగుడు; నల్ల అగలు; జాతిపువ్వు.

कालायस కాలాయస, న. అయస్సు, ఇనుము.

कालिका కాలికా, స్త్రీ. మేఘసమూహము; పార్వతీదేవి; యోగిని; మర్యాద; నలుపు; నెలవడ్డి.

कालिन्दी కాలిన్దీ, స్త్రీ. యమునానది.

कालिन्दीभेदन కాలిన్దీభేదన, పు. బలదేవుఁడు.

काली కాలీ, స్త్రీ. పార్వతీదేవి; బొగ్గు.

कालीयक కాలీయక, న. పచ్చవంటి గంధము; నల్లచందనము.

कालेयक కాలేయక, న. పచ్చవంటి గంధము. పు. మ్రానిపసుపు.

काल्य కాల్య, న. వేకువ. పు. కచోరము. వి. కాలమునందు యోగ్యమయినది.

काल्यक కాల్యక, పు. గంధకచోరము.

काल्या కాల్యా, స్త్రీ. కట్టుటకు నీడు వచ్చినయావు.

कावेरी కావేరీ, స్త్రీ. ఒకానొకయేఱు; పసుపు; వెలయాలు.

काव्य కావ్య, న. కబ్బము, పంచకావ్యములు. పు. శుక్రుఁడు.

काश కాశ, పు. ఱెల్లు; ఒకానొక దేశము.

काशी కాశీ, స్త్రీ. సప్తపుణ్యపట్టణములలో నొకటి.

काश्मरी కాశ్మరీ, స్త్రీ. గుమ్ముడు.

काश्मर्य కాశ్మర్య, పు. గుమ్ముడు.

काश्मीर కాశ్మీర, న. కుంకుమపువ్వు; మెట్టతామరదుంప. పు. ఒకానొక దేశము.

काश्मीरजन्मन् కాశ్మీరజన్మన్, న. కుంకుమపువ్వు.

काश्यप కాశ్యప, పు. ఒకానొకఋషి. న. మాంసము.

काश्यपि కాశ్యపి, పు. అరుణుఁడు, అనూరుఁడు.

काश्यपी కాశ్యపీ, స్త్రీ. భూమి.

काष కాష, పు. ఒరపిడి, రాయిడి.

काषाय కాషాయ, పు. కావిచీర.

काष्ठ కాష్ఠ, న. కఱ్ఱ, మ్రాను, కలప.

काष्ठकुद्दाल కాష్ఠకుద్దాల, పు. లవణాదులు త్రవ్వునట్టి మ్రానిగుద్దలి.

काष्ठतक्ष కాష్ఠతక్ష, పు. వడ్లవాఁడు.

काष्ठपाटली కాష్ఠపాటలీ, స్త్రీ. తెల్లకలిగొట్టు.

काष्ठा కాష్ఠా, స్త్రీ. పదునెనిమిది ఱెప్పపాట్ల కాలము; దిక్కు; మేర; మ్రాని పసుపు.

काष्ठाम्बुवाहिनी కాష్ఠామ్బువాహినీ, స్త్రీ. కఱ్ఱతోఁ జేయఁబడిన నీళ్లదోనె, అరిణ.

काष्ठीला కాష్ఠీలా, స్త్రీ. అరఁటిచెట్టు.

काष्मर्य కాష్మర్య పు. గుమ్ముడుచెట్టు.

कास కాస, పు. దగ్గు, క్షవథువు.

कासमर्द కాసమర్ద, పు. కసింద.

कासर కాసర, పు. కారెనుపోతు.

कासार కాసార, పు. కొలను, సరస్సు.

कासीस కాసీస, న. అన్నభేది.

कासू కాసూ, స్త్రీ. ఒక ఆయుధము.

कि

किं కిం, అ. ప్రశ్న; నింద, వికల్పము. స. (కః, పు. కా, స్త్రీ. కిం, న.) ఎవఁడు, ఎవతె, ఎది.

किंशारु కింశారు, పు. బాణము; వరిముల్లు; రాపులుంగు.

किंशुक కింశుక, పు. మోదుగుచెట్టు.

किंशुका కింశుకా, స్త్రీ. ఎక్కుడుదీఁగ, మానేరు. [లలో నొకటి.

किंस्तुघ्न కింస్తుఘ్న, పు. బవాదికరణములలో నొకటి.

किंवदन्ती కింవదన్తీ, స్త్రీ. జనులాడు కొనుమాట, నానుడి.

किकिदीवि కికిదీవి, పు. పాలపక్షి.

किखि కిఖి, స్త్రీ. చిన్ననక్క, కొంకనక్క. [బంటు.

किङ्कर కిఙ్కర, పు. పరిచారకుఁడు, బంటు.

किङ्किणी కిఙ్కిణీ, స్త్రీ. చిఱుగంట; గజ్జె.

किञ्च కిఞ్చ, అ. మఱి, వెండియు.

किञ्चन కిఞ్చన, అ. ఇంచుకంత.

किञ्चित् కిఞ్చిత్, అ. ఇంచుకంత.

किञ्चुलिक కిఞ్చులిక, పు. గండూపదము, ఎఱ్ఱ.

किञ्चोल కిఞ్చోల, పు. ఒకరకపు నీటిమొక్క. [రువు.

किञ्जल्क కిఞ్జల్క, పు. కేసరము, అకరువు.

किटि కిటి, పు. అడవిపంది, వరాహము.

किट्ट కిట్ట, న. నవద్వారములనుండి వెడలుచున్న మలము.

किट्टिम కిట్టిమ, న. ఉప్పునీళ్లు.

किण కిణ, పు. కఠినవస్తుసంస్పర్శముచే హస్తాదులయందుఁ గాచెడికాయ.

किणिही కిణిహీ, స్త్రీ. ఉత్తరేను; తెల్లగినియ.

किण्व కిణ్వ, న. పాపము; సురాబీజము.

कितव కితవ, పు. ఉమ్మెత్త; జూదరి, వి. మోసకాఁడు.

किन्नर కిన్నర, పు. అశ్వముఖంబును నరశరీరమును గల దేవయోని విశేషము.

किन्नरा కిన్నరా, స్త్రీ. వీణావిశేషము, కిన్నెర.

किन्नरेश्वर కిన్నరేశ్వర, పు. కుబేరుఁడు; పైఁడిఱేఁడు.

किन्नु కిన్ను, అ. అదియో, ఇదియో.

किमिला కిమిలా, స్త్రీ. పెక్కుండ్రు సుతులు గలయాఁడుది.

किमुत కిముత, అ. ఏల, ఎందుచేత.

किम्पचान కిమ్పచాన, వి. లోభి; పిసినిగొట్టు.

किम्पाक కిమ్పాక, పు. కాంజీరము. వి. మూఢుఁడు.

किम्पुरुष కిమ్పురుష, పు. భారతాది వర్షములలో నొకటి; అశ్వముఖమును నరశరీరమునుగల దేవయోని విశేషము.

किम्मीर కిమ్మీర, వి. చిత్రవర్ణము గలది. పు. ఒకానొకరాక్షసుఁడు; చిత్రవర్ణము; నారదబ్బ.

कियत् కియత్, వి. ఎంతదూరము; ఎన్ని.

किर కిర, పు. పంది, వరాహము.

किरण కిరణ, పు. మయూఖము, వెలుఁగు.

किराट కిరాట, పు. వైశ్యుఁడు, కోమటి.

किरात కిరాత, పు. నెమలిపింఛము ధరించి అడవియందు తిరిగెడు బోయ; అల్పతనువు; నేలవేము.

किराततिक्त కిరాతతిక్త, పు. నేలవేము.

किरि కిరి, పు. వరాహము, పంది.

किरीट కిరీట, న. పు. ఒకవిధమైన రాజులతలపాగ, బొమిడికము.

किरीटिन् కిరీటిన్, పు. అర్జునుఁడు; కోడి.

किर्मीर కిర్మీర, పు. నానావర్ణములు గలసినవన్నె.

किल కిల, అ. లోకవాడుక; నిశ్చయము; అతృప్తి; కారణము; తిరస్కారము.

किलास కిలాస, న. సిబ్బెము. వి. సిబ్బెముగలది.

किलासिन् కిలాసిన్, వి. సిబ్బెము గలవాఁడు.

किलिकिञ्चित కిలికిఞ్చిత, న. స్త్రీయొక్క శృంగారచేష్టా విశేషము.

किलिञ्जक కిలిఞ్జక, పు. కటము; చాఁప.

किल्बिष కిల్బిష, న. పాపము, తప్పు; రోగము; చెడ్డవిషము.

किशोर కిశోర, పు. బాలుఁడు; లేఁత ప్రాయముగలవాఁడు; గుఱ్ఱపుపిల్ల; జంతువులపిల్ల; సూర్యుఁడు.

किष्कु కిష్కు, పు. స్త్రీ. జేన; మూంజేయి; మూర.

किसल కిసల, న. కిసలయముయొక్క రూపాంతరము, పల్లవము.

किसलय కిసలయ, న. పల్లవము; చిగురు.

किसिट्टक కిసిట్టక, పు. మూఁగయొక్క కొడుకు.

की

कीकट కీకట, పు. గుఱ్ఱము; ఒకానొక దేశము. వి. పిసినివాఁడు; పేదవాఁడు.

कीकस కీకస, న. ఎముక. పు. నులిపురుగు.

कीचक కీచక, పు. గాలితాఁకున మ్రోఁగెడి వెదురు; విరాటమహారాజు సేనానాయకుఁడు.

कीटक కీటక, పు. సామాన్యమగు పురుగు. వి. కఠినము.

कीटमणि కీటమణి, పు. మిడుఁగుఱుఁబురుగు.

कीदृक्ष కీదృక్ష, వి. ఎటువంటిది.

कीदृश కీదృశ, వి. ఎటువంటిది.

कीन కీన, న. మాంసము.

कीनाश కీనాశ, పు. కుత్సితమును జేయుచువాఁడు; యముఁడు; రాక్షసుఁడు; వి. ఒంటిగానున్నచోఁ జంపెడువాఁడు; దున్నెడువాఁడు; పిసినివాఁడు; పేదవాఁడు.

कीर కీర, పు. చిలుక; ఒకానొక దేశము.

कीर्ति కీర్తి, స్త్రీ. కీరితి; యశము; విరివి; తేట; అడుసు.

कीर्शा కీర్శా, స్త్రీ. మందపిచ్చిక; కాజు.

कील కీల, పు. న. అగ్నిజ్వాల, మంట; చీల; మేకు; చిల్లకోల; మోఁచెయ్యి; లేశము.

कीलक కీలక, పు. సంవత్సరము. న. పసులఁగట్టెడు గూటము.

कीलाल కీలాల, న. ఉదకము, నీళ్లు; నెత్తురు.

कीलित కీలిత, వి. కట్టఁబడినది, బద్ధము.

कीलिन् కీలిన్, పు. అగ్ని, నిప్పు.

कीलिनी కీలినీ, స్త్రీ. భూమి, నేల.

कीश కీశ, పు. కోఁతి; సూర్యుఁడు; పక్షి. వి. దిసమొలది.

कीशपर्णी కీశపర్ణీ, స్త్రీ. ఉత్తరేను.

कीशवल्ली కీశవల్లీ, స్త్రీ. ఉత్తరేను.

कु

कु కు, స్త్రీ. భూమి; దేశము.

कु కు, అ. పాపమును; నిందను; లోపమును తెలిపెడిని.

कुकर కుకర, వి. ఈచఁబోయిన చేయి గలవాఁడు.

कुकुण्ड కుకుణ్డ, పు. కుక్కగొడుగు.

कुकुन्दर కుకున్దర, పు. పిఱ్ఱిమీఁది గుంత.

कुकूल కుకూల, న. వసినాటిన గుంట. పు. కుమ్ము, పొట్టునిప్పు.

कुक्कुट కుక్కుట, పు. కోడి; కపటము; కుక్క; మిణుఁగురులు.

कुक्कुटध्वज కుక్కుటధ్వజ, పు. కుమారస్వామి, పుంజేదాలుపు.

कुक्कुटी కుక్కుటీ, స్త్రీ. ఆఁడుకోడి; అసత్యపు నడక.

कुक्कुभ కుక్కుభ, పు. అలజము. గంపపులుఁగు; ప్రత్యేకపక్షివిశేషము.

कुक्कुर కుక్కుర, పు. కుక్క. న. గండివనము; మాచిపత్రి.

कुक्षि కుక్షి, పు. జఠరము, కడుపు.

कुक्षिम्भरि కుక్షిమ్భరి, వి. పొట్టపోసికొనువాఁడు.

कुङ्कुम కుఙ్కుమ, న. కుంకుమపువ్వు.

कुच కుచ, పు. స్తనము, చన్ను.

कुचन्दन కుచన్దన. పు. ఎఱ్ఱగంధము; కుష్ఠము; బుజేపత్రి.

कुचर కుచర, వి. పరులదోషమును చెప్పెడువాఁడు; నికృష్టపు మాటలాడువాఁడు.

कुचाग्र కుచాగ్ర, న. చూచుకము, చనుమొన.

कुचानन కుచానన, న. చూచుకము, చనుమొన.

कुज కుజ, పు. చెట్టు; అంగారకుఁడు; నరకాసురుఁడు.

कुजा కుజా, స్త్రీ. సీత; పార్వతి.

कुञ्चिका కుఞ్చికా, స్త్రీ. బీగముతీసెడు వంకర ఇనుపకమ్మి, కుంచెకోల.

कुञ्चित కుఞ్చిత, వి. వక్రము, వంకరైనది.

कुञ्ची కుఞ్చీ, స్త్రీ. నల్ల జిలకఱ్ఱ.

कुञ्ज కుఞ్జ, పు. ఏనుఁగు కొమ్ము; పొదరిల్లు; ఏనుఁగు కటుమరలు.

कुञ्जक కుఞ్జక, పు. చేమంతిపువ్వు.

कुञ्जर కుఞ్జర, పు. ఏనుఁగు; వెంద్రుక; ఉత్తరపదమైనచో శ్రేష్ఠము.

कुञ्जरा కుఞ్జరా, స్త్రీ. ఏఱుజోజి; కలిగొట్టు.

कुञ्जराशन కుఞ్జరాశన, పు. రావిచెట్టు, పిప్పలము.

कुञ्जल కుఞ్జల, న. పులియఁబెట్టిన కడుగు నీరు.

कुट కుట, పు. గుడిసె; చెట్టు; కుండ.

कुटज కుటజ, పు. కొండమల్లె; అగస్త్యుఁడు; ద్రోణుఁడు.

कुटन्नट కుటన్నట, పు. దుండిగము. న. కయివడి ముస్తె.

कुटप కుటప, పు. ఇంటితోఁట; ధాన్యమానవిశేషము; ఒకానొకముని.

कुटर కుటర, పు. పెరుఁగు చిలికెడు కంబము; తరిగంబము.

कुटि కుటి, స్త్రీ. గుడిసె.

कुटिका కుటికా, స్త్రీ. గుడిసె.

कुटिला కుటిలా, స్త్రీ. ఒకానొకయేఱు. వి. వంకరైనది.

कुटिलिका కుటిలికా, స్త్రీ. మంగలవాఁడు వెండ్రుక లూడఁదీసెడు సాధనము, తండసము.

कुटी కుటీ, స్త్రీ. గుడిసె; నీళ్లమోసెడు పనికత్తె; మురయనెడు గంధద్రవ్యము.

कुटीचक కుటీచక, పు. ఒకతరహా సన్యాసి.

कुटीर కుటీర, న. గుడిసె.

कुटुम्ब కుటుమ్బ, పు. పెండ్లాము బిడ్డలు లోనగువారు.

कुटुम्बव्यापृत కుటుమ్బవ్యాపృత. వి. కుటుంబపోషణమునం దాసక్తుఁడైనవాఁడు.

कुटुम्बिका కుటుమ్బికా, స్త్రీ. ఒకవిధమగు మేడిచెట్టు.

कुटुम्बिन् కుటుమ్బిన్, పు. కుటుంబము పోషించువాఁడు.

कुटुम्बिनी కుటుమ్బినీ, స్త్రీ. కుటుంబమును పోషించువాఁడుది.

कुट्टन కుట్టన, న. ఛేదనము.

कुट्टनी కుట్టనీ, స్త్రీ. కుంటెనకత్తె; లంజను విటునికిఁ దార్చునది.

कुट्टमित కుట్టమిత, న. స్త్రీలయొక్క శృంగారచేష్టా విశేషము.

कुट्टार కుట్టార, పు. కొండ, పర్వతము.

कुट्टिनी కుట్టినీ, స్త్రీ. కుంటెనకత్తె; లంజనువిటునికిఁ దార్చునది.

कुट्टिम కుట్టిమ, పు. న. శిలాదులచేతఁ గట్టఁబడిననేల; దానిమ్మచెట్టు.

कुट्टीर కుట్టీర, పు. కొండ.

कुड्मल కుట్మల, పు. అప్పుడు వికసింపఁగల పరువైనమొగ్గ. న. నరకవిశేషము.

कुठ కుఠ, పు. చెట్టు, మ్రాఁకు.

कुठर కుఠర, పు. పెరుఁగుచిలికెడి కంబము, తరిగంబము.

गोप గోప, పు. గొల్లవాఁడు; రాజు; గోవులకధిపతి; అనేకగ్రామములకధిపతి.

गोपति గోపతి, పు. ఆఁబోతు; ఇంద్రుఁడు; రాజు; శివుఁడు; కృష్ణుఁడు; సూర్యుఁడు.

गोपन గోపన, న. దాఁచుట; కాపాడుట.

गोपरस గోపరస, పు. బోళము.

गोपानसी గోపానసీ, స్త్రీ. చూరుపట్టె; గొప్పులు.

गोपायित గోపాయిత, వి. కావఁబడినది.

गोपाल గోపాల, పు. గొల్లవాఁడు; రాజు; కృష్ణుఁడు.

गोपित्त గోపిత్త, న. గోరోజనము.

गोपी గోపీ, స్త్రీ. గొల్లది; మామెన.

गोपुच्छ గోపుచ్ఛ, పు. కోఁతి.

गोपुर గోపుర, న. గవను; వాకిలి; కైవడిముస్తె.

गोप्तृ గోప్తృ, పు. రాజు; విష్ణువు. వి. రక్షించువాఁడు.

गोप्य గోప్య, పు. ఊడిగపువాఁడు. వి. దాఁచఁదగినది; కాపాడఁదగినది.

गोप्यक గోప్యక, పు. రక్షింపఁదగినవాఁడు.

गोमत् గోమత్, వి. ఆవులుగలవాఁడు.

गोमय గోమయ, న. పేఁడ.

गोमायु గోమాయు, పు. నక్క, జంబుకము.

गोमिन् గోమిన్, పు. గోవులకొడయఁడు, నక్క. వి. గోవులుగలవాఁడు.

गोमुख గోముఖ, న. అలుకుట; కొంకర వంకరగాఁ గట్టినయిల్లు; వాద్యవిశేషము. పు. మొసలి; సురంగవిశేషము.

गोमेधिक గోమేధిక, న. పసుపువన్నెగల రత్నవిశేషము.

गोरस గోరస, పు. కాలశేయము, మజ్జిగ.

गोरोचना గోరోచనా, స్త్రీ. గోరోజనము.

गोर्द గోర్ద, న. తలమెదడు, మస్తిష్కము.

गोल గోల, పు. ఉండ, గోళము; గ్రహగోళము; విధవకు ఱంకుమగనియందుఁ బుట్టిన కొడుకు.

गोलत्तिका గోలత్తికా, స్త్రీ. ఆఁడుమందపిచ్చుక.

गोला గోలా, స్త్రీ. కాఁగు; గోదావరి; మణిసిల.

गोलाङ्गूल గోలాఙ్గూల, పు. కొండముచ్చు; కోఁతి.

गोलीढ గోలీఢ, పు. మొక్కపుఁజెట్టు.

गोलोमी గోలోమీ, స్త్రీ. తెల్లగఱిక, మరులుజెడ; వస; నేలగొలిమిడి.

गोवाट గోవాట, పు. పశువులకొట్టము.

गोविन्द గోవిన్ద, పు. కృష్ణుఁడు; గోవులకొడయఁడు; బృహస్పతి.

गोविष् గోవిష్, స్త్రీ. గోమయము, పేఁడ.

गोवृष గోవృష, పు. ఆంబోతు.

गोशाल గోశాల, న. పశువులకొట్టము.

गोशाला గోశాలా, స్త్రీ. పశువుల కొట్టము.

गोशीर्ष గోశీర్ష, న. పసుపువన్నెగల చందనము; హరిచందనము.

गोष्ठ గోష్ఠ, న. గోవులమందయుండు చోటు. [ము.

गोष्ठी గోష్ఠీ, స్త్రీ. సభ; గుంపు; సల్లాప

गोष्ठीन గోష్ఠీన, న. గోవులమంద.

गोष्पद గోష్పద, న. గోవుయొక్క అడుగుకొలంది; గోవుగొరిసెయిడిన గుంట; గోవులుతిరిగెడుచోటు.

गोसङ्ख्य గోసఙ్ఖ్య, పు. గొల్లవాఁడు.

गोसर्ग గోసర్గ, పు. ప్రభాతము, వేకువ.

गोस्तन గోస్తన, పు. ఆవుపొదుఁగు; నలువదిపూసలసరము.

गोस्तनी గోస్తనీ, స్త్రీ. ద్రాక్షచెట్టు.

गोस्थानक గోస్థానక, న. గోవులుండెడుచోటు, ఆలమంద.

गोस्वामिन् గోస్వామిన్, పు. గోవులకొడయఁడు; సన్యాసి.

गौ

गौड గౌడ, పు. ఒకానొకదేశము; బ్రాహ్మణులలో నొకతెగ.

गौडपाषाण గౌడపాషాణ పు. బలపము.

गौडी గౌడీ, స్త్రీ. వైదర్భ్యాదిరీతులలో నొకటి; ఒకవిధమగుమద్యము.

गौण గౌణ, వి. అముఖ్యము.

गौतम గౌతమ, పు. ఒకానొకముని; జినుఁడు.

गौतमी గౌతమీ, స్త్రీ. నదీవిశేషము.

गौधार గౌధార, పు. ఉడుముయొక్క పిల్ల.

गौधेय గౌధేయ, పు. ఉడుముయొక్క పిల్ల. [పిల్ల.

गौधेर గౌధేర, పు. ఉడుముయొక్క

गौर గౌర, న. ఆకరువు, కింజల్కము. పు. చంద్రుఁడు; తెల్లావాలు. వి. ఎఱ్ఱనిది; తెల్లనిది; పసుపు పచ్చనిది; స్వచ్ఛమయినది; అందమయినది.

गौरव గౌరవ, న. గొప్పతనము; ప్రాముఖ్యము; మర్యాద.

गौरी గౌరి, స్త్రీ. పార్వతి; సమర్తాదని కన్యక; భూమి; పసుపు.

गौष्टीन గౌష్ఠీన, న. అంతకుముందు గోవులమందయున్నచోటు.

ग्ना

ग्ना గ్నా, స్త్రీ. ఆఁడుది.

ग्मा

ग्मा గ్మా, స్త్రీ. భూమి, నేల.

ग्र

ग्रथन గ్రథన, న. కూర్పు; గ్రుచ్చుట.

ग्रथित గ్రథిత, వి. కూర్పఁబడినది; గ్రువ్వఁబడినది.

ग्रन्थ గ్రన్థ, పు. కావ్యము; ముప్పది రెండక్షరముల శ్లోకము; ధనము.

ग्रन्थकुटी గ్రన్థకుటీ, స్త్రీ. వ్రాసెడిగది; పుస్తకశాల.

ग्रन्थकृत् గ్రన్థకృత్, పు. గ్రంథకర్త, కబ్బపుఁగూర్పరి.

ग्रन्थन గ్రన్థన, న. రచన, కూర్పు.

ग्रन्थि గ్రన్థి, పు. కంతి; గనుపు; ముడి; గండివనము.

ग्रन्थिक గ్రన్థిక, పు. జోస్యుఁడు; యంధిష్ఠిరుని కడగొట్టుతమ్ముఁడు; గుగ్గిలపుఁజెట్టు; వెణుతురు. న. పిప్పలివేరు; గండివనము.

ग्रन्थित గ్రన్థిత, వి. కూర్పఁబడినది, గ్రథితము.

ग्रन्थिनी గ్రన్థినీ, స్త్రీ. అరఁటిచెట్టు; పిప్పలి.

ग्रन्थिपर्ण గ్రన్థిపర్ణ, న. గండివనము, పచ్చాకు; మాచిపత్రి.

ग्रन्थिमत् గ్రన్థిమత్, పు. నల్లేరు, వజ్రవల్లి.

ग्रन्थिल గ్రన్థిల, పు. ములువెలఁగ చెట్టు; వెణుతురుచెట్టు. వి. గనుపులు గలది; ముళ్లుగలది.

ग्रसन గ్రసన, న. మ్రింగుట; పట్టుకొనుట; గ్రహణము.

ग्रसिष्णु గ్రసిష్ణు, వి. తినువాఁడు; మ్రింగువాఁడు.

ग्रस्त గ్రస్త, వి. తినఁబడినది; మ్రింగఁబడినది; వర్ణలోపముగాని పదలోపముగాని కలిగినమాట; ఉపరాగము గల్గినది.

ग्रह् గ్రహ్, స. క్రి. ౯ ఉ. పట్టుకొనుట; తీసికొనుట.

ग्रह గ్రహ, పు. సూర్యాదిగ్రహములలో నొకటి; గ్రహించుట; అనుగ్రహము; చెఱ; రాహువు సూర్య

చంద్రులను బట్టుట; పూతనాది గ్రహము; యుద్ధప్రయత్నము; రాహువు.

ग्रहण గ్రహణ, న. రాహువు సూర్యచంద్రులనుబట్టుట; గ్రహించుట; ఆదరించుట; చెఱనిడిన ప్రాణి; చేయి; బుద్ధి.

ग्रहणी గ్రహణీ, స్త్రీ. అతిసారరోగము, ప్రవాహిక.

ग्रहणीरुज् గ్రహణీరుజ్, స్త్రీ. అతిసారరోగము.

ग्रहपति గ్రహపతి, పు. సూర్యుడు.

ग्रहयालु గ్రహయాలు, వి. గ్రహించువాడు.

ग्रहराज గ్రహరాజ, పు. సూర్యుడు; [చంద్రుడు.

ग्रहसन्ती గ్రహసన్తీ, స్త్రీ. మల్లిక.

ग्रहीतृ గ్రహీతృ, వి. గ్రహించువాడు; తెలిసికొనువాడు; పుచ్చుకొనువాడు, అధమర్ణుడు.

ग्रा

ग्राम గ్రామ, పు. ఊరు; పల్లె; షడ్జాదిస్వరము; సమూహము.

ग्रामटिका గ్రామటికా, స్త్రీ. పల్లె, చిన్నయూరు.

ग्रामणी గ్రామణీ, పు. గ్రామాధిపతి; మంగలి; ముఖ్యుడు.

ग्रामतक्ष గ్రామతక్ష, పు. గ్రామమున కధీనుడైన వడ్రంగి.

ग्रामता గ్రామతా, స్త్రీ. గ్రామముల సమూహము.

ग्रामसिंह గ్రామసింహ, పు. కుక్క, శునకము.

ग्रामान्त గ్రామాన్త, న. మాలపల్లె; గ్రామసమీపము.

ग्रामिक గ్రామిక, పు. గ్రామాధికారి; పల్లెటూరివాడు.

ग्रामीण గ్రామీణ, పు. పల్లెటూరివాడు; కుక్క; కాకి; పంది.

ग्रामीणा గ్రామీణా, స్త్రీ. నీలిచెట్టు; వేశ్య.

ग्राम्य గ్రామ్య, న. అర్థదోషములలో నొకటి; శబ్దదోషములలో నొకటి; రతబంధవిశేషము. వి. అసభ్యమైన మాట; పామరము.

ग्राम्यधर्म గ్రామ్యధర్మ, పు. సురతము.

ग्रावन् గ్రావన్, పు. కొండ; ఱాయి.

ग्रास గ్రాస, పు. కబళము, కడి.

ग्राह గ్రాహ, పు. గ్రహించుట; చెఱ; ఒకానొక నీరుపాము; మొసలి.

ग्राहक గ్రాహక, పు. డేగ. వి. గ్రహించునది.

ग्राहिन् గ్రాహిన్, పు. వెలఁగచెట్టు.

ग्राह्य గ్రాహ్య, వి. గ్రహింపఁదగినది.

ग्री

ग्रीवा గ్రీవా, స్త్రీ. మెడ; మెడనరము.

ग्रीष्म గ్రీష్మ, పు. వేఁడిమి; వేసంగి; జ్యేష్ఠాషాఢమాసములు.

ग्रै

ग्रैवेय గ్రైవేయ, న. మెడనుఁగట్టెడు త్రాడు.

ग्रैवेयक గ్రైవేయక, న. మెడనుబెట్టెడు సొమ్ము; కంటెయ.

ग्रैष्मिका గ్రైష్మికా, స్త్రీ. వేసఁగియందు విత్తఁబడునది; వేసఁగియందుఁ జెల్లింపఁదగినది.

ग्ल

ग्लपन గ్లపన, న. బడిలిక; కృశించుట.

ग्लवथु గ్లవథు, పు. కష్టము.

ग्लस्त గ్లస్త, వి. తినఁబడినది.

ग्लह గ్లహ, పు. జూదమునందలి పందెము.

ग्ला

ग्लान గ్లాన, వి. కృశించినవాఁడు; బడలికచెందినవాఁడు.

ग्लानि గ్లాని, స్త్రీ. శ్రమముచేతఁ గలిగినదౌర్బల్యము.

ग्लास्नु గ్లాస్ను, వి. తెవులుగొంటు; బడలినవాఁడు.

ग्लौ

ग्लौ గ్లౌ, పు. చంద్రుఁడు, చెందమామ; కర్పూరము.

घ

घ ఘ, వ్యంజనవర్ణములలోని నాల్గవ యక్షరము.

घट ఘట, పు. కుండ; ఏనుఁగుకుంభస్థలము; శిఖరము; పాదుసుయ్యి; ఊపిరి లోనికిఁ దీసి నిలుపుట.

घटक ఘటక, పు. ఘటిల్లఁజేయువాఁడు, కూర్పరి; మనువుగుదుర్చువాఁడు.

घटकार ఘటకార, పు. కుమ్మరి, కులాలుండు.

घटन ఘటన, న. కూర్పు; ప్రయత్నము; ముగింపు.

घटना ఘటనా, స్త్రీ. కూర్పు, ప్రయత్నము; ముగింపు.

घटा ఘటా, స్త్రీ. సమూహము; ఏనుఁగులసమూహము; ఘటనము.

घटिका ఘటికా, స్త్రీ. ఇరువదినాలుగు నిమిషములకాలము; గడెమ్రాను; బలపము.

घटी ఘటీ, స్త్రీ. చిన్నకుండ; ఇరువది నాలుగు నిమిషములకాలము.

घटीकार ఘటీకార, పు. కుమ్మరవాఁడు.

घटीयन्त्र ఘటీయన్త్ర, న. ఏతము; నీళ్లుచేఁదెడు రాట్నము.

घट्ट ఘట్ట, పు. తీరము; సుంకము మొదలయినవి తీయుచోటు; వన గిరిప్రాయ దేశము.

घण्टा ఘణ్టా, స్త్రీ. కాలపరిమాణవిశేషము; రాగవిశేషము; వాద్యవిశేషము; గంట; మొక్కపుఁజెట్టు.

घण्टापथ ఘణ్టాపథ, పు. పదిబారలు వెడల్పుగలరాజమార్గము, బాట.

घन ఘన, పు. మబ్బు; విరివి; సమ్మెట; వెశల్పును పొడవును లోఁతునుగల ఘనపరిమాణము; దిటవు. న. కంచుతాళము; చర్మము; పట్టు. వి. దట్టమైనది; దిటవుగలది.

घनरस ఘనరస, పు. నీళ్లు; కర్పూరము; గుళిగ; చెట్టుబంక; మజ్జిగ; చాఁగచెట్టు. వి. దట్టమయినది.

घनसार ఘనసార, పు. పచ్చకర్పూరము; రసము; నీరు.

घनाकर ఘనాకర, పు. వర్షాకాలము.

घनागम ఘనాగమ, పు. వర్షాకాలము.

घनाघन ఘనాఘన, పు. ఇంద్రుఁడు; కురియునట్టి మేఘము; తోలు మొగులు; హింసించునట్టి మదపుటేనుఁగు.

घरट्ट ఘరట్ట, పు. తిరుగలి.

घर्घर ఘర్ఘర, పు. గుడ్లగూబ; కొండదారి; గర్భముమ్రోఁత; వాకిలి; ఒక విధమైన తలుపు.

घर्घरी ఘర్ఘరీ, స్త్రీ. చిఱుగంట; వీణావిశేషము; స్వరభేదము.

घर्म ఘర్మ, పు. ఎండ; చెమట; ఏనుఁగు హృదయమునందలిమదము, వేఁడిమి; వేసంగికాలము.

घर्ष ఘర్ష, పు. ఒరయిక; రాయిడి.

घर्षण ఘర్షణ, న. ఒరయిక, రాయిడి.

घस्मर ఘస్మర, వి. తిండిపోతు.

घस्र ఘస్ర, పు. దినము, న. కుంకుమపువ్వు. వి. నొప్పించునది.

घा

घाटा ఘాటా, స్త్రీ. పెడతల.

घाण्टिक ఘాణ్టిక, పు. గంటవాయించేవాఁడు; వేకువను రాజుల నిద్ర మేల్కొలిపెడువాఁడు, బోధకరుఁడు.

घात ఘాత, పు. దెబ్బ; బాణము; చంపుట. [ఘాతుకుఁడు.

घातक ఘాతక, వి. చంపువాఁడు,

घातुक ఘాతుక, వి. చంపువాఁడు; నొప్పించువాఁడు. [పుట.

घार ఘార, పు. చిలుకరించుట; తడు

घारि ఘారి, స్త్రీ. రాత్రి. [గారె.

घारिका ఘారికా, స్త్రీ. భక్ష్యవిశేషము,

घास ఘాస, పు. లేఁత పచ్చిక.

घी

घीङ्कार ఘీఙ్కార, పు. ఏనుఁగుగీఁక.

घीङ्कृति ఘీఙ్కృతి, స్త్రీ. ఏనుఁగుగీఁక.

घु

घुट ఘుట, పు. ఘుటిక, చీలమండ.

घुटि ఘుటి, స్త్రీ. చీలమండ; మాత్ర, చిన్నఉండ.

घुटिक ఘుటిక, పు. కాలిగుత్తి, చీలమండ.

घुटिका ఘుటికా, స్త్రీ. చీలమండ.

घुटी ఘుటీ, స్త్రీ. చీలమండ; మాత్ర, చిన్నఉండ.

घुण ఘుణ, పు. మ్రాను తొలుచే పురుగు.

घुष् ఘుష్, స. క్రి. ౧. ప., ౧౦. ఉ. మ్రోఁగుట; చాటించుట.

घुसृण ఘుసృణ, న. కుంకుమపువ్వు.

घू

घूक ఘూక, పు. గుడ్లగూబ.

घूर्जर ఘూర్జర, పు. ఒకానొక దేశము.

घूर्णन ఘూర్ణన, న. తిరుగుడు; కదలిక.

घूर्णित ఘూర్ణిత, వి. తిరుగుడుపడినది; కూరుకుపాటుపడినది.

घृ

घृणा ఘృణా, స్త్రీ. కనికరము; రోఁత.

घृणि ఘృణి, పు. కిరణము; వెలుఁగు.

घृत ఘృత, న. నెయ్యి; నీరు. వి. వెలిఁగినది.

घृतकेश ఘృతకేశ, పు. అగ్ని.

घृतकोशातकी ఘృతకోశాతకీ, స్త్రీ. నేతిబీఱ.

घृताची ఘృతాచీ, స్త్రీ. ఒకయచ్చెర; రాత్రి; సరస్వతి.

घृताम्न ఘృతాన్న, పు. మండెడియగ్ని.

घृतोद ఘృతోద, పు. నేతిసముద్రము.

घृष्टि ఘృష్టి, పు. కిరణము; పంది. స్త్రీ. పాంచిలీంగ; పోటి; రాయిడి.

घो

घोटक ఘోటక పు. తురగము, గుఱ్ఱము.

घोटिका ఘోటికా, స్త్రీ. ఆఁడుగుఱ్ఱము, గోడిగ.

घोणा ఘోణా, స్త్రీ. నాసిక, ముక్కు.

घोणिन् ఘోణిన్, పు. పంది. [చెట్టు.

घोण्टा ఘోణ్టా, స్త్రీ. పోఁకచెట్టు; రేఁగు

घोर ఘోర, వి. భయంకరమైనది. న. భయము; విషయము. పు. శివుఁడు; నక్క.

घोष ఘోష, పు. మ్రోఁత, చాటింపు; గొల్లపల్లె, ఆవులమంద; గొల్లవాఁడు; ఉఱుము. న. కంచు.

घोषक ఘోషక, పు. చేఁతిబీఱ.

घोषणा ఘోషణా, స్త్రీ. చాటించుట.

घोषवती ఘోషవతీ, స్త్రీ. వీణె.

घ्रा

घ्रा ఘ్రా, స. క్రి. ౧. ప. మూర్కొనుట, వాసనచూచుట.

घ्राण ఘ్రాణ, న. ముక్కు; మూర్కొనుట; వాసన. వి. మూర్కొనఁబడినది.

घ्राणतर्पण ఘ్రాణతర్పణ, వి. మంచివాసనకలది.

घ्रात ఘ్రాత, వి. మూర్కొనఁబడినది.

च

च చ, వ్యంజనవర్ణములలోని యాఱవయక్షరము.

च చ, అ. అన్వాచయమందును, సమాహారమందును, ఇతరేతరయోగమందును, సముచ్చయమందును, పాదపూరణపక్షాంతరహేతు నిశ్చయమందును వర్తించును. పు. చంద్రుఁడు; తాఁబేలు; దొంగ.

चकित చకిత, న. భయము. వి. భయపడినవాఁడు.

चकोर-क చకోర-క, పు. వెన్నెలపులుఁగు.

चक्र చక్ర, న. ఆయుధవిశేషము; బండికల్లు; గుంపు; దండు; రాష్ట్రము; గ్రామములసముదాయము; కుమ్మరిసారె; నదీవక్రము; నీటిసుడి; చిన్న

సాణెము. రాజ్యము; గానుగ; గుండ్రనిది; గడీ; సాలిగ్రామములోని చిహ్నము. పు. జక్కవ,

चक्रकारक చక్రకారక, పు. పులిగోరుచెట్టు.

चक्रपाणि చక్రపాణి, పు. విష్ణువు, చేట్టుకైదువుతాల్పు.

चक्रमर्दन చక్రమర్ద్దన, పు. తగిరిస [చెట్టు.

चक्रला చక్రలా, స్త్రీ. వట్రువముస్తె.

चक्रवर्तिन् చక్రవర్తిన్, పు. సార్వభౌముఁడు, రారాజు.

चक्रवर्तिनी చక్రవర్తినీ, స్త్రీ. సార్వభౌమురాలు; కోరిందచెట్టు.

चक्रवाक చక్రవాక, పు. జక్కవపక్షి.

चक्रवाल చక్రవాల, న. గుంపు; మండలము. పు. చుట్టుఁగొండ.

चक्रवालक చక్రవాలక, న. గుంపు, మండలము.

चक्राङ्ग చక్రాఙ్గ, పు. జక్కవ; హంస.

चक्राङ्गी చక్రాఙ్గీ, స్త్రీ. ఆఁడుహంస; కటుకరోహిణి.

चक्रिका చక్రికా, స్త్రీ. ప్రోవు; సైన్యము; మోసకరమగుయుక్తి; మోఁకాలు; తెల్లగురివెంద.

चक्रिन् చక్రిన్, పు. విష్ణువు; జక్కవ; పాము; రారాజు; కుమ్మరి; కాకి; గాడిద.

चक्रीवत् చక్రీవత్, పు. గాడిద, గార్దభము.

चक्षुश्श्रवस् చక్షుశ్శ్రవస్, పు. పాము, కనువినికి.

चक्षुष्य చక్షుష్య, పు. మొగిలి; పుండరీకమనుచెట్టు. వి. కంటికి హితవైనది; అందమైనది.

चक्षुष्या చక్షుష్యా, స్త్రీ. అందకత్తెయగు ఆఁడుది; కనుపాల.

चक्षुस् చక్షుస్, న. నేత్రము, కన్ను.

चङ्कुर చఙ్కుర, పు. తేరు; చెట్టు.

चङ्क्रमण చఙ్క్రమణ, న. దాఁటుట; పరుగిడుట.

चञ्चरीक చఞ్చరీక, పు. భృంగము, తుమ్మెద.

चञ्चल చఞ్చల, వి. చలించునది. పు. గాలి; మందపిచ్చుక.

चञ्चला చఞ్చలా, స్త్రీ. మెఱపు; లక్ష్మి.

चञ्चु చఞ్చు, స్త్రీ. పక్షిముక్కు. పు. ఆముదపుచెట్టు; దుప్పి. వి. సుప్రసిద్ధమైన; నేర్పరియైన.

चञ्चू చఞ్చూ, స్త్రీ. పక్షిముక్కు.

चटक చటక, పు. పిచ్చుక.

चटका చటకా, స్త్రీ. ఆఁడుపిచ్చుక; ఆఁడుపిచ్చుకపిల్ల; పిప్పలివేరు.

चटकाशिरस् చటకాశిరస్, న. పిప్పలివేరు.

चटु చటు, న. ప్రియమైనవార్త. పు. కడుపు.

चटुल చటుల, వి. చంచలమైనది; అందమైనది.

चण చణ, వి. సుప్రసిద్ధుఁడు; నేర్పరి. పు. సెనగగింజ.

चणक చణక, పు. సెనగలు.

चण्ड చణ్డ, పు. ఒకానొక రాక్షసుఁడు; యమకింకరుఁడు; చింతచెట్టు. వి. మిక్కిలి గోపముగలవాఁడు; వాఁడిమిగలవాఁడు.

चण्डा చణ్డా, స్త్రీ. నల్లకచోరము; బలురక్కెస.

चण्डांशु చణ్డాంశు, పు. సూర్యుఁడు, వేఁడివెలుఁగు.

चण्डात చణ్డాత, పు. గన్నేరుచెట్టు.

चण्डातक చణ్డాతక, పు. వేశ్యలచేల్లడము.

चण्डाल చణ్డాల, పు. మాలవాఁడు. వి. క్రూరుఁడు; దుర్మార్గుఁడు.

चण्डालवल्लकी చణ్డాలవల్లకీ, స్త్రీ. మాలవాని వీణె.

चण्डिका చణ్డికా, స్త్రీ. పార్వతి, గట్రాచూలి.

चण्डिमन् చణ్డిమన్, పు. వాఁడిమి; కోపము.

चण्डिल చణ్డిల, పు. చక్రవర్తమను కూర.

चण्डी చణ్డీ, స్త్రీ. పార్వతి; కోపముగలఆఁడుది; మిక్కిలిప్రేమగల ఆఁడుది; చేంపునట్టి ఆఁడుది.

चतुर చతుర, న. గజశాల. పు. అభినయహస్తవిశేషము. వి. నేర్పరి.

चतुरङ्गुल చతురఙ్గుల, పు. రేలచెట్టు.

चतुरानन చతురానన, పు. బ్రహ్మ, నలువ.

चतुरिमन् చతురిమన్, పు. నేర్పరితనము.

चतुर्थ చతుర్థ, వి. నాలుగవది.

चतुर्थी చతుర్థీ, స్త్రీ. చవుతి. వి. నాలుగవది.

चतुर्दन्त చతుర్దన్త, పు. ఇంద్రుని యేనుఁగు, చేవుపంతి.

चतुर्दशी చతుర్దశీ, స్త్రీ. పక్షమునందు పదునాలవతిథి; పదునాలుగు తంతులుగలపరివాదిని యనువీణ. వి. పదునాలుగవది.

चतुर्धा చతుర్ధా, అ. నాల్గువిధములు; నాల్గింతలు.

चतुर्भद्र చతుర్భద్ర, న. బలయుక్తములైన ధర్మార్థకామమోక్షములు.

चतुर्भुज చతుర్భుజ, పు. విష్ణువు, ఉడ్డకేలువేలుపు.

चतुर्वर्ग చతుర్వర్గ, పు. ధర్మార్థకామమోక్షములు.

चतुर्हायणी చతుర్హాయణీ, స్త్రీ. నాలుగేండ్ల ఆవు.

चतुश्शाल చతుశ్శాల, న. నాలుగిండ్లబవంతి.

चतुष्क చతుష్క. న. చేదుకము; చేవిక; నాలుగు.

चतुष्टय చతుష్టయ, న. నాలుగు.

चतुष्पथ చతుష్పథ, పు. బ్రాహ్మణుడు; మంచవిశేషము. న. చేదుకము.

चतुष्पद చతుష్పద, పు. ఒకకరణము; నాల్గుకాళ్లజంతువు. వి. నాల్గుపాదములు గలది.

चतुष्पात् చతుష్పాత్, పు. నాల్గుకాళ్లజంతువు.

चत्वर చత్వర, న. ముంగిలి; చేదుకము.

चत्वारिंशत् చత్వారింశత్, వి. నలుపది.

चन చన, అ. అసాకల్యార్థమునందు వర్తించును.

चन्दन చన్దన, పు. న. గంధము. న. కుంకుమపువ్వు.

चन्दना చన్దనా, స్త్రీ. మామెనచెట్టు.

चन्दनालय చన్దనాలయ, పు. మలయపర్వతము.

चन्दिर చన్దిర, పు. చంద్రుఁడు; ఏనుఁగు.

चन्द्र చన్ద్ర, పు. చెందమామ, నెల; కర్పూరము; నీళ్లు; బంగారము.

चन्द्रक చన్ద్రక, పు. నెమలిపురికన్ను.

चन्द्रकवत् చన్ద్రకవత్, పు. నెమలి.

चन्द्रकान्त చన్ద్రకాన్త, పు. చెలువఱాయి. న. కపటము; తెల్లకలువ.

चन्द्रकिन् చన్ద్రకిన్, పు. నెమలి; కప్పఁజే.

चन्द्रबाला చన్ద్రబాలా, స్త్రీ. పెద్దయేలకి; వెన్నెల.

चन्द्रबीज చన్ద్రబీజ, న. రజతము, వెండి.

चन्द्रभागा చన్ద్రభాగా, స్త్రీ. ఒకా నొకయేఱు.

चन्द्रमस् చన్ద్రమస్. పు. చంద్రుఁడు.

चन्द्रमौलि చన్ద్రమౌలి, పు. శివుఁడు, నెలతాల్పు.

चन्द्रशाला చన్ద్రశాలా, స్త్రీ. మైమేడ; వెన్నెల.

चन्द्रशेखर చన్ద్రశేఖర, పు. శివుఁడు, నెలతాల్పు.

चन्द्रसंज्ञ చన్ద్రసంజ్ఞ, పు. కర్పూరము.

चन्द्रहास చన్ద్రహాస, పు. కత్తి; రావణునికత్తి. న. వెండి.

चन्द्रिका చన్ద్రికా, స్త్రీ. వెన్నెల; కుసుమపువ్వు.

चप చప, పు. వెదురు, వేణువు.

चपल చపల, పు. కోఁతి; చేఁప; చేలువజాయి; పాదరసము. వి. కదలునది; నిలుకడలేనిది; వడిగలది.

चपला చపలా, స్త్రీ. మెఱపు; లక్ష్మి; అంగటాలు; పిప్పలి; నాలుక.

चपेट చపేట, పు. చాఁచిన వ్రేళ్లుగల అఱచేయి; చాఁచిన వ్రేళ్లుగల అఱచేతి దెబ్బ.

चपेटिका చపేటికా, స్త్రీ. చాఁచిన వ్రేళ్లుగల అఱచేతి దెబ్బ.

चबुक చబుక, న. గడ్డము.

चमत्करण చమత్కరణ, న. నేర్పు, హారువు.

चमत्कार చమత్కార, పు. నేర్పు, హారువు.

चमत्कृति చమత్కృతి, స్త్రీ. నేర్పు, హారువు.

चमर చమర, పు. సవరపుమెకము. న. వింజామరము; సవరము.

चमरिक చమరిక, పు. కాంచేనపుచెట్టు.

चमरी చమరీ, స్త్రీ. ఆఁడుసవరపుమెకము; చిగురుకొమ్మ.

चमस చమస, పు. న. చతురస్రమైన యజ్ఞపాత్రము. పు. పక్షిపిల్ల.

चमसी చమసీ, స్త్రీ. సోఁపుపిండి.

चमू చమూ, స్త్రీ. సేన, ౭౨౯ రథములు, అన్నియేనుఁగులు, ౨౧౮౭ గుఱ్ఱములు, ౩౬౪౫ కాల్బురును గలసేన.

चमूरु చమూరు, పు. నానావర్ణములుగల మృగవిశేషము.

चम्पक చమ్పక, పు. సంపెఁగచెట్టు. న. సంపెఁగపూవు.

चम्पू చమ్పూ, స్త్రీ. గద్యపద్యాత్మక మగు కావ్యము.

चय చయ, పు. సమూహము; కోట కొఅడు; సంగ్రహము.

चर చర, పు. వేగువాఁడు; అంగారకుఁడు; ఒకానొకజోదము. వి. కదలునది; తిరుగునది.

चरक చరక, పు. వేగువాఁడు. పు. న. వైద్యశాస్త్రము.

चरण చరణ, న. తినుట, తిరుగుట; నడవడిక. పు. న. పాదము; వేరు బుగ్వేదాది, కులము.

चरणायुध చరణాయుధ, పు. కోడి; అజ్జివాలు.

चरम చరమ, వి. కడపటిది; పడమటిది.

चरमक्ष्माभृत् చరమక్ష్మాభృత్, పు. అస్తపర్వతము, చరమాద్రి.

चराचर చరాచర, వి. జగత్తు; తిరుగునది; తిరుగునదియుఁ దిరుగనిదియు నైనది.

चरित చరిత, న. నడవడి; అలవాటు.

चरितार्थ చరితార్థ, వి. గతార్థమైనది; ఈడేరినది.

चरित्र చరిత్ర, న. నడవడి; జీవితము.

चरिष्णु చరిష్ణు, వి. తిరుగునది, జంగమము. [వండెడు కుండ.

चरु చరు, పు. హవ్యము; హవ్యము

चर्चरी చర్చరీ, స్త్రీ. చేప్పట; ఒకవిధమగుపాట.

चर्चा చర్చా, స్త్రీ. విచారము; చింత; చేతనిడిన కుంకుమము లోనగు వానిపూఁత.

चर्चिका చర్చికా, స్త్రీ. విచారము; చింత; చేతనిడిన కుంకుమము లోనగువానిపూఁత.

चर्चिक्य చర్చిక్య, న. చేతనిడిన కుంకుమములోనగునది, కుంకుమము లోనగు వానిపూఁత.

चर्मकषा చర్మకషా, స్త్రీ. సంబరేను.

चर्मकार చర్మకార, పు. మాదిగవాఁడు, గొడారి.

चर्मण्य చర్మణ్య, న. తోలుతోఁ జేయఁబడినవస్తువు.

चर्मण्वती చర్మణ్వతీ, స్త్రీ. ఒకానొక యేఱు; అరఁటి.

चर्मन् చర్మన్, న. తోలు; కేడెము.

चर्मप्रभेदिनी చర్మప్రభేదినీ, స్త్రీ. చెప్పు లుకుట్టెడు సూది, ఆరె.

चर्मप्रसेविका చర్మప్రసేవికా, స్త్రీ. కొలిమితిత్తి, భస్త్ర.

चर्ममुण्डा చర్మముణ్డా, స్త్రీ. శివపరిచారిక.

चर्मिन् చర్మిన్, పు. కేడెముధరించిన వాఁడు; భుజపత్రము.

चर्या చర్యా, స్త్రీ. ఆచారప్రవర్తనము; పద్ధతి; నడవడి; పని.

चर्वण చర్వణ, న. నములుట; తినుట.

चर्वणा చర్వణా, స్త్రీ. ఈఁగ.

चर्विक्य చర్విక్య, న. ఒకానొక పరిమళద్రవ్యము.

चर्वित చర్విత, వి. నమలఁబడినది.

चर्षणी చర్షణీ, స్త్రీ. అంకుటాలు.

चल చల, పు. వణఁకు. వి. వణఁకు గలది.

चलदल చలదల, పు. రావిచెట్టు.

चलन చలన, న. కదలుట; తిరుగుట. చల్లడము. వి. కదలునది.

चला చలా, స్త్రీ. లక్ష్మి, కలిమిచెలి.

चलाचल చలాచల, వి. చంచలమైనది, కదలునది.

चलित చలిత, వి. కదలింపఁబడినది. న. కదలిక; ఒకవిధమగు నాట్యము.

चविक చవిక, న. చవ్యము.

चविका చవికా, స్త్రీ. చవ్యము; ఒక మందుదినుసు. [దినుసు.

चव्य చవ్య, న. చవ్యము; ఒకమందు

चव्या చవ్యా, స్త్రీ. పస.

चषक చషక, పు. న. కల్లుత్రాగెడు గిన్నె; గిన్నె; గిండి; ఒకదినుసు కల్లు; తేనె.

चषाल చషాల, పు. యూపస్తంభ శిరోభాగమునందలి దారుమయమైనకడియము.

चा

चाकचक्य చాకచక్య, న. చకచక భావము; వెలుఁగు.

चाक्रिक చాక్రిక, పు. వేకువను రాజుల నిద్రమేల్కొలిపెడువాఁడు; గాండ్లవాఁడు, తెలికవాఁడు; కుమ్మరి.

चाक्षुष చాక్షుష, న. ప్రత్యక్షము. వి. చక్షుస్సంబంధమైనది.

चाङ्गेरी చాఙ్గేరీ, స్త్రీ. పులిచింత.

चाट చాట, పు. వంచకుఁడు, మోసగాఁడు.

चाटकैर చాటకైర, పు. పిట్రింత; పిచ్చుకమగపిల్ల.

चाटु చాటు, పు. న. ప్రియమైనమాట; ముఖస్తుతి.

चाण्डालिका చాణ్డాలికా, స్త్రీ. మాలవీణ, కిన్నెర.

चातक చాతక, పు. వానకోయిల.

चातुर చాతుర, న. నాలుగుచక్రములబండి. వి. చతురత్వముగల, నేర్పుగల.

चातुरी చాతురీ, స్త్రీ. చతురత్వము, నేర్పు.

चातुर्मास्य చాతుర్మాస్య, న. ప్రతిసంవత్సరము ఆషాఢశుద్ధము మొదలు కార్తికశుద్ధమువఱకు నాలుగు నెలలు చేసెడి యొకానొకయజ్ఞము.

चातुर्य చాతుర్య, న. చాతురి, నేర్పు.

चातुर्वर्ण्य చాతుర్వర్ణ్య, న. బ్రాహ్మణాదిచతుర్వర్ణములు.

चात्वाल చాత్వాల, పు. యాగగుండము.

चान्द्र చాన్ద్ర, పు. చాంద్రమానపునెల. వి. చంద్రసంబంధమైనది.

चान्द्रभागा చాన్ద్రభాగా స్త్రీ. ఒకానొకనది.

चान्द्रायण చాన్ద్రాయణ, న. ఒకానొకవ్రతము.

चान्द्री చాన్ద్రీ, స్త్రీ. వెన్నెల, జ్యోత్స్న.

चाप చాప. పు. ధనుస్సు, విల్లు; వృత్తఖండము.

चापल చాపల, న. చాంచల్యము.

चापल्य చాపల్య, న. చాంచల్యము.

चामर చామర, న. వింజామరము.

चामरपुष्प చామరపుష్ప, పు. పోఁకచెట్టు; మామిడి; మొగలి; ఱెల్లు.

चामीकर చామీకర. న. బంగారు, కనకము.

चामुण्डा చాముణ్డా, స్త్రీ. ఒకమాతృక.

चाम्पेय చామ్పేయ, పు. అకరువు; నాగకేసరము; సంపెఁగ. న. బంగారము. [మామిడి.

चार చార, పు. చెఱ; నడ; చౌఱ, జీడి

चारक చారక, పు. దూత; వేగువాఁడు; గొల్లవాఁడు.

चारटी చారటీ, స్త్రీ. మెట్టదామర.

चारण చారణ, పు. నానాదేశసంచారకుఁడైనవట్టువుఁడు; నానాదేశసంచారకుఁడైనబట్టువాఁడు; ఒకజాతిఖేచరుఁడు.

चारित्र చారిత్ర, న. చరిత్రము; ఖ్యాతి.

चारु చారు, వి. సుందరమైనది; చేక్కనిది. పు. బృహస్పతి. న. కుంకుమపూవు.

चार्चिक्य చార్చిక్య, న. కుంకుమమొదలగువానిపూఁత.

चार्वाक చార్వాక, పు. ఒకానొకమతమువాఁడు; ఒకానొకరాక్షసుఁడు.

चाल చాల, పు. కుక్క.

चालन చాలన, న. చలింపఁజేయుట; జేల్లెడ; జేల్లించుట.

चालनी చాలనీ, స్త్రీ. జేల్లెడ.

चाष చాష, పు. పాలపిట్ట, కికీదివి.

चि

चिकित्सक చికిత్సక, పు. వైద్యుఁడు, వెజ్జు.

चिकित्सन చికిత్సన, న. రోగమునకుఁ జేయుప్రతిక్రియ.

चिकित्सा చికిత్సా, స్త్రీ. రోగమునకుఁ జేయుప్రతిక్రియ.

चिकीर्षा చికీర్షా, స్త్రీ. చేయనిచ్ఛ; కోరిక.

चिकीर्षित చికీర్షిత, వి. చేయనిచ్ఛింపఁబడినది.

चिकीर्षु చికీర్షు, వి. చేయనిచ్ఛగలవాఁడు.

चिकुर చికుర, పు. వెండ్రుక; కొండ; పక్షివిశేషము; పాము; ముంగిస; వృక్షవిశేషము. వి. కదలునది.

चिक्क చిక్క, న. చికినపుపక్క. పు. చేంచెలుక.

चिक्कण చిక్కణ, న. చికినివక్క; పినుఁగుహృదయమదము. పు. న. పోఁక. వి. తఱచైనది; నునుపైనది.

चिक्कस చిక్కస, న. యవలపిండి.

चिञ्चा చిఞ్చా, స్త్రీ. చింతచెట్టు.

चित् చిత్, స్త్రీ. జ్ఞానము; మనస్సు; ప్రాణశక్తి. అ. అసాకల్యార్థమునందు వర్తించును.

चित చిత, వి. కప్పఁబడినది; చేర్పఁబడినది.

चिता చితా, స్త్రీ. సొద; ప్రోగు.

चिति చితి, స్త్రీ. సొద; ప్రోగు.

चित्त చిత్త, న. మనసు, మానసము; మది; కోరిక.

चित्तविभ्रम చిత్తవిభ్రమ, పు. చిత్తము యొక్క భ్రాంతి; చిత్తచాంచల్యము.

चित्तसमुन्नति చిత్తసమున్నతి, స్త్రీ. చిత్తముయొక్క ఔన్నత్యము.

चित्ताभोग చిత్తాభోగ, పు. సుఖాదులయందు మనస్సునకుఁ గల నిబ్బరము.

चित्य చిత్య, న. మసనము, ఒలికిమిట్ట.

चित्या చిత్యా, స్త్రీ. సొద; ప్రోగు.

चित्र చిత్ర, న. ఆశ్చర్యము; చిత్తరువు; నానావర్ణము; కావ్యభేదము; బొట్టు. వి. ఆశ్చర్యకరమైనది; నానావర్ణములుగలది.

चित्रक చిత్రక, పు. రంగరి; పులి; చిఱుతపులి; ఆముదపుచెట్టు; గుమ్మడి; చిత్రమూలము. న. బొట్టు.

चित्रकर చిత్రకర, వి. చిత్తరువువ్రాయువాఁడు; రంగాజీవుఁడు.

चित्रकाय చిత్రకాయ, పు. చిఱుతపులి.

चित्रकृत् చిత్రకృత్, పు. చిత్రకారుఁడు; తినాసవృక్షము; నెమ్మిమ్రాను.

चित्रगुप्त చిత్రగుప్త, పు. యమునియొద్ద లెక్క వ్రాయువాఁడు; యముఁడు.

चित्रतण्डुला చిత్రతణ్డులా, స్త్రీ. వాయువిడంగము.

चित्रदण्ड చిత్రదణ్డ. పు. కందమొక్క.

चित्रपर्णी చిత్రపర్ణీ, స్త్రీ. కోలపొన్న.

चित्रभानु చిత్రభాను, పు. అగ్ని; సూర్యుఁడు; ఒకసంవత్సరము.

चित्ररथ చిత్రరథ, పు. సూర్యుఁడు; ఒకానొకగంధర్వుఁడు; ఒకానొక విద్యాధరుఁడు. [బృహస్పతి.

चित्रशिखण्डिज చిత్రశిఖణ్డిజ, పు.

चित्रशिखण्डिन् చిత్రశిఖణ్డిన్. పు. మరీచ్యాదిసప్తమహర్షులు.

चित्रा చిత్రా, స్త్రీ. ఒకనక్షత్రము; మాయ; ఎలుకజీడి; గుమ్మడి.

चित्रिणी చిత్రిణీ, స్త్రీ. స్త్రీజాతివిశేషము.

चिन्तन చిన్తన, న. తలఁపు; పలుమాఱు తలఁచుట.

चिन्तना చిన్తనా, స్త్రీ. తలంపు; పలుమాఱు తలఁచుట.

चिन्ता చిన్తా, స్త్రీ. తలఁపు; వగపు.

चिपाट చిపాట, పు. అమ్ము.

चिपिट చిపిట, పు. అడుకులు. వి. చప్పటముక్కు-వాఁడు.

चिपिटक చిపిటక, పు. అడుకులు.

चिबुक చిబుక, న. గడ్డము.

चिर చిర, వి. చాలకాలముగ నుండునది; ప్రాఁతది. న. చాలకాలము. ఏకవచనవిభక్తి ప్రత్యయములతోఁ గూడినదగునీ చిరశబ్దము 'చాలకాలమునుండి' అనునర్థమున అవ్యయముగాఁ బ్రయోగింపఁబడును.

चिरक्रिय చిరక్రియ, వి. తామసించి కార్యము చేయువాఁడు.

चिरजीविन् చిరజీవిన్, పు. కాకి, విష్ణువు. వి. చిరకాలము జీవించువాఁడు.

चिरण्टी చిరణ్టీ, స్త్రీ. ఐదువరాలు; జవరాలు.

चिरत्न చిరత్న, వి. బహుదినములది, ప్రాఁతది, చిరంతనము.

चिरन्तन చిరన్తన, వి. బహుదినములది; ప్రాఁతది.

चिरमेहिन् చిరమేహిన్, పు. గాడిద.

चिररात्राय చిరరాత్రాయ, అ. బహుకాలము అనునర్థమునందు వర్తించును.

चिरसूता చిరసూతా, స్త్రీ. చాలకాలమునకు ముందీనినది; తఱపియావు.

चिरस्य చిరస్య, అ. బహుకాలము అనునర్థమునందు వర్తించును.

चिरायुस् చిరాయుస్, పు. వేలుపు. న. బూరుగుచెట్టు.

चिरि చిరి. పు. చిలుక, శుకము.

चिलमीलिका చిలమీలికా, స్త్రీ. ఒకవిధమగు కంఠహారము; మిణుఁగుఱుఁబుర్వు; మెఱపు.

चिलिचिम చిలిచిమ, పు. కిక్కిసకసవునందుండెడి తేలువంటి చేఁప, తేలుమీను.

चिल्ल చిల్ల, పు. చీపరపిట్ట; తడికన్ను. వి. తడికంటిది.

चिह्न చిహ్న, న. గుఱుతు; టెక్కెము.

चिह्नित చిహ్నిత, వి. గుఱితిడఁబడినది.

ची

चीर చీర, న. కౌపీనము; నారచీర; రేఖ; జిలుగువ్రాఁత; నలువదిపూ

సలు గ్రుచ్చిన సరము; నాలుగు పేటలముత్యాలహారము.

चीरी చీరీ, స్త్రీ. ఈలపురుగు.

चीरुका చీరుకా, స్త్రీ. ఈలపురుగు, చిమ్మట.

चीवर చీవర, న. భిక్షుకునివస్త్రము.

चीवरिन् చీవరిన్, పు. భిక్షువు, సన్యాసి.

चु

चुक्र చుక్ర, పు. పులుసు, పుల్లప్రబ్బలి, న. చింతపండు.

चुक्रिका చుక్రికా, స్త్రీ. పులిచింత.

चुचुन्दरी చుచున్దరీ, స్త్రీ. చుంచెలుక.

चुबुक చుబుక, న. గడ్డము, చిబుకము.

चुम्बक చుమ్బక, పు. పెక్కుగ్రంథములయందు దించుకించుక చేదివిన వాఁడు; ముద్దుపెట్టుకొను వాఁడు; మోసగాఁడు; తాసుముల్లు, సూదంటుతాయి.

चुम्बन చుమ్బన, న. ముద్దు; ముద్దిడుట.

चुलुक చులుక, పు. చేర; పుడిసిలి; ముంత; చిబుకపులి.

चुल्ल చుల్ల, పు. తడిసినకన్ను; తడిసిన కన్నులుగలవాఁడు.

चुल्लि చుల్లి, స్త్రీ. పొయ్యి; సొద.

चू

चूचुक చూచుక, న. స్తనాగ్రము, అంచే.

चूडा చూడా, స్త్రీ. నెమలిజుట్టు; జుట్టు; చూరు; బాహుపురి.

चूडामणि చూడామణి, పు. అలంకారార్థము తలయందుంచుకొనెడు రత్నము; గురిగింజ; సమాసాంతమునందు శ్రేష్ఠవాచకము.

चूडाल చూడాల, వి. జుట్టుగలవాఁడు.

चूडाला చూడాలా, స్త్రీ. వట్రువముస్తె.

चूत చూత, పు. ఆమ్రము, మామిడి. న. మూడి, గుదము.

चूतक చూతక, పు. బావి.

चूर्ण చూర్ణ, పు. దుమ్ము; పొడి, న. గంధపొడి. పు. న. సున్నము.

चूर्णक చూర్ణక, పు. పేలపిండి.

चूर्णकुन्तल చూర్ణకున్తల, పు. అలకము, నెఱికురులు.

चूर्णि-र्णी చూర్ణి–ర్ణీ, స్త్రీ. చూర్ణము, పొడి; నూఱుగవ్వలు.

चूर्णिका చూర్ణికా, స్త్రీ. వేయించి పిండిచేయఁబడిన ధాన్యము; గద్య భేదము; గ్రంథ భేదము.

चूल చూల, పు. తలవెండ్రుకలు.

चूलिका చూలికా, స్త్రీ. పిల్లజేట్టు; ఏనుఁగుచెవిమొదలు; నాటకాంగము.

चूषण చూషణ, న. పీల్చుట.

चूषा చూషా, స్త్రీ. ఏనుఁగు నడుముననఁగట్టెడు తోలు మోకు, దూష్య; పీల్చుట.

चूष्य చూష్య, న. పీల్చఁ దగిన యాహారము.

चे

चेट చేట, పు. పనివాఁడు; శృంగార నాయకునియొక్క యొకానొక సచివుఁడు. వి. నికృష్టుఁడు.

चेटक చేటక. పు. పనులకంపఁబడువాఁడు, పనివాఁడు.

चेटिका చేటికా, స్త్రీ. పనికత్తె.

चेटी చేటీ, స్త్రీ. పనికత్తె.

चेत् చేత్, అ. అయినట్లైతే; ఇట్టులైనచో.

चेतन చేతన, పు. ప్రాణి; మనుష్యుఁడు; ఆత్మ; మనస్సు; పరమాత్మ. వి. ప్రాణముతో నుండునది.

चेतना చేతనా, స్త్రీ. తెలివి. వి. ప్రాణముగలది.

चेतस् చేతస్, న. మానసము, మనసు, మది.

चेय చేయ, వి. సంపాదించేతగినది.

चेल చేల, న. వస్త్రము. వి. అధమము.

चेष्टा చేష్టా, స్త్రీ. వ్యాపారము; అభినయము.

चेष्टित చేష్టిత, న. గతి; చేష్ట.

चै

चैतन्य చైతన్య, న. తెలివి; ప్రాణము.

चैत्य చైత్య, పు. న. ఉద్యానవనమునందలిమ్రాను; రచ్చమ్రాను; గుడి; యజ్ఞశాల; కట్టడము; శ్రాద్ధాలయము; సౌధ.

चैत्र చైత్ర, పు. ఒకనెల; ఒకానొక కొండ. న. గుడి; గోరీ.

चैत्ररथ చైత్రరథ, న. కుబేరునితోఁట.

चैत्रसख చైత్రసఖ, పు. మన్మథుఁడు.

चैत्रसारथि చైత్రసారథి, పు. మన్మథుఁడు.

चैत्रिक చైత్రిక, పు. చైత్రమాసము.

चो

चोच చోచ, న. టెంకాయ; లవంగపుపట్ట; భుజించి విడిచినయన్నములోనగునది.

चोचा చోచా, స్త్రీ. అరఁటిచెట్టు.

चोट చోట, పు. మీసము.

चोटिका చోటికా, స్త్రీ. చిటిక.

चोद చోద, పు. లవంగపుపట్ట.

चोदक చోదక, వి. త్రోవవాఁడు; ప్రేరేపించువాఁడు.

चोदन చోదన, న. త్రోలుట; ప్రేరేపించుట.

चोद्य చోద్య, వి. ఆశ్చర్యము; ప్రశ్నము. వి. త్రోలఁదగినది.

चोर చోర, పు. దొంగ, తస్కరుఁడు. గంధద్రవ్యవిశేషము.

चोरपुष्पी చోరపుష్పీ, స్త్రీ. కట్లతీఁగ; పద్మపుతీఁగ.

चोल చోల, పు. కుప్పసము; ఆవిక.

चोली చోలీ, స్త్రీ. వస్త్రము.

चोष చోష, పు. పీల్చుట.

चोष्य చోష్య, వి. పీల్చఁదగినది.

चौ

चौरिका చౌరికా, స్త్రీ. చౌర్యము; దొంగతనము.

चौर्य చౌర్య, న. దొంగతనము.

चौल చౌల, న. జొట్టుపెట్టి తలవెండ్రుకలు తీయుట.

च्य

च्यवन చ్యవన, న. జాఱుట.

च्यु

च्युत చ్యుత, వి. జాఱినది, భ్రష్టము.

च्युति చ్యుతి, స్త్రీ. జాఱుపు, విడుపు.

च्युप చ్యుప, పు. గాలి, వంతెన.

छ

छ ఛ, వ్యంజనవర్ణములలోని యేడవ యక్షరము.

छग ఛగ, పు. మేఁకపోతు.

छगल ఛగల, పు. మేఁకపోతు; పిడకనిప్పు. స్త్రీ. బొద్ది. న. నీలికోక.

छगलक ఛగలక, పు. మేఁకపోతు.

छगलाण्डी ఛగలాణ్డీ, స్త్రీ. బొద్దికూర.

छटा ఛటా, స్త్రీ. గుంపు; వరుస.

छत्र ఛత్ర, న. గొడుగు.

छत्रक ఛత్రక, పు. గుమ్మడి.

छत्रभङ्ग ఛత్రభఙ్గ, పు. రాజ్యనాశము; అస్వాతంత్ర్యము; ముండమోపితనము.

छत्रा ఛత్రా, స్త్రీ. గుడ్డికామంచి, అడవిసదాప, కొత్తిమిరి; పుట్టగొడుగు.

छत्राक ఛత్రాక, న. పుట్టగొడుగు.

छत्राकी ఛత్రాకీ, స్త్రీ. సర్పాక్షీచెట్టు.

छद ఛద, పు. ఆకు; ఈఁక, ఱెక్క; కప్పు.

छदन ఛదన, న. ఆకు; ఈఁక, ఱెక్క; కప్పు.

छदिस् ఛదిస్, న. ఇంటికప్పు, పటలము.

छद्मन् ఛద్మన్, న. నెపము; మోసము.

छन्द ఛన్ద, పు. అభిప్రాయము; వశము.

छन्दस् ఛన్దస్, న. పద్యలక్షణము చెప్పెడి శాస్త్రము; వేదము: యథేచ్ఛమైన నడవడిక; ఇచ్ఛ.

छन्दोग ఛన్దోగ, పు. సామగానము చేయువాఁడు.

छन्न ఛన్న, వి. ఏకాంతము; కప్పఁబడినది.

छन्नरुहा ఛన్నరుహా, స్త్రీ. తిప్పతీఁగె.

छर्दि ఛర్ది, స్త్రీ. ఛర్దనము, వమనము.

छर्दिपर्णी చర్దిపర్ణి, స్త్రీ. దోసకాయ; ములుదోసకాయ.

छल ఛల, న. నెపము, వెనుదీయుంట.

छलिक ఛలిక, న. ఒక నాటక భేదము.

छलित ఛలిత, వి. వంచింపఁబడినవాఁడు.

छवि ఛవి, స్త్రీ. కాంతి; కిరణము.

छा

छाग ఛాగ, పు. మేఁకపోతు.

छागि ఛాగి, పు. మేఁక, అజ. [ము.

छात ఛాత, వి. నఱుకఁబడినది, ఛిన్న

छात्र ఛాత్ర, పు. శిష్యుఁడు. న. పెద్దతేనెతెట్టె.

छात्रादिनिलय ఛాత్రాదినిలయ, న. శిష్యులు.సన్యాసులు మొదలగువారి గృహము.

छादन ఛాదన, న. కప్పుట; ఛదనము.

छादित ఛాదిత, వి. కప్పఁబడినది, ఛన్నము.

छान्दस ఛాన్దస, వి. తెలివితక్కువ; అసూయకత్వము; ఛన్దస్సుసంబంధమైనది. పు. వేదము చదివినవాఁడు, శ్రోత్రియుఁడు; వేదువుకొన్న

మూఢుఁడు; చేదస్తముగలవాఁడు; తెలివితక్కువవాఁడు.

छाया ఛాయా, స్త్రీ. నీడ; కాంతి; రంగు; ప్రతిబింబము; సూర్యుని భార్య; రక్షణము; లంచము; వరుస; కొంచెము; చీఁకటి.

छायाकर ఛాయాకర, పు. నీడనుగలుగఁ జేయువాఁడు, గొడుగుపట్టువాఁడు. [నీడనిచ్చుపెద్దచెట్టు.

छायातरु ఛాయాతరు, పు. విశేషముగ

छायापुत्र ఛాయాపుత్ర, పు. శని, చాయపట్టి.

छि

छिज ఛిజ, వి. ఛేదింపఁబడినది.

छित ఛిత, వి. ఛేదింపఁబడినది.

छित्ति ఛిత్తి, స్త్రీ. ఛేదము.

छिदा ఛిదా, స్త్రీ. ఛేదము, నఱకుడు.

छिदुर ఛిదుర, వి. ఛేదించునది; భాగించునది. [పము.

छिद्र ఛిద్ర, న. బెజ్జము; తప్పు; లో

छिद्रित ఛిద్రిత, వి. బెజ్జము వేయఁబడినది, విద్ధము. [బడినది.

छिन्न ఛిన్న, వి. ఛేదింపఁబడినది;నఱకఁ

छिन्नरुहा ఛిన్నరుహా, స్త్రీ. తిప్పతీఁగ.

छिन्नसंशय ఛిన్నసంశయ, వి. సంశయము తీఱినవాఁడు.

छिन्ना ఛిన్నా, స్త్రీ. వెలయాలు, వేశ్య; తిప్పతీఁగ.

छिन्नाभिन्न ఛిన్నాభిన్న, వి. ముక్కలు ముక్కలుగాఁ జేయఁబడినది.

छु

छुछुन्दर ఛుఛుందర, పు. చేంచెలుక.

छुरिका ఛురికా, స్త్రీ. చురకత్తి, శస్త్రి.

छुल्ली ఛుల్లీ, స్త్రీ. చుల్లి, ప్రొయ్యి.

छे

छेक ఛేక, పు. పెంపుడు మృగము; పెంపుడుపక్షి. వి. నాగరికము.

छेतृ ఛేతృ, వి. ఛేదించువాఁడు.

छेत्तव्य ఛేత్తవ్య, వి. ఛేదింపఁదగినది.

छेद ఛేద, పు. నఱకుడు; తునుక; భిన్నాంకమునందు క్రిందిసంఖ్య.

छेदन ఛేదన, న. ఛేదించుట; భేదము.

छेलक ఛేలక, పు. మేఁక.

छो

छोटिका ఛోటికా, స్త్రీ. చిటిక.

ज

ज జ, వ్యంజనవర్ణములలోని యెనిమిదవయక్షరము.

जक्षण జక్షణ, న. భక్షణము, తినుట.

जगचक्षुस् జగచ్చక్షుస్, పు. సూర్యుఁడు, జెగముకన్ను.

जगत् జగత్, పు. గాలి, వాయువు; న. లోకము. వి. జంగమము, తిరుగునది.

जगती జగతీ, స్త్రీ. లోకము; జనము; భూమి; ఒకఛందస్సు.

जगत्प्राण జగత్ప్రాణ, పు. వాయువు, గాలి.

जगन्नाथ జగన్నాథ, పు. విష్ణువు.

जगर జగర, పు. జోడు; జీరా, కవచము.

जगल జగల, పు. మంగచెట్టు; మద్యపిష్టము. వి. మోసకాఁడు.

जग्ध జగ్ధ, వి. తినఁబడినది, భక్షితము.

जग्धि జగ్ధి, స్త్రీ. భోజనము, కుడుపు.

जघन జఘన, న. మడికట్టు; మొల.

जघनेफला జఘనేఫలా, స్త్రీ. బమ్మమేడి చెట్టు, కుక్కమేడి.

जघन्य జఘన్య, వి. వెనుకటిది; దూఱఁదగినది. న. మగగుఱి; తోఁక; గొరిసె. [శూద్రుఁడు.

जघन्यज జఘన్యజ, వి. తమ్ముఁడు. పు.

जङ्गम జఙ్గమ, వి. తిరుగునది, చరిష్ణువు. పు. జంగమువాఁడు.

जङ्गमेतर జఙ్గమేతర, వి. ప్రాణివ్యతిరిక్తమై కదలకుండు గిరివృక్షాదులు. [భాగము, పిక్క.

जङ्घा జఙ్ఘా, స్త్రీ. పట్టికాలి వెనుకటి

जङ्घाकारिक జఙ్ఘాకారిక, పు. దూరముగ సమాచారము తీసికొనిపోయి వచ్చిచెప్పి జీవించువాఁడు.

जङ्घाल జఙ్ఘాల, వి. మిక్కిలి వడిగ నడచువాఁడు.

जज्ञि జజ్ఞి, వి. జ్ఞానముకలవాఁడు.

जञ्जपूक జఞ్జపూక, వి. జపముచేయువాఁడు.

जटा జటా, స్త్రీ. జెడ; ఊడ; మాంసి; వేదక్రమమును ముందువెనుకలుగాఁ జెప్పెడివిధము. [జూటము.

जटाजूट జటాజూట, పు. శివునిజటా

जटाधर జటాధర, పు. సన్న్యాసి, శివుఁడు. [మాంసి.

जटामांसी జటామాంసీ, పు. జటా

जटायुस् జటాయుస్, పు. సంపాతి తమ్ముఁడగునొకగృధ్రము; గుగ్గిలపు చెట్టు.

जटाल జటాల, వి. జెడలుంగలది.

जटिन् జటిన్, వి. జెడలుంగలసన్యాసి. పు. శివుఁడు; జువ్విచెట్టు.

जटिल జటిల, పు. సింహము; మేఁక పోతు. వి. జెడలుంగలది.

जटिला జటిలా, స్త్రీ. జటామాంసి; పిప్పలి. [కము.

जटुल జటుల, పు. పుట్టుమచ్చ, తిల

जठर జఠర, పు. న. కడుపు. వి. ముదిసినది; కఠినమైనది.

जड జడ, వి. చేల్లనిది; తెలివిలేనిది; మూఁగది. న. నీళ్లు; సీసము.

जडधि జడధి, పు. సముద్రము.

जडिमन् జడిమన్, పు. జడత్వము.

जडीभाव జడీభావ, పు. మాంద్యము.

जतु జతు, న. లాక్ష, లక్క.

जतुक జతుక, న. లక్క; ఇంగువ.

जतुका జతుకా, స్త్రీ. చివుకపిట్ట.

जतुकृत् జతుకృత్, స్త్రీ. కోరిందచెట్టు.

जतूका జతూకా, స్త్రీ. కోరిందచెట్టు; చివుకపిట్ట.

जत्रु జత్రు, న. మూఁపులయొక్క సంధియెముకలు, కొంకులు.

जन జన, పు. ప్రజ; మనుష్యుఁడు; ఒకానొకలోకము. [రాజే.

जनक జనక, పు. తండ్రి; ఒకానొక

जनङ्गम జనఙ్గమ, పు. మాలవాఁడు.

जनता జనతా, స్త్రీ. జనసమూహము.

जनन జనన, న. పుట్టుక; వంశము.

जननी జననీ, స్త్రీ. తల్లి; దయ; కోరిందచెట్టు.

जनपद జనపద, పు. దేశము; గ్రామము; గ్రామసమూహము.

जनयितृ జనయితృ, పు. తండ్రి, జనకుఁడు.

जनयित्री జనయిత్రీ, స్త్రీ. తల్లి, జనని.

जनवाद జనవాద, పు. జనులు చెప్పుకొనెడి వృత్తాంతము.

जनश्रुति జనశ్రుతి. స్త్రీ. జనులు చెప్పుకొనెడు వృత్తాంతము, సామెత.

जनान्त జనాన్త, పు. దేశము, జనపదము. [ఏకాంతముగ.

जनान्तिकं జనాన్తికం, అ. రహస్యముగ

जनार्दन జనార్దన, పు. హరి, వెన్నుఁడు.,

जनाश्रय జనాశ్రయ, పు. జనులుచేరియుండునట్టిచోటు, మండపము.

जनि జని, స్త్రీ. ఆఁడుది; పెండ్లాము; పుట్టుక.

जनित జనిత, వి. పుట్టింపఁబడినది.

जनी జనీ, స్త్రీ. కోడలు; కోరిందచెట్టు.

जनुषान्ध జనుషాన్ధ, వి. పుట్టుగ్రుడ్డి.

जनुस् జనుస్, న. పుట్టుక, జననము; జీవితకాలము.

जन्तु జన్తు, పు. ప్రాణముకలది, చేతనము.

जन्तुघ्न జన్తుఘ్న, పు. ఇంగువ.

जन्तुफल జన్తుఫల, పు. మేడిచెట్టు.

जन्तुवृक्ष జన్తువృక్ష, పు. మేడిచెట్టు.

जन्मन् జన్మన్, న. పుట్టుక, ఉద్భవము; జీవితకాలము.

जन्मपत्रिका జన్మపత్రికా, స్త్రీ. జాతకము.

जन्मभूमि జన్మభూమి, స్త్రీ. ఒకఁడు పుట్టినభూమి.

जन्मर्क्ष జన్మర్క్ష, న. జన్మనక్షత్రము.

जन्मिन् జన్మిన్, పు. జంతువు, మేతాలువు.

जन्य జన్య, పు. తండ్రి; తోడిపెండ్లికొడుకు. వి. పుట్టఁదగినవాఁడు; పుట్టించువాఁడు. న. యుద్ధము; అంగడి; దూఱు.

जन्या జన్యా, స్త్రీ. తల్లిచెలికత్తె; తోడిపెండ్లికూఁతురు; సుఖము.

जन्यु జన్యు, పు. జన్మము; జంతువు; బ్రహ్మ; అగ్ని.

जप జప, పు. మంత్రావృత్తి; వేదాధ్యయనము.

जपा జపా, స్త్రీ. దాసనపుచెట్టు.

जप्य జప్య, న. గాయత్ర్యాదిమంత్రము. వి. జపింపఁదగినది.

जम्पती జమ్పతీ, పు. ద్వి. దంపతులు, ఆలుమగలు.

जम्बाल జమ్బాల, పు. అడుసు; పాఁచి.

जम्बीर జమ్బీర, పు. నిమ్మ; మరువము.

जम्बु జమ్బు, న. నేరేడుపండు.

जम्बुक జమ్బుక, పు. నక్క, ఫేరవము; వరుణుఁడు; నీచుఁడు.

जम्बुल జమ్బుల, పు. మొగలి.

जम्बू జమ్బూ, స్త్రీ. నేరేడుచెట్టు; నేరేడుపండు; నేరెడుదీవి; నేరటేఱు.

जम्बूक జమ్బూక, పు. నక్క; మొగలి.

जम्भ జమ్భ, పు. నిమ్మ; పల్లు; తిండి; ఒకానొకరాక్షసుఁడు.

जम्भभेदिन् జమ్భభేదిన్, పు. ఇంద్రుఁడు, వేల్పుఱేఁడు.

जम्भल జమ్భల, పు. నిమ్మ; జినదేవుఁడు.

जम्भा జమ్భా, స్త్రీ. ఆవులింత.

जम्भिका జమ్భికా, స్త్రీ. ఆవులింత.

जम्भीर జమ్భీర, పు. నిమ్మచెట్టు.

जय జయ, పు. ఇంద్రునికొడుకు, యుధిష్ఠిరుఁడు; ఒకసంవత్సరము; గెలుపు.

जयन జయన, న. జయించుట; గుఱ్ఱముఁగోనగు వానికవచము.

जयन्त జయన్త, పు. ఇంద్రునికొడుకు; భీముఁడు; శివుఁడు.

जयन्ती జయన్తీ, స్త్రీ. ఇంద్రునికూఁతురు; పార్వతి; టెక్కెము; తక్కిలిచెట్టు.

जयपाल జయపాల, పు. నేపాళము.

जयवार జయవార, పు. మంగళవారము.

जयस्तम्भ జయస్తమ్భ, పు. ధ్వజస్తంభము.

जया జయా, స్త్రీ. పార్వతి; పార్వతి యొక్క చెలికత్తె; తిథివిశేషము.

जयिन् జయిన్, వి. జయమునొందినవాఁడు.

जयिष्णु జయిష్ణు, వి. జయశీలుఁడు.

जय्य జయ్య, వి. గెలువశక్యమైనది.

जरक జరక, పు. జీలకఱ్ఱ.

जरठ జరఠ, వి. ముదిసినది; కఱకైనది; గట్టియైనది; పసుపుకలిసిన తెలుపు వర్ణముగలది.

जरण జరణ, న. ఇంగువ.

जरत् జరత్, వి. ముసలి, వృద్ధుఁడు.

जरद्गव జరద్గవ, పు. ముసలియెద్దు.

जरन्त జరన్త, పు. ఎనుఁబోతు, దున్న.

जरा జరా, స్త్రీ. ముసలితనము, ముదిమి.

जरायुज జరాయుజ, వి. మావివలనఁ బుట్టినమనుష్యులు పశువులు మొదలైనవి. [యువు.

जरायुस् జరాయుస్, పు. మావి, జటా

जर्जर జర్జర, వి. శిథిలమైనది. న. పాఁచి; ఇంద్రుని టెక్కెము.

जर्जरित జర్జరిత, వి. శిథిలమైనది.

जर्जरीक జర్జరీక. వి. పెక్కుతూండ్లు గలది; శిథిలమైనది.

जल జల, న. నీళ్లు; కురువేరు; ఎఱ్ఱ తామర. వి. జడము.

जलज జలజ, న. తామర; శంఖము.

जलजन्तु జలజన్తు, పు. చేఁప; జలమందలి జంతువు.

जलद జలద, పు. మబ్బు; ముస్తె.

जलधर జలధర, పు. మేఘము, నీటితొల్పు. [నూఱుఖర్వములు.

जलधि జలధి, పు. సముద్రము; నక్క;

जलनिधि జలనిధి, పు. సముద్రము, కడలి.

जलनिर्गम జలనిర్గమ, పు. నీళ్లు వెలికిఁబోవుట కేర్పఱచిన తూము లోనగునది, భ్రమము.

जलनीली జలనీలీ, స్త్రీ. శైవాలము, పాఁచి.

जलपुष्प జలపుష్ప, పు. జలచరమగు పూవు.

जलप्राय జలప్రాయ, వి. నీళ్లుతఱుచుగాఁగల నదీసరస్సులసమీప ప్రదేశము.

जलप्रिय జలప్రియ, పు. పంది, సూకరము.

जलमुच् జలముచ్, పు. మబ్బు, మేఘము.

जलरुह జలరుహ, న. తామర, తమ్మి.

जलव्याल జలవ్యాల, పు. నీరుకట్టియ, నీరుపాము.

जलशुक्ति జలశుక్తి, స్త్రీ. కప్పచిప్ప, శంబూకము.

जलाका జలాకా, స్త్రీ. జేలగ.

जलाधार జలాధార, పు. చెఱువు, నీటితెంకి; పట్టివేఱు.

जलाशय జలాశయ, పు. నీటితెంకి. న. నీటివట్టివేరు.

जलूका జలూకా, స్త్రీ. జేలగ, (రూ. జలాలుకా, జలికా, జలుకా.)

जलेश జలేశ, పు. వరుణుఁడు.

जलेशय జలేశయ, పు. తామర.

जलोच्छ्वास జలోచ్ఛ్వాస, పు. అలుఁగు, పరీవాహము.

जलोदन జలోదన, న. కూటినీళ్లయన్నము. [ము.

जलोदर జలోదర, న. ఒకానొకరోగ

जलौकस् జలౌకస్, స్త్రీ. జేలగ; జలజంతువు.

जल्प జల్ప, పు. ఊరకమాటలాడెడి యుపయుక్తముకాని మాట.

जल्पन జల్పన, న. ఉపయుక్తము కాని పెక్కుమాటలాడుట.

जल्पवादी జల్పవాదీ, పు. మాటకారి

जल्पाक జల్పాక, వి. ఉపయుక్తము కాని పెక్కుమాటలాడువాఁడు, ప్రేలరి.

जल्पित జల్పిత, వి. ఉపయుక్తము కాక మిక్కిలి చెప్పఁబడినది; చెప్పఁబడినది.

जव జవ, పు. వడి. వి. వడిగలది.

जवन జవన, వి. వడిగలది. న. వడి. పు. వడిగల గుఱ్ఱము.

जवनिका జవనికా, స్త్రీ. తెరచీర, కాండపటము.

जवस జవస, పు. పశువుల మేతగడ్డి.

जवा జవా, స్త్రీ. దాసానిచెట్టు.

जवीयस् జవీయస్, వి. మిక్కిలి వేగముగలవాఁడు.

जसद జసద, న. తుత్తనాగము.

जहा జహా, స్త్రీ. దురదగొండి, దూలగోవెల.

जहानक జహానక, పు. ప్రపంచనాశము.

जह्नु జహ్ను, పు. ఒకానొకరాజర్షి; విష్ణువు.

जह्नुतनया జహ్నుతనయా, స్త్రీ. గంగ; మిన్నేఱు.

जा

जागर జాగర, పు. కవచము; జాగారము.

जागरण జాగరణ, న. మేలుకొనియుండుట.

जागरा జాగరా, స్త్రీ. మేలుకొనియుండుట.

जागरितृ జాగరితృ, వి. మేలుకొనియుండువాఁడు, జాగరూకుఁడు.

जागरूक జాగరూక, వి. మేలుకొనియుండువాఁడు.

जागरूकता జాగరూకతా, స్త్రీ. మేలుకొనియుండుట.

जागर्या జాగర్యా, స్త్రీ. మేలుకొనియుండుట.

जागृवि జాగృవి, పు. నిప్పు, అగ్ని.

जाग्रत् జాగ్రత్, స్త్రీ. ఒకయవస్థ. వి. మేలుకొనియుండువాఁడు.

जाघनी జాఘనీ, స్త్రీ. మోఁకాలు.

जाङ्गल జాఙ్గల, పు. కవుఁజు. న. మాంసము. వి. నీరుండెడిభూమి.

जाङ्गलिक జాఙ్గలిక, పు. విషవైద్యుఁడు, గారడీఁడు.

जाङ्घिक జాఙ్ఘిక, పు. దూరముగ సమాచారము తీసికొనిపోయివచ్చి చెప్పి జీవించువాఁడు, పరుగెత్తువాఁడు.

जाजिन् జాజిన్, పు. యుద్ధవీరుఁడు.

जाठर జాఠర, పు. జఠరాగ్ని. వి. జఠరసంబంధమైనది.

जाड्य జాడ్య, న. జడత, జడ్డు.

जात జాత, న. సమూహము; సామాన్యము; పుట్టుక. వి. పుట్టినది.

जातरूप జాతరూప, న. బంగారు; ఉమ్మెత్త;పుట్టినరూపము. వి. పుట్టిన రూపముకలది.

जातवेदस् జాతవేదస్, పు. అగ్ని, నిప్పు.

जातापत्या జాతాపత్యా, స్త్రీ. బాలెంతరాలు.

जाति జాతి, స్త్రీ. కులము; పుట్టుక; సామాన్యము ; పద్య భేదము ; ప్రొయ్యి; జాజికాయ; జాజిచెట్టు; ఉసిరిక; కంపిల్లము.

जातिकोश జాతికోశ, న. జాజికాయ.

जातिपत्री జాతిపత్రీ, స్త్రీ. జాపత్తిరి.

जातिपर्णी జాతిపర్ణా, స్త్రీ. జాపత్తిరి.

जातिसृत జాతిసృత, న. జాజికాయ.

जातिस्मर జాతిస్మర, వి. పూర్వజన్మజ్ఞానముగలవాఁడు.

जाती జాతీ, స్త్రీ. జాజిపువ్వు.

जातीफल జాతీఫల, న. జాజికాయ.

जातु జాతు, అ. ఒకానొకప్పుడు.

जातुष జాతుష, వి. లక్కచేతఁ జేయఁబడినది.

जातोक्ष జాతోక్ష, పు. కాలుపట్టిన యెద్దు.

जात्य జాత్య, వి. మంచికులమందుఁ బుట్టినది; చేక్కనిది; మేలైనది.

जानकी జానకీ, స్త్రీ. జనకునికూఁతురు, సీతాదేవి.

जानपद జానపద, పు. పల్లెటూరివాఁడు; దేశము; గ్రామము.

जानु జాను, పు. న. మోఁకాలు.

जानुदघ्न జానుదఘ్న, వి. మోఁకాటిలోఁతు.

जाप జాప, పు. జపము; వేదాధ్యయనము.

जापक జాపక, వి. జపముచేయువాఁడు.

जाबाल జాబాల, పు. మేఁకలమేపువాఁడు, కురుపవాఁడు.

जामातृ జామాతృ, పు. అల్లుఁడు; పెనిమిటి; ప్రొద్దుతిరుగుడుచెట్టు.

जामि జామి, స్త్రీ. కులకాంత; తోఁడఁబుట్టినది; సోమరి; జామచెట్టు.

जामित्र జామిత్ర, న. లగ్నమునకు నేడవస్థానము.

जाम्बव జామ్బవ, న. నేరెడుపండు; బంగారు.

जाम्बूनद జామ్బూనద, న. బంగారు; ఉమ్మెత్తచెట్టు.

जायक జాయక, న. పచ్చవంటిగంధము, నల్లనిగంధద్రవ్యమని కొందఱు.

जायमान జాయమాన, వి. కలుగుచున్నది.

जाया జాయా, స్త్రీ. అగ్నిసాక్ష్యముగా పెండ్లాడిన పెండ్లాము.

जायाजीव జాయాజీవ, పు. నట్టువుఁడు.

जायापती జాయాపతీ, పు. ద్వి. ఆలుమగలు.

जायु జాయు, స్త్రీ. ఔషధము,మందు.

जार జార, పు. అంకుమగఁడు, ఉపపతి.

जाल జాల, న. కిటికి; వల; సమూహము; మొగ్గ; కపటము. పు. మాయ; కడపచెట్టు.

जालक జాలక, న. మొగ్గ; వల; పక్షిగూఁడు; కపటము; మునగకాయ. పు. న. కిటికి.

जालपाद జాలపాద, పు. బాతు; హంస.

जालिक జాలిక, పు. సాలెపురుగు; చెంబడివాఁడు; బోయవాఁడు; దొంగ; మోసకాఁడు.

जालिका జాలికా, స్త్రీ. వల; వలవంటి నేఁతగల వస్త్రము; ఇనుపకవచము; జెలగ; విధవ; ఇనుము.

जालिनी జాలినీ, స్త్రీ. పటములతో నలంకరింపఁబడినది; పిప్పలి.

जाली జాలీ, స్త్రీ. పొట్లచెట్టు.

जाल्म జాల్మ, వి. అల్పుఁడు; పామరుఁడు; చక్కఁగా యోచింపకపని చేయువాఁడు; క్రూరుఁడు.

जावन्य జావన్య, న. వేగము, త్వర.

जाहक జాహక, పు. మార్జాలము, పిల్లి.

जाह्नवी జాహ్నవీ, స్త్రీ. గంగ, మిన్నేఱు.

जि

जिगीषा జిగీషా, స్త్రీ. గెలువనిచ్ఛ; ప్రయత్నము; అతిశయము.

जिघत्सा జిఘత్సా, స్త్రీ. ఆఁకలి, క్షుత్తు.

जिघत्सु జిఘత్సు, వి. ఆఁకలిగొన్నవాఁడు, క్షుధితుఁడు.

जिघांसा జిఘాంసా, స్త్రీ. చంపనిచ్ఛ.

जिघांसु జిఘాంసు, వి. చంపనిచ్ఛగలవాఁడు. పు. శత్రువు.

जिघृक्षा జిఘృక్ష, స్త్రీ. పుచ్చుకొనెడి కోరిక.

जिघृक्षु జిఘృక్షు, వి. పుచ్చుకొను నిచ్ఛ కలవాఁడు.

जिङ्गी జిఙ్గీ, స్త్రీ. మంజిష్ఠ.

जिज्ञासा జిజ్ఞాసా, స్త్రీ. తెలియనిచ్ఛ.

जिज्ञासु జిజ్ఞాసు, వి. తెలియనిచ్ఛ గలవాఁడు.

जित జిత, వి. జయింపఁబడినది.

जित्वर జిత్వర, వి. జయశీలుఁడు.

जिन జిన, పు. బుద్ధదేవుఁడు; విష్ణువు. వి. ముసలివాఁడు; జయశీలుఁడు.

जिष्णु జిష్ణు, పు. ఇంద్రుఁడు; అర్జునుఁడు. వి. జయశీలుఁడు.

जिह्म జిహ్మ, వి. వంకరైనది; చేరవలేనిది. న. తగరవృక్షము.

जिह्मग జిహ్మగ, పు. పాము. వి. వంకరగాఁబోవునది; మెల్లఁగాఁబోవునది.

जिह्व జిహ్వ, పు. నాలుక.

जिह्वल జిహ్వల, వి. పేరాశగలవాఁడు.

जिह्वा జిహ్వా, స్త్రీ. నాలుక.

जी

जीन జీన, వి. ముసలి. న. తోలుసంచి.

जीमूत జీమూత, పు. మబ్బు; కొండ; ఢావరడంగి.

जीरक జీరక, పు. జీలకఱ్ఱ.

जीरण జీరణ, పు. జీలకఱ్ఱ.

जीर्ण జీర్ణ, పు. జీలకఱ్ఱ. వి. ముసలివాఁడు; చినిఁగినది; ప్రాఁతది; అఱిగినది.

जीर्णवस्त्र జీర్ణవస్త్ర, న. ప్రాఁతవస్త్రము.

जीर्णि జీర్ణి, స్త్రీ. ముదిమి; అశక్తత.

जीव జీవ, పు. ప్రాణము; తత్వము; స్వరూపము; ఆత్మ; బృహస్పతి; బ్రతుకుతెరువు.

जीवक జీవక, పు. ప్రాణి; వేఁగిసచెట్టు; జీవకమనుగంధద్రవ్యము. వి. జీవించువాఁడు; వడ్డిచేతబ్రతుకువాఁడు; కొలువుఁడుకాఁడు; పిసినివాఁడు; పాములవాఁడు.

जीवंजीव జీవంజీవ, పు. వెన్నెల పులుఁగు; వన్నెపులుఁగు; వృక్షవిశేషము.

जीवत् జీవత్, వి. బ్రదికియుండునది.

जीवद జీవద, పు. వైద్యుఁడు; శత్రువు. వి. జీవమునిచ్చువాఁడు.

जीवन జీవన, న. బ్రతుకు; బ్రతుకు తెరువు; నీళ్లు.

जीवनी జీవనీ, స్త్రీ. పాలకూర.

जीवनीय జీవనీయ, న. నీళ్లు; పాలు. వి. బ్రతుకఁదగినది.

जीवनीया జీవనీయా, స్త్రీ. పాలకూర.

जीवनोपाधि జీవనోపాధి, పు. జీవనాధారము.

जीवनौषध జీవనౌషధ, న. బ్రతుకఁజేసెడుమందు, జీవగఱ్ఱ.

जीवन्तिका జీవన్తికా, స్త్రీ. బదనిక.

जीवन्ती జీవన్తీ, స్త్రీ. జెమ్మి; తిప్పతీఁగ; పాలకూర; బదనిక.

जीवा జీవా, స్త్రీ. పాలకూర; వింటినారి; వస; భూమి; నీరు; భూషణధ్వని.

जीवातु జీవాతు, పు. జీవగఱ్ఱ; బ్రతుకు; వంటకము.

जीवात्मन् జీవాత్మన్, పు. దేహి; [జీవుఁడు.

जीवान्तक జీవాన్తక, పు. పిట్టవేఁటకాఁడు; ఒకానొక రాక్షసుఁడు; కొయ్యతోఁటకూర; చిత్తిగూడ[illegible]

जीविका జీవికా, స్త్రీ. బ్రతుకుతెర్వు, జీవనోపాయము. [illegible]

जीवित జీవిత, న. ప్రాణము; జీతము.

जीवितकाल జీవితకాల, పు. ఆయువు.

जीवितेश జీవితేశ, పు. ప్రాణనాయకుఁడు; యముఁడు.

जु

जुगुप्सन జుగప్సన, న. రోఁత; దూఱు; అవమానము.

जुगुप्सा జుగుప్సా, స్త్రీ. రోఁత; దూఱు; అవమానము.

जुगुप्सित జుగుప్సిత, వి. దూఱఁబడినది.

जुङ्ग జుఙ్గ. పు. బొద్దికూర, వృద్ధదారకము.

जुष्ट జుష్ట, న. ఎంగిలి. వి. సేవింపఁబడినది; తృప్తినొందింపఁబడినది; వాడుకచేయఁబడినది; అనుభవింపఁబడినది; కూడియున్నది; ఇంపైనది.

जुहू జుహూ, స్త్రీ. హోమముచేయు స్రుగ్భేదము.

जू

जूट జూట, పు. శివునిజెడముడి; జెడముడి.

जूति జూతి, స్త్రీ. వేగము, జవము.

जूर्ण జూర్ణ, పు. జొన్నపైరు.

जूर्ति జూర్తి, స్త్రీ. జ్వరము, వేఁకి.

जृ

जृम्भ జృమ్భ, పు. న. ఆవులింత; ఒళ్లు విఱుచుకొనుట; వికాసము.

जृम्भण జృమ్భణ, న. ఆవులింత; ఒళ్లు విఱుచుకొనుట; అతిశయము; వికాసము.

जृम्भा జృమ్భా, స్త్రీ. ఆవులింత; ఒళ్లు విఱుచుకొనుట; వికాసము.

जृम्भित జృమ్భిత, న. ఆవులింత. వి. వికసించినది; పెరిగినది.

जे

जेतृ జేతృ, వి. జయించువాఁడు; విష్ణువు.

जेमन జేమన, న. భోజనము, కుడుపు.

जेय జేయ, వి. జయింపఁదగినవాఁడు.

जै

जैत्र జైత్ర, వి. జయించువాఁడు; జయశీలమైనది. పు. జయించిన వాఁడు; పాదరసము. న. జయము, గెలుపు; ఆధిక్యము.

जैन జైన, పు. జైనశాస్త్రముచేదివిన వాఁడు. న. జైనమతము.

जैवातृक జైవాతృక, పు. చంద్రుఁడు; పంటకాపు; వైద్యుఁడు. వి. దీర్ఘాయువుగలవాఁడు.

जो

जोङ्गक జోఙ్గక, న. అగురుచందనము. పు. అగురువృక్షము.

जोङ्गट జోఙ్గట, పు. వేవిళ్లు, బయ్యంకలు.

जोटिङ्ग జోటిఙ్గ, పు. శివుఁడు, ముక్కంటి.

जोटी జోటీ, స్త్రీ. దుప్పటి.

जोनाल జోనాల, పు. జొన్నపైరు.

जोष జోష, న. సుఖము.

जोषं జోషం, అ. మౌనము.

जोषा జోషా, స్త్రీ. ఆఁడుది.

ज्ञ

ज्ञ జ్ఞ, పు. జ్ఞాని; బుధుఁడు; చైతన్యము.

ज्ञपित జ్ఞపిత, వి. తెలుపఁబడినది.

ज्ञप्त జ్ఞప్త, వి. తెలుపఁబడినది.

ज्ञप्ति జ్ఞప్తి, స్త్రీ. తెలివి; తలఁపు.

ज्ञा

ज्ञात జ్ఞాత, వి. తెలియఁబడినది.

ज्ञातव्य జ్ఞాతవ్య, వి. తెలియఁదగినది.

ज्ञातसिद्धान्त జ్ఞాతసిద్ధాన్త, వి. ఎఱిఁగినతత్త్వము గలవాఁడు.

ज्ञाति జ్ఞాతి, పు. తనగోత్రమువాఁడు, దాయాదుఁడు; తండ్రి.

ज्ञातृ జ్ఞాతృ, వి. తెలియువాఁడు.

ज्ञातेय జ్ఞాతేయ, న. జ్ఞాతిత్వము; చుట్టఱికము. [తెలివి.

ज्ञान జ్ఞాన, న. మోక్షవిషయమైనబుద్ధి;

ज्ञानिन् జ్ఞానిన్, పు. వేదాంతి; జ్యోతిష్కుఁడు; కోఁడి. వి. జ్ఞానముగలవాఁడు.

ज्ञानेन्द्रिय జ్ఞానేన్ద్రియ, న. తెలిసికొనెడియింద్రియము.

ज्ञापक జ్ఞాపక, పు. ఒజ్జ; యజమానుఁడు. వి. తెలియఁజేయునది.

ज्ञापन జ్ఞాపన, న. తెలియఁజేయుట.

ज्ञापित జ్ఞాపిత, వి. తెలుపఁబడినది. పు. గురూపదేశాదులచేఁ దెలుపఁబడినవాఁడు.

ज्ञी

ज्ञीप्सा జ్ఞీప్సా, స్త్రీ. తెలిసికొనవలెననెడికోరిక, జిజ్ఞాస.

ज्ञे

ज्ञेय జ్ఞేయ, వి. తెలియఁదగినది.

ज्या

ज्या జ్యా, స్త్రీ. వింటినారి; నేల; తల్లి.

ज्याघातवारण జ్యాఘాతవారణ, న. అంగుళీత్రాణము, అత్తెము.

ज्यानि జ్యాని, స్త్రీ. ముదిమి; జీర్ణము; హాని; ఏఱు.

ज्यायस् జ్యాయస్, వి. మిక్కిలి వృద్ధుఁడు; మిక్కిలి శ్రేష్ఠుఁడు; అగ్రజుఁడు.

ज्ये

ज्येष्ठ జ్యేష్ఠ, పు. ఒకనెల; హంస; అన్న. వి. మిక్కిలి వృద్ధుఁడు; మిక్కిలి శ్రేష్ఠుఁడు.

ज्येष्ठा జ్యేష్ఠా, స్త్రీ. ఒకనక్షత్రము; అక్క; పెద్దమ్మ; బల్లి.

ज्यै

ज्यैष्ठ జైష్ఠ, పు. జ్యేష్ఠమాసము.

ज्यो

ज्योक् జ్యోక్, అ. ప్రశ్నము; శీఘ్రము; మాటికిమాటికి.

ज्योतिरिङ्गण జ్యోతిరిఙ్గణ, పు. మిడుఁగుఱుఁబురువు, ఖద్యోతము.

ज्योतिर्मय జ్యోతిర్మయ, వి. నక్షత్రప్రాయమైనది.

ज्योतिर्लता జ్యోతిర్లతా, స్త్రీ. మానేరు తీఁగ; తేజస్సు.

ज्योतिष జ్యోతిష, పు. జోస్యుఁడు. న. గ్రహగత్యాదినిర్ణయశాస్త్రము, జోస్యము.

ज्योतिपिक జ్యోతిషిక. పు. జోస్యుఁడు.

ज्योतिष्मत् జ్యోతిష్మత్, వి. ప్రకాశముగలిగినది.

ज्योतिष्मती జ్యోతిష్మతీ, స్త్రీ. మాలెరు తీఁగ, ఎక్కుడు తీఁగ.

ज्योतिस् జ్యోతిస్, న. వెలుఁగు; నక్షత్రము; కన్ను. పు. అగ్ని; సూర్యుఁడు.

ज्योत्स्ना జ్యోత్స్న, స్త్రీ. వెన్నెల; వెన్నెల రేయి.

ज्योत्स्नाप्रिय జ్యోత్స్నప్రియ, పు. చకోరపక్షి, వెన్నెలపులుఁగు.

ज्योत्स्नी జ్యోత్స్నీ, స్త్రీ. వెన్నెల రేయి.

ज्यौ

ज्यौतिषिक జ్యౌతిషిక, పు. జోస్యుఁడు.

ज्यौत्स्नी జ్యౌత్స్నీ, స్త్రీ. వెన్నెల రేయి.

ज्व

ज्वर జ్వర, పు. వేఁకి; ఆర్తి; దుఃఖము. [వేఁకిగలవాఁడు.

ज्वरित జ్వరిత, వి. జ్వరముగలవాఁడు,

ज्वलन జ్వలన, న. మంట. పు. అగ్నిహోత్రుఁడు.

ज्वलित జ్వలిత, వి. మండినది; ప్రకాశించినది.

ज्वा

ज्वाल జ్వాల, పు. మంట, అర్చి.

ज्वाला జ్వాలా, స్త్రీ. మంట, అర్చి.

ज्वालाजिह्व జ్వాలాజిహ్వ. పు. అగ్ని; పార్వతియొక్క దూత.

ज्वालिन् జ్వాలిన్, పు. శివుఁడు.

झ

झ ఝ, వ్యంజనవర్ణములలోని తొమ్మిదవయక్షరము.

झ ఝ, పు. వానకుముందువచ్చెడిగాలి; గణగణధ్వని; బృహస్పతి.

झङ्कार ఝఙ్కార, పు. తుమ్మెదరొద.

झङ्कारिणी ఝఙ్కారిణీ, స్త్రీ. గంగానది.

झङ्कृति ఝఙ్కృతి. స్త్రీ. ఝంకారము.

झञ्झा ఝఞ్ఝా, స్త్రీ. వానగాలి; ధ్వని విశేషము.

झञ्झावात ఝఞ్ఝావాత, పు. వానగాలి; ధ్వనివిశేషము. [మొక్క.

झटा ఝటా, స్త్రీ. నేలయుసిరిక

झटिति ఝటితి, అ. వెంటనే, శీఘ్రముగా.

झण्डाली ఝణ్డాలీ, స్త్రీ. ఏటిపుచ్చ.

झम्पा ఝమ్పా, పు. జంపెతాళము; దూఁకుడు.

झर ఝర. పు. సెలయేఱు, నిర్ఝరము.

झरसी ఝరసీ, స్త్రీ. చేఁతరాసిమొక్క.

झरा ఝరా, స్త్రీ. సెలయేఱు, నిర్ఝరము.

झरी ఝరీ, స్త్రీ. సెలయేఱు; ప్రవాహము.

झर्झर ఝర్ఝర, పు. కయిముడియను వాద్యవిశేషము; మణిదోషవిశేషము; కలియుగము.

झर्झरी ఝర్ఝరీ, స్త్రీ. కయిముడియను వాద్యవిశేషము; మణిదోషవిశేషము; కలియుగము.

झल्लरी ఝల్లరీ, స్త్రీ. ఉడుక; పెద్దడోలు, జాలరు; నీటిసుడి.

झल्लारी ఝల్లారీ, స్త్రీ. ఉడుక; పెద్దడోలు; జాలరు; నీటిసుడి.

झष ఝష, పు. చేఁప; మొసలి; అడవి.

झषकेतु ఝషకేతు, పు. మన్మథుఁడు, మీనుసిడెము మేటి.

झषा ఝషా, స్త్రీ. బీఱమొక్క.

झा

झाङ्कृत ఝాఙ్కృత, న. ఝంకారము; భూషణధ్వని.

झाट ఝాట, పు. సమూహము; కాఱడవి; పొదరిల్లు; చీఁపురుకట్ట.

झाटल ఝాటల, పు. మొక్కపుచెట్టు; పొదరిటిల్లు.

झाटली ఝాటలీ. స్త్రీ. మొక్కపుచెట్టు; పొదరిటిల్లు.

झाबुक ఝాబుక, పు. సన్ననియాకులుగల పక్కెచెట్టు.

झि

झिङ्गिनी ఝిఙ్గినీ, స్త్రీ. కాఁగడా; ఒకదినుసుదోసకాయ.

झिण्टी ఝిణ్టీ, స్త్రీ. గోరంటమొక్క.

झिल्लि ఝిల్లి, స్త్రీ. ఈలపురుగు; ఈలపురుగుకూఁత; ఎండజిగి; తుడిచెడుగుడ్డ.

झिल्लिका ఝిల్లికా, స్త్రీ. ఈలపురుగు; ఈలపురుగుకూఁత; ఎండజిగి; తుడిచెడుగుడ్డ.

झिल्ली ఝిల్లీ, స్త్రీ. ఈలపురుగు; ఈలపురుగుకూఁత; ఎండజిగి; తుడిచెడుగుడ్డ.

झी

झीरुका ఝీరుకా, స్త్రీ. ఈలపురుగు, ఝిల్లి.

झु

झुण्ट ఝుణ్ట, పు. ఒక మ్రాను; పొద.

झो

झोड ఝోడ, పు. పోంకచెట్టు.

ट

ट ట, వ్యంజనవర్ణములలోని పదునొకొండవ యక్షరము.

टङ्क టఙ్క, పు. న. వెలిగారము; గడ్డపాఱ; నల్లనెలంగ. పు. కానెయులి; కత్తి; కత్తియొఱ; కోపము.

टङ्कक టఙ్కక, పు. వెండినాణెము.

टङ्कण టఙ్కణ, న. వెలిగారము.

टङ्कार టఙ్కార, పు. వింటినారియొక్క ధ్వని; ఆశ్చర్యము; ప్రసిద్ధి.

टङ्कृति టఙ్కృతి, స్త్రీ. వింటినారియొక్క ధ్వని; ఆశ్చర్యము; ప్రసిద్ధి.

टङ्गण టఙ్గణ, పు. న. వెలిగారము.

टा

टाङ्कार టాఙ్కార, పు. వింటినారిమ్రోంత; గణగణధ్వని.

टि

टिट्टिभ టిట్టిభ, పు. లకుముకిపిట్ట; కాటుకపిట్ట.

टिट्टिभक టిట్టిభక. పు. లకుముకిపిట్ట.

टिप्पण టిప్పణ, పు. టీకకు టీక.

टिप्पणी టిప్పణీ, స్త్రీ. టీక, టీకకుటీక.

टी

टीका టీకా, స్త్రీ. అర్థవివరణము.

ठ

ठ ఠ, పు. వ్యంజనవర్ణములలోని పండ్రెండవ యక్షరము.

ठ ఠ, పు. లోహపాత్రములు దొర్లెడి ధ్వన్యనుకరణము.

ठक्कुर ఠక్కుర, పు. దేవత, వేలుపు.

ठा

ठालिनी ఠాలినీ, స్త్రీ. నడికట్టు, దట్టి.

ड

ड డ, వ్యంజనవర్ణములలోని పదుమూండవ యక్షరము.

डमर డమర, పు. కొల్ల మొదలుగు దేశోపద్రవము.

डमरु డమరు, పు. చర్మవాద్యము; చమత్కారము.

डमरुक డమరుక, పు. చర్మవాద్యము; చమత్కారము.

डम्बर డమ్బర, పు. విజృంభణము; పోలిక; గర్వము; గుంపు.

डयन డయన, న. బాలకాదులక్రీడా శకటము; పక్షిగతి.

डहु డహు, పు. గజనిమ్మచెట్టు.

डा

डाकिनी డాకినీ, స్త్రీ. పిశాచస్త్రీ.

डाङ्कृति డాఙ్కృతి, స్త్రీ. గణగణధ్వని.

डामर డామర, పు. కొల్లమొదలగు దేశోపద్రవము, హావడి.

डि

डिङ्गर డిఙ్గర, పు. సేవకుఁడు.

डिण्डिम డిణ్డిమ, పు. రాయడిగిడిగిడి యను వాద్యవిశేషము.

डिण्डीर డిణ్డీర, పు. నురుఁగు, ఫేనము.

डिम డిమ, పు. నాటకభేదము.

डिम्ब డిమ్బ, పు. కొల్లమొదలగు దేశోపద్రవము; భయము; పక్షి గ్రుడ్డు; తోలుసంచి.

डिम्बिका డిమ్బికా, స్త్రీ. కాముకురాలగుస్త్రీ; నీటిబుగ్గ.

डिम्भ డిమ్భ, పు. పిల్ల; గ్రుడ్డు; పిల్లవాఁడు; మూర్ఖుఁడు.

डिम्भक డిమ్భక, పు. పసిబిడ్డ; జంతువులపిల్ల. [రుఁగు.

डिम्भीर డిమ్భీర, పు. సముద్రపును

डी

डीन డీన, న. మీఁదికెగురుట.

डु

डुण्डुक డుణ్డుక, పు. దుండిగపుచెట్టు. వి. అల్పుఁడు; క్రూరుఁడు.

डुण्डुभ డుణ్డుభ, పు. ఇరుదలపాము.

डुलि డులి, స్త్రీ. ఆఁడుతాఁబేలు, కమఠి.

डो

डोर డోర, న. చేతఁగట్టుకొనెడు వ్రతసూత్రము, తోరము.

डोल డోల, పు. అభినయహస్తవిశేషము.

डोलन డోలన, న. ఊఁచుట; ఊఁపు.

डोला డోలా, స్త్రీ. డోలి; ఉయ్యెల; తొట్ల.

डोलायमान డోలాయమాన, వి. ఊఁగులాడెడునది.

ढ

ढ ఢ, వ్యంజనవర్ణములలోని పదునాల్గవ యక్షరము. [హాము.

ढक्का ఢక్కా, స్త్రీ. డంకా, యశఃపట

ढमामिका ఢమామికా, స్త్రీ. ఢమాయి.

ढा

ढामरा ఢామరా, స్త్రీ. పెద్దబాతు.

ढाल ఢాల, న. డాలువాఋ, ఫలకము.

ढालिन् ఢాలిన్, పు. డాలువాఋ ధరించిన యోధుఁడు.

ढु

ढुण्ढि ఢుణ్ఢి, పు. గణేశుఁడు.

ढुलि ఢులి, స్త్రీ. ఆఁడుతాఁబేలు.

ढुली ఢులీ, స్త్రీ. ఆఁడుతాఁబేలు, కమఠి.

ढो

ढोल ఢోల, పు. డోలు.

ढौ

ढौकन ఢౌకన, న. ఉపహారము; బహుమతి, కానుక.

ढौल ఢౌల, పు. డోలు.

त

त త, వ్యంజనవర్ణములలోని పదునాఅవ యక్షరము.

तक्कोल తక్కోల, న. తక్కోలపు చెట్టు.

तक्र తక్ర, న. మజ్జిగ, చల్ల.

तक्राट తక్రాట, పు. పెరుగుచిలికెడు కవ్వము.

तक्ष् తక్ష్, స. క్రి. ౧, ౫. ప. చెక్కుట; నఱకుట.

तक्षक తక్షక, పు. వడ్లవాఁడు; విశ్వకర్మ; ఒకసర్పరాజు.

तक्षण తక్షణ, న. మానుచెక్కుట.

तक्षणी తక్షణీ, స్త్రీ. మానుచెక్కెడు సాధనము; బాడిస.

तक्षन् తక్షన్, పు. వడ్లవాఁడు.

तगर తగర, పు. పొట్టేలు; నందివర్ధనము.

तङ्क తఙ్క, పు. భయము; వియోగాదుల వలనిదుఃఖము; కాసెయులి.

तट తట, పు. న. ఏటియొడ్డు; ప్రదేశము. పు. కొండచఱియ. న. వరిమడి.

तटस्थ తటస్థ, వి. సమీపమునందున్నది; ఒనఁగూడినది. పు. న్యాయస్థుఁడు; తగులనివాఁడు.

तटाक తటాక, పు. న. చెఱువు.

तडाग తటాగ, పు. న. చెఱువు.

तडित् తటిత్, స్త్రీ. మెఱపు, విద్యుత్తు.

तडित्वत् తటిత్వత్, పు. మేఘము, మబ్బు.

तटिनी తటినీ, స్త్రీ. నది, ఏఱు.

तटी తటీ, స్త్రీ. ఏటియొడ్డు; ప్రదేశము.

तडाग తడాగ, పు. చెఱువు.

तडित् తడిత్, స్త్రీ. మెఱపు, విద్యుత్తు.

तडिद्गर्भ తడిద్గర్భ, పు. మేఘము.

तण्ड తణ్డ, న. గుంపు.

तण्डस తణ్డస, పు. కమ్మరకొలిమి.

तण्डु తణ్డు, పు. నందికేశ్వరుఁడు.

तण्डुरीण తణ్డురీణ, పు. మూఢుఁడు; కడుగునీరు; పురుగు; బొబ్బరలు.

तण्डुल తణ్డుల, పు. బియ్యము; వాయువిడంగములు.

तण्डुलीय తణ్డులీయ, పు. ధాన్యము; చిట్టికూర.

तण्डू తణ్డూ, స్త్రీ. తెడ్డుకొయ్య.

तत తత, న. వీణలోనగువాద్యము. పు. గాలి. వి. విరివియైనది; వ్యాపించినది.

ततस् తతస్, అ. పిమ్మట; అచ్చోటినుండి; అప్పటినుండి; అటుపిమ్మట.

तति తతి, స్త్రీ. సమూహము, గుంపు.

तत्काल తత్కాల, పు. వర్తమానకాలము.

तत्पर తత్పర, వి. ఒకపదార్థమునందుఁ దగిలినమనస్సుగలవాఁడు.

तत्र తత్ర, అ. అక్కడ; అప్పుడు.

तत्रत्य తత్రత్య, వి. అక్కడకలిగినది.

तत्रभवत् తత్రభవత్, వి. పూజ్యుఁడు.

तत्व తత్వ, న. పరమాత్మస్వరూపము; సత్యము; స్వభావము; నృత్యాదివిలంబితమానము; మనస్సు.

तत्वज्ञ తత్వజ్ఞ, వి. తత్వము తెలిసినవాఁడు.

तत्वतस् తత్వతస్, అ. యథార్థముగా; కచ్చితముగా.

तथा తథా, అ. అట్లు; అలాగు;నిజము.

तथागत తథాగత, పు. బుద్ధదేవుఁడు. వి. అస్థితియందుండువాఁడు; అట్టివాఁడు.

तथाविध తథావిధ, వి. అటువంటివాఁడు.

तथ्य తథ్య, న. సత్యము. వి. సత్యమైనది.

तद् తద్, న. (సం. పు. సా. స్త్రీ. తత్, న.) అతఁడు, ఆమె, అది.

तदनन्तरं తదనన్తరం, అ. ఆవెంటనే; పిమ్మట.

तदा తదా, అ. అప్పుడు; అట్లులైనచో.

तदात्व తదాత్వ, న. ఆకాలము; వర్తమానకాలము.

तदानीं తదానీం, అ. అప్పుడు.

तदीय తదీయ, వి. తత్సంబంధమైనది.

तदेक తదేక, వి. స్థిరము; ఒకటే విధము.

तद्गुण తద్గుణ, పు. ఆగుణము; ఒకయలంకారము.

तद्दिन తద్దిన, న. ఆదినము.

तन् తన్, స. క్రి. ర. ఉ. వ్యాపించుట; చేయుట.

तनय తనయ, పు. పుత్త్రుఁడు, కొడుకు.

तनया తనయా, స్త్రీ. పుత్త్రిక, కూఁతురు.

तनिमन् తనిమన్, పు. కార్శ్యము; విస్తారము; శరీరత.

तनीयस् తనీయస్, వి. అల్పము; సూక్ష్మము.

तनु తను, స్త్రీ. దేహము; ఆకారము; తోలు. వి. చిన్న; బక్క; సన్నము.

तनुज తనుజ, పు. కొడుకు.

पक्षचर పక్షచర, పు. చంద్రుఁడు; కదుపును బాసితిరిగెడి యేనుఁగు.

पक्षति పక్షతి, స్త్రీ. పాడ్యమి; ఱెక్కమొదలు. [కొఱుగుట.

पक्षपात పక్షపాత, పు. ఒకప్రక్క

पक्षपातिन् పక్షపాతిన్, పు. పక్షపాతము కలవాఁడు.

पक्षभाग పక్షభాగ, పు. ఏనుఁగుయొక్క పార్శ్వభాగము. [వాస్య.

पक्षान्त పక్షాన్త, పు. పూర్ణిమ; అమా

पक्षिणी పక్షిణీ, స్త్రీ. రెండుపగళ్లతోఁ గూడినరాత్రి; రాత్రి; పున్నమ; ఆఁడుపక్షి.

पक्षिन् పక్షిన్, పు. పక్షి, పులుఁగు.

पक्ष्मन् పక్ష్మన్, న. ఱెప్పవెండ్రుక; పక్షి; త్రుప్పుడు; కింజల్కము.

पक्ष्मल పక్ష్మల. వి. పక్ష్మములుగలది.

पङ्क పఙ్క, పు. న. పాపము; బురద.

पङ्कज పఙ్కజ, న. తామర.

पङ्करुह పఙ్కరుహ, న. తామర.

पङ्किल పఙ్కిల, వి. బురదగలది.

पङ्केरुह పఙ్కేరుహ, న. తామర.

पङ्क्ति పఙ్క్తి, స్త్రీ. వరుస; గుంపు; పది; కీర్తి; పక్వము; భోజనమునకై కూర్చుండియుండు నేకకులస్థులగు మనుష్యులవరుస; గీత; సేన.

पङ्क्तिलि పఙ్క్తిలి, స్త్రీ. కొండవంగచెట్టు.

पङ्गु పఙ్గు, పు. శని. వి. ఈఁచఁబోయిన కాలుగలవాఁడు.

पच् పచ్, స. క్రి. ౧. ఉ. వండుట.

पचत् పచత్, పు. వంటవాఁడు.

पचन పచన, న. వండుట. [గుమ్మడి.

पचनाली పచనాలీ, స్త్రీ. బూడిద

पचम्पचा పచమ్పచా, స్త్రీ. మ్రానిపసుపు.

पचा పచా, స్త్రీ. పాకము, వంట.

पचेलिम పచేలిమ, వి. తనంతట పక్వమైనది.

पञ्च् పఞ్చ్, స. క్రి. ౧. ఆ. విశదపఱచుట. ౧౦. ఉ. విస్తరించుట.

पञ्चक పఞ్చక, న. యుద్ధభూమి; ఐదు.

पञ्चगव्य పఞ్చగవ్య, న. ఆవుయొక్క పాలు - పెరుగు - నెయ్యి - పేడ - మూత్రము.

पञ्चगूढ పఞ్చగూఢ, పు. తాఁబేలు.

पञ्चजन పఞ్చజన, పు. మనుష్యుఁడు; రాక్షసుఁడు. [భావము.

पञ्चता పఞ్చతా, స్త్రీ. చావు; పంచ

पञ्चत्व పఞ్చత్వ. న. మరణము.

पञ्चदशी పఞ్చదశీ, స్త్రీ. అమావాస్య; పున్నమ; ఒకానొక గ్రంథము.

पञ्चन् పఞ్చన్, వి. ఐదు.

पञ्चनख పఞ్చనఖ, పు. పులి.

पञ्चनखी పఞ్చనఖీ, స్త్రీ. ఉడుము.

पञ्चभक्ष्य పఞ్చభక్ష్య, న. భక్ష్యము భోజ్యము లేహ్యము చోష్యము పానీయము.

पञ्चभूत పఞ్చభూత, న. భూమి జలము నిప్పు గాలి ఆకాశము.

पञ्चम పఞ్చమ, పు. మాలవాఁడు; కోయిల; ఒకస్వరము; రాగవిశేషము. వి. ఐదవది; ఇంపైనది; నేర్పరి.

पञ्चमी పఞ్చమీ, స్త్రీ. పక్షమునందు ఐదవతిథి; ద్రౌపది.

पञ्चलक्षण పఞ్చలక్షణ; న. పురాణము.(పంచలక్షణములు.—సర్గము, ప్రతిసర్గము, వంశము, మన్వంతరము, వంశానుచరితము.)

पञ्चवक्त्र పఞ్చవక్త్ర, పు. శివుఁడు; పులి; సింహము.

पञ्चवर्ण పఞ్చవర్ణ, పు. తెలుపు ఎఱుపు నలుపు ఆకుపసుపు పసుపు.

पञ्चशर పఞ్చశర, పు. మన్మథుఁడు. (పంచబాణములు —అరవిందము, అశోకము, చూతము, నవమల్లిక, నీలోత్పలము.)

पञ्चशाख పఞ్చశాఖ, పు. చెయ్యి.

पञ्चसार పఞ్చసార, పు. పంచదార.

पञ्चाङ्ग పఞ్చాఙ్గ, పు. తాఁబేలు; అశ్వవిశేషము; ప్రణామవిశేషము. న. తిధివారనక్షత్రయోగకరణము లను దెలిపెడి గ్రంథము.

पञ्चाङ्गुल పఞ్చాఙ్గుల, పు. ఆముదపుఁ జెట్టు.

पञ्चामृत పఞ్చామృత, న. ఉదకము పాలు పెరుగు నెయ్యి తేనె.

पञ्चालिका పఞ్చాలికా, స్త్రీ. వస్త్రదంత కాష్ఠాదులచేతఁ జేయఁబడినబొమ్మ.

पञ्चाशत् పఞ్చాశత్, వి. ఏఁబది.

पञ्चास्य పఞ్చాస్య, పు. సింహము; శివుఁడు. [గ్రంథవిశేషము.

पञ्जिका పఞ్జికా, స్త్రీ. వ్యాఖ్యాన

पञ्चेषु పఞ్చేషు, పు. మన్మథుఁడు.

पञ्जर పఞ్జర, న. పంజరము; గవుసెన. పు. శరీరము; శరీరముయొక్క యెముకలగూఁడు.

पट् పట్, స. క్రి. ౧. ప. పోవుట. ౧౦. ఉ. పలుకుట; చేట్టుట; ఆచ్ఛాదించుట.

पट పట, పు. న. వస్త్రము; చిత్తరువు వ్రాయువస్త్రాదికము. పు. మోరటి చెట్టు.

पटकार పటకార, పు. సాలెవాఁడు.

पटच्चर పటచ్చర, న. ప్రాఁతగుడ్డ; చినిఁగినచీర.

पटमण्डप పటమణ్డప, పు. డేరా.

पटल పటల, న. ఇంటికప్పు; సమూహము; పరివారము; నేత్రరోగవిశేషము; నొసటిబొట్టు; గ్రంథభాగము. పు. రత్నదోషము.

पटलप्रान्त పటలప్రాన్త, న. చూరు కొణిగె.

पटली పటలీ, స్త్రీ. సమూహము.

पटवासक పటవాసక, పు. వస్త్రములకు వాసనగట్టుపుప్పొడి; గంధపొడి, పటవాసక.

पटशाल పటశాల, పు. ప్రత్తి.

पटह పటహ, పు. తప్పెట.

पटाटोप పటాటోప, పు. వస్త్రాడంబరము.

पटिमन् పటిమన్, పు. నేర్పు; ఓపిక; బిగువు.

पटिष्ठ పటిష్ఠ, వి. మిక్కిలి పటువైనది.

पटी పటీ, స్త్రీ. వస్త్రము.

पटीर పటీర, న. చందనము. పు. చందనవృక్షము.

पटु పటు, న. ఇందుప్పు. పు. చేఁలిపొట్ల. వి. చోరవకాఁడు; తెవులులేనివాఁడు; నేర్పరి.

पटुत्व పటుత్వ, న. నేర్పు; బలము.

पटुपर्णी పటుపర్ణీ, స్త్రీ, రెడ్డివారినానఁబ్రాలు.

पटूत्तम పటూత్తమ, న. ఉప్పు.

पटोल పటోల, పు. చేఁతిపొట్ల; పొట్ల.

पटोलिका పటోలికా, స్త్రీ. పొట్ల.

पट्ट పట్ట, పు. రాజ్యాభిషేకకాలమున నొసటఁ గట్టెడుపట్టె; చెట్టుపట్ట; సన్నెకల్లు; పీఁట; చదుకము; భూములపట్టా; పలక; కిరీటము; వస్త్రము; తలగుడ్డ; సింహాసనము.

पट्टक పట్టక, పు. తమ్మపడిగము.

पट्टण పట్టణ. న. నగరము. [పానము.

पट्टभङ्ग పట్టభఙ్గ, పు. మెట్టు, సో

पट्टभद्र పట్టభద్ర, పు. ముఖ్యుఁడు.

पट्टाभिषेक పట్టాభిషేక, పు. పట్టము గట్టునపుడు చేయు ఉత్సవము.

पट्टिका పట్టికా, స్త్రీ. ఎఱ్ఱలొద్దుగు; పలక; మంచెము మొదలగువాని చేట్టము; కమ్మరవానిదాఁగలి.

पट्टिकामञ्च పట్టికామఞ్చ, పు. పట్టె మంచెము.

पट्टिन् పట్టిన్, పు. ఎఱ్ఱలొద్దుగు.

पट्टिस పట్టిస, పు. ఆయుధవిశేషము.

पट्टी పట్టీ, స్త్రీ. పలక; రాజ్యాభిషేక కాలమునందు నొసటఁ గట్టెడు పట్టము.

पठ् పఠ్, స. క్రి. ౧. ప. చేదువుట; స్పష్టముగఁ బలుకుట.

पठन పఠన, న. పఠించుట, చేదువుట.

पठित పఠిత, వి. పఠింపఁబడినది.

पठितव्य పఠితవ్య, వి. పఠింపఁ దగినది.

पठितृ పఠితృ, పు. పఠించువాఁడు.

पण् పణ్, స. క్రి. ౧. ఆ. వ్యవహరించుట. ౧౦. ప. స్తుతించుట.

पण పణ, పు. పందెము; వెల; కూలి; ధనము; జూదము; వ్యవహారము; గవ్వయెత్తు; కర్షమెత్తు రాగిటంకము; అమ్మఁదగిన కూరలోనగువాని పిడికిలి; ఒడంబడిక; బహుమానము. ౮౦ గవ్వలనాణెము; భాగ్యము; ఆస్తి; అమ్మఁదలచినసరకు; పని; అంగడి; వ్యయము.

पणव పణవ, పు. తప్పెట; ఉడుక.

पणस పణస, పు. పనసచెట్టు.

पणायित పణాయిత, వి. పొగడఁబడినది; పందెముగాఁ జేయఁబడినది.

पणित పణిత, వి. అంగీకరింపఁబడినది; అమ్మఁబడినది.

पणितव्य పణితవ్య, వి. పొగడఁదగినది; అమ్మఁదగినది.

पण्ड् పణ్డ్ (పడి) స. క్రి. ౧ ఆ. వెళ్లుట. ౧౦. ఉ. నశించుట; చేరుట.

पण्डा పణ్డా, స్త్రీ. బుద్ధి.

पण्डित పణ్డిత, పు. చేదువరి; విద్వాంసుఁడు. వి. పండినది.

पण्य పణ్య. వి. అమ్మఁదగినది; అంగడి.

पण्यवीथिका పణ్యవీథికా, స్త్రీ. అంగడి వీథి.

पण्यवीथी పణ్యవీథీ, స్త్రీ. అంగడివీథి.

पण्या పణ్యా, స్త్రీ. ఎక్కుడుదీఁగె.

पण्याङ्गना పణ్యాఙ్గనా, స్త్రీ. వేశ్య, బోగముది.

पण्याजीव పణ్యాజీవ, పు. వర్తకుఁడు.

पत् పత్, అ. క్రి. ౧. ప. పడుట; పోవుట. ౪. ఆ. పరిపాలించుట.

पतग పతగ, పు. పక్షి, పులుఁగు.

पतङ्ग పతఙ్గ, పు. సూర్యుఁడు; పక్షి; మిడుత; బాణము; పిల్లి. న. పాదరసము.

पतङ्गिका పతఙ్గికా, స్త్రీ. తేనెటీఁగ, పుత్తిక.

पतत् పతత్, పు. పక్షి. వి. పడునట్టిది.

पतत्र పతత్ర, న. ఱెక్క.

पतत्रि పతత్రి, పు. పక్షి.

पतत्रिन् పతత్రిన్, పు. పక్షి.

पतद्ग्रह పతద్గ్రహ, పు. తమ్మపడిగము.

पतन పతన, న. పడుట.

पतयालु పతయాలు, వి. పడెడుస్వభావము కలవాఁడు.

पताक పతాక, పు. అభినయహస్తవిశేషము.

पताका పతాకా, స్త్రీ. టెక్కెము; టెక్కెపుఁగంబము; సౌభాగ్యము.

पताकिन् పతాకిన్, వి. టెక్కెము కలవాఁడు.

पताकिनी పతాకినీ, స్త్రీ. సేన.

पति పతి, పు. మగఁడు; రాజు. వి. యజమానుఁడు.

पतिंवरा పతింవరా, స్త్రీ. తనంతట మగని వరించునట్టి యాఁడుది.

पतित పతిత, వి. పడినవాఁడు; పదవి చెడినవాఁడు; పాపాత్ముఁడు; పాపము.

पतिवत्नी పతివత్నీ, స్త్రీ. మగనాలు.

पतिव्रता పతివ్రతా, స్త్రీ. పతిభక్తి గల యిల్లాలు.

पत्तन పత్తన, న. పట్టణము.

पत्ति పత్తి, పు. కాలిబంటు. స్త్రీ. గమనము; సేనావిశేషము.

पत्नी పత్నీ, స్త్రీ. అగ్నిసాక్షిగఁ బెండ్లాడిన పెండ్లాము.

पत्र పత్ర, న. ఆకు; వ్యవహారము యొక్క చెల్లుబడికై యొకరొకరు వ్రాసికొనెడు కాగితము; ఱెక్క; బాణము; చురకత్తి; పుస్తకములోని యొకకాగితము; ఱేకు; ఉత్తరము; వాహనము.

पत्रपरशु పత్రపరశు, పు. ఆకుతాయి.

पत्रपाश्या పత్రపాశ్యా, స్త్రీ. పాపట బొట్టు.

पत्रभङ्ग పత్రభఙ్గ, పు. స్త్రీలచెక్కిలి లోనగువానియందు వ్రాయఁబడు మకరికాపత్రము.

पत्ररथ పత్రరథ, పు. పక్షి, పులుఁగు.

पत्रलेखा పత్రలేఖా, స్త్రీ. పత్రభంగము.

पत्रस्नुह పత్రస్నుహ. పు. ఆకుజెముడు.

पत्रस्नुही పత్రస్నుహీ, స్త్రీ. ఆకు జెముడు చెట్టు.

पत्राङ्ग పత్రాఙ్గ, న. రక్తచందనము; భూర్జవృక్షము. [గము.

पत्राङ्गुली పత్రాఙ్గులీ, స్త్రీ. పత్రభం

पत्रिका పత్రికా, స్త్రీ. కాగితము; పత్రము; జాబు; వృత్తాంతపత్రిక లోనగునది.

पत्रिन् పత్రిన్, పు. పక్షి; బాణము, కొండ; డేగ; మ్రాను; రథికుఁడు.

पत्रोर्ण పత్రోర్ణ, న. పట్టుచీర. పు. దుండిగపుచెట్టు.

पथ् పథ్, స. క్రి. ౧. ప. పోవుట. ౧౦. ఆ. త్రోసివేయుట.

पथ పథ, పు. మార్గము, దారి.

पथक పథక, న. ఎక్కువములు మొదలగు మానములు; పద్ధతి; మార్గము.

पथिक పథిక, పు. దారినడచువాఁడు, బాటసారి.

पथिन् పథిన్, పు. మార్గము, దారి.

पथ्य పథ్య, వి. హితము.

पथ्या పథ్యా, స్త్రీ. కరక్కాయ.

पद् పద్, స. క్రి. ४. ౧౦. ఆ. పొందుట; పోవుట.

पद् పద్, పు. పాదము; అడుగు.

पद పద, పు. కిరణము. న. పాదము; పద్యపాదము; పాదచిహ్నము; చిహ్నము; శబ్దము; స్థానము; కపటము; ఉద్యోగము; స్థితి; అంశము. వేదపదచ్ఛేదము; భాగము; సంరక్షణము.

पदक పదక, పు. పతకము.

पदग పదగ, పు. కాలిబంటు.

पदच्छेद పదచ్ఛేద, పు. పదములను విభజించుట; కాలు తెగఁగొట్టుట.

पदवी పదవీ, స్త్రీ. మార్గము.

पदाजि పదాజి, పు. కాలిబంటు.

पदाति పదాతి, పు. కాలిబంటు.

पदापदी పదాపదీ, స్త్రీ. ఒకరినొకరు తన్నుకొని పోట్లాడుట.

पदारोहिन् పదారోహిన్, పు. మఱ్ఱిచెట్టు. [యొక్క యర్థము.

पदार्थ పదార్థ, పు. వస్తువు; పదముల

पदिक పదిక, పు. కాలిబంటు.

पद्ग పద్గ, పు. కాలిబంటు. [అడుసు.

पद्धति పద్ధతి, స్త్రీ. త్రోవ; వరుస;

पद्म పద్మ, పు. న. తామర; ఒకనిధి; వ్యూహవిశేషము; సంఖ్యావిశేషము;(౧౦౦౦౦౦౦౦౦౦౦)ఏనుఁగుమొగమునందలిబొట్లసమూహము. పు. పాము.

पद्मक పద్మక, న. ఏనుఁగుమొగమునందలి బొట్లసమూహము. [ము.

पद्मकाष्ठ పద్మకాష్ఠ, న. ఓషధీవిశేష

पद्मकोश పద్మకోశ, పు. అభినయహస్తవిశేషము. [దామర.

पद्मचारिणी పద్మచారిణీ, స్త్రీ. మెట్ట

पद्मनाभ పద్మనాభ, పు. హరి.

पद्मपत्र పద్మపత్ర, న. మెట్టదామరదుంప. [డు.

पद्मबान्धव పద్మబాన్ధవ, పు. సూర్యుఁ

पद्मराग పద్మరాగ, పు. మాణిక్యవిశేషము.

पद्मा పద్మా, స్త్రీ. లక్ష్మి; బారంగి; మెట్టదామర.

पद्माकर పద్మాకర, పు. కొలను;చెఱువు.

पद्माक्ष పద్మాక్ష, పు. మహావిష్ణువు.

पद्माट పద్మాట, పు. తగిరిసచెట్టు.

पद्मालया పద్మాలయా, స్త్రీ. మహాలక్ష్మి.

पद्मिन् పద్మిన్, పు. ఏనుఁగు.

पद्मिनी పద్మినీ, స్త్రీ. తామరతీఁగ; తామరకొలను; తామరతంపర; స్త్రీజాతివిశేషము; ఆఁడేనుఁగు; లక్ష్మి.

पद्य పద్య, న. ఛందోబద్ధమైన కావ్యము; శ్లోకము. పు. శూద్రుఁడు.

पद्या పద్యా, స్త్రీ. త్రోవ.

पनस పనస, పు. పనసచెట్టు.

पनायित పనాయిత, వి. పణాయితము.

पन्थ् పన్థ్, స. క్రి. ౧౦. ఉ. వెళ్లుట.

पनित పనిత, వి. పొగడఁబడినది.

पन्न పన్న, వి. జాఱినది; ముసలిది.

पन्नग పన్నగ, పు. పాము; పద్మకాష్ఠపుచెట్టు. [తుఁడు.

पन्नगाशन పన్నగాశన, పు. గరుత్మం

पपी పపీ, పు.సూర్యుఁడు; చంద్రుఁడు.

पम्पस् పమ్పస్, అ. క్రి. ౧౦. ప- బాధ నొందుట; ప్రవహించుట.

पयू పయ్, స. క్రి. ౧. ఆ. పోవుట.

पयस् పయస్, న. పాలు; నీరు.

पयस्य పయస్య, న. నేయి; పెరుగు. వి. పాలకు హితమైనది; పాల యందుఁబుట్టినది.

पयस्या పయస్యా, స్త్రీ. పాలచెట్టు రెడ్డివారినానఁబ్రాలు.

पयस्विनी పయస్వినీ, స్త్రీ. ఆవు; ఏఱు; పాలగోలిమిడి చెట్టు.

पयोज పయోజ, న. తామర.

पयोद పయోద, పు. మేఘము.

पयोधर పయోధర, పు. మబ్బు; పాలిండ్లు; టెంకాయి; కోశకారమను చెఱకు.

पयोधि పయోధి, పు. సముద్రము.

पयोमुच् పయోముచ్, పు. మబ్బు.

पयोराशि పయోరాశి. పు. సముద్రము.

पर పర, పు. శత్రువు. న. కేవలము; మోక్షము. వి. అన్యము; మీఁదిది; శ్రేష్ఠము; వశము.

परं పరం, అ. మీఁదిది. మిక్కిలి.

परकीय పరకీయ, వి. ఇతరునిది.

परकीया పరకీయా, స్త్రీ. త్రివిధనాయికలలో నొకతె.

परजात పరజాత, వి. బానిసవాఁడు.

परञ्ज పరఞ్జ, న. గానుఁగ; చేరకత్తియలుఁగు; నురుఁగు.

परतन्त्र పరతన్త్ర, వి. పరాధీనుఁడు.

परता పరతా, స్త్రీ. ఆసక్తి.

परपिण्डाद పరపిణ్డాద, వి. ఒకరింటి యన్నము తినువాఁడు.

परपुष्ट పరపుష్ట, పు. కోయిల. [ము.

परभाग పరభాగ, పు. గుణోత్కర్ష

परभृत् పరభృత్, పు. కాకి.

परभृत పరభృత, పు. కోయిల, పికము.

परम పరమ, వి. ఉత్కృష్టము; ప్రధానము; ఆద్యము. పు. పరమాత్మ.

परमपद పరమపద, న. వైకుంఠము.

परमहंस పరమహంస, పు. ఉత్తమపదము నొందినసన్యాసి.

परमाणु పరమాణు, పు. సూక్ష్మముల కంటె సూక్ష్మమైన అణువు. [ము.

परमात्मन् పరమాత్మన్, పు. పరబ్రహ్మ

परमान्न పరమాన్న, న. పాలు బెల్లము వేసి అనువుగా వండినయన్నము, పాయసము.

परमार्थ పరమార్థ, పు. ఆనందము; స్వర్గము; ధర్మచింత.

परमेष्ठिन् పరమేష్ఠిన్, పు. బ్రహ్మ.

परमेश्वर పరమేశ్వర, పు. శివుఁడు; విష్ణువు. [తాసము; హింస.

परम्परा పరమ్పరా, స్త్రీ. వరుస; సంతానము; హింస.

परम्पराक పరమ్పరాక, న. యజ్ఞము నందలి పశువధ. [తేరు మోకు.

परम्परावाहन పరమ్పరావాహన, న. తేరు మోకు.

परवश పరవశ, వి. పరాధీనము.

परलोक పరలోక, పు. పైలోకము; స్వర్గము.

परवत् పరవత్, వి. పరాధీనము.

परशु పరశు, పు. గండగొడ్డలి.

परश्वथ పరశ్వథ; పు. గండగొడ్డలి.

परश्वस् పరశ్వస్, అ. ఎల్లుండి.

परश्शत పరశ్శత, వి. నూటికంటె నధికసంఖ్యగలది.

परस्तात् పరస్తాత్, అ. పైన: పిమ్మట.

परस्पर పరస్పర, వి. అన్యోన్యము, ఒకరికొకరు. [యొక్క భేదము.

परस्मैपद పరస్మైపద, న. క్రియాపదము యొక్క భేదము.

परस्व పరస్వ, న. ఇతరులసొమ్ము.

परहित పరహిత, వి. పరోపకారి.

पराक పరాక, పు. ఒక వ్రతము; కుత్సితుఁడు.

पराक्रम పరాక్రమ, పు. వీర్యము; సామర్థ్యము; ప్రారంభము.

पराक्रान्ति పరాక్రాన్తి, స్త్రీ. పరాక్రమము.

पराग పరాగ, పు. పుప్పొడి; దుమ్ము; నలుఁగుపిండి; రాహుగ్రస్త గ్రహణము; చందనము; విఖ్యాతి; పర్వతవిశేషము.

पराङ्मुख పరాఙ్ముఖ, వి. పెడమొగము పెట్టినవాఁడు.

पराच् పరాచ్, వి. మూర్ఖుఁడు.

पराचित పరాచిత, వి. బానిసవాఁడు.

पराचीन పరాచీన, వి. పెడమొగము పెట్టినవాఁడు, పరాఙ్ముఖుఁడు.

पराजय పరాజయ, పు. అపజయము, ఓటు.

पराजित పరాజిత, వి. ఓడినవాఁడు.

परात्पर పరాత్పర, వి. శ్రేష్ఠులకంద ఱికి శ్రేష్ఠుఁడు. [డినవాఁడు.

पराधीन పరాధీన, వి. ఒకరికి లోఁబడినవాఁడు.

परान्न పరాన్న, వి. ఒకరింటికూడు తిను వాఁడు.

पराभव పరాభవ, పు. సంవత్సరముల లో నొకటి; అవమానము; నాశము.

पराभूत పరాభూత, వి. అవమానింపఁబడినవాఁడు.

पराभूति పరాభూతి, స్త్రీ. పరాభవము.

परामर्श పరామర్శ, పు. ఆలోచన; చక్కఁగా విచారించుట.

परायण పరాయణ, న. ఆశ్రయము. వి. అభీష్టము; తత్పరత్వము; ఒకట ఆసక్తిగలవాఁడు.

परारि పరారి, అ. కడచినవత్సరమునకు ముందటి వత్సరము.

परार्थवादिन् పరార్థవాదిన్, పు. వకీలు.

परार्ध्य పరార్ధ్య, వి. ముఖ్యము; శ్రేష్ఠము.

परार्ध పరార్ధ, న. ఒకసంఖ్య (౧00000000000000000)

परावृत्त పరావృత్త, వి. పొర్లాడినది.

परासन పరాసన, న. చంపుట.

परासु పరాసు, వి. చచ్చినవాఁడు.

परास्कन्दिन् పరాస్కన్దిన్, పు. దొంగ.

परास्त పరాస్త, వి. అపజయమొందినది; నిరాకరింపఁబడినది.

परि పరి, అ. సమస్తము.

परिकर పరికర, పు. ఒకయర్థాలంకారము; ఉపకరణము; సమూహము; పరివారము; నడికట్టు; మంచేము; వివేకము; ప్రారంభము.

परिकर्मन् పరికర్మన్, న. దేహమందు ముఱికిని బోఁగొట్టుట.

परिकूट పరికూట, న. గవనివాకిట నుండు మట్టిదిబ్బ.

परिक्रम పరిక్రమ, పు. విహారము.

परिक्रिया పరిక్రియా, స్త్రీ. చుట్టుకొనివచ్చుట.

परिक्लेश పరిక్లేశ, పు. కడగండ్లు.

परिक्षिप्त పరిక్షిప్త, వి. నలుప్రక్కలఁ జుట్టఁబడినది.

परिखा పరిఖా, స్త్రీ. అగడ్త.

परिगणन పరిగణన, న. ఎన్నిక.

परिगणित పరిగణిత, వి. ఎన్నఁబడినది.

परिगत పరిగత, వి. కడచిపోయినది; చుట్టఁబడినది; తెలియఁబడినది; పొందఁబడినది; మఱవఁబడినది.

परिगृहीत పరిగృహీత, వి. ప్రతిగ్రహింపఁబడినది.

परिग्रह పరిగ్రహ, పు. ప్రియముతో పుచ్చుకొనుట; భార్య; పరివారము; మూలధనము; శాపము; ఉపకరణము.

परिघ పరిఘ, పు. ఒక గ్రహయోగము; ఇనుపకట్లగుదియ; కుండ; లాటీకట్టు; బాణము; గడియమ్రాను; కోటగవను; దెబ్బ. [దియ.

परिघात పరిఘాత, పు. ఇనుపకట్లగు

परिघातन పరిఘాతన, న. చంపుట; ఇనుపకట్లగుదియ.

परिघोष పరిఘోష, పు. ఉఱుము; సైగచేఁ దెలిపెడుమాట; మ్రోఁత.

परिचय పరిచయ, పు. ఎఱుక; స్నేహము. [నుండువాఁడు.

परिचर పరిచర, పు. భటుఁడు; కూడ

परिचर्या పరిచర్యా, స్త్రీ. సేవ.

परिचाय्य పరిచాయ్య, పు. గార్హాగ్ని యందుపయోగింపఁబడిన చేప.

परिचार పరిచార. పు. పరిచర్య.

परिचारक పరిచారక, పు. ఊడిగపువాఁడు. [పుడి.

परिचारिका పరిచారికా, స్త్రీ. ఊడిగ

परिचार्य పరిచార్య, వి. పరిచర్య చేయఁదగినవాఁడు.

परिचित పరిచిత, వి. పరిచయముగలది.

परिचिति పరిచితి, స్త్రీ. పరిచయము.

परिच्युत పరిచ్యుత, వి. చెక్కుగా విడువఁబడినది.

परिच्छद పరిచ్ఛద, పు. ఉపకరణము; కప్పెడు వస్త్రము; పరిజనము.

परिच्छित्ति పరిచ్ఛిత్తి. స్త్రీ. నిశ్చయము.

परिच्छिन्न పరిచ్ఛిన్న, వి. పరిచ్ఛేదము నొందినది. [మేర.

परिच्छेद పరిచ్ఛేద, పు. గ్రంథభాగము;

परिजन పరిజన, పు. బలగము.

परिज्मन् పరిజ్మన్, పు. చంద్రుఁడు.

परिणत పరిణత, వి. పరిపాకమునొందినది; కొమ్ముతో నడ్డముగాఁ బొడిచినది(ఏనుగు)పక్వమైనది.[నమ్రత.

परिणति పరిణతి, స్త్రీ. పరిపాకము;

परिणद्ध పరిణద్ధ, వి. కట్టఁబడినది.

परिणय పరిణయ, పు. వివాహము.

परिणाम పరిణామ, పు. క్షేమము; అడ్డముగా విసరఁబడిన యేనుఁగు కొమ్ము దెబ్బ; మాఱురూపు; ఒక యర్థాలంకారము. [పునొప్పి.

परिणामशूल పరిణామశూల, న. కడు

परिणाय పరిణాయ, పు. సారెలయొక్క సవ్యాపసవ్య ప్రసారణము, జోదము.

परिणाह పరిణాహ, పు. వైశాల్యము.

परिणेतृ పరిణేతృ, పు. మగఁడు.

परितस् పరితస్, అ. సమస్తము, అంతట.

परिताप పరితాప, పు. సంతాపము.

परितुष्टि పరితుష్టి, స్త్రీ. మిక్కిలి సంతోషము. [తోషము.

परितोष పరితోష, పు. మిక్కిలి సం

परित्यक्त పరిత్యక్త, వి. బొత్తిగా విడువఁబడినది. [విడుచుట.

परित्याग పరిత్యాగ, పు. బొత్తిగా

परित्याज्य పరిత్యాజ్య, వి. బొత్తిగా విడువఁదగినది. [లునవెడి తలఁపు.

परित्राण పరిత్రాణ, న. రక్షణము; చా

परिदान పరిదాన, న. వస్తువులమాఱుపు.

परिदेवन పరిదేవన, న. దుఃఖముతోడి మాట; దుఃఖము. [వస్త్రము.

परिधान పరిధాన, న. దోవతి, కట్టు

परिधि పరిధి, పు. సూర్యాది పరివేషము; యూపస్తంభము.

परिधिस्थ పరిధిస్థ, పు. చుట్టుకొనికాచియుండుభటుఁడు. [దినది.

परिपक्व పరిపక్వ, వి. పరిపాకము నొం

परिपण పరిపణ, పు. మూలధనము.

परिपन्थिन् పరిపన్థిన్, పు. శత్రువు; తెరువాటుదొంగ.

परिपाक పరిపాక, పు. పరువము.

परिपाटी పరిపాటీ, స్త్రీ. అనుక్రమము; సామాన్యము. [కాపాడువాఁడు.

परिपालक పరిపాలక, పు. చక్కఁగా

परिपालन పరిపాలన, న. చక్కఁగా కాపాడుట. [కాపాడఁబడినది.

परिपालित పరిపాలిత, వి. చక్కఁగా

परिपूत పరిపూత, వి. చక్కఁగా పవిత్రమైనది.

परिपूर्ण పరిపూర్ణ, వి. చక్కఁగానిండినది. [నిండుట.

परिपूर्ति పరిపూర్తి, స్త్రీ. చక్కఁగా

परिपेलव పరిపేలవ, న. కైవడిముస్తె.

परिपोषक పరిపోషక, పు. చక్కఁగా పోషించేవాఁడు. [పోషించుట.

परिपोषण పరిపోషణ, న. చక్కఁగా

परिप्लव పరిప్లవ, పు. నీటికోఁడి. వి. కదలునది.

परिबर्ह పరిబర్హ, పు. శ్వేతచ్ఛత్రాది రాజార్హవస్తువు; పరివారము.

परिबृढ పరిబృఢ, వి. ప్రభువు.

परिभव పరిభవ, పు. అవమానము.

परिभाव పరిభావ, పు. పరిభవము.

परिभाषा పరిభాషా, స్త్రీ, గ్రంథసంక్షేపనిర్వాహము కొఱకు చేయునట్టి సంకేతవిశేషము.

परिभाषण పరిభాషణ, న. నిందాసహితమైన యుపాలంభము; ఆలాపము; నియమము. [నది.

परिभूत పరిభూత, వి. అవమానింపఁబడి

परिभ्रम పరిభ్రమ. పు. అంతట తిరుగుట. [గుండ్రమైనది.

परिमण्डल పరిమణ్డల, వి. అంతట

परिमर्दित పరిమర్దిత, వి. చేక్కఁగా మర్దింపఁబడినది. [పుట; రాయిడి.

परिमल పరిమల, పు. సువాసన; మెదు

परिमाण పరిమాణ, న. కొలఁత. [చేట.

परिमार्जन పరిమార్జన, న. అంతటతుడు

परिमित పరిమిత, వి. మితముగలది.

परिमिति పరిమితి, స్త్రీ. పరిమాణము.

परिमोचित పరిమోచిత, వి. విడువఁబడినది.

परिरम्भ పరిరమ్భ, పు. ఆలింగనము.

परिरम्भण పరిరమ్భణ, న. ఆలింగనము.

परिवर्जन పరివర్జన, న. బొత్తిగా విడుచుట; చేంపుట. [బడినది.

परिवर्जित పరివర్జిత, వి. బొత్తిగా విడువఁ

परिवर्तन పరివర్తన, న. వస్తువులమాఱుపు, చుట్టివచ్చుట; వెనుకకు తిరుగుట; మార్పు.

परिवसथ పరివసథ, పు. గ్రామము.

परिवाद పరివాద, పు. నింద; వీణవాయించెడి కోడుపు. [తులు గలవీణ.

परिवादिनी పరవాదినీ, స్త్రీ. ఏడుతం

परिवाप పరివాప, పు. వెదపెట్టుట; కొలఁది; పాదు; తనివి.

परिवापन పరివాపన, న. గొఱుగుట.

परिवापित పరివాపిత, వి. గొఱుగఁబడినది. [కత్తియొఱ.

परिवार పరివార, పు. పరిజనము; సేన;

परिवाह పరివాహ, పు. కలుఁజు; రాజార్హవస్తువు. [వ్యవస్థతప్పినది.

परिविघ्न పరివిఘ్న. వి. ఉద్విగ్నము,

परिवित्ति పరివిత్తి, పు. తమ్మునికి పెండ్లియై తనకు లేకుండెడియన్న.

परिवृढ పరివృఢ, వి. ప్రభువు.

परिवृत పరివృత, వి. చుట్టఁబడినది; పొందఁబడినది; తెలియఁబడినది.

परिवृत्ति పరివృత్తి, స్త్రీ. ఒకయర్థాలంకారము; వినిమయము.

परिवेतृ పరివేతృ, పు. అన్నకన్నముందు పెండ్లాడినతమ్ముఁడు. [ష్టనము.

परिवेष పరివేష, పు. గాలిగుడి; పరివే

परिवेष्टन పరివేష్టన, న. చుట్టివచ్చుట; పరివట్టము.

परिव्याध పరివ్యాధ, పు. కొండగోఁగు; నీరుప్రబ్బ.

परिव्रज्या పరివ్రజ్యా, స్త్రీ. సన్న్యాసము.

परिव्राज् పరివ్రాజ్, పు. సన్న్యాసి.

परिव्राजक పరివ్రాజక, పు. సన్న్యాసి.

परिशिष्ट పరిశిష్ట, వి. శేషించినది.

परिशीलन పరిశీలన, న. శోధనము.

परिशुद्ध పరిశుద్ధ, వి. మిక్కిలి శుద్ధి పొందినది.

परिशुद्धि పరిశుద్ధి, స్త్రీ. మిక్కిలినిర్మలము.

परिशोधन పరిశోధన, న. మిక్కిలి శోధించుట.

परिश्रम పరిశ్రమ, పు. మిక్కిలియలుపు; బాధ; ప్రయత్నము; నిరంతరము పనికలిగియుండుట; పాటుపడుట.

परिश्रान्त పరిశ్రాన్త, వి. మిక్కిలి యాయాసముఁ జెందినది. అలసట జెందినది.

परिश्रान्ति పరిశ్రాన్తి స్త్రీ. మిక్కిలి యాయాసము.

परिषत् పరిషత్. స్త్రీ. సభ; సమూహము; గోష్ఠి.

परिषेचन పరిషేచన, న. పుడిసిట నీళ్లు పోసికొని భోజనపాత్రాదులచుట్టు విడుచుట.

परिष्कार పరిష్కార, పు. అలంకరించుట; చక్కఁబెట్టుట.

परिष्वङ्ग పరిష్వఙ్గ, పు. కౌఁగిలింత.

परिसङ्ख्या పరిసఙ్ఖ్యా, స్త్రీ. ఒకయర్థాలంకారము; ఒకవిధి.

परिसर పరిసర, పు. సమీపము; చేవు.

परिसर्प పరిసర్ప, పు, చుట్టివచ్చుట.

परिसर्या పరిసర్యా, స్త్రీ. కొండలో నగువాని సమీపమార్గము ననుసరించి పోవుట.

परिसार పరిసార, పు. పరిసర్య.

परिस्कन्द పరిస్కన్ద, పు. బానిసవాఁడు.

परिस्तरण పరిస్తరణ, న. అగ్నికిచుట్టు పఱచినదర్భ.

परिस्तोम పరిస్తోమ, పు. ఏనుఁగుమీఁద పఱచెడియొఱ్ఱకంబళి, కుథము.

परिस्पन्द పరిస్పన్ద, పు. మాల్యాదినిర్మాణము; దర్పణాద్యుపకరణము.

परिस्फुरित పరిస్ఫురిత, వి. చక్కఁగా తోఁచినది; స్పష్టమైనది.

परिस्फोटन పరిస్ఫోటన, న. చీల్చుట; ప్రకాశింపఁజేయుట.

परिस्रुत పరిస్రుత, వి. కాఱినది.

परिस्रुता పరిస్రుతా, స్త్రీ. కల్లు.

परिहसन పరిహసన. న. నగవు.

परिहास పరిహాస, పు. పరిహాసము, ఎగతాళి.

परीक्षक పరీక్షక, వి. పరీక్షించువాఁడు.

परीत् పరీత, వి. చుట్టుకొనఁబడినది.

परीताप పరీతాప, పు. పరితాపము, సంతాపము.

परीधाविन् పరీధావిన్, పు. ఒకసంవత్సరము.

परीभाव పరీభావ, పు. పరిభావము; తిరస్కారము. [లింగనము.

परीरम्भ పరీరమ్భ, పు. పరిరంభము, ఆ

परीवर्त పరీవర్త, పు. పరివర్తము, వస్తువుల మాఱుపు. [నింద.

परीवाद పరీవాద, పు. పరివాదము,

परीवाप పరీవాప, పు. పరివాపము; వెదపెట్టుట.

परीवार పరీవార, పు. పరివారము, పరిజనము; కత్తియొఱ; తిరిగెడు ప్రాణి.

परीवाह పరీవాహ, పు. కలుఁజు; తూము; రాజార్హమగు వస్తువు.

परीवृत పరీవృత, వి. పరివృతము.

परीष्टि పరీష్టి, స్త్రీ. శ్రాద్ధాదులయందు బ్రాహ్మణుని వెదకుట.

परीसार పరీసార, పు. పరిసారము, అంతట తిరుగుట.

परीहास పరీహాస, పు. పరిహాసము.

परुत् పరుత్, అ. కడచినసంవత్సరము.

परुष् పరుష్, న. గణుపు. [వాక్యము.

परुष పరుష, వి. నిష్ఠురము; నిష్ఠుర

परूष పరూష, పు. పేరీఁదుచెట్టు.

परूषी పరూషీ, స్త్రీ. చిట్టీఁదుచెట్టు.

परेत పరేత, వి. శవము, పీనుఁగు.

परेतराज् పరేతరాజ్, పు. యముఁడు.

परेद्यवि పరేద్యవి, అ. మఱునాఁడు, జేపు. [యావు.

परेष्टुका పరేష్టుకా, స్త్రీ. పెక్కుఁతలీనిన

परैधित పరైధిత, పు. బానిసవాఁడు.

परोक्ष పరోక్ష, వి. ఇంద్రియగోచరము కానిది; మఱుఁగు.

परोढा పరోఢా, స్త్రీ. పరకీయాభేదము; ఒకనిఁబెండ్లాడినది.

परोष्णी పరోష్ణీ, స్త్రీ. గబ్బిలము.

पर्कटी పర్కటీ, స్త్రీ. జువ్విచెట్టు.

पर्जनी పర్జనీ, స్త్రీ. మ్రానిపసుపు.

पर्जन्य పర్జన్య, పు. వర్షాధిదేవత;

ఈర్ష్య; ఉఱుము; ఉఱిమెడి మేఘము. [చేయుంట.

पर्ण् పర్ణ్. స. క్రి. ౧౦ ఉ. పచ్చగ

पर्ण పర్ణ, న. ఆకు. పు. మోదుగుచెట్టు.

पर्णशाला పర్ణశాలా, స్త్రీ. ఆకుటిల్లు, గుడిసె.

पर्णास పర్ణాస, పు. నల్లగగ్గెరచెట్టు.

पर्द् పర్ద్, ఆ. క్రి. ౧. ఆ. కుత్సితధ్వని; అపానమువిసర్జించుట.

पर्पट పర్పట, పు. పాపటచెట్టు.

पर्यङ्क పర్యఙ్క, పు. మంచము. [గుట.

पर्यटन పర్యటన, న. భిక్షాదులకై తిరు

पर्यन्त పర్యన్త, పు. దరుక, వఱకు.

पर्यय పర్యయ, పు. క్రమముతప్పుట.

पर्यवसान పర్యవసాన, న. ముగియుట.

पर्यवसित పర్యవసిత, వి. ముగిసినది.

पर्यवस्था పర్యవస్థా, స్త్రీ. విరోధించుట; నిలుకడ.

पर्यस्त పర్యస్త, వి. పడినది; కొట్టఁబడినది.

पर्यस्तिका పర్యస్తికా, స్త్రీ. యోగులు జేందెమువలె వేసికొనుటకై పట్టు మొదలగువానితో నేసినపట్టె.

पर्याप्त పర్యాప్త, న. యథేష్టము; తృప్తి; శక్తి; నివారణము.

पर्याप्ति పర్యాప్తి, స్త్రీ. చంపవచ్చిన వాని నడ్డగించుట; చాలునను బుద్ధి.

पर्याय పర్యాయ, పు. ఒకయర్థాలంకారము; అవసరము; క్రమము; ప్రకారము; తడవ; సమానార్థము; తరుణము; ఏర్పఱచుట; గుణము.

पर्यायोक्ति పర్యాయోక్తి, స్త్రీ. ఒక యర్థాలంకారము. వి. క్రమముగఁ బల్కుట. [ఆలోచించుట.

पर्यालोचन పర్యాలోచన, న. చక్కఁగా

पर्युदञ्चन పర్యుదఞ్చన, న. ఋణము; తృప్తిపఱచుట. [నది.

पर्युदस्त పర్యుదస్త, వి. త్రోయఁబడి

पर्युदास పర్యుదాస, పు. త్రోయుట.

पर्युषित పర్యుషిత, న. చెలిది. వి. బహుకాలముంచఁబడినది.

पर्येषणा పర్యేషణా, స్త్రీ. ఆమంత్రణార్థము వెదకుట.

पर्व् పర్వ్, ఆ. క్రి. ౧. ప. నించుట,

पर्वत పర్వత, పు. కొండ; ఒకానొక దేవర్షి.

पर्वन् పర్వన్, న. గనుపు; దర్శప్రతిపత్సంధి; పండుగ; విషువదాది. (పంచపర్వములు—అష్టమి, చతు

ర్దశి, పూర్ణిమ, అమావాస్య, సూర్యసంక్రాంతి);సమూహము; ప్రస్తావము; మహాభారతములో నొక భాగము.

पर्वरीण పర్వరీణ, న. ఆకులయీనె; ఊదమాడుకంబళి; గనుపు; ఆకుల పసరు.

पर्शुका పర్శుకా, స్త్రీ. ప్రక్కయెముక.

पल పల, న. నాలుగు కర్షములయెత్తు; మూడురూపాయిలయెత్తు; మాంసము. వి. పొందఁబడునది.

पलगण्ड పలగణ్డ, పు. సున్నపుగారచేయువాడు, లేపకుఁడు.

पलङ्कष పలఙ్కష, పు. నైరృతి.

पलङ्कषा పలఙ్కషా, స్త్రీ. మోదుగుచెట్టు; పల్లేరు; గుగ్గిలపుచెట్టు.

पलण्डु పలణ్డు, పు. నీరుల్లి.

पलल పలల, న. మాంసము; బురద; నూవుపిండి. పు. రాక్షసుఁడు.

पलाण्डु పలాణ్డు, పు. నీరుల్లి, ఎఱ్ఱయుల్లి.

पलायन పలాయన, న. పాఱిపోవుట.

पलायित పలాయిత, వి. పాఱిపోయినవాఁడు.

पलाल పలాల, పు. గింజలేని వరిపోచమొదలగునది (గడ్డి); సారము లేనిది.

पलाश పలాశ, న. ఆకు. పు. ఆకుపచ్చ; మోదుగుచెట్టు; రాక్షసుఁడు. వి. ఆకుపచ్చనిది.

पलाशिन् పలాశిన్, పు. చెట్టు: జువ్విచెట్టు; కోరింద; రాక్షసుఁడు.

पलिक्नी పలిక్నీ, స్త్రీ. ముదిసినయాఁడుది; తొలుచూలియావు.

पलित పలిత, న. నర; నరవెండ్రుక; బురద; జాతిపువ్వు.

पल्यङ्क పల్యఙ్క. పు. మంచము; మంచె; యోగపట్టె; యత్యాదులయాసనము.

पल्यङ्किका పల్యఙ్కికా, స్త్రీ. పల్లకి.

पल्ययन పల్యయన, న. గుఱ్ఱపుపల్లము.

पल्ल పల్ల. పు. ధాన్యముపోసెడి పెద్దగరిసె.

पल्लव పల్లవ, పు. న. చిగురు; చిగిరించినకొమ్మ; కోకచెఱఁగు; శృంగారము; లత్తుకరంగు; విరివి. పు. వెనుకటి చరణములయందలి యర్థము ననుసరించి సంగీతము మొదట చెప్పెడు వాక్యము; విటుఁడు.

पल्ली పల్లీ, స్త్రీ. పల్లె; గుడిసె; బల్లి.

पल्वल పల్వల, న. నీళ్లుగలచిన్నపల్లము, పడియ. [చిక్కుడు తీఁగ.

पव పవ, పు. ధాన్యము నూర్చుట;

पवन పవన, పు. గాలి; తూర్పెత్తుట. న. ఆవము.

पवनतनय పవనతనయ, పు. భీముఁడు; హనుమంతుఁడు; అగ్ని.

पवनाशन పవనాశన, పు. పాము.

पवमान పవమాన, పు. వాయువు.

पवि పవి, పు. వజ్రాయుధము; పిడుగు.

पवित्र పవిత్ర, న. జందెము; దర్భ; జలము; గోమయము; తామ్రము; దర్భముడి యుంగరము. వి. పరిశుద్ధము.

पवित्रक పవిత్రక, న. జెనపనారతో నల్లినవలత్రాడు. పు. మేడిచెట్టు; రావిచెట్టు.

पश् పశ్, స. క్రి. ౧౦. ఉ.కట్టుట.

पशु పశు, పు. నాలుగుకాళ్ల జంతువు; గొఱ్ఱె.

पशुपति పశుపతి, పు. శివుఁడు. [డు.

पशुरज्जु పశురజ్జు, స్త్రీ. పసులఁగట్టుత్రా

पश्चात् పశ్చాత్, అ. వెనుకవైపు; వెనుక.

पश्चात्ताप పశ్చాత్తాప. పు. అనుతాపము, వగపు. [డించువాఁడు.

पश्चाद्गामिन् పశ్చాద్గామిన్, వి. వెంబ

पश्चिम పశ్చిమ, వి. పడమటిది; వెనుకటిది.

पश्यत् పశ్యత్, వి. చూచువాఁడు.

पश्यतोहर పశ్యతోహర, పు. పచ్చె కాఁడు, దొంగ; కమసాలెవాఁడు.

पश्यत्फाल పశ్యత్ఫాల, పు. శివుఁడు.

पष्ठौही పష్ఠౌహీ, స్త్రీ. తొలుచూలి యావు.

पा

पा పా, స. క్రి. ౨. ప. రక్షించుట.

पा పా,(పిబ్) స. క్రి. ౧. ప. త్రాగుట.

पांशु పాంశు, పు. దుమ్ము; ఎరువు.

पांसन పాంసన, వి. దూషకుఁడు.

पांसु పాంసు, పు. ధూళి. [భూమి.

पांसुला పాంసులా, స్త్రీ. అంకుటాలు;

पाक పాక, పు. వృత్రాసురుని సోదరుఁడు; బిడ్డ; పంట; వంట; పరిపాకము; కావ్యమునందలి పాకములు; (ద్రాక్షా, నారికేళ, కదళీపాకములు) పూర్తి; ఫలితము; జీర్ణము. వి. చిన్నది; మంచితెలివి గలది. కాల్చినది; పండినది.

पाकल పాకల, పు. గుజ్జము; ఏనుఁగునకు వచ్చుజ్వరము. న. చెంగల్వకోష్టు.

पाकशासन పాకశాసన, పు. ఇంద్రుఁడు.

पाकशासनि పాకశాసని, పు. జయంతుఁడు, ఇంద్రునికొడుకు.

पाकारि పాకారి, పు. ఇంద్రుఁడు.

पाक्य పాక్య, న. అట్టుప్పు. పు. యవక్షారము.

पाक्षिक పాక్షిక, వి. పక్షమునఁగలిగినది; వికల్పము.

पाङ्क्तेय పాఙ్క్తేయ, వి. భోజనమునకు పంక్తియందుఁ గూర్చుండఁదగినవాఁడు.

पाचक పాచక, పు. వంటవాఁడు; అగ్ని.

पाचन పాచన, పు. ప్రాయశ్చిత్తము; పులుసు.

पाचनी పాచనీ, స్త్రీ. కరక్కాయచెట్టు.

पाञ्चजन्य పాఞ్చజన్య, పు. విష్ణువుయొక్క శంఖము; అగ్ని.

पाञ्चभौतिक పాఞ్చభౌతిక, వి. పంచభూతములవలనఁ గలిగినది.

पाञ्चाल పాఞ్చాల, పు. ఒకజాతిపురుషుఁడు; పాంచాలదేశమునందుఁ బుట్టినవాఁడు.

पाञ्चालिका పాఞ్చాలికా, స్త్రీ. బొమ్మ.

पाञ्चाली పాఞ్చాలీ, స్త్రీ. బొమ్మ; ద్రౌపది; ఒకానొకకావ్యరీతి.

पाट् పాట్, అ. సంబోధనము, పిలుపు.

पाटक పాటక, పు. పాదగము: పట్టాకత్తి; వాద్యము; నద్యాదితీరము; అక్షాదిచాలనము; సేనానివేశము.

पाटच्चर పాటచ్చర, పు. దొంగ.

पाटन పాటన, న. చీల్చుట.

पाटल పాటల, న. కలిగొట్టుపువ్వు. పు. ఎఱ్ఱవడ్లు; తెలుపుమించినయెఱుపు.

पाटला పాటలా, స్త్రీ. కలిగొట్టుచెట్టు.

पाटलि పాటలి, పు. స్త్రీ. కలిగొట్టుచెట్టు. స్త్రీ. మొక్కపుఁజెట్టు.

पाटव పాటవ, న. ఆరోగ్యము; శక్తత; నైపుణ్యము; తైక్ష్ణ్యము.

पाटित పాటిత, వి. చీల్పఁబడినది.

पाटीर పాటీర, పు. చందనము; వరిమడి; మబ్బు; జల్లెడ; వెదురుచేవ; ముల్లంగి.

पाठ పాఠ, పు. పఠనము; వేదపఠనము; బ్రహ్మయజ్ఞము.

पाठक పాఠక, పు. వేదపాఠముచదువువాఁడు; చదువువాఁడు; బోధకుఁడు.

पाठशाला పాఠశాలా, స్త్రీ. బాలుర చేదువుచోటు, బడి.

पाठा పాఠా, స్త్రీ. చిఱుబొద్ది; విన బొద్ది.

पाठिन् పాఠిన్, పు. చిత్రమూలము; పాఠకుఁడు. [కొట్టు.

पठीन పాఠీన, పు. వేయికోఱల చేఁప,

पाठ्य పాఠ్య, వి. పఠింపఁదగినది.

पाणि పాణి, పు. చేయి, హస్తము.

पाणिका పాణికా, స్త్రీ. సంగడితెడ్డు.

पाणिगृहीती పాణిగృహీతీ, స్త్రీ. అగ్ని సాక్షిగా పెండ్లాడిన పెండ్లాము.

पाणिग्रहण పాణిగ్రహణ, న. వివాహము. [వేయువాఁడు.

पाणिघ పాణిఘ, పు. చేతులతో తాళము

पाणिन्धम పాణిన్ధమ, పు. కొలిమి తిత్తి; చీఁకటి; వాద్యవిశేషము.

पाणिपीडन పాణిపీడన, న. వివాహము.

पाणिमन्थ పాణిమన్థ, పు. ఉప్పు.

पाणिवाद పాణివాద, పు. చేతులతో తాళము వేయువాఁడు. [నిది.

पाण्डर పాణ్డర, పు. తెలుపు. వి. తెల్ల

पाण्डव పాణ్డవ, పు. పాండురాజు పుత్రుఁడు.

पाण्डिती పాణ్డితీ, స్త్రీ. పండితభావము.

पाण्डित्य పాణ్డిత్య, న. పండితభావము.

पाण्डिमन् పాణ్డిమన్, పు. తెలుపు.

पाण्डु పాణ్డు, పు. ఒకరోగము; పేరిఁ దు; ఒకరాజు; తెలుపు. వి. తెలుపు మించిన పచ్చనిది.

पाण्डुकम्बलिन् పాణ్డుకమ్బలిన్, పు. తెల్లకంబళిచేత కప్పఁబడిన రథము. వి. తెల్లకంబళిగలది.

पाण्डुर పాణ్డుర, న. తెల్లపులుము. పు. తెలుపు; తెలుపుమించిన పచ్చ న. వి. తెల్లనిది; తెలుపుమించిన పచ్చనిది.

पाण्ड्य పాణ్డ్య. పు. దక్షిణహిందూ స్థానమునందలి యొకదేశము.

पात పాత, పు. పడుట; రాహువు. వి. కాపఁబడినది.

पातक పాతక, పు. మహాపాపము,(పంచ మహాపాతకములు—స్వర్ణ స్తేయము, సురాపానము, బ్రహ్మహత్య, గురుపత్నీగమనము, ఇవి చేయువారితోఁడి సహవాసము) [బడబాగ్ని.

पाताल పాతాల, న. క్రిందిలోకము;

पाताली పాతాలీ, స్త్రీ. వల; కుండ.

पातिव्रत्य పాతివ్రత్య, న. పతివ్రతాత్వము.

पातुक పాతుక, వి. పడునట్టిస్వభావము గలవాఁడు.

पातृ పాతృ, వి. రక్షకుఁడు.

पात्र పాత్ర, న. రెండుదరులనడుము; భ్రుకుంసాని; పాత్రము; మంత్రి; యోగ్యము; భాజనము; అర్హుఁడు.

पात्री పాత్రీ, స్త్రీ. భోజనాదిపాత్ర.

पात्रीव పాత్రీవ, న. యజ్ఞోపకరణము.

पाथस् పాథస్, న. జలము; అన్నము.

पाथेय పాథేయ, న. దారిబత్తెము.

पाथोधि పాథోధి, పు. సముద్రము.

पाथोनिधि పాథోనిధి, పు. సముద్రము.

पाद् పాద్, పు. అడుగు; వేరు; పద్యమునందలి యొకచరణము.

पाद పాద, పు. పాతిక; కాలు; కిరణము; పర్వతముయొక్క అడుగుభాగము; భాగము; స్తంభము.

पादकटक పాదకటక, పు. అందె.

पादग्रहण పాదగ్రహణ, న. అభివాదనము.

पादचारिन् పాదచారిన్, పు. కాలిబంటు. వి. నడచిపోవువాఁడు.

पादज పాదజ, పు. శూద్రుఁడు.

पादप పాదప, పు. చెట్టు; కాళ్లుంచుకొనెడిపీఁట.

पादपट्ट పాదపట్ట, పు. కాలియందె.

पादपा పాదపా, స్త్రీ. పావకోళ్లు.

पादबन्धन పాదబన్ధన, న. ఆవుగేదె లోనగునది.

पादलेपन పాదలేపన, న. ఆకాశగమనము చేయుశక్తినిచ్చు కాళ్లకుఁ బూసికొనుమందు.

पादसर పాదసర, పు. గజ్జెగొలుసు.

पादस्फोट పాదస్ఫోట, పు. కాళ్లు పగుల్లు పాఱెడు కుష్ఠవిశేషము.

पादाग्र పాదాగ్ర, న. మీఁగాలు.

पादाङ्गद పాదాఙ్గద, న. అందె.

पादात పాదాత. న. పదాతులసమూహము.

पादातिक పాదాతిక, పు. కాలిబంటు.

पादिक పాదిక, వి. నాలుగవది.

पादिका పాదికా, స్త్రీ. చిన్నకంబము.

पादुक పాదుక, న. ముచ్చె.

पादुका పాదుకా, స్త్రీ. పావకోళ్లు.

पादू పాదూ, స్త్రీ. పావకోళ్లు; చెప్పులు.

पादूकृत् పాదూకృత్, పు. మాదిగవాఁడు.

पादूवाह పాదూవాహ, పు. పావకోళ్లను చెప్పులను తెచ్చేవాఁడు.

पाद्य పాద్య, న. పాదములకొఱకైనది (జలాదికము.)

पान పాన, న. త్రాగుడుగిన్నె; కాపు.

पानक పానక, న. బెల్లములోనగువానిఁగలిపియేలకులున్నగునవి చేర్చి చేసెడి పానీయము.

पानगोष्ठिका పానగోష్ఠికా, స్త్రీ. అనేకులు చేరి మద్యపానము చేసెడిచోటు.

पानीय పానీయ. న. జలము. వి. త్రాగఁదగినది; కాపఁదగినది.

पानीयशालिका పానీయశాలికా, స్త్రీ. చలిపందిలి, ప్రప.

पान्थ పాన్థ, పు. తెరువరి.

पाप పాప, న. దుష్కృతము. వి. దుష్కృతముగలది.

पापचेली పాపచేలీ, స్త్రీ. అగలుసొంటి.

पापात्मन् పాపాత్మన్, పు. పాపచిత్తుఁడు.

पापिन् పాపిన్, వి. పాపముగలవాఁడు.

पापिष्ठ పాపిష్ఠ, వి. మిక్కిలిపాపి.

पाप्मन् పాప్మన్, పు. పాపము.

पामघ्न పామఘ్న, పు. గంధకము.

पामन् పామన్, పు. న. గజ్జి.

पामन పామన, వి. గజ్జికలవాఁడు.

पामर పామర, వి. అజ్ఞుఁడు; నీచుఁడు.

पामा పామా, స్త్రీ. గజ్జి.

पायस పాయస, న. పరమాన్నము. పు. దేవదారుబంకతోఁజేసినధూపము.

पायिन् పాయిన్, వి. త్రాగుఁబోతు.

पायु పాయు, పు. మలద్వారము, మూడి.

पाय्य పాయ్య, న. మూర; కూముమొదలగుమానము; జలము. వి. నిందింపఁదగినది.

पार् పార్, న. క్రి. ౧౦. ఉ. పూర్తియగుట.

पार పార, న. ఒడ్డు; ఆవలిదరి; సమీపము.

पारग పారగ, వి. పారంగతుఁడు.

पारज्ञत పారఙ్గత, వి దరిఁజేరినవాఁడు.

पारण పారణ, పు. మేఘము.

पारणा పారణా, స్త్రీ. ఉపవాసముండి మఱునాఁడు చేయుభోజనము.

पारत పారత, పు. పాదరసము.

पारद పారద, పు. పాదరసము.

पारदारिक పారదారిక, పు. పరదారరతుఁడు.

पारदार्य పారదార్య, న. వ్యభిచారము.

पारदेशिक పారదేశిక, వి. అన్యదేశస్థుఁడు; దారినడుచువాఁడు.

पारमार्थिक పారమార్థిక, వి. పరమార్థబుద్ధికలవాఁడు; ముఖ్యుఁడు.

पारम्परी పారమ్పరీ, స్త్రీ. వంశపారంపర్యము.

पारलौकिक పారలౌకిక, న. పరమాన్నము. వి. పరలోకసంబంధమైనది.

पारवश्य పారవశ్య, న. పరవశత్వము.

पारशव పారశవ, పు. ఇనుము; ఒక ఆయుధము; బ్రాహ్మణునికి శూద్రస్త్రీయందుఁబుట్టినవాఁడు.

पारशीक పారశీక, పు. ఒకానొక దేశము; పారశీక మందుఁబుట్టిన గుఱ్ఱము.

पारश्वधिक పారశ్వధిక, పు. గండగొడ్డలియాయుధముగాఁగలవాఁడు.

पारस्त्रैणेय పారస్త్రైణేయ, పు. పరస్త్రీవలనఁ బుట్టినకొడుకు.

पारायण పారాయణ, న. అంతయు; అంతయు చేదువుట; పారమును బొందుట.

पारावत పారావత, పు. పావురము; కోఁతితుమికిచెట్టు. న. ఇనుము.

पारावताङ्घ्रि పారావతాఙ్ఘ్రి, స్త్రీ. మానేరుతీఁగ.

पारावार పారావార, పు. సముద్రము. న. ఈవలావలిదరులు.

पाराशरि పారాశరి, పు. వ్యాసముని.

पाराशरिन् పారాశరిన్, పు. సన్యాసి.

पारि పారి, స్త్రీ. తల్లి; ఆడుగుఱ్ఱము;

पारिकाङ्क्षिन् పారికాఙ్క్షిన్, పు. ముని; కృఛ్రాదివ్రతశీలుఁడు.

पारिजात పారిజాత, పు. కల్పవృక్షము.

पारिणी పారిణీ, స్త్రీ. పచ్చే యురుగుడు చెట్టు. [సిగపువ్వు.

पारितथ्या పారితథ్యా, స్త్రీ. జడబిల్ల;

पारितोषिक పారితోషిక, న. బహుమానము.

पारिपार्श्विक పారిపార్శ్వక, పు. ఉపకారము చేయువాఁడు; నాటకములో నొకవేషమునుధరించువాఁడు.

पारिप्लव పారిప్లవ, వి. చలించునది.

पारिभद्र పారిభద్ర; పు. దేవదారువృక్షము; వేపచెట్టు; మునఁగచెట్టు.

पारिभाव्य పారిభావ్య, న. చెంగల్వకోష్టు. [నొకకొండ.

पारियात्रक పారియాత్రక, పు. ఒకా

पारिवर्ष పారివర్ష, న. పెండ్లిలోనిచ్చు బహుమానము.

पारिषद పారిషద, వి. రాజసభలోఁ దగ్గరి. పు. ప్రమథుఁడు.

पारिहारिक పారిహారిక, వి. పరిహారము చేయువాఁడు.

पारिहार्य పారిహార్య, పు. కంకణాది భూషణములు, సూడిగము.

पारी పారీ, స్త్రీ. గిండి; ఏనుఁగుకాలి గొలుసు; మల్లచిప్ప; పాలుపిదికెడి పాత్ర; నీరుప్రబ్బచెట్టు.

पारुष्य పారుష్య, న. పరుసఁదనము; పరుసపుమాట.

पार्थ పార్థ, పు. అర్జునుఁడు; రాజు.

पार्थिव పార్థివ, పు. రాజు; సంవత్సరములలో నొకటి; గుఱ్ఱము. వి. పృథివీసంబంధమైనది.

पार्वण పార్వణ, న. పిండప్రదానము; పిండము. వి. పర్వసంబంధమైనది.

पार्वती పార్వతీ, స్త్రీ. గౌరి; ద్రౌపది; అందగుచెట్టు; ఒకగోపిక; పాలకూర. [రస్వామి.

पार्वतीनन्दन పార్వతీనన్దన, పు. కుమా

पार्वतेय పార్వతేయ, పు. ప్రొద్దుతిరుగుడుచెట్టు. వి. పర్వతమునందుఁ బుట్టినది.

पार्श्व పార్శ్వ, పు. ప్రక్క. వి. సమీపము. న. పర్శువులసమూహము.

पार्ष्णि పార్ష్ణి, పు. న. కాలిమడిమ; వెనుక; దండువెనుక. స్త్రీ. వేఁదు ఱెత్తినయాఁడుది.

पार्ष्णिग्राह పార్ష్ణిగ్రాహ, పు. దండెత్తిపోవు రాజునకు వెనుకదిక్కుననుండు శత్రువు.

पार्ष्णित्र పార్ష్ణిత్ర, న. ముందట నుండి రక్షించెడు సేన.

पार्ष्णित्रा పార్ష్ణిత్రా, స్త్రీ. మడమలవఱకు కాలినిమూసికొని యుండుముచ్చె; బూట్. [చుట.

पाल् పాల్, స. క్రి. ౧౦. ఉ. రక్షిం

पाल పాల, వి. రక్షించువాఁడు.

पालक పాలక, వి. రక్షకుఁడు.

पालघ्न పాలఘ్న, పు. గుడ్డికామంచి.

पालङ्क्या పాలఙ్క్యా, స్త్రీ. కుందురుష్కమనుగంధద్రవ్యము.

पालन పాలన, న. రక్షణము.

पालाश పాలాశ, పు. ఆకు; ఆకుపచ్చన. వి. ఆకుపచ్చనిది; మోదుగచెట్టు సంబంధమైనది.

पालि పాలి, స్త్రీ, గుఱుతు; అంచు; వరుస; మీసముగలఆఁడుది; చెవితమ్మె; పేను; పఙ్క్తి.

पालिका పాలికా, స్త్రీ. వివాహకాలమందు నవధాన్యములు మొలిపించెడు మూఁకుడు. [పాలించునది.

पालिनी పాలినీ, స్త్రీ. నల్లతెగడ. వి.

पालित పాలిత, వి. రక్షింపఁబడినది; పెంచుకొనఁబడినది.

पालिन्दी పాలిన్దీ. స్త్రీ. నల్లతెగడ.

पालुषी పాలుషీ, స్త్రీ. భార్య. [డు.

पालूक పాలూక, వి. పనిచేయువాఁ

पावक పావక, పు. అగ్ని; సూర్యుఁడు; మంచినడవడికలవాఁడు; చిత్రమూలము; జీడిచెట్టు; నెల్లిచెట్టు.

पावन పావన, వి. పవిత్రమైనది; పవిత్రముచేయునది. న. ఒకవ్రతము; జలము; గోమయము; రుద్రాక్షము. [హము.

पाश పాశ, పు. త్రాడు; సమూ

पाशक పాశక, పు. పాచిక.

पाशिन् పాశిన్, పు. వరుణుఁడు; యముఁడు; వ్యాధుఁడు. వి. పాశధరుఁడు.

पाशुपत పాశుపత, పు. పశుపతి యధిదైవతముగాఁ గలయొక యస్త్రము; పశుపతిమతము; శైవమతస్థుఁడు. వి. పశుపతియందాసగలది.

पाशुपाल्य పాశుపాల్య, న. గోమహిష్యాదిపోషణవృత్తి.

पाश्चात्य పాశ్చాత్య, పు. వరుణుఁడు. వి. పడమటివాఁడు; వెనుకటివాఁడు. [హము.

पाश्या పాశ్యా; స్త్రీ. పాశముల సమూ

पाषण्ड పాషణ్డ, పు. వేద బాహ్యుఁడు; ఒకమతము. [మగు విషము.

पाषाण పాషాణ, పు. ఱాయి; ఒకవిధ

पाषाणदारक పాషాణదారక, పు. ఱాయి తొలుచువాఁడు, కాసీఁడు.

पाषाणदारण పాషాణదారణ, పు. కాసెయులి.

पि

पिक పిక, పు. కోకిలము.

पिकवर्धन పికవర్ధన, పు. కాకి.

पिङ्ग పిఙ్గ, న. కురువేరు. పు. గోరోజనపువర్ణము.

पिङ्गदृष्टि పిఙ్గదృష్టి, పు. సింహము.

पिङ्गल పిఙ్గల, పు. సంవత్సరములలో నొకటి; గోరోజనము వంటివర్ణము; కోఁతి; ఒకపాము; సూర్యుని ప్రక్కనుండువారిలో నొకఁడు; అగ్ని; శివుఁడు; ముంగిస.

पिङ्गला పిఙ్గలా, స్త్రీ. దక్షిణపుదిక్కునందలి ఆఁడేనుఁగు; ఒకనాడి; ఒకానొకవేశ్య.

पिङ्गा పిఙ్గా, స్త్రీ. గోరోజనము; పార్వతి; ఇంగువ; కాఁడ.

पिचण्ड పిచణ్డ. పు. కడుపు; పశువు.

पिचण्डिल పిచణ్డిల, వి. పెద్దకడుపుగలవాఁడు.

पिचु పిచు, పు. దూది; కుష్ఠభేదము; మాడ; ఒకరాక్షసుఁడు.

पिचुमन्द పిచుమన్ద, పు. వేము, వేఁపచెట్టు.

पिचुल పిచుల, పు. నీరుకాకి; గన్నేరుచెట్టు; పక్కెచెట్టు.

पिच्चट పిచ్చట, న. తగరము; సత్తు. పు. కంటితెవులు.

पिच्छ పిచ్ఛ, స. క్రి. ౧౦. ఉ. చీల్చుట; వేరగుట. [తోఁక.

पिच्छ పిచ్ఛ, న. నెమలిపురి; సిగ. పు.

पिच्छन्दक పిచ్ఛన్దక, పు. రాజగృహరచన, గృహవిశేషము.

पिच्छा పిచ్ఛా, స్త్రీ. బూరుగుబంక; అరఁటి; ఒఱ; గుజ్జుపుకాలిపుండు; పోఁక; సమూహము; పాముజొల్లు; వరుస; గంజిమీఁది మీఁగడ. [డకట్టినది.

पिच्छिल పిచ్ఛిల, వి. పేరినది; మీఁగ

पिच्छिला పిచ్ఛిలా, స్త్రీ. బూరుగుచెట్టు; ఇరుగుడుచెట్టు.

पिञ्छ పిఞ్ఛ, న. నెమలిపురి; కృష్ణునిశిరోభూషణము.

पिञ्ज् పిఞ్జ్, అ. క్రి. ౧౦. ఉ. పలుకుట; ప్రకాశించుట.

पिञ्ज పిఞ్జ. న. బలము; హింస. వి. కలఁతపాటినది.

पिञ्जर పిఞ్జర, న. హరిదళము; బంగారు; పసుపుగలసినయెఱుపు; తామ్రము. వి. కలఁతపాటినది.

पिञ्जल పిఞ్జల, పు. మిక్కిలికలఁతపాటినసేన.

पिञ्जा పిఞ్జా, స్త్రీ. పసుపు; దూది.

पिञ्जिका పిఞ్జికా, స్త్రీ. నూలిచుట్ట.

पिट् పిట్, అ. క్రి. ౧. ప. ధ్వనిచేయుట; చేర్చుట.

पिट పిట, పు. గంప.

पिटक పిటక, పు. చిన్నపెట్టె; చిన్నగంప. పు. న. పుండు.

पिठ् పిఠ్, స. క్రి. ౧. ప. చెంపుట; బాధించుట.

पिठर పిఠర, న. కవ్వపుకోల; తుంగముస్తె. పు. న. వంటకుండ.

पिण्ठा పిణ్ఠా, స్త్రీ. వేశ్యలవాడ.

पिण्ड పిణ్డ, న. బ్రదుకుతెరువు; ఇనుము. పు. అన్నపుపిడుచే; పితృదేవతలకిచ్చెడు అన్నపుముద్ద; గర్భము; శరీరము; చెండు; గజకుంభము; గంధరసము; బలము; సమూహము; దట్టము; గట్టిసె; ముద్ద; ఆహారము; బిచ్చము; మాంసము.

पिण्डखर्जूर పిణ్డఖర్జూర, పు. ఖర్జూరపుపండు.

पिण्डाभ्र పిణ్డాభ్ర, న. వానతూర.

पिण्डिका పిణ్డికా, స్త్రీ. బండికంటి నడిమితూము; పిక్కయందలి మాంసము; తురుష్కదేశమునందు అందుగుబంకతోఁజేసెడి ధూపద్రవ్యము.

पिण्डित పిణ్డిత, వి. దట్టము; ఎంచఁబడినది; గుణింపఁబడినది; చేర్చఁబడినది.

पिण्डिल పిణ్డిల, పు. వంతెన.

पिण्डी పిణ్డీ, స్త్రీ. సమూహము; మంగచెట్టు; సొరతీఁగ.

पिण्डीकृत పిణ్డీకృత, వి. ముద్దగాఁ [జేయఁబడినది.

पिण्डीतक పిణ్డీతక, పు. మంగచెట్టు; మరువము.

पिण्याक పిణ్యాక, పు. న. తెలికపిండి; ఇంగువ; చిల్లమడ్డి; కుంకుమపువ్వు.

पितरौ పితరౌ, పు. ద్వి. తల్లిదండ్రులు.

पितामह పితామహ, పు. తండ్రితండ్రి; బ్రహ్మ; తండ్రి.

पितामही పితామహీ, స్త్రీ. తండ్రితల్లి.

पितृ పితృ, పు. తండ్రి.
पितृकानन పితృకానన, న. శ్మశానము,
ఒలికిమిట్ట. [తిలోదకము.
पितृदान పితృదాన, న. జలాంజలి;
पितृपति పితృపతి, పు. యముఁడు.
पितृप्रसू పితృప్రసూ, స్త్రీ. సంధ్యా
కాలములేక సాయంకాలము.
पितृवन పితృవన, న. శ్మశానము, ఒలి
కిమిట్ట. [బుట్టినవాఁడు.
पितृव्य పితృవ్య, పు. తండ్రితోడఁ
पित्त పిత్త, న. ధాతువిశేషము; పైత్యము.
पित्तल పిత్తల, న. ఇత్తడి. వి. పిచ్చె
గలది.
पित्र्य పిత్ర్య, వి. తండ్రిది. [గలది.
पित्सत् పిత్సత్, పు. పక్షి. వి. పడనిచ్ఛ
पिधान పిధాన, న. మఱుఁగు; మూఁత.
पिनद्ध పినద్ధ, వి. కట్టఁబడినది; తొడుగఁ
బడినది. [లము; మట్టివాన.
पिनाक పినాక, పు. న. శివునివిల్లు; త్రిశూ
पिनाकिन् పినాకిన్, పు. శివుఁడు.
पिनाकिनी పినాకినీ, స్త్రీ. పెన్నయను
ఏఱు; వీణావిశేషము.
पिपठीष् పిపఠీష్, వి. చేఁదువఁ గోరు
వాఁడు.
पिपासा పిపాసా, స్త్రీ. నీరుత్రావనిచ్ఛ,
నీరువట్టు.
पिपासित పిపాసిత, వి. నీరుత్రావఁగోరు
వాఁడు. [చేవాఁడు.
पिपासु పిపాసు, వి. నీరుత్రావ నిచ్ఛిం
पिपीलिका పిపీలికా, స్త్రీ. చీమ.
पिपीली పిపీలీ, స్త్రీ. చీమ. [బాకు.
पिप्पल పిప్పల, న. జలము. పు. రావిచెట్టు;
पिप्पला పిప్పలా, స్త్రీ. పిప్పలిచెట్టు.
पिप्पलाशन పిప్పలాశన, పు. ఏనుఁగు.
पिप्पली పిప్పలీ, స్త్రీ. ఊషణవృక్షము;
రావిచెట్టు.
पिप्लु పిప్లు, పు. పుట్టుమచ్చ. [గలది.
पिल्ल పిల్ల, పు. తడికన్ను; వి. తడికన్ను
पिल्लाक పిల్లాక, పు. పక్షిపిల్ల.
पिशङ्ग పిశఙ్గ, పు. కపిలవర్ణము. వి.
కపిలవర్ణము గలది. [ము; పిల్లి.
पिशाच పిశాచ, పు. దేవయోనివిశేష
पिशाची పిశాచీ, స్త్రీ. స్త్రీపిశాచము;
జటామాంసి.
पिशित పిశిత, న. మాంసము.
पिशुन పిశున, పు. నారదుఁడు; కాకి.
న. కుంకుమపువ్వు. వి. కొండెకాఁ

డు; దుష్టుఁడు; లోభి; పీడించే వాఁడు. [కొండబెండ.

पिशुना పిశునా, స్త్రీ. స్పృక్క;

पिष्ट పిష్ట, న. పిండి; సీసము. వి. పొడి చేయఁబడినది. [న. నూఁబోఁడి.

पिष्टक పిష్టక, పు. అప్పము; పిండివంట.

पिष्टचक्र పిష్టచక్ర, న. గారె; అతి రసము.

पिष्टपचन పిష్టపచన, న. పిండివంట చేసెడుపాత్రము, బూరెల మూకుడు. [డితోఁ జేయఁబడినపశువు.

पिष्टपशु పిష్టపశు. పు. యజ్ఞార్థము పిం

पिष्टात పిష్టాత, పు. వస్త్రములకు వాసన కట్టెడు బుక్కాము. [గుడ్డలపొడి.

पिष्टाकत పిష్టాతక, పు. వాసనకట్టు

पिष्टिक పిష్టిక. న. అప్పము.

पिहित పిహిత, వి. కప్పఁబడినది.

पी

पी పీ, స. క్రి. ౪. ఆ. త్రాగుట.

पीठ పీఠ, పు. పీఁట; మఠాధికారి యొక్క స్థానము; సింహాసనము.

पीठमर्द పీఠమర్ద, పు. శృంగారనాయక సచివులలో నొకఁడు.

पीठिका పీఠికా, స్త్రీ. గ్రంథము మొదట వ్రాసెడుదానిపుట్టు పూర్వోత్తరము.

पीठी పీఠీ, స్త్రీ. పీఁట.

पीड् పీడ్, స. క్రి. ౧౦. ఉ. బాధించుట; అవగాహనము చేసి కొనుట.

पीडन పీడన, న. పరులచేఁ గలుగు రాయిడి.

पीडा పీడా, స్త్రీ. బాధ; కరుణ; సిగదండ; సరళవృక్షము.

पीडित పీడిత, వి. పీడింపఁబడినది; పిసుకఁబడినది.

पीड्यमान పీడ్యమాన, వి. పీడింపఁబడుచున్నది.

पीत పీత, పు. పసుపువర్ణము; ఎంద్రకాయ. వి. త్రాగఁబడినది; పచ్చనిది. [వడచెట్టు.

पीतक పీతక, పు. పచ్చపూవుల యా

पीतदारु పీతదారు, పు. దేవదారు వృక్షము. [వృక్షము.

पीतद्रु పీతద్రు. పు. మ్రానిపసుపు; సరళ

पीतन పీతన, న. కుంకుమపువ్వు; హరిదళము; దేవదారువృక్షము. పు. అంబాళపుచెట్టు. [పిచ్చుక.

पीतमुण्ड పీతముణ్డ. పు. పచ్చశల

पीतसार పీతసార, పు. వేఁగిసచెట్టు; నల్లచందనము.

पीतसालक పీతసాలక, పు. వేఁగిసచెట్టు.

पीता పీతా, స్త్రీ. పసుపు.

पीताम्बर పీతామ్బర, పు. విష్ణువు. వి. పీతవస్త్రముగలవాఁడు. [ము.

पीति పీతి, పు. గుఱ్ఱము. స్త్రీ. పాన

पीथ. పీథ, పు. నిప్పు; వెన్న; పాలు.

पीन పీన, న. సంతోషము. పు.చెమట. వి. బలిసినది. [సెము.

पीनस పీనస, పు. రోగవిశేషము, పడి

पीनस्कन्ध పీనస్కన్ధ, పు. అడవిపంది.

पीनाह పీనాహ, పు. ఇటికమొదలగు వానిచేతకట్టఁబడిన నూతివాతికట్టు, తాగాఁడి. [గల యావు.

पीनोघ्नी పీనోఘ్నీ, స్త్రీ. పెద్దపొదుఁగు

पीयु పీయు, పు. కాలము; గుడ్లగూబ.

पीयूष పీయూష,న. అమృతము;జున్నుపాలు. [చుట.

पील् పీల్, స. క్రి. ౧. ప. అడ్డగిం

पीलु పీలు, పు. గొలుగుచెట్టు; పరమాణువు; బాణము; పుష్పము; తాటిచెక్క; ఏనుఁగు.

पीलुक పీలుక, పు. పక్షిపిల్ల.

पीलुपर्णी పీలుపర్ణీ, స్త్రీ. దొండతీఁగ; చేఁగచెట్టు.

पीलुवादिन् పీలువాదిన్, పు. ఒకమతమువాఁడు. [మగుట.

पीव् పీవ్. అ. క్రి. ౧. ప. స్థూల

पीवन् పీవన్, వి. బలిసినది.

पीवर పీవర, పు. తాఁబేలు. వి. క్రొవ్వినది; బలిసినది.

पीवरी పీవరీ, స్త్రీ. పెద్దపీఁచర.

पु

पुंश्चली పుంశ్చలీ, స్త్రీ. జారుటాలు.

पुंस् పుంస్, పు. (పుమాన్)పురుషుఁడు.

पुक्कस పుక్కస, పు. మాలవాఁడు.

पुङ्ख పుఙ్ఖ, పు. బాణముక్రిందిచివర; పింజె. [ముగాఁ జేయఁబడినది.

पुङ्खित పుఙ్ఖిత, వి. పుంఖానుపుంఖ

पुङ्गव పుఙ్గవ, పు. ఎద్దు; ఓషధివిశేషము. వి. శ్రేష్ఠుఁడు.

पुच्छ పుచ్ఛ, పు.న.తోఁక; వెనుకప్రక్క.

पुञ्ज పుఞ్జ, పు. రాశి, ప్రోగు.

पुट् పుట్, స. క్రి. ౬. ప. కౌఁగిలించుట.

पुट् పుట్, అ. క్రి. ౧౦. ఉ. పలుకుట; ప్రకాశించుట.

पुट పుట, పు. న. పూలబుట్ట; దొప్ప; గుజ్జు పురాలిగొరిజె; మడత; లోతులేని చేతిగుంట; మూఁత; ఔషధము చేయుటకై చేర్పఁబడిన రెండు డిప్పలు.

पुटपाक పుటపాక, పు. పుటము పెట్టుట.

पुटभेद పుటభేద, పు. ఊఁట; బుగ్గ; ఏటి వంపు; పట్టణము.

पुटभेदन పుటభేదన, న. పట్టణము.

पुटित పుటిత, న. దోసిలి, వి. కుట్టఁబడినది; దొప్పగాఁ జేయఁబడినది.

पुटी పుటీ, స్త్రీ. పూలబుట్ట; దొప్ప.

पुण्ड् పుణ్డ్; స. క్రి. ౧. ప. ఖండించుట.

पुण्डरीक పుణ్డరీక, న. తెల్లదామర; తెల్లగొడుగు; తీర్థవిశేషము. పు. ఆగ్నేయ దిక్కునందలి యేనుఁగు; పెద్దపులి; కప్పు; తియ్యమామిడి; తెల్లపొడలు; ఒకానొకముని; ఒక నిఘంటుకర్త.

पुण्डरीकाक्ष పుణ్డరీకాక్ష, పు. విష్ణువు.

पुण्ड्र పుణ్డ్ర, పు. నలుపుగలసిన యెఱ్ఱ చెఱుకు; నుదుటినామము; వంగదేశము; పువ్వులగురి వెంద; పురుగు; ఒకరాక్షసుఁడు. [వింద.

पुण्ड्रक పుణ్డ్రక, పు. పూవుల గురు

पुण्य పుణ్య, న. ధర్మము; సుకృతము. వి. పవిత్రము; మనోజ్ఞము.

पुण्यक పుణ్యక, న. ఉపవాసాదిరూపవ్రతము.

पुण्यजन పుణ్యజన, పు. నైరృతి; రాక్షసుఁడు; యక్షుఁడు; పుణ్యాత్ముఁడగు మనుష్యుడు. [రుఁడు.

पुण्यजनेश्वर పుణ్యజనేశ్వర, పు. కుబే

पुण्यभूमि పుణ్యభూమి, స్త్రీ. వింధ్యమునకును హిమవత్పర్వతమునకును మధ్యదేశము, ఆర్యావర్తము.

पुण्यलोक పుణ్యలోక, పు. స్వర్గము.

पुण्यवत् పుణ్యవత్, వి. ధార్మికుఁడు; సుకృతి. [బడినవాఁడు.

पुण्यश्लोक పుణ్యశ్లోక, వి. కొనియాడఁ

पुण्यस्त्री పుణ్యస్త్రీ, స్త్రీ. భర్తగలయాఁడుది; మంచియిల్లాలు. [రూపుఁడు.

पुण्यात्मन् పుణ్యాత్మన్, వి. పుణ్యస్వ

पुण्याह పుణ్యాహ, న. పుణ్యదినము; పుణ్యాహవాచనము.

पुण्याहवाचन పుణ్యాహవాచన, న. అశుద్ధినివారకకర్మము.

पुत्तलिका పుత్తలికా, స్త్రీ. దంతకాష్ఠాదులచేఁ చేయఁబడినబొమ్మ; సున్నపుగచ్చుతోఁ చేసినబొమ్మ.

पुत्तली పుత్తలీ, స్త్రీ. బొమ్మ.

पुत्तिका పుత్తికా, స్త్రీ. తేనెటీఁగ, చెదలుపురుగు.

पुत्र పుత్ర, పు. కొడుకు. [వాఁడు.

पुत्रक పుత్రక, పు. కొడుకు; చిన్నపిల్ల

पुत्रकामेष्टि పుత్రకామేష్టి, స్త్రీ. కొడుకుపుట్టుటకై చేయునొకయజ్ఞము.

पुत्रिका పుత్రికా, స్త్రీ. కూఁతురు; బొమ్మ; నకలు. [యాఁడుది.

पुत्रिणी పుత్రిణీ, స్త్రీ. కొడుకుగల

पुत्री పుత్రీ, స్త్రీ. కూఁతురు.

पुत्रेषणा పుత్రేషణా, స్త్రీ. పుత్త్రునికై కోరిక, ఈషణత్రయములలో నొకటి.

पुद्गल పుద్గల, పు. పదార్థము; శరీరము; ఆత్మ; పరమాణువు. [మాఱు.

पुनः पुनर् పునః పునర్, అ. పలు

पुनर् పునర్, అ. మరల.

पुनर्नव పునర్నవ, పు. గోరు.

पुनर्नवा పునర్నవా, స్త్రీ. గలిజేరు.

पुनर्भव పునర్భవ, పు. గోరు; సంసారము. వి. మరలఁబుట్టినది.

पुनर्भवा పునర్భవా, స్త్రీ. చంద్రకళ.

पुनर्भू పునర్భూ, స్త్రీ. మాఱుమనువువి, దిధిషువు.

पुनर्वसु పునర్వసు, పు. ఒకనక్షత్రము; విష్ణువు; శివుఁడు; కాత్యాయనముని.

पुनश्चरण పునశ్చరణ, న. మంత్రముయొక్క పునః పునః పఠనము.

पुनस्संस्कार పునస్సంస్కార, పు. రెండవసారిచేయు ఉపనయనాది సంస్కారము.

पुनस्सन्धान పునస్సన్ధాన, న. విచ్ఛిన్నమైపోయిన యగ్నిని మరల హోమగుండమునందుఁగూర్చుట; గర్భాధానము.

पुनीत పునీత, వి. పవిత్రుఁడు.

पुन्नाग పున్నాగ, పు. సురపొన్న; ఇంద్రునియేనుఁగు; పురుషశ్రేష్ఠుఁడు; తెల్లగలువ; జాజికాయ.

पुर् పుర్, అ. క్రి. ఉ. ప. ముందు నడచుట.

पुर పుర, న. పట్టణము; పాటలీపుత్రము; శరీరము; ఇల్లు; మేడ; మూఁడు. పు. గుగ్గిలపుఁజెట్టు.

पुरट పురట, న. బంగారు.

पुरतस् పురతస్, అ. ముందర; ఎదురు.

पुरद्वार పురద్వార, న. గోపురము.

पुरन्दर పురన్దర, పు. ఇంద్రుఁడు.

पुरन्ध्री పురన్ధ్రీ, స్త్రీ. ఆఁడుది; కుటుంబముగల ఆఁడుది.

पुरश्चरण పురశ్చరణ, న. ప్రారంభము నందు చేయుకర్మము; హోమము చేయుచు దేవతపేరు మాటిమాటికి నుచ్చరించుట. [ఎదురు.

पुरस् పురస్ అ. ముందు; మొదలు;

पुरस्कार పురస్కార, పు. ముందిడుట; పూజనము; సన్మానము; తడుపుట; పరిగ్రహించుట; శత్రువు నాక్రమించుట. అపదూఱుపడుట.

पुरस्कृत పురస్కృత, వి. ముందిడఁబడినది; పూజింపఁబడినది; సన్మానింపఁబడినది.

पुरस्कृति పురస్కృతి, స్త్రీ. పురస్కారము. [తూర్పు; మొదలు; ఎదురు.

पुरस्तात् పురస్తాత్, అ. ముందర;

पुरस्सर పురస్సర, వి. ముందు నడచువాఁడు.

पुरहर పురహర, పు. శివుఁడు.

पुरा పురా, అ. సమీపము; గతించిన కాలము. [ముందు చేయఁబడినది.

पुराकृत పురాకృత, వి. పూర్వజన్మ

पुराण పురాణ, న. బ్రాహ్మము మొదలగు గ్రంథము; పదునెనిమిది. వి. పురాతనము. [నాఁటిది.

पुरातन పురాతన, వి. బహుదినముల

पुरारि పురారి, పు. శివుఁడు.

पुरावलोकन పురావలోకన, న. మరల చూచుట; తిరిగి చేదువుట.

पुरावृत्त పురావృత్త, న. తొల్లిటికథ, ఇతిహాసము.

पुरी పురీ, స్త్రీ. పట్టణము. [గునాడి.

पुरीतत् పురీతత్, న. ప్రేగు, ఒకవిధము

पुरीष పురీష, న. మలము [నొకరాజు.

पुरु పురు, వి. అధికము. పు. తల; ఒకా

पुरुभू పురుభూ, వి. మిక్కుటము.

पुरुष పురుష, పు. మనుష్యుఁడు; సాంఖ్యజీవుఁడు; పరమాత్మ; సురపున్న; క్రియావిభక్తుల సంజ్ఞ; శాస్త్రము.

पुरुषकार పురుషకార, పు. పురుష ప్రయత్నము.

पुरुषायित పురుషాయిత, న. ఉపరతి.

पुरुषार्थ పురుషార్థ, పు. పురుష ప్రయోజనము.

पुरुषोत्तम పురుషోత్తమ, పు. మహా విష్ణువు; శివుఁడు. వి. పురుష శ్రేష్ఠుఁడు.

पुरुह्व పురుహూ, వి. మిక్కుటము.

पुरुहूत పురుహూత, పు. ఇంద్రుఁడు.

पुरोग పురోగ, వి. ముందు నడచే వాఁడు. [వాఁడు.

पुरोगम పురోగమ, వి. ముందునడచే

पुरोगामिन् పురోగామిన్, వి. ముందునడచేవాఁడు.

पुरोडाश పురోడాశ, పు. యజ్ఞార్థమైన అపూపము; హుతశేషము; సోమ లతరసము. [డు.

पुरोधस् పురోధస్, పు. పురోహితుఁ

पुरोभागिन् పురోభాగిన్, వి. దోషము నె వెదకువాఁడు.

पुरोहित పురోహిత, పు. మంచిచెడ్డలను తెలుపుచు వైదికకర్మలను చే యించేనాచార్యుఁడు, ఒజ్జే.

पुर्व् పుర్వ్, స. క్రి. ౧. ప. పూరించుట. ౧౦. ఉ. వసించుట.

पुल्ह పుల్, అ. క్రి. ౧౦. ఉ. కూడుట; మహత్త్వము నందుట. [ము.

पुल పుల, పు. గగుర్పాటు. వి. విపుల

पुलक పులక, పు. పులగము; పురుగు; మణిదోషవిశేషము; గజకబళము; నులిపురుగు; చెట్లమీఁది నల్లనిపురుగు; గగుర్పాటు; వజ్రమణి.

पुलाक పులాక, పు. అన్నపుమెతుకు; పొల్లు; సంక్షేపము; గంజి.

पुलिन పులిన, న. ఇసుకదిన్నె.

पुलिन्द పులిన్ద, పు. మ్లేచ్ఛుఁడు; బోయవాఁడు; ఒకదేశము. [భార్య.

पुलोमजा పులోమజా, స్త్రీ. ఇంద్రుని

पुलोमजित् పులోమజిత్, పు. ఇంద్రుఁడు. [వాఁడు; నీచుఁడు.

पुल्कश పుల్కశ, పు. బోయ; మాల

पुल्कस పుల్కస, పు. బోయవాఁడు; మాలవాఁడు; అధముఁడు.

पुल्लिङ्ग పుల్లిఙ్గ, న. పురుషుని దెలుపు. శబ్దము.

पुष् పుష్, స. క్రి. ౧-౪-౯. ప. పోషించుట, (పోషతి; పుష్యతి; పుష్ణాతి). [చుట.

पुष् పుష్, స. క్రి. ౧౦. ఉ. ధరిం

पुषित పుషిత, వి. పోషింపఁబడినది.

पुष्कर పుష్కర, న. కత్తివాదర; మెట్ట తామరదుంప; ఆకాశము; జలము;

తామర; తొండముచివర; బాణము; ఒకద్వీపము; తీర్థవిశేషము. పు. ఒకరాజు; వరుణసుతుఁడు; బెగ్గురుపక్షి; సర్పవిశేషము; వాద్యముఖము; పండ్రెండు; యుద్ధము.

पुष्करजटा పుష్కరజటా. స్త్రీ. తామరదుంప.

पुष्करा పుష్కరా, స్త్రీ. మెట్టతామర.

पुष्कराह्व పుష్కరాహ్వ, పు. బెగ్గురుపక్షి.

पुष्करिणी పుష్కరిణీ, స్త్రీ. ఆడేనుఁగు; కోనేఱు; తామరకొలను.

पुष्करिन् పుష్కరిన్, పు.మగయేనుఁగు.

पुष्कल పుష్కల, వి. శ్రేష్ఠము; అధికము; సమృద్ధము.

पुष्ट పుష్ట, వి. పోషింపఁబడినది; బలిసినది.

पुष्टि పుష్టి, స్త్రీ. పోషణము; బలుపు; సమృద్ధి.

पुष्प् పుష్ప్, అ. క్రి. ౪. ప. వికసించేట.

पुष्प పుష్ప, న. పూవు; స్త్రీరజస్సు; మాచిపత్రి; గండీవనపుచెట్టు.

पुष्पक పుష్పక, న. కుబేరునివిమానము; రత్నకంకణము; కుంపటి; కుసుమాంజనము. పు. కృష్ణనిగుఱ్ఱములలో నొకటి.

पुष्पकेतु పుష్పకేతు, పు. మన్మథుఁడు. న. కుసుమాంజనము.

पुष्पदन्त పుష్పదన్త, పు. వాయువుదిక్కునందలి యేనుఁగు; ఒకవిద్యాధరుఁడు.

पुष्पधन्वन् పుష్పధన్వన్, పు. మన్మథుఁడు.

पुष्पन्धय పుష్పన్ధయ, పు. తుమ్మెద.

पुष्पपुट పుష్పపుట, పు. అభినయహస్తవిశేషము.

पुष्पफल పుష్పఫల, పు. వెలఁగచెట్టు.

पुष्पमञ्जरी పుష్పమఞ్జరీ, స్త్రీ. పూగుత్తి, బ. ధాన్యవిశేషము.

पुष्परथ పుష్పరథ, పు. క్రీడాయోగ్యమగురథము.

पुष्परस పుష్పరస, పు. పూఁదేనె.

पुष्पलाविका పుష్పలావికా, స్త్రీ.పూలుకట్టియమ్మునాఁడుది.

पुष्पलिह् పుష్పలిహ్, పు. తుమ్మెద.

पुष्पवती పుష్పవతీ, స్త్రీ. రజస్వల, ముట్టుది.

पुष्पवन्तौ పుష్పవన్తౌ, పు. ద్వి. సూర్యచంద్రులు.

पुष्पवाटिका పుష్పవాటికా, స్త్రీ. పూలతోఁట.

पुष्पशर పుష్పశర, పు. మన్మథుఁడు.

पुष्पसमय పుష్పసమయ, పు. వసంత ఋతువు.

पुष्पसार పుష్పసార, పు. తేనె.

पुष्पिका పుష్పికా, స్త్రీ. దంతమలము; లింగమలము. [స్వల.

पुष्पिणी పుష్పిణీ, స్త్రీ. ముట్టుది, రజ

पुष्पित పుష్పిత, వి. పూచినది.

पुष्य పుష్య, పు. పుష్యమీనక్షత్రము, పౌషమాసము; పుష్యరాగము; కలియుగము. [లో నొకటి.

पुष्यमी పుష్యమీ, స్త్రీ. నక్షత్రముల

पुष्यराग పుష్యరాగ, పు. శ్వేతమణి విశేషము.

पुस्त పుస్త, న. మగ్గము; పుస్తకము; మాంసపు చెక్కిలము; లప్పము వేయుట మొదలగు.శిల్పులపని.

पुस्तक పుస్తక, న. లిఖితపత్రసంపుటము, లేక ముద్రితపత్రసంపుటము; గ్రంథము.

पू

पू పూ, స. క్రి. ౧. ఆ.౯.ఉ. తూర్పెత్తుట; శుద్ధిచేయుట(పవతే-పునాతి, పునీతే).

पूग పూగ, న. పోఁక. పు. పోఁకమ్రాను; ప్రోగు; గంగరావిచెట్టు.

पूगीफल పూగీఫల, న. వక్క.

पूज् పూజ్. స. క్రి. ౧౦. ప. పూజించుట; భూషించుట.

पूजक పూజక, వి. అర్చకుఁడు.

पूजन పూజన, న. పూజించుట; గౌరవించుట.

पूजा పూజా, స్త్రీ. అర్చన, సపర్య.

पूजित పూజిత, వి. పూజింపఁబడినవాఁడు. పు. వేలుపు.

पूजितव्य పూజితవ్య, వి. పూజ్యుఁడు.

पूज्य పూజ్య. వి. పూజింపఁదగినవాఁడు. పు. మామ.

पूज्यपाद పూజ్యపాద, వి. గౌరవముగలవాఁడు.

पूत పూత, వి. తూర్పెత్తినది; పరిశుద్ధమైనది; వడకట్టఁబడినది.

पूतन పూతన, పు. గజవిశేషము.

पूतना పూతనా, స్త్రీ. ఒకానొకరాక్షసి; కరకచెట్టు. [పూతిమార్జాలము.

पूतिक పూతిక, పు. నెమిలడుగుచెట్టు;

पूतिकचा పూతికచా, స్త్రీ. పునుఁగు.

पूतिकरज పూతికరజ, పు. నెమిలడుగు చెట్టు. [చెట్టు; పునుఁగు.

पूतिका పూతికా, స్త్రీ. కొమ్మనగొట్టెపిండి

पूतिकाष्ठ పూతికాష్ఠ, న. దేవదారు వృక్షము; సరళవృక్షము.

पूतिगन्ध పూతిగన్ధ, పు. దుర్గంధము.

पूतिगन्धि పూతిగన్ధి, పు. దుర్వాసన.

पूतिदारु పూతిదారు, పు. దేవదారు వృక్షము. [చెట్టు.

पूतिफली పూతిఫలీ, స్త్రీ. కారుగచ్చె

पूत्यण्ड పూత్యణ్డ, పు. కస్తురిమెకము.

पूप పూప, పు. పిండివంట; భక్ష్యము.

पूपलिका పూపలికా, స్త్రీ. అపూపము, పిండివంట. [పీనుఁగు.

पूय పూయ, న. చీము; జోదము;

पूर् పూర్. స. క్రి. ౧౦. ఉ. నిండించుట.

पूर् పూర్, స్త్రీ. పట్టణము.

पूर పూర, పు. జలప్రవాహము; భక్ష్యము; వ్రణసంశుద్ధి; గలిజేరు.

पूरक పూరక, పు. ఊపిరిపూరించుట. వి. నించేనది.

पूरण పూరణ, న. నించుట; గుణించుట; కుడుము మొదలగు పిండివంటలో పలపెట్టెడు బెల్లము వేసి కలిపినపప్పు ముద్ద; గలిజేరు. వి. నిండించేనది.

पूरणी పూరణీ, స్త్రీ. పేక; బూరుగు చెట్టు.

पूरिका పూరికా, స్త్రీ. బూరె; పూరీ.

पूरित పూరిత, వి. నింపఁబడినది; గుణింపఁబడినది.

पूरुष పూరుష, పు. మనుష్యుఁడు.

पूर्ण పూర్ణ, న. వింటినారిని చెవిదాఁక లాగుట. వి. నిండినది; సమస్తము; శక్తికలది.

पूर्णगर्भ పూర్ణగర్భ, పు. బూరెలు.

पूर्णपात्र పూర్ణపాత్ర, న. వస్తుసంపూర్ణపాత్రము; దోఁపు. [యాగము.

पूर्णमास పూర్ణమాస, పు. పున్నమనాఁటి

पूर्णा పూర్ణా, స్త్రీ. తిథివిశేషము; పున్నమ.

पूर्णानक పూర్ణానక, న. ఉత్సవకాలమునందు సంతోషముచేత వస్త్రాభరణాదికమును దోఁచుట; తప్పెట.

पूर्णिमा పూర్ణిమా, స్త్రీ, పౌర్ణమాసి, పున్నమ.

पूर्त పూర్త. న. ధర్మకార్యము; పాలనము. వి. నింపఁబడినది; కప్పఁబడినది.

पूर्व పూర్వ, వి. మొదటిది; మొదటి దిక్కుది; మొదటిచోటుది; ముందటికాలముది. పు. మొదటివారు, పూర్వులు.

पूर्वगङ्गा పూర్వగఙ్గా, స్త్రీ. నర్మదానది.

पूर्वज పూర్వజ, వి. మొదటఁబుట్టినది. పు. అన్న. [ముందుఁబుట్టినది.

पूर्वजा పూర్వజా, స్త్రీ. అక్క. వి.

पूर्वदेव పూర్వదేవ, పు. రాక్షసుఁడు, తొలివేల్పు. [పక్షము.

पूर्वपक्ष పూర్వపక్ష, పు. వాదము; శుక్ల

पूर्वपर्वत పూర్వపర్వత, పు. తూర్పుకొండ, ఉదయాద్రి.

पूर्वफल्गुनी పూర్వఫల్గునీ, స్త్రీ. ఒకనక్షత్రము. [నక్షత్రము.

पूर्वभद्रपद పూర్వభద్రపద, పు. ఒక

पूर्वरङ्ग పూర్వరఙ్గ, పు. నాటకమునకు మొదలు. [దిక్కు.

पूर्वा పూర్వా, స్త్రీ. తూర్పు, తొలి

पूर्वाषाढा పూర్వాషాఢా, స్త్రీ. ఒక నక్షత్రము. [గము, లేఁబగలు.

पूर्वाह्ण పూర్వాహ్ణ, పు. దినపూర్వభా

पूर्वेद्युस् పూర్వేద్యుస్, అ. తొలినాఁడు, నిన్న.

पूर्वोत्तर పూర్వోత్తర. న. ముందువెనుకలు.

पूर्वोत्तरा పూర్వోత్తరా, స్త్రీ. ఈశాన్యదిగ్భాగము. [ముగఁజేర్చుట.

पूल् పూల్. స. క్రి. ౧౦. ఉ. మొత్త

पूल పూల, పు-న. గడ్డిమోపు; పత్తి.

पूषन् పూషన్, పు. సూర్యుఁడు.

पृ

पृ పృ, స. క్రి. 3. ప. రక్షించుట; నించుట-పిపర్తి.

पृक्का పృక్కా, స్త్రీ. పిక్కచెట్టు.

पृक्था పృక్థా, స్త్రీ. ఆస్తి.

पृक्त పృక్త, వి. కూడుకొన్నది; స్పృశింపఁబడినది; నింపఁబడినది. న. ఆస్తి; భాగ్యము. [ధము.

पृक्ति పృక్తి, స్త్రీ. స్పర్శము; సంబం

पृच् పృచ్. అ. క్రి. ౨. ఆ-అ. క్రి. ౭. ప. కలియుట. (పృక్తే; పృణక్తి.)

पृच्छक పృచ్ఛక, పు. అడుగువాఁడు.

पृच्छा పృచ్ఛా, స్త్రీ. ప్రశ్నము, అడుగుట.

पृतना పృతనా, స్త్రీ. సేన; కరక్కాయ.

पृतनाषाह् పృతనాషాహ్, పు. ఇంద్రుఁడు.

पृथक् పృథక్, అ. ప్రత్యేకము; వేఱు.

पृथक्पर्णी పృథక్పర్ణీ, స్త్రీ. కోలపొన్న చెట్టు. [ర్ఖుఁడు; పాపి.

पृथग्जन పృథగ్జన, పు. నీచుఁడు; మూ

पृथग्विध పృథగ్విధ, వి. పెక్కువిధములు గలది.

पृथा పృథా, స్త్రీ. కుంతీదేవి.

पृथिवी పృథివీ, స్త్రీ. భూమి.

पृथिवीपति పృథివీపతి, పు. రాజు; యముఁడు; ఓషధివిశేషము.

पृथु పృథు, పు. అగ్ని; ఒకరాజు. పు. స్త్రీ. నల్లజీలకఱ్ఱ; ఇంగువమ్రాను. వి. విరివియైనది, గొప్పది.

पृथुक పృథుక, పు. పిల్ల; అడుకులు.

पृथुरोमन् పృథురోమన్, పు. చేఁప. వి. పెద్దవెండ్రుకలుగలది.

पृथुल పృథుల, వి. విరివియైనది.

पृथ्वी పృథ్వీ, స్త్రీ. పుడమి; ఇంగువమ్రాను; నల్లజీలకఱ్ఱ. వి. విరివియైనది.

पृथ्वीका పృథ్వీకా; స్త్రీ. పెద్దయేలకులు. [పులి; చిఱుతపులి.

पृदाकु పృదాకు, పు. పాము; తేలు;

पृश्नि పృశ్ని, పు. కిరణము; బోయవాఁడు. వి. సన్ననిశరీరముగలవాఁడు; బలహీనుఁడు. [చెట్టు.

पृश्निपर्णी పృశ్నిపర్ణీ, స్త్రీ. కోలపొన్న

पृषत् పృషత్, పు. దుప్పి. న. నీటిబొట్టు. వి. బ్రహ్మబిందువుతోఁ గూడినది.

पृषत పృషత, పు. దుప్పి; నీటిబొట్టు. వి. బ్రహ్మబిందువుతోఁగూడినది.

पृषत्क పృషత్క, పు. బాణము.

पृषदंशक పృషదంశక, పు. పిల్లి.

पृषदश्व పృషదశ్వ, పు. వాయువు.

पृषदाज्य పృషదాజ్య, న. పెరుఁగుతోఁ గలిపిననెయ్యి.

पृष्ट పృష్ట, వి. అడుగఁబడినది.

पृष्टि పృష్టి, స్త్రీ. తాఁకుడు; కిరణము.

पृष्ठ పృష్ఠ, పు. మూఁడి; వీఁపు; వెనుకప్రక్క; యజ్ఞసంబంధిస్తోత్రవిశేషము.

पृष्ठचक्षुष् పృష్ఠచక్షుష్, పు. పీత.

पृष्ठमांसादन పృష్ఠమాంసాదన, న. కడచిన పనికి చింతించుట. [పూస.

पृष्ठवंशाधर పృష్ఠవంశాధర, పు. ముడ్డి

पृष्ठास्थि పృష్ఠాస్థి, న. వెన్నెముక.

पृष्ठ्य పృష్ఠ్య, న. పృష్ఠములనెడి యా

జ్ఞ సంబంధి స్తోత్రవిశేషముల సమూహము. పు. మోపు మోసెడు గుఱ్ఱము.

पृ

पृ పృ, స. క్రి. 3. ౯. ప. ౧౦. ఉ. ౧. ప. రక్షించుట; నించుట; పోషించుట. (పిపర్తి; పృణాతి; పారయతి, తే; పరతి)

पे

पेचक పేచక, పు. గుడ్లగూబ; ఏనుఁగుతోఁక మొదలు; పైదానిసమీపము.

पेचकिन् పేచకిన్, పు. ఏనుఁగు.

पेटक పేటక, పు. పెట్టె.

पेटा పేటా, స్త్రీ. పెట్టె.

पेटिक పేటిక, న. సమూహము, గుంపు.

पेटिका పేటికా, స్త్రీ. పెట్టె; సమూహము.

पेटी పేటీ, స్త్రీ. పెట్టె.

पेय పేయ, న. నీళ్లు; పాలు. పు. తేట; గంజి. వి. త్రావఁదగినది.

पेरा పేరా, స్త్రీ. భూమి.

पेरु పేరు, పు. సూర్యుఁడు; సముద్రము.

पेरोज పేరోజ, న. క్షుద్రమణివిశేషము.

पेलव పేలవ, వి. పలుచనిది; సత్తు లేనిది.

पेशल పేశల, పు. కోయిల; రోఁకలి. వి. నేర్పుగలది; చక్కనిది.

पेशि పేశి, స్త్రీ. కత్తియొఱ; మాంసపు ముద్ద.

पेशी పేశీ. స్త్రీ. గ్రుడ్డు.

पेशीकोश పేశీకోశ, పు. గ్రుడ్డు.

पेषण పేషణ, న. నూఱుట.

पेषणी పేషణీ, స్త్రీ. నూఱెడురాయి, సన్నెకల్లు.

पै

पैङ्गराज పైఙ్గరాజ, పు. ఒకవిధమగు పాము.

पैठर పైఠర, వి. కుండయందు వండఁబడిన పిండివంట.

पैठा పైఠా. స్త్రీ. ఆఁడువారిపైఁట.

पैण् పైణ్, స. క్రి. ౧. ప. వెళ్లుట; పంపుట; కౌఁగిలించుట.

पैतामह పైతామహ, వి. పితామహ సంబంధమైనది. [పితృశ్రాద్ధము.

पैतृक పైతృక, వి. పితృసంబంధమైనది;

पैतृष्वसीय పైతృష్వస్రీయ, వి. మేనత్తకొడుకు. [త్తకొడుకు.

पैतृष्वसेय పైతృష్వస్రేయ, పు. మేన

पैत्त పైత్త, వి. పిత్తమువలనఁ గలిగిన వ్యాధి.

पैत्य పైత్య, వి. పిత్తము; పిచ్చి.

पैत्र పైత్ర, వి. పితృసంబంధమైనది.

पैशाच పైశాచ, పు. ఒక విధమగు వివాహము. వి. పిశాచసంబంధమైనది.

पैशुन्य పైశున్య, న. కొండెకానితనము; దుర్మార్గము. [కల్లు.

पैष्टिक పైష్టిక, వి. అట్టు; ఒకవిధమగు

पो

पोगण्ड పోగణ్డ, వి. వికలమైన శరీరముగలవాఁడు.

पोटकी పోటకీ, స్త్రీ. గానుగ.

पोटगल పోటగల, పు. కిక్కసకసపు; జెల్లు; చేఁప. [దుది; దాసి.

पोटा పోటా, స్త్రీ. మీసముగలయాఁ

पोट्टली పోట్టలీ, స్త్రీ. పొట్లము.

पोढ పోఢ, న. పండుపోఁక.

पोत పోత, పు. పిల్ల; పదేండ్ల యేనుఁగు; ఓడ; ఇంటిచోటు; వస్త్రము.

पोतधान పోతధాన, న. చేఁపలసమూహము. [గాఁడు.

पोतवणिज् పోతవణిజ్, పు. ఓడబేర

पोतवाह పోతవాహ, పు. ఓడగడుపువాఁడు, తండేలు. [గుంపు.

पोताधान పోతాధాన, న. చేఁపపిల్లల

पोत्र పోత్ర, న. పందిమూతి; నాఁగేటికొన; వస్త్రము.

पोत्रिन् పోత్రిన్, పు. పంది.

पोथ పోథ, పు. తిమింగిలము.

पोषक పోషక, వి. కాపాడువాఁడు.

पोषण పోషణ, న. పోషించుట.

पोष्टृ పోష్టృ, వి. పోషించువాఁడు.

पोष्य పోష్య, వి. పోషింపఁదగినది.

पौ

पौगण्ड పౌగణ్డ, పు. బాలుఁడు.

पौण्डरीक పౌణ్డరీక, పు. ఒకానొక యజ్ఞము.

पौण्डर्य పౌణ్డర్య, న. పుండరీకమను గంధద్రవ్యవిశేషము.

पौतव పౌతవ, న. త్రాసు, మూర, తూము మొదలగుమానము.

पौत्र పౌత్ర, వి. మనుమఁడు, కొడుకుకొడుకు.

पौत्री పౌత్రీ, స్త్రీ. మనుమరాలు.

पौनः पुन्य పౌనఃపున్య, న. మరల మరలచెప్పుట.

पौर పౌర, పు. పురజనులు. న. కామంచిమొక్క. వి. పురమునందుఁబుట్టినది. [మూహము.

पौरलोक పౌరలోక, పు. పురజనులస

पौरस्त्य పౌరస్త్య, వి. మొదటిది; మొదటిదిక్కుది.

पौराणिक పౌరాణిక, పు. పురాణము తెలిసినవాఁడు; పురాణము చెప్పువాఁడు.

पौरिक పౌరిక, పు. పురజనుఁడు.

पौरुष పౌరుష, న. పురుషభావము; పురుషప్రయత్నము; పురుషవ్యాపారము; పరాక్రమము; ప్రతిజ్ఞ. వి. పురుషునిచేయెత్తుపొడుగు.

पौरुषेय పౌరుషేయ, న. పురుషుఁడు చేసినపని. [అధికారి.

पौरोगव పౌరోగవ, వి. వంటయింటి

पौरोहित्य పౌరోహిత్య, న. పురోహితుని కర్మము.

पौर्णमासी పౌర్ణమాసీ, స్త్రీ. పూర్ణిమ.

पौर्णिमा పౌర్ణిమా, స్త్రీ. పున్నమ.

पौर्वापर्य పౌర్వాపర్య, న. ముందు వెనుకలసంబంధము, క్రమము.

पौलस्त्य పౌలస్త్య, పు. కుబేరుఁడు; రావణుఁడు.

पौलि పౌలి, పు. గుగ్గిళ్లు, అభ్యూషము.

पौलोमी పౌలోమీ, స్త్రీ. శచీదేవి.

पौष పౌష, పు. పుష్యమాసము.

पौषी పౌషీ, స్త్రీ. పుష్యమాస పూర్ణిమ.

पौष्कर పౌష్కర, న. మెట్టతామర దుంప.

पौष्कल्य పౌష్కల్య, న. సమృద్ధి.

पौष्प పౌష్ప, వి. పుష్పముచేఁ జేయఁబడినది; పుష్పసంబంధమైనది.

पौष्पक పౌష్పక, న. కుసుమాంజనము.

पौस्न పౌస్న, న. పురుషసమూహము.

प्या

प्याट् ప్యాట్, అ. పిలుచుట, సంబోధనము.

प्र

प्रकट ప్రకట, వి. ప్రసిద్ధము; అధికము.

प्रकटन ప్రకటన, న. ప్రకటించుట.

प्रकटित ప్రకటిత, వి. ప్రకటింపఁబడినది.

प्रकम्पन ప్రకమ్పన, పు. వాయువు.

प्रकर ప్రకర, పు. సమూహము; న. అగలు, ఛేదించు.

प्रकरण ప్రకరణ, న. సమయము; (గ్రంథ)భాగము; నాటక భేదము.

प्रकर्ष ప్రకర్ష, పు. అతిశయము.

प्रकल्पित ప్రకల్పిత, వి. పన్నఁబడినది, ఉత్పాదితము.

प्रकाण्ड ప్రకాణ్డ, పు. న. చెట్టునడిమి నిడుఁగొమ్మ; చెట్టుబోదె. వి. ప్రశస్త వాచకము.

प्रकाम ప్రకామ, వి. ఇచ్చేవచ్చినట్లు; కోరిక; అధికము. [విధము.

प्रकार ప్రకార, పు. పోలిక; భేదము;

प्रकाश ప్రకాశ, పు. ఎండ; వెలుఁగు; తలయాడించుచు నవ్వెడి నవ్వు. వి. మిక్కిలి ప్రసిద్ధము; బయలుపడినది; సమానము.

प्रकिर ప్రకిర, వి. చెల్లఁదగినది.

प्रकीर्ण ప్రకీర్ణ, వి. వెదఁజల్లఁబడినది; వ్యాపించినది. [విరివి. పు. గుజ్జము.

प्रकीर्णक ప్రకీర్ణక, న. వింజామరము;

प्रकीर्य ప్రకీర్య, పు. నెమలియడుగు చెట్టు. వి. చెల్లఁదగినది.

प्रकृत ప్రకృత, వి. చేకొనఁగాఁ జేయఁబడినది; అప్పటికిఁ దగినది; ఈకాలము.

प्रकृति ప్రకృతి, స్త్రీ. ప్రత్యయము చేరకముందున్న శబ్దస్వరూపము; ఉపాదానకారణము; ఒకఛందస్సు; పౌరవర్గము; స్వభావము; సత్త్వాదిగుణ సామ్యావస్థ; అవ్యక్తము; మొదటిరూపు.

प्रकृतिस्थ ప్రకృతిస్థ, వి. సహజముగ నుండెడువాఁడు.

प्रकृष्ट ప్రకృష్ట, వి. గొప్పది.

प्रकोटी ప్రకోటీ, స్త్రీ. అల్లము.

प्रकोप ప్రకోప, పు. ముమ్మరము.

प्रकोष्ठ ప్రకోష్ఠ, పు. తొట్టికట్టు; ముంజేయి. [క్రమము; తరవాయి.

प्रक्रम ప్రక్రమ. పు. క్రమము; ఉప

प्रक्रान्त ప్రక్రాన్త, వి. ఆరంభింపఁబడినది; అతిక్రమింపఁబడినది.

प्रक्रिया ప్రక్రియా, స్త్రీ. అధికారము; ప్రకరణము; మేలైనకార్యము; పద్ధతి; నియతవిధి; శబ్దరూపమేర్పడిన విధము.

प्रक्वण ప్రక్వణ, పు. వీణాధ్వని.

प्रक्वाण ప్రక్వాణ, పు. వీణెమ్రోఁత.

प्रक्षालक ప్రక్షాళక, వి. చేకొనఁగాఁ గడుగువాఁడు.

प्रक्षालन ప్రక్షాలన, న. చేకొఁగా కడుగుట.

प्रक्षिप्त ప్రక్షిప్త, వి. చేకొఁగా విసరి వేయఁబడినది; చేర్పఁబడ్డది.

प्रक्षीण ప్రక్షీణ, వి. మిక్కిలి నశించినది. [విసరివేయుట.

प्रक्षेप-ण ప్రక్షేప-ణ, పు. చేకొఁగా

प्रक्ष्वेडन ప్రక్ష్వేడన, పు. ఇనుపబాణము.

प्रखर ప్రఖర, పు. గుఱ్ఱపుపక్కెర; కంచేరగాడిద; కుక్క. వి. మిక్కిలి కఱకైనది.

प्रख्य ప్రఖ్య, వి. తుల్యుఁడు.

प्रख्या ప్రఖ్యా, స్త్రీ. మిక్కిలిప్రసిద్ధి.

प्रख्यात ప్రఖ్యాత, వి. మిక్కిలి ప్రసిద్ధికెక్కినది.

प्रख्याति ప్రఖ్యాతి, స్త్రీ. మిక్కిలి ప్రసిద్ధి.

प्रगण्ड ప్రగణ్డ, పు. మోఁచేతికి మీఁది భాగము, సందిలి. [ఎడముగలది.

प्रगत ప్రగత, వి. బొత్తిగా పోయినది;

प्रगल्भ ప్రగల్భ,వి. ప్రతిభగలవాఁడు.

प्रगाढ ప్రగాఢ, వి.అధికము; దృఢము.

प्रगुण ప్రగుణ, వి. ఋజువు, సరియయినది.

प्रगे ప్రగే, అ. ఉషఃకాలము; వేకువ.

प्रग्रह ప్రగ్రహ, పు. చెఱ; చెఱఁబడ్డది; త్రాసు మొదలగువానిత్రాడు; పగ్గము; బంగారు; నియమనము; భుజము; మ్రానిపసుపు.

प्रग्राह ప్రగ్రాహ, పు. త్రాసు మొదలగువానిత్రాడు; గుఱ్ఱములో నగువానిఁగట్టెడుపగ్గము.

प्रग्रीव ప్రగ్రీవ, పు. న. ఒఱగుదిండు; ప్రాసాదమునందలి కిటికి; మెడ; కలశము.

प्रघण ప్రఘణ, పు. తలవాకిటికి ప్రక్కనుండెడు చిన్నగది; ఇనుపగుదియ; రాగిబిందె. [చిన్నగది.

प्रघाण ప్రఘాణ, పు. వాకిటిప్రక్క

प्रघार ప్రఘార,పు. జలాదిధార. [నది.

प्रघूर्ण ప్రఘూర్ణ, వి. మిక్కిలి తిరుగు

प्रचक्र ప్రచక్ర, న. ప్రయాణమైనసేన.

प्रचय ప్రచయ, పు. సమూహము; వృద్ధి.

प्रचलायित ప్రచలాయిత, వి. కునికిపాటుగలవాఁడు; కూలిపని చేయువాఁడు.

प्रचार ప్రచార, పు. సంచారము; కులాచారము; వ్యవహారము; రాకపోకలుగల మార్గము.

प्रचित ప్రచిత, వి. వృద్ధినొందినది.

प्रचुर ప్రచుర. వి. అధికము.

प्रचेतस् ప్రచేతస్, పు. వరుణుఁడు; ఒకముని. వి. గొప్పమనస్సుగలవాఁడు.

प्रचोदन ప్రచోదన, న. ప్రేరేపించుట.

प्रचोदनी ప్రచోదనీ, స్త్రీ. వాఁకుడు చెట్టు; సంగడి తెడ్డు.

प्रच्छ् ప్రచ్ఛ, స. క్రి. ఉ. ప. అడుగుట. (పృచ్ఛతి) [కప్పుడు.

प्रच्छद ప్రచ్ఛద, పు. ఆచ్ఛాదనము,

प्रच्छदपट ప్రచ్ఛదపట, పు. గవుసెన; పఱచెడువస్త్రము. [కప్పఁబడినది.

प्रच्छन्न ప్రచ్ఛన్న, న. లోవాకిలి. వి.

प्रच्छर्दिका ప్రచ్ఛర్దికా, స్త్రీ. వాంతి.

प्रच्छादन ప్రచ్ఛాదన, న. ఉత్తరీయము; ఆచ్ఛాదనము.

प्रजन ప్రజన, పు. పశువుల తొలిచూలు; చూలు; గర్భము గల్గించుట.

प्रजविन् ప్రజవిన్, వి. వడిగలవాఁడు.

प्रजा ప్రజా, స్త్రీ. సంతతి; జనము.

प्रजाता ప్రజాతా, స్త్రీ. బాలెంతరాలు, ప్రసూత.

प्रजानुक ప్రజానుక, పు. శరీరము.

प्रजापति ప్రజాపతి, పు. బ్రహ్మ; ఒక బ్రహ్మ. [భార్య.

पजावती ప్రజావతీ, స్త్రీ. సోదరుని

प्रजोत्पत्ति ప్రజోత్పత్తి, స్త్రీ. సంవత్సరములలో నొకటి; జనుల పుట్టుక.

प्रज्ञ ప్రజ్ఞ, పు. పండితుఁడు.

प्रज्ञपन ప్రజ్ఞపన, న. తెలుపుట.

प्रज्ञा ప్రజ్ఞా, స్త్రీ. బుద్ధి, బ. సామర్థ్యపుమాటలు.

प्रज्ञान ప్రజ్ఞాన, న. బుద్ధి; గుఱుతు.

प्रज्ञु ప్రజ్ఞు, వి. దొడ్డికాళ్లవాఁడు, మోకాళ్లులేనివాఁడు.

प्रडीन ప్రడీన, న. మొదటియెగురు.

प्रणति ప్రణతి, స్త్రీ. నమస్కారము; నమ్రత.

प्रणय ప్రణయ, పు. ప్రేమము; ప్రార్థన; వినయము; విశ్వాసము; పరిచయము.

प्रणव ప్రణవ, పు. ఓంకారము.

प्रणाद ప్రణాద, పు. అనురాగమువలనఁ బుట్టినధ్వని; గట్టిమ్రోఁత; చెవుడు.

प्रणाम ప్రణామ, పు. నమస్కారము.

प्रणाल ప్రణాల, పు. నీళ్లుపోవుదారి.

प्रणालिका ప్రణాలికా, స్త్రీ. నీళ్లుపోవుదారి, నీటిగొట్టము.

प्रणाली ప్రణాలీ, స్త్రీ. జలద్వారము; నీటిగొట్టము. [ప్రార్థన.

प्रणिधि ప్రణిధి, పు. వేగులవాఁడు;

प्रणिपत्ति ప్రణిపత్తి, స్త్రీ. అభివాదనము, గోత్రనామములు చెప్పిపాదములు సోకి మ్రొక్కుట. [రము.

प्रणिपात ప్రణిపాత, పు. నమస్కా

प्रणिहित ప్రణిహిత, వి. ఉంచఁబడినది; పొందఁబడినది; ఒప్పగింపఁబడినది.

प्रणीत ప్రణీత, పు. మంత్రముచేత సంస్కరింపఁబడిన అగ్ని. వి. నీళ్లు పోసివండఁబడినది; చేయఁబడినది; చెప్పింపఁబడినది; త్రోయఁబడినది.

प्रणुत ప్రణుత, వి. మిక్కిలి పొగడఁబడినది. [డిక.

प्रणुति ప్రణుతి, స్త్రీ. మిక్కిలిపొగ

प्रणेय ప్రణేయ, వి. మందు మాటలచేత లోఁబడినది, వశ్యము. [మూహము.

प्रतति ప్రతతి, స్త్రీ. తీఁగ; విరివి; స

प्रतन ప్రతన, న. పురాతనము.

प्रतल ప్రతల, న. పాతాళవిశేషము. పు. వ్రేళ్లుచాఁచిన యఱచేయి.

प्रतानिनी ప్రతానినీ, స్త్రీ. తీఁగ.

प्रताप ప్రతాప, పు. కోశబలమువలనఁ గలిగిన తేజము; వేఁడిమి.

प्रतापस ప్రతాపస, పు. తెల్లజిల్లేడు చెట్టు. [వాఁడు.

प्रतारक ప్రతారక, పు. మోసపుచ్చు

प्रतारण ప్రతారణ, న. మోసగించుట; మోసము. [బడినవాఁడు.

प्रतारित ప్రతారిత, వి. మోసపుచ్చఁ

प्रति ప్రతి, అ. సమానము; మాఱు.

प्रतिकर्मन् ప్రతికర్మన్, న. వస్త్రాద్యలంకరణము.

प्रतिकार ప్రతికార, పు. మాఱుచేఁత.

प्रतिकूल ప్రతికూల, వి. అనుకూలము కానిది. [బడినది.

प्रतिकृत ప్రతికృత, వి. మాఱుచేయఁ

प्रतिकृति ప్రతికృతి, స్త్రీ. ప్రతిమ; మాఱురూపు; మాఱుచేఁత.

प्रतिक्रुष्ट ప్రతిక్రుష్ట, వి. ఆచారాదిహీనత్వము చేత నిందింపఁబడినవాఁడు.

प्रतिक्रिया ప్రతిక్రియా, స్త్రీ. ప్రతికారము; మందు.

प्रतिक्षिप्त ప్రతిక్షిప్త, వి. ఆక్షేపింపఁబడినవాఁడు; అడ్డగింపఁబడినవాఁడు; పంపఁబడినవాఁడు. [ప్రసిద్ధి.

प्रतिख्याति ప్రతిఖ్యాతి, స్త్రీ. మిక్కిలి

प्रतिगृहीतृ ప్రతిగృహీతృ, వి. దానముపుచ్చుకొన్నవాఁడు.

प्रतिग्रह ప్రతిగ్రహ, పు. పుచ్చుకొనుట; దానముపుచ్చుకొనుట; దానద్రవ్యము; తమ్మపడిగము; గ్రహభేదము; సేనకు వెనుకటిబలము.

प्रतिग्राह ప్రతిగ్రాహ, పు. పతద్గ్రహము, తమ్మపడిగము. [నఁదగినది.

प्रतिग्राह्य ప్రతిగ్రాహ్య, వి. పుచ్చుకొ

प्रतिघ ప్రతిఘ, పు. కోపము; మాఱుదెబ్బ; పగతీర్చుకొనుట; మూర్ఛ.

प्रतिघटन ప్రతిఘటన, న. మాఱొడ్డుట.

प्रतिघात ప్రతిఘాత, పు. మాఱుదెబ్బ; పగతీర్చుకొనుట.

प्रतिघातन ప్రతిఘాతన, న. చంపుట.

प्रतिघातिन् ప్రతిఘాతిన్, పు. పగతీర్చుకొనువాఁడు.

प्रतिच्छन्द ప్రతిచ్ఛన్ద, పు. ప్రతినిధి; ప్రతిబింబము. [బింబము.

प्रतिच्छाया ప్రతిచ్ఛాయా, స్త్రీ. ప్రతి

प्रतिजागर ప్రతిజాగర, పు. ఎచ్చరిక.

प्रतिज्ञा ప్రతిజ్ఞా, స్త్రీ. ఏదేని ఒకపనిని తప్పక చేసెదనని దృఢముగా చెప్పుట, శపథము; అంగీకారము.

प्रतिज्ञात ప్రతిజ్ఞాత, వి. అంగీకరింపఁబడినది.

प्रतिज्ञातव्य ప్రతిజ్ఞాతవ్య, వి. ప్రతిజ్ఞచేయఁదగినది; అంగీకరింపఁదగినది.

प्रतिज्ञान ప్రతిజ్ఞాన, న. అంగీకారము.

प्रतिज्ञेय ప్రతిజ్ఞేయ, వి. ప్రతిజ్ఞచేయఁదగినది; అంగీకరింపఁదగినది.

प्रतित ప్రతిత, వి. నమ్మకముగలవాఁడు; పొగడఁదగినవాఁడు.

प्रतिताली ప్రతితాలీ, స్త్రీ. కావి.

प्रतिदान ప్రతిదాన, న. వస్తువులమాఱుపు; దాఁచినవస్తువును మరలనిచ్చుట.

प्रतिदारण ప్రతిదారణ, న. యుద్ధము.

प्रतिदिन ప్రతిదిన, న. దినదినము.

प्रतिद्वन्द्विन् ప్రతిద్వన్ద్విన్, పు. శత్రువు.

प्रतिध्वनि ప్రతిధ్వని, పు. మాఱుమ్రోఁత.

प्रतिध्वान ప్రతిధ్వాన, పు. మాఱు

మ్రోఁత. [పేరు.

प्रतिनामन् ప్రతినామన్, న. మాఱు

प्रतिनिधि ప్రతినిధి, పు. ప్రతిమ;

మాఱు; ఒకరికి బదులుగా నుండు

వాఁడు. [బడినది.

प्रतिनिविष्ट ప్రతినివిష్ట, వి. పట్టుపట్టఁ

प्रतिनिवेश ప్రతినివేశ, పు. పట్టు,

అక్కఱ. [వాది.

प्रतिपक्ष ప్రతిపక్ష, పు, శత్రువు; ప్రతి

प्रतिपत्ति ప్రతిపత్తి, స్త్రీ. గౌరవము;

తెలివి; నేర్పు; ప్రవేశము; ప్రాప్తి;

పదప్రాప్తి; విశ్వాసము.

प्रतिपद् ప్రతిపద్, స్త్రీ. పాడ్యమి;

బుద్ధి.

प्रतिपद ప్రతిపద, న. పర్యాయపదము;

ఒక్కొకపదము.

प्रतिपन्न ప్రతిపన్న, వి. అంగీకరింపఁ

బడినది; తెలియఁబడినది.

प्रतिपादक ప్రతిపాదక, వి. ఇచ్చునది;

కలిగించునది; నిరూపించునది; తెలు

పునది.

प्रतिपादन ప్రతిపాదన, న. ఇచ్చుట;

కలిగించుట; నిరూపించుట; తెలు

పుట.

प्रतिपालक ప్రతిపాలక, వి. రక్షకుఁడు.

प्रतिफलन ప్రతిఫలన, న. మాఱురూప

ముతోఁచుట.

प्रतिबद्ध ప్రతిబద్ధ, వి. అడ్డగింపఁబడిన

వాఁడు; మనసుచెడినవాఁడు.

प्रतिबन्ध ప్రతిబన్ధ, పు. అడ్డగింత.

प्रतिबन्धक ప్రతిబన్ధక, వి. అడ్డగించు

నది, ప్రతిరోధకము. [ప్రతిమ.

प्रतिबिम्ब ప్రతిబిమ్బ, న. ప్రతిఫలనము;

प्रतिबिम्बित ప్రతిబిమ్బిత, వి. ప్రతి

ఫలితము.

प्रतिभट ప్రతిభట, పు. పగవాఁడు.

प्रतिभय ప్రతిభయ, న. భయంకరము.

వి. భయానకరసముగలది.

प्रतिभा ప్రతిభా, స్త్రీ. స్ఫురణము; సమ

యోచితబుద్ధి.

प्रतिभू ప్రతిభూ, పు. పూఁటకాఁపు.

प्रतिभेद ప్రతిభేద, పు. పాఠాంతరము.

प्रतिमा ప్రతిమా, స్త్రీ. శిలాదిమూర్తి;

పోలిక; బొమ్మ. [ము; ఒద్దిక.

प्रतिमान ప్రతిమాన, న. శిలావిగ్రహ

प्रतिमुक्त ప్రతిముక్త, వి. కట్టఁబడినది;

తొడుగఁబడినది.

प्रतिमुख ప్రతిముఖ, న. ఒకనాటక సంధి.

प्रतियत्न ప్రతియత్న, పు. ఇచ్ఛ; అనుకూల్యము; ప్రతీకారము; సంస్కారము.

प्रतियातना ప్రతియాతనా, స్త్రీ. ప్రతిమ; తుల్యయాతన.

प्रतियोग ప్రతియోగ, పు. విరోధము.

प्रतियोगिन् ప్రతియోగిన్, పు. పగవాఁడు. వి. ప్రతియోగముగలది; సమానమగునది.

प्रतिरोध ప్రతిరోధ, పు. ఎదిరించుట; దొంగతనము.

प्रतिरोधिन् ప్రతిరోధిన్, పు. ఎదిరించువాఁడు; దొంగ.

प्रतिलोम ప్రతిలోమ, వి. అవరోహణక్రమముకలది; విరుద్ధమైనవాఁడు.

प्रतिवसथ ప్రతివసథ, పు. గ్రామము.

प्रतिवाक्य ప్రతివాక్య, న. జవాబు, మాఱుమాట.

प्रतिवादिन् ప్రతివాదిన్, పు. వాదికి ప్రతిపక్షమువాఁడు.

प्रतिविधान ప్రతివిధాన, న. మాఱుసేఁత, ప్రతిక్రియ; పరిహారము.

प्रतिविषा ప్రతివిషా, స్త్రీ. అతివస.

प्रतिवेश ప్రతివేశ, పు. ఇరుగుపొరుగు ఇల్లు.

प्रतिशासन ప్రతిశాసన, న. సేవకులకు పని నియమించుట, ఆజ్ఞాపించుట.

प्रतिशीर्षक ప్రతిశీర్షక, న. కుదువ.

प्रतिश्याय ప్రతిశ్యాయ, పు. పడిసెము.

प्रतिश्रय ప్రతిశ్రయ, పు. గృహము; ప్రాపు; సభ; సత్త్రరువు.

प्रतिश्रव ప్రతిశ్రవ, పు. అంగీకారము.

प्रतिश्रुत् ప్రతిశ్రుత్, స్త్రీ. ప్రతిధ్వని.

प्रतिषेध ప్రతిషేధ, పు. అడ్డగింత.

प्रतिष्टब्ध ప్రతిష్టబ్ధ, వి. అడ్డగింపఁబడినది.

प्रतिष्टम्भ ప్రతిష్టమ్భ, పు. నిషేధము.

प्रतिष्ठा ప్రతిష్ఠా, స్త్రీ. గౌరవము; చోటు; శాశ్వతముగ నిలుపుట; నేల; ఒకఛందస్సు.

प्रतिष्ठित ప్రతిష్ఠిత, వి. శాశ్వతముగ నిలుపఁబడినది.

प्रतिसर ప్రతిసర, పు. న. ఏనుఁగుకుంభములక్రిందిచోటు; చేతఁగట్టుకొను తోరము; భూషణము. పు. కడియము; పూదండ; సేన వెనుకటి దిక్కు; వ్రణశుద్ధి. వి. నియోగింపఁదగినది; మంత్రవిశేషము.

प्रतिसर्ग ప్రతిసర్గ, పు. మన్వాదిసృష్టి.

प्रतिसीरा ప్రతిసీరా, స్త్రీ. తెరగుడ్డ.

प्रतिस्पर्धा ప్రతిస్పర్ధా, స్త్రీ. పోటి.

प्रतिहत ప్రతిహత, వి. విరుద్ధమైనది; అడ్డగింపఁబడినవాఁడు; మనసుచెడినవాఁడు. [అడ్డగింత.

प्रतिहति ప్రతిహతి, స్త్రీ. విఘాతము,

प्रतिहार ప్రతిహార, పు. వాకిటికావలివాఁడు.

प्रतिहारक ప్రతిహారక, పు. గారడీవిద్యయందు నేర్పరియైనవాఁడు.

प्रतिहारिन् ప్రతిహారిన్, పు. వాకిటికావలివాఁడు.

प्रतिहास ప్రతిహాస, పు. గన్నేరుచెట్టు.

प्रतिहिंसा ప్రతిహింసా, స్త్రీ. పగతీర్చుకొనుట.

प्रतीक ప్రతీక, పు. అవయవము. వి. ప్రతికూలము; అనుకూలము.

प्रतीकार ప్రతీకార, పు. ప్రత్యపకారము; చికిత్స.

प्रतीकाश ప్రతీకాశ, వి. తుల్యము.

प्रतीक्ष्य పతీక్ష్య, వి. పూజ్యుఁడు.

प्रतीची ప్రతీచీ, స్త్రీ. పశ్చిమదిక్కు, పడమర. [నందుఁబుట్టినది.

प्रतीचीन ప్రతీచీన, వి. పశ్చిమదిక్కు-

प्रतीत ప్రతీత, వి. ప్రసిద్ధికెక్కినది; ఎఱుఁగఁబడినది; ఆదరింపఁబడినది; సంతోషము నొందినది.

प्रतीप ప్రతీప, న. ఒక అర్థాలంకారము. పు. పగవాఁడు; ఒకచంద్రవంశపురాజు. వి. ప్రతికూలము. [ది.

प्रतीपदर्शिनी ప్రతీపదర్శినీ, స్త్రీ. ఆఁడు

प्रतीर ప్రతీర, న. తీరము, గట్టు.

प्रतीवाप ప్రతీవాప, పు. జనోపద్రవము; నిక్షేపించుట; లోహభస్మము కాఁచికొట్టుట.

प्रतीहार ప్రతీహార, పు. ద్వారము; ద్వారపాలకుఁడు. [లకుఁడు.

प्रतीहारिन् ప్రతీహారిన్, పు. ద్వారపా

प्रतिहार ी ప్రతీహారీ, స్త్రీ. ద్వారపాలకురాలు. [త్రము.

प्रतोद ప్రతోద, పు. మునికోల, తో

प्रतोलि ప్రతోళి, స్త్రీ. పెద్దవీధి.

प्रत्न ప్రత్న, వి. పురాతనము.

प्रत्यक् ప్రత్యక్, అ. పడమర.

प्रत्यक्श्रेणी ప్రత్యక్శ్రేణీ, స్త్రీ. ఎలుకచెవిచెట్టు; దంతిచెట్టు. [నుమొక్క.

प्रत्यक्पर्णी ప్రత్యక్పర్ణీ, స్త్రీ. ఉత్తరే

प्रत्यक्ष ప్రత్యక్ష, వి. చక్షురాదీంద్రియగోచరమైనది; కండ్లయెదురు.

प्रत्यक्षवादिन् ప్రత్యక్షవాదిన్, పు. శాస్త్రజ్ఞుడు. [శుద్ధము.

प्रत्यग्र ప్రత్యగ్ర, వి. నూతనము; పరి

प्रत्यनीक ప్రత్యనీక, న. ఒక అర్థాలంకారము. పు. శత్రువు.

प्रत्यन्त ప్రత్యన్త, న. సమీపము.

प्रत्यय ప్రత్యయ, పు. సుప్తిఙాదివిభక్తివచనములను దెలుపువర్ణము, లేక వర్ణసముదాయము; విశ్వాసము; ప్రసిద్ధి; జ్ఞానము; అవకాశము; వశము; హేతువు; యుద్ధము; శపథము; ఆచారము.

प्रत्ययित ప్రత్యయిత, వి. నమ్మఁబడినవాఁడు. [వాది.

प्रत्यर्थिन् ప్రత్యర్థిన్, పు. శత్రువు; ప్రతి

प्रत्यवसान ప్రత్యవసాన, న. భోజనము.

प्रत्यवसित ప్రత్యవసిత, వి. భుజింపఁబడినది; గౌరవింపఁబడినది.

प्रत्यवस्थातृ ప్రత్యవస్థాతృ, పు. శత్రువు.

प्रत्याख्यात ప్రత్యాఖ్యాత, వి. నిరాకరింపఁబడినది; అవమానింపఁబడినది.

प्रत्याख्यान ప్రత్యాఖ్యాన, న. కూడదని నిరాకరించుట. [తము.

प्रत्यादिष्ट ప్రత్యాదిష్ట, వి. ప్రత్యాఖ్యా

प्रत्यादेश ప్రత్యాదేశ, పు. ప్రత్యాఖ్యానము, అవమానము.

प्रत्याब्दिक ప్రత్యాబ్దిక, న. ప్రతిసంవత్సరము చేసెడు శ్రాద్ధము, తద్దినము. [కలిగించుట.

प्रत्यायन ప్రత్యాయన, న. నమ్మకము

प्रत्यालीढ ప్రత్యాలీఢ, న. విలుకాఁడు ఎడమకాలు ముందటికి చేఁచినిలుచుట.

प्रत्याशा ప్రత్యాశా, స్త్రీ. ఆడియాస.

प्रत्यासत्ति ప్రత్యాసత్తి, స్త్రీ. చేరిక.

प्रत्यासार ప్రత్యాసార, పు. వ్యూహము వెనుకనుండు మఱియొకవ్యూహము.

प्रत्याहार ప్రత్యాహార, పు. విషయములనుండి ఇంద్రియముల మరలించుట; వర్ణసంగ్రహము, (ఆద్యంతవర్ణములను గ్రహించుట.)

प्रत्युत्क्रम ప్రత్యుత్క్రమ, పు. ప్రయోగము; యుద్ధప్రయత్నము.

प्रत्युषस् ప్రత్యుషస్, న. ప్రభాతము; ప్రాతఃకాలము.

प्रत्यूष ప్రత్యూష, పు. వేకువ; వసువులలో నొకఁడు.

प्रत्यूह ప్రత్యూహ, పు. విఘ్నము, చెఱుపు.

प्रथ् ప్రథ్, స. క్రి. ౧. ఆ. ౧౦. ఉ. ప్రకటించుట.

प्रथन ప్రథన, న. యుద్ధము.

प्रथम ప్రథమ, వి. మొదటిది; ముఖ్యము. [మొదటిదినము,పాడ్యమి.

प्रथमा ప్రథమా, స్త్రీ. పక్షములో

प्रथा ప్రథా, స్త్రీ. ప్రసిద్ధి. [వాఁడు.

प्रथित ప్రథిత, వి. ప్రఖ్యాతినొందిన

प्रदर ప్రదర, పు. బాణము; చీలుట; విఱుచుట; స్త్రీలకుఁగల్గు రక్తస్రావ రోగము. [చూపువాఁడు.

प्रदर्शक ప్రదర్శక, వి. విశదపఱచి

प्रदान ప్రదాన, న. గొప్పయీవి.

प्रदीप ప్రదీప, పు. దీపము, దివ్వె.

प्रदीपन ప్రదీపన,పు. ఒకానొకవిషము.

प्रदेशन ప్రదేశన, న. కానుక.

प्रदेशिनी ప్రదేశినీ, స్త్రీ. జొట్టనవ్రేలు, చూపుడువ్రేలు.

प्रदोष ప్రదోష, పు. సాయంకాలము; మిక్కిలి దోషము.

प्रद्युम्न ప్రద్యుమ్న, పు. మన్మథుఁడు, కృష్ణునికొడుకు.

प्रद्योतन ప్రద్యోతన, పు. సూర్యుఁడు. న. ఒకపట్టణము.

प्रद्रव ప్రద్రవ, పు. ఓడుట.

प्रद्राव ప్రద్రావ, పు. యుద్ధమునుండి పాఱుట, ఓడుట.

प्रधन ప్రధన, న. యుద్ధము; చీల్చుట.

प्रधान ప్రధాన, న. పరమాత్మ; ప్రకృతి; బుద్ధి; ముఖ్యము. పు. కార్యసహాయుఁడు; మధ్యమాధికారి; ముఖ్యుఁడు; మంత్రి. [నేమి.

प्रधि ప్రధి, పు. బండికంటికడకమ్మి,

प्रपञ्च ప్రపఞ్చ, పు. భూలోకము; సంసారము; విరివి; శబ్దవిస్తరము; సమూహము; మోసపుచ్చుట; మాయ; దృశ్యము; వికాసము; విశేషము; వ్యత్యాసము.

प्रपत्ति ప్రపత్తి, స్త్రీ. శరణాగతి, భక్తి నికనంబఱచుట. [గాలు.

प्रपद ప్రపద, న. ముంగాలు; మీఁ

प्रपन्न ప్రపన్న, వి. ప్రపత్తిచేసిన వాఁడు.

प्रपा ప్రపా, స్త్రీ. చలిపందిరి.

प्रपात ప్రపాత, పు. కొండచేఱియ; కునికిపాటు.

प्रपितामह ప్రపితామహ, పు. ముత్తాత.

प्रपुन्नाट ప్రపున్నాట, పు. తగిరిసచెట్టు.

प्रपौण्डरीक ప్రపౌణ్డరీక, న. పుండరీకమను గంధద్రవ్యము.

प्रपौत्र ప్రపౌత్ర, పు. ముమ్మనుమఁడు.

प्रफुल्ल ప్రఫుల్ల, వి. వికసించినది.

प्रबद्ध ప్రబద్ధ, వి. శ్లాఘింపఁబడినవాఁడు; అలకరింపఁబడినవాఁడు.

प्रबन्ध ప్రబన్ధ,పు.గ్రంథము; కావ్యము.

प्रबर्ह ప్రబర్హ, వి. ముఖ్యము; మొదటిది. [బలముగలది.

प्रबल ప్రబల, పు. చిగురు. వి. మిక్కిలి

प्रबुद्ध ప్రబుద్ధ, వి. వికసించినది; మేల్కొన్నది. [మేలుకోలు.

प्रबोध ప్రబోధ, పు. మిక్కిలి తెలివి;

प्रबोधन ప్రబోధన, న. అత్తరు.

प्रभञ्जन ప్రభఞ్జన, పు. వాయువు. వి. చెక్కఁగా విఱుచువాఁడు.

प्रभव ప్రభవ, పు. ఒకసంవత్సరము; పుట్టుక; పరాక్రమము; పుట్టుకకు కారణము; తెలివికి మొదటిచోటు.

प्रभा ప్రభా, స్త్రీ. వెలుఁగు; కుబేరుని పట్టణము; సూర్యునిభార్య; దుర్గ.

प्रभाकर ప్రభాకర, పు. సూర్యుఁడు; అగ్ని.

प्रभात ప్రభాత, న. వేకువ.

प्रभाव ప్రభావ, పు. శక్తి; మాహాత్మ్యము; తేజస్సు.

प्रभिन्न ప్రభిన్న, వి. మిక్కిలి భేదపడినది; పగిలినది. పు. మదముపట్టిన యేనుఁగు. [సమర్థుఁడు.

प्रभु ప్రభు, పు. విష్ణువు. వి.అధిపుఁడు;

प्रभूत ప్రభూత, వి. అధికము; సంభూతము; ఉన్నతము.

प्रभृति ప్రభృతి, స్త్రీ. మొదలు.

प्रभ्रष्टक ప్రభ్రష్టక,న. సిగనువ్రేలెడుదండ.

प्रमथ ప్రమథ, పు. శివభటుఁడు.

प्रमथन ప్రమథన, న. చంపుట.

प्रमथा ప్రమథా, స్త్రీ. కరక్కాయ.

प्रमथाधिप ప్రమథాధిప, పు. శివుఁడు.

प्रमथित ప్రమథిత, న.చిలికినపెరుఁగు.

प्रमद ప్రమద, పు. సంతోషము. వి. మిక్కిలి మదముగలది.

प्रमदा ప్రమదా, స్త్రీ. యౌవనాదిమదముగలస్త్రీ; ఆఁడుది. [వనము.

प्रमदावन ప్రమదావన, న. ఉద్యాన

प्रमनस् ప్రమనస్, వి. సంతోషము నొందినమనస్సుగలవాఁడు.

प्रमा ప్రమా, స్త్రీ. యథార్థజ్ఞానము, ప్రమితి.

प्रमाण ప్రమాణ, న. ప్రత్యక్షాదిజ్ఞానకారణము; సత్యము; మేర; శాస్త్రము; కొలఁతతూనిక మొదలయినది; ఎఱుఁగునది; దృష్టాంతము; హేతువు; ఒట్టు. [డు.

प्रमातृ ప్రమాతృ, వి. ఎఱిఁగెడువాఁ

प्रमाद ప్రమాద, పు. ఏమఱుపాటు; అనాలోచితవిపత్తు.

प्रमादिन् ప్రమాదిన్, పు. సంవత్సరములలో నొకటి. వి. ప్రమాదము గలవాఁడు. [ములలో నొకటి.

प्रमादीच ప్రమాదీచ, పు. సంవత్సర

प्रमापण ప్రమాపణ, న. చంపుట.

प्रमिति ప్రమితి, స్త్రీ. యథార్థజ్ఞానము, ప్రమ.

प्रमीत ప్రమీత, వి. యజ్ఞమునందుఁ జంపఁబడినది; చచ్చినది. [తండ్రి.

प्रमीला ప్రమీలా, స్త్రీ. కునికిపాటు,

प्रमुख ప్రముఖ, వి. ముఖ్యము, (ఉత్తరపదమైనచో) మున్నగునవి. పు. పున్నాగవృక్షము. న. జరుగుచున్న కాలము.

प्रमुदित ప్రముదిత, వి. సంతోషించినవాఁడు.

प्रमेय ప్రమేయ, వి. యథార్థముగా నెఱుఁగఁదగినది; సంగతి; సమయము; కొలఁచేదగినది; తూఁచఁదగినది.

प्रमेह ప్రమేహ, పు. ఒకవ్యాధి.

प्रमोद ప్రమోద, పు. సంతోషము.

प्रमोदूत ప్రమోదూత, పు. సంవత్సరములలో నొకటి.

प्रयत ప్రయత, వి. పరిశుద్ధుఁడు. [ము.

प्रयत्न ప్రయత్న, పు. మిక్కిలియత్న

प्रयाग ప్రయాగ, పు. ఇంద్రుఁడు; తీర్థవిశేషము; యజ్ఞము; గుఱ్ఱము; ధాన్యవిశేషము.

प्रयाण ప్రయాణ, న. బయలు దేఱుట.

प्रयाम ప్రయామ, పు. ధాన్యాదుల వెలను చాటించుట; నిశ్చయించుట. [ష్టము.

प्रयास ప్రయాస, పు. శ్రమము,

प्रयुत ప్రయుత, న. పదిలక్షలు. (1000000) [చేవాఁడు.

प्रयोक्तृ ప్రయోక్తృ, వి. ప్రయోగిం

प्रयोग ప్రయోగ, పు. నడపుట; మంత్రతంత్రాదులను నడపుట; కర్త

కర్మక్రియలకూడిక; ప్రయత్నము; ఔషధము నుపయోగించుట; ఉపయోగము; త్రోయుట; చేయుపద్ధతి; కార్యము; ఆధారము; దృష్టాంతము. [రము.

प्ररोह ప్రరోహ, పు. మొలక, అంకు

प्रलम्ब ప్రలమ్బ, పు. మిక్కిలివ్రేలాడుట; హారవిశేషము; స్తనము; కొమ్మ; గిఱకత్రాడు; తగరము; ఒకరాక్షసుఁడు. [డు.

प्रलम्बघ्न ప్రలమ్బఘ్న, పు. బలరాముఁ

प्रलम्भ ప్రలమ్భ, పు. వంచనము.

प्रलय ప్రలయ, పు. కల్పాంతము: చేష్టలు దక్కియుండుట; చావు; మూర్ఛ. [మాట, పలవరము.

प्रलाप ప్రలాప, పు. అర్థశూన్యమైన

प्रवक्तृ ప్రవక్తృ, పు. చెక్కుగామాటలాడువాఁడు. [మాట.

प्रवचन ప్రవచన, న. వేదము; గొప్ప

प्रवण ప్రవణ, వి. ఆసక్తుఁడు; నమ్రుఁడు; సమర్థుఁడు; వాటపుపల్లము. పు. చతుష్పథము.

प्रवयस् ప్రవయస్, వి. వృద్ధుఁడు.

प्रवर ప్రవర, న. పేరు; కులము. వి. శ్రేష్ఠుఁడు.

प्रवर्तक ప్రవర్తక, వి. నడపువాఁడు.

प्रवल्हिका ప్రవల్హికా, స్త్రీ. గూఢార్థముగల కావ్యవిశేషము.

प्रवह ప్రవహ, పు. బహిర్గమనము; మహావాయువు; వాయువు.

प्रवहण ప్రవహణ, న. రథము; విమానము; బాలకాదులక్రీడాశకటము; పడవ. [సాధనవిశేషము.

प्रवाणी ప్రవాణీ, స్త్రీ. సాలెవాని

प्रवाद ప్రవాద, పు. అపవాదము.

प्रवारण ప్రవారణ, న. ఫలమును గోఁకి చేయుదానము; నిషేధము.

प्रवाल ప్రవాల, పు. పగడము; చిగురు; వీణాదండము.

प्रवास ప్రవాస, పు. పరదేశవాసము; పరదేశగమనము.

प्रवासन ప్రవాసన, న. చంపుట.

प्रवाह ప్రవాహ, పు. వెల్లువ; పరంపర; ప్రవృత్తి. [రరోగము.

प्रवाहिका ప్రవాహికా, స్త్రీ. అతిసా

प्रविदारण ప్రవిదారణ. న. యుద్ధము.

प्रविषा ప్రవిషా, స్త్రీ. అతివస.

प्रवीण ప్రవీణ, వి. నిపుణుఁడు.

प्रवृत्ति ప్రవృత్తి, స్త్రీ. ప్రవేశము; నడ

త; వృత్తాంతము; బ్రదుకుతెరువు; ఆరంభము; చేష్ట; ప్రవాహము.

प्रवृद्ध ప్రవృద్ధ, వి. పెరిగినది; కొనసాగి పెరిగినది.

प्रवेक ప్రవేక, వి. ముఖ్యమైనది.

प्रवेणी ప్రవేణీ, స్త్రీ. ఏనుగుమీఁదఁ బఱచెడియెఱ్ఱకంబళి; సర్పాకారముగా అల్లినజడ.

प्रवेश ప్రవేశ, పు. చొచ్చుట.

प्रवेष्ट ప్రవేష్ట, పు. బాహువు, చేయి.

प्रव्यक्त ప్రవ్యక్త, వి. స్పష్టము, వెల్లడి.

प्रव्रजित ప్రవ్రజిత, పు. సన్యాసి.

प्रव्रज्या ప్రవ్రజ్యా, స్త్రీ. సన్యాసాశ్రమము; పర్యటనము.

प्रव्राज् ప్రవ్రాజ్, పు. సన్యాసి.

प्रशंसा ప్రశంసా, స్త్రీ. స్తోత్రము.

प्रशस्त ప్రశస్త, వి. ప్రసిద్ధికెక్కినది; నెయ్యినూనె మొదలగువానిచే పోగడఁబడినది.

प्रशस्ति ప్రశస్తి, స్త్రీ. ప్రసిద్ధి. [శాంతి.

प्रशान्ति ప్రశాన్తి, స్త్రీ. మిక్కిలి

प्रश्न ప్రశ్న, పు. అడుగుట.

प्रश्रय ప్రశ్రయ, పు. అనునయము, ఊఱట; ప్రేమ; నమ్రత.

प्रश्रित ప్రశ్రిత, వి. వినీతుఁడు.

प्रष्टृ ప్రష్టృ, వి. అడుగువాఁడు.

प्रष्ठ ప్రష్ఠ, వి. అగ్రేసరుఁడు; పొగడఁదగినవాఁడు; ముఖ్యుఁడు.

प्रष्ठवाह् ప్రష్ఠవాహ్, పు. పనుపఱచుటకుఁ దగినకోడె. [పడ్డ.

प्रष्ठौही ప్రష్ఠౌహీ, స్త్రీ. తొలిచూలి

प्रसक्ति ప్రసక్తి, స్త్రీ. ప్రస్తావము; సంబంధము. [అవసరము.

प्रसङ्ग ప్రసఙ్గ, పు. విషయవిస్తరము;

प्रसत्ति ప్రసత్తి, స్త్రీ. ప్రసాదము.

प्रसन्न ప్రసన్న, వి. నిర్మలము; సంతుష్టము.

प्रसन्नता ప్రసన్నతా, స్త్రీ. సుముఖత్వము; నిర్మలత్వము.

प्रसन्ना ప్రసన్నా, స్త్రీ. కల్లు.

प्रसभ ప్రసభ, న. బలాత్కారము.

प्रसर ప్రసర, పు. వ్యాపనము; వేగము; వినయము. [పెంచుట.

प्रसरण ప్రసరణ, న. అంతటసేన వ్యా

प्रसव ప్రసవ, పు. కానుపు; పుట్టుక; బిడ్డ; పువ్వు; పండు.

प्रसवबन्धन ప్రసవబన్ధన, న. తొడిమ, వృంతము.

प्रसव्य ప్రసవ్య, వి. కుడి; ఎడమ;అను కూలము; ప్రతికూలము.

प्रसह्य ప్రసహ్య, అ. బలాత్కారము.

प्रसाद ప్రసాద, పు. ప్రసన్నత; అను గ్రహము; నైవేద్యముపెట్టిన యన్నము మొదలగునది; కావ్యగుణములలో నొకటి; స్వాస్థ్యము.

प्रसाधन ప్రసాధన, న. వస్త్రాద్యలంకరణము; సిద్ధి.

प्रसाधनी ప్రసాధనీ, స్త్రీ. దువ్వెన.

प्रसाधित ప్రసాధిత, వి. అలంకరింపఁబడినవాఁడు.

प्रसारण ప్రసారణ, న. చేఁచేట; తిగుచుట.

प्रसारिणी ప్రసారిణీ, స్త్రీ. గొంతెమగోరుచెట్టు.

प्रसित ప్రసిత, వి. ఆసక్తిగలవాఁడు.

प्रसिति ప్రసితి, స్త్రీ. నిర్బంధము.

प्रसिद्ध ప్రసిద్ధ, వి. అలంకరింపఁబడినది; ప్రసిద్ధికెక్కినది.

प्रसिद्धि ప్రసిద్ధి, స్త్రీ. ఖ్యాతి; అలంకారము.

प्रसू ప్రసూ, స్త్రీ. తల్లి;ఆఁడుగుఱ్ఱము; అరఁటిచెట్టు; పెనగొన్నతీఁగ.

प्रसूत ప్రసూత, న. పువ్వు, వి. పుట్టినది.

प्रसूता ప్రసూతా, స్త్రీ. బాలెంతరాలు.

प्रसूति ప్రసూతి, స్త్రీ. కానుపు;పుట్టుక; బిడ్డ.

प्रसूतिका ప్రసూతికా, స్త్రీ. బాలెంతరాలు.

प्रसूतिज ప్రసూతిజ,న. బాధ,దుఃఖము.

प्रसून ప్రసూన, న. పుష్పము; ఫలము. వి. పుట్టినది.

प्रसृत ప్రసృత, పు. చేర. వి. పెరిఁగినది;తీర్పఁబడినది; వ్యాపింపఁజేయఁబడినది.

प्रसृता ప్రసృతా, స్త్రీ. కాలిపిక్క.

प्रसृति ప్రసృతి, స్త్రీ. చేర; పుడిసిలి.

प्रसेव ప్రసేవ, పు. ఎండుపుళట్ట; వీణకరివె.

प्रसेवक ప్రసేవక, పు. వీణకరివె.

प्रस्तर ప్రస్తర, పు. ఱాయి; రత్నము; కుశము; పల్లవాదులశయ్య.

प्रस्तार ప్రస్తార, పు. ఛందశ్శాస్త్రములోని ప్రత్యయము; పృథువిస్తారము.

प्रस्ताव ప్రస్తావ, పు. అవసరము;చెప్పుట; ఆరంభము. రూ. ప్రస్తావన.

प्रस्तुत ప్రస్తుత, వి. స్తుతింపఁబడినది; చెప్పఁబడినది: ప్రయత్నముచేయఁబడినది; సిద్ధముచేయఁబడినది.

प्रस्तुता ప్రస్తుతా, స్త్రీ. పొదుఁగుచేసిన యావు.

प्रस्थ ప్రస్థ, పు. కొలఁత; కొండనెత్తము.

प्रस्थपुष्प ప్రస్థపుష్ప, పు. మరువము.

प्रस्थान ప్రస్థాన, న. ప్రయాణము; శాస్త్రము. [ప్రకాశనము.

प्रस्फोटन ప్రస్ఫోటన, న; చేట; దెబ్బ;

प्रस्रवण ప్రస్రవణ, న. సెలయూట; చెమట.

प्रस्राव ప్రస్రావ, పు. మూత్రము.

प्रहत ప్రహత, వి. కొట్టఁబడినది; పొడి చేయఁబడినది; విస్తరింపఁబడినది.

प्रहर ప్రహర, పు. జాము; దెబ్బ.

प्रहरण ప్రహరణ, న. ఆయుధము; కొట్టుట.

प्रहसन ప్రహసన, న. నాటకభేదము; పెద్దనవ్వు; పరిహాసము.

प्रहस्त ప్రహస్త, పు. చపేటము; ఒక రాక్షసుఁడు.

प्रहार ప్రహార, పు. దెబ్బ.

प्रहि ప్రహి, పు. నూయి.

प्रहेलिका ప్రహేలికా, స్త్రీ. గూఢార్థముగల కావ్యవిశేషము.

प्रह्लत्ति ప్రహ్లత్తి, స్త్రీ. సంతోషము.

प्रह्लन्न ప్రహ్లన్న, వి. సంతోషించిన వాఁడు. [సంతోషము.

प्रह्लाद ప్రహ్లాద, పు. ఒకవిష్ణుభక్తుఁడు;

प्रह्व ప్రహ్వ, వి. నమ్రము; ఆసక్తము.

प्रा

प्रा ప్రా, స. క్రి. అ. ప. పూరించుట.

प्रांशु ప్రాంశు, వి. పొడుగైనది, ఉన్నతము. [ర్వము.

प्राक् ప్రాక్, అ. కడచినకాలము, పూ

प्राकाम्य ప్రాకామ్య, న. ఒకయైశ్వర్యము.

प्राकार ప్రాకార, పు. గుడిమొదలగు వానిచుట్టుగోడ, ప్రహరి.

प्राकृत ప్రాకృత, న. ఒకానొకభాష. వి. పురాతనము; నీచమైనది.

प्राग्र ప్రాగ్ర, వి. ముఖ్యమైనది.

प्राग्रहर ప్రాగ్రహర, వి. ముందునడచే నది; మొదటిది. [నడచేనది.

प्राग्र्य ప్రాగ్ర్య, వి. మొదటిది; ముందు

प्राग्वंश ప్రాగ్వంశ, పు. యజ్ఞశాలాపు రోగృహము.

प्राघार ప్రాఘార, పు. జలాదిధార.

प्राच् ప్రాచ్, వి. పూర్వము; పూర్వ దిశ.

प्राचिका ప్రాచికా, స్త్రీ. ఆడవియీఁగ.

प्राची ప్రాచీ, స్త్రీ. తూర్పు; పచ్చేఁకు చెట్టు.

प्राचीन ప్రాచీన, న. తడకలతోఁగట్టిన యావరణము. వి. తూర్పునఁబుట్టి నది; పూర్వమందుఁ గలిగినది.

प्राचीनबर्हिस् ప్రాచీనబర్హిస్, పు. ఇంద్రుఁడు; ఒకానొకరాజు.

प्राचीना ప్రాచీనా, స్త్రీ. అగురుసొంటి; చిఱుబొద్ది.

प्राचीनावीत ప్రాచీనావీత, న. అపసవ్యముగా వేసికొన్న జందెము.

प्राच्य ప్రాచ్య, పు. శరావతియనునది యెల్లగాఁగల ప్రాగ్దక్షిణముల మధ్య దేశము. వి. తూర్పు దిక్కునందలిది.

प्राजन ప్రాజన, న. మునికోల, కొరడా.

प्राजितृ ప్రాజితృ, పు. సారథి. [ర్థుఁడు.

प्राज्ञ ప్రాజ్ఞ, వి. పండితుఁడు; సమ

प्राज्ञा ప్రాజ్ఞా, స్త్రీ. బుద్ధి; మంచిబుద్ధి గల యాఁడుపి. [తునిభార్య.

प्राज्ञी ప్రాజ్ఞీ, స్త్రీ. తెలివిగలది; పండి

प्राज्य ప్రాజ్య, వి. అధికము.

प्राञ्च् ప్రాఞ్చ్, వి. పూర్వికుఁడు.

प्राड्विवाक ప్రాడ్వివాక, పు. తగవరి, న్యాయాధికారి.

प्राण ప్రాణ, పు. గాలి; హృదయమందలిగాలి; బలిమి; అచ్చుఅక్షరము; ఉసుఱు; గంధరసము.

प्राणदा ప్రాణదా, స్త్రీ. కరక్కాయ.

प्राणन ప్రాణన, న. జీవించుట.

प्राणनाथ ప్రాణనాథ, పు. ప్రియుఁడు; యముఁడు. [ముందుట.

प्राणाचार ప్రాణాచార, పు. ఉపవాస

प्राणायाम ప్రాణాయామ, పు. శ్వాసమును నిరోధించుట; ఒకయోగాంగము.

प्राणिन् ప్రాణిన్, పు. మనుష్యాదిజంతువు. వి. ప్రాణముగలది. [వేకువ

प्रातर् ప్రాతర్, అ. ఉషఃకాలము,

प्रातिपदिक ప్రాతిపదిక, న. ధాతుప్రత్యయ-ప్రత్యయాంత భిన్నమగు నర్థముగలశబ్దము, అనఁగా మూలపదము.

प्रातिहारक ప్రాతిహారక, పు. గారడి విద్యయందు నేర్పరియైనవాఁడు.

प्राथमकल्पिक ప్రాథమకల్పిక, పు. క్రొత్తగాచేదువనారంభించినశిష్యుఁడు.

प्रादुर्भाव ప్రాదుర్భావ, పు. పుట్టుక.

प्रादुस् ప్రాదుస్, అ. నామధేయము; ప్రకాశము, పుట్టుక.

प्रादेश ప్రాదేశ, పు. చూపుఁడు వ్రేలిని బొటనవ్రేలిని చాఁచిపట్టినకొలఁత, జేత్తిలి.

प्रादेशन ప్రాదేశన, న. త్యాగము.

प्राध्वं ప్రాధ్వం, అ అనుకూల్యము.

प्रान्त ప్రాన్త, పు. తీరము; సమీపము.

प्रान्तर ప్రాన్తర, న. అడవి; ఎడారి త్రోవ; పొలిమేర; తొఱ్ఱ.

प्राप्त ప్రాప్త, వి. పొందఁబడినది; కూడుకొన్నది. [డు; తెలిసినవాఁడు.

प्राप्तरूप ప్రాప్తరూప, వి. చేకూరినవాఁ

प्राप्ति ప్రాప్తి, స్త్రీ. లాభము; పొందు; శుభోదయము; ఒకరైశ్వర్యము.

प्राप्य ప్రాప్య, వి. పొందఁదగినది.

प्राभव ప్రాభవ, న. దొరతనము.

प्राभृत ప్రాభృత, న. కానుక.

प्रामाणिक ప్రామాణిక, వి. మేరమీఱనివాఁడు; సత్యముతప్పనివాఁడు; శాస్త్రము నెఱిఁగినవాఁడు.

प्रामाण्य ప్రామాణ్య, న. దృష్టాంతము; సాక్ష్యము.

प्राय ప్రాయ, పు. వయస్సు; చావు; బాహుళ్యము; మరణార్థము సర్వకర్మపరిత్యాగ పూర్వకమైన ఉపవాసము.

प्रायश्चित्त ప్రాయశ్చిత్త, న. పాపనివృత్తికొఱకు చేయు కర్మము.

प्रायस् ప్రాయస్, అ. తఱచు.

प्रायिक ప్రాయిక, వి. సామాన్యము.

प्रारब्ध ప్రారబ్ధ, పు. జన్మము నెత్తించెడు కర్మవిశేషము. వి. ప్రారంభింపఁబడినది. [డుట.

प्रार्थना ప్రార్థనా, స్త్రీ. అడుగుట; వేఁ

प्रार्थित ప్రార్థిత. వి. అడుగఁబడినది; వేఁడఁబడినది; శత్రువుచే నడ్డగింపఁబడినది.

प्रालम्ब ప్రాలమ్బ, పు. మెడనుండి ఱొమ్మువఱకు వ్రేలాడుదండ.

प्रालम्बिका ప్రాలమ్బికా, స్త్రీ. మెడనుండి ఉరమున సరిగా వ్రేలాడెడు బంగారు దండలోనగునది.

प्रालेय ప్రాలేయ, న. మంచు.

प्रावरण ప్రావరణ, న. ఉత్తరీయము; ముసుఁగు. [బళి.

प्रावार ప్రావార, పు. ఉత్తరీయము; కం

प्रावीण्य ప్రావీణ్య, న. నేర్పు.

प्रावृत ప్రావృత, న. దుప్పటి.

प्रावृष् ప్రావృష్, స్త్రీ. వర్షర్తువు, వానకాలము. [లగొండిచెట్టు.

प्रावृषायणी ప్రావృషాయణీ, స్త్రీ. దూ

प्राश् ప్రాశ్, స. క్రి. ౯. ప. భుజించుట; పానము చేయుట.

प्राशन ప్రాశన, న. భోజనము.

प्राश्निक ప్రాశ్నిక. పు. సభ్యుఁడు. వి. ప్రశ్న చేయువాఁడు.

प्रास ప్రాస, పు. పద్యపాదమున రెండవయక్షరము; ఈఁటె.

प्रासङ्ग ప్రాసఙ్గ, పు. కాఁడి.

प्रासङ्ग्य ప్రాసఙ్గ్య, పు. కాఁడిమోసెడు ఎద్దు.

प्रासाद ప్రాసాద, పు. దేవళము;నగరు.

प्रासिक ప్రాసిక, వి. ఈఁటెకాఁడు.

प्राह्ण ప్రాహ్ణ, పు. ఉదయము మొదలు పదిగడియల వఱకుఁ గలకాలము.

प्रि

प्रिय ప్రియ, న. ప్రేమ; సంతోషము. పు. భర్త. వి. ఇష్టము; హెచ్చువెలగలది.

प्रियंवद ప్రియంవద, పు. ఒకఖేచరుఁడు. వి. ఇచ్చకము లాడువాఁడు. [వృ.

प्रियंवदा ప్రియంవదా, స్త్రీ. జాజిపు

प्रियक ప్రియక,పు. కుంకుమము; చిత్రవర్ణముగలజింక; తుమ్మెద; ప్రేంకణపుచెట్టు; ధాన్యవిశేషము; కడపచెట్టు; వేఁగిసచెట్టు.

प्रियङ्गु ప్రియఙ్గు, పు. కొఱ్ఱలు; నల్లావాలు; పిప్పలి; ప్రేంకణము. న. కుంకుమము.

प्रियाल ప్రియాల, పు. మోరటిచెట్టు.

प्रियाला ప్రియాలా, స్త్రీ. ద్రాక్ష.

प्रियालु ప్రియాలు, పు. మోరటిచెట్టు.

प्रियैलिका ప్రియైలికా, స్త్రీ. చిక్కుఁడుచెట్టు.

प्री

प्री ప్రీ, అ. క్రి. ౪. ఆ. అలరుట. (ప్రీయతే)

प्री ప్రీ. స. క్రి. ౯. ౧౦. ఉ. సంతోషపెట్టుట. (ప్రీణాతి, తే. ప్రీణయతి, తే.)

प्रीणन ప్రీణన, న. తృప్తిపఱచుట.

प्रीत ప్రీత, వి. ప్రీతిఁబొందినవాఁడు.

प्रीति ప్రీతి, స్త్రీ. సంతోషము; స్నేహము; ఒకగ్రహయోగము; మన్మథునిభార్య; ప్రేమ.

प्रु

प्रुड् ప్రుట్. స. క్రి. ౧. ప. నలగఁద్రొక్కుట.

प्रुष् ప్రుష్. స. క్రి. ౧. ౯. ప. కాల్చుట; స్నేహము చేయుట; తడుపుట; పూర్తిచేయుట. (ప్రోషతి; ప్రుష్ణాతి)

प्रुष्ट ప్రుష్ట, వి. కాల్పఁబడినది.

प्रे

प्रेक्षा ప్రేక్షా, స్త్రీ. బుద్ధి; ఈక్షణము; నృత్యేక్షణము.

प्रेङ्खण ప్రేఙ్ఖణ, న. నృత్యవిశేషము; పర్యటనము; ప్రవేశము; నాటకము. [నృత్యము; అశ్వగతి.

प्रेङ्खा ప్రేఙ్ఖా, స్త్రీ. డోల; పర్యటనము;

प्रेङ्खित ప్రేఙ్ఖిత, వి. ఊఁచఁబడినది; కదలింపఁబడినది.

प्रेत ప్రేత, పు. నరకమందుండు జంతువు; భూతవిశేషము. వి. పీనుఁగు.

प्रेत्य ప్రేత్య,అ. పునర్జన్మ,ఇహలోకము.

प्रेमन् ప్రేమన్, పు. స్నేహము; హర్షము.

प्रेरण ప్రేరణ, న. పురికొల్పుట.

प्रेष् ప్రేష్, స. క్రి. ౧. ప. పోవుట; పురికొల్పుట.

प्रेषण ప్రేషణ, న. పంపుట.

प्रेष्ठ ప్రేష్ఠ, వి. మిక్కిలిప్రియమైనది; శ్రేష్ఠమైనది. [పెండ్లిగినవాఁడు.

प्रेष्य ప్రేష్య, పు. భృత్యుఁడు. వి. పంపదగినవాఁడు.

प्रै

प्रैष ప్రైష, పు. ప్రేషణము; మర్దనము; క్లేశము; ఉన్మాదము.

प्रो

प्रोक्षण ప్రోక్షణ, న. చిలుకరించుట, (యజ్ఞమునందు)పశువునువధించుట.

प्रोक्षित ప్రోక్షిత, వి. చిలుకరింపఁబడినది; వధింపఁబడినది. [బడినది.

प्रोत ప్రోత, న. వస్త్రము. వి. కుట్టఁబడినది.

प्रोथ ప్రోథ, పు. న. గుఱ్ఱపుముక్కు. పు. గర్భపిండము; జీర్ణవస్త్రము; పిఱుఁదు. వి. తెరువరి; ప్రసిద్ధికెక్కినది; స్థాపింపఁబడినది.

प्रोष ప్రోష, పు. కాల్చుట.

प्रोषित ప్రోషిత, వి. దేశాంతరగతుఁడు.

प्रोष्ठ ప్రోష్ఠ, పు. ఎద్దు.

प्रोष्ठपदा ప్రోష్ఠపదా, స్త్రీ. పూర్వాభాద్ర; ఉత్తరాభాద్ర.

प्रोष्ठी ప్రోష్ఠీ, స్త్రీ. ఎగిరిపడెడుచేప.

प्रोह ప్రోహ, పు. ఏనుంగుకాలు; కూర్పు; నేర్పు. వి. నేర్పరి; తార్కికుండు.

प्रौ

प्रौढ ప్రౌఢ, వి. ప్రగల్భుండు; నిపుణుండు; ప్రవృద్ధుండు.

प्रौढा ప్రౌఢా, స్త్రీ. సంపూర్ణయావనముగల యాండుది.

प्रौढि ప్రౌఢి, స్త్రీ. నేర్పు. [సము.

प्रौष्ठपद ప్రౌష్ఠపద, న. భాద్రపదమా

प्ल

प्लक्ष् ప్లక్ష్, స. క్రి. ౧. ఉ. తినుట.

प्लक्ष ప్లక్ష, పు. జువ్విచెట్టు; రావిచెట్టు; కలుజువ్విచెట్టు; ఒకద్వీపము.

प्लव ప్లవ, పు. ఒకసంవత్సరము; తెప్ప; కప్ప; కోంతి; నీరుకోడి; నీరుకాకి; వాటపుంబల్లునేల; దాంటు; జువ్విచెట్టు; చండాలుండు. [రుండు.

प्लवग ప్లవగ, పు. కోంతి; కప్ప; అనూ

प्लवङ्ग ప్లవఙ్గ, పు. కోంతి; కప్ప; ఒక సంవత్సరము.

प्लवङ्गम ప్లవఙ్గమ, పు. కోంతి; కప్ప.

प्ला

प्लाक्ष ప్లాక్ష, న. జువ్విపండు.

प्ली

प्लीहन् ప్లీహన్, పు. హృదయమున నెడమప్రక్కనుండెడు మాంసగోళము. [గుచెట్టు.

प्लीहशत्रु ప్లీహశత్రు,పు. ములుమోదు

प्लु

प्लु ప్లు, ఆ. క్రి. ౧. ఆ. ఎగురుట.

प्लुत ప్లుత,పు. మూండుమాత్రలకాలముగల స్వరము. న. అశ్వగతివిశేషము; దాంటు.

प्लुष् ప్లుష్, స. క్రి. ౧. ౪. ప. కాల్చుట (ప్లోషతి; ప్లుష్యతి)

प्लुष्ट ప్లుష్ట, వి. కాల్పంబడినది.

प्लो

प्लोष ప్లోష, పు. కాల్చుట.

प्सा

प्सा ప్సా, స. క్రి. ౨. ప. భుజించుట.

प्सात ప్సాత, వి. భుజింపంబడినది.

फ

फ ఫ, వ్యంజనవర్ణములలోని ఇరువది రెండవ యక్షరము. [మాదిరి.

फक्किका ఫక్కికా, స్త్రీ. ఏకగ్రంథము;

फक्की ఫక్కీ, స్త్రీ. రీతి.

फट् ఫట్, అ. విఘ్ననివారణము.

फट ఫట, పు. పాముపడగ.

फण् ఫణ్, ఆ. క్రి. ౧. ప. ప్రకా
శించుట. ఆ. పలుకుట.

फण ఫణ, పు. పాముయొక్కపడగ.

फणा ఫణా, స్త్రీ. పాముపడగ.

फणित ఫణిత, న. వాక్కు. వి. చెప్పం
బడినది.

फणिति ఫణితి, స్త్రీ. వాక్కు.

फणिन् ఫణిన్, పు. పాము. [చుట.

फल् ఫల్, ఆ. క్రి. ౧. ప. ఫలిం

फल ఫల, న. పండు; పంట; ప్రయో
జనము; లాభము; జాజికాయ;
బాణాగ్రము; డాలు; ప్రత్తికాయ;
బాణముములికి; నాఁగటికఱ్ఱు.

फलक ఫలక, పు. పలక. పు.న. కేడెము.

फलका ఫలకా, స్త్రీ. పలక.

फलत्रिक ఫలత్రిక, న. కరక తాడి
యుసిరికలు.

फलपूर ఫలపూర, పు. మాదిఫలము.

फलाध्यक्ष ఫలాధ్యక్ష, న. పాలచెట్టు.

फलिन् ఫలిన్, వి. పండ్లుగలది.

फलिन ఫలిన, వి. పండ్లుగలచెట్టు.

फलिनी ఫలిని, స్త్రీ. పండ్లుగలచెట్టు;
ప్రేంకణపుచెట్టు; తరిగొఱ్ఱచెట్టు.

फली ఫలీ, స్త్రీ. ప్రేంకణపుచెట్టు.

फलेग्रहि ఫలేగ్రహి, వి. ఫలించునది.

फलेरुहा ఫలేరుహా, స్త్రీ. కలిగొట్టుచెట్టు.

फलोत्तमा ఫలోత్తమా, స్త్రీ. ద్రాక్ష.

फल्गु ఫల్గు. వి. సారములేనిది. స్త్రీ.
కుక్కమేడిచెట్టు.

फल्गुन ఫల్గున, పు. అర్జునుఁడు.

फा

फाट् ఫాట్, అ. పిలుపు, సంబోధనము.

फाणित ఫాణిత, న. కండచెక్కెర.

फाण्ट ఫాణ్ట, న. ఆయాసములేక చేసిన
కషాయము మొదలైనది.

फाल ఫాల, న. నెత్తి. పు. నాఁగటి
కఱ్ఱు; బలరాముఁడు; శివుఁడు. వి.
నూలుగుడ్డ.

फाल्गुन ఫాల్గున, పు. ఒకమాసము; ఏఱు
మద్దిచెట్టు; అర్జునుఁడు. [మాసము.

फाल्गुनिक ఫాల్గునిక, పు. ఫాల్గున

फु

फुल्ल् ఫుల్ల్, ఆ. క్రి. ౧. ప. వికసిం
చుట.

फुल्ल ఫుల్ల, వి. వికసించినది.

फे

फेन ఫేన, పు. సముద్రపునురుఁగు.

फेनिका ఫేనికా, స్త్రీ. పేణి.

फेनिल ఫేనిల, వి. నురుఁగుగలది. న. రేఁగుపండు. పు. కుంకుడుచెట్టు.

फेरव ఫేరవ, పు. నక్క; రాక్షసుఁడు.

फेरु ఫేరు, పు. నక్క, జంబుకము.

फेरुण्ड ఫేరుణ్డ, పు. నక్క.

फेल् ఫేల్, స. క్రి. ౧. ప. పోవుట.

फेला ఫేలా, స్త్రీ. తినఁగా మిగిలినది, ఎంగిలి.

ब

ब బ, వ్యంజనవర్ణములలోని యిరువది మూఁడవయక్షరము.

बंह् బంహ్, అ. క్రి. ౧. ఆ. పెరుఁగుట.

बंहिष्ठ బంహిష్ఠ, వి. మిక్కిలితఱచైనది.

बंहीयस् బంహీయస్, వి. గొప్పది.

बक బక, పు. కొంగ; బకపుష్పము; ఒకరాక్షసుఁడు; కుబేరుఁడు.

बकवैरिन् బకవైరిన్, పు. కృష్ణుఁడు; భీముఁడు.

बकोट బకోట, పు. వక్కకొంగ.

बडबा బడబా, స్త్రీ. ఆఁడుగుఱ్ఱము; బ్రాహ్మణస్త్రీ; తారుచ్ఛనటియాఁడుది.

बडबानल బడబానల, పు. బడబాగ్ని.

बडिश బడిశ, న. చేఁపలనుబట్టెడు గాలము.

बण् బణ్, అ. క్రి. ౧. ప. మ్రోగుట.

बत బత, అ. దుఃఖము; సంతోషము; ఆశ్చర్యము; సంబోధనము.

बद् బద్, అ. క్రి. ౧. ప. స్థైర్యము నందుట.

बदर బదర, న. రేఁగుపండు; ప్రత్తికాయ. పు. ప్రత్తిచెట్టు; ప్రత్తిజేడ.

बदरा బదరా, స్త్రీ. పాఁచితీఁగె; కారేలకిచెట్టు; ప్రత్తిచెట్టు.

बदरी బదరీ, స్త్రీ. రేఁగుచెట్టు; గంగరేఁగుచెట్టు; ప్రత్తిచెట్టు.

बद्ध బద్ధ, వి. కట్టఁబడినది. [చేట.

बध् బధ్, స. క్రి. ౧౦. ఉ. బంధించుట.

बधिर బధిర, వి. చెవిటివాఁడు.

बन्दी బన్దీ, స్త్రీ. చెఱ; చెఱఁబడ్డది.

बन्ध् బన్ధ్, స. క్రి. ౯. ప. ౧౦. ఉ. కట్టుట. (బధ్నాతి, బంధయతి, తే)

बन्ध బన్ధ, పు. కట్టు; చెఱ; కుదువ; కావ్యరచనావిశేషము; సంయోగవిశేషము. [పు. కుదువ.

बन्धक బన్ధక, న. చెఱసాల; మాఱుపు.

बन्धकी బన్ధకీ, స్త్రీ. అంకుటాలు; ఆటకత్తె; ఆఁడేనుఁగు.

बन्धन బన్ధన, న. కట్టు; కుదువ; కొల; చెఱ; తొడిమ; కట్టుటకుఁ దగిన సాధనము. [ము; మంకెనచెట్టు.

बन्धु బన్ధు, పు. చుట్టము;జ్ఞాతి; మిత్రుఁ

बन्धुजीव బన్ధుజీవ, పు. మంకెనచెట్టు.

बन्धुता బన్ధుతా, స్త్రీ. బంధుసమూహము.

बन्धुर బన్ధుర, న. మకుటము. పు. పక్షి; కలహంస; నూనెమడ్డి;ఆఁడుగుఱి; మంకెనచెట్టు. వి. ఒప్పిదమైనది; వంగినది.

बन्धुरा బన్ధురా, స్త్రీ. వేశ్య.

बन्धुल బన్ధుల, పు. అంకుటాలికొడుకు.

बन्धूक బన్ధూక, పు. మంకెనచెట్టు; వేఁగిసచెట్టు.

बभ्रु బభ్రు, పు. ఒకదినుసు ముంగిస; విష్ణువు; శివుఁడు; అగ్ని. వి. పచ్చనిది. బట్టతలవాఁడు.

बम्भर బమ్భర, పు. తుమ్మెద.

बर्कर బర్కర, పు. ప్రాయపుపశువు; మేఁక; పరిహాసము.

बर्बर బర్బర, పు. బొరంగిమొక్క; గాడిద; ఒకదేశము; బొబ్బరలు. వి. గఱుకులుగలది.

बर्बरा బర్బరా, స్త్రీ. వాయింటచెట్టు.

बर्ह బర్హ, స. క్రి. ౧. ఆ. మాట్లాడుట; హింసించుట; ఇచ్చుట. ౧౦. ఉ. చంపుట.

बर्ह బర్హ, పు. న. నెమిలిపురి; గండిపనము; పచ్చాకు; మాచిపత్రి.

बर्हिण బర్హిణ, } పు. నెమిలి; దర్భ.
बर्हिन् బర్హిన్, }

बर्हिर्मुख బర్హిర్ముఖ, పు. నిర్జరుఁడు, వేల్పు.

बर्हिश्शुष्मन् బర్హిశ్శుష్మన్, పు.అగ్ని.

बर्हिष्ठ బర్హిష్ఠ, పు. కురువేరు.

बर्हिस् బర్హిస్, పు. అగ్ని; దర్భ.

बल् బల్, ఆ. క్రి. ౧౦. ఉ. శ్వాసించుట.

बल బల, న. గంధము; రసము; రూపము; సత్తువ;బలుపు; సైన్యము. పు. కాకి; ఎముక; బలరాముఁడు; ఒక

రాక్షసుఁడు. వి. బలముగలవాఁడు; అధికము. [వాయువు.

बलदेव బలదేవ, పు. బలరాముఁడు;

बलभद्र బలభద్ర, పు. బలరాముఁడు.

बलभद्रिका బలభద్రికా, స్త్రీ. కలుక్రాంతవృక్షము. [డ్డుట.

बलविन्यास బలవిన్యాస, పు. సేననొ

बला బలా, స్త్రీ. ముత్తవపులగపుచెట్టు; విద్యావిశేషము.

बलाका బలాకా, స్త్రీ. తెల్లకొక్కెర.

बलात्कार బలాత్కార, పు. మిక్కిలి నిర్బంధించుట.

बलाराति బలారాతి, పు. ఇంద్రుఁడు.

बलि బలి, పు. కప్పము; కానుక; చామరదండము; బలిచక్రవర్తి.

बलिध्वंसिन् బలిధ్వంసిన్, పు. విష్ణువు.

बलिन् బలిన్, వి. బలముగలవాఁడు.

बलिपुष्ट బలిపుష్ట, పు. కాకి; పక్కికొంగ. [బిచ్చుక.

बलिभुज् బలిభుజ్, పు. కాకి; ఊరఁ

बलिर బలిర, వి. మెల్లకంటివాఁడు.

बलिसद्मन् బలిసద్మన్, న. పాతాళలోకము.

बलीवर्द బలీవర్ద, పు. ఎద్దు.

बल्वज బల్బజ, పు. మొదవగడ్డి; తుంగ; స్వల్పము.

बव బవ, పు. ఒక కరణము.

बष्कयणी బష్కయణీ, స్త్రీ. తఱిపియావు; బహుకాలమునకు ముందీనినయావు.

बस्त బస్త, పు. మేకపోతు.

बस्तक బస్తక, న. రుమయనెడు గనిలోఁబుట్టినయుప్పు.

बहल బహల, వి. అధికము.

बहित्र బహిత్ర, న. ఓడ.

बहिरङ्ग బహిరఙ్గ, న. వెలుపటియవయవము. వి. బయలుపడినది.

बहिस् బహిస్, అ. వెలుపల.

बहु బహు, వి. అధికము; పెక్కు.

बहुकर బహుకర, వి. కళ్లముఁడ్చువాఁడు; ఖలపువు. [జేముడు.

बहुक्षीरा బహుక్షీరా, స్త్రీ. ఒకతెగ

बहुतिथ బహుతిథ, వి.అనేకవిధములు.

बहुधा బహుధా, అ. అనేకరీతులు.

बहुधान्य బహుధాన్య, పు. సంవత్సరములలో నొకటి.

बहुपाद् బహుపాద్, పు. మఱ్ఱిచెట్టు.

बहुप्रद బహుప్రద, పు. మిక్కిలిదాత.

बहुमति బహుమతి, స్త్రీ. బహుమానము.

बहुमान బహుమాన, న. గౌరవము.

बहुरूप బహురూప, పు. విష్ణువు; శివుఁడు; మన్మథుఁడు; ఊసరవెల్లి; సజ్జరసము. వి. పెక్కురూపములుఁగలవాఁడు.

बहुल బహుల, వి. అధికము. పు. కృష్ణపక్షము. న. అగ్ని. త్రి. నల్లనిది.

बहुला బహులా, స్త్రీ. ఆవు; ఏలకిచెట్టు; భూమి; కృత్తికా నక్షత్రము. [నధాన్యము.

बहुलीकृत బహులీకృత, న. తూర్పెత్తి

बहुवारक బహువారక, పు. విరిగిచెట్టు.

बहुसुता బహుసుతా, స్త్రీ. పిల్లపీఁచెర, చెల్లగడ్డ. వి. పెక్కుబిడ్డలుఁగలది.

बहुसूति బహుసూతి, స్త్రీ. పెక్కుయీఁతలీనినయావు. [గలది.

बहूर्ज् బహూర్జ్, న. మిక్కిలి బలము

बा

बाडब బాడబ, న. బడబాసమూహము. పు. బడబానలము; బ్రాహ్మణుఁడు.

बाडव्य బాడబ్య, న. బ్రాహ్మణుల సమూహము.

बाढ బాఢ, వి. అధికము; పెల్లు. న. ప్రతిజ్ఞ.

बाढं బాఢం, అ. అంగీకారము.

बाण బాణ, పు. అమ్ము; ఆవుపొదుగు; ఒక అసురుఁడు; నల్లగోరంటచెట్టు.

बाणविद्या బాణవిద్యా, స్త్రీ. బాణసంచులు (పగలువత్తులుమున్నగునవి) కాల్చుట. [నల్లగోరంట.

बाणा బాణా, స్త్రీ. బాణమూలము;

बादर బాదర, వి. నూలిచీర.

बाध् బాధ్, స. క్రి. ౧.ఆ. హింసించుట, పీడించుట. [ధము.

बाधा బాధా, స్త్రీ. దుఃఖము; నిషే

बान्धकिनेय బాన్ధకినేయ, వి. అంకుటాలికొడుకు.

बान्धव బాన్ధవ, పు. చుట్టము; జ్ఞాతి; మిత్రుఁడు. న. చుట్టరికము.

बार्हत బార్హత, న. ములకపండు.

बाल బాల, పు. కురువేరు; పదియేండ్లకులోఁబడిన వయస్సుగలవాఁడు; మూర్ఖుఁడు; అయిదేండ్ల యేనుఁగుపిల్ల.

बालक బాలక, పు. పదునాఱేండ్లకులోఁబడినవాఁడు.

बालतनय బాలతనయ, పు. చండ్ర చెట్టు.

बालतृण బాలతృణ, న. లేఁతకసవు.

बालमूषिका బాలమూషికా, స్త్రీ. చిట్టెలుక.

बालव బాలవ, పు. ఒకకరణము.

बाला బాలా, స్త్రీ. ఆఁడుది; పడుచే; నంద్యావర్తము.

बालिका బాలికా, స్త్రీ. పదునాఱేండ్లకు లోఁబడినపిల్ల; కన్యక; ఆఁడుది; పేఁకె; చెవిబొగడ.

बालिश బాలిశ, న. తలగడ. వి. మూర్ఖుఁడు; బాలుఁడు.

बालेय బాలేయ, న. పిన్నముల్లంగి. పు. గాడిద. వి. బాలునికి హితమైనది; మెత్తనిది. [గిచెట్టు.

बालेयशाक బాలేయశాక, పు. బారం

बाल्य బాల్య, న. చిన్నతనము.

बाष्प బాష్ప, న. కన్నీరు; కొయ్యగూర. పు. ఆవిరి; ఇనుము. [మ్రాను.

बाष्पिका బాష్పికా, స్త్రీ. ఇంగువ

बाहा బాహా, స్త్రీ. బాహువు, చేయి.

बाहु బాహు, పు. స్త్రీ. భుజము.

बाहुज బాహుజ, పు. రాచవాఁడు. వి. భుజమునందుపుట్టినవాఁడు.

बाहुद బాహుద, న. భుజకీర్తులు, కేయూరము.

बाहुदा బాహుదా, స్త్రీ. ఒకయేఱు, (செய்யாறு) [కక్షము.

बाहुमूल బాహుమూల, న. చంక,

बाहुल బాహుల, న. బాహుత్రాణము. పు. కార్తికమాసము. [స్వామి.

बाहुलेय బాహులేయ, పు. కుమార

बाह्य బాహ్య, వి. వెలుపలిది.

बाह्लिक బాహ్లిక, న. ఇంగువ; కుంకుమపువ్వు. పు. ఒకదేశము; ఆదేశమునందు పుట్టినగుఱ్ఱము; ఒకరాజు.

बाह्लीक బాహ్లీక, న. ఇంగువ; కుంకుమపువ్వు. పు. ఒకదేశము; ఆదేశమునందు పుట్టినగుఱ్ఱము.

बि

बिड బిడ, న. అట్టుప్పు.

बिडाल బిడాల, పు. పిల్లి; కనుగ్రుడ్డు.

बिडालक బిడాలక. పు. పునుఁగుచెట్టు; నేత్రౌషధము. న. హరిదళము.

बडौजस् బిడౌజస్, పు. ఇంద్రుఁడు.

बिन्द् బిన్ద్, స. క్రి. ౧. ప. చీల్చుట.

बिन्दु బిన్దు, పు. నీటిబొట్టు; చుక్క; సున్న; శుక్రము; దంతక్షతవిశేషము; భ్రూమధ్యము. [సిభ్నైము.

बिन्दुजालक బిన్దుజాలక, న. ఏనుఁగు

बिन्दुतन्त्र బిన్దుతన్త్ర, న. చదరంగము; నెత్తపలక.

बिब्बोक బిబ్బోక, న. స్త్రీలచేష్టావిశేషము; నాయికకు గర్వాతిశయముచేత ఇష్టవస్తువునందైన అనాదరము.

बिम्ब బిమ్బ, న. ప్రతిబింబము; దొండపండు; ప్రతిమ; సమానము. పు. న. (సూర్యచంద్ర) మండలము. పు. ఊసరవెల్లి.

बिम्बिका బిమ్బికా, స్త్రీ. దొండ.

बिम्बी బిమ్బీ, స్త్రీ. దొండచెట్టు.

बिम्बोष्ठी బిమ్బోష్ఠీ, స్త్రీ. ఆఁడుది; దొండపండువంటి పెదవిగల స్త్రీ.

बिल బిల, న. రంధ్రము; గుహ. పు. ఉచ్చైశ్శ్రవము.

बिलक బిలక, పు. పల్లిక.

बिलेशय బిలేశయ, పు. పాము; ఎలుక.

बिलेशया బిలేశయా, స్త్రీ. ఉడుము.

बिल्व బిల్వ, పు. మారేడుచెట్టు. [తీఁగ.

बिस బిస, న. తామరతూఁడు; తామర

बिसकण्ठिका బిసకణ్ఠికా, స్త్రీ. కొక్కెర.

बिसकण्ठी బిసకణ్ఠీ, స్త్రీ. పెద్దకొక్కెర.

बिसप्रसून బిసప్రసూన, న. పద్మము.

बिसरुह బిసరుహ, న. తామర.

बिसिनी బిసినీ, స్త్రీ. తామరతీఁగ; తామరకొలను; తామరతంపర.

बिस्त బిస్త, న. కర్షమెత్తుబంగారు, మాడ.

बी

बीज బీజ, న. విత్తనము; విత్తుట; ముక్కము; రేతస్సు; హేతువు; బలము.

बीजकोश బీజకోశ, పు. తామరపూస.

बीजपूर బీజపూర, పు. మాదిఫలవృక్షము. [పొలము.

बीजाकृत బీజాకృత, వి. విత్తిదున్నిన

बीज्य బీజ్య, వి. మంచికులమునందుఁబుట్టినవాఁడు.

बीभत्स బీభత్స, పు. ఒకరసము; అర్జునుఁడు. వి. వికారముగలవాఁడు; క్రూరుఁడు.

बु

बुक्क् బుక్క, అ. క్రి. ౧. ప. ౧౦. ఉ. మొఱుఁగుట.

बुक्क బుక్క, పు. శ్రోతమునందు ప్రసి
ద్ధమైనమాంసము.

बुक्का బుక్కా, స్త్రీ. మనస్సు.

बुद्ध బుద్ధ, పు. బుద్ధదేవుఁడు; విద్వాం
సుఁడు. వి. తెలియఁబడినవాఁడు.

बुद्धि బుద్ధి, స్త్రీ. మతి; తెలివి.

बुद्बुद బుద్బుద, పు. నీరుబుగ్గ; గర్భ
మునందలి అవయవవిశేషము.

बुध् బుధ్, స. క్రి. ౧. ఉ. ౪. ఆ.
ఎఱుఁగుట. (బోధతి, తే-బుధ్యతే)

बुध బుధ, పు. ఒకగ్రహము; విద్వాం
సుఁడు; వేలుపు.

बुधवार బుధవార, పు. ఒకవారము.

बुधित బుధిత, వి. తెలియఁబడినది.

बुध्न బుధ్న, పు. శివుఁడు; వేరు;ఊఁడ;
చెట్టుమొదలు. [ఆఁకలి.

बुभुक्षा బుభుక్షా, స్త్రీ. భుజింపనిచ్ఛ,

बुभुत्सा బుభుత్సా, స్త్రీ. బోధగొన
నిచ్ఛ. [పెరుఁగు; పిడుక.

बुस బుస, న. పొల్లు; మీఁగడతీసిన

बृ

बृंहित బృంహిత, న. ఏనుఁగుయొక్క
గీఁక. [సంఖ్య (1000000000).

बृन्द బృన్ద, న. సమూహము; ఒక

बृन्दा బృన్దా, స్త్రీ. తొలసిచెట్టు.

बृन्दारक బృన్దారక, పు. వేలుపు. వి.
మనోజ్ఞుఁడు; శ్రేష్ఠుఁడు.

बृन्दिष्ठ బృన్దిష్ఠ. వి. మిక్కిలి మనో
హరమైనది.

बृसी బృసీ, స్త్రీ. ఆసనము.

बृह् బృహ్, అ. క్రి. ౧. ఉ. ప.
పెరుఁగుట; ఉద్యమించుట. (బర్హ
తి; బృహతి.)

बृहत् బృహత్, వి. గొప్పది. [యము.

बृहतिका బృహతికా, స్త్రీ. ఉత్తరీ

बृहती బృహతీ, స్త్రీ. వాఁకుడుచెట్టు;
ములకచెట్టు; ఒకఛందస్సు; ఉత్త
రీయము; విశ్వావసుని వీణ. వి.
గొప్పయైనది.

बृहद्भानु బృహద్భాను, పు. అగ్ని.

बृहन्नला బృహన్నలా, స్త్రీ. అర్జునుని
నామాంతరము. [శుక్రుఁడు.

बृहस्पति బృహస్పతి, పు. సురగురువు;

बृहस्पतिवार బృహస్పతివార, పు. గురు
వారము.

बे

बेर బేర, న. శరీరము; ప్రతిమ.

बेह् బేహ్, అ. క్రి. ౧. ఆ. ప్రయ
త్నించుట.

बो

बोध బోధ, పు. జ్ఞానము.

बोधक బోధక, పు. ఉపాధ్యాయుఁడు. వి. బోధించేవాఁడు.

बोधकर బోధకర, వి. వేకువను రాజులను నిద్ర మేల్కొలిపెడివాఁడు, వైతాళికుఁడు. [సమాధివిశేషము.

बोधि బోధి, పు. రావిచెట్టు; కోడి;

बोधिद्रुम బోధిద్రుమ, పు. రావిచెట్టు.

बोर బోర, న. బాలెంతబోళము.

बोल బోల, న. బాలెంతబోళము.

ब्र

ब्रध्न బ్రధ్న, పు. సూర్యుఁడు; శివుఁడు. న. వేరు, బుధ్నము.

ब्रह्मचारिन् బ్రహ్మచారిన్, పు. బ్రహ్మచర్యవ్రతమునందుండువాఁడు.

ब्रह्मण्य బ్రహ్మణ్య, న. బ్రాహ్మణతేజస్సు. పు. గంగరావిచెట్టు. వి. బ్రాహ్మణహితము.

ब्रह्मदर्भा బ్రహ్మదర్భా, స్త్రీ. ఒకదినుసు ఓమము. [చెట్టు.

ब्रह्मदारु బ్రహ్మదారు, పు. గంగరావి

ब्रह्मन् బ్రహ్మన్, పు. బ్రహ్మ; (నవబ్రహ్మలు—భృగువు, పులస్త్యుఁడు - పులహుఁడు - అంగిరసుఁడు - అత్రి - క్రతువు - దక్షుఁడు - వసిష్ఠుఁడు - మరీచి.) విష్ణువు; బ్రాహ్మణుఁడు; ఒక ఋత్విజుఁడు; ఒక గ్రహయోగము. న. పరమాత్మ; వేదము; తపము. [ఒకనదము; విష భేదము.

ब्रह्मपुत्र బ్రహ్మపుత్ర, పు. నారదుఁడు;

ब्रह्मबन्धु బ్రహ్మబన్ధు, పు. కర్మహీనుఁడైన బ్రాహ్మణుఁడు; ద్వేషింపఁబడినవాఁడు. [సందలి నోటితుంపర.

ब्रह्मबिन्दु బ్రహ్మబిన్దు, పు. వేదపాఠము

ब्रह्मभूय బ్రహ్మభూయ, న. బ్రహ్మత్వము, మోక్షము.

ब्रह्मयज्ञ బ్రహ్మయజ్ఞ, పు. వేదపాఠము.

ब्रह्मरन्ध्र బ్రహ్మరన్ధ్ర, న. నడునెత్తి.

ब्रह्मवर्चस బ్రహ్మవర్చస, న. సదాచారాధ్యయనసమృద్ధి.

ब्रह्मवादिन् బ్రహ్మవాదిన్, పు. వేదాంతి. [హ్మత్వము.

ब्रह्मसायुज्य బ్రహ్మసాయుజ్య, న. బ్ర

ब्रह्मसू బ్రహ్మసూ, పు. మన్మథుఁడు.

ब्रह्माञ्जलि బ్రహ్మాఞ్జలి, పు. వేదాధ్యయనకాలమందలి మ్రొక్కు.

ब्रह्मासन బ్రహ్మాసన, న. ధ్యానోపాయభూతమైన ఆసనవిశేషము.

ब्रा

ब्राह्म బ్రాహ్మ, న. పెద్దవ్రేలి మొదట నుండెడు బ్రహ్మతీర్థము. పు. విద్యయు నాచారముగల వరుని దానే పిలిచి వధూసహితముగ వస్త్రాదులచే నలంకరించి పూజించి కన్య నిచ్చిచేయువివాహము. వి. బ్రహ్మసంబంధమైనది.

ब्राह्मण బ్రాహ్మణ, పు. బ్రాహ్మణుఁడు. న. బ్రాహ్మణసమూహము; వేదభాగము. [మాత్ర బ్రాహ్మణుఁడు.

ब्राह्मणब्रुव బ్రాహ్మణబ్రువ, పు. జాతి

ब्राह्मणयष्टिका బ్రాహ్మణయష్టికా, స్త్రీ. చిరుతేఁకుచెట్టు; బారంగిచెట్టు.

ब्राह्मणार्थ బ్రాహ్మణార్థ, స. పితృకార్యనిమంత్రితుఁడు.

ब्राह्मणी బ్రాహ్మణీ, స్త్రీ. బ్రాహ్మణుని భార్య; నలికండ్లపాము; చిరుతేఁకుచెట్టు.

ब्राह्मण्य బ్రాహ్మణ్య, న. బ్రాహ్మణసమూహము; బ్రాహ్మణభావము; బ్రాహ్మణకర్మము. పు. శని.

ब्राह्मी బ్రాహ్మీ, స్త్రీ. సప్తమాతృకలలో నొకతె; సరస్వతి; బాఁపనచీమ; పొన్నగంటికూర; బారంగి; సోమెదకూర; వాక్కు; వల్లారిఆకు.

भ

भ భ. వ్యంజనవర్ణములలోని యిరువదినాలుగవయక్షరము. [కిరణము.

भ భ, న. నక్షత్రము; ఆకాశము. పు.

भक्त భక్త, న. అన్నము. పు. భక్తిగలవాఁడు. వి. భాగింపఁబడినది.

भक्ति భక్తి, స్త్రీ. సేవ; భయముతోఁ గూడినస్నేహము; భాగము.

भक्ष् భక్ష్, స. క్రి. ౧-౧౦.ఉ. భుజించుట.

भक्षक భక్షక, వి. తిండిపోతు.

भक्षण భక్షణ, న. భక్షించుట; తిండి.

भक्षित భక్షిత, వి, భక్షింపఁబడినది.

भक्ष्य భక్ష్య, న. తినుబండము (పంచభక్ష్యములు:—భక్ష్యము- భోజ్యము- లేహ్యము-చోష్యము-పానీయము.)

भग భగ, పు. న. శ్రీ; వీర్యము; ఇచ్ఛ; జ్ఞానము; వైరాగ్యము; కీర్తి; మాహాత్మ్యము; ఐశ్వర్యము; యత్నము; ధర్మము; మోక్షము; యోని. పు.

సూర్యుఁడు. న. నక్షత్రము.

भगन्दर భగన్దర, పు. ఒకానొక వ్రణరోగము.

भगवत् భగవత్, పు. విష్ణువు; శివుఁడు; బుద్ధదేవుఁడు. వి. పూజ్యుఁడు.

भगवती భగవతీ, స్త్రీ. సరస్వతి; పార్వతి; గంగ. వి. పూజ్యురాలు.

भगिनी భగినీ, స్త్రీ. తోడఁబుట్టినది.

भग्न భగ్న, వి. విఱిగినది; అపజయము నందినది.

भङ्ग భఙ్గ, పు. చెఱుపు; అల; అవమానము; రోగము; ఓటమి; ఆటంకము; విఱుగు; పగులు; నిలుఁపుదల.

भङ्गा భఙ్గా, స్త్రీ. జెనుము.

भङ्गी భఙ్గీ, స్త్రీ. విధము; భంగము; గంజాయి; వరుస; దుఃఖము.

भङ्गुर భఙ్గుర, వి. నశించునది; వంకరైనది.

भज् భజ్, స. క్రి. ౧. ౧౦. ఉ. సేవించుట; పూజించుట; పొందుట.

भजमान భజమాన, వి. సేవించునది; భాగించునది; న్యాయముతోఁగూడినది. [టం. (భనక్తి)

भञ्ज् భఞ్జ్, స. క్రి. ౭. ప. విఱుచు

भट భట, పు. కాలిబంటు; పనివాఁడు; దినముయొక్క పదునేనవభాగము.

भटित्र భటిత్ర, న, కఱకుట్లు.

भट्ट భట్ట, పు. బట్టువాఁడు.

भट्टारक భట్టారక, పు. సూర్యుఁడు; ముని; రాజు.

भट्टिनी భట్టినీ, స్త్రీ. బ్రాహ్మణుని పెండ్లాము; రాజుపెండ్లాము.

भण् భణ్, స. క్రి. ౧. ప. చెప్పుట.

भणित భణిత, న. మాట. [వంగచెట్టు.

भण्टाकी భణ్టాకీ, స్త్రీ. ములకచెట్టు;

भण्डन భణ్డన, న. యుద్ధము; కవచము; దుశ్చేష్ట.

यवनिका యవనికా, స్త్రీ. తెర; తెర చీర; ఓమము.

यवफल యవఫల, పు. కొడిసె; వెదురు.

यवस యవస, న. తృణము, గడ్డి.

यवागू యవాగూ, స్త్రీ. జావ, గంజి.

यवाग्रज యవాగ్రజ, పు. యవక్షా రము. [వి. వడిగలది.

यवानिका యవానికా, స్త్రీ. ఓమము.

यवानी యవానీ, స్త్రీ. ఓమము. వి. వడిగలది.

यवास యవాస, } పు. తీఁటకసింద
यविष्ठ యవిష్ఠ, } చెట్టు.

यवीयस् యవీయస్, వి. యౌవనుఁడు. చిన్నవాఁడు; తమ్ముఁడు; చెల్లెలు.

यव्य యవ్య, వి. యవలుపండు పొ లము.

यशः पटह యశః పటహ, పు. వాద్య విశేషము; డంకా.

यशस् యశస్, న. కీర్తి.

यशस्विन् యశస్విన్, వి. కీర్తిగలవాఁడు.

यशोदा యశోదా, స్త్రీ. కృష్ణుని పెంపుడుతల్లి.

यष्टि యష్టి, పు. స్త్రీ. హారము పేట; ఆయుధవిశేషము; చేతికఱ్ఱ; టెక్కెపు కామ; అతిమధురము.

यष्टिका యష్టికా, స్త్రీ. నూఱుపేటల హారము.

यष्टिमधु యష్టిమధు, న. అతిమధురము.

यष्टृ యష్టృ, పు. యాగము చేయువాఁడు.

या

या యా, స. క్రి. ౨. ప. పోవుట.

याग యాగ, పు. యజ్ఞము.

याच् యాచ్, స. క్రి. ౧. ఉ. వేఁడుట; అడుగుట.

याचक యాచక, వి. యాచించువాఁడు; అడిగెడువాఁడు.

याचनक యాచనక, వి. యాచకుఁడు.

याचना యాచనా, స్త్రీ. అడుగుట.

याचित యాచిత,వి.యాచింపఁబడినది.

याचितक యాచితక, న. ఎరవు.

याच्ञा యాచ్ఞా, స్త్రీ. యాచన; భిక్ష.

याजक యాజక, పు. యజ్ఞముచేయువాఁడు, ఋత్విక్కు.

याजन యాజన, న. యజ్ఞము చేయించుట. [బంధమైనది.

याजुष యాజుష, వి. యజుర్వేదసం

याज्ञवल्क्य యాజ్ఞవల్క్య, పు. వైశంపాయనునిశిష్యుఁడు. [పువాఁడు.

याज्ञिक యాజ్ఞిక. పు. యజ్ఞము నడ

याज्य యాజ్య, పు. యజింపఁదగినది.

यात యాత, వి. పోయినది, గతము.

यातना యాతనా,స్త్రీ.తీవ్రవేదన,బాధ.

यातयाम యాతయామ, వి. జీర్ణించినది; విడువఁబడినది; అనుభవించి విడువఁబడినది.

यातु యాతు, న. రాక్షసుఁడు. పు. బాటసారి; యముఁడు; వాయువు. వి. పోవువాఁడు; బాధించువాఁడు.

यातुधान యాతుధాన, పు. నిరృతి; రాక్షసుఁడు. [పోవువాఁడు.

यातृ యాతృ, స్త్రీ. తోడికోడలు. వి.

यात्रा యాత్రా, స్త్రీ. పోవుట; పుణ్యక్షేత్రములకు పోవుట; కాలము పుచ్చుట; జాతర.

यात्रिक యాత్రిక, వి. ప్రయాణము చేయువాఁడు; తీర్థయాత్ర చేయు వాఁడు. [వరుణుఁడు.

यादःपति యాదఃపతి,పు.సముద్రుఁడు;

यादस् యాదస్, న. జలజంతువు.

यादृच्छिक యాదృచ్ఛిక, వి. యదృచ్ఛగాఁగలిగినది, తనంతటగలిగినది.

यादृश् యాదృశ్, వి. ఎటువంటిది.

यादृश యాదృశ, వి. ఎటువంటిది.

यान యాన, న. పోవుట; గజాదివాహనము; దండెత్తుట; షడ్గుణములలో నొకటి.

यानपात्र యానపాత్ర, న. జనులెక్కిపోయెడిమోడ, ఓడ.

यानमुख యానముఖ, న. రథములు మొదలైనవానిముందు దిక్కు.

यापन యాపన, న. కాలక్షేపము; తిరస్కారము; వర్తనము.

याप्य యాప్య, వి. యాపనముచేయఁదగినది; నికృష్టమైనది.

याप्ययान యాప్యయాన, న. పల్లకి.

याम యామ, పు. జాము; శరీరము సాధనముగాఁ గలిగిన యొక యోగాంగము; సంయమము.

यामि యామి, స్త్రీ. కులస్త్రీ; తోఁడఁబుట్టినది. [త్తుఁడు.

यामिक యామిక, పు. తలారి, అర

यामिनी యామినీ,స్త్రీ.రాత్రి; పసుపు.

यामुन యామున, పు. యామునాచార్యుఁడు (వైష్ణవుఁడు.) న. నీలాంజనము.

याम्य యామ్య, వి. యమసంబంధమైనది. పు. అగస్త్యుఁడు; చందనవృక్షము.

याम्या యామ్యా, స్త్రీ. దక్షిణపుదిక్కు; భరణీనక్షత్రము; రాత్రి.

यायजूक యాయజూక. పు. యజ్ఞములు చేయువాఁడు.

यायावर యాయావర, వి. ఆయవారము (ధాన్యయాచన); అశ్వమేధపుగుఱ్ఱము.

यायिन् యాయిన్, వి. పోవువాఁడు.

याव యావ. పు. లక్క; లత్తుక.

यावक యావక, పు. అలసందెలు; కారుమినుములు.

यावत् యావత్, వి.ఎంత; అంతయుఁ; మేర, పరిమాణము; నిశ్చయము; ఎడతెగమి; భవిష్యత్తు.

यावन యావన, పు. చిల్లమడ్డి. వి. యవనసంబంధమైనది.

यावनाल యావనాళ, పు. జొన్న.

यावस యావస, పు. గడ్డివామి.

याष्टीक యాష్టీక, పు. దుడ్డుకఱ్ఱ(లాటీ) చేతఁగలవాఁడు.

यास యాస, పు. తీఁటకసిందచెట్టు.

यि

यियक्षु యియక్షు, వి. యజింపనిచ్ఛగలవాఁడు.

यियासु యియాసు. వి. పోవనిచ్ఛగలవాఁడు.

यु

यु యు, స. క్రి. ౨. ప. కలియుట; వేఱగుట, ౯. ఉ. బంధించుట; ౧౦. ఆ. నిందించుట. (యౌతి; యునాతి-యునీతే; యావయతే)

युक्त యుక్త, పు. యోగి; న. బార. వి. కూడుకొన్నది; న్యాయముతోఁగూడుకొన్నది; లెక్కఁకలియ కూడినది; తగినది.

युक्तरसा యుక్తరసా, స్త్రీ. సన్నరాష్టము.

युक्ति యుక్తి, స్త్రీ. కూడిక; న్యాయము; ఉపాయము; అలంకారవిశేషము.

युग యుగ, న. కృతాదియుగములు; జత; బార. పు. బండిలోనగువాని కాఁడి.

युगकीलक యుగకీలక, పు. న. కాఁడియందలిచీల.

युगन्धर యుగన్ధర, పు. బండిలోనగువానినొగ; ఎద్దు; ప్రతాపరుద్రుని మంత్రి.

युगपत्त्रक యుగపత్త్రక, పు. ఎఱ్ఱకాంచేనము; కాంచేనము.

युगपद् యుగపద్, అ. ఏకకాలము.

युगपार्श्वग యుగపార్శ్వగ, పు. మరపుటకుకాఁడి యెద్దులదాపున కట్టెడి యెద్దు.

युगळ యుగళ, న. జత, యుగ్మము.

युगान्त యుగాన్త, పు. మహాప్రళయము; ప్రళయము.

युग्म యుగ్మ, న. జత.

युग्य యుగ్య, న. గజాదివాహనము. పు. కాఁడిమోసెడి యెద్దు.

युज् యుజ్, స. క్రి. ౪. ఆ. చింతించుట. ౭. ఉ. చేరుట. ౧౦. ఉ. ౧. ప. కట్టుట. (యుజ్యతే; యునక్తి, యుంక్తే; యోజయతి, తే; యోజతి.)

युज् యుజ్, పు. కలసినవాఁడు.

युत् యుత్, అ. క్రి. ౧. ఆ. ప్రకాశించుట.

युत యుత, న. బార. వి. కూడుకొన్నది; లెక్కకలియఁగూడినది; వేఱుపడ్డది.

युतक యుతక, న. అరణము; జేత; కూడిక; ఆఁడుదానికోక చెఱఁగు; చేల్లడపుచివర; సంశయము.

युद्ध యుద్ధ, న. పోరు, సమరము.

युध् యుధ్, స్త్రీ. పోరు.

युध् యుధ్, అ. క్రి. ౪. ఆ. పోరుట.

युधान యుధాన, పు. యుద్ధముచేయువాఁడు. [చేయుట.

युधिष्ठिर యుధిష్ఠిర, పు. పాండవజ్యేష్ఠుఁడు, ధర్మరాజు.

युयुत्स యుయుత్స, పు. ధృతరాష్ట్రునికి వైశ్యస్త్రీయందుఁ బుట్టినవాఁడు.

युयुत्सा యుయుత్సా, స్త్రీ. యుద్ధేచ్ఛ.

युवति యువతి, } స్త్రీ. ప్రాయముగల ఆఁడుది; ఆఁడుది;
युवती యువతీ, } మునగచెట్టు.

युवन् యువన్, పు. ఒకసంవత్సరము. వి. ప్రాయపువాఁడు; సహజమైన బలముగలవాఁడు; శ్రేష్ఠుఁడు.

युवराज् యువరాజ్, పు. కర్ణుఁడు; చిన్నరాజు; రాజపుత్రుఁడు.

युष् యుష్, స. క్రి. ౧౦. ఉ. సేవించుట.

युष्मद् యుష్మద్, త్రి. నీవు.

यू

यूक యూక, పు. పేను.

यूका యూకా, స్త్రీ. పేను.

यूथ-घ యూథ-ధ, న. సజాతీయపశుపక్షిసమూహము.

यूथ-घ-नाथ యూథ-ధ-నాథ, పు. ఏనుఁగు మూఁకలో ముఖ్యమైనఏనుఁగు.

यूथ-घ-प యూథ-ధ-ప, పు. ఏనుఁగు మూఁకలో ముఖ్యమైనఏనుఁగు.

यूथि-घि-का యూథి-ధి-కా, స్త్రీ. అడవిమొల్ల; పెద్దగోరంట. [రావిచెట్టు.

यूप యూప, న. పాలకొయ్య; గంగ

यूपकटक యూపకటక, పు. యూపస్తంభాగ్రమున వేయఁబడుదారుమయమైనకడియము. [సించుట.

यूष् యూష్, స. క్రి. ౧. ప. హిం

यूष యూష, పు. పప్పుకట్టు; కవ్వము.

ये

येष् యేష్, అ. క్రి. ౧. ఆ. ప్రయత్నించుట.

यो

योक्तृ యోక్తృ, వి. యోగకర్త.

योक्त्र యోక్త్ర, న. పశువులమెడ పలుపు.

योग యోగ, పు. ధ్యానము; ఉపాయము; కూడిక; కూర్పు; కవచము; ప్రయత్నము; ద్రవ్యము; వ్యాకరణాదిసూత్రము; ఔషధము; విష్కంభాది; అపూర్వవస్తుప్రాప్తి. [ముచేయువాఁడు.

योगिन् యోగిన్, వి. యోగాభ్యాస

योगिनी యోగినీ, స్త్రీ. స్త్రీదేవతావిశేషము. వి. యోగాభ్యాసముచేయు స్త్రీ.

योगेष्ट యోగేష్ట, న. సీసము.

योग्य యోగ్య, వి. తగినది; ఉపాయముగలది; నేర్పుగలది; శక్తిగలది.

योचना యోచనా, స్త్రీ. ఆలోచన.

योजक యోజక, వి. కూర్చువాఁడు.

योजन యోజన, న. ఆమడ. పు.సూదిగొంటువక్క.

योजनगन्धि యోజనగన్ధి. స్త్రీ. సత్యవతి, శంతనునిభార్య. [చెట్టు.

योजनवल्ली యోజనవల్లీ, స్త్రీ. మంజిష్ఠ

योजना యోజనా, స్త్రీ. కూర్పు.

योत्र యోత్ర, న. పశువులమెడ పలుపు.

योद्धृ యోద్ధృ, పు. బంటు.

योध యోధ, పు. యుద్ధముచేయువాఁడు, బంటు. [ణము; గని.

योनि యోని, స్త్రీ. ఆఁడుగుఱి; కారణము; గని.

योषा యోషా, } స్త్రీ. ఆఁడుది,
योषित् యోషిత్, } వనిత.

यौ

यौक యౌక, పు. ఊపిరికట్టువ్యాధి.

यौगपद्य యౌగపద్య, న. ఏకకాలమందగుట. [గలిగినది.

यौगिक యౌగిక, వి. యోగమువలనఁ గలిగినది.

यौट् యౌట్, స. క్రి. ౧. ప. కట్టుట, బిగించుట.

यौतक యౌతక, న. అరణము.

यौतव యౌతవ, న. త్రాసు, మూర, తూములోనగుమానము.

यौवत యౌవత, న. యువతీసమూహము.

यौवन యౌవన, న. మంచిప్రాయము.

यौवराज्य యౌవరాజ్య, న. యువరాజు దొరతనము.

र

र ర, వ్యంజనవర్ణములలోని యిరువది యేడవయక్షరము.

रंह् రంహ్, స. క్రి. ౧. ప. ౧౦. ఉ. వెళ్లుట; పలుకుట; ప్రకాశించుట.

रंहस् రంహస్,న. వేగము.వి. వడిగలది.

रक् రక్, స. క్రి. ౧౦. ఉ. రుచి చూచుట; పొందుట.

रक्त రక్త, న. నెత్తురు; కుంకుమ; కుంకుమపువ్వు; రాగి. పు. ఎఱుపు. వి. ఎఱ్ఱనిది; అనురాగముగలది; రంగు వేయఁబడినది.

रक्तक రక్తక, పు. పెద్దగోరంట;తోఁపు చీర; మంకెన; అనురాగముగల వాఁడు. [నము.

रक्तचन्दन రక్తచన్దన, న. ఎఱ్ఱనిచంద

रक्तप రక్తప, పు. నైరృతుఁడు.

रक्तपा రక్తపా, స్త్రీ. జెలగ; ఢాకిని.

रक्तपुच्छिका రక్తపుచ్ఛికా, స్త్రీ. నలికండ్లపాము.

रक्तफला రక్తఫలా, స్త్రీ. దొండచెట్టు.

रक्तसन्ध्यक రక్తసన్ధ్యక, న. చెంగలువ.

रक्तसरोरुह రక్తసరోరుహ, న. ఎఱ్ఱదామర; కుంకుమపువ్వు.

रक्ताक्षिन् రక్తాక్షిన్, పు. ఒకసంవత్సరము.

रक्ताङ्ग రక్తాఙ్గ, న. కుంకుమ; పగడము. పు. కంపిల్లము; నల్లి; అంగారకుఁడు.

रक्ति రక్తి, స్త్రీ. అనురాగము.

रक्तोत्पल రక్తోత్పల, న. ఎఱ్ఱకలువ.

रक्ष् రక్ష్, స. క్రి. ౧. ప. కాపాడుట.

रक्ष రక్ష, పు. న.రక్షించుట.

रक्षक రక్షక, వి. కాపుదల; రక్షించువాఁడు.

रक्षण రక్షణ, న. రక్షించుట, కాపు.

रक्षस् రక్షస్, న. రాక్షసుఁడు.

रक्षा రక్షా, స్త్రీ. రక్షణము; రక్షణమునకై కట్టెడు మూలికలోనగునది; రక్షణమునకై నొసటఁబెట్టు భస్మము; లక్క.

रक्षित రక్షిత, వి. రక్షింపఁబడినది.

रक्षिन् రక్షిన్, వి. పాలకుఁడు.

रक्षिवर्ग రక్షివర్గ, పు. అంగరక్షకసమూహము.

रग् రగ్, స. క్రి. ౧. ప. ౧౦. ఉ. సందేహించుట. ఆస్వాదించుట; పొందుట.

रङ्कु రఙ్కు, పు. తెల్లనివెండ్రుకలును మెత్తనితోలునుగల యిఱ్ఱి.

रङ्ग రఙ్గ, పు. న. తగరము. పు. శ్రీరంగము; యుద్ధభూమి; నాట్యస్థానము; రంగు.

रङ्गवल्ली రఙ్గవల్లీ, స్త్రీ. ముగ్గు.

रङ्गाजीव రఙ్గాజీవ, పు. చిత్తరువు వ్రాయువాఁడు; నట్టువుఁడు.

रच् రచ్, స. క్రి. ౧౦. ఉ. రచించుట. (నిర్మించుట)

रचन రచన, న. నిర్మాణము.

रचना రచనా, స్త్రీ. మాల్యాదినిర్మాణము.

रजक రజక, పు. చాకలవాఁడు, నిర్ణేజకుఁడు. [గుఱ్ఱము. వి. తెల్లనిది.

रजत రజత, న. వెండి; హారము; ఏను

रजताद्रि రజతాద్రి, పు. వెండికొండ, కైలాసము.

रजनी రజనీ, స్త్రీ. రాత్రి; పసుపు; కొరిందచెట్టు; నీలిచెట్టు.

रजनीकर రజనీకర, పు. చంద్రుఁడు.

रजनीचर రజనీచర, పు. రాక్షసుఁడు; చంద్రుఁడు. [సాయంకాలము.

रजनीमुख రజనీముఖ, న. ప్రదోషము,

रजस् రజస్, న. ఒకగుణము; దుమ్ము; ముట్టునెత్తురు; పుప్పొడి.

रजस्वल రజస్వల, పు. దున్నపోతు.

रजस्वला రజస్వలా, స్త్రీ. ముట్టుది.

रज्जु రజ్జు, స్త్రీ. త్రాడు; ఆడుదానిజెడ.

रञ्ज् రఞ్జ్, స. క్రి. ౧-౪. ఉ. సంతోషపెట్టుట; ఎఱ్ఱనగుట, (రజతి, తే; రజ్యతి, తే)

रञ्जक రఞ్జక, న. ఇంగిలీకము. పు. రంగువేయువాఁడు; రంజించువాఁడు.

रञ्जन రఞ్జన, న. ఇంగిలీకము; ఎఱ్ఱగందము. పు. సంతోషించునది.

रञ्जनी రఞ్జనీ, స్త్రీ. నీలిచెట్టు. [అఱచుట.

रट् రట్, స. క్రి. ౧. ప. గర్జించుట;

रटन రటన, న. మ్రోఁత. [మ్రోఁత.

रटित రటిత, న. ధ్వని; నిప్పుమంట

रण् రణ్, స. క్రి. ౧. ప. శబ్దించుట.

रण రణ, పు. న. యుద్ధము. పు. శబ్దము; కొడుకు. [లము.

रणरणक రణరణక, న. మనోవ్యాకు

रणित రణిత, న. మ్రోఁత. వి. మ్రోసినది.

रण्डा రణ్డా, స్త్రీ. విధవ; ఎలుకజీడిచెట్టు. [వి. ఆసక్తము.

रत రత, న. సురతము; ఆఁడుగుఱి.

रति రతి, స్త్రీ. సురతము; మన్మథుని భార్య; అనురాగము; ఆఁడుగుఱి.

रतिपति రతిపతి, పు. మన్మథుఁడు.

रत्न రత్న, న. మణి; స్వజాతియందు శ్రేష్ఠమైనది. [కుబేరుఁడు.

रत्नगर्भ రత్నగర్భ, పు. సముద్రుఁడు;

रत्नगर्भा రత్నగర్భా, స్త్రీ. భూమి. పుడమి. [తము.

रत्नसानु రత్నసాను, పు. మేరుపర్వ

रत्नाकर రత్నాకర, పు. సముద్రము, రతనపుగని.

रत्नि రత్ని, స్త్రీ. పు. పిడికెలితిమూర.

रथ రథ, పు. తేరు; శరీరము.

रथकड्या రథకడ్యా, స్త్రీ. రథముల సమూహము. [డు; వడ్లవాఁడు.

रथकार రథకార, పు. తేరుచేయువాఁ

रथगुप्ति రథగుప్తి, పు. చక్రరంధ్రములఁ జొప్పించెడు నెమ్ములు.

रथद्रु రథద్రు, పు. తినాసవృక్షము.

रथाङ्ग రథాఙ్గ, న. రథచక్రము. పు. చక్రవాకము.

रथिक రథిక, పు. రథమునెక్కి యుద్ధము చేయువాఁడు.

रथिन् రథిన్, పు. రథము నెక్కువాఁడు; రథము నెక్కి యుద్ధము చేయువాఁడు.

रथ्य రథ్య, పు. రథమునీడ్చెడుగుఱ్ఱము లోనగునది.

रथ्या రథ్యా, స్త్రీ. రథసమూహము; రాజమార్గము; మార్గము.

रद् రద్, అ. క్రి. ౧. ప. గీయుట.

रद రద, పు. పల్లు, దశనము.

रदच्छद రదచ్ఛద, పు. పెదవి.

रदन రదన, పు. పల్లు, దశనము.

रदनच्छद రదనచ్ఛద, పు. పెదవి.

रन्तृ రన్తృ, వి. క్రీడించువాఁడు.

रन्ध्र రన్ధ్ర, న. బెజ్జము; సందు; దూఱు.

रब्ध రబ్ధ, పు. త్వరగలవాఁడు.

रभ् రభ్, స. క్రి. ౧. తొడఁగుట; త్వరపడుట. [షము.

रभस రభస, పు. వేగము; సంతో

रम् రమ్, అ. క్రి. ౧. ఆ. క్రీడించుట; సంభోగించుట.

रमण రమణ, పు. మగఁడు; మన్మథుఁడు. వి. మనోజ్ఞుఁడు.

रमणी రమణీ, స్త్రీ. క్రీడించునట్టి ఆఁడుది; ఆఁడుది.

रमणीय రమణీయ, వి. ఒప్పిదమైనది.

रमा రమా, స్త్రీ. లక్ష్మి.

रम्भ రమ్భ, పు. బ్రహ్మచారి ధరించెడు వెదురుకోల.

रम्भा రమ్భా, స్త్రీ. ఒకానొక అచ్చర; అరంటిచెట్టు.

रम्य రమ్య, వి. ఒప్పిదమైనది.

रम्या రమ్యా, స్త్రీ. రాత్రి.

रय् రయ్, స. క్రి. ౧. ఆ. వెళ్లుట.

रय రయ, పు. వేగము; ప్రవాహము.

रयि రయి, స్త్రీ. ధనము; నీరు.

रल्लक రల్లక, పు, కంబళి.

रव రవ, పు. ధ్వని; కంఠధ్వని.

रवण రవణ, వి. మ్రోగునది.

रवि రవి, పు. సూర్యుఁడు.

रविन् రవిన్, పు. జీవుఁడు. [చేట.

रश् రశ్, అ. క్రి. ౧. ప. శబ్దిం

रशना రశనా, స్త్రీ. పనియాఱుపేట లుగల ఆఁడుదాని మొలనూలు; ప గ్గము. [ఱెప్ప.

रश्मि రశ్మి, పు. వెలుఁగు; పగ్గము;

रस् రస్, అ. క్రి. ౧. ప. ధ్వనించుట. ౧౦.ఉ.రుచిచూచుట; ప్రేమించుట.

रस రస, పు. పాదరసము; శృంగారా ది; కషాయాది; రుచి; పసరు; అ నురాగము; వీర్యము; దేహధాతు విశేషము; ద్రవము; విషము; జల ము; బోళము.

रसकर्पूर రసకర్పూర, పు. న. కర్పూర రసము, ఒకదినుసు కర్పూరము.

रसगर्भ రసగర్భ, న. రసాంజనము; ఇంగిలీకము.

रसज्ञ రసజ్ఞ, పు. పండితుఁడు. వి. ర సికుఁడు.

रसज्ञा రసజ్ఞా, స్త్రీ. నాలుక.

रसदालिका రసదాళికా, స్త్రీ. నలుపు గలిసినచెఱకు, పుండ్రము. [నాలు.

रसना రసనా, స్త్రీ. నాలుక; మొల

रसवती రసవతీ, స్త్రీ. వంటయిల్లు, మహానసము.

रसा రసా, స్త్రీ. భూమి; రసాతలము; అందుగుచెట్టు; నాలుక. [షము.

रसाञ्जन రసాఞ్జన, న. అంజనవిశే

रसातल రసాతల, న. పాతాళలోకము.

रसायन రసాయన, న, జరావ్యాధుల ను పోఁగొట్టెడి యౌషధవిశేషము; మజ్జిగ; విషము. పు. విడంగము; గరుత్మంతుఁడు.

रसाल రసాల, పు. చెఱకు; మామిడి. న. చిల్లమడ్డి; బోళము.

रसाला రసాలా, స్త్రీ. సిగరి; చక్కెర; నాలుక; గఱిక; తెల్లనేలగుమ్ముడు.

रसिक రసిక, వి. రసముతెలిసినవాఁడు.

रसिका రసికా, స్త్రీ. చెఱకుపాలు; సిగరి. వి. రసికురాలు.

रसित రసిత, న. మేఘగర్జనము; ధ్వని. వి. మొలాముచేయఁబడినది; ధ్వనించినది.

रसोन రసోన, పు. వెల్లుల్లి. [విడుచేట.

रहू రహ్, స. క్రి. ౧. ప. ౧౦. ఉ.

रहट రహట, పు. రాట్నము.

रहस् రహస్, న. ఏకాంతము; సురతము.

रहस्य రహస్య, వి. ఏకాంతము; దాఁచఁదగినది.

रहस्या రహస్యా, స్త్రీ. ఒకనది.

रहित రహిత, వి. విడువఁబడినది.

रा

रा రా. స. క్రి. ౨. ప. ఇచ్చుట: గ్రహించేట.

राका రాకా, స్త్రీ. పున్నమ; ఒకయేఱు; తీఁట; సమర్తాడినది.

राक्षस రాక్షస, పు. ఒకసంవత్సరము; రక్కసుఁడు; నైరృతుఁడు; వివాహములలో నొకటి.

राक्षसी రాక్షసీ, స్త్రీ. రక్కసి: బలురక్కెస; నల్లకచోరము.

राक्षा రాక్షా, స్త్రీ. లక్క.

राग రాగ, పు. అనురాగము; రంగు; మాత్సర్యము; నాటమున్నగురాగము; పండ్లరసముతోఁ జేయుపానీయము.

रागसूत्र రాగసూత్ర, న. త్రాసుత్రాడు; పట్టుపుఁ ద్రాడు.

राङ्कव రాఙ్కవ, న. మృగరోమముల వలన నేయఁబడినది. (సాలువులో నగునది) [యుట.

राज् రాజ్, అ. క్రి. ౧. ఉ. మెఱ

राज् రాజ్, పు. రాజు. [హము.

राजक రాజక, న. రాజుల సమూ

राजत రాజత, వి. వెండిచేత చేయఁబడినది.

राजदन्त రాజదన్త, పు. ముందఱిపల్లు.

राजधानी రాజధానీ, స్త్రీ. రాజువసించునట్టి ప్రధాననగరము.

राजन् రాజన్, పు. రాజు; రాచవాఁడు; యక్షుఁడు; ఇంద్రుఁడు; చంద్రుఁడు; అధిపతి.

राजन्य రాజన్య, పు. క్షత్రియుఁడు.

राजन्यक రాజన్యక, న. రాజన్యుల సమూహము. [గలదేశము.

राजन्वत् రాజన్వత్, వి. మంచిరాజే

राजबला రాజబలా, స్త్రీ. గొంతెమ గోరుచెట్టు. [రోగము.

राजयक्ष्मन् రాజయక్ష్మన్, పు. క్షయ

राजराज రాజరాజ, పు. చక్రవర్తి; కుబేరుఁడు; దుర్యోధనుఁడు; చంద్రుఁడు.

राजवृक्ष రాజవృక్ష, పు. ఱేలచెట్టు; మోరటిచెట్టు. [గలిగినది.

राजस రాజస, వి. రజోగుణమువలనఁ

राजसूय రాజసూయ, న. ఒకానొకయజ్ఞము; (రాజులనందఱిని గెలిచి చేసెడియాగము).

राजहंस రాజహంస, పు. ఎఱ్ఱని ముక్కు-కాళ్లుగల తెల్లని హంస; రాజశ్రేష్ఠుఁడు. [మోదుగుచెట్టు.

राजादन రాజాదన, న. పాలచెట్టు;

राजार्ह రాజార్హ, న. అగరు చందనము. వి. రాజునకుఁ దగినది.

राजि రాజి, స్త్రీ. పంక్తి; రేఖ.

रजिका రాజికా, స్త్రీ. నల్లావలు; వరిమడి; వరుస.

राजित రాజిత, వి. ప్రకాశించినది.

राजिल రాజిల, పు. ఇరుదలపాము.

राजीव రాజీవ, న. తామర. పు. మత్స్యవిశేషము; మృగవిశేషము. వి. రాజుననుసరించి జీవించునది.

राज्ञी రాజ్ఞీ, స్త్రీ. రాజుభార్య; సూర్యునిభార్య.

राज्य రాజ్య, న. దొరతనము; దొరతనమునకు లోఁబడినదేశము,

राज्याङ्ग రాజ్యాఙ్గ, న. సప్తాంగములు; (స్వామి, అమాత్యుఁడు. సుహృత్తు, కోశము, రాష్ట్రము, దుర్గము, బలము).

रात्रि రాత్రి, స్త్రీ. నిశ, రాతిరి.

रात्रिचर రాత్రిచర } పు. నిరృతి; రాక్షసుఁడు.
रात्रिञ्चर రాత్రిఞ్చర

राद्धान्त రాద్ధాన్త, పు. సిద్ధాంతము; అంతము.

राध् రాధ్, స. క్రి. ౪. ౫. ప. పెరుగుట; నెరవేర్చుట; నాశముచేయుట. (రాధ్యతి; రాధ్నోతి).

राध రాధ, పు. వైశాఖమాసము.

राधा రాధా, స్త్రీ. ఒకగొల్లది; కర్ణునిపెంపుడుతల్లి; విశాఖానక్షత్రము; మెఱపు; ఉసిరిక; విష్ణుక్రాంత.

राम రామ, పు. పరశురాముఁడు; బలరాముఁడు; శ్రీరాముఁడు; పెద్దదుప్పి. న. కుష్ఠము. వి. అందమైనది; తెల్లనిది; నల్లనిది.

रामठ రామఠ, న. ఇంగువ.

रामबाण రామబాణ, పు. తాటాకు పుస్తకములను దొలుచు నొకపురుగు; పుష్పవిశేషము.

रामा రామా, స్త్రీ. రమించునట్టి ఆఁడుది; ఆఁడుది. [వెదురుకోల.

राम्भ రామ్భ, పు. వ్రతిచేతఁబట్టెడు

राव రావ, పు. రవము, ధ్వని.

राश् రాశ్, స. క్రి. ౧. ఆ. పటుత్వముగల్గుట; మ్రోఁగుట.

राशि రాశి, పు. ప్రోగు; మేషాది రాసులు. [ద్రవము.

राष्ट्र రాష్ట్ర, న. దేశము. పు. న. ఉప

राष्ट्रिका రాష్ట్రికా, స్త్రీ. వాఁకుడుచెట్టు.

राष्ट्रिय రాష్ట్రియ, పు. రాజు పెండ్లాముతోడఁ బుట్టినవాఁడు.

रास् రాస్, స. క్రి. ౧. ఆ. మ్రోఁగుట; పరీక్షించుట.

रास రాస, పు. గోపకులక్రీడా విశేషము; రసము; పరిహాసము; సల్లాపము; కలకలధ్వని; ధ్వని.

रासभ రాసభ, పు. ఖరము, గాడిద.

रास्ना రాస్నా, పు. సన్నరాష్ట్రము; ఏలకి; సర్పాక్షిచెట్టు.

राहित्य రాహిత్య, న. లేమి.

राहु రాహు, పు. గ్రహవిశేషము.

राहुत् రాహుత్, పు. గుఱ్ఱపురౌతు.

रि

रि రి, స. క్రి. ఉ. ప వెళ్లుట. [నది.

रिक्त రిక్త, న. అడవి. వి. శూన్యమై

रिक्ता రిక్తా, స్త్రీ. శూన్యతిథి.

रिक्थ రిక్థ, న. ధనము. [పోవుట.

रिङ्ख् రిఙ్ఖ్, (రిఖి) స. క్రి. ౧. ప.

रिङ्खण రిఙ్ఖణ, న. జాఱుట.

रिङ्खा రిఙ్ఖా, స్త్రీ. గుఱ్ఱపుగిట్ట; అశ్వగతివిశేషము; నృత్యము; దుదదగొండి.

रिच् రిచ్, స. క్రి. ౭. ౧౦. ఉ. కల్మషమునుబోఁగొట్టుట; విడదీయుట; చేర్చుట.

रिञ्छोलि రిఞ్ఛోళి, స్త్రీ. సమూహము.

रिपु రిపు, పు. శత్రువు, అరి.

रिरंसा రిరంసా, స్త్రీ. రమింపనిచ్ఛ.

रिरंसु రిరంసు, వి. రమింపనిచ్ఛగల వాఁడు.

रिरक्षा రిరక్షా, స్త్రీ. రక్షింపనిచ్ఛ.

रिष्ट రిష్ట, న. క్షేమము; అశుభము; అభావము. పు. ఖడ్గము; కుంకుడు చెట్టు.

रिष्टि రిష్టి, స్త్రీ. అశుభము. పు. [ఖడ్గము.

री

री రీ, అ. క్రి. ౧. ఆ. ౯. ప. స్రవించుట; పోవుట. బొబ్బలు వేయుట. (రీయతే; రిణాతి.)

रीढा రీఢా, స్త్రీ. తిరస్కారము.

रीण రీణ, వి. కాఱినది.

रीति రీతి, స్త్రీ. తెఱఁగు; మేర; ఇత్తడి; ఇనుపచిట్టెము; కాఱుట; వైదర్భ్యాది. [నము.

रीतिपुष्प రీతిపుష్ప, న. కుసుమాంజ

रु

रु రు, స. క్రి. ౧. ఆ. ౨. అ. క్రి. ప. వెళ్లుట; హాని చేయుట; కూయుట. (రవతే; రవీతి-రౌతి).

रुंश् రుంశ్, (రుశి) స. క్రి. ౧౦. ఉ. ౧. ప. మాట్లాడుట; ప్రకాశించుట.

रुक्म రుక్మ, న. బంగారు; లోహము.

रुक्मकारक రుక్మకారక, పు. అగసాలెవాఁడు. [చెందినది.

रुग्ण రుగ్ణ, వి. విఱిగినది; రోగము

रुच् రుచ్, అ. క్రి. ౧. ఆ. ప్రకాశించుట; సంతోషించుట.

रुच् రుచ్, స్త్రీ. కాంతి; సూర్యకిరణము; ఇచ్ఛ.

रुचक రుచక, పు. రాజగృహము; ఆముదపుఁజెట్టు; మాదీఫలపుఁజెట్టు. న. సౌవర్చలలవణము; సర్జికాక్షారము; అశ్వాభరణ విశేషము; మాల్యము; దంతము; లవంగపుపట్టు; మంగళద్రవ్యము.

रुचि రుచి, స్త్రీ. చేవి; ఇచ్ఛ; సూర్యకిరణము; కాంతి.

रुचिर రుచిర, వి. అందమయినది.

रुच्य రుచ్య, వి. ఒప్పిదమయినది.

रुज् రుజ్, స్త్రీ. రోగము.

रुजा రుజా, స్త్రీ. చెఱుపు; రోగము.

रुट् రుట్, స. క్రి. ౧. ఆ. ౧౦. ఉ. ఎదిరించుట; కోపమునందుట.

रुठ् రుఠ్, అ. క్రి. ౧౦. ఉ. పలుకుట; ప్రకాశించుట.

रुण्टित రుణ్టిత, వి. దొంగలింపఁబడినది. రుణ్ట, పు. తెగినతల.

रुत రుత, న. ధ్వని.

रुति రుతి, స్త్రీ. స్తోత్రం.

रुद् రుద్, అ. క్రి. ౨. ప. కన్నీరొలుకుట (ఏడ్చుట.)

रुदित రుదిత, న. ఏడ్పు. [బడినది.

रुद्ध రుద్ధ, వి. అడ్డగింపఁబడినది; చుట్టఁ

रुद्र రుద్ర, పు. శివుఁడు. వి. భయంకరము. [నము, ఒలుకులమిట్ట.

रुद्रभूमि రుద్రభూమి, స్త్రీ. శ్మశా

रुद्राक्ष రుద్రాక్ష, పు. ఒకానొకచెట్టు. న. రుద్రాక్షపూస.

रुद्राक्षी రుద్రాక్షీ, స్త్రీ. సంపెఁగమల్లె, భద్రాక్షిచెట్టు, [పార్వతి.

रुद्राणी రుద్రాణీ, స్త్రీ. రుద్రునిభార్య,

रुध् రుధ్, స. క్రి. ౭. ఉ. అడ్డగించుట; ఆఁగుట. (రుణద్ధి, రుంధే).

रुधिर రుధిర, న. నెత్తురు; కుంకుమపువ్వు. పు. అంగారకుఁడు.

रुधिरोद्गारिन् రుధిరోద్గారిన్, పు. ఒకానొక సంవత్సరము.

రుష్వి, వి. విరివియైనది.

रुमा రుమా, స్త్రీ. ఉప్పుపండెడు చోటు; సుగ్రీవుని పెండ్లాము.

रुरु రురు, పు. నల్లచారలదుప్పి; ఒక రాక్షసుఁడు. [చేట.

रुश् రుశ్, స. క్రి. ౬. ప. హింసించే

रुशती రుశతీ, స్త్రీ. అశుభవార్త.

रुष् రుష్, స్త్రీ. కోపము, కినుక.

रुष् రుష్, అ. క్రి ౧. ౪. ప. హింసించేట. ౧౦. ఉ. కోపమునందుట (రోషతి; రుష్యతి; రోషయతి, తే.)

रुषा రుషా. స్త్రీ. కోపము.

रुष्ट రుష్ట, వి. కోపముగలవాఁడు; చంపఁబడినవాఁడు. [చుట; ఎక్కుట.

रुह् రుహ్, అ. క్రి. ౧. ప. మొల

रुहा రుహా, స్త్రీ. గఱిక; మహామంజిష్ఠ.

रू

रूक्ष् రూక్ష్, స. క్రి. ౧౦. ఉ. పారుష్యమునందుట. [లేనిది.

रूक्ष రూక్ష, వి. కఱుకైనది; ప్రేమ

रूढ రూఢ, వి. మొలకయెత్తినది; ప్రసిద్ధి కెక్కినది; నిశ్చయింపఁబడినది.

रूढि రూఢి, స్త్రీ. మొలచుట; ప్రసిద్ధి; నిశ్చయము.

रूप् రూప్, స. క్రి. ౧౦. ఉ. స్వరూపమునందుట; యోచించేట; నిరూపించేట.

रूप రూప, న. ఆకారము; శుక్లపీతాది వర్ణము; సౌందర్యము; అగ్నిగుణము; చక్షురింద్రియగోచరము; నాటకము; స్వభావము.

रूपक రూపక, న. ఒక యర్థాలంకారము; నాటకము; ఆకారము; తాళభేదము. [వేశ్య.

रूपाजीवा రూపాజీవా, స్త్రీ. వారస్త్రీ,

रूप्य రూప్య, న. బంగారు వెండిలో నగువాని నాణెము; రూపాయ; వెండి. వి. సుందరము.

रूषित రూషిత, వి. ధూళిమొదలగువానిచేఁ గప్పఁబడినది, గుంరితము.

रे

रे రే, అ. నీచసంబోధనము. [చేట.

रेक् రేక్; ఆ. క్రి. ౧. ఆ. శంకిం

रेखा రేఖా, స్త్రీ. పాణిపాదతలములయందలిగీఱ; గీఱ; చెట్లవరుస.

रेचक రేచక, పు. ఊపిరివిడుచుట.

रेचकी రేచకీ, స్త్రీ. కరక్కాయ.

रेचनी రేచని, స్త్రీ. తెల్లతెగడచెట్టు; దంతిచెట్టు.

रेचित రేచిత, న. అశ్వధారావిశేషము.

रेणु రేణు, పు. స్త్రీ. ధూళి.

रेणुका రేణుకా, స్త్రీ. గంధద్రవ్యవిశేషము; జమదగ్ని పెండ్లాము.

रेतस् రేతస్, న. ఇంద్రియము; పాదరసము.

रेफ రేఫ, వి. అధమము. పు. రవర్ణము.

रेव् రేవ్, స. క్రి. ౧. ప. దుముకుట, గంతువేయుట. [రామునిభార్య.

रेवती రేవతీ, స్త్రీ. ఒకనక్షత్రము; బల

रेवन्त రేవన్త, పు. అశ్వశిక్షకుఁడు.

रेवा రేవా, స్త్రీ. ఒకయేఱు; నీలిచెట్టు.

रेषण రేషణ, న. అఱుపు, కూఁత.

रै

रै రై, పు. ధనము; వస్తువు.

रै రై, ఆ. క్రి. ౧. ప. శబ్దించేట.

रैवत, రైవత, పు. ఒకానొకరాజు; ఒకకొండ.

रो

रोक రోక, న. ఓడ; బెజ్జము; కదలిక. పు. వెలుగు; రోకప్రపంచి.

रोग రోగ, పు. వ్యాధి; కుష్ఠౌషధము.

रोगहारिन् రోగహారిన్, పు. జోము; బూడిదగుమ్మడి. వి. వైద్యుఁడు.

रोचना రోచనా, స్త్రీ. గోరోజనము; ఉత్తమస్త్రీ; ఎఱ్ఱగలువ. వి. ప్రకాశించునది. [పిల్లము.

रोचनी రోచనీ, స్త్రీ. తెల్లతెగడ; కం

रोचमान రోచమాన, పు. గుఱ్ఱపుమెడసుడి. వి. ప్రకాశించునది.

रोचिष् రోచిష్, న. సూర్యకిరణము; వెలుఁగు. [-వాఁడు.

रोचिष्णु రోచిష్ణు, వి. ప్రకాశించు

रोड् రోడ్, స. క్రి. ౧, ప. అలక్ష్యము చేయుట; వెఱ్ఱియగుట.

रोदन రోదన, న. ఏడ్పు; కన్నీరు.

रोदनी రోదనీ, స్త్రీ. తీఁటకసింద, కచ్ఛుర.

रोदस् రోదస్, న. భూమి; ఆకాశము; భూమ్యాకాశములు.

रोदसी రోదసీ, స్త్రీ. మన్ను; మిన్ను; మన్నుమిన్ను.

रोध రోధ. పు. అడ్డు.

रोधस् రోధస్, న. తీరము, గట్టు.

रोप రోప, పు. బాణము; ఆరోపించుట.

रोपण రోపణ, న. మోపుట; పైరుచేయుట; నాటుట; లేవనెత్తుట.

रोमन् రోమన్, న. దేహమునందలి వెండ్రుక.

रोमन्थ రోమన్థ, పు. నెమరు.

रोमश రోమశ, వి. వెండ్రుకలుగలది. పు. పంది; గొఱ్ఱె; ఒకముని; ఒకపిల్లి; శరీరమందు వెండ్రుకలుగలవాఁడు.

रोमहर्षण రోమహర్షణ, న. రోమాంచము. పు. ఒకసూతుఁడు; తాండ్రచెట్టు.

रोमाञ्च రోమాఞ్చ, పు. గగుర్పాటు.

रोमावलि రోమావలి, స్త్రీ. నూఁగారు.

रोलम्ब రోలమ్బ, పు. భృంగము, తుమ్మెద.

रोष రోష, పు. కోపము, కినుక.

रोह రోహ, పు. ఎక్కుట; మొలక.

रोहण రోహణ, న. ఎక్కుట. పు. ఒకకొండ.

रोहिणी రోహిణీ, స్త్రీ. ఒకనక్షత్రము; అంగిటిముల్లు; ఆవు; తొమ్మిదేండ్లకన్యక; బలరామునితల్లి; కటుకరోహిణి; తెల్లచంద్ర.

रोहित రోహిత, న. కొరడు; కుంకుమపువ్వు; నెత్తురు. పు. ఎఱుపు; ఎఱ్ఱచేప; కేసరిమృగము; ములుమోదుగు. వి. ఎఱ్ఱనిది. [గు; కెంపు.

रोहितक రోహితక, పు. ములుమోదు

रोहिताश्व రోహితాశ్వ, పు. అగ్ని; హరిశ్చంద్రుని కొడుకు.

रोहिन् రోహిన్, పు. మఱ్ఱి; ములుమోదుగు; రావి.

रौ

रौद्र రౌద్ర, వి. భయంకరము; తీక్ష్ణము. పు. నవరసములలోనొకటి; ఎండ; దినము మొదటిభాగము.

रौद्रि రౌద్రి, పు. సంవత్సరములలోనొకటి.

रौमक రౌమక, న. సంభరి దేశమున రుమ యనెడుగని యందుఁబుట్టిన ఉప్పు. [భయంకరము.

रौरव రౌరవ, పు. నరకవిశేషము. వి.

रौहिणेय రౌహిణేయ, పు. దినముయొక్క తొమ్మిదవభాగము; బలరాముఁడు; బుధుఁడు. వి. ఆవునకుఁ బుట్టినది.(దూడ) [రొమంచిచెట్టు.

रौहिष రౌహిష, పు. కొండగొఱ్ఱె. న.

ल

ल ల, వ్యంజనవర్ణములలోని యిరువది యెనిమిదవ యక్షరము.

लकुच లకుచ, పు. గజనిమ్మ.

लक्ष् లక్ష్, స. క్రి. ౧. ఉ. చూచేట; గుఱిచేయుంట. ౧౦. ఆ. యోచించుట. [వేలు.

लक्ष లక్ష, న. గుఱి; నెపము. పు. నూఱు

लक्षण లక్షణ, న. గుఱి; గుఱుతు; చూపు; వ్యాకరణాది శాస్త్రము; పేరు. పు. బెగ్గురు. [ఆఁడుబెగ్గురు.

लक्षणा లక్షణా, స్త్రీ. ఒకశబ్దవృత్తి;

लक्षित లక్షిత, వి. చూడఁబడినది.

लक्ष्मण లక్ష్మణ, పు. రామునితమ్ముఁడు; గుఱుతు; పేరు. వి. శ్రీమంతుఁడు.

लक्ष्मणा లక్ష్మణా, స్త్రీ. ఆఁడుబెగ్గురు.

लक्ष्मन् లక్ష్మన్, న. గుఱుతు; ముఖ్యము.

लक्ष्मी లక్ష్మీ, స్త్రీ. రమ; సంపద; శోభ.

लक्ष्मीपति లక్ష్మీపతి, పు. విష్ణువు; ప్రభువు.

लक्ष्य లక్ష్య, న. గుఱి. పు. లక్షణచేఁ దెలియఁదగినయర్థము.

लग् లగ్, అ. క్రి. ౧. ప. తగులుకొనుట. ౧౦. ఉ. రుచిచూచుట; పొందుట.

लगुड లగుడ, పు. దండము.

लग्न లగ్న, న. రాశ్యుదయము. పు. మదపుటేనుగు. వి. తగులుకొన్నది; సిగ్గుఁబొందినది.

लग्नक లగ్నక, వి. పూఁటకాఁపు, ప్రతిభువు. [విభూతి.

लघिमन् లఘిమన్, స్త్రీ. చులుకన; ఒక

लघिष्ठ లఘిష్ఠ, **लघीयस्** లఘీయస్ } వి. మిక్కిలిచులుకనైనది; మిక్కిలి తక్కువైనది.

लघु లఘు, వి. వడిగలది; చులుకనిది; చేవలేనిది; ఒప్పిదమైనది.

लघुलय లఘులయ, న. నీటివట్టివేరు.

लघ्वी లఘ్వీ, స్త్రీ. బండి. వి. చులుకనైనది; కురుచయైనది.

लङ्का లఙ్కా, స్త్రీ. రావణునిపట్టణము; ఒకానొకరాక్షసి; అంకుటాలు; గుండుసెనగలు.

लङ्घ् లఙ్ఘ్, (లఖి) ఆ. క్రి. ౧. ప. దూఁకుట. స. క్రి. దాఁటుట.

लङ्घ् లఙ్ఘ్, (లఘి) ఆ. క్రి. ౧. ప. ఎండుట. ఆ. పస్తుండుట. ౧౦. ఉ. పలుకుట; ప్రకాశించుట; ఉల్లంఘించుట.

लङ्घन లఙ్ఘన, న. దాఁటు; దూఁకుడు; గుఱ్ఱపుదూఁకుడు; లంకణము.

लङ्घा లఙ్ఘా, స్త్రీ. దాఁటు.

लज्जा లజ్జా, స్త్రీ. సిగ్గు, త్రప.

29

लज्जालु లజ్జాలు, వి. సిగ్గుగలవాఁడు.

लञ्जा లఞ్జా, స్త్రీ. వేశ్య.

लट्व లట్వ, పు. లడ్డు.

लट्वा లట్వా, స్త్రీ. ఊరఁబిచ్చుక; వాద్యవిశేషము.

लड् లడ్, అ. క్రి. ౧. ప. క్రీడించుట; నాలుకనల్లార్చుట; ౧౦. ఉ. బుజ్జగించుట.

लडह లడహ, వి. అందమైనది.

लड्डुक లడ్డుక, పు. లడ్డు, లట్వము.

लता లతా, స్త్రీ. తీఁగ; ఎక్కుడుఁదీఁగ; గఱిక; పూలగురివెంద; ముత్యాలహారపుపేట; కొమ్మ; చీమ; సాలెపురుగు; కస్తూరి.

लतान्त లతాన్త, న. పుష్పము.

लतार्क లతార్క, పు. పచ్చనీరుల్లి.

लतिका లతికా, స్త్రీ. తీఁగ; నూఱుపేటలహారము.

लप् లప్, అ. క్రి. ౧. ప. బాగుగ మాట్లాడుట.

लपन లపన, న. ముఖము; నోరు; మాట. [డఁబడినది.

लपित లపిత, న. మాట. వి. మాటలా

लब्ध లబ్ధ, వి. పొందఁబడినది.

लब्धवर्ण లబ్ధవర్ణ, వి. విద్వాంసుఁడు, చదువరి.

लब्धि లబ్ధి, స్త్రీ. లాభము, ప్రాప్తి.

लभ् లభ్, స. క్రి. ౧. ఆ. పొందుట.

लभ्य లభ్య, వి. పొందఁదగినది; యుక్తము.

लम्पट లమ్పట, వి. అత్యాసక్తిగలవాఁడు.

लम्पाक లమ్పాక, పు. ఒక దేశము. వి. ఆసగలది.

लम्ब లమ్బ, పు. వ్రేలుడు; వి. దీర్ఘము.

लम्बन లమ్బన, న. వ్రేలుఁడు; మెడను వ్రేలాడుహారములోనగునది.

लम्बिका లమ్బికా, స్త్రీ. కొండనాలుక.

लम्बोदर లమ్బోదర, పు. వినాయకుఁడు.

लम्भन లమ్భన, న. తిట్టుట; దూషించుట.

लय् లయ్, ఆ. క్రి. ౧. ఆ. నశించుట.

लय లయ, పు. నాశము; ఆలింగనము; తౌర్యత్రికసామ్యము. న. వట్టివేరు.

लल् లల్, ఆ. క్రి. ౧.ప. క్రీడించుట, స. క్రి. ౧౦. ఆ. కోరుట; ఓదార్చుట.

ललना లలనా, స్త్రీ. సొగసుకత్తె; ఆఁడుది; నాలుక.

ललन्तिका లలన్తికా, స్త్రీ. మెడను వ్రేలాడుహారము లోనగునది.

ललाट లలాట, న. నొసలు, అలికము.

ललाटिक లలాటిక, వి. అభిప్రాయము నెఱిగినవాఁడు.

ललाटिका లలాటికా, స్త్రీ. పాపటబొట్టు.

ललामक లలామక, న. బాసికము.

ललामन् లలామన్, న. గుఱుతు; కొమ్ము; గుఱ్ఱము; ప్రభావము; తోఁక; తిలకము; అశ్వభూషణము; ప్రాధాన్యము; టెక్కెము.

ललित లలిత, వి. మనోజ్ఞము; ఈప్సితము. న. శృంగారచేష్ట.

लव లవ, పు. లేశము; చేటు; కోఁత; రామునికొడుకు.

लवङ्ग లవఙ్గ, న. కరాపువు, లవంగము.

लवण లవణ, న. ఉప్పు, పు. ఉప్పనసముద్రము; ఒక అసురుఁడు. వి. ఉప్పునిది; లావణ్యముగలది.

लवन లవన, న. కోయుట.

लवली లవలీ, స్త్రీ. వెన్నెలతీఁగ.

लवित्र లవిత్ర, న. కొడవలి, దాత్రము.

लशुन లశున, పు. వెల్లుల్లి; కెంపునందలి దోషము.

लस्ज् లస్జ్, ఆ. క్రి. ౬. అ. సిగ్గుపడుట.

लस्तक లస్తక, పు. ధనుర్మధ్యము, పిడికట్టు.

लहरी లహరీ, స్త్రీ. పెద్దఅల, కడలు.

ला

ला లా, స. క్రి. ౨. ప. ఇచ్చుట; పుచ్చుకొనుట.

लाक्षणिक లాక్షణిక, వి. లక్షణము నెఱిఁగినవాఁడు; శాస్త్రజ్ఞుఁడు.

लाक्षा లాక్షా, స్త్రీ. లక్క; జతువు.

लाक्षाप्रसादन లాక్షాప్రసాదన, పు. ఎఱ్ఱలొద్దుగుచెట్టు.

लाघव లాఘవ, న. లఘుత్వము; ఆరోగ్యము.

लाङ्गल లాఙ్గల, న. నాఁగలి; తాటిచెట్టు; మగగుఱిజె.

लाङ्गलिन् లాఙ్గలిన్, పు. నాఁగటిజోదు; నారికడము; పాము.

लाङ्गूल లాఙ్గూల, న. తోఁక; మగగుఱిజె. పు. అభినయహస్తము.

लाज లాజ, పు. బ. పేలాలు; నానబియ్యము. న. వట్టివేరు.

लाञ्छन లాఞ్ఛన, న. గుఱుతు; పేరు.

लाभ् లాభ్, స. క్రి. ౧౦. ఉ. ప్రేరేచేట.

लाभ లాభ, పు. క్రయవిక్రయముల వలన వచ్చిన విశేషధనము; వడ్డి; ప్రాప్తి.

लामज्जक లామజ్జక, న. నీటివట్టివేరు.

लालन లాలన, న. లాలించుట, బుజ్జగము.

लालसा లాలసా, స్త్రీ. అధికేచ్ఛ; ఔత్సుక్యము; యాచన. వి. విషయాసక్తురాలు.

लाला లాలా, స్త్రీ. చొంగ, స్యందిని.

लालाटिक లాలాటిక, వి. ప్రభువు అభిప్రాయమును తెలిసికొనువాఁడు; నేర్పుచాలనివాఁడు.

लाव లావ, పు. లావుకపిట్ట; కోఁత.

लावण्य లావణ్య, న. చక్కఁదనము; ఉప్పన.

लास లాస, పు. ఆట, నృత్యము.

लासक లాసక, పు. నెమిలి; ఆటకాఁడు.

लासिका లాసికా, స్త్రీ. ఆటకత్తె.

लास्य లాస్య, న. నృత్యము; తౌర్యత్రికము.

लि

लिकुच లికుచ, పు. నిమ్మ.

लिक्षा లిక్షా, స్త్రీ. ఈరు, పేనుగ్రుడ్డు.

लिख् లిఖ్, స. క్రి. ఉ. ప. వ్రాయుట.

लिखि లిఖి, స్త్రీ. వ్రాయి.

लिखित లిఖిత, వి. వ్రాయఁబడినది. న. వ్రాఁత; వ్రాయి. పు. ఒక ధర్మశాస్త్రకర్త; పత్రమున సంతకము చేసిన సాక్షి.

लिङ्ग లిఙ్గ, న. పానవట్టముమీఁది శివమూర్తి; గుఱుతు; మగగుఱి; అనుమానము.

लिङ्गवृत्ति లిఙ్గవృత్తి, పు. జీవనార్థము సన్యాసివేషము ధరించినవాఁడు, లింగి.

लिप् లిప్, స. క్రి. ఉ.ఉ. పూయుట.

लिपि లిపి, స్త్రీ. రేఖారూపమైన యక్షరవిన్యాసము, వ్రాయి.

लिपिकार లిపికార, పు. వ్రాయసకాఁడు, లేకరి. [పఁబడినది.

लिप्त లిప్త, వి. పూయఁబడినది; భుజిం

लिप्तक లిప్తక, పు. విషముపూసిన బాణము. వి. పూయఁబడినది.

लिप्सा లిప్సా, స్త్రీ. ఇచ్ఛ, కోరిక.

लिप्सु లిప్సు, వి. ఇచ్ఛగలవాఁడు.

लिभि లిభి, స్త్రీ. రేఖారూపమైన యక్షరవిన్యాసము, వ్రాయి.

लिम्पाक లిమ్పాక, పు. నిమ్మ.

लिह् లిహ్, స. క్రి. ౨. ఉ. నాకుట; రుచిచూచుట.

ली

ली లీ, స. క్రి. ౪. ఆ. ౯. ప. చేరుట. ౧౦. ఉ. ౧. ప. ద్రవించుట. (లీయతే; లినాతి; లాయయతి, తే; లయతి) [డినది.

लीढ లీఢ, న. లినఁబడినది; నాకఁబ

लीन లీన, వి. లయించినది; కరఁగినది.

लीला లీలా, స్త్రీ. క్రీడ; శృంగారచేష్ట; క్రియ.

लु

लुङ्ग లుఙ్గ, పు, పుల్లమాదిఫలము.

लुञ्छन లుఞ్ఛన, న. కోఁత.

लुट् లుట్, ఆ. క్రి. ౧. మథించుట. ఆ. ఎదిరించుట. ౪.ఆ.పొర్లాడుట. ఉ. ప. చేరుట. ౧౦. ఉ. ప్రకాశించుట; మాట్లాడుట. (లోటతి; లోటతే; లుట్యతే; లుటతి; లోటయతి-తే.)

लुठन లుఠన, న. భూమిమీఁది పొర్లిక; భూమిమీఁదిగుఱ్ఱపు పొర్లిక.

लुठित లుఠిత, వి. పొర్లాడినది.

लुप् లుప్, స-క్రి. ౪. ప. ఉ. ఉ. విడుచేుట; ఛేదించుట.

लुप्त లుప్త, వి. లోపించినది; కోయఁబడినది. న. దొంగసొమ్ము.

लुब्ध లుబ్ధ, వి. ఆసగలవాఁడు; పిసినివాఁడు. పు. బోయవాఁడు.

लुब्धक లుబ్ధక, పు. బోయవాఁడు. వి. పిసినివాఁడు.

लुभ् లుభ్. అ. క్రి. ౧. ౪. ఉ. ప. భ్రమచెందుట. (లోభతి; లుభ్యతి; లుభతి.)

लुलाय లులాయ, పు. కారెనుపోతు.

लुलित లులిత, వి. చలించినది.

लू

लू లూ, స. క్రి. ౯. ఉ. ఛేదించుట.

लूता లూతా, స్త్రీ. సాలెపురుగు; చీమ; రోగవిశేషము.

लून లూన, వి. కోయఁబడినది.

लूमन् లూమన్, న. తోఁక, లాంగూలము.

ले

लेख లేఖ, పు. దేవత; జాబు; ఇచ్చి పుచ్చుకొనుపత్రము. [లేకరి.

लेखक లేఖక, పు. వ్రాఁతకాఁడు,

लेखन లేఖన, న. వ్రాఁత; వాంతి; బుజె పత్తిరి. [వాఁడు.

लेखनिक లేఖనిక, పు. జాబుకొనిపోవు

लेखनी లేఖనీ, స్త్రీ. వ్రాసెడుకలము.

लेखर्षभ లేఖర్షభ, పు. వేల్పుఱేఁడు.

लेखा లేఖా, స్త్రీ. క్రిక్కిఱిసినవృక్షాదుల పంక్తి; జాబు; అక్షరము.

लेखिनी లేఖినీ, స్త్రీ. వ్రాసెడుకలము.

लेख्य లేఖ్య, వి. వ్రాయఁదగినది. న. వ్యవహారవిషయమైనవ్రాఁత.

लेप లేప, పు. పూఁత; భోజనము; సున్నములోనగునది.

लेपक లేపక,పు. సున్నము లోనగువాని పూయువాఁడు. [భోజనము.

लेपन లేపన, న. అలుకుట; పూఁత;

लेप्य లేప్య, న. పూఁత. వి. పూయఁదగినది. [మాటిమాటికి నాకునది.

लेलिहान లేలిహాన, పు. పాము. వి.

लेश లేశ, పు. కొంచెపుఁదనము, వి. కొంచెము.

लेष्टु లేష్టు, పు. మంటిగడ్డ.

लेह లేహ, పు. భోజనము, కుడుపు.

लेहन లేహన, న. నాకుట.

लेह्य లేహ్య, న. నాకిభుజింపఁదగిన మందు; నాకిభుజింపఁదగిన వ్యంజన విశేషము; అమృతము. వి. నాకఁదగినది.

लो

लोक లోక, పు. జగము; జనము.

लोकजननी లోకజననీ, స్త్రీ. లక్ష్మి.

लोकजित् లోకజిత్, పు. బుద్ధదేవుఁడు, జినుఁడు.

लोकबान्धव లోకబాన్ధవ, పు. సూ[ర్యుఁడు.

लोकमातृ లోకమాతృ, స్త్రీ. లక్ష్మి; గంగ.

लोक లోక, స. క్రి. ౧. ఆ. చూచుట ౧౦. ఉ. మాట్లాడుట; ప్రకాశించుట.

लोकन లోకన, న. చూచుట.

लोकायत లోకాయత, వి. చార్వాక మతము.

लोकालोक లోకాలోక, పు. చక్ర[వాళపర్వతము.

लोकेश లోకేశ. పు. బ్రహ్మ, నలువ.

लोच् లోచ్, స. క్రి. ౧. ఆ. ౧౦. ఉ. చూచుట.

लोचन లోచన, న. నేత్రము, కన్ను.

लोचमस्तक లోచమస్తక, పు. ఓమము.

लोध्र లోధ్ర, పు. లొద్దుగుచెట్టు.

लोप లోప, పు. మఱుఁగుపాటు; తప్పుకొవ.

लोपामुद्रा లోపాముద్రా, స్త్రీ. అగస్త్య[మునిభార్య.

लोप्त्र లోప్త్ర, న. దొంగిలించినసొమ్ము.

लोभ లోభ, పు. పిసినితనము, ఆకాంక్ష.

लोमन् లోమన్, న. రోమము.

लोमश లోమశ, పు. గొఱ్ఱె; పూతిమార్జాలము; రోమశుఁడు.

लोमशा లోమశా, స్త్రీ. జటామాంసి; దూలగొండి; వస; వెలమసంది.

लोल లోల, వి. మిక్కిలి యిచ్ఛగలది; కదలునది.

लोला లోలా, స్త్రీ. నాలుక; లక్ష్మి.

लोलित లోలిత, వి. ఊఁచఁబడినది.

लोलुप లోలుప, } వి. మిక్కిలి ఇచ్ఛ
लोलुभ లోలుభ, } గలవాఁడు, లోలుఁడు.

लोष्ट లోష్ట న, } మంటిగడ్డ.
लोष्टु లోష్టు, పు. }

लोह లోహ, పు. ఇనుము; బంగారు లోనగునది; అగరు.

लोहकारक లోహకారక, పు. కమ్మరి.

लोहपृष्ठ లోహపృష్ఠ, పు. రాపులుఁగు.

लोहल లోహల, వి. స్ఫుటముగాని మాటలు గలవాఁడు.

लोहाभिसार లోహాభిసార, పు. ఆయుధములు ధరించినరాజులకు నివాళియిచ్చుట.

लोहित లోహిత, న. రక్తచందనము; పరిమళచందనము; చెందిరము; నెత్తురు. పు. ఎఱుపు; నదవిశేషము. వి. ఎఱ్ఱనిది. [రాగము.

लोहितक లోహితక, పు. కెంపు, పద్మ

लोहिताङ्ग లోహితాఙ్గ, పు. అంగారకుఁడు.

लोहिताश्व లోహితాశ్వ, పు. అగ్ని.

व

व వ, వ్యంజనవర్ణములలోని యిరువదితొమ్మిదవయక్షరము.

वंश వంశ, పు. కులము; వెదురు;పిల్లంగ్రోవి; వెన్నెముక; సమూహము. న. ఒక పురాణలక్షణము.

वंशक వంశక, స. అగరువు, అగలు.

वंशरोचना వంశరోచనా, స్త్రీ. తవక్షీరి

वंशानुचरित వంశానుచరిత. న. ఒక పురాణలక్షణము.

वकुल వకుల, పు. పొగడచెట్టు.

वक्तव्य వక్తవ్య, న. మాట, వి. మాటాడఁదగినది; నిందింపఁదగినది.

वक्तृ వక్తృ. వి. మాటలాడువాఁడు; పండితుఁడు. [విశేషము.

वक्त्र వక్త్ర, న. నోరు; ముఖము;వస్త్ర

वक्र వక్ర, పు. అంగారకుఁడు; శనైశ్చరుఁడు. వి. వంకరైనది; క్రూరమైనది. న. ఏటిపంపు.

वक्षस् వక్షస్, న. ఱొమ్ము. [హము.

वग्रह వగ్రహ, పు. కఱవు, అవగ్ర

वङ्क्य వఙ్క్య, న. ఒంకె.

वङ्क्षण వఙ్క్షణ, న. పొత్తికడుపునకును తొడకును నడిమిసందు, గజ్జ.

वङ्ग వఙ్గ, పు. ఒకదేశము. న. తగరము; వంగచెట్టు; సత్తు; నూలిచీర.

वच् వచ్, స. క్రి. ౧. అ. ప. ౧౦. ఉ. పలుకుట (వచతి; వక్తి; వాచయతి; తే.)

वच వచ, పు. చిలుక.

वचन వచన, న. మాట, వచస్సు.

वचनीय వచనీయ, న. నింద.

वचस् వచస్, న. మాట, వచనము.

वचा వచా, స్త్రీ. వస; గోరువంక.

वज्र వజ్ర, పు. న. రవ;కులిశము;కఱ్ఱల నతిక్రమించుబంక; ఒక గ్ర హయోగము.

वज्रद्रु వజ్రద్రు, పు. ఆకుజెముడు.

वज्रपुष्प వజ్రపుష్ప, న. నువ్వుపూవు.

वज्रवल्ली వజ్రవల్లీ, స్త్రీ. నల్లేరు.

वज्रिन् వజ్రిన్, పు. ఇంద్రుఁడు; జినుఁడు; జెముడు.

वञ्च వఞ్చ్, స. క్రి. ౧. ప. ౧౦. ఆ. వెళ్లుట; మోసగించుట.

वञ्चक వఞ్చక, పు. నక్క; ఊరముంగిస, వి. మోసముచేయువాఁడు.

वञ्चन వఞ్చన, త్రి. మోసము.

वञ्चित వఞ్చిత, వి. వంచింపఁబడినవాఁడు. [సము; ప్రబ్బచెట్టు.

वञ्जुल వఞ్జుల. పు. అశోకము; తినా

वट వట, పు. మఱ్ఱిచెట్టు;గవ్వ, పు. న. త్రాడు; దండ.

वटक వటక, పు. వడియము.

वटी వటీ, స్త్రీ. త్రాడు, వటము.

वटु వటు, పు. బ్రహ్మచారి;బాలకుఁడు.

वडबा వడబా, స్త్రీ. ఆఁడుగుఱ్ఱము; బ్రాహ్మణస్త్రీ; తార్చునట్టియాఁడుది.

वडबामुख వడబాముఖ, పు. బడబానలము.

वणिज् వణిజ్, పు. ఒకకరణము; వర్తకుఁడు. స్త్రీ. వర్తకము.

वणिज्या వణిజ్యా, స్త్రీ. వాణిజ్యము, వ్యాపారము.

वण्टक వణ్టక, పు. భాగము.

वण्ठ వణ్ఠ, పు. బ్రహ్మచారి; సేవకుఁడు, వి. పొట్టివాఁడు.

वतंस వతంస, పు. సిగబంతి; పూఁగమ్మ.

वत्स వత్స, పు. ఏఁడాది; ఏఁడాదిలోనిదూడ; బాలుఁడు. న. ఱొమ్ము.

वत्सक వత్సక, పు. కొడిసెచెట్టు.

वत्सतर వత్సతర, పు. మోయుంటకును దున్నుటకును పనుపఱుపఁదగిన వయసుగలకోడె, దమ్మయము.

वत्सनाभ వత్సనాభ, పు. విష భేదము; ఒకముని.

वत्सर వత్సర, పు. సంవత్సరము.

वत्सल వత్సల, వి. వాత్సల్యముగలవాఁడు. పు. తృణాగ్ని.

वत्सादनी వత్సాదనీ, స్త్రీ. తిప్పతీఁగ.

वद् వద్, స. క్రి. ౧. ప. ౧౦. ఉ. పలుకుట; ఎఱిఁగించుట.

वद వద, వి. మాటలాడువాఁడు, వక్త.

वदन వదన, న. నోరు; మొగము.

वदान्य వదాన్య, వి. దాత; మనోజ్ఞముగామాటలాడువాఁడు.

वदावद వదావద, వి. మాటలాడువాఁడు, వక్త.

वध् వధ్, స. క్రి. ౧. ప. చంపుట.

वध వధ, పు. చంపుట, మారణము.

वधू వధూ, స్త్రీ. ఆఁడుది; పెండ్లాము; పెండ్లికూఁతురు; కోడలు.

वधूटी వధూటీ, స్త్రీ. ఆఁడుది; కన్యక; కోడలు.

वधूनिका వధూనికా, స్త్రీ. వదినె.

वध्य వధ్య, వి. చంపఁదగినవాఁడు.

वध्री వధ్రీ, స్త్రీ. చెప్పులగూడ.

वन వన, న. అడవి; తోఁపు; జలము; సెలయూట; పరదేశవాసము; ఇల్లు; సమూహము.

वनज వనజ, న. తామర, పు. మృగమనెడి యేనుఁగు; ముస్తె.

वनतिक्तका వనతిక్తకా, స్త్రీ. అగలుసొంటి, చిఱుబొద్ది.

वनप्रिय వనప్రియ, పు. కోయిల; చేఁ ఱచెట్టు.

वनमक्षिका వనమక్షికా, స్త్రీ. అడవియీఁగ.

वनमाला వనమాలా, స్త్రీ. ఆకులుపూలు చేర్చికట్టినతోమాలె.

वनमालिन् వనమాలిన్, పు. విష్ణువు.

वनमुद्ग వనముద్గ, పు. అడవిపెసలు.

वनशृङ्गाट వనశృఙ్గాట, పు. పల్లేరు.

वनस्पति వనస్పతి, పు. పూవకకాచెడుచెట్టు; చెట్టు.

वनाट వనాట, పు. వనమందుఁ జరించుజంతువు.

वनायुज వనాయుజ, పు. వనాయుదేశమునందుఁ బుట్టినగుఱ్ఱము.

वनिका వనికా, స్త్రీ. అడవి; తోఁపు.

वनिता వనితా, స్త్రీ. ఆఁడుది; మిక్కిలియనురాగముగల యాఁడుది. వి. యాచింపఁబడినది; సేవింపఁబడినది.

वनिन् వనిన్, పు. వానప్రస్థుఁడు.

वनी వనీ, స్త్రీ. అడవి.

वनीपक వనీపక, వి. యాచకుఁడు.

वनोद्भवा వనోద్భవా, స్త్రీ. అడవిమల్లె.

वनौकस् వనౌకస్, పు. వానరము, అడవినట్టు.

वन्द् వన్ద్, (వది) స. క్రి. ౧. ఆ. స్తుతించుట; పేరుచెప్పి నమస్కరించుట. [తేకు.

वन्दक వన్దక, పు. గంటుబారంగి; చిఱు

वन्दन వన్దన, న. అభివాదనము; స్తుతి.

वन्दा వన్దా, స్త్రీ. బదనిక.

वन्दारु వన్దారు, వి. గోత్రనామములు చెప్పి పాదములు సోఁక మ్రొక్కువాఁడు, అభివాదకుఁడు.

वन्दिन् వన్దిన్, పు. స్తుతిచేసి జీవించువాఁడు.

वन्द्य వన్ద్య, వి. స్తుతింపఁదగినవాఁడు; నమస్కరింపఁదగినవాఁడు.

वन्ध्य వన్ధ్య, వి. ఫలింపనిది. [టావు.

वन्ध्या వన్ధ్యా, స్త్రీ. గొడ్రాలు; గొడ్డు

वन्या వన్యా, స్త్రీ. వనసమూహము.

वप् వప్, స. క్రి. ౧. ఉ. గొఱుగుట; విత్తుట.

वपन వపన, న. గొఱుగుట; విత్తుట.

वपा వపా, స్త్రీ. కడుపులోఁబొడ్డుక్రిందనుండెడియుల్లి పొరవంటిక్రొవ్వు; బెజ్జము. [రూపము.

वपुस् వపుస్, న. శరీరము; చక్కని

वप्तृ వప్తృ, పు. తండ్రి; విత్తెడువాఁడు.

वप्र వప్ర, న. సీసము. పు. న. కోట; కోటకొఱడు; పరిమడి; తీరము; కొండనెత్తము.

वम् వమ్, స. క్రి. ౧. ప. క్రక్కుట.

वमथु వమథు, పు. ఏనుఁగుతొండపు తుంపురు; వమనము.

वमन వమన, న. వాంతి; పీడనము.

वमि వమి, పు. అగ్ని. స్త్రీ. వమనము.

वम्र వమ్ర, పు. చెదలు.

वम्रि వమ్రి, స్త్రీ. చెదలు, వమ్రికా.

वयन వయన, న. నేయుట, నేఁత

वयस् వయస్, న. ప్రాయము; యౌవనము.

वयस्था వయస్థా, స్త్రీ. ఉసిరికచెట్టు; కరక; కారుకొల్లి; చిట్టేలకి; తిప్పతీఁగ; బూరుగు; సోమెద. వి. ప్రాయపుది.

वयस्य వయస్య, పు. చెలికాఁడు. వి. యౌవనవంతుఁడు.

वयस्या వయస్యా, స్త్రీ. చెలికత్తె, సఖి.

वयुन వయున, న. జ్ఞానము, తెలివి.

वर् వర్, స. క్రి. ౧౦. ఉ. కోరుట.

वर వర, న. కొంచెము ఇష్టమైనది; కుంకుమపూవు. పు. వరించుట;

ఒకనిధి; పెండ్లికొడుకు; మగఁడు; జేఁడు; దేవతాదులవలనఁ బొందిన కోరిక. వి. శ్రేష్ఠుఁడు.

वरं వరం, అ. శ్రేష్ఠము.

वरट వరట, పు. హంస. [దురీఁగ.

वरटा వరటా, స్త్రీ. ఆఁడుహంస, కడుఁ

वरण వరణ, పు. ప్రహారి; వంతెన; ఉలిమిరిచెట్టు. న. వరించుట; వేష్టనము.

वरण्ड వరణ్డ, పు. (ముఖమునందలి) బొటిమ; లోపలితిన్నె; గడ్డివామి; సమూహము.

वरत्रा వరత్రా, స్త్రీ. టంగువాఱు; ఏనుఁగునడిమితోలుమోకు.

वरद వరద, వి. వరమునిచ్చువాఁడు, సమర్థుఁడు.

वरयितृ వరయితృ, వి. వరించువాఁడు.

वरवर्णिनी వరవర్ణినీ, స్త్రీ. ఉత్తమస్త్రీ; పసుపు; గోరోజనము;లక్క.

वराक వరాక, వి.దీనుఁడు;నీచము; అశుద్ధము; దురదృష్టుఁడు; యుద్ధము.

वराङ्ग వరాఙ్గ, న. తల; ఆఁడుమగల గుఱి; లవంగపుపట్ట; శ్రేష్ఠమైన అంగము. పు. ఏనుఁగు.

वराटक వరాటక, పు. గవ్వ; మోకు.

वराटिका వరాటికా, స్త్రీ. తామర పూస; మోకు. [వాఁడు.

वरारोह వవరారోహ, పు. మావటి

वरारोहा వరారోహా, స్త్రీ. ఉత్తమ స్త్రీ; గొప్పపిఱుఁదులుగల ఆఁడుది.

वरासि వరాసి, స్త్రీ. ముదుగు కోక; శ్రేష్ఠమయినకత్తి.

वराह వరాహ, పు. పంది; వరహా; విష్ణువు; ముస్తె; కొండ.

वरिवसित వరివసిత, వి. ఉపాసింపఁబడినవాఁడు.

वरिवस्या వరివస్యా, స్త్రీ. సేవ, ఉపాసనము. [బడినవాఁడు.

वरिवस्यित వరివస్యిత, వి. ఉపాసింపఁ

वरिष्ठ వరిష్ఠ, న. మిరియము; రాగి. పు. తీతువు. వి. మిక్కిలి యురువైనది; మిక్కిలి వరమైనది.

वरी వరీ, స్త్రీ. పిల్లపిచ్చర, చల్లగడ్డ.

वरीयस् వరీయస్, పు. ఒకగ్రహయోగము. వి. శ్రేష్ఠుఁడు; మిక్కిలి శ్రేష్ఠుఁడు; మిక్కిలి ప్రాయపువాఁడు.

वरुण వరుణ, పు. ఉలిమిరిచెట్టు; వరు

ణుఁడు; ఆదిత్యులలో నొకఁడు; జలము; దినముయొక్క పదునాలవ భాగము.

वरूथ వరూథ, పు. రథచక్రమునకు వేయుచీల. న.కవచము; గృహము.

वरूथिनी వరూథినీ, స్త్రీ. సేన, దండు.

वरेण्य వరేణ్య, వి. శ్రేష్ఠము.

वर्ग వర్గ, పు. అధ్యాయము; సజాతీయ సమూహము, తెగ. [ళించుట.

वर्च् వర్చ్, అ. క్రి. ౧. ఆ. ప్రకా

वर्चस् వర్చస్, న. తేజము; రూపము; విష్ఠ. పు. చంద్రునికొడుకు.

वर्चस्क వర్చస్క, పు. ఉచ్చారము, పురీషము. [వధము.

वर्जन వర్జన, న. విడుపు; ఈవి; హింస;

वर्ण् వర్ణ్, స. క్రి. ౧౦. ఉ. స్తుతించుట; రంగువేయుట.

वर्ण వర్ణ, పు. జాతి; రంగు; స్తుతి; యశము; గుణము; కుథము, పు.న. అక్షరము; బంగారు; రూపము; భేదము; చందనాదులపూఁత.

वर्णक వర్ణక, పు. వన్నె; బట్టువాఁడు. పు. న. చందనము; చందనాదుల పూఁత.

वर्णन వర్ణన, న. స్తోత్రము, పొగడ్త.

वर्णाट వర్ణాట, పు. గాయకుఁడు; చిత్తరువు వ్రాయువాఁడు; ఆడుదాని వలన బ్రతుకువాఁడు.

वर्णित వర్ణిత, వి. స్తుతింపఁబడినది.

वर्णिन् వర్ణిన్, పు. బ్రహ్మచారి; చిత్తరువు వ్రాయువాఁడు; వ్రాతకాఁడు.

वर्तक వర్తక, పు. వణిగ్వ్యాపారము; వణిజుఁడు; గుఱ్ఱపుగొరిసె.

वर्तन వర్తన, న. నడవడి; జీవనము. వి. పొట్టివాఁడు; వర్తించువాఁడు.

वर्तनी వర్తనీ, స్త్రీ. త్రోవ; కాలిజోడు; కదురుబిల్ల; కనుఱెప్ప.

वर्तमान వర్తమాన, పు. వృత్తాంతము. వి. జరుగుచున్నకాలము.

वर्ति వర్తి, స్త్రీ. దీపపువత్తి; దీపము; అత్తరుబిల్ల; కంటికాటుక; మందు చేయుట; వరుస.

वर्तिका వర్తికా, స్త్రీ. మీనవల్లంకి.

वर्तिन् వర్తిన్, వి. ఉండువాఁడు.

वर्तिष्णु వర్తిష్ణు, వి. వర్తించువాఁడు.

वर्तुल వర్తుల, వి. వట్రువైనది.

वर्त्मन् వర్త్మన్, న. త్రోవ; కనుఱెప్ప.

वर्धकि వర్ధకి, పు. రథకారుఁడు, వడ్లంగి.

वर्धन వర్ధన, న. పెరుఁగుట; నఱకుడు. వి. పెరుఁగునది.

वर्धमान వర్ధమాన, పు. విష్ణువు; ఆముదపుఁజెట్టు; మూఁకుడు; రాజగృహారచనావిశేషము; అభినయహస్తవిశేషము. [కుడు.

वर्धमानक వర్ధమానక, పు. మూఁ

वर्धित వర్ధిత, వి. పెంచఁబడినది; నఱకఁబడినది; నిండినది.

वर्धिष्णु వర్ధిష్ణు, వి. వృద్ధిఁబొందువాఁడు.

वर्ध्री వర్ధ్రీ, స్త్రీ. టంగువాఱు.

वर्मन् వర్మన్, న. కవచము, బొందలము. [వాఁడు.

वर्मित వర్మిత, వి. కవచము తొడిగిన

वर्य వర్య, వి. మేలైనది.

वर्या వర్యా, స్త్రీ. తనంతటమగని వరించునట్టి ఆఁడుది. వి. ముఖ్యురాలు.

वर्ष వర్ష, పు-న. వాన; సంవత్సరము; జంబూద్వీపము; భారతాది. పు. మేఘము. న. పేడితనము.

वर्षवर వర్షవర, పు. అంతఃపురపు కావలివాఁడు.

वर्षा వర్షా, స్త్రీ. వానకాలము.

वर्षाभू వర్షాభూ, పు-స్త్రీ. ఆఁడుకప్ప; కప్ప; గలిజేరు. పు. ఎఱ్ఱి; పట్టుపురుగు.

वर्षाशन వర్షాశన, న. గొప్పవారు విద్వాంసుల కిచ్చెడు సంవత్సరగ్రాసము. [జ్యేష్ఠుఁడు.

वर्षीयस् వర్షీయస్, వి. వృద్ధుఁడు;

वर्षोपल వర్షోపల, పు. వడగల్లు, కరకము.

वर्ष्मन् వర్ష్మన్, న. శరీరము; మిక్కిలి చేక్కనిరూపము; కొలత.

वल् వల్, స. క్రి. ౧. ఉ. చుట్టుట; చలించుట.

वलक्ष వలక్ష, వి. తెలుపురంగు.

वलग्न వలగ్న, పు. నడుము.

वलज వలజ, న. వరిమడి; పైరు; ధాన్యరాశి; పురద్వారము; యుద్ధము.

वलजा వలజా, స్త్రీ. చక్కని యాఁడుది; భూమి.

वलन వలన, న. కంటిపాప తిరుగుడు; తిరుగుడు. పు. ఇఱ్ఱి. [శాల

वलभी వలభీ, స్త్రీ. కొణిగ; చంద్ర

वलमान వలమాన, వి. తిరుగుచున్నది; చలించుచున్నది.

వలయ వలయ, పు. న. కడియము. పు. కుండలాకారము; కంఠమాల.

వలయిత వలయిత, వి. చుట్టఁబడినది.

వలాహక వలాహక, పు. మేఘము; కృష్ణునిగుఱ్ఱము; పర్వతము; రాక్షసుఁడు. [ముడుత.

వలి వలి, స్త్రీ. కడుపుమీఁది ముడుత;

వలిత వలిత, వి. చుట్టఁబడినది; చలనమునొందినది.

వలిన వలిన, వి. వలులుగలవాఁడు.

వలిభ వలిభ, వి. ముడుతలుగలవాఁడు. పు. చీరకుచ్చిళ్లు.

వలిర వలిర, వి. వటులుగలవాఁడు.

వలీక వలీక, పు-న. ఇంటిచూరు, నీవ్రము. [కోఁతి.

వలీముఖ వలీముఖ, పు. వానరము,

వల్క వల్క, పు. నార; లవంగపుఁబట్ట; తునియ.

వల్కల వల్కల, పు. చెట్టుపట్ట, నార.

వల్గన వల్గన, స్త్రీ. న. అశ్వధారావిశేషము,వల్గితము.

వల్గా వల్గా, స్త్రీ. కళ్లెమునకు తగిలించెడుపగ్గము, వాగ. [గతివిశేషము.

వల్గిత వల్గిత, న. గుఱ్ఱముయొక్క

వల్గు వల్గు, వి. చక్కనిది. పు. మేఁకపోతు. న. కనుఱెప్పమీఁది వెంట్రుక.

వల్మీక వల్మీక, పు-న. పుట్ట.

వల్లకీ వల్లకీ, స్త్రీ. వీణ, విపంచి.

వల్లభ వల్లభ, పు. మేలుజాతిగుఱ్ఱము; ప్రియుఁడు; అధిపతి; మగఁడు. వి. ప్రియము.

వల్లరీ వల్లరీ, స్త్రీ. పూగుత్తి; తీఁగ.

వల్లవ వల్లవ,పు.గొల్లవాఁడు;భీముఁడు.

వల్లీ వల్లీ, స్త్రీ. తీఁగ, లత.

వల్లూర వల్లూర, పు. ఎండినచేఁప; పందినంజుడు.

వశ్ వశ్, స. క్రి. ౨. ప. కోరుట.

వశ వశ, పు. లోఁకువ; ఇచ్ఛ; ప్రభుత్వము. వి. లోఁకువైనది.

వశంవద వశంవద, వి. లోఁకువయైనట్లు మాట్లాడువాఁడు.

వశా వశా, స్త్రీ. ఆఁడేనుఁగు; గొడ్డుటావు; ఆవు; కూఁతురు; పెండ్లాము; ఆఁడుది.

వశిక వశిక, వి. శూన్యము.

వశిన్ వశిన్, వి. లోఁకువైనవాఁడు; ఇంద్రియనిగ్రహముగలవాఁడు.

वशित्व వశిత్వ, న. అష్టైశ్వర్యములలో నొకటి. [న. ఇందువ్వు.

वशिर వశిర, పు. గజపిప్పలి; ఉత్తరేను.

वश्य వశ్య, వి. లోఁకువైనవాఁడు; ఇంద్రియనిగ్రహముగలవాఁడు.

वश्यौषध వశ్యౌషధ, న. పెట్టుమందు.

वषट् వషట్, అ. హోమముచేయుంట.

वषट्कृत వషట్కృత, వి. అగ్నియందు వేల్వఁబడినది, హవిస్సు.

वस् వస్, అ. క్రి. ౧. ప. ౧౦. ఉ. వాసముచేయుంట. ౨. ఆ. కట్టుకొనుట. ౪. ప. స్థాపించుట, (వసతి; వసయతి, తే; వస్తే-వస్యతి.) [బుద్ధాలయము.

वसति వసతి, స్త్రీ. ఇల్లు; ఉనికి; రేయి;

वसन వసన, న. ఉనికి; వస్త్రము.

वसन्त వసన్త, పు. ఒకబుతువు; ఒకరాగము.

वसा వసా, స్త్రీ. మాంసరసము; కడుపులో బొడ్డుక్రిందనుండెడియుల్లి పొరవంటికొవ్వు; వస.

वसिष्ठ వసిష్ఠ, పు. ఒకముని.

वसिर వసిర, పు. గజపిప్పలి; ఉత్తరేను. న. ఇందువ్వు.

वसु వసు, పు. గణదేవతలు, అష్టవసువులు (ఆపుఁడు, ధ్రువుఁడు. సోముఁడు, అధ్వరుఁడు, అనిలుఁడు, ప్రత్యూషుఁడు; అనలుఁడు, ప్రభాసుఁడు.) పలుపు; కిరణము; అగ్ని; ఒకరాజే. న. బంగారు; రత్నము; ధనము. వి. మధురము.

वसुक వసుక, పు. జిల్లేడు; ఒకపువ్వు. న. చేవుటుప్పు.

वसुदेव వసుదేవ, పు. కృష్ణునితండ్రి.

वसुधा వసుధా, స్త్రీ. భూమి, నేల.

वसुन्धरा వసున్ధరా, స్త్రీ. భూమి, మేదిని.

वसुमती వసుమతీ, స్త్రీ. భూమి, మహి.

वस्त వస్త, న. ఇల్లు, గృహము.

वस्ति వస్తి, పు. స్త్రీ. బద్దె; పొత్తికడుపు.

वस्त्य వస్త్య, న. ఇల్లు, గేహము.

वस्त्र వస్త్ర, న. వసనము, గుడ్డ.

वस्त्रवेश्मन् వస్త్రవేశ్మన్, న. డేరా, పటకుటీరము. [కూలి; వెల.

वस्न వస్న, పు. వస్త్రము; ధనము;

वस्नसा వస్నసా, స్త్రీ. సన్నపునరము.

वह् వహ్, స. ఆ. క్రి. ౧. ఉ. మో యుట; వీచేట; ప్రవహించేట.

वह వహ, పు. ఎద్దుమూఁపురము; వాహనము.

वहन వహన, న. వహించేట; ఓడ.

वह्नि వహ్ని, పు. అగ్ని; చిత్రమూలము.

वह्निशिख వహ్నిశిఖ, న. కుంకుమపువు; కుసుమపువ్వు. [(రూ. వశిర.)

वशिर వశిర, వి. మెల్లకంటివాఁడు,

वा

वा వా, అ. క్రి. ౨. ప. వీచేట; వదచేట.

वा వా, అ. ఉపమానము; వికల్పము.

वांशिक వాంశిక, పు. పిల్లంగ్రోవియూదువాఁడు.

वाकूची వాకూచీ, స్త్రీ. కారుగచ్చ.

वाक्पति వాక్పతి, పు. బ్రహ్మ; బృహస్పతి; కవీశ్వరుఁడు. వి. మిక్కిలి చతురముగ మాటలాడువాఁడు.

वाक्य వాక్య, న. కర్మక్రియాసంబంధముగల పదసముదాయము.

वागा వాగా, స్త్రీ. కళ్లెమునకుఁ దగిలించెడు పగ్గము, వల్ల.

वागीश వాగీశ, పు. బ్రహ్మ; బృహస్పతి; కవీశ్వరుఁడు, వి. మిక్కిలి చతురముగ మాటాడువాఁడు.

वागुरा వాగురా, స్త్రీ. మృగములను పక్షులను పట్టెడివల, ఉరి.

वागुरिक వాగురిక, పు. వలలుపన్నిమృగములను పక్షులను పట్టెడు వేఁటకాఁడు.

वाग्मिन् వాగ్మిన్, వి. చిలుక; బృహస్పతి. వి. యుక్తియుక్తముగ మాటలాడువాఁడు. [భాష.

वाङ्मय వాఙ్మయ, న. ఉపన్యాసము;

वाङ्मुख వాఙ్ముఖ, న. వాక్యారంభము; ఉపన్యాసము; భాష.

वाच् వాచ్, స్త్రీ. వాక్కు; సరస్వతి

वाचंयम వాచంయమ, వి. మౌని.

वाचक వాచక, వి. వాచ్యార్థమును తెలిపెడు శబ్దము; చేదువుట; చేదివెడుధాటి.

वाचस्पति వాచస్పతి, పు. బృహస్పతి.

वाचाट వాచాట, వి. వదరుపోతు.

वाचाल వాచాల, వి. వదరుపోతు.

वाचाला వాచాలా, స్త్రీ. ఒక పక్షి; గోరువంక.

वाचिक వాచిక, న. సమాచారము.

वाच्य వాచ్య, వి. చెప్పఁదగినది; నిందింపఁదగినది; పు. అభిధచేఁ దెలియఁదగినయర్థము.

वाज వాజ, పు. ఱెక్క; బాణము ఱెక్క: వేగము; ధ్వని. న. నెయ్యి; నీళ్లు; హవిస్సు. [విశేషము.

वाजपेय వాజపేయ, పు. న. యాగ

वाजिदन्तक వాజిదన్తక, పు. అడ్డసరపు చెట్టు. [బాణము.

वाजिन् వాజిన్, పు. గుఱ్ఱము; పక్షి;

वाञ्छ् వాఞ్ఛ, స. క్రి. ౧. ప. కోరుట.

वाञ्छा వాఞ్ఛా, స్త్రీ. కోరిక, కాంక్ష.

वाञ्छित వాఞ్ఛిత, వి. కోరఁబడినది.

वाट వాట, పు. న. కూరలోనగువాని తోఁట. పు. త్రోవ; చుట్టువెలుగు వేసినచోటు; వెలుగు; ఇండ్లవరుస; భాగము. [తోఁట; కంచె.

वाटी వాటీ, స్త్రీ. కూరలోనగువాని

वाट्यालक వాట్యాలక, పు; చిట్టాముదపు చెట్టు.

वाणि వాణి, స్త్రీ, నేఁత. [రము.

वाणिज्य వాణిజ్య, న. వణిగ్వ్యాపా

वाणिनी వాణినీ, స్త్రీ. ఆటకత్తె; కుంటెనకత్తె; ముగ్ధ; విదగ్ధ. [నేఁత.

वाणी వాణీ, స్త్రీ. పలుకు; సరస్వతి;

वात వాత, పు. వాయువు.

वातक వాతక, పు. సోమిదపుచెట్టు.

वातकिन् వాతకిన్, వి. వాతరోగము గలవాఁడు. [చెట్టు, కింశుకము.

वातपोथ వాతపోథ, పు. మోదుగు

वातप्रमी వాతప్రమీ, పు. ఒకతెగ జింక, వాతమృగము.

वातमृग వాతమృగ, పు. గాలి కెదురు నడిచెడి యిట్టివంటిమృగము.

वातायन వాతాయన, న. కిటికి, గవాక్షము. [మృగము.

वातायु వాతాయు, పు. జింక; వాత

वातूल వాతూల, పు. గాలి; సుడిగాలి వి. గాలిసైఁచనిది; వెఱ్ఱెత్తినది.

वात्या వాత్యా, స్త్రీ. సుడిగాలి.

वात्सक వాత్సక, న. దూడల మంద.

वात्सल्य వాత్సల్య, న. వత్సలభావము, పుత్రాదులయందుగల స్నేహము.

वाद వాద, పు. వాగ్వివాదము; రసవాదము; తగవు.

वादित्र వాదిత్ర, న. వాద్యచతుష్టయము, (తతము, అనద్ధము, సుషిరము, ఘనము); వాద్యధ్వని.

वाद्य వాద్య, న. వీణలోనగునది.

वान వాన, న. కుట్టుపని; చోంప;గతి; వాసన; సారంగము. వి. ఎండినది; అడవిన్లి.

वानप्रस्थ వానప్రస్థ, పు. ఒక ఆశ్రమము; ఇప్పచెట్టు; మోదుగుచెట్టు.

वानर వానర, పు. కోంతి, మర్కటము.

वानस्पत्य వానస్పత్య, పు. పూచికాచెడుచెట్టు.

वानीर వానీర, పు. ప్రబ్బచెట్టు.

वानेय వానేయ, న. కైవడిము స్తె.

वान्ति వాన్తి, స్త్రీ. వమనము; పెడలం గక్కుట. [నేయుట.

वाप వాప, పు. గొఱుగుట; విత్తుట;

वापित వాపిత, వి. గొఱుగంబడినది; విత్తంబడినది.

वापी వాపీ, స్త్రీ. నడబావి, దీర్ఘిక.

वाप्य వాప్య, న. చెంగల్వకోస్టు.

वाम వామ, వి. ఎడమ; ప్రతికూలము; సుందరము; వక్రము; హ్రస్వము. పు. శివుఁడు; మన్మథుఁడు; ఆవు పొదుగు. న. ధనము.

वामदेव వామదేవ, పు. శివుఁడు.

वामन వామన, వి. పొట్టిది. పు. దక్షిణపుదిక్కునందలి ఏనుఁగు; విష్ణువు; ఊడుగుచెట్టు.

वामलूर వామలూరు, పు. పుట్ట.

वामलोचना వామలోచనా, స్త్రీ. చక్కని కన్నులుగల ఆఁడుది;ఆఁడుది.

वामा వామా, స్త్రీ. ఉత్తమస్త్రీ.

वामी వామీ, స్త్రీ. ఆఁడుగుఱ్ఱము; ఆఁడుగాడిద; ఆఁడునక్క; ఆఁడులొట్టియ. [నేతసరితట్టెడుపలక.

वायदण्ड వాయదణ్డ, పు. సాలెవాఁడు

वायव्य వాయవ్య. వి. వాయుసంబంధమయినది (దిక్కు.)

वायस వాయస, పు. కాకి; అగురుమ్రాను; సరళద్రవమను ధూపద్రవ్యము. [గూబ.

वायसाराति వాయసారాతి, పు. గుడ్లగూబ.

वायसी వాయసీ, స్త్రీ. కాంచిచెట్టు; బమ్మమేడిచెట్టు. [కొల్లి.

वायसोली వాయసోలీ, స్త్రీ. కాకికొల్లి.

वायु వాయు, పు. గాలి. పంచవాయువులు,(ప్రాణము, అపానము, సమానము, ఉదానము, వ్యానము.)

वायुसख వాయుసఖ, పు. అగ్ని.

वार् వార్, న. నీరు.

वार వార, న. మద్యపాత్రము. పు. శివుఁడు; సూర్యాదివాసరము; తడవ; సమూహము; వాకిలి; క్షణము; ఏడుదినములు; కుబ్జవృక్షము.

वारण వారణ, పు. ఏనుఁగు; న. అడ్డగించుట.

वारणबुसा వారణబుసా, స్త్రీ. అరఁటిచెట్టు.

वारणा వారణా, స్త్రీ. చెలియలికట్ట.

वारमुख्या వారముఖ్యా, స్త్రీ. యోగ్యతనుబట్టి జనులచేత సత్కరింపఁబడిన వేశ్య.

वारवाण వారవాణ. పు. కవచము.

वारस्त्री వారస్త్రీ, స్త్రీ. వేశ్య.

वाराणसी వారాణసీ, స్త్రీ. కాశీనగరము.

वाराशि వారాశి, పు. సముద్రము.

वाराही వారాహీ, స్త్రీ. ఒకమాతృక; అడవి యేఁడుపంది; పాఁచితీఁగ; నేలతాడిచెట్టు.

वारि వారి, న. నీరు; కురువేరు.

वारिज వారిజ, న. తామర; ఉప్పు. పు. శంఖము; కప్పుచిప్పు; బాడిదచెట్టు.

वारिद వారిద, పు. మేఘము ; ముస్త.

वारिधि వారిధి, పు. సముద్రము.

वारिपर्णी వారిపర్ణీ, స్త్రీ. నాఁచు.

वारिरुह వారిరుహ, న. తామర.

वारिवाह వారివాహ, పు. మబ్బు.

वारी వారీ, స్త్రీ. ఏనుఁగునుబట్టెడి గొయ్యి; కుండ; సరస్వతి.

वारुणी వారుణీ. స్త్రీ. పడమటిదిక్కు; సారాయి; శతభిషఙ్నక్షత్రము; ఒకదినుసుగఱిక.

वार्त వార్త, న. పొల్లు; ఆరోగ్యము; వి. జీవనోపాయముగలది; రోగము తీఱినది.

वार्ता వార్తా, స్త్రీ. వృత్తాంతము; నడవడిక; జీవనోపాయము; అర్థానర్థవివేచనవిద్య; సంభాషణము.

वार्ताक వార్తాక, పు. వంగచెట్టు.

वार्ताकी వార్తాకీ, స్త్రీ. ములకచెట్టు.

वार्तावह వార్తావహ, పు. కావడిమోసెడువాఁడు; వృత్తాంతమును తెలుపువాఁడు.

वार्तिक వార్తిక, పు. సందేశహరుఁడు; పక్షివిశేషము. న. ఉక్తానుక్తదురుక్తార్థములను దెలిపెడిగ్రంథము.

वार्धक వార్ధక, న. వృద్ధత్వము; వృద్ధసమూహము.

वार्धुषि వార్ధుషి, } వి. వడ్డికిచ్చువాఁడు.
वार्धुषिक వార్ధుషిక, }

జీవనము చేయువాఁడు,కుసీదుఁడు.

वार्मण వార్మణ, న. కవచములసమూహము.

वार्षिक వార్షిక,వి. వానకాలమునఁబుట్టినది; సంవత్సరకాలపరిమితి గలది.

वाल వాల, పు. తోఁక; తలవెండ్రుక; కత్తి. [కణము.

वालक వాలక, పు-న. ఉంగరము; కం

वालधि వాలధి, పు. ఏనుఁగుగుజ్జము లోనగువాని తోఁక. [పారిశథ్యం.

वालपाश्या వాలపాశ్యా,స్త్రీ. జడబిల్ల,

वालहस्त వాలహస్త, పు. వెండ్రుకలు గలతోఁక; వెండ్రుకలసమూహము.

वालुक వాలుక, న. నూఁగుదోస.

वालुका వాలుకా, స్త్రీ. ఇసుక.

वाल्क వాల్క, వి. నారది. (చీర)

वाल्मीकि వాల్మీకి, పు. ఒక మహర్షి, రామాయణకర్త.

वाल्लभ्य వాల్లభ్య, న. దొరతనము.

वावदूक వావదూక, వి. యుక్తియుక్తముగ మాటలాడువాఁడు,వాగ్మి.

वावृत्त వావృత్త. వి. వరింపఁబడినది.

वाशक వాశక, పు. అడ్డసరపుచెట్టు.

वाशित వాశిత, న. మృగపక్షిధ్వని; వి. వాసనకట్టఁబడినది. [ఆఁడుది.

वाशिता వాశితా, స్త్రీ. ఆఁడేనుఁగు;

वाशी వాశీ, స్త్రీ. బాడిసచెట్టు.

वास् వాస్, స. కి. ౧౦. ఉ. వాసన గలిగించుట.

वास వాస, పు. ఇల్లు; అడ్డసరము.

वासक వాసక, పు. ఇల్లు; అడ్డసరము.

वासकसज्जिका వాసకసజ్జికా, స్త్రీ. ఒక నాయిక.

वासगृह వాసగృహ, పు. పడకిల్లు.

वासन వాసన, న. వాసనకట్టుట; వస్త్రము; వీరాసనము. వి. వసనసంబంధమైనది.

वासना వాసనా, స్త్రీ, గంధము; ప్రత్యాశ; అనుభవించినదాని స్మరించుట.

वासन्त వాసన్త, పు. ఒంటె; కోయిల; చేల్లగాలి. వి.ఉంచఁబడినది;వసంత సంబంధమైనది. [పువ్వులగురివెంద.

वासन्ती వాసన్తీ, స్త్రీ. అడవిమొల్ల;

वासयोग వాసయోగ, పు. గంధపొడి.

वासर వాసర, పు. దినము, ప్రొద్దు.

वासव వాసవ, పు. ఇంద్రుఁడు.

वासस् వాసస్, న. వస్త్రము.

वासित వాసిత, న. మృగపక్షులధ్వని. వి. వాసనకట్టినది; వాసెనకట్టినది.

वासिता వాసితా, స్త్రీ. ఆఁడేనుఁగు; స్త్రీ.

वासु వాసు, స్త్రీ. నాట్యపరిభాషయందు బాలిక.

वासुकि వాసుకి, పు. ఒకసర్పరాజు.

वासुदेव వాసుదేవ, పు. కృష్ణుఁడు

वास्तव వాస్తవ, న. యథార్థము, నిశ్చయము. [పు. గృహస్థుఁడు.

वास्तव्य వాస్తవ్య, వి. వసింపఁదగినది.

वास्तु వాస్తు, పు. న. ఇండ్లు మొదలైనవి యేర్పఱుపఁదగిన భూమి; ఇల్లు. పు. ఒకదేవత.

वास्तोष्पति వాస్తోష్పతి, పు.ఇంద్రుఁడు.

वास्त्र వాస్త్ర, వి. వస్త్రముచేతఁగప్పఁబడినది; వస్త్రసంబంధమైనది.

वाह వాహ, పు. గుఱ్ఱము; ఎద్దు; వాయువు; భుజము; ఇరుస.

वाहद्विष् వాహద్విష్, పు. ఎనుపోతు.

वाहन వాహన, న. ఎక్కఁదగిన గుఱ్ఱము లోనగునది.

वाहस వాహస, పు. పెనుఁబాము; తూముకాలువ; నీరుచెంచెలి.

वाहित्थ వాహిత్థ,న.ఏనుఁగుకుంభస్థలమునకు క్రిందిచోటు. [నావిశేషము.

वाहिनी వాహినీ, స్త్రీ. నది; సేన; సే

वाहिनीपति వాహినీపతి. పు. సేనానాయకుఁడు; సముద్రుఁడు.

वाहीक వాహీక, పు. ఒక గ్రామము; అధర్ముఁడు; మూర్ఖుఁడు.

वाह्य వాహ్య, న. వాహనము.వి. వహింపఁదగినది.

वि

वि వి, పు. పక్షి.

विंश వింశ, వి. ఇరువదియవది.

विंशति వింశతి, స్త్రీ. ఇరువది. వి. ఇరువదిసంఖ్యగలది.

विकङ्कत వికఙ్కత, పు. పుల్లవెలఁగచెట్టు; మునగచెట్టు.

विकच వికచ, వి. వికసించినది; వెండ్రుకలులేనిది. పు. కేతుగ్రహము.

विकट వికట, వి. మిక్కిలివంకరైనది; విరివియైనది; వికారమైనది; చక్కనైనది; హెచ్చుతగ్గులైనది.

विकत्थन వికత్థన, న. స్తోత్రము, పొగడిక.

विकर्तन వికర్తన, పు. సూర్యుఁడు.

विकल వికల, వి. విచ్ఛేదమునొందినది; అంగహీనము; కలవరము.

विकल्प వికల్ప, పు. భ్రాంతి; మాఱుదల; అవాంతరకల్పము; ఒకయర్థాలంకారము.

विकस వికస, పు. చంద్రుఁడు.

विकसित వికసిత, వి. వికసించినది.

विकस्वर వికస్వర, వి. వికసించునది.

विकार వికార, పు. మాఱుపాటు; రోగము. వికారముగలది.

विकारिन् వికారిన్, పు. ఒకసంవత్సరము;

विकास వికాస, పు. వికసనము, తెలివి.

विकासिन् వికాసిన్, వి. వికాసముకలది.

विकिर వికిర, న. గజకుంభస్థలమధ్యము. పు. పక్షి; ఖండము; నూయి; శ్రాద్ధాదులనిమంత్రితులు భుజించిన పిదప విస్తరకు ముందువేసెడి యన్నము.

विकिरण వికిరణ, న. వెదచల్లుట.

विकीर्ण వికీర్ణ, వి. వెదఁజల్లఁబడినది; చెదరినది.

विकुर्वाण వికుర్వాణ, వి. సంతోషము నొందినమనస్సుకలవాఁడు.

विकृत వికృత, వి. వికారమునొందినది; రోగముగలది; రోఁతయైనది.

विकृति వికృతి, స్త్రీ. వికారము; ఒకఛందస్సు. పు. ఒకసంవత్సరము.

विक्रम విక్రమ, పు. ఒకసంవత్సరము; పరాక్రమము; అధికబలము ; ఆక్రమణము; చరణము; విష్ణువు; విక్రమార్కుఁడు.

विक्रय విక్రయ, పు. అమ్మకము.

विक्रयिक విక్రయిక, పు. అమ్మెడువాఁడు.

विक्रान्त విక్రాన్త, వి. విక్రమించినవాఁడు.

विक्रिया విక్రియా, స్త్రీ. వికారము.

विक्रीडित విక్రీడిత, వి. మిక్కిలి ఆడఁబడినది.

विक्रेतृ విక్రేతృ, పు. విక్రయించువాఁడు.

विक्रेय విక్రేయ, వి. విక్రయింపఁదగినది.

विक्लब విక్లబ, వి. భయాదులచే స్వాధీనము తప్పినయంగములుగలది; దుఃఖమునొందినది; భయపడినది.

विक्षाव విక్షావ, పు. దగ్గు; తుమ్ము.

विक्षिप्त విక్షిప్త, వి. ఎగురవేయఁబడినది; విసరివేయఁబడినది.

विक्षेप విక్షేప, పు. ఎగురవేయుట; విసరివేయుట; కదలిక.

विख्य విఖ్య, వి. ముక్కిడి.

विख्याति విఖ్యాతి, స్త్రీ. మిక్కిలి ప్రసిద్ధి. [వెలుఁగులేనిది.

विगत విగత, వి. బొత్తిగాపోయినది;

विगम విగమ, పు. నాశము; విభజనము. [నది.

विगलित విగళిత, వి. మిక్కిలి జాఱి

विगाढ విగాఢ, వి. మునిఁగినది.

विगाह విగాహ, పు. మునుఁగుట.

विगीत విగీత, వి. నిందింపఁబడినది.

विग्र విగ్ర, వి. ముక్కుపోయినవాఁడు, విఖ్యుఁడు.

विग्रह విగ్రహ, పు. శరీరము; విభాగము; విస్తారము. పు-న. యుద్ధము; షడ్గుణములలో నొకఁటి; బొమ్మ.

विघस విఘస, పు. దేవతాతిథులభుక్తశేషము. [దెబ్బ; చెఱుపు.

विघात విఘాత, పు-న. అడ్డంకి; పెద్ద

विघ्न విఘ్న, పు. అడ్డి, అంతరాయము.

विघ्नराज విఘ్నరాజ } పు. వినాయకుఁడు.
विघ्नेश విఘ్నేశ }

विचकिल విచకిల, వి. వికసితమైనది; మల్లె; దవనము. [నేర్పరి.

विचक्षण విచక్షణ, పు. చదువరి. వి.

विचय విచయ, పు. వెదకుట.

विचयन విచయన, న. వెదకుట.

विचर्चिका విచర్చికా, స్త్రీ. గజ్జి, పామ.

विचार విచార, పు. ఆలోచనము; సంతాపము, దిగులు.

विचारणा విచారణా, స్త్రీ. ప్రమాణములచేత విషయమును పరిశీలించుట, చర్చ. [నది.

विचारित విచారిత, వి. విచారింపఁబడి

विचिकित्सा విచికిత్సా, స్త్రీ. సంశయము.

विचित्र విచిత్ర, న. ఆశ్చర్యము. పు. చిత్రవర్ణము. వి. ఆశ్చర్యకరము; చిత్రవర్ణముకలది. [భేదము.

विच्छन्दक విచ్ఛన్దక, పు. ఈశ్వరగృహ

विच्छाय విచ్ఛాయ, పు. రత్నదోషవిశేషము. వి. చాయపోయినది.

विच्छित्ति విచ్ఛిత్తి, స్త్రీ. ఎడఁబాటు; శృంగారచేష్టావిశేషము; పూఁత; నఱకుడు.

विच्छिन्न విచ్ఛిన్న, వి. ఎడఁబడినది; పూయఁబడినది; నఱకఁబడినది; వంకరైనది.

विच्छेद విచ్ఛేద, పు. ఎడబాటు; నఱుకుడు.

विज् విజ్, ఆ. క్రి. 3. ప. వేఱగుట.

विजन విజన, వి. జనులులేనిది, ఏకాంతము.

विजय విజయ, పు. మిక్కిలి గెలుపు; దినముయొక్క ఆఱవభాగము; అర్జునుఁడు; విష్ణునిద్వారపాలకులలో నొకఁడు; ఒకసంవత్సరము.

विजया విజయా, స్త్రీ. పార్వతి; పార్వతిచెలికత్తె; జయతిథి.

विजिगीषा విజిగీషా, స్త్రీ. మిక్కిలి జయింపనిచ్ఛ. [పిచ్ఛిలము.

विजिल విజిల, వి. మీఁగడగట్టినది,

विजृम्भ् విజృమ్భ్, స. క్రి. ౧. ఆ. చెలరేఁగుట; వికసించుట.

विजृम्भित విజృమ్భిత, వి. వికసించినది; ఆవులించినది.

विज्ञ విజ్ఞ, వి. నేర్పరి, నిపుణుఁడు.

विज्ञप्ति విజ్ఞప్తి, స్త్రీ. విజ్ఞాపనము,మనవి.

विज्ञात విజ్ఞాత, వి. తెలిసికొనఁబడినది; ప్రసిద్ధము.

विज्ञान విజ్ఞాన, న. శాస్త్రాదులయందలి జ్ఞానము; విశేషజ్ఞానము; కార్యము.

विट విట, పు. విటకాఁడు, పల్లవుఁడు.

विटङ्क విటఙ్క, పు. కొణిగయందలి గువ్వగూఁడు.

विटप విటప, పు. చిగిరించినకొమ్మ; కొమ్మ; చిగురు; బోదెలేనిచెట్టు; విటరాయఁడు. [చెట్టు.

विटपिन् విటపిన్, పు. చెట్టు; మఱ్ఱి

विट्खदिर విట్ఖదిర, పు. తుమ్మచెట్టు.

विट्चर విట్చర, పు. ఊరఁబంది.

विडङ्ग విడఙ్గ, పు. వాయువిళంగము; వంటయుప్పు. వి. నేర్పరి.

विडम्बना విడమ్బనా, స్త్రీ. అనుకరించుట; మోసపుచ్చుట.

विड्वर విడ్వర, న. ఉపద్రవము.

वितंस వితంస, పు. మృగములను పక్షులను బట్టెడు ఉరిత్రాడు.

वितण्डा వితణ్డా, స్త్రీ. స్వపక్షపాతముగ వాదించెడువాదము.

वितति వితతి, స్త్రీ. విరివి; సమూహము.

वितथ వితథ, వి. అసత్యమైనది; వ్యర్థమైనది.

वितरण వితరణ, న. విడుపు, దానము.

वितर्क వితర్క,పు. ఊహ; సంశయము.

वितर्दि వితర్ది, స్త్రీ. అరుగు.

वितस्ति వితస్తి, స్త్రీ. జేన, పండ్రెండంగుళములు.

वितान వితాన, పు-న. యజ్ఞము; మేలుకట్టు; విరివి. పు. సమూహము; అవసరము. న. వృత్తవిశేషము. వి. మందము; శూన్యము.

वितीर्ण వితీర్ణ, వి. దాఁటఁబడినది; ఇయ్యఁబడినది.

वितुन्न వితున్న, పు. నీరుచెంచలి; పాఁచి.

वितुन्नक వితున్నక, న. కొతిమిరి; మయిలుతుత్తము. పు. నేలయుసిరిక.

वित्त విత్త. న. ధనము. వి. తెలియఁబడినది; పొందఁబడినది; ప్రసిద్ధినొందినది; విచారింపఁబడినది.

विद् విద్, స. క్రి. ౨. ప. తెలియుట. ౬. ఉ. పొందుట. ఆ. క్రి. ౪. ఆ. ఉండుట. ౭. ఆ. యోచించుట. ౧౦. ఆ. తెలివినొందుట, చెప్పుట; వసించుట. (వేత్తి, వేద; విందతి, తే; విద్యతే; విత్తే; వేదయతే.) [కాఁడు.

विदग्ध విదగ్ధ, వి. నేర్పరి; చొరవ

विदर విదర, న. చీల్చుట.

विदल విదళ, న. కందులు మొదలగువాని పప్పు.

विदलन విదళన, న. మిక్కిలి ఖండించుట; మిక్కిలి ఛేదించుట.

विदा విదా, స్త్రీ. కూలి.

विदारक విదారక, పు. చెలమ; పిల్లనూయి. వి. చీల్చునది.

विदारण విదారణ, న. చీల్చుట; చంపుట; యుద్ధము.

विदारिगन्धा విదారిగన్ధా, స్త్రీ. ముయ్యాకుపొన్నచెట్టు.

विदारी విదారీ, స్త్రీ. తెల్లనేలగుమ్మడి; ముయ్యాకుపొన్న; వ్యాధివిశేషము.

विदित విదిత, వి. తెలియఁబడినది; అంగీకరింపఁబడినది.

विदिश् విదిశ్, స్త్రీ. రెండుదిక్కులనడుము, మూల.

विदीर्ण విదీర్ణ, వి. చీల్పఁబడినది. [ము.

विदु విదు, పు. ఏనుఁగుకుంభస్థలమధ్య

विदुर విదుర, వి. తెలిసినవాఁడు; తెలియునట్టివాఁడు. పు. ధృతరాష్ట్రుని తమ్ముఁడు.

विदुल విదుల, పు. ప్రబ్బచెట్టు.

विदुषी విదుషీ, స్త్రీ. విద్వాంసురాలు.

विदूषक విదూషక, పు. శృంగారనాయకసచివులలో నొకఁడు. వి. పరులను దూఱువాఁడు.

विदेह విదేహ, పు. ఒకదేశము. వి. దేహములేనిది.

विद्ध విద్ధ, వి. త్రోయఁబడినది; తొలువఁబడినది; బాధింపఁబడినది; సమానమైనది.

विद्धकर्णी విద్ధకర్ణీ, స్త్రీ. చిఱుబొద్ది.

विद्यमान విద్యమాన, వి. ఉనికి; వర్తమానము.

विद्या విద్యా, స్త్రీ. చదువు; జ్ఞానము.

विद्याधर విద్యాధర, పు. దేవయోనివిశేషము. [కోరువాఁడు.

विद्यार्थिन् విద్యార్థిన్, పు. చదువు

विद्युत् విద్యుత్, స్త్రీ. మెఱుపు; సంధ్య. వి. మెఱుఁగులేనిది.

विद्रधि విద్రధి, స్త్రీ. కడుపులోనిబల్ల.

विद्रव విద్రవ, పు. యుద్ధమువలనఁ బాఱిపోవుట; బుద్ధి; నింద; కాఱుట.

विद्राव విద్రావ, పు. యుద్ధమునుండి పాఱిపోవుట.

विद्रुत విద్రుత, వి. కరఁగఁబడినది.

विद्रुम విద్రుమ, పు. పగడము; పగడపుచెట్టు; చిగురు. [గుత్తికచెట్టు.

विद्रुमलता విద్రుమలతా, స్త్రీ. గువ్వ

विद्वान् విద్వాన్, పు. చదువరి. వి. ఎఱుకగలవాఁడు.

विद्विट् విద్విట్, పు. శత్రువు.

विद्वेष విద్వేష, పు. విరోధము, పగ.

विद्वेषण విద్వేషణ, న. పగ; షడ్విద్యలలో నొకటి. [చేయుట.

विधू విధ్, స. క్రి. ఉ. ప. ఏర్పాటు

विध విధ, పు. ప్రకారము; విధి; వేతనము; గజకబళము.

विधवा విధవా, స్త్రీ. పెనిమిటిలేనిది.

विधा విధా, స్త్రీ. ప్రకారము; విధి; కూలి; గజకబళము; సమృద్ధి.

विधातृ విధాతృ, పు. బ్రహ్మ; మన్మథుఁడు.

विधान విధాన, న. చేయుట; ఆజ్ఞ; పూజ; గజకబళము; ఉపాయము; ధనము; విధము.

विधि విధి, పు. బ్రహ్మ; చేయుట; కాలము; భాగ్యము; ఏర్పాటు; విధము; ఆధారము; ఆజ్ఞ; మతవిషయకమగు కర్మ; ప్రవర్తన. [కర్పూరము.

विधु విధు, పు. చంద్రుఁడు; విష్ణువు;

विधुत విధుత, వి. కదలింపఁబడినది; విడువఁబడినది.

विधुन्तुद విధున్తుద, పు. రాహువు.

विधुर విధుర, పు.భార్యచచ్చినవాఁడు. న. ఎడఁబాటు; వైకల్యము. వి. ఎడఁబాటు నొందినది; వైకల్యము నొందినది.

विधुवन విధువన, న. కదలించుట.

विधूत విధూత, వి. కదలింపఁబడినది; విడువఁబడినది.

विधूनन విధూనన, న. కదలించుట.

विधेय విధేయ,వి. వినయముగలవాఁడు.

विनता వినతా, స్త్రీ. గరుత్మంతునితల్లి; వంపుపెట్టె. వి. వంకరైనది; వంగినది; గురుశిక్షితమైనది.

विनय వినయ, పు. వినమ్రత; గురుశిక్ష.

विना వినా, అ. తప్ప; పాయుట.

विनाडी వినాడీ, స్త్రీ. విగడియ.

विनायक వినాయక, పు. విఘ్నేశ్వరుఁడు; బుద్ధుఁడు;గరుడుఁడు;గురువు.

विनाश వినాశ, పు. మిక్కిలి చెడుపు.

विनिमय వినిమయ, పు. మాఱుపు; కుదువ. [ము; నియమనము.

विनियोग వినియోగ, పు. ఉపయోగ

विनीत వినీత, వి. జితేంద్రియుఁడు; వినయముగలవాఁడు; గురువుచేత శిక్షింపఁబడినవాఁడు. పు. మోసెడి గుఱ్ఱము; వర్తకుఁడు.

विनेय వినేయ,వి.శిక్షింపఁదగినవాఁడు.

विनोद వినోద, పు. వేడుక; క్రీడ.

विन्दु విన్దు, వి. తెలియువాఁడు.

विन्ध्य విన్ధ్య, పు. పర్వతవిశేషము; బోయవాఁడు.

विन्न విన్న, వి. తెలియఁబడినది; పొందఁబడినది; విచారింపఁబడినది.

विन्यास విన్యాస, పు. ఉనుచుట;రచన.

विपक्ष విపక్ష, పు. శత్రువు. వి. పక్షము లేనివాఁడు.

विपञ्ची విపఞ్చీ, స్త్రీ. వీణ; క్రీడ.

विपणि విపణి, పు. స్త్రీ. అంగడి; అంగడివీధి; అంగడియందలిసరకు. పు. వర్తకుఁడు.

विपत्ति విపత్తి, స్త్రీ. విపత్తు; యాతన.

विपथ విపథ, పు. చెడుత్రోవ.

विपद् విపద్, స్త్రీ. ఆపద, ఇడుమ.

विपन्न విపన్న, వి. విపత్తునొందినది.పు. పాము. [ర్యకరము.

विपरीत విపరీత, వి. వ్యత్యస్తము;ఆశ్చ

विपर्यय విపర్యయ, పు. వ్యత్యాసము, తడఁబాటు.

विपर्यास విపర్యాస, పు. తడఁబాటు.

विपश्चित् విపశ్చిత్, పు. పండితుఁడు.

विपाक విపాక, పు. పాకము; దుష్పాకము; పరిపాకము; పరిణామము. వి. పాకముచెడినది.

विपाटन విపాటన, న. బద్దలు చేయుట.

विपादिका విపాదికా, స్త్రీ. కాళ్లపగుళ్లు.

विपाशा విపాశా, స్త్రీ. నదీవిశేషము. వి. విడిచిపోయిన పాశములుగలది.

विपिन విపిన, న. అడవి, వనము.

विपुल విపుల, వి. విరివియైనది.

विपुला విపులా, స్త్రీ. నేల, భూమి.

विप्र విప్ర, పు. బ్రాహ్మణుఁడు.

विप्रकर्ष విప్రకర్ష, పు. దూరము.

विप्रकार విప్రకార, పు. తిరస్కారము; అపకారము; బాధవలనఁగలిగినముఖవికారము.

विप्रकृत విప్రకృత, వి. తిరస్కరింపఁబడినవాఁడు; అపకారముచేయఁబడినవాఁడు. [దూరమైనది.

विप्रकृष्ट విప్రకృష్ట, వి. దూరము;

विप्रतिपत्ति విప్రతిపత్తి, స్త్రీ. విరోధము; కలఁత.

विप्रतीसार విప్రతీసార, పు. పశ్చాత్తాపము; కోపము; అకృత్యము.

विप्रयोग విప్రయోగ, పు. స్త్రీపురుషులయెడఁబాటు. [బడినది.

विप्रलब्ध విప్రలబ్ధ, వి. వంచింపఁ

विप्रलब्धा విప్రలబ్ధా, స్త్రీ. సంకేతస్థలమునందు ప్రియునిచే వంచింపఁబడిన నాయిక.

विप्रलम्भ విప్రలమ్భ, పు. మిక్కిలి వంచనము; విప్రయోగము; మొదట ఒప్పుకొని లేదనివాదించుట.

विप्रलाप విప్రలాప, పు. పరస్పరవిరుద్ధమైనమాట; అపార్థమైనమాట.

विप्रश्निका విప్రశ్నికా, స్త్రీ. సోదె చెప్పునది.

विप्रिय విప్రియ, వి. అసహ్యమైనది.

विप्रुष् విప్రుష్, స్త్రీ. నీటిబొట్టు.

विप्लव విప్లవ, పు. కొల్లమొదలగు దేశోపద్రవము; ముష్టిప్రహారాది.

विबुध విబుధ, పు. పండితుఁడు; వేలుపు; చంద్రుఁడు.

विभक्त విభక్త, వి. విభాగింపఁబడినది.

विभक्ति విభక్తి, స్త్రీ. విభాగము; ప్రథమాది. [చేయుట.

विभजन విభజన, న. విభాగము, వేరు

विभव విభవ, పు. సంపద; ధనము; ఒకసంవత్సరము.

विभा విభా, స్త్రీ. కాంతి. [అగ్ని.

विभाकर విభాకర, పు. సూర్యుఁడు;

विभाजक విభాజక, వి. విభజించునది; భాగహారమునందుభాగించుసంఖ్య.

विभाजित విభాజిత, వి. విభజింపఁబడినది; భాగింపగా చేర్పడినసంఖ్య.

विभात విభాత, న. వేకువ, ప్రభాతము. [రణము; పరిచయము.

विभाव విభావ, పు. రసోత్పాదనకా

विभावरी విభావరీ, స్త్రీ. రేయి; పసుపు; కుంటెనకత్తె.

विभावसु విభావసు, పు. సూర్యుఁడు; అగ్ని. [వికల్పము.

विभाषा విభాషా, స్త్రీ. రీత్యంతరము,

विभीतक విభీతక, పు. తాండ్రచెట్టు.

विभीषण విభీషణ, పు. రావణునితమ్ముఁడు; కెక్కసకసవు. వి. మిక్కిలి భయంకరమైనది.

विभीषिका విభీషికా, స్త్రీ. వెఱబొమ్మ.

विभु విభు, పు. ప్రభువు; సర్వవ్యాపకుఁడు; బ్రహ్మ; శివుఁడు; భర్త.

विभूति విభూతి, స్త్రీ. ఒకయైశ్వర్యము; విబూది, భస్మము.

विभूषण విభూషణ, న. ఆభరణము, అలంకారము.

विभूषा విభూషా, స్త్రీ. అలంకారము.

विभ्रम విభ్రమ, పు. భ్రాంతి; విలాసము; స్త్రీలశృంగారచేష్ట.

विभ्राज् విభ్రాజ్, పు. ప్రకాశించువాఁడు.

विमत విమత, పు. శత్రువు. వి. విరుద్ధమైన మతముగలవాఁడు.

विमनस् విమనస్, వి. దుఃఖమునొందిన మనస్సుగలవాఁడు.

विमर्द విమర్ద, పు. మెదుపు.

विमर्दन విమర్దన, న. చందనములోనగువానిపూయుట; కస్తూరిలోనగువాని నూఱుట.

विमर्श విమర్శ, పు. పరామర్శనము; ఒకనాటకసంధి. [దమైనది.

विमल విమల, వి. నిర్మలమైనది; ఒప్పి

विमला విమలా, స్త్రీ. సంబరేనుచెట్టు.

विमातृ విమాతృ, స్త్రీ. సవతితల్లి.

विमान విమాన, న. ఆకాశయానము; చక్రవర్తియొక్క సౌధము; గుఱ్ఱము; పడవ; దేవళమునందలి గర్భగుడిమీదిగోపురము; అవమానము.

विमुख విముఖ, వి. పరాఙ్ముఖుఁడు, పెడముఖము పెట్టినవాఁడు.

वियत् వియత్, న. ఆకాశము, మిన్ను.

वियद्गङ्गा వియద్గఙ్గా, స్త్రీ. ఆకాశగంగ. [నుడుగుట; బాధ.

वियम వియమ, పు. హింసాదులవలన

वियात వియాత, పు. దిట్టతనముగలవాఁడు. [గుట; బాధ.

वियाम వియామ, పు. హింస నుడు

वियोग వియోగ, పు. ఎడఁబాటు, విరహము.

विरक्त విరక్త, వి. విరక్తిగలవాఁడు; అనురాగములేనివాఁడు.

विरक्ति విరక్తి, స్త్రీ. రాగములేమి, ఏవ.

विरचित విరచిత,వి. మిక్కిలి నిర్మింపఁబడినది. [దలి యొకనది.

विरजा విరజా, స్త్రీ. వైకుంఠమునం

विरत విరత, వి. మిక్కిలి విశ్రాంతిఁబొందినది.

विरति విరతి, స్త్రీ. విరామము, ఊఱట.

विरल విరళ,వి. ఎడమైనది. న. పెరుఁగు.

विरस విరస, పు. అర్థదోషములలో నొకటి. వి. రసములేనిది;విరుద్ధరసముగలది. [గము.

विरह విరహ, పు. ఎడఁబాటు, వియో

विरहित విరహిత, వి. విడువఁబడినది; లేనిది. [తుఁడు; పగ.

विराग విరాగ, పు. విషయేచ్ఛారహి

विराज् విరాజ్, పు. క్షత్రియుఁడు; ఆదిదేవుఁడు; గరుత్మంతుఁడు.

विराम విరామ, పు. విరతి, ఉడుగుట.

विराव విరావ, పు. మ్రోఁత, ధ్వని.

विरिञ्चन విరిఞ్చన, పు. బ్రహ్మ,నలువ.

विरिञ्चि విరిఞ్చి, పు. బ్రహ్మ; విష్ణువు; శివుఁడు. [నది.

विरिण విరిణ, న. చవుటినేల; పాడై

विरूप విరూప, వి. విరుద్ధరూపముగలది: వంకరైనది; జేసి.

विरूपाक्ष విరూపాక్ష, పు. శివుఁడు, జేసికంటి.

विरेचन విరేచన, న. కడుపువెళ్లుట, పాసనము. పు. గొలుగుచెట్టు.

विरोक విరోక, పు. బిలము, రంధ్రము.

विरोचन విరోచన, పు. సూర్యుఁడు;

చంద్రుఁడు; అగ్ని; ప్రహ్లాదునికొ
డుకు. [అడ్డంకి; ఎడబాటు.

विरोध విరోధ, పు. పగ; మాఱు;

विरोधन విరోధన, న. విరోధించుట.

विरोधिकृत् విరోధికృత్, పు. సంవత్సరములలో నొకటి.

विरोधिन् విరోధిన్, పు. పగవాఁడు; ఒకసంవత్సరము. [సిగ్గుపడ్డవాఁడు.

विलक्ष విలక్ష, వి. భయపడ్డవాఁడు;

विलक्षण విలక్షణ, న. కారణములేని యునికి. వి. వేఱైనది; విశేషమైన లక్షణముగలది; మంచిలక్షణము లేనిది; చూచుట. [గా తగిలినది.

विलग्न విలగ్న, పు.నడుము.వి. చేక్కుఁ

विलपन విలపన, న. విలాపము.

विलम्ब విలమ్బ, పు. జాగు; వ్రేలుట.

विलम्बित విలమ్బిత, వి. జాగుగలది; వ్రేలునది. న. లయవిశేషము.

विलम्भ విలమ్భ, పు. త్యాగము, ఈవి.

विलय విలయ, పు. ప్రళయము, నాశము. [శము.

विलसन విలసన, న. క్రీడ; ప్రకా

विलाप విలాప, పు. దుఃఖముతోడి మాట. ఏడ్పు.

विलास విలాస, పు. క్రీడ; స్త్రీలశృంగారచేష్టావిశేషము.

विलासिन् విలాసిన్, పు. మన్మథుఁడు; చంద్రుఁడు; విష్ణువు; శివుఁడు; అగ్ని. వి. విలాసవంతుఁడు.

विलासिनी విలాసినీ, స్త్రీ. విలాసవతి; ఆఁడుది; వేశ్య.

विलीन విలీన, వి. కరఁగినది.

विलेप విలేప, పు. పూఁత.

विलेपन విలేపన, న. చందనాది;చందనాదులపూఁత. [వెలవ.

विलेपी విలేపీ, స్త్రీ. కాఁపుడుగంజి,

विलोचन విలోచన, న. కన్ను.

विलोम విలోమ, పు. కుక్క; పాము. వి. అవరోహణక్రమముకలది.

विवक्षा వివక్షా, స్త్రీ. చెప్పనిచ్ఛ.

विवध వివధ, పు. కావడి; త్రోవ; బరువు.

विवर వివర, న. రంధ్రము;దూషణము.

विवरण వివరణ, న. వ్యాఖ్యానము.

विवर्ण వివర్ణ, వి. వెల్లఁబాఱినవాఁడు; అధముఁడు; మూర్ఖుఁడు.

विवर्त వివర్త, పు. తిరిగివచ్చుట;నృత్యము; సమూహము.

विवर्तन వివర్తన, న. చేట్టివచ్చుట.

विवश వివశ, పు. పరవశుఁడు; ఆసన్న మరణముచేత కలంతనొందిన బుద్ధి గలవాఁడు; స్వవశముగాని బుద్ధి గలవాఁడు. [వేలుపు.

विवस्वत् వివస్వత్, పు. సూర్యుఁడు;

विवाद వివాద, పు. తగవు.

विवाह వివాహ, పు. పెండ్లి.

विविक्त వివిక్త, వి. ఏకాంతము; విభిన్నము; పవిత్రము; వివేకముగలది.

विविध వివిధ, వి. అనేకవిధములుగలది.

विवृत వివృత, వి. తెఱవఁబడినది; వికసించినది.

विवेक వివేక, పు. దేహాత్మాది విభేదజ్ఞానము; విభేదము; విచారము; తెలివి.

विवेकिन् వివేకిన్, పు. విచారణచేయువాఁడు. వి. వివేకముగలవాఁడు.

विवेचन వివేచన, న. విచారించుట.

विश् విశ్, పు. కోమటి; మనుష్యుఁడు.

विश् విశ్, స. క్రి. ఉ. ప. ప్రవేశించుట. [గొప్పది.

विशङ्कट విశఙ్కట, వి. విరివిగలది,

विशद విశద, వి. తెల్లనిది; స్పష్టమైనది.

विशय విశయ, పు. వాసస్థానము; సందేహము.

विशर విశర, పు. చంపుట, వధము.

विशसन విశసన, న. చంపుట.పు. కత్తి.

विशाख విశాఖ, పు. కవ్వము; కుమారస్వామి; నూలువడుకు కదురు. వి. శాఖలులేనిది.

विशाखा విశాఖా, స్త్రీ. ఒకనక్షత్రము; కాఁకరతీఁగ.

विशाय విశాయ, పు. కావలివారు ప్రర్యాయక్రమమున పరుండుట; పర్యాయము.

विशारण విశారణ, న. చంపుట.

विशारद విశారద, వి. విద్వాంసుఁడు; నేర్పరి.

विशाल విశాల, వి. విరివియైనది.

विशालत्वच् విశాలత్వచ్, పు. ఏడాకులయరఁటి. [ఉజ్జయిని.

विशाला విశాలా, స్త్రీ. పెద్దపాఁపర;

विशिख విశిఖ, పు. బాణము; చిల్లకోల. వి. శిఖలేనిది. [పాఱ.

विशिखा విశిఖా, స్త్రీ. రాజమార్గము;

विशिष्ट విశిష్ట, వి. కూడుకొన్నది; మిక్కిలి శిష్టమైనది.

विशीर्ण విశీర్ణ, వి. వదలినది; శుష్కించినది.

विशृङ्खल విశృఙ్ఖల, వి. అడ్డులేనిది.

विशेष విశేష, పు. అతిశయము; భేదము; అవయవము: వింతరూపము; నొసటిబొట్టు; వృత్తాంతము; ఒక యర్థాలంకారము.

विशेषक విశేషక, పు. నొసటిబొట్టు. వి. విశేషింపఁజేయునది.

विशेषण విశేషణ, న. గుణవాచకశబ్దము.

विशेष्य విశేష్య, న. వస్తువాచకశబ్దము.

विश्रम విశ్రమ, పు. పద్యవిరామము; ఊఱట.

विश्राणन విశ్రాణన, న. ఈవి, త్యాగము.

विश्रान्ति విశ్రాన్తి, స్త్రీ. పద్యవిరామము; ఊఱట.

विश्राम విశ్రామ, పు. విశ్రమము.

विश्राव విశ్రావ, పు. మిక్కిలి ప్రసిద్ధి, ప్రఖ్యాతి.

विश्रुत విశ్రుత, వి. మిక్కిలి ప్రసిద్ధి కెక్కినది; ప్రవహించినది; తెలియఁబడినది.

विश्रुति విశ్రుతి, స్త్రీ. ప్రసిద్ధి; ప్రవాహము.

विश्लेष విశ్లేష, పు. ఎడఁబాటు; ఒడఁగూడమి.

विश्व విశ్వ, న. సొంటి; లోకము. వి. సమస్తము; గణదేవతావిశేషము.

विश्वकद्रु విశ్వకద్రు, పు. వేఁటకుక్క; ధ్వని. వి. దుర్జనుఁడు.

विश्वकर्मन् విశ్వకర్మన్, పు. దేవశిల్పి; సూర్యుఁడు; ఒకానొకముని; విజృంభణము.

विश्वकेतु విశ్వకేతు, పు. అనిరుద్ధుఁడు.

विश्वतोमुख విశ్వతోముఖ, న. బ్రహ్మము. వి. అంతట వ్యాపించినది.

विश्वनाथ విశ్వనాథ, పు. కాశీలోని శివుఁడు; ప్రభువు.

विश्वभेषज విశ్వభేషజ, న. సొంటి.

विश्वम्भर విశ్వమ్భర, పు. విష్ణువు; ఇంద్రుఁడు.

विश्वम्भरा విశ్వమ్భరా, స్త్రీ. నేల, [ధరిత్రి.

विश्वरूप విశ్వరూప, పు. విష్ణువు. వి. అన్నిరూపములలో నుండువాఁడు.

विश्वसृज् విశ్వసృజ్, పు. బ్రహ్మ.

विश्वस्त విశ్వస్త, వి. నమ్మఁదగినది.

विश्वस्ता విశ్వస్తా, స్త్రీ. విధవ.

विश्वा విశ్వా, స్త్రీ. భూమి; అతివస; సొంటి.

विश्वावसु విశ్వావసు, పు. ఒకసంవత్సరము.

विश्वास విశ్వాస, పు. నమ్మకము; ప్రియము.

विष् విష్, స. క్రి. ౧. ప. తడుపుట, 3. ఉ. వ్యాపించుట. ౯. ప. వేఱగుట. (వేషతి; వేవేష్టి, వివిష్టే: విష్ణాతి)

विष् విష్, స్త్రీ. మలము, అమేధ్యము.

विष విష, న. చేదు; జలము; గరళము.

विषकण्ठ విషకణ్ఠ, పు. శివుఁడు.

विषण्ण విషణ్ణ, వి. దుఃఖము నొందినవాఁడు.

विषधर విషధర, పు. శివుఁడు; పాము; మబ్బు. వి. విషముధరించినవాఁడు.

विषधि విషధి, పు. సముద్రము.

विषपुच्छ విషపుచ్ఛ, పు. తేలు.

विषम విషమ, వి. సమముకానిది, బేసి; విరుద్ధము. న. ఒకయర్థాలంకారము.

बिषमच्छद విషమచ్ఛద, పు. ఏడాకులరఁటి.

विषमशर విషమశర, పు. మన్మథుఁడు.

विषय విషయ, పు. గ్రంథాదులయొక్క తెలియఁబడినయంశము; లౌకికార్థము; ఇంద్రియార్థము; గోచరము; దేశము; ఒకముఖ్యగ్రామములో చేరిన ఉపగ్రామములసమూహము, పాయకట్టు.

विषयिन् విషయిన్, న. ఇంద్రియము. పు. రాజు; మన్మథుఁడు; విషయాసక్తుఁడు; ఆరోపింపఁబడునది.

विषवृक्ष విషవృక్ష, పు. ముష్టిచెట్టు.

विषवैद्य విషవైద్య, పు. గారడీఁడు; పాములవాఁడు.

विषा విషా, స్త్రీ. అతివస.

विषाण విషాణ, పు. న. కొమ్ము; ఏనుఁగుకొమ్ము.

विषाणिन् విషాణిన్, పు. ఎద్దు; ఏనుఁగు.

विषाद విషాద, పు. దుఃఖము; శివుఁడు.

विषु విషు, పు. సంవత్సరములలోనొకటి.

विषुव విషువ, న. రేయిపగలు సమమైన కాలము.

विषुवत् విషువత్, పు. రేయిపగలు సమమైన కాలము.

विष्कम्भ విష్కమ్భ, పు. ఒకగ్రహయోగము; గడెమ్రాను; అడ్డంకి; నాటకాంగ విశేషము; విరివి; యోగబంధవిశేషము.

विष्किर విష్కిర, పు. పక్షి; కవుఁజు; కోడి; నెమిలి.

विष्टप విష్టప, న. లోకము, భువనము.

विष्टर విష్టర, పు. ఆసనము; దర్భపిడికిలి; మ్రాను.

विष्टरश्रवस् విష్టరశ్రవస్, పు. విష్ణువు.

विष्टि విష్టి, స్త్రీ. పని; కూలిలేనిపని; కూలి. వి. పనిచేయువాఁడు.

विष्ठा విష్ఠా, స్త్రీ. మలము, పురీషము.

विष्णु విష్ణు, పు. వెన్నుఁడు; ఆదిత్యులలో నొకఁడు. [నొకమందుచెట్టు.

विष्णुक्रान्ता విష్ణుక్రాన్తా, స్త్రీ. ఒకా

विष्णुपद విష్ణుపద, న. ఆకాశము; పాలసముద్రము; ఆవులమంద.

विष्णुपदी విష్ణుపదీ, స్త్రీ. గంగ; ద్వారక; సూర్యసంక్రమణవిశేషము.

विष्णुरथ విష్ణురథ, పు. గరుత్మంతుఁడు.

विष्फार విష్ఫార, పు. వింటిమ్రోఁత. వి. అధికము. [ణము.

विष्फुलिङ्ग విష్ఫులిఙ్గ, పు. అగ్నికణ

विष्य విష్య, వి. విషముచేతఁ జంపఁదగినవాఁడు.

विष्वक् విష్వక్, అ. అంతట.

विष्वक्सेन విష్వక్సేన, పు. విష్ణుసేనాధిపతి; విష్ణువు.

विष्वक्सेनप्रिया విష్వక్సేనప్రియా, స్త్రీ. లక్ష్మి; పాఁచి తీఁగె. [గాపుచెట్టు.

विष्वक्सेना విష్వక్సేనా, స్త్రీ. ప్రేంక

विष्वच् విష్వచ్, వి. సమస్తము.

विष्वद्र्यच् విష్వద్ర్యచ్, వి. అంతట వ్యాపించునది.

विस् విస్, స. క్రి. 4. ప. పంపుట.

विसंवाद విసంవాద, పు. ఒప్పుకొని పిదపలేదని వాదించుట, మోసగించుట. [రణము.

विसर విసర, పు. సమూహము; ప్రస

विसर्ग విసర్గ, పు. దానము; విసర్జనము; విసర్జనీయము (ః); మలవిసర్జనము; దక్షిణాయనము.

विसर्जन విసర్జన, న. ఈవి; విడుపు; పంపుట.

विसर्जनीय విసర్జనీయ, పు. విసర్గ (ః). వి. విడువఁదగినది.

विसर्पण విసర్పణ, న. ప్రసరణము, వ్యాపించుట.

विसार విసార, న. కొయ్య. పు. చేఁప.

विसारिन् విసారిన్, వి. ప్రసరించునది. [శము.

विसृत విసృత, వి. వ్యాపించినది, విస్త

विसृत्वर విసృత్వర, వి. ప్రసరించే స్వభావముగలవాఁడు.

विसृमर విసృమర, వి. వ్యాపించే స్వభావముగలవాఁడు.

विसृष्ट విసృష్ట, వి. విసరివేయఁబడినది; విడువఁబడినది.

विस्तर విస్తర, పు. శబ్దవిస్తృతి; విరివి; స్నేహము; పీఠము.

विस्तार విస్తార, పు. విరివి; బోదెలేని చెట్టు. [లము.

विस्तीर्ण విస్తీర్ణ, వి. విరివియైనది, విశా

विस्तृत విస్తృత, వి. విశాలమైనది.

विस्फार విస్ఫార, పు. వింటిమ్రోఁత, వి. మిక్కిలియధికమైనది.

विस्फारित విస్ఫారిత, వి. ప్రకాశమొందినది; కదలింపఁబడినది.

विस्फूर्जित విస్ఫూర్జిత, వి. మిక్కిలి ప్రకాశమొందినది.

विस्फोट విస్ఫోట, పు. పొక్కు, బొబ్బ.

विस्मय విస్మయ, పు. ఆశ్చర్యము; గర్వము. వి. ఆశ్చర్యకరమైనది.

विस्मरण విస్మరణ, న. మఱపు.

विस्मापन విస్మాపన, న. ఆశ్చర్యము కలిగించుట.

विस्मृत విస్మృత, వి. విస్మృతినొందినది.

विस्मृति విస్మృతి, స్త్రీ, మఱపు, విస్మరణము. [గలది, పచ్చివాసన.

विस्र విస్ర. వి. అపక్వమైనగంధము

विस्रंस విస్రంస, పు. జారుట, పడుట.

विस्रब्ध విస్రబ్ధ, వి. నమ్మఁబడినది; అణఁగినది; శాంతినొందినది. అ. మిక్కిలి.

विस्रम्भ విస్రమ్భ, పు. నమ్మకము; వధము; స్నేహము; ఆట్లాటజగడము. [జర.

विस्रसा విస్రసా, స్త్రీ. ముసలితనము,

विह విహ, పు. సంకేతము.

विहग విహగ, పు. పక్షి, పులుఁగు.

विहङ्ग విహఙ్గ, పు. పక్షి; బాణము. వి. ఎగురునది.

विहङ्गम విహఙ్గమ, పు. పులుఁగు.

विहङ्गमा విహఙ్గమా, స్త్రీ. కావడిబద్ద.

विहङ्गिका విహఙ్గికా, స్త్రీ. కావడిబద్ద; పక్షిగూడు.

विहरण విహరణ, న. విహారము, వేడుకగాఁదిరుగుట. [నవ్వు.

विहसित విహసిత, న. మృదుధ్వనిగల

विहस्त విహస్త, వి. కలఁతనొందినవాఁడు; చేదువుకొన్నవాఁడు.

विहापित విహాపిత, న. దానము, ఈవి.

विहायस् విహాయస్, పు-న. ఆకాశము. పు. పక్షి.

विहायस విహాయస, పు. ఆకాశము.

विहार విహార, పు. వేడుకగాఁదిరుగుట; త్రిప్పుట; తోఁట; బౌద్ధాలయము.

विहित విహిత, వి. విధింపఁబడినది.

विहृति విహృతి, స్త్రీ. విహరణము.

विह्वल విహ్వల, వి. భయాదులచేత అవయవముల స్వాధీనత తప్పినవాఁడు.

विळम्बिन् విళమ్బిన్, పు. ఒకసంవత్సరము.వి. జాగు చేయువాఁడు.

वी

वी వీ, స. క్రి. ౨. ప. పోవుట; వ్యాపించుట; కనుట; వెలుఁగుట; త్రోయుట; తినుట.

वीकाश వీకాశ, పు. ఏకాంతస్థలము; ప్రకాశము.

वीक्ष् వీక్ష్, స. క్రి. ౧. ఆ. చూచుట.

वीक्षण వీక్షణ, న. చూచుట, చూపు.

वीक्षा వీక్షా, స్త్రీ. చూపు, దృష్టి.

वीक्ष्य వీక్ష్య, న. ఆశ్చర్యము. వి. చూడఁదగినది; ఆశ్చర్యకరమైనది.

वीचि వీచి, పు. స్త్రీ. అల; అవకాశము; కొంచెము; సుఖము.

वीज् వీజ్, ఆ. క్రి. ౧౦. ఉ. వీచుట.

वीजन వీజన, న. విసనకఱ్ఱ,వ్యాజనము.

वीटी-टि వీటీ-టి, స్త్రీ. తాంబూలము; అడికముడి. [మెఱపు.

वीणा వీణా, స్త్రీ. తంత్రీవాద్యవిశేషము;

वीणावाद వీణావాద, వి. వీణవాయించువాఁడు.

वीत వీత, న. అంకుశముపోటు; సత్తువలేనిగుఱ్ఱము; సత్తువలేనియేనుఁగు. వి. పోయినది.

वीति వీతి, పు. గుఱ్ఱము. స్త్రీ. కాంతి; తిండి; పరుగు; పోవుట; చూలుపడుట. [సూర్యుఁడు.

वीतिहोत्र వీతిహోత్ర, పు. అగ్ని;

वीथी-थि వీథీ-థి, స్త్రీ. ఇండ్లవరుస; వరుస; బజారు; నాటకవిశేషము.

वीध्र వీధ్ర, వి. నిర్మలము.

वीप्सा వీప్సా, స్త్రీ. ఒకటివెనుక నొకటి వ్యాపింపనిచ్ఛ; ద్విరుక్తి.

वीर् వీర్, స. క్రి. ౧౦. ఉ. పరాక్రమించుట.

वीर వీర, వి. శూరుఁడు; శ్రేష్ఠుఁడు. పు. రసవిశేషము. న. కుంకుమపువ్వు.

वीरण వీరణ, న. అవురుగడ్డి.

वीरतर వీరతర, న. అవురుగడ్డి. పు. బాణము.

वीरतरु వీరతరు, పు. ఏఱుమద్దిచెట్టు.

वीरपत्नी వీరపత్నీ, స్త్రీ. వీరునిపెండ్లాము.

वीरपाण వీరపాణ, న. యుద్ధముకడపటగాని మొదటగాని వీరులు చేసెడు గోష్ఠీపానము.

वीरभद्र వీరభద్ర, పు. శివునియొక్క భృత్యుఁడు. [డ్లాము.

वीरभार्या వీరభార్యా, స్త్రీ. వీరునిపెం

वीरमातृ వీరమాతృ, స్త్రీ. వీరునితల్లి.

वीरवृक्ष వీరవృక్ష, పు. ఏఱుమద్ది; జీడిచెట్టు.

वीरसू వీరసూ, స్త్రీ. వీరునిగన్నతల్లి.

वीरहन् వీరహన్, పు. గార్హపత్యాగ్నిని విడిచినవాఁడు. [గలది.

वीरा వీరా, స్త్రీ. పతియుపుత్రులును

वीरायित వీరాయిత, న. పురుషాయితము. [మైన యుద్ధభూమి.

वीराशंसन వీరాశంసన, న. భయంకర

वीरासन వీరాసన, న. నేలమీఁదను అనక కూర్చుండుట; రాత్రికత్తి పూనికావలికాయుట.

वीरुध् వీరుధ్, స్త్రీ. తీఁగ; తీఁగలపొద; చిగురుఁగొమ్మ.

वीर्य వీర్య, న. పరాక్రమము; రేతస్సు; తేజము; ప్రభావము. [బరువు.

वीवध వీవధ, పు. కావడి; త్రోవ;

वृ

वृ వృ, స. క్రి. ౫. ఉ. వరించుట. ౯. ఆ. పూజించుట. ౧౦. ఉ. ౧. ఉ. ఆవరించుట. (వృణోతి, వృణుతే; వృణీతే; వారయతి, తే; వరతి, తే.)

वृक వృక, పు. తోఁడేలు.

वृकधूप వృకధూప, పు. అనేక పరిమళవస్తువులు కూర్చిచేసిన ధూపము.

वृकोदर వృకోదర, పు. భీమసేనుఁడు.

वृक्का వృక్కా, స్త్రీ. క్రోతమందు ప్రసిద్ధమైన మాంసము. [బడినది.

वृक्ण వృక్ణ, వి. విఱిగినది; కోయఁ

वृक्ष వృక్ష, పు. చెట్టు, తరువు.

वृक्षधूप వృక్షధూప, పు. దేవదారు బంకతోఁ జేసిన ధూపద్రవ్యము.

वृक्षरुहा వృక్షరుహా, స్త్రీ. బదనిక, చెట్టుమీఁద మొలచు ఓషధివిశేషము.

वृक्षवाटिका వృక్షవాటికా, స్త్రీ. ధనికుల గృహములయందలి ఉపవనము; లేక మంత్రియొక్కయు భోగముదానియొక్కయు నిండ్లయందలి తోఁట.

वृक्षादन వృక్షాదన, పు. ఉలి; రావిచెట్టు.

वृक्षादनी వృక్షాదనీ, స్త్రీ. బదనిక, వృక్షరుహా.

वृक्षाम्ल వృక్షామ్ల, న. చింతపండు.

वृज् వృజ్, స. క్రి. ౨. ఆ; ౭. ప; ౧౦. ఉ. ౧. ప. విసర్జించుట. (వృక్తే; వృణక్తి; వర్జయతి, తే; వర్జతి.)

वृजिन వృజిన, న. పాపము; క్లేశము. వి. వక్రము; త్రి. వెండ్రుక.

वृत् వృత్, ఆ. క్రి. ౧. ఆ. ఉండుట. స. క్రి. ఆ. వరించుట. (వర్తతే; వృత్యతే.)

वृत వృత, వి. వరింపఁబడినది.

वृति వృతి, స్త్రీ. వరించుట; చుట్టు వేసినవెలుగు; చుట్టుట.

वृत्त వృత్త, న. పద్యభేదము; నడత; జీవనము. పు. తాఁబేలు. వి. వరింపఁబడినది; చుట్టఁబడినది; వట్రువైనది; కడచినది; చచ్చినది; గట్టియైనది.

वृत्तान्त వృత్తాన్త, పు. సమాచారము; కథ; అంతయు; ఏకాంతము; ప్రక్రియ; ప్రస్తావము.

वृत्ति వృత్తి, స్త్రీ. నడవడిక; జీవనోపాయము; వివరణగ్రంథము; అభిధాది; కైశిక్యాది.

वृत्र వృత్ర, పు. శత్రువు; ఒక అసురుఁడు; చీఁకటి; కొండ.

वृत्रहन् వృత్రహన్, పు. ఇంద్రుఁడు.

वृथा వృథా, అ. వ్యర్థముగా.

वृद्ध వృద్ధ, వి. ఎనుబదియేండ్లకు పైఁబడినవాఁడు; తెలిసినవాఁడు. వి. వృద్ధిఁబొందినది. న. తాలిపువ్వు.

वृद्धकाक వృద్ధకాక, పు. మాలకాకి.

वृद्धत्व వృద్ధత్వ, న. ముసలితనము.

वृद्धदारक వృద్ధదారక, పు. బొద్దిమూర.

वृद्धश्रवस् వృద్ధశ్రవస్, పు. ఇంద్రుఁడు.

वृद्धा వృద్ధా, స్త్రీ. ముసలిది.

वृद्धि వృద్ధి, స్త్రీ. అభివృద్ధి; సమృద్ధి;

అభ్యుదయము; వడ్డి; గుణకారము; కాంతి; ఒకగ్రహయోగము.

वृद्धिजीविका వృద్ధిజీవికా, స్త్రీ. వడ్డికిచ్చి జీవించెడు జీవనము.

वृद्ध्याजीव వృద్ధ్యాజీవ, వి. వడ్డికిచ్చి జీవనము చేయువాఁడు, వార్ధుషికుఁడు.

वृध् వృధ్,అ. క్రి. ౧. ఆ. పెరుఁగుట.

वृथा వృథా, అ. వ్యర్థము. [కము.

वृन्त వృన్త, పు. తొడిమ; చూచు

वृन्ताक వృన్తాక, పు. నీరువంగ.

वृश्चन వృశ్చన, న. ఆకుఱాయి; చీరణము.

वृश्चिक వృశ్చిక, పు. తేలు; తేలుకొండి చెట్టు; ఒకరాశి; కందురీఁగ; గొంగళిపురుగు; తెల్లగలిజేరు.

वृष् వృష్,అ. క్రి. ౧. ప. కురియుట; హింసించుట; బాధించుట, ౧౦. ఆ. శక్తినివారించుట. లేక శక్తిగల్గియుండుట. (వర్షతి; వర్షయతే)

वृष వృష, పు. వీర్యవృద్ధి గలవాఁడు: ఎద్దు; ధర్మము; ఎలుక; అడ్డసరపుతీఁగ; వాస్తుస్థానము; ఓషధీవిశేషము; (ఉత్తరపదమైనచో) శ్రేష్ఠుడు.

वृषण వృషణ, పు. ముష్కము, అండము.

वृषदंश వృషదంశ, పు. పిల్లి.

वृषध्वज వృషధ్వజ, పు. శివుఁడు.

वृषन् వృషన్,పు. కర్ణుఁడు;ఇంద్రుఁడు.

वृषभ వృషభ. పు. ఎద్దు; ఒకరాశి; తిరుమల; (ఉత్తరపదమైనచో) శ్రేష్ఠము.

वृषभी వృషభీ, స్త్రీ. విధవ; జారిణి.

वृषल వృషల, పు. శూద్రుఁడు; ఎద్దు; చంద్రగుప్తుడు; పాపాత్ముఁడు.

वृषली వృషలీ, స్త్రీ. శూద్రస్త్రీ; కన్యక; గొడ్రాలు; చెచ్చెడుబిడ్డలు గలది.

वृषस्यन्ती వృషస్యన్తీ, స్త్రీ. కాముకి.

वृषा వృషా, స్త్రీ. ఎలుకఁజేడిచెట్టు; దురదగొండి.

वृषाकपायी వృషాకపాయీ, స్త్రీ. లక్ష్మి; పార్వతి; శచి; స్వాహా; పిల్లపీఁచర; తిప్పతీఁగ.

वृषाकपि వృషాకపి, పు. విష్ణువు; శివుఁడు; అగ్ని.

वृष्टि వృష్టి, స్త్రీ. వర్షము, వాన.

वृष्णि వృష్ణి, పు. పొట్టేలు; కృష్ణుఁడు;

ఇంద్రుఁడు;అగ్ని; పాషండుఁడు; ఒకయాదవుఁడు.

वे

वे వే, స. క్రి. ౧. ఉ. నేయుట.

वेग వేగ, పు. ప్రవాహము; జవము; మలమూత్రాదిప్రవృత్తి; త్వరితము; ముష్టిపండు. [గలది.

वेगिन् వేగిన్, పు. గుఱ్ఱము. వి. వడి

वेणि వేణి, స్త్రీ. అనేకప్రవాహముల యొక్క కూడిక; జడ.

वेणिका వేణికా, స్త్రీ. సర్పాకారముగ నల్లినిజడ. [వరడంగిచెట్టు.

वेणी వేణీ, స్త్రీ. జడ; కాలువ; డా

वेणु వేణు. పు. వెదురు; పిల్లంగ్రోవి; ఒకరాజు. [గోల.

वेणुक వేణుక, న. బరిగోల; ముని

वेणुध्म వేణుధ్మ, పు. పిల్లంగ్రోవియూఁదువాఁడు.

वेतन వేతన, న. జీతము; కూలి.

वेतस వేతస, పు. ఒకానొకతీఁగ; ప్రబ్బ.

वेतृ వేత్తృ, వి. తెలిసినవాఁడు.

वेत्र వేత్ర, న. బెత్తము. పు. పేపతీఁగ.

वेत्रवती వేత్రవతీ, స్త్రీ. నదీవిశేషము.

वेथ् వేథ్, స. క్రి. ౧. ఆ. యాచించుట.

वेद వేద, పు. తొలఁచేసువులు, వేదములు (ఋక్, యజుర్, సామ-అథర్వములు.)

वेदण्ड వేదణ్డ, పు. ఏనుఁగు, గజము.

वेदन వేదన, న. తెలుపుట.

वेदना వేదనా, స్త్రీ. నొప్పి; తెలివి.

वेदाङ्ग వేదాఙ్గ, న. శిక్ష-వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము.జ్యోతిషము, కల్పము-అనునాఱు.

वेदान्त వేదాన్త,పు. ఉపనిషత్తు; బ్రహ్మవిచారము.

वेदान्तिन् వేదాన్తిన్, పు. వేదాంతము తెలిసినవాఁడు; బ్రహ్మచారి.

वेदि వేది, స్త్రీ. యజ్ఞముమొదలగువానికై చదరముగా నేర్పఱచిన తిన్నె; తిన్నె; ఉంగరము.

वेदिका వేదికా, స్త్రీ. తిన్నె.

वेदिन् వేదిన్, పు. విద్వాంసుఁడు; బ్రహ్మ. వి. తెలిసినవాఁడు.

वेदी వేదీ, స్త్రీ. తిన్నె; ముద్రటుంగరము; యజ్ఞవేది;

वेद्य వేద్య, వి. తెలియఁదగినది.

वेध् వేధ్, స. క్రి. ౧. బాధించుట; తొలిపుచ్చుట. [బాధించుట.

वेध వేధ, పు. బొక్కఁపొడుచుట;

वेधस् వేధస్, పు. బ్రహ్మ; విష్ణువు; విద్వాంసుఁడు.

वेधित వేధిత, వి. తొలిపుచ్చఁబడినది; బాధింపఁబడినది. [దగినది.

वेध्य వేధ్య, న. గుఱి. వి. తొలిపుచ్చఁ

वेप् వేప్, ఆ. క్రి. ౧. ఆ. వణఁకుట.

वेपथु వేపథు, పు. కంపము; స్వరకంపము.

वेमन् వేమన్, పు. నేఁతపలక.

वेल् వేల్, అ. క్రి. ౧. ప. కదలుట; ౧౦. ఉ. కాలమును దెలుపుట. (వేలతి; వేలయతి, తే)

वेला వేలా, స్త్రీ. చెలియలికట్ట; పొలిమేర; ఉప్పెన; రాజభోజనము; అనాయాసమరణము; వ్యాధి; బుధునిభార్య.

वेल्ल् వేల్ల్, అ. క్రి. ౧. ప. కదలుట.

वेल्ल వేల్ల, న. వాయువిడంగము.

वेल्लज వేల్లజ. పు. మిరియము, మరిచము. [సము.

वेल्लन వేల్లన, న. చుట్టుకొనుట; చల

वेल्लित వేల్లిత, న. అశ్వగతివిశేషము. వి. కదలింపఁబడినది; వంకరైనది.

वेश వేశ, పు. వేశ్యలవాడ; ఇల్లు; వేషము. [లము.

वेशन्त వేశన్త, పు. పడియ, పల్వ

वेशवार వేశవార, పు. వంటసంబారము.

वेश्मन् వేశ్మన్, న. ఇల్లు; గేహము.

वेश्मभू వేశ్మభూ, స్త్రీ. ఇల్లుగట్టఁదగిన భూమి, వాస్తువు.

वेश्या వేశ్యా, స్త్రీ. భోగముది.

वेष వేష, పు. వస్త్రభూషణాద్యలంకారము; మాఱురూపుధరించుట.

वेष्ट् వేష్ట్, స. క్రి. ౧. ఆ. చుట్టుట.

वेष्ट వేష్ట, పు. చుట్టువెలుగు; చెట్టుబంక. [చెవివెలుపలిభాగము.

वेष्टन వేష్టన, న. చుట్టుకొనుట; పాగ;

वेष्टित వేష్టిత, న. నృత్యము, వాల్లిసకము. వి. చుట్టుకొనఁబడినది.

वेळा వేళా, స్త్రీ. సమయము, కాలము.

वेह् వేహ్. ఆ. క్రి. ౧. ఆ. యత్నించుట. [ఆవు.

वेहत् వేహత్, స్త్రీ. ఈనుకపోయిన

वै

वै వై, అ. క్రి. ౧. ప. ఎండుట.
वै వై, అ. పాదపూరణము; అవధా
రణము. [కొానెడు పూదండ.
वैकक्षक వైకక్షక, న. జందెమువలెవేసి
वैकल्य వైకల్య, న. విచ్ఛేదము నొంది
నది. [విష్ణువు; ఇంద్రుఁడు.
वैकुण्ठ వైకుణ్ఠ, పు. విష్ణులోకము;
वैकृत వైకృత, వి. వికారమునొంది
నది. [వాక్కు.
वैखरी వైఖరీ, స్త్రీ. వాక్యరూపమైన
वैघा వైఘా, స్త్రీ. మధురసమీపమం
దలి యొకనది.
वैजनन వైజనన, న. ప్రసవమగు నెల.
वैजयन्त వైజయన్త, పు. ఇంద్రునినగ
రు; ఇంద్రునిటెక్కెము; కుమా
రస్వామి.
वैजयन्ती వైజయన్తీ, స్త్రీ. టెక్కె
ము; విష్ణుమాలిక; విష్ణుప్రాకార
ము; తక్కిలిచెట్టు.
वैज्ञानिक వైజ్ఞానిక, వి. నేర్పరి.
वैडूर्य వైడూర్య, న. పిల్లికంటిపంటి
రత్నము, విడూరదేశమునందుఁ
బుట్టినరత్నము.

वैणव వైణవ, న. వెదురుబియ్యము.
वैणविक వైణవిక } పు. పిల్లంగ్రోవి
वैणुक వైణుక } యూఁదువాఁడు.
वैणिक వైణిక, వి. వీణవాయించువాఁ
డు. [లవలన జీవించువాఁడు.
वैतंसिक వైతంసిక, వి. మృగపక్ష్యాదు
वैतनिक వైతనిక, వి. కూలివాఁడు.
वैतरणी వైతరణీ, స్త్రీ. నరకమునందుం
డెడి నిప్పులయేఱు; రాక్షసులతల్లి.
वैतालिक వైతాలిక; వి. మేలుకొలు
పువాఁడు.
वैदग्ध्य వైదగ్ధ్య, న. నేర్పు, విదగ్ధత.
वैदर्भी వైదర్భీ, స్త్రీ. ఒకకావ్యరీతి;
దమయంతి; రుక్మిణి.
वैदिक వైదిక, పు. వేదము తెలిసినవాఁడు.
వి. వేదమునందుఁ జెప్పఁబడినది.
वैदुष्य వైదుష్య, న. విద్వాంసునికన
ము, పాండిత్యము.
वैदूर्य వైదూర్య, న. ఒకరత్నము.
वैदेहक వైదేహక, పు. బట్టువాఁడు;
వర్తకుఁడు.
वैदेही వైదేహీ, స్త్రీ. సీత; వర్తకు
రాలు; గోరోచనము; పిప్పలి.

वैद्य వైద్య, పు. చికిత్సకుఁడు. న. రోగచికిత్సాశాస్త్రము.

वैद्यमातृ వైద్యమాతృ, స్త్రీ. అడ్డసరపుచెట్టు. [వాఁడు.

वैधनिक వైధనిక, వి. కావడిమోయుఁ

वैधनिका వైధనికా, స్త్రీ. రత్నమును దొలిచెడిసూది, ఆస్ఫోటని.

वैधव्य వైధవ్య, న. ముండమోపితనము.

वैधात्र వైధాత్ర, పు. వైద్యశాస్త్రకర్తయగు సనత్కుమారుఁడను దేవర్షి.

वैधेय వైధేయ, వి. మూర్ఖుఁడు.

वैधृति వైధృతి, స్త్రీ. ఒకగ్రహయోగము. [డు; అనూరుఁడు.

वैनतेय వైనతేయ, పు. గరుత్మంతుఁ

वैनीतक వైనీతక. పు. న. తేరుమోతు.

वैपरीत्य వైపరీత్య, న. తడఁబాటు.

वैभव వైభవ, పు. విభవము.

वैमात्रेय వైమాత్రేయ, వి. సవతితల్లికొడుకు.

वैयर्थ्य వైయర్థ్య, న. వ్యర్థత్వము.

वैयाकरण వైయాకరణ, పు. వ్యాకరణశాస్త్రము తెలిసినవాఁడు. వి. వ్యాకరణసంబంధముగలవాఁడు.

वैयाघ्र వైయాఘ్ర, వి. పులితోలుతో కప్పఁబడినరథము.

वैयात्य వైయాత్య, న. దిట్టతనము.

वैर వైర, న. విరోధము, పగ.

वैरनिर्यातन వైరనిర్యాతన, న. పగతీర్చుకొనుట. [కొనుట.

वैरशुद्धि వైరశుద్ధి, స్త్రీ. పగతీర్చు

वैरस्य వైరస్య, న. వెగటు.

वैराग्य వైరాగ్య, న. విషయేచ్ఛారహితత్వము, విరక్తి.

वैरिन् వైరిన్, వి. శత్రువు, అరాతి.

वैवधिक వైవధిక, వి. కావడిమోసెడివాఁడు.

वैवस्वत వైవస్వత, పు. యముఁడు; ఒక మనువు; శనైశ్చరుఁడు.

वैशाख వైశాఖ, పు. ఒకనెల; కవ్వము.

वैशारद्य వైశారద్య, న. విశారదత్వము; పాండిత్యము; నేర్పు.

वैशिक వైశిక, న. కపటము; బోగముతనము. వి. బోగముదానిది; దూష్యము. పు. వేశ్యోపభోగరసికుఁడు.

वैशेषिक వైశేషిక, పు. సప్తపదార్థములను చెప్పునట్టి తర్కశాస్త్రము.

वैश्य వైశ్య, పు. కోమటి, అర్యుఁడు.

वैश्रवण వైశ్రవణ, పు. కుబేరుఁడు.

वैश्वानर వైశ్వానర, పు. అగ్ని, వహ్ని.

वैष्णव వైష్ణవ, పు. విష్ణుభక్తుఁడు. న. విష్ణుమతము. వి. విష్ణుసంబంధమైనది.

वैष्णवी వైష్ణవీ, స్త్రీ. ఒకమాతృక.

वैसारिण వైసారిణ, పు. చేఁప.

वो

वोढृ వోఢృ, పు. తేరుగడపువాఁడు; మోపరి.

वौ

वौषट् వౌషట్, అ. దేవతులకుహవిస్సు నిచ్చుట.

व्य

व्यंसक వ్యంసక, పు. మోసకాఁడు.

व्यक्त వ్యక్త, వి. తెల్లమైనది; తెలియఁబడినది.

व्यक्ति వ్యక్తి, స్త్రీ. స్వరూపము; స్పష్టము.

व्यग्र వ్యగ్ర, వి. వేగిరపడువాఁడు; ఒకటతగిలినమనసుగలవాఁడు.

व्यङ्ग వ్యఙ్గ, పు. కప్ప. వి. అంగహీనుఁడు.

व्यङ्ग्य వ్యఙ్గ్య, పు. వ్యంజనావృత్తిచేఁ దెలియఁదగినయర్థము.

व्यजन వ్యజన, న. విసనకఱ్ఱ, తాళవృంతము.

व्यञ्जक వ్యఞ్జక, పు. అభినయము; వ్యంగ్యార్థమును తెలుపుశబ్దము.

व्यञ्जन వ్యఞ్జన, న. కూర; ఆలుమగల గుఱి; గుఱుతు; మీసము; హల్లు.

व्यञ्जना వ్యఞ్జనా, స్త్రీ. ఒకశబ్దవృత్తి.

व्यडम्बक వ్యడమ్బక, పు. ఆముదపుచెట్టు.

व्यतिकर వ్యతికర, పు. క్షోభము; వ్యసనము; పరస్పరమేళనము.

व्यतिक्रम వ్యతిక్రమ, పు. అక్రమము.

व्यतिरिक्त వ్యతిరిక్త, వి. వేఱుపడినది; మాఱుపడినది.

व्यतिरेक వ్యతిరేక, పు. వేఱు; మాఱు; ఒకయర్థాలంకారము.

व्यतीपात వ్యతీపాత, పు. ఒకగ్రహయోగము; వెనుదీయుట; అత్యుత్పాతము.

व्यतीहार వ్యతీహార, పు. మార్పు, వినిమయము.

व्यत्यय వ్యత్యయ, పు. వ్యత్యాసము, తడఁబాటు.

व्यत्यास వ్యత్యాస, పు. వ్యత్యయము, తడఁబాటు.

व्यथ् వ్యథ్, అ. క్రి. ౧. ఆ. వెఱచుట; కదలుట.

व्यथा వ్యథా, స్త్రీ. బాధ.

व्यध् వ్యధ్, స. క్రి. ౪. ప. కొట్టుట.

व्यध వ్యధ, పు. తొలిపుచ్చుట.

व्यधित వ్యధిత, వి. బాధింపఁబడినది; తొలిపుచ్చఁబడినది. [థము.

व्यध्व వ్యధ్వ, పు. చెడ్డత్రోవ, కాప

व्यपदेश వ్యపదేశ, పు. మిక్కిలి కప టము. [గినది.

व्यपेत వ్యపేత, వి. మిక్కిలి తొలఁ

व्यभिचार వ్యభిచార, పు. తప్పిచరించు ట; అంకు.

व्यय् వ్యయ్, స. క్రి. ౧. ఉ. ౧౦. ఉ. పోవుట; వెచ్చించుట.

व्यय వ్యయ, పు. ఒకసంవత్సరము. వెచ్చెము, క్షయము. న. లగ్నము నకు పండ్రెండవయిల్లు.

व्यर्थ వ్యర్థ, వి. ప్రయోజనములేనిది, వమ్ము. [త్యము.

व्यलीक వ్యలీక, న. అప్రియము; అస

व्यवकलन వ్యవకలన, న. ఒకసంఖ్య లో నొకసంఖ్యను త్రోయుట.

व्यवच्छेद వ్యవచ్ఛేద, పు. ఖండించుట; భాగించుట; భాగహారము; తార తమ్యము; బాణగమనము.

व्यवधा వ్యవధా, స్త్రీ. కప్పు; మఱుఁగు.

व्यवधान వ్యవధాన, న. అవకాశము; కప్పు; మఱుఁగు. [శము.

व्यवधि వ్యవధి, పు. మేర; అవకా

व्यवसाय వ్యవసాయ, పు. ప్రయత్న ము; కృషి.

व्यवसित వ్యవసిత, న. నిశ్చయము; వ్యవసాయము. వి. అనుష్ఠింపఁబడి నది; నిశ్చయింపఁబడినది; మోస పుచ్చఁబడినది. [నియమము.

व्यवस्था వ్యవస్థా, స్త్రీ. శాస్త్రనిరూపిత

व्यवहर्तृ వ్యవహర్తృ, పు. న్యాయా ధిపతి. వి. వ్యవహరించువాఁడు.

व्यवहार వ్యవహార, పు. తగవు; న్యా యము; వాడుక; జూదము. [గలది.

व्यवहित వ్యవహిత, వి. వ్యవధానము

व्यवाय వ్యవాయ, పు. మఱుఁగు; గ్రా మ్యధర్మము. న. తేజము.

व्यष्टि వ్యష్టి, స్త్రీ. ఒంటరితనము.

व्यसन వ్యసన, న. ఆపద; కామక్రోధ ములవలనఁ బుట్టినదోషము; ఆసక్తి; పాపము; అపాయము; వ్యర్థప్రయ త్నము; దైవము వలనియనిష్టఫలము.

व्यस्त వ్యస్త, వి. వేఱుపడినది; వ్యాకు లతఁబొందినది; వ్యాపించినది.

व्या

व्याकरण వ్యాకరణ, న. శబ్దశాస్త్రము, షడంగములలో నొకటి.

व्याकीर्ण వ్యాకీర్ణ, వి. చెదరినది.

व्याकुल వ్యాకుల, వి. కలఁకనొందినది.

व्याकृति వ్యాకృతి, స్త్రీ. వేఱుపఱచుట; విశదపఱచుట; భాషాంతరపఱుచుట; వ్యాకరణము.

व्याकोच వ్యాకోచ, వి. వికసించినది.

व्याख्या వ్యాఖ్యా, స్త్రీ. అర్థవివరణము.

व्याख्यात వ్యాఖ్యాత, వి. వ్యాఖ్యానము చేయఁబడినది; చెప్పఁబడినది.

व्याख्यातृ వ్యాఖ్యాతృ, వి. వ్యాఖ్యానము చేసినవాఁడు.

व्याघात వ్యాఘాత, పు. ఒకగ్రహయోగము; విఘ్నము; దెబ్బ; ఒక యర్థాలంకారము.

व्याघूर्णन వ్యాఘూర్ణన, న. తిరుగుడు.

व्याघ्र వ్యాఘ్ర, పు. పులి; పెద్దాముదపుచెట్టు; (ఉత్తరపదమైనచో) శ్రేష్ఠము.

व्याघ्रनख వ్యాఘ్రనఖ. పు.న. పులిగోరు; పులిగోరుచెట్టు; నఖక్షతవిశేషము; గంధద్రవ్యవిశేషము.

व्याघ्रपात् వ్యాఘ్రపాత్, పు. ములువెలఁగచెట్టు. [దపుఁజెట్టు.

व्याघ्रपुच्छ వ్యాఘ్రపుచ్ఛ, పు. ఆముదపుఁజెట్టు.

व्याघ्राट వ్యాఘ్రాట, పు. భరద్వాజపక్షి, ఏట్రింత.

व्याघ्री వ్యాఘ్రీ, స్త్రీ. వాకుడుచెట్టు.

व्याज వ్యాజ, పు. కపటము; చెడ్డతనము.

व्याध వ్యాధ, పు. బోయవాఁడు; దుష్టుఁడు. [ల్వకోష్టు.

व्याधि వ్యాధి, స్త్రీ. తెవులు. పు. చెంగల్వకోష్టు.

व्याधिघात వ్యాధిఘాత, పు. ఱేలచెట్టు.

व्याधित వ్యాధిత, వి. వ్యాధిగలవాఁడు, తెవులుగొంటు.

व्यान వ్యాన, పు. పంచవాయువులలో నొకటి. [గొప్పవాఁడు.

व्यापक వ్యాపక, వి. వ్యాపించువాఁడు, గొప్పవాఁడు.

व्यापाद వ్యాపాద, పు. ద్రోహపుతలఁపు; చావు.

व्यापादन వ్యాపాదన, న. చంపుట; ద్రోహము తలఁచుట. [గము.

व्यापार వ్యాపార, పు. పని; ఉద్యోగము.

व्यापारिन् వ్యాపారిన్, పు. మాధ్యస్థుఁడు. వి. వ్యాపారముగలవాఁడు.

व्यापृति వ్యాపృతి, స్త్రీ. వ్యాపారము.

व्याप्ति వ్యాప్తి, స్త్రీ. వ్యాపించుట; ప్రసిద్ధికెక్కుట; పొందుట.

व्याप्य వ్యాప్య, వి. వ్యాపింపఁదగినది. న. చెంగల్వకోష్టు.

व्याम వ్యామ, పు. బార; పొగ.

व्यायत వ్యాయత, వి. దృఢమైనది; దీర్ఘమైనది; అధికమైనది; వ్యాపారముగలది.

व्यायाम వ్యాయామ, పు. శ్రమము; సాము; బార; నిలువు.

व्याल వ్యాళ, పు. సర్పము; పులి; తులువయేనుఁగు. వి. క్రూరమైనది.

व्यालग्राहिन् వ్యాలగ్రాహిన్, పు. పాములవాఁడు.

व्यालायुध వ్యాలాయుధ,న. పులిగోరుచెట్టు; గంధద్రవ్యవిశేషము.

व्यालोल వ్యాలోల,వి. మిక్కిలి చలించునది.

व्यावर्तन వ్యావర్తన, న. వెనుకకుమరలుట; చేట్టుట.

व्यावहारिक వ్యావహారిక, పు. మంత్రి. వి. వ్యవహారము తెలిసినవాఁడు.

व्यावृती వ్యావృతీ, స్త్రీ. కొఱవిదయ్యము.

व्यावृत्त వ్యావృత్త, వి. వెనుకకు మరలినది; చేట్టఁబడినది.

व्यास వ్యాస, పు. ఒకముని; విరివి; ఏదేనియొక విషయమునుగూర్చి విరివిగ వ్రాయుట.

व्याहत వ్యాహత, వి. మిక్కిలి కొట్టఁబడినది; వ్యర్థమైనది.

व्याहार వ్యాహార, పు. వచనము, పలుకు.

व्याहृति వ్యాహృతి, స్త్రీ. వ్యాహారము, ఓమ్ అను మంత్రము.

व्यु

व्युत्थान వ్యుత్థాన, న. అడ్డపాటు; సమాధినుండి మరలుట; ప్రతికూలప్రవర్తనము; స్వాతంత్ర్యము.

व्युत्पत्ति వ్యుత్పత్తి, స్త్రీ. శాస్త్రాదిజన్యపరిజ్ఞానము; శబ్దసంభవప్రకారము.

व्युत्पन्न వ్యుత్పన్న, వి. శాస్త్రాదిజన్యపరిజ్ఞానము కలవాఁడు.

व्युषित వ్యుషిత, న. చేలిది.

व्युष्ट వ్యుష్ట, న. వేకువ. వి. వేగినది.

व्युष्टि వ్యుష్టి, స్త్రీ. ప్రయోజనము; సమృద్ధి.

व्यू

व्यूढ వ్యూఢ, వి. ఒకసేన; ఉంచఁబడినది; దట్టమైనది; విశాలమైనది.

व्यूढकङ्कट వ్యూఢకఙ్కట, వి. జోడు దొడిగినవాఁడు.

व्यूति వ్యూతి, స్త్రీ. నేయుట, నేఁత.

व्यूह వ్యూహ, పు. మిక్కిలిఊహ; మొగ్గరము; సమూహము; రచన.

व्यूहपार्ष्णि వ్యూహపార్ష్ణి, పు. వ్యూహమునకు వెనుకనుండు మూఁక.

व्यो

व्योकार వ్యోకార, పు. ఇనుముచేయువాఁడు; కమ్మరవాఁడు.

व्योमकेश వ్యోమకేశ, పు. శివుఁడు.

व्योमन् వ్యోమన్, న. ఆకాశము; జలము. [నము.

व्योमयान వ్యోమయాన, న. విమా

व्योष వ్యోష, న. త్రికటుకము.

व्र

व्रज् వ్రజ్, స. క్రి. ౧. ప. వెళ్లుట. ౧౦. ఉ. మార్గమును శుభ్రపఱచుట; వెళ్లుట.

व्रज వ్రజ, పు. పశువులమంద; పశువులకొట్టము;సమూహము; త్రోవ.

व्रज्या వ్రజ్యా, స్త్రీ. భిక్షాదులకు తిరుగుట; ప్రయాణము; ఒకతెగ.

व्रण् వ్రణ్,అ.క్రి. ౧. ప. శబ్దించుట. స. క్రి. ౧౦. ఉ. గాయపఱచుట.

व्रण వ్రణ, న. గాయము. పు. న. కుఱుపు. పు. కిణము.

व्रत వ్రత, పు. న. ఉపవాసాదిపుణ్యకర్మము, నోము.

व्रतति వ్రతతి, స్త్రీ. తీఁగ; విరివి.

व्रतिन् వ్రతిన్, పు. వ్రతముగలవాఁడు; యజ్ఞముచేయువాఁడు.

व्रश्च् వ్రశ్చ్, స. క్రి. ఉ. ప. కత్తిరించుట. [ఱాయి.

व्रश्चन వ్రశ్చన, న. ఛేదనము, పు. ఆకు

व्रा

व्रात వ్రాత, పు. సమూహము.

व्रात्य వ్రాత్య,పు. సంస్కారములేనివాఁడు.

व्री

व्री వ్రీ, స. క్రి. ౪. అ. ౯. ప. ఏర్చుట;కోరుట. (వీయతే: వ్రీణాతి.)

व्रीड् వ్రీడ్, అ. క్రి. ౪. ప. విసరుట; సిగ్గుపడుట.

व्रीडा వ్రీడా, స్త్రీ. సిగ్గు, త్రప.

व्रीला వ్రీలా, స్త్రీ. సిగ్గు, లజ్జ.

व्रीहि వ్రీహి, పు. వడ్లు; ఎఱ్ఱవడ్లు.

श

श శ, వ్యంజనవర్ణములలోని ముప్పది యవయక్షరము.

शं శం, అ. సుఖము.

शंस् శంస్, స. క్రి. ౧. ప. ౧. అ. స్తుతించుట, దుర్గతినొందుట; కోరుట.

शंसन శంసన, న. చెప్పుట; స్తుతించుట; ఇచ్చించుట. [ఇచ్ఛ.

शंसा శంసా, స్త్రీ. మాట; స్తోత్రము;

शक् శక్, స. క్రి. ४. ఉ, సహించుట; అ. క్రి. ౫. ప. సమర్థుండగుట, (శక్యతి, తే; శక్నోతి)

शक శక, పు. ఒకనిపరిపాలనతో చేరిన సంవత్సరము ; ఒక దేశము ; ఒక జాతి; ఒకరాజు.

शकट శకట, పు. న. బండి.

शकल శకల, న. చెట్టుమీఁదిపట్ట;నార పు. న. ఖండము.

शकुट శకుట, పు. అడవిచేమ.

शकुन శకున, న. శుభసూచకనిమిత్తము. పు. పక్షి; పక్షివిశేషము.

शकुनि శకుని, పు. పక్షి; ఒకకరణము; దుర్యోధనుని మేనమామ.

शकुन्त శకున్త, పు. పక్షి; భాసపక్షి; ఒకదినుసుపురుగు.

शकुन्ति శకున్తి, పు. పక్షి, పులుఁగు.

शकुल శకుల, పు. జెడిసచేప.

शकुलाक्षक శకులాక్షక,పు. తెఁగగఱిక.

शकुलादनी శకులాదనీ, స్త్రీ. కటుకరోహిణి; నీరుపిప్పలి. [మీను.

शकुलार्भक శకులార్భక, పు. కుచ్చు

शकृत् శకృత్, న. మలము, విష్ఠ.

शकृत्करि శకృత్కరి, పు; ఏఁడాదిలోనిదూడ, వత్సము.

शक्त శక్త, వి, శక్తిగలవాఁడు.

शक्ति శక్తి, స్త్రీ. బలిమి; పార్వతి; చిల్లకోల ; ఇచ్ఛాజ్ఞానక్రియలు; ప్రభు మంత్ర ఉత్సాహములు; సత్త్వరజస్తమములు;బల్లెము.పు. వసిష్ఠునికొడుకు.

शक्तिधर శక్తిధర, పు. కుమారస్వామి.

शक्य శక్య, వి. అలవి, సాధ్యము.

शक्र శక్ర, పు. ఇంద్రుఁడు.

शक्रधनुस् శక్రధనుస్, న. ఇంద్రాయుధము.

शक्रपादप శక్రపాదప, పు. దేవదారు వృక్షము.

शक्रपुष्पी శక్రపుష్పి, స్త్రీ. వెన్నవెదురుకూర. [ఒడ్డాణము.

शकरी శక్వరీ, స్త్రీ. ఒక్కఛందస్సు; ఏఱు;

शङ्क् శఙ్క్, స. క్రి. ౧. ఆ. సందేహించుట; భయపడుట.

शङ्कर శఙ్కర, పు. శివుఁడు. వి. సుఖమును గలుగఁజేయువాఁడు.

शङ्का శఙ్కా, స్త్రీ. సందేహము; భయము; విచారము.

शङ्कित శఙ్కిత,వి. సందేహముఁ బొందినవాఁడు; భయపడినవాఁడు.

शङ्कु శఙ్కు, పు. మోఁడు; మేకు; నీరుపంది; సంఖ్యావిశేషము (10000000000000); మొలక.

शङ्ख శఙ్ఖ, న. సంకు; పు. నొసటియెముక; నిధివిశేషము; సర్పవిశేషము; గజదంతమధ్యము.

शङ्खनख శఙ్ఖనఖ, పు. నత్తగుల్ల.

शङ्खपाणि శఙ్ఖపాణి, పు. విష్ణువు.

शङ्खिनी శఙ్ఖినీ, స్త్రీ. కట్లతీఁగ; స్త్రీజాతి విశేషము; పద్మపుతీఁగ. [పీఁచేరు.

शची శచీ, స్త్రీ. ఇంద్రునిభార్య; పిల్ల

शचीपति శచీపతి, పు. ఇంద్రుఁడు.

शटी శటీ, స్త్రీ. గంధకచోరము.

शठ् శఠ్, స. క్రి. ౧. ప. మోసగించుట. ౧౦. ఆ. పొగడుట; ౧౦. ఉ. వెక్కసపుమాటలాడుట.

शठ శఠ, పు. శృంగారనాయకులలో నొకఁడు; మధ్యస్థపురుషుఁడు. వి. కుత్సితుఁడు. [వెళ్లుట.

शण् శణ్, స. క్రి. ౧. ప. ఇచ్చుట;

शण శణ, పు. జనుము పైరు; బాణము.

शणपर्णी శణపర్ణీ, స్త్రీ. సోమిదపుచెట్టు. [నల్లిన త్రాడు.

शणसूत्र శణసూత్ర, న. జనపనారతో

शत శత, న. నూఱు, వంద.

शतक శతక, న. నూఱుపద్యములుగల గ్రంథము. వి. నూఱుసంఖ్యగలది.

शतकोटि శతకోటి, పు. వజ్రాయుధము.

शतद्रु శతద్రు, స్త్రీ. నూఱుపాయలుగపాఱు నొకనది. [ద్రుఁడు.

शतधृति శతధృతి, పు. బ్రహ్మ; ఇం

शतपत्र శతపత్ర, న. తామర. పు. నెమిలి; బెగ్గురు; వడ్రంగిపిట్ట; రామచిలుక.

शतपत्रक శతపత్రక, న. తామర. పు. నెమిలి; బెగ్గురు; వడ్రంగిపిట్ట; రాచిలుక.

शतपदी శతపదీ, స్త్రీ. కట్లజెఱ్ఱి; చెవి చొరుపాము; రోఁకటిబండ.

शतपर्वन् శతపర్వన్, పు. వెదురు; ఒక దినుసుచెఱకు. [వస.

शतपर्विका శతపర్వికా, స్త్రీ. గఱిక;

शतपुष्पा శతపుష్పా, స్త్రీ. సదాపచెట్టు.

शतप्रास శతప్రాస, పు. గన్నేరు.

शतभिषज् శతభిషజ్, స్త్రీ. ఒకనక్షత్రము.

शतमन्यु శతమన్యు, పు. ఇంద్రుఁడు.

शतमान శతమాన, న. పలము; కర్షద్వయము; నూటికొలఁది.

शतमूली శతమూలీ, స్త్రీ. పిల్లపీఁచెర.

शतयष्टिक శతయష్టిక, పు. నూఱుపేటలముత్యాలహారము.

शतवेधिन् శతవేధిన్, పు. పుల్లప్రబ్బ.

शतह्रदा శతహ్రదా, స్త్రీ. మెఱపు; వజ్రాయుధము.

शताङ्ग శతాఙ్గ, పు. రథము.

शतानन्द శతానన్ద, పు. బ్రహ్మ; విష్ణువు; విష్ణురథము.

शतार శతార, న. వజ్రాయుధము.

शतावरी శతావరీ, స్త్రీ. పిల్లపీఁచెర; శచీదేవి.

शत्रु శత్రు, పు. పగవాఁడు. [గుట.

शद् శద్, అ. క్రి. ౧. ప. వాఁడియ

शनि శని, పు. శనైశ్చరుఁడు.

शनिवार శనివార, పు. ఒకవారము, మందవారము. [హము.

शनैश्चर శనైశ్చర, పు. శని, ఒకగ్ర

शनैस् శనైస్, అ. మెల్లగ.

शप् శప్, స. క్రి. ౧. ఉ. ౪. ఉ. నిందించుట. (శపతి, తే; శప్యతి, తే)

शपथ శపథ, పు. ఒట్టు, ప్రతిజ్ఞ; నమ్మిక.

शपन శపన, న. ఒట్టు.

शफ శఫ, పు, గిట్ట, గొరిసె; చెట్టువేరు.

शफर శఫర, పు. ఎగిసిపడెడు మత్స్యము.

शफरी శఫరీ, స్త్రీ. చేఁప.

शबर శబర, పు. బోయవాఁడు; శివుఁడు.

शबल శబల, పు. చిత్రవర్ణము. వి. చిత్రవర్ణముగలది.

शबली శబలీ, స్త్రీ. మైలవన్నెయావు.

शब्द् శబ్ద్, అ. క్రి. ౧౦. ఉ. ప్రకటించుట. [మైనమాట.

शब्द శబ్ద, పు. ధ్వని; వ్యాకరణశిక్షిత

शब्दगुण శబ్దగుణ, పు. ఆకాశము.

शब्दग्रह శబ్దగ్రహ, పు. చెవి, శ్రోత్రము.

शब्दन శబ్దన, వి. శబ్దించువాఁడు.

शम् శమ్, అ. క్రి. శ్య. ప. అణఁగుట. ౧౦. ఆ. యోచించుట.

शम శమ, పు. కామక్రోధాదులు లేక యడఁగియుండుట, శాంతి.

शमथ శమథ, పు. మంత్రి; శాంతి.

शमन శమన, పు. యముఁడు. న. శాంతి; వధము. [నానది.

शमनस्वसृ శమనస్వసృ, స్త్రీ. యము

शमन्तक శమన్తక, పు. విష్ణునిహస్త మందలిమణి.

शमल శమల, న. పురీషము.

शमित శమిత, వి. శాంతి నొందినది.

शमी శమీ, స్త్రీ. జెమ్మిచెట్టు; పెసలు లోనగు వానిపైపొట్టు. [న్యము.

शमीधान्य శమీధాన్య, న. కాయధా

शमीर శమీర, పు. నేలజెమ్మి. [ధ్వని.

शम्पा శమ్పా, స్త్రీ. మెఱపు; శంఖ

शम्ब శమ్బ, పు. వజ్రాయుధము; రోఁకలిలోనగువాని పొన్ను. వి. సుఖముగలది.

शम्बर శమ్బర, పు. చేఁప; ఒకరాక్షసుఁడు; ఎఱ్ఱనిచిన్నజింక. న. జలము.

शम्बरारि శమ్బరారి, పు. మన్మథుఁడు.

शम्बरी శమ్బరీ, స్త్రీ. ఎలుకచెవిచెట్టు.

शम्बल శమ్బల, పు. న. దారిబత్తెము; మాత్సర్యము; తీరము.

शम्बाकृत శమ్బాకృత, వి. రెండుచాళ్లు దున్నిన నేల.

शम्बूक శమ్బూక, పు. ఒకశూద్ర తపస్వి; నూక; ఏనుఁగు కుంభస్థలము కడచోటు; కప్పచిప్ప.

शम्बूका శమ్బూకా, స్త్రీ. కప్పచిప్ప.

शम्भली శమ్భలీ, స్త్రీ. కుంటెనకత్తె.

शम्भु శమ్భు, పు. శివుఁడు; విష్ణువు; బ్రహ్మ; బుద్ధుఁడు.

शम्या శమ్యా, స్త్రీ. కాఁడిచీల; యజ్ఞపాత్రవిశేషము. [గ్వధము.

शम्याक శమ్యాక, పు. ఱేలచెట్టు, ఆర

शय శయ, పు. చేయి; శయ్య; పాము.

शयन శయన, న. సురతము; శయ్య; నిద్ర. [శయనింపఁదగినది.

शयनीय శయనీయ, న. శయ్య. వి.

शयालु శయాలు, పు. కుక్క; నక్క; పెనుఁబాము. వి. నిదురపోతు.

शयित శయిత, వి. నిదురపోతు.

शयु శయు, పు. పెనుఁబాము.

शय्या శయ్యా, స్త్రీ. పడక; పదగుంభనము; విధము. [మీఁదిపెరుఁగు.

शर శర, న. బాణము; ఱెల్లు; జలము;

शरजन्मन् శరజన్మన్, పు. కుమారస్వామి. [గృహము; వధము.

शरण శరణ, న. రక్షకము; రక్షణము;

शरण्ड శరణ్డ, పు. సరడు; తొండ; జోఁదరి.

शरण्य శరణ్య, వి. శరణుచొరఁదగినవాఁడు. పు. వాయువు.

शरद् శరద్, స్త్రీ. ఒకఋతువు; సంవత్సరము. [పొది.

शरधि శరధి, పు. సముద్రము; అమ్ముల

शरभ శరభ, పు. మీఁగండ్లమెకము; ఒంటెపిల్ల; ఒకవానరుఁడు.

शरव्य శరవ్య, న. గుఱి, లక్ష్యము.

शरारि శరారి, స్త్రీ. జలపక్షివిశేషము, ఆడేలు.

शरारु శరారు, పు. ఒకమృగము; దుష్టుఁడు. వి. చంపునది,ఘాతుకము.

शराव శరావ, పు. న. మూఁకుడు.

शरावती శరావతీ, స్త్రీ. నదీవిశేషము.

शरासन శరాసన, న. విల్లు, చాపము.

शरीर శరీర, న. దేహము, మేను.

शरीरिन् శరీరిన్, పు. జంతువు. వి. శరీరముకలవాఁడు.

शर्करा శర్కరా, స్త్రీ. చెక్కెర; మొరము, గులకఱాయి; మొరపనేల; పెంచిక; వ్రయ్య; సున్నము.

शर्कराक्ष శర్కరాక్ష, పు. తియ్యనిమ్మ.

शर्करिल శర్కరిల, వి. మొరపఱాతినేల.

शर्मन् శర్మన్, న. సంతోషము. పు. బ్రాహ్మణులపట్టపుపేరు. వి. సంతోషముగలది.

शर्व శర్వ, పు. శివుఁడు, రుద్రుఁడు.

शर्वरी శర్వరీ, స్త్రీ. రాత్రి; పసుపు; ఆఁడుది.

शर्वाणी శర్వాణీ, స్త్రీ. పార్వతి.

शल శల, పు. ఏదుపంది. పు-న. ఏదుపందిముల్లు.

शलभ శలభ, పు. మిడుత.

शलल శలల, న. ఏదుపందిముల్లు. పు. ఏదుపంది.

शलाका శలాకా, స్త్రీ. కమ్మి; వీణెలోనగు వాయించెడు కొడుపు; బాణము; ఎముక; ఏదుపంది; వాగఱ.

शलाटु శలాటు, స్త్రీ. కాయ. పు. ఒక దినుసువేరు. వి. పండనిది.

शल्क శల్క, న. ఖండము; నార; చేపమీఁది పొలుసు.

शल्य శల్య, న. ఎముక; బాణము; సలాక; విషము. పు-న. మేకు, చిల్ల కోల. పు. ఏదుపంది; మంగచెట్టు; ఒకరాజు. వి. దుఃఖకారణము.

शव శవ, పు-న. పీనుఁగు. న. జలము.

शश శశ, పు. కుందేలు; బోళము; లొద్దుగుచెట్టు.

शशधर శశధర, పు. చంద్రుఁడు.

शशादन శశాదన, పు. డేగ, శ్యేనము.

शशिन् శశిన్, పు. చంద్రుఁడు.

शशोर्ण శశోర్ణ, న. కుందేటి కంబళి.

शश्वत् శశ్వత్, అ. మఱల; మాటి మాటికి. [బయటిచెవి.

शष्कुली శష్కులీ, స్త్రీ. చేక్కిలము;

शष्प శష్ప, న. లేఁతకసవు; నల్లగఱిక. పు. ప్రతిభాహాని; అధఃకేశము.

शसन శసన, న. యజ్ఞమునందలి పశు వధము.

शस्त శస్త,న. శుభము. వి. శుభకరమై నది; శ్రేష్ఠమైనది;స్తుతింపఁబడినది.

शस्त्र శస్త్ర, న. ఆయుధము; ఇనుము.

शस्त्रमार्ज శస్త్రమార్జ, పు. సానపెట్టు వాఁడు.

शस्त्राजीव శస్త్రాజీవ, వి. ఆయుధము లచేత బ్రదుకువాఁడు.

शस्त्री శస్త్రీ, స్త్రీ. చేరకత్తి; మాదిగ కత్తి. వి. శస్త్రమునుధరించువాఁడు.

शा

शाक శాక, న. కూర. పు. టేఁకు; ఒక ద్వీపము; శక్తి. [బండిదిి.

शाकट శాకట, పు. బండియెద్దు. వి.

शाकिनी శాకినీ, స్త్రీ. పిశాచస్త్రీభేద ము; పెరుఁగులోఁటకూర.

शाकुन శాకున, పు. శకునశాస్త్రము. వి. శకునసంబంధమైనది. [కాఁడు.

शाकुनिक శాకునిక, పు. పక్షులవేఁట

शाकोट శాకోట, పు. ఆకులులేనిచెట్టు.

शाक्तिक శాక్తిక, వి. శక్త్యాయుధము ను ధరించినవాఁడు. [దేవుఁడు.

शाक्यमुनि శాక్యముని, పు. శాక్యబుద్ధ

शाक्यसिंह శాక్యసింహ, పు. బుద్ధుఁడు.

शाख् శాఖ్, అ. క్రి. ౧. ప. వ్యా పించుట.

शाखा శాఖా, స్త్రీ; చెట్టుకొమ్మ; వేద భాగము; చేయి; తెగ.

शाखानगर శాఖానగర, న. ఉపనగరము, పేట.

शाखामृग శాఖామృగ, పు. కోతి, [మర్కటము.

शाखिन् శాఖిన్, పు. వృక్షము; వేదము; తురక. వి. అంతర్భాగములు గలది.

शाङ्खिक శాఙ్ఖిక, పు. శంఖమాలలు అమ్మువాఁడు; శంఖమునూఁదువాఁడు.

शाट శాట, పు. వస్త్రము.

शाटी శాటీ, స్త్రీ. యతులులోనగువారి వస్త్రము; దుప్పటి.

शाठ्य శాఠ్య, న. కపటము.

शाण శాణ, పు. సానతాయి; నాలుగు మాషములయెత్తు.

शाणिक శాణిక, పు. సానపెట్టువాఁడు.

शाणी శాణీ, స్త్రీ. సానతాయి.

शाण्डिल्य శాణ్డిల్య, పు. ఒకముని; మారేడుచెట్టు.

शात శాత, న. సుఖము, వి. వాఁడిచేయఁబడినది; కృశించినది.

शातकुम्भ శాతకుమ్భ, న. బంగారు; ఉమ్మెత్తచెట్టు.

शातोदरी శాతోదరీ, స్త్రీ. కృశించిన కడుపుగలస్త్రీ; ఆఁడుది.

शात्रव శాత్రవ, పు. శత్రువు. న. శత్రుత్వము; శత్రుసమూహము.

शाद శాద, పు. అడుసు; లేఁతపచ్చిక.

शाद्वल శాద్వల, వి. లేఁతపచ్చికగల దేశము. [పు. ఒకరసము.

शान्त శాన్త, వి. శాంతిఁబొందినది.

शान्ति శాన్తి, స్త్రీ. శమము, బహిరింద్రియనిగ్రహము; ఓర్పు; అంతము; నాశము.

शाप శాప, పు. తిట్టు; ఒట్టు.

शाब శాబ, }
शाबक శాబక, } పు. శిశువు, కూన.

शाबर శాబర. పు. లొద్దుగు; శివకృతతంత్రవిశేషము. వి. శబరసంబంధమైనది.

शामन శామన, న. శాంతి; వధము.

शामाक శామాక, పు. చామలు.

शामित्र శామిత్ర, న. యజ్ఞము; పశుబంధనము; యజ్ఞపాత్రము.

शाम्बरी శామ్బరీ, స్త్రీ. మాయ; గారడీ; రతీదేవి. [గఱిక.

शाम्भवी శామ్భవీ, స్త్రీ. పార్వతి; నల్ల

शार శార, పు. చిత్రవర్ణము; జూదపు సారె; వాయువు. వి. చిత్రవర్ణము కలది.

शारद శారద, పు. సంవత్సరము; ఏడాకులరఁటి. వి. క్రొత్తది; ప్రతిభ లేనిది; శరత్కాలమందుఁబుట్టినది.

शारदा శారదా, స్త్రీ. పార్వతి; సరస్వతి.

शारदी శారదీ, స్త్రీ. ఏడాకులరఁటి; [నీరుపిప్పలి.

शारि శారి, స్త్రీ. గోరువంకపిట్ట; వ్యవహారవిశేషము. పు. జూదపుసారె.

शारिका శారికా, స్త్రీ. గోరువంకపిట్ట; నఖక్షతము ; వీణలోనగు వాని వాయించుకోడుపు.

शारिफल శారిఫల, న. జూదమాడెడు [పీఁట.

शारिबा శారిబా, స్త్రీ. మామెనచెట్టు.

शारीर శారీర, పు. కంఠస్వరము. వి. శరీరసంబంధమయినది.

शार्कर శార్కర, పు. పాలనురుఁగు వి. మొరముగలనేల; చెక్కెరతోఁ జేయఁబడినది.

शार्ङ्ग శార్ఙ్గ, న. విష్ణువుయొక్క విల్లు; విల్లు. వి. శృంగసంబంధమైనది.

शार्ङ्गिन् శార్ఙ్గిన్, పు. విష్ణువు.

शार्दूल శార్దూల, పు. పులి; ఏట్రింశ; ఒకఅసురుఁడు;(ఉత్తరపదమైనచోఁ) శ్రేష్ఠుఁడు.

शार्वर శార్వర, న. కటికిచీఁకటి. వి. చేంపునది ; రాత్రిసంబంధమైనది.

शार्वरिन् శార్వరిన్, పు. సంవత్సరములలో నొకటి.

शाल् శాల్, ఆ.స.క్రి. ౧. ఆ. ప్రకాశించుట; పొగడుట.

शाल శాల, పు. వేగముగాఁ బోయెడు [చేఁప.

शाला శాలా, స్త్రీ. ఇల్లు; ఇంటియందు కొంతభాగము; పెనుఁగొమ్మ.

शालि శాలి, పు. వరి;గంధమార్జాలము.

शालिक శాలిక, పు. సాలెవాఁడు.

शालिन् శాలిన్, పు. చక్కనివస్తువు; ఒకప్రత్యయము.

शालिहोत्र శాలిహోత్ర, పు. గుఱ్ఱము; ఒకసిద్ధుఁడు.

शालीन శాలీన, వి. దిట్టతనములేని [వాఁడు.

शालूक శాలూక, న. తామర మొదలగువానిదుంప; జాజికాయ.

शालूर శాలూర, పు. కప్ప.

शालेय శాలేయ, పు. సదాపచెట్టు; వరిపొలము.

शाल्मलि శాల్మలి, పు. స్త్రీ. బూరుగుచెట్టు; ఒకద్వీపము.

शाश्वत శాశ్వత, వి. నాశములేనిది, [స్థిరమైనది.

शास् శాస్, స. క్రి. అ. ప. శిక్షించుట.

शासन శాసన, న. రాజు తాను దాన ముచేసిన భూమికై వ్రాసియిచ్చిన కవులు; ఆజ్ఞ; శిక్షించుట; శాస్త్రము; జాల్లియందుచెక్కఁబడిన వృత్తాంతము.

शासितृ శాసితృ, వి. ప్రభువు.

शास्तृ శాస్తృ, పు. బుద్ధదేవుఁడు. వి. శాసించువాఁడు.

शास्त्र శాస్త్ర, న. నియమనగ్రంథము. వి. శస్త్రసంబంధమైనది.

शि

शि శి, స. క్రి. ౫. ఉ. పదునుబెట్టుట.

शिंशुपा శింశుపా, స్త్రీ. ఇరుగుడు చెట్టు.

शिंशुमार శింశుమార, పు. మొసలి; నీరుకోఁతి.

शिक्य శిక్య, న. కావడియుట్టి; ఉట్టి.

शिक्यित శిక్యిత, వి. ఉట్టియందుంచఁబడినది.

[సించుట.

शिक्ष् శిక్ష్, స. క్రి. ౧. ఆ. అభ్య

शिक्षा శిక్షా, స్త్రీ. శిక్షించుట; షడంగములలో నొకటి; విద్యాభ్యాసము.

शिक्षित శిక్షిత, వి. శిక్షింపఁబడినవాఁడు; నేర్పరి.

शिखण्ड శిఖణ్డ, పు. నెమిలిపురి.

शिखण्डक శిఖణ్డక, పు. పిల్లజుట్టు; నెమిలిపురి.

शिखण्डिन् శిఖణ్డిన్, పు. ధృష్టద్యుమ్నుని యన్న; నెమిలి; నెమిలిపురి; కోడి; బాణము.

शिखर శిఖర, పు. న. కొన; కొండకొన; చెట్టుకొన; మంచపు కోడుకొన; కచ్చు.

शिखरिणी శిఖరిణీ, స్త్రీ. సంబారములుచేర్చి పక్వముచేసిన మజ్జిగ; వృత్తవిశేషము; ఉత్తమస్త్రీ; రోమావళి; మల్లె.

[ఉత్తరేను.

शिखरिन् శిఖరిన్, పు. కొండ; చెట్టు;

शिखा శిఖా, స్త్రీ. సిగ; నెమిలిసిగ; కొన; జూడ; కొమ్మ; కిరణము; తతి గొఱ్ఱు; సెగ.

शिखावत् శిఖావత్, పు. అగ్ని.

शिखावल శిఖావల, పు. నెమిలి, మయూరము.

शिखिग्रीव శిఖిగ్రీవ, న. తుత్థాంజనము, మయిలుతుత్తము.

शिखिन् శిఖిన్, పు. అగ్ని; నెమిలి; కోడి; చెట్టు; కేతుగ్రహము; బా

ణము; ఎద్దు. వి. సిగగలవాఁడు.

शिखिमुखिन् శిఖిముఖిన్, పు. చెకుముకి తాయి. [స్వామి.

शिखिवाहन శిఖివాహన. పు. కుమార

शिग्रु శిగ్రు, పు. మునగచెట్టు; కూర.

शिग्रुज శిగ్రుజ, న. మునగవిత్తు.

शिङ्घ् శిఙ్ఘ్, స. క్రి. ౧. ప. వాసన చూచుట.

शिङ्घाण శిఙ్ఘాణ, న. ఇనుపచిట్టెము; చీమిడి; కాచపాత్రము.

शिञ्ज् శిఞ్జ్, అ. క్రి. ౨. ఆ. గణ గణమని మ్రోఁగుట.

शिञ्जा శిఞ్జా, స్త్రీ. వింటినారిమ్రోఁత; అందెమ్రోఁత. [మ్రోఁత.

शिञ्जित శిఞ్జిత, న. భూషణముల

शिञ्जिनी శిఞ్జినీ, స్త్రీ. వింటినారి; కాలి యందె. [యైనది.

शित శిత, వి. వాఁడియైనది; బక్క

शितद्रु శితద్రు, స్త్రీ. శతద్రునది.

शितशूक శితశూక, పు. యవధాన్యము.

शिति శితి, స్త్రీ. తెల్లనిది; నల్లనిది.

शितिकण्ठ శితికణ్ఠ, పు. శివుఁడు.

शितिसारक శితిసారక, పు. తుమ్మిక.

शिथिल శిథిల, వి. సంధులు వదలినది.

शिपिविष्ट శిపివిష్ట, పు. శివుఁడు; విష్ణువు; బట్టతలవాఁడు; కుష్ఠరోగ ముగలవాఁడు.

शिफा శిఫా, స్త్రీ. ఊడ; పడుగొమ్మ; తామరదుంప; ఏఱు.

शिबि శిబి, పు. ఒకచక్రవర్తి; హింసించెడిపశువు. [ము, పల్లకి.

शिबिका శిబికా, స్త్రీ. యాప్యయాన

शिबिर శిబిర, న. దండువిడిసినచోటు.

शिम्बा శిమ్బా, స్త్రీ. పెసలులోనగు వానిపైపొట్టు.

शिम्बिक శిమ్బిక, పు. నల్లపెసలు.

शिम्बी శిమ్బీ, స్త్రీ. తంబతీఁగ.

शिर శిర, పు. తల; పిప్పలివేరు.

शिरस् శిరస్, న. తల; శిఖరము; సేనాగ్రము; ప్రధానము.

शिरस्त्र శిరస్త్ర, న. బొమిడికము, శిరస్కము.

शिरस्य శిరస్య, పు. సంస్కారముచేత పరిశుద్ధమైన తలవెండ్రుక.

शिरा శిరా, స్త్రీ. నరము; ఈనె.

शिरीष శిరీష, పు. దిరిసెనచెట్టు.

शिरोज శిరోజ, పు. తలవెండ్రుక.

शिरोधि శిరోధి, స్త్రీ. మెడ, కంధర.

शिरोरुह శిరోరుహ, పు. తలవెండ్రుక.

शिल శిల, న. కోఁతకోసినమళ్లయందు ఱాలిపడినవెన్నులోనగువానిని ఏఱుకొని బ్రదుకుట, ఉంఛవృత్తి.

शिला శిలా, స్త్రీ. ఱాయి; కడపక్రిందిత్రోకుడుఁగమ్మి; సెలయేఱు.

शिलाजतु శిలాజతు, న. సిలాజిత్తు.

शिली శిలీ, స్త్రీ. ఆఁడు ఎఱ్ఱ, గండూపది. [పుట్టగొడుగు.

शिलीन्ध्र శిలీన్ధ్ర,న. అరఁటిపువ్వు. పు.

शिलीमुख శిలీముఖ, పు. బాణము; తుమ్మెద. [కొండ.

शिलोच्चय శిలోచ్చయ, పు. పర్వతము,

शिल्प శిల్ప,న. చిత్తరువువ్రాయుట లోనగు శిల్పులపని; నృత్తగీతాదిచతుష్షష్టిబాహ్యక్రియలు; ఆలింగనాది చతుష్షష్ట్యాభ్యంతరక్రియలు.

शिल्पकारिका శిల్పకారికా, స్త్రీ. స్వతంత్రురాలై పరగృహమున పనులు చేసెడుస్త్రీ, సైరంధ్రి.

शिल्पिन् శిల్పిన్,పు. వడ్లంగి-సాలె-మంగలి-చాకలి-ముచ్చి. వి. చిత్రకారుఁడు.

शिव శివ, పు. శివుఁడు; వేదము; మోక్షము; ఒకగ్రహయోగము; తియ్యమామిడి; నూఁగుదోస; గుగ్గిలపుఁజెట్టు; మేకు. న. శుభము; సుఖము; జలము. వి. శుభకరము.

शिवक శివక, పు. పశువులగట్టు గూటము; మేకు.

शिवङ्कर శివఙ్కర, వి. శుభకరుఁడు.

शिवताति శివతాతి, వి. శివంకరుఁడు.

शिवमल्ली శివమల్లీ, స్త్రీ. ఒక పుష్పవృక్షము.

शिवा శివా, స్త్రీ. పార్వతి; నక్క; ఉసిరికచెట్టు; నేలయుసిరిక; జెమ్మిచెట్టు; కరకచెట్టు.

शिशिर శిశిర, పు. న, ఒకఋతువు. పు. చల్లన. వి. చల్లనిది.

शिशु శిశు, పు. బిడ్డ, పిల్ల.

शिशुक శిశుక, పు. శిశువు; ఉలుచేమీను; మొసలి.

शिशुत्व శిశుత్వ, న. పదియాఱేండ్లకు లోఁబడినవయస్సు.

शिश्न శిశ్న, పు. మగగుఱి.

शिश्विदान శిశ్విదాన, వి. సదాచారుఁడు; దురాచారుఁడు.

शिष्ट శిష్ట, వి. మిగిలినది; ఆజ్ఞాపింపఁబడినది ; విధేయతగలది ; సదాచారసంపన్నముగలది.

शिष्टि శిష్టి, స్త్రీ. ఆజ్ఞ, శాసనము.

शिष्य శిష్య, పు. విద్యకొఱకు శిక్షింపఁబడువాఁడు, చేదువుకొనువాఁడు.

शी

शी శీ, స. క్రి. ౨. ఆ. నిద్రించుట.

शीक् శీక్, స. క్రి. ౧. ఆ. తడుపుట; ౧౦. ఉ. ౧. ప. కోపమునందుట.

शीकर శీకర, పు. తుంపర; ఏనుఁగు తొండము చివరయందు పుట్టెడు మదము. [శిక్షించుట.

शीक्षा శీక్షా, స్త్రీ. ఒక వేదాంగము;

शीघ्र శీఘ్ర, న. నీటివట్టివేరు; బండికంటియాకు. వి. వడిగలది; అ. త్వరితముగ.

शीत శీత, న. చల్లన, పు. ప్రబ్బచెట్టు; విరిగిచెట్టు. వి. చల్లనిది; అలసమైనది. [సోమరి.

शीतक శీతక, పు. చలికాలము. వి.

शीतनग శీతనగ, పు. హిమవత్పర్వతము.

शीतभीरु శీతభీరు, స్త్రీ. మల్లెచెట్టు.

शीतल శీతల, న. చందనము; పర్వత ధాతువిశేషము. వి. చల్లనిది.

शीतशिव శీతశివ, న. ఇందుప్పు; జాతిపువ్వు. పు. జెమ్మి; సదాప.

शीता శీతా, స్త్రీ. నాఁగటిచాలు.

शीतांशु శీతాంశు, పు. చంద్రుఁడు.

शीधु శీధు, పు. చెఱకుకల్లు; ఏనుఁగ కన్నులయందు పుట్టెడుమదము.

शीर्ण శీర్ణ, వి. సడలినది; సన్నగిల్లినది.

शीर्ष శీర్ష, న. తల, మూర్ధము.

शीर्षक శీర్షక, న. శిరస్త్రాణము, తలగుడ్డ. [గినవాఁడు.

शीर्षच्छेद्य శీర్షచ్ఛేద్య, వి. తలకొట్టఁద

शीर्षण्य శీర్షణ్య, న. శిరస్త్రము; స్నానాదిసంస్కారముచేత పరిశుద్ధమైన తలవెండ్రుక.

शील् శీల్, స. క్రి. ౧. ప. ధ్యానించుట, చింతించుట. ౧౦. ఉ. అభ్యాసముచేయుట. [డత.

शील శీల, న. స్వభావము; మంచిన

शीलन శీలన, న. దివ్యప్రబంధముల పరీక్ష.

शु

शुक శుక, పు. చిలుక; దిరిసెనచెట్టు; వ్యాసునికొడుకు; రావణునిమంత్రి. న. మాచికాయ.

शुकनास శుకనాస, పు. దుండిగపుచెట్టు; అగిసెచెట్టు.

शुकवाह శుకవాహ, పు. మన్మథుఁడు.

शुक्त శుక్త, న. పులికడుగు; మాంసము. పు. పులుసు. వి. పుల్లనిది; పవిత్రమైనది; పరుషమైనది.

शुक्तिमत् శుక్తిమత్, పు. ఒకకులపర్వతము.

शुक्ति శుక్తి, స్త్రీ. ముత్తెపుచిప్ప; శంఖము; నత్తగుల్ల; పుఱ్ఱెపెంచిక; ఏనుఁగుజేలఁగ; గుఱ్ఱపుసుడి; నేత్రరోగము.

शुक्र శుక్ర, న. రేతస్సు; కంటిపువ్వు. పు. జ్యేష్ఠమాసము; భార్గవుఁడు; అగ్ని. [భృగువారము.

शुक्रवार శుక్రవార, పు. ఒకవారము,

शुक्रशिष्य శుక్రశిష్య, పు. అసురుఁడు, రాక్షసుఁడు.

शुक्ल శుక్ల, పు, ఒకసంవత్సరము; తెలుపు; శుద్ధపక్షము. న. వెండి. వి. తెల్లనిది.

शुङ्ग శుఙ్గ, పు. మఱ్ఱిచెట్టు.

शुङ्गा శుఙ్గా, స్త్రీ. మఱ్ఱిమొక్క.

शुच् శుచ్, అ. క్రి. ౧. ప. శోకించుట. ౪. ఉ. శుచియగుట; తడియుంట.

शुच् శుచ్, స్త్రీ. దుఃఖము, పగపు.

शुचि శుచి, పు. అగ్ని; ఉపధాశుద్ధుఁడైన మంత్రి; శృంగారరసము; గ్రీష్మఋతువు; జ్యేష్ఠమాసము; ఆషాఢమాసము; తెలుపు. వి. తెల్లనిది; పరిశుద్ధమైనది; అనుపహతమైనది.

शुण्ठ శుణ్ఠ, వి. మూఢుఁడు.

शुण्ठी శుణ్ఠీ, స్త్రీ. సొంటి, మహౌషధము.

शुण्डा శుణ్డా, స్త్రీ. తొండము; కల్లు; కల్లుతాగెడియిల్లు; ఉస్తెచెట్టు; వేశ్య; నీరేనుఁగు.

शुण्डाल శుణ్డాల, పు. ఏనుఁగు.

शुद्ध శుద్ధ, పు. తెలుపు. వి. తెల్లనిది; పరిశుద్ధమైనది; దోషములేనిది; కేవలము.

शुद्धान्त శుద్ధాన్త, పు. అంతఃపురము; అంతఃపురస్త్రీ; రాజుయొక్క యేకాంతస్థలము; వెనుకటితోట్టికట్టు.

शुद्धि శుద్ధి, స్త్రీ. శోధనము; మార్జనము.

शुध् శుధ్, స. క్రి. ౪. ప. పరిశుద్ధిచేయుట.

शुनक శునక, పు. కుక్క; ఒకానొక ముని.

शुनासीर శునాసీర, పు. ఇంద్రుఁడు.

शुनि శుని, పు. కుక్క.

शुनी శునీ, స్త్రీ. ఆఁడుకుక్క.

शुन्ध् శున్ధ్, స. క్రి. ౧. ప. ౧౦. ఉ. శుభ్రపఱచుట. [శించుట.

शुभ् శుభ్, అ. క్రి. ౧. ఆ. ప్రకా

शुभ శుభ, న. మంగళము. పు. ఒక గ్రహయోగము. వి. మంగళకర మైనది. [గూడుకొన్నవాఁడు.

शुभंयु శుభంయు, వి. శుభముతోఁ

शुभकृत् శుభకృత్, పు. సంవత్సరములలో నొకటి.వి. మేలుచేయునది.

शुभ्र శుభ్ర, న. అభ్రకము. పు. తెలుపు; ఒకగ్రహయోగము. వి. తెల్లనిది; ప్రకాశించేనది.

शुभ्रदन्ती శుభ్రదన్తీ, స్త్రీ. వాయువుదిక్కునందలి ఆఁడేనుఁగు. వి. చక్కనిపండ్లుగలది.

शुभ्रांशु శుభ్రాంశు, పు. చంద్రుఁడు.

शुम्भ శుమ్భ, పు. ఒకరాక్షసుఁడు. న. త్రాడు. [అమ్ముట.

शुल्क् శుల్క్, స. క్రి. ౧౦. ఉ.

शुल्क శుల్క, పు. న. సుంకము; వధువునకైగాని వరునకైగాని వారిపోషకులకిచ్చెడి ధనము, ఉంకువ; వేశ్యకిచ్చెడి ధనము.

शुल्ब శుల్బ, న. రాగి; త్రాడు.

शुश्रूषा శుశ్రూషా, స్త్రీ. వినవిచ్ఛ; సేవ; చెప్పుట.

शुष् శుష్, అ. క్రి. ౪. ప. ఎండుట.

शुष्क శుష్క, వి. ఎండినది; కేవలము; వట్టి. న. వంటచెఱకు.

शुष्मन् శుష్మన్, పు. నిప్పు. న. తేజస్సు; బలిమి.

शू

शूक శూక, పు-న. తేలుకొండి; వరిముల్లు; కనికరము.

शूककीट శూకకీట, పు. గొంగళిపురుగు; కందురీఁగ; నల్లతేలు.

शूकधान्य శూకధాన్య, న. యవలు మొదలగునది. [గొండి.

शूकशिम्बी శూకశిమ్బీ, స్త్రీ. దూల

शूद्र శూద్ర, పు. నాలవజాతివాఁడు.

शूद्रा శూద్రా, స్త్రీ. శూద్రజాతిస్త్రీ.

शूद्री శూద్రీ, స్త్రీ. శూద్రునిభార్య.

शूना శూనా, స్త్రీ. కసాయిఅంగడి.

शूनार శూనార, పు. కుక్కపాలు; పాముగుడ్డు. [పాడు.

शून्य శూన్య, న. లేనిది, సున్న. వి.

शून्या శూన్యా, స్త్రీ. మల్లెచెట్టు; గొడ్రాలు.

शूर శూర, పు. సూర్యుఁడు; ఒకయాదవుఁడు. వి. ప్రౌఢుఁడు; యుద్ధమునకు భయపడనివాఁడు.

शूरण శూరణ, పు. కందదుంప.

शूर्प శూర్ప, పు. న. చేట; రెండు ముంతల కొలఁది.

शूल శూల, న. అమ్మకము. పు-న. ముమ్మొనవాలు; ఇనుపసలాక; రోగవిశేషము; ఒకగ్రహయోగము; చావు; టెక్కెము.

शूलाकृत శూలాకృత, వి. ఇనుపసలాకయందు గ్రుచ్చి పక్వముచేయఁబడినది, కఱకుట్లు.

शूलिन् శూలిన్, పు. శివుఁడు. వి. శూలము ధరించినవాఁడు; శూలరోగముగలవాఁడు.

शूल्य శూల్య, వి. శూలాకృతము.

शृ

शृङ्खल శృఙ్ఖల, త్రి. మగవాని మొలత్రాడు; సంకెల; ఏనుఁగుకాలిసంకెల.

शृङ्ग శృఙ్గ, న. కొమ్ము; కొండకొమ్ము; గుఱుతు; బూరకొమ్ము; ప్రాధాన్యము; దొరతనము. [కము.

शृङ्गबेर శృఙ్గబేర. న. అల్లము, అర్ద్ర

शृङ्गाट శృఙ్గాట, న. నాలుగుత్రోవలు కలిసినదారి. పు. పరికెగడ్డ.

शृङ्गार శృఙ్గార. పు. నవరసములలో నొకటి; అలంకారము; సురతము. న. గందవాడి; లవంగపుఁబువ్వు; సిందూరము. [ఘుఁడు.

शृङ्गारयोनि శృఙ్గారయోని, పు. మన్మ

शृङ्गारिन् శృఙ్గారిన్, పు. విటుఁడు; ఏనుఁగు; పోఁకమ్రాను. వి. శృంగారము గలవాఁడు.

शृङ्गिणी శృఙ్గిణీ, స్త్రీ. ఆవు.

शृङ्गिन् శృఙ్గిన్, పు. ఏనుఁగు; కొండ; మ్రాను. వి. కొమ్ముగలది.

शृङ्गी శృఙ్గీ, స్త్రీ. అతివస; పాఁపమీను; భూషణరూపమైనబంగారు.

शृत శృత, వి. కాఁచఁబడినది (పాలు నెయ్యిలోనగునది.)

शृ

शृ శృ, స. క్రి. ౯. ప. చెంపుట.

शे

शेखर శేఖర, పు. సిగదండ. వి. శ్రేష్ఠము.

शेफ శేఫ, పు. శిశ్నము.

शेफस् శేఫస్, న. మగగుఱి.

शेफालिका శేఫాలికా, స్త్రీ. నల్లవావిలి.

शेमुषी శేముషీ, స్త్రీ. బుద్ధి, మనీష.

शेलु శేలు, పు. విరిగిచెట్టు.

शेव् శేవ్, స. క్రి. ౧. ఆ. కొలుచుట.

शेवधि శేవధి, పు. నిధి.

शेष శేష, పు. న. మిగులు; తినఁగా మిగిలినది. పు. వధము; ఆదిశేషుఁడు; బలరాముఁడు.

शेषा శేషా, స్త్రీ. అనుగ్రహించి యిచ్చిన అక్షతలులోనగునది; అనుగ్రహించి అక్షతలులోనగు వాని నిచ్చుట; ఉపయోగించిన వస్త్రము.

शेषाचल శేషాచల, పు. తిరుమల.

शेषिन् శేషిన్, పు. శ్రీమన్నారాయణుఁడు.

शै

शै శై, స. క్రి. ౧. ప. వండుట.

शैक्ष శైక్ష, పు. క్రొత్తగా చేదువ నారంభించిన శిష్యుడు.

शैखरिक శైఖరిక, పు. ఉత్తరేను.

शैत्य శైత్య, న. చలువ; జలుబు.

शैबिक శైబిక, పు. బోయి, బెస్త.

शैल శైల, పు. కొండ. న. ఱాపువ్వు; రసాంజనము.

शैलधन्वन् శైలధన్వన్, పు. శివుఁడు.

शैलालिन् శైలాలిన్, పు. నట్టువుఁడు, నాట్యమాడువాఁడు.

शैली శైలీ, స్త్రీ. స్వభావము, నడత.

शैलूष శైలూష, పు, ఆటకాఁడు, నట్టువుఁడు; మారేడుచెట్టు.

शैलेय శైలేయ, న. ఇందుప్పు; ఱాపువ్వు. పు. **తేటి** వి. ఱాతితో సరియైనది.

शैव శైవ, న. ఒకమతము. వి. శివసంబంధమైనది. పు. శివభక్తుఁడు.

शैवल శైవల, న. నీటిపాఁచి; పద్మకాష్ఠము.

शैवलिनी శైవలినీ, స్త్రీ. నది, తటిని.

शैवाल శైవాల, న. నీటిపాఁచి.

शैशव శైశవ, న. శిశుత్వము; బాల్యము.

शो

शो శో, అ. క్రి. ౪. ప. వాఁడిచేయుట; కృశించుట.

33

शोक శోక, పు. వగపు, మనోదుఃఖము.

शोचन శోచన, న. దుఃఖించుట.

शोचिष्केश శోచిష్కేశ, పు. అగ్ని, నిప్పు. [వెలుఁగు.

शोचिस् శోచిస్, న. సూర్యకిరణము,

शोण् శోణ్, అ. క్రి. ౧. ప. ఎఱ్ఱనగుట.

शोण శోణ, పు. ఎఱుపు; ఎఱ్ఱనిగుఱ్ఱము; నిప్పు; దుండిగపుచెట్టు; నదవిశేషము. వి. ఎఱ్ఱనిది.

शोणक శోణక, పు. దుండిగపుచెట్టు.

शोणरत्न శోణరత్న, న. కెంపు, పద్మరాగము.

शोणित శోణిత, న. నెత్తురు, రుధిరము.

शोणिमन् శోణిమన్, పు. ఎఱుపు.

शोथ శోథ, పు. వాఁపురోగము, శోఫ.

शोथघ्नी శోథఘ్నీ, స్త్రీ. గలిజేరు.

शोधन శోధన, న. శుద్ధిచేయుట; పరిష్కరించుట; వెదకుట; విష్ఠ.

शोधनी శోధనీ, స్త్రీ. చీఁపురుకట్ట.

शोधित శోధిత, వి. శోధింపఁబడినది.

शोफ శోఫ, పు. వాఁపు రోగము, శోథము. [రము.

शोभकृत् శోభకృత్, పు. ఒక సంవత్స

शोभन శోభన, న. శుభము. వి. సుందరము. పు. ఒకగ్రహయోగము.

शोभा శోభా, స్త్రీ. వస్త్రభూషణాది ప్రయుక్తమైనకాంతి; కాంతి; ఇచ్ఛ.

शोभाञ्जन శోభాఞ్జన, పు. మునగచెట్టు, శిగ్రువు. [నది.

शोभित, శోభిత, వి. ప్రకాశమొంది

शोष శోష, పు. క్షయరోగము; ఎండుట; శోఫరోగము.

शोषण శోషణ, న. ఎండుట. పు. మన్మథబాణములలో నొకటి.

शौ

शौक्तिकेय శౌక్తికేయ, న. ముత్యము.

शौक्ल्य శౌక్ల్య, న. శుక్లభావము; శుక్లకర్మము. [ల్యము.

शौच శౌచ, న. శుచిత్వము, నైర్మ

शौण्ड శౌణ్డ, వి. కల్లుత్రాగుటచేత మత్తిల్లినవాఁడు; శ్రేష్ఠుఁడు.

शौण्डिक శౌణ్డిక, పు. కల్లమ్మువాఁడు.

शौण्डी శౌణ్డీ, స్త్రీ. పిప్పలిచెట్టు.

शौद्धोदनि శౌద్ధోదని, పు. శాక్యబుద్ధదేవుఁడు.

शौरि శౌరి, పు. విష్ణువు, కృష్ణుఁడు.

शौर्य శౌర్య, న. శూరత్వము; ప్రౌఢిమము. [వాఁడు.

शौल्बिक శౌల్బిక, పు. రాగిపనిచేయు

शौष्कल శౌష్కల, పు. ఎండుమాంసము తినువాఁడు; ఎండినమాంసము యొక్క వెల.

श्चुत्-श्च्युत् శ్చుత్-శ్చ్యుత్, ఆ. క్రి. ౧. ప. స్రవించుట.

श्च्यो

श्च्योत శ్చ్యోత, వి. జలాదిధార; కాఱుట.

श्म

श्मशान శ్మశాన, న. ఒలికి మిట్ట, పితృవనము.

श्मश्रु శ్మశ్రు, న. గడ్డము మీసమును.

श्मी

श्मील् శ్మీల్, అ. క్రి. ౧. ప. కనుఱెప్ప వేయుట.

श्याम శ్యామ, న. ఇందుప్పు; మిరియము. పు. ఆకుపసుపు; నలుపు; మబ్బు; కోయిల; బొద్దికూర; ప్రయాగలోని మఱ్ఱిచెట్టు. వి. ఆకుపచ్చనిది; నల్లనిది.

श्यामल శ్యామల. పు. నలుపు; రావిచెట్టు. వి. నల్లనిది.

श्यामा శ్యామా, స్త్రీ. యౌవనమధ్యస్థురాలు; యమున; నల్లపిచ్చుక; రేయి; నీలిచెట్టు.

श्यामाक శ్యామాక, పు. తృణధాన్యవిశేషము, చామలు. [నలుపు.

श्यामिका శ్యామికా, స్త్రీ. చీఁకటి;

श्याव శ్యావ, పు. కోఁతివన్నె; మాసిననలుపు. వి. కోఁతివన్నెగలది.

श्ये

श्येत శ్యేత, పు. తెలుఁపు. వి. తెల్లనిది.

श्येन శ్యేన, పు. డేగ; తెలుపు.

श्यो

श्योनाक శ్యోనాక, పు. దుండిగము.

श्र

श्रण् శ్రణ్, స. క్రి. ౧. ప. ౧౦. ఉ. ఇచ్చుట.

श्रथ् శ్రథ్, స. క్రి. ౧. ప. హింసించుట; వదలుట. ౧౦. ఉ. యత్నించుట; బలముతగ్గుట. (శ్రథతి; శ్రాథయతి, తే.) [నమ్మకము.

श्रद्धा శ్రద్ధా, స్త్రీ. అక్కఱ; ఆసక్తి;

श्रद्धालु శ్రద్ధాలు, స్త్రీ. వేవిళ్లుగల

ఆఁడుది. వి. శ్రద్ధగలది; నమ్మకము గలది. [విడుపు.

श्रथन శ్రథన, న. కట్టు; కూర్పు;

श्रन्थ् శ్రన్థ్, స. క్రి. ౧. ప. ౧౦. ఉ. సిద్ధపఱచుట. ౯. ప. వదలుట; సంతోషించుట; బంధించుట (శ్రంథతి, శ్రంథయతి, తే; శ్రథ్నాతి.) [గుట; అలయుట.

श्रम् శ్రమ్, అ. క్రి. ४. ప. అణఁ

श्रम శ్రమ, పు. అలసట; అలవాటు; వ్యాయామము, సాము.

श्रमण శ్రమణ, పు. యతివిశేషము. వి. నింద్యజీవనము కలవాఁడు.

श्रयण శ్రయణ, న. ఆశ్రయించుట.

श्रव శ్రవ, పు. చెవి.

श्रवण శ్రవణ, న. చెవి; వినికిడి. పు. ఒకనక్షత్రము.

श्रवणा శ్రవణా, స్త్రీ. ఒకనక్షత్రము.

श्रवस् శ్రవస్, న. చెవి.

श्रविष्ठा శ్రవిష్ఠా, స్త్రీ. ధనిష్ఠానక్షత్రము.

श्रा

श्रा శ్రా, స. క్రి. ౨. ప. వండుట.

श्राणा శ్రాణా, స్త్రీ. కాఫుడుగంజి. వి. కాఁచఁబడినది; పక్వమైనది.

श्राद्ध శ్రాద్ధ, న. పితృకర్మము. వి. శ్రద్ధతోఁగూడినది.

श्राद्धदेव శ్రాద్ధదేవ, పు. యముఁడు.

श्रान्त శ్రాన్త, వి. శాంతిఁ బొందినవాఁడు. పు. యతి.

श्रान्ति శ్రాన్తి, స్త్రీ. ఊఱట, విశ్రాంతి.

श्राय శ్రాయ, పు. ఆశ్రయించుట. వి. శ్రీసంబంధమైనది.

श्रावक శ్రావక, పు. జైనుఁడు. వి. వినువాఁడు; శిష్యుఁడు. [వినిపించుట.

श्रावण శ్రావణ, పు. ఒకమాసము. న.

श्रावणिक శ్రావణిక, పు. శ్రావణమాసము.

श्राव्य శ్రావ్య, న. వినఁదగినది.

श्रि

श्रि శ్రి, స. క్రి. ౧. ఉ. పొందుట.

श्रित శ్రిత, వి. ఆశ్రితుఁడు; సేవితుఁడు.

श्री

श्री శ్రీ, స్త్రీ. లక్ష్మి; సంపద; ఐశ్వర్యము; వృద్ధి; శోభ; త్రివర్గము; అలంకరణము; సరస్వతి; బుద్ధి; కీర్తి; విషము; మారేడుచెట్టు. పు. ఒకరాగము.

श्रीकण्ठ శ్రీకణ్ఠ, పు. శివుఁడు.

श्रीखण्ड శ్రీఖణ్డ, పు. న. చందనము.

श्रीघन శ్రీఘన, పు. బుద్ధదేవుఁడు. న. మీఁగడ పెరుఁగు.

श्रीचूर्ण శ్రీచూర్ణ, న. తిరుచూర్ణము.

श्रीद శ్రీద, పు. కుబేరుఁడు. [వుఁడు.

श्रीधर శ్రీధర, పు. విష్ణువు; బుద్ధదే

श्रीनिवास శ్రీనివాస, పు. విష్ణువు, వేంకటేశ్వరుఁడు.

श्रीपति శ్రీపతి, పు. విష్ణువు; రాజు.

श्रीपर्ण శ్రీపర్ణ, న. తామర; నెల్లి. పు. మారేడు.

श्रीपर्णी శ్రీపర్ణీ, స్త్రీ. గుమ్ముడుచెట్టు; ఉసిరికచెట్టు; టేఁకుచెట్టు.

श्रीपुत्र శ్రీపుత్ర, పు. మన్మథుఁడు.

श्रीफल శ్రీఫల, పు. మారేడు చెట్టు.

श्रीफली శ్రీఫలీ, స్త్రీ. ఉసిరికచెట్టు; నీలిచెట్టు.

श्रीमत् శ్రీమత్, పు. విష్ణువు; కుబే'రుఁడు; ఇంద్రుఁడు; బొట్టుగుచెట్టు. వి. సంపదగలవాఁడు; ఒప్పిదము గలవాఁడు.

श्रीमुख శ్రీముఖ, పు. ఒకసంవత్సరము. న. గురువుమొదలగు పెద్దలు వ్రాసిపంపెడు పత్రిక.

श्रीरङ्ग శ్రీరఙ్గ,పు.న. ఒకదివ్యక్షేత్రము.

श्रील శ్రీల, వి. సంపదగలది; ఒప్పిదముగలది.

श्रीवत्स శ్రీవత్స, పు. విష్ణువుయొక్క ఱొమ్మునందలిమచ్చ; సురంగభేదము.

श्रीवास శ్రీవాస, పు. తామరతీఁగ. గుగ్గిలమువంటి దేవదారుబంక.

श्रीवृक्ष శ్రీవృక్ష, పు. మారేడుచెట్టు; రావిచెట్టు.

श्रीवेष्ट శ్రీవేష్ట, పు. దేవదారుబంకతోఁ జేసిన ధూపద్రవ్యము.

श्रीसंज्ञ శ్రీసంజ్ఞ, న. లవంగము, దేవకుసుమము. [వృక్షము, గురుగు.

श्रीहस्तिनी శ్రీహస్తినీ, స్త్రీ. భూరుండి

श्रु

श्रु శ్రు, స. క్రి, ౧. ప. వినుట.

श्रुत శ్రుత, న. వినికి; శాస్త్రము. వి. వినఁబడినది. నుతి; సుద్ది.

श्रुति శ్రుతి, స్త్రీ. వేదము; చెవి; వినికి;

श्रे

श्रेणि శ్రేణి, పు. స్త్రీ. వరుస; బొక్కెన; సమానులగు శిల్పులవరుస.

श्रेणी శ్రేణీ, స్త్రీ. నడుమసందులు గలపంక్తి.

श्रेयस् శ్రేయస్, న. శుభము; ధర్మము; మోక్షము. వి. శ్రేష్ఠమైనది.

श्रेयसी శ్రేయసీ, స్త్రీ. కరకచెట్టు; గజపిప్పలి; చిఱుబొద్ది.

श्रेष्ठ శ్రేష్ఠ, వి. ప్రశస్తమైనది, మంచిది. పు. కుబేరుఁడు.

श्रेष्ठिन् శ్రేష్ఠిన్, పు. కులమునందు శ్రేష్ఠుఁడయినశిల్పి; కులశ్రేష్ఠుఁడు.

श्रै

श्रै శ్రై, స. కి. ౧. ప. వండుట;వండించుట.

श्रो

श्रोण् శ్రోణ్ స. క్రి. ౧. ప. ప్రోగు చేయుట; కూర్చుట.

श्रोण శ్రోణ, వి. అనూరుఁడు.

श्रोणा శ్రోణా, స్త్రీ. శ్రవణనక్షత్రము.

श्रोणी శ్రోణీ, స్త్రీ. పిఱుఁదు; మొల.

श्रोणिफलक శ్రోణిఫలక, న. మొల.

श्रोतृ శ్రోతృ, వి. వినువాఁడు.

श्रोत्र శ్రోత్ర, న. చెవి, కర్ణము.

श्रोत्रिय శ్రోత్రియ, పు. వేదముఁ జదివినబ్రాహ్మణుఁడు. ఛాందసుఁడు. వి. కొద్దిగా పన్ను ఇచ్చుపొలము.

श्रौ

श्रौत శ్రౌత, న. త్రేతాగ్నులు. (గార్హపత్య-ఆహవనీయ - దక్షిణములు.) వి. వేదమునందు విధింపఁబడినది.

श्रौषट् శ్రౌషట్, అ. హోమము చేయుట.

श्ल

श्लक्ष्ण శ్లక్ష్ణ, వి. అల్పుఁడు; ప్రియము పలుకువాఁడు.

श्लथ् శ్లథ్, అ. క్రి. ౧. ప. హింసించుట; సడలుట.

श्लथ శ్లథ, వి. సడలినది, శిథిలము.

श्ला

श्लाख् శ్లాఖ్, స. క్రి. ౧. ప. వ్యాపించుట.

श्लाघ् శ్లాఘ్, స. క్రి. ౧. ఆ. పొగడుట.

श्लाघा శ్లాఘా, స్త్రీ. ప్రశంస; పరిచర్య; ఇచ్ఛ.

श्लि

श्लिष् శ్లిష్, స. క్రి. ౧. ప. దహించుట. ౪. ప. ౧౦. ఉ. కౌఁగిలించుట. (శ్లేషతి; శ్లిష్యతి; శ్లేషయతి, తే.)

श्ले

श्लेष శ్లేష, పు. కలయిక; ఒక అర్థాలంకారము; ఒకకావ్యగుణము.

श्लेष्मन् శ్లేష్మన్, పు. కఫము, తెమడ.

श्लेष्मल శ్లేష్మల, వి. కఫరోగము గలవాఁడు.

श्लेष्मातक శ్లేష్మాతక, పు. విరిగిచెట్టు.

श्लो

श्लोक् శ్లోక్. స. క్రి. ౧. ఆ. ఒకటిగ కూర్చుట. [కీర్తి.

श्लोक శ్లోక, పు. సంస్కృతపద్యము;

श्व

श्वदंष्ट्रा శ్వదంష్ట్రా, స్త్రీ. పల్లేరు, గోక్షురకము.

श्वन् శ్వన్, పు. కుక్క.

श्वनिश శ్వనిశ, న. కృష్ణచతుర్దశి.

श्वपच శ్వపచ, పు. చండాలుఁడు,మాల.

श्वपाक శ్వపాక, పు. మాదిగవాఁడు, కుక్కమాంసము తినువాఁడు.

श्वभ्र శ్వభ్ర, న. బెజ్జము, రంధ్రము.

श्वयथु శ్వయథు, పు. వాఁపురోగము, శోఫ.

श्ववृत्ति శ్వవృత్తి, స్త్రీ. సేవ, కొలువు.

श्वशुर శ్వశుర, పు. మామ. బ. అత్తమామలు.

श्वशुर्य శ్వశుర్య, పు. మగనితోఁడఁబుట్టువు; ఆలితోఁడఁబుట్టువు.

श्वश्रू శ్వశ్రూ, స్త్రీ. అత్తగారు.

श्वःश्रेयस శ్వశ్శ్రేయస, న. శుభము; సుఖము; మోక్షము. వి. శుభకరము.

श्वस् శ్వస్, అ. రేపు.

श्वस् శ్వస్, అ. క్రి. ౨. ప. ఊపిరి విడుచుట, బ్రదుకుట.

श्वसन శ్వసన, న. శ్వాసము. పు. వాయువు; మంగచెట్టు.

श्वसित శ్వసిత,న.శ్వాసము, నిట్టూర్పు.

श्वा

श्वान శ్వాన, పు. కుక్క.

श्वापद శ్వాపద, పు. వ్యాఘ్రము; హింసించెడిపశువు. [శల్యము.

श्वाविध् శ్వావిధ్, పు. ముండ్లపంది,

श्वास శ్వాస, పు. శ్వాసము; ఉబ్బసము; వాయువు.

श्वि

श्वि శ్వి, అ. క్రి. ౧. ప. పోవుట; పెరుఁగుట. [పగుట.

श्वित् శ్విత్, అ. క్రి. ౧. ఆ. తెలు

श्वित्र శ్విత్ర, న. తెల్లపొడలు,కుష్ఠము

श्वे

श्वेत శ్వేత, న. వెండి. పు. తెలుపు;ఒక ద్వీపము; కైలాసపర్వతము; తెల్ల కుష్ఠము; సీసము; శంఖము; తెల్ల మబ్బు; శుక్రుఁడు. వి. తెల్లనిది.

श्वेतगरुत् శ్వేతగరుత్, పు. హంస, తెలిపిట్ట.

श्वेतपत्र శ్వేతపత్ర, పు. హంస; తెల్ల యిరుగుడు. [తెల్లమిరియము.

श्वेतमरिच శ్వేతమరిచ, న. మునగవిత్తు;

श्वेतवाहन శ్వేతవాహన, పు.అర్జునుఁడు; చంద్రుఁడు. [విలిచెట్టు.

श्वेतसुरसा శ్వేతసురసా, స్త్రీ. తెల్లవా

श्वेता శ్వేతా, స్త్రీ. గవ్వ; కట్లతీఁగ; తెల్లకలిగొట్టు.

ष

ष ష, వ్యంజనవర్ణములలోని ముప్పది యొకటవయక్షరము.

षट्कर्मन् షట్కర్మన్, పు. యజన యాజనాధ్యయ నాధ్యాపనదాన ప్రతిగ్రహముల నెడు షట్కర్మ ములుగల స్మార్తబ్రాహ్మణుఁడు.

षट्पद షట్పద, పు. తుమ్మెద, భ్రమ రము.

षडभिज्ञ షడభిజ్ఞ, పు. బుద్ధదేవుఁడు.

षडानन షడానన, పు. కుమారస్వామి.

षड्ग्रन्थ షడ్గ్రన్థ, పు. గంట్లకానుగు.

षड्ग्रन्था షడ్గ్రన్థా, స్త్రీ. గంట్లకచోర ము; వస. [కచోరము.

षड्ग्रन्थिका షడ్గ్రన్థికా, స్త్రీ. గంట్ల

षड्ज షడ్జ, పు. ఒకస్వరము.

षड्ढक షడ్ఢక, పు. తోఁడియల్లుఁడు.

षड्बिन्दु షడ్బిన్దు, పు. మండ్రగబ్బ.

षड्भाग షడ్భాగ, పు. కప్పము;మిడుఁ గుఱు.

षण्ड షణ్డ, పు. పేడి; నపుంసకుఁడు; ఆఁబోతు. పు. న. తామరలోనగు వాని సమూహము; సమూహము.

षण्ढ షణ్ఢ, పు. పేడి.

षष् షష్, త్రి, ఆఱు.

षष्टि షష్టి, స్త్రీ. ఆఱువది.

षष्टिक షష్టిక, పు. స్త్రీ. అఱువది దిన ములపంట.

षष्टिक्य షష్టిక్య, వి. షష్టికలుపండు పొలము.

षष्ठी షష్ఠీ, స్త్రీ. ఒక తిథి;పార్వతి. వి. ఆఱవది.

षा

षाडव షాడబ, పు. షడ్జరసముతోఁ జేయుచిక్కని పానీయము.

षाण्मातुर షాణ్మాతుర, పు. కుమారస్వామి.

षि

षिद्ग షిద్గ, పు. దుష్టుఁడు; విటుఁడు.

षो

षोडश షోడశ, త్రి. పదునాఱు. వి. పదునాఱవది.

ष्ठि

ष्ठिव् ష్ఠివ్, అ. క్రి. ౧. ౪. ప. ఉమియుట. (ష్ఠీవతి; ష్ఠీవ్యతి.)

स

स స, వ్యంజనవర్ణములలోని ముప్పదిరెండవ యక్షరము. [పోరు.

संयत् సంయత్, పు. స్త్రీ. యుద్ధము,

संयत సంయత, వి. కట్టఁబడినది.

संयम సంయమ, పు. హింసాదులవలన విరమించుట; ఇంద్రియములను అణఁచుట; కట్టుట.

संयमनी సంయమనీ, స్త్రీ. యముని పట్టణము.

संयमिन् సంయమిన్, పు. ముని. వి. సంయమముగలవాఁడు.

संयाम సంయామ, పు. సంయమము.

संयुक्त సంయుక్త, వి. కూడుకొన్నది.

संयुग సంయుగ, పు. యుద్ధము, రణము.

संयुत సంయుత, వి. కూడుకొన్నది.

संयोग సంయోగ, పు. కూడిక, సంగము,

संयोजन సంయోజన, న. చేర్చుట.

संयोजित సంయోజిత, వి. ఒకదానితోకూర్పఁబడినది. [పము.

संरम्भ సంరమ్భ, పు. వేగిరపాటు, ఆటో

संराव సంరావ, పు. ధ్వని.

संरूढ సంరూఢ, వి. పెరిఁగినది.

संलाप సంలాప, పు. ప్రీతితోడి పరస్పరసంభాషణము.

संवत् సంవత్, అ. ఏడాది.

संवत्सर సంవత్సర, పు. ఏఁడాది. (ఇవి యఱువది.)

संवनन సంవనన, న. వశక్రియ.

संवर्त సంవర్త, పు. యముఁడు; ఒకానొకముని; ప్రళయము; మేఘవిశేషము. [నాఁగలి.

संवर्तक సంవర్తక, న. బలరాముని

संवर्तिका సంవర్తికా, స్త్రీ. క్రొత్త తామరపూ రేకు.

संवसथ సంవసథ, పు. గ్రామము, ఊరు.

संवाद సంవాద, పు. సమాచారము.

संवाहक సంవాహక, వి. ఒళ్లుపిసుకు వాఁడు.

संवाहन సంవాహన, న. ఒళ్లుపిసుకుట; మోసికొనిపోవుట. [చారము.

संवित्ति సంవిత్తి, స్త్రీ. తెలివి; సమా

संविद् సంవిద్, స్త్రీ. జ్ఞానము; సంకేతము; ప్రతిజ్ఞ; అంగీకారము; ఆచారము; యుద్ధము; సంభాషణము; నామధేయము; సంతోషపెట్టుట.

संवीत సంవీత, న. హారమువలె వేసికొన్న జందెము. వి. చుట్టుకొనఁబడినది. [అవృతము.

संवृत సంవృత, వి. చుట్టుకొనఁబడినది,

संवेग సంవేగ, పు. వేగిరపాటు.

संवेद సంవేద, పు. సుఖదుఃఖాదులను తెలిసికొనుట; వాదిప్రతివాదుల పరస్పరప్రాగల్భ్యము.

संवेश సంవేశ, పు. పీఠము; నిద్ర; వేగిరపాటు. [వస్త్రము.

संव्यान సంవ్యాన, న. ఉత్తరీయము;

संशप्तक సంశప్తక, వి. మరలనని ప్రతిజ్ఞచేసి యుద్ధముచేయువాఁడు.

संशय సంశయ, పు. సందేహము.

संशयितृ సంశయితృ, వి. సందేహించువాఁడు. [అంద.

संश्रय సంశ్రయ, పు. ఆశ్రయము;

संश्रव సంశ్రవ, పు. అంగీకారము.

संश्रित సంశ్రిత, వి. ఆశ్రయింపఁబడినది. [నది.

संश्रुत సంశ్రుత, వి. అంగీకరింపఁబడి

संश्लेष సంశ్లేష, పు. ఆలింగనము, కౌఁగిలింత. [నది.

संसक्त సంసక్త, వి. కలిసినది, చేరి

संसक्ति సంసక్తి, స్త్రీ. చేరిక. [టము.

संसद् సంసద్, స్త్రీ. సభ, కొలువుకూ

संसरण సంసరణ, న. సంసారము; బాట; పట్టణమునుండి వెడలుట; యుద్ధప్రారంభము; గోపురము.

संसर्ग సంసర్గ, పు. సంబంధము; చేరిక.

संसार సంసార, పు. ఆలుబిడ్డలతోడి యునికి; పుట్టుక.

संसिद्धि సంసిద్ధి, స్త్రీ. స్వభావము, మత్తురాలు; ఈడేరుట.

संसृति సంసృతి, స్త్రీ. సంసారము.

संसृष्ट సంసృష్ట, వి. సంసర్గమునొందినది; తుడువఁబడినది.

संसृष्टि సంసృష్టి, స్త్రీ. ఒకయర్థాలంకారము; చేరిక.

संस्कार సంస్కార, పు. చక్కచేయుట; (శవమును) దహనము చేయుట; వంట; అభిప్రాయము; ఎన్నిక.

संस्कृत సంస్కృత, వి. చక్కఁజేయఁబడినది; చేయఁబడినది; వ్యాకరణశిక్షితమైనది; పక్వము చేయఁబడినది; అలంకరింపఁబడినది; శ్రేష్ఠమైనది. న. దేవభాష.

संस्तर సంస్తర, పు. యజ్ఞము; చిగుళ్లు మొదలగువానిచే నేర్పఱచినపడక.

संस्तव సంస్తవ, పు. చేక్కనిస్తుతి; పరిచయము.

संस्ताव సంస్తావ, పు. వేదములుచెప్పుచోటు; స్తోత్రము.

संस्त्याय సంస్త్యాయ, పు. సమూహము; ఇల్లు; విరివి; సన్నివేశము.

संस्था సంస్థా, స్త్రీ. ఉనికి; మేర; నాశము; మర్యాద; సామ్యము.

संस्थान సంస్థాన, న. సన్నివేశము; మృత్యువు; రాజ్యము; చతుష్పథము; ఆకృతి.

संस्थित సంస్థిత, వి. చచ్చినది; చక్కగానుండినది.

संस्पर्शा సంస్పర్శా, స్త్రీ. కోరింద చెట్టు.

संस्फोट సంస్ఫోట, పు. యుద్ధము.

संहत సంహత, వి. చక్కగాఁ జేరినది; దృఢసంయోగముగలది.

संहतल సంహతల, పు. మ్రొక్కుటకు వ్రేళ్లుచేఁచి కూర్చినచేదోయి.

संहति సంహతి, స్త్రీ. సమూహము.

संहनन సంహనన, న. శరీరము; బలము.

संहरण సంహరణ, న. చంపుట.

संहर्तृ సంహర్తృ, వి. సంహరించువాఁడు.

संहार సంహార, పు. సంహారణము; నరకభేదము.

संहिता సంహితా, స్త్రీ. వర్ణసంయోగము; వేదమునందు కొంతభాగము; శాస్త్రము. వి. సంధింపఁబడినది.

संहूति సంహూతి, స్త్రీ. అనేకులు చేరి పిలిచినపిలుపు.

संहृति సంహృతి, స్త్రీ. సంహారము.

सकल సకల, వి. సర్వము; కలతోఁ గూడినది.

सकाश సకాశ, పు. సమీపము.

सकृत् సకృత్, అ. ఒకసారి.

सकृत्प्रज సకృత్ప్రజ, పు. కాకి.

सक्त సక్త. వి. ఒకటతగిలినది, కూడుకొన్నది.

सक्तु సక్తు, పు. పేలపిండి; పిండి.

सक्तुफला సక్తుఫలా, స్త్రీ. జమ్మిచెట్టు.

सक्थि సక్థి, న. తొడ. [డు.

सख సఖ, పు. మిత్రుఁడు; సహాయుఁ

सखिन् సఖిన్, పు. స్నేహితుఁడు; సహాయుఁడు.

सखी సఖీ. స్త్రీ. చెలికత్తె.

सख्य సఖ్య న. స్నేహము, చెలిమి.

सगन्ध సగన్ధ, పు. స్నేహితుఁడు. వి. గంధముతోఁ గూడినవాఁడు.

सगर्भ्य సగర్భ్య, పు. ఒకతల్లికడుపునఁ బుట్టినతోఁబుట్టువు.

सगोत्र సగోత్ర, పు. జ్ఞాతి.

सग्धि సగ్ధి, స్త్రీ. బంతికుడుపు, పంక్తి భోజనము. [వి. ఇఱుకైనది.

सङ्कट సఙ్కట, పు. ఇఱుకు; కష్టము.

सङ्कर సఙ్కర, పు. కూడిక; చిమ్మిన చేర్చినకసవు; ఒకయర్థాలంకారము.

सङ्कर्षण సఙ్కర్షణ, పు. బలరాముఁడు.

सङ्कलन సఙ్కలన, న. (సంఖ్యలను) కూర్చుట.

सङ्कलित సఙ్కలిత, న. కూర్చఁబడిన సంఖ్య; భూమియందు పాఁతినది. [ము, ఎన్నిక; ప్రతిజ్ఞ.

सङ्कल्प సఙ్కల్ప, పు. మనోవ్యాపార

सङ्कार సఙ్కార, పు. అగ్నిచటాత్కారము; చిమ్మినకసవు.

सङ्काश సఙ్కాశ, వి. సమానమైనది; సమీపమైనది.

सङ्कीर्ण సఙ్కీర్ణ, వి. ఒకటితోనొకటి కలసినది; వ్యాపించినది.

सङ्कु సఙ్కు, స్త్రీ. జవ్వాజిపిల్లి.

सङ्कुमद సఙ్కుమద, పు. జవ్వాజి.

सङ्कुल సఙ్కుల, వి. పూర్వోత్తరవిరుద్ధమైనది (మాట); ఒకటొకటి కలిసినది; వ్యాపించినది.

सङ्कुसुक సఙ్కుసుక, వి. ఎందును నిలుకడలేనివాఁడు. [అగ్నిసంస్కారము.

सङ्कृति సఙ్కృతి; స్త్రీ. ఒకఛందస్సు;

सङ्केत् సఙ్కేత్, స. కి. ౧౦. ఉ. పేరుపెట్టుట; ఏర్పాటుచేయుట.

सङ्केत సఙ్కేత, పు. పేరు; ఏర్పాటు; ఒడఁబాటు.

सङ्कोच సఙ్కోచ,న. కుంకుమపువ్వు. పు. ముకుళీభావము; సంక్షేపము.

सङ्कोचपिशुन సఙ్కోచపిశున, న. కుంకుముపువ్వు.

सङ्क्रन्दन సఙ్క్రన్దన, పు. ఇంద్రుఁడు.

सङ्क्रम సఙ్క్రమ, పు. న. నీటికట్ట లోనగునది; సంకరము. పు. సంక్రమణము.

सङ्क्रमण సఙ్క్రమణ, న. సూర్యుఁడొకరాశినుండి మఱొకరాశికిపోవుట; చేక్కుగా నడచుట.

सङ्क्रान्ति సఙ్క్రాన్తి, స్త్రీ. మేషాది సంక్రమణము; మకరసంక్రమణము.

सङ्क्षेप సఙ్క్షేప, పు. సంగ్రహము.

सङ्क्षोभ సఙ్క్షోభ, పు. కలఁత, వ్యాకులము.

सङ्ख्य సఙ్ఖ్య, న. యుద్ధము.

सङ्ख्या సఙ్ఖ్యా, స్త్రీ. లెక్క; విచారణ; దేహవిలక్షణమైన ఆత్మజ్ఞానము.

सङ्ख्यात సఙ్ఖ్యాత, వి. లెక్కపెట్టఁబడినది, గణితము.

सङ्ख्यावत् సఙ్ఖ్యావత్, పు. చేదువరి. వి. లెక్కపెట్టఁబడినవాఁడు. [నది.

सङ्ख्येय సఙ్ఖ్యేయ. వి. లెక్కపెట్టఁదగి

सङ्ग సఙ్గ, పు. చేరిక, సహవాసము.

सङ्गत సఙ్గత, న. స్నేహము; చేరిక. వి. యుక్తము; యుక్తియుక్తము.

सङ्गति సఙ్గతి, స్త్రీ. చేరిక; జ్ఞానము.

सङ्गम సఙ్గమ, పు. కలయిక, సంయోగము.

सङ्गर సఙ్గర, న. జెమ్మిపండు. పు. యుద్ధము; ప్రతిజ్ఞ; అంగీకారము; ఆపద; విషము. [డవభాగము.

सङ्गव సఙ్గవ, పు. పగలుయొక్క రెం

सङ्गीत సఙ్గీత, న. గానము; తౌర్యత్రికము.

सङ्गीर्ण సఙ్గీర్ణ, వి. అంగీకరింపఁబడినది.

सङ्गूढ సఙ్గూఢ, వి. కూర్చఁబడిన సంఖ్య.

सङ्ग्रह సఙ్గ్రహ, పు. సమ్యగ్గ్రహణము; సంక్షేపము; సంక్షిప్తగ్రంథము.

सङ्ग्राम् సఙ్గ్రామ్, అ. క్రి. ౧౦. ఆ. పోరుట.

सङ्ग्राम సఙ్గ్రామ, పు. యుద్ధము.

सङ्ग्राह సఙ్గ్రాహ, పు. పిడి; పిడికిటఁబట్టుట; పిడికిలి.

सङ्घ సఙ్ఘ, పు. సమూహము. [గాలి.

सङ्घर्ष సఙ్ఘర్ష, పు. ఒరయిక; పోటి;

सङ्घात సఙ్ఘాత, పు, సమూహము; గట్టి దెబ్బ; నరకభేదము.

सच् సచ్, స. క్రి. ౧. ఆ. తడుపుట, సేవించుట. ఉ. చేర్చుట.

सचिव సచివ, పు. మంత్రి; స్నేహితుఁడు; సహాయుఁడు.

सजग्धि సజగ్ధి, స్త్రీ. పెక్కురు చేరి యొకటిగా భుజించుట, బంతికుడుపు.

सजूष् సజూష్, స్త్రీ. కూడపొందునది.

सज्ज సజ్జ, వి. కవచము దొడిగినది; అలంకరింపఁబడినది; సిద్ధమైనది.

सज्जका సజ్జకా, స్త్రీ. పడకిల్లు.

सज्जन సజ్జన, పు. మంచికులమునందుఁ బుట్టినవాఁడు; మంచివాఁడు. న. రేవు.

सज्जना సజ్జనా, స్త్రీ. ఆయితముసేయుటకై యేనుఁగు మెడను గట్టెడు నిడుత్రాడు. [ణము.

सज्जा సజ్జా, స్త్రీ. కవచము; అలంకర

सञ्च సఞ్చ, పు. పుస్తకపుసంచి.

सञ्चय సఞ్చయ, పు. ప్రోగు; కూడఁబెట్టుట; సమూహము.

सञ्चयन సఞ్చయన, న. చచ్చినరెండవ దినము ఎముకలు ప్రోగుచేయుట; ప్రోగుచేయుట. [రణము.

सञ्चार సఞ్చార, పు. తిరుగుట, సంచ

सञ्चारिका సఞ్చారికా, స్త్రీ. కుంటెనకత్తె; జత; మూర్కొనుట.

सञ्चित సఞ్చిత, వి. ప్రోగుచేయఁబడినది; కూడఁబెట్టఁదగినది.

सञ्ज् సఞ్జ్, స. క్రి. ౧. ప. కలియుట.

सञ्जवन సఞ్జవన, న. నాలుగిండ్లబవంతి.

संज्ञपन సంజ్ఞపన, న. చంపుట; విన్నవించుట.

संज्ञा సంజ్ఞా, స్త్రీ. చేయిలోనగువానితోడిసైగ; పేరు; తెలివి; పరిభాష; గాయత్రి; సూర్యునిభార్య.

संज्ञु సంజ్ఞు, వి. ముట్టికాళ్లవాఁడు.

सञ्ज्वर సఞ్జ్వర, పు, కాఁక, వేడిమి.

सटा సటా, స్త్రీ. జడ; జూలు.

सण्डीन సణ్డీన, న. చెట్టుమొదలైనవానిమీఁది కెగురుట,

सत् సత్, న. నక్షత్రము. వి. ఉన్నది; పూజ్యము; శ్రేష్ఠము; సత్యము; సాధువు; చేదువరి. [తెగనిది.

सतत సతత, న. ఎల్లప్పుడు. వి. ఎడ

सती సతీ, స్త్రీ. పతివ్రత; పార్వతి.

सतीनक సతీనక, పు. ధాన్యవిశేషము, లంకలు.

सतीर्थ्य సతీర్థ్య. పు. కూడచేదువు [వాఁడు, సహపాఠి.

सत्कार సత్కార, పు. సన్మానము.

सत्कृत సత్కృత, వి. సత్కరింపఁబడిన వాఁడు.

सत्क्रिया సత్క్రియా, స్త్రీ. సత్కా [రము.

सत्तम సత్తమ, వి. అందఱికంటె మంచివాఁడు; అందఱికంటె పూజ్యుఁడు; శ్రేష్ఠుఁడు.

सत्ता సత్తా, స్త్రీ. ఉనికి; మంచితనము.

सत्पथ సత్పథ, పు. మంచిత్రోవ; నక్షత్రమార్గము.

सत्य సత్య, న. నిజము; ఒట్టు; కృతయుగము. పు. ఒకలోకము. వి. నిజమైనది. [యములగట్టిమాట.

सत्यङ्कार సత్యఙ్కార, పు. క్రయవిక్ర

सत्यवती సత్యవతీ, స్త్రీ. వ్యాసునితల్లి; నారదునిభార్య; సోమెదకూర. వి సత్యముగలది. [రము.

सत्याकृति సత్యాకృతి, స్త్రీ. సత్యంకా

सत्यानृत సత్యానృత, న. వర్తకము.

सत्यापन సత్యాపన, న. సత్యంకారము.

सत्र సత్ర, న. ధర్మార్థమన్నమిడు గృహము; యజ్ఞవిశేషము; ఎడతెగని యీవి; అడవి; కపటము. వి. మంచివారిని కాపాడునది.

सत्रा సత్రా, అ. కూడ, సహ.

सत्रिन् సత్రిన్, వి. ఎడతెగక దానము చేయువాఁడు.

सत्त्व సత్వ, న. సత్త; బలము; ఒకగుణము; స్వభావము; మనస్సు; ప్రాణము; ప్రయత్నము;భాగ్యము; పృథివ్యాదిద్రవ్యము. పు-న. జంతువు.

सत्वर సత్వర, న. త్వరితము. వి. వడిగలది.

सद् సద్, స. క్రి. ఉ. ౧. ప. చీల్చుట; పొందుట. ౧౦. ఉ. వెళ్లుట. (సీదతి; సాదయతి, తే.)

सदन సదన, న. గృహము; జలము.

सदस् సదస్, న. సభ; రాజసభ.

सदस्य సదస్య, పు. సభికుఁడు; యజ్ఞవిధిపరీక్షాధికారి.

सदा సదా, అ. ఎల్లప్పుడు.

सदागति సదాగతి, పు. వాయువు; మోక్షము; సూర్యుఁడు; సర్వేశ్వరుఁడు. [శాశ్వతుఁడు.

सदातन సదాతన, పు. విష్ణువు. వి.

सदानीरा సదానీరా, స్త్రీ. గౌరీవివాహకాలమున ఈశ్వరునిహస్తమువలనఁ బుట్టిననది, శయ్యారు. (కంచికి సమీపమున నున్నది).

सदृक्ष సదృక్ష, వి. సమానము,

सदृश् సదృశ్, వి. సమానము; తగినది.

सदृश సదృశ, వి. ఈడైనది.

सदेश సదేశ, పు-న. సమీపము. వి. సమీపమైనది.

सद्मन् సద్మన్, న. గృహము; జలము.

सद्यस् సద్యస్, అ. అప్పుడు, వెంటనే.

सधर्मन् సధర్మన్, వి. సమానము; ధర్మముతోఁగూడినది.

सधर्मिणी సధర్మిణీ, స్త్రీ. ధర్మపత్ని, భార్య. [వాఁడు.

सध्र्यच् సధ్ర్యచ్, వి. కూడఁబోవు

सन् సన్, స. క్రి. ౧. ప. ౮. ఉ. భాగించుట; ఇచ్చుట. (సనతి; సనోతి, సనుతే.)

सनत्कुमार సనత్కుమార, పు. వైద్యశాస్త్రకర్తయగు దేవర్షి; బ్రహ్మపుత్రుఁడు.

सना సనా, అ. ఎల్లప్పుడు, సదా.

सनातन సనాతన, పు. బ్రహ్మ; విష్ణువు; శివుఁడు. వి. శాశ్వతుఁడు.

सनाथ సనాథ, వి. కూడుకొన్నది.

सनाभि సనాభి, పు. జ్ఞాతి. వి. సమానుఁడు. [మందు నియోగించుట.

सनि సని, స్త్రీ., ప్రార్థించుట; కార్య

सनिष्ठेव సనిష్ఠేవ, వి. తుంపురులతోఁ గూడినది. (మాట)

सनीड సనీడ, న. సమీపము. వి. నీడతోఁగూడినది; సమీపమైనది.

सन्तत సన్తత, న. ఎల్లప్పుడు. వి. ఎడతెగనిది.

सन्तति సన్తతి, త్రి. కులము; సంతానము; పుత్రపౌత్ర పారంపర్యము; వరుస; విరివి. [నొందినది.

सन्तप्त సన్తప్త, వి. మిక్కిలితాపము

सन्तमस సన్తమస, న. అంతటనిండిన చీఁకటి.

सन्तर्पण సన్తర్పణ, న. తృప్తిపఱుచుట.

सन्तान సన్తాన, పు, బిడ్డ; పుత్రపౌత్రపారంపర్యము; కులము; ఒక కల్పవృక్షము.

सन्ताप సన్తాప, పు. కాఁక, వేడిమి.

सन्तापित సన్తాపిత, వి. మిక్కిలితాపము నొందినది.

सन्तोष సన్తోష, పు. హర్షము, సంతసము.

सन्दंश సన్దంశ, పు. పటుకాఱు.

सन्दर्भ సన్దర్భ, పు. ప్రబంధముయొక్క కూర్పు; సమయము; ప్రబంధము; పూవులులోనగునవి గ్రుచ్చుట.

सन्दान సన్దాన, న. పశువులను గట్టెడు పలుపు. [కూర్పఁబడినది.

सन्दानित సన్దానిత, వి. కట్టఁబడినది;

सन्दाव సన్దావ, పు. యుద్ధమువలనఁ బాఱిపోవుట; పలాయనము.

सन्दिग्ध సన్దిగ్ధ, పు. ఒకశబ్దదోషము; వి. సందేహామైనది.

सन्दित సన్దిత, వి. సందానితము.

सन्दिष्ट సన్దిష్ట, న. చెప్పిపంపఁబడినది, సమాచారము.

सन्देश సన్దేశ, పు. సమాచారము.

सन्देशवाच् సన్దేశవాచ్, స్త్రీ. చెప్పి పంపుమాట.

सन्देशहर సన్దేశహర, వి. సమాచారము తీసికొనిపోవువాఁడు, దూత.

सन्देह సన్దేహ, పు. సంశయము; ఒకయర్థాలంకారము.

सन्दोह సన్దోహ, పు. సమూహము.

सन्द्राव సన్ద్రావ, పు. యుద్ధమువలనఁ బాఱుట. [సంధ్య.

सन्धा సన్ధా, స్త్రీ. ప్రతిజ్ఞ; మేర;

सन्धातृ సన్ధాతృ, వి. కూర్చువాఁడు.

सन्धान సన్ధాన, న. కూర్చుట; బాణమునువింటినారియందు కూర్చుట; కల్లుతేట.

सन्धि సన్ధి, పు. స్త్రీ. కూడిక; శత్రువుతోటి పొందు; సందు; సొరంగము; అఁడుగుఱి; ఒకవాద్యము.

सन्धिनी సన్ధినీ, స్త్రీ. వెదపైనయావు; అకాలమునఁ బిదుకనిచ్చెడుయావు.

सन्धुक्षण సన్ధుక్షణ, న. రాఁజఁబెట్టుట.

सन्ध्या సన్ధ్యా, స్త్రీ. ప్రొద్దుపొడుచుటకు ముందు అయిదుగడియలవరకును ప్రొద్దుగ్రుంకినవెనుకమూఁడుగడియల వఱకును గలకాలము; రేపుమాపులు; సంధి; ప్రతిజ్ఞ; మేర; చింత; ఒకనది; ఒకపుష్పవిశేషము.

सन्न సన్న, న. అల్పము. వి. కృశించినది.

सन्नद्ध సన్నద్ధ, వి. సిద్ధమైనవాఁడు; అలంకరించుకొన్నవాఁడు; కవచము దొడిగినవాఁడు.

सन्नय సన్నయ, పు. వెనుకనున్న దండు; సమూహము; సంబంధము.

सन्नहन సన్నహన, న. కవచము; ప్రయత్నము. [కవచము.

सन्नाह సన్నాహ, పు. ప్రయత్నము;

सन्निकर्ष సన్నికర్ష, పు. సమీపము, చేరువ. [న. సమీపము.

सन्निकृष्ट సన్నికృష్ట, వి. సమీపించినది.

सन्निधान సన్నిధాన, న. సమీపము; ఆశ్రయము.

सन्निधि సన్నిధి, స్త్రీ. సమీపము.

सन्निपात సన్నిపాత,పు. జేన్ని;కలయిక.

सन्निभ సన్నిభ, వి. సమానము.

सन्निविष्ट సన్నివిష్ట, వి. సమీపించిన వాఁడు; కూర్చున్నవాఁడు.

सन्निवेश సన్నివేశ, పు. పట్టణమునకు చేట్టువాఱిన బయలు; చోటు.

सन्निहित సన్నిహిత, వి. సమీపించినది.

सन्नुति సన్నుతి,స్త్రీ. చక్కనిస్తోత్రము.

सन्मान् సన్మాన్, స. క్రి. ౧౦. ఉ గౌరవించుట.

सन्मान సన్మాన, పు. గౌరవము.

सन्मानित సన్మానిత, వి. గౌరవింపఁబడినది; సమర్పింపఁబడినది.

सन्यस् సన్యస్, స. క్రి. ౪. ప. కామ్యములవిడుచుట.

सन्यास సన్యాస, పు. ఒక ఆశ్రమము; కామ్యకర్మముల విడుచుట.

सन्यासिन् సన్న్యాసిన్, పు. సన్న్యాసాశ్రమముగలవాఁడు.

सपत्न సపత్న, పు. పగవాఁడు.

सपत्नी సపత్నీ, స్త్రీ. సవతి.

सपदि సపది, అ. తత్క్షణము, అప్పుడే.

सपर्या సపర్యా, స్త్రీ. పూజ; గౌరవము. [లిఙ్గాతి.

सपिण्ड సపిణ్డ, పు. ఏడుతరములలోప

सपीति సపీతి, స్త్రీ. పదిమంది చేరి త్రాగుట, సహపానము.

सप्तक సప్తక, న. ఏడు. వి. ఏడవది.

सप्तकी సప్తకీ, స్త్రీ. ఏడు తంతులుఁగల వీణ, పరివాదిని; స్త్రీలవిడుపేటల మొలనూలు.

सप्तच्छद సప్తచ్ఛద, పు. ఏడాకులరఁటి.

सप्तजिह्व సప్తజిహ్వా, పు. అగ్ని.

सप्ततन्तु సప్తతన్తు, పు. యజ్ఞము.

सप्तति సప్తతి, స్త్రీ. డెబ్బది.

सप्तपर्ण సప్తపర్ణ, పు. ఏడాకులరఁటి; ఏడాకులపొన్న.

सप्तन् సప్తన్, వి. ఏడు.

सप्तमी సప్తమీ, స్త్రీ. పక్షమునందు ఏడవతిథి. వి. ఏడవది.

सप्तर्षि సప్తర్షి, పు. ఏడుగురుఋషులు. (కశ్యప, అత్రి, భరద్వాజ, విశ్వామిత్ర, గౌతమ, జమదగ్ని, వసిష్ఠులు. మఱొకక్రమము—మరీచి, అత్రి, అంగిర, పులస్త్య, పులహ, క్రతు, వసిష్ఠులు) [గొట్టు; సంబరేను.

सप्तला సప్తలా, స్త్రీ. విరజాజి; కలి

सप्तार्चिस् సప్తార్చిస్, పు. అగ్ని, వి. క్రూరదృష్టికలవాఁడు.

सप्ताश्व సప్తాశ్వ, పు. సూర్యుఁడు.

सप्ति సప్తి, పు, గుఱ్ఱము.

सब्रह्मचारिन् సబ్రహ్మచారిన్, పు. కూడచదివినవాఁడు, సహపాఠి.

सभर्तृका సభర్తృకా, స్త్రీ. మగనాలు, పతివత్ని.

सभा సభా, స్త్రీ. కొలువుకూటము; గృహము; సమూహము; జూదము.

सभाज् సభాజ్, స. క్రి. ౧౦. ఉ. సమ్మానించుట.

सभाजन సభాజన, న. సంతోషపఱచుట; గౌరవించుట.

सभास्तार సభాస్తార, పు. సభయందుండు ధర్మజ్ఞుఁడు.

सभिक సభిక, పు. సభయందుండు ధర్మజ్ఞుఁడు; జూదమాడించువాఁడు; న్యాయవాది.

सभ्य సభ్య, పు. హోమరహితాగ్ని. వి. సభయందుండువాఁడు; మంచివాఁడు. [సాధువు.

सम సమ, వి. సమానము; సమస్తము;

समं సమం, అ. కూడ, సాకము.

समक्ष సమక్ష, వి. నయనగోచరమయినది, ఎదురు.

समग्र సమగ్ర, వి. సమస్తము.

समङ्गा సమఙ్గా, స్త్రీ. మంజిష్ఠ; ముదుగుదామర. [హము; గుంపు.

समज సమజ, న. అడవి. పు. పశుసమూ

समज्ञा సమజ్ఞా, స్త్రీ. యశము.

समज्या సమజ్యా, స్త్రీ. సభ; కీర్తి.

समञ्जस సమఞ్జస, న. న్యాయము. వి. న్యాయముతోఁగూడినది.

समता సమతా, స్త్రీ. కావ్యగుణములలో నొకటి; సమత్వము.

समन्ततस् సమన్తతస్,
समन्तं సమన్తం,
समन्तात् సమన్తాత్, } అ. అంతట.

समन्तदुग्धा సమన్తదుగ్ధా, స్త్రీ. జెముడు.

समन्तभद्र సమన్తభద్ర, పు. బుద్ధదేవుడు.

समभिहार సమభిహార, పు. చెప్పినది త్రిప్పిచెప్పుట; అత్యంతము.

समय సమయ, పు. కాలము; శపథము; సంకేతము; ఆజ్ఞ; ప్రతిజ్ఞ; సిద్ధాంతము; ఆచారము; బుద్ధి; ఆన.

समया సమయా, అ. సమీపము; మధ్యము.

समर సమర, పు. యుద్ధము. [అభేదము.

समरस సమరస, పు. సమానరాగము;

समर्थ సమర్థ, వి. గట్టివాఁడు, నేర్పరి; అన్వయయోగ్యమైన యర్థము గలది; హితమయినది.

समर्थक సమర్థక, వి. వరము నిచ్చువాఁడు. [నెఱవేర్పుట.

समर्थन సమర్థన, న. పట్టినదితగినట్టు

समर्याद సమర్యాద. పు. సమీపము. వి. సమీపమైనది; మర్యాదతోఁగూడినది.

समवर्तिन् సమవర్తిన్, పు. యముఁడు. వి. అంతట సమముగా వర్తించువాఁడు.

समवाय సమవాయ, పు. సమూహము; కూడినసంబంధము. [మునొందినది.

समवेत సమవేత, వి. కూడినసంబంధ

समष्टि సమష్టి, స్త్రీ. సమస్తము; మొత్తము. వి. కలిసియుండుట.

समसन సమసన, న. సంక్షేపము.

समस्त సమస్త, వి. సర్వము, అంతయు.

समस्या సమస్యా, స్త్రీ. పూరింపనిచ్చెడు పద్యపాదము, కైపదము.

समा సమా, స్త్రీ. సంవత్సరము.

समांसमीना సమాంసమీనా, స్త్రీ. ఏఁటేఁట నీనెడి యావు.

समाकर्षिन् సమాకర్షిన్, వి. దూరము వ్యాపించునట్టి పరిమళము.

समाख्या సమాఖ్యా, స్త్రీ. యశము; బందుకట్టు; పేరు. [పొందిక.

समागम సమాగమ, పు. చేక్కనిరాక;

समाघात సమాఘాత, పు. యుద్ధము; వధము. [నడపుట; వృత్తాంతము.

समाचार సమాచార, పు. చేక్కగా

समाज సమాజ, పు. పశుభిన్నమగు మనుష్యాదిసమూహము; గుంపు; ఏనుఁగు; సభ.

समाज्ञा సమాజ్ఞా, స్త్రీ. యశము.

समाधान సమాధాన, న. చేక్కాగా ఉంచుట; అంగీకారము; నెమ్మది; ప్రత్యుత్తరమిచ్చుట.

समाधि సమాధి, స్త్రీ. మనోలయము; నియమము; ఒకయర్థాలంకారము; ఒకకావ్యగుణము; ధ్యానము; సమర్థనము; యోగము.

समान సమాన, వి. తుల్యము; ఒకటి; సాధువు. పు. నాభియందలివాయువు.

समापन సమాపన, న. ముగించుట; చంపుట; సంపాదించుట; నాశము చేయుట; ధ్యానము. [చావు.

समाप्ति సమాప్తి, స్త్రీ. ముగియుక;

समालम्भ సమాలమ్భ, పు. చందనము లోనగువానిపూఁత, నలుఁగుపెట్టుట.

समावृत्त సమావృత్త, పు. అధ్యయనానంతరము వివాహమునకై గురువుచే ననుజ్ఞ బొందినవాఁడు. వి. మరలినవాఁడు.

समावेश సమావేశ, పు. ఒకచోట కూడనుండుట; ప్రవేశము.

समास సమాస, పు. సమర్థములగు పదములయేకీభావము; సంక్షేపము.

समाहार సమాహార. పు. చెదరినవిప్రోగు చేయుట; సంక్షేపము.

समाहित సమాహిత, వి. చేక్కాఁగానుంచఁబడినవాఁడు; అంగీకరింపఁబడినవాఁడు; సమాధియందున్నవాఁడు.

ससाहृति సమాహృతి, స్త్రీ. సంక్షిప్తగ్రంథము; సంక్షేపము.

समाह्वय సమాహ్వయ, పు. నామధేయము; ప్రాణిద్యూతము; యుద్ధము.

समाह्वा సమాహ్వా, స్త్రీ. నామధేయము, పేరు.

समित् సమిత్, స్త్రీ. యుద్ధము, పోరు.

समिति సమితి, స్త్రీ. యుద్ధము; సమూహము; సంగమము; సభ.

समिध् సమిధ్, స్త్రీ. చిదుగు; వంట చెఱకు. [ము.

समीक సమీక, న. యుద్ధము, సంఖ్య

समीक्षा సమీక్షా, స్త్రీ. చేక్కఁగా చూచుట; వెదకుట.

समीचीन సమీచీన, న. సత్యము. వి. తగినది; పరిశుద్ధమైనది; సత్యమైనది. [నది

समीप సమీప, న. చేరువ. వి. దాపై

समीर సమీర, పు. వాయువు.

समीरण సమీరణ, పు. వాయువు; బాటసారి; మరువము. వి. చేక్కఁగాపోవుట; పాఱవేయుట.

समीहित సమీహిత, వి. కోరఁబడినది.

समुच्चय సముచ్చయ, పు. చెదరిన వా నిని ఒకటిగా ప్రోగుచేయుట; ఒక యర్థాలంకారము.

समुच्छ्रय సముచ్ఛ్రయ, పు. మిక్కిలి పొడుగు; విరోధము. రూ. సముచ్ఛ్రాయము. [నది.

समुज्झित సముజ్ఝిత, వి. విడువఁబడి

समुत्थान సముత్థాన, న. ప్రయత్నము; వ్యాధినిర్ణయము.

समुत्पिञ्ज సముత్పిఞ్జ, వి. కలఁతపాటినవాఁడు.

समुदक्त సముదక్త, వి. ఎత్తఁబడినది.

समुदय సముదయ, పు. చేక్కనియుదయము; సమూహము; యుద్ధము.

समुदाचार సముదాచార, పు. అభ్యాసము. [యుద్ధము.

समुदाय సముదాయ, పు.సమూహము;

समुद्ग-क సముద్గ-క, పు. బరణి, సంపుటము.

समुद्धत సముద్ధత, వి. గురువుచే శిక్షింపఁబడనివాఁడు; అడఁకువ లేనివాఁడు.

समुद्र సముద్ర, పు. సాగరము, కడలి. (సప్తసముద్రములు—లవణ, ఇక్షు, సురా, సర్పిష్, దధి, క్షీర, జలములు.)

समुद्रान्ता సముద్రాన్తా, స్త్రీ. తీటకసింద; ప్రత్తిచెట్టు. [తేమము.

समुन्दन సముద్దన, న. తడియుట,

समुन्न సమున్న, వి. తడిసినది.

समुन्नद्ध సమున్నద్ధ, వి. గర్వించినవాఁడు; చేదువనితన్ను చేదువరిగా నెంచుకొనువాఁడు; పుట్టినవాఁడు.

समुपजोषं సముపజోషం, అ. సంతోషము.

समूढ సమూఢ, వి. ప్రోగుచేయఁబడినది; అప్పుడుపుట్టినది; వంగినది.

समूह సమూహ, పు. గుంపు.

समृद्धि సమృద్ధి, స్త్రీ. మిక్కిలిసంపద.

समेत సమేత, వి. కూడుకొన్నది.

सम्पत्ति సమ్పత్తి, స్త్రీ. ఐశ్వర్యము.

सम्पद् సమ్పద్, స్త్రీ. ఐశ్వర్యము; గుణోత్కర్షము; హారభేదము.

सम्पन्न సమ్పన్న, వి. సంపదతోఁగూడినది; సమృద్ధమైనది; సాధింపఁబడినది. [ఆపద: రాఁగలకాలము.

सम्पराय సమ్పరాయ, పు. యుద్ధము;

सम्परायिक సమ్పరాయిక, న. యుద్ధము.

सम्पाक సమ్పాక, పు. ఱేలచెట్టు.

सम्पात సమ్పాత, పు. చక్కఁనిపాటు; పక్షిగతివిశేషము.

सम्पादन సమ్పాదన, న. గడించుట.

सम्पुट సమ్పుట, పు. బరణి; ముకుళనము. [నది.

सम्पूर्ण సమ్పూర్ణ, వి. అఖిలము; నిండి

सम्पृक्त సమ్పృక్త, వి. సంయుక్తము, కూడుకొన్నది.

सम्प्रति సమ్ప్రతి, అ. ఇప్పుడు.

सम्प्रदान సమ్ప్రదాన, న. షట్కారకములలో నొకటి; చేక్కఁని యీవి.

सम्प्रदाय సమ్ప్రదాయ, పు. గురుపరంపరగ వచ్చినది, వాడుక.

सम्प्रधारण సమ్ప్రధారణ, న. నిశ్చయించుట; స్థైర్యము. [ర్థించుట.

सम्प्रधारणा సమ్ప్రధారణా, స్త్రీ. సమ

सम्प्रयोग సమ్ప్రయోగ, పు. సంయోగము; చక్కఁని ప్రయోగము; మూలికతోఁ జేసెడి ఉచ్చాటనాది క్రియ.

सम्प्रसारण సమ్ప్రసారణ, న. యవరల వర్ణములకు మాఱుగా ఇ ఉ ఋ ఌ వర్ణములు వచ్చుట.

सम्प्रहार సమ్ప్రహార, పు. యుద్ధము; గమనము. [కూడిక.

सम्बन्ध సమ్బన్ధ, పు. చుట్టఱికము;

सम्बाध సమ్బాధ, పు. ఇఱుకు; ఆడుగుఱి.

सम्बोधन సమ్బోధన, న. పిలుపు, సంబుద్ధి. [వు; కూడిక.

सम्भव సమ్భవ, పు. పుట్టుక; హేతు

सम्भाजन సమ్భాజన, న. సన్మానము.

सम्भार సమ్భార, పు. చేక్కఁగ భరించుట, చక్కఁగ ధరించుట; సమూహము: పదార్థసంచయము; సర్వపూర్ణత్వము.

सम्भावना సమ్భావనా, స్త్రీ. గౌరవము; తలఁపు; ప్రసిద్ధి. [మాటాడుట.

सम्भाषण సమ్భాషణ, న. చేక్కఁగా

सम्भृति సమ్భృతి, స్త్రీ. చేక్కఁగా భరించుట; చేక్కఁగా ధరించుట.

सम्भेद సమ్భేద, పు. నదీసంగమము; వికసించుట; కూడిక.

सम्भोग సమ్భోగ, పు. మంచిసుఖము; సురతము. [భయము; ఆదరము;

सम्भ्रम సమ్భ్రమ, పు. వేగిరపాటు.

सम्मति సమ్మతి, స్త్రీ. అంగీకారము; అనుజ్ఞ; ఇచ్ఛ.

सम्मद సమ్మద, పు. సంతోషము.

सम्मर्द సమ్మర్ద, పు.-రాయిడి; యుద్ధము.

सम्मान సమ్మాన, పు. గౌరవము.

सम्मार्जनी సమ్మార్జనీ, స్త్రీ. చీపురుకట్ట.

सम्मित సమ్మిత,వి. సమానపరిమితిగలది; సమానము. [ఖము.

सम्मुख సమ్ముఖ, వి. ఎదురు, అభిము

सम्मूर्च्छन సమ్మూర్ఛన, న. అంతట వ్యాపించుట; పెరుఁగుట; మిక్కిలి మూర్ఛనొందుట.

सम्यच् సమ్యచ్, వి. బాగు; లెస్స.

सम्राज् సమ్రాజ్, వి. మండలాధిపతి, చక్రవర్తి. [గమనము.

सर సర, పు. హారము; మీఁది పెరుఁగు;

सरक సరక, పు. న. కల్లు; కల్లుత్రాగుట; కల్లుత్రాగెడుగిన్నె.

सरघा సరఘా, స్త్రీ. తేనెటీఁగ.

सरट సరట, పు. తొండ.

सरण సరణ, న. పోవుట, గమనము.

सरणि సరణి, స్త్రీ. త్రోవ; వరుస.

सरमा సరమా, స్త్రీ. విభీషణునిభార్య; ఆఁడుకుక్క; పెంపుడుకుక్క.

सरळ సరళ, వి. గకారాదివర్గతృతీయ వర్ణము; ఒకానొకచెట్టు. వి. ఔదార్యముగలది; వంకరకానిది.

सरला సరలా, స్త్రీ. తెల్లతెగడచెట్టు.

सरस् సరస్, న. కొలను; జలము.

सरसी సరసీ, స్త్రీ. కొలను, గుంట.

सरस्वत् సరస్వత్, పు. సముద్రము; ఒకనదము; కుబేరుఁడు; రసికుఁడు; తెలిసినవాఁడు.

सरस्वती సరస్వతీ, స్త్రీ. బ్రహ్మభార్య; పలుకు; నదీవిశేషము; స్త్రీలలో శ్రేష్ఠురాలు; మనువుభార్య.

सरित् సరిత్, స్త్రీ. నది, తటిని.

सरित्पति సరిత్పతి, పు. సముద్రుఁడు.

सरीसृप సరీసృప, పు. పాము.

सरोज సరోజ, న. కమలము.

सरोजिनी సరోజినీ, స్త్రీ. తామర; తామరకొలను. [విందము.

सरोरुह సరోరుహ, న. తామర, అర

सर्ग సర్గ, పు. అధ్యాయము; విసర్జనము; నిశ్చయము; స్వభావము; సృష్టి; మోహము; ఉత్సాహము.

सर्ज సర్జ, పు. మద్దిచెట్టు.

सर्जन సర్జన, న. సృష్టించుట.

सर्जरस సర్జరస. పు. యక్షధూపము; వాద్యభాండవిశేషము.

सर्प సర్ప, పు. పాము, అహి.

सर्पराज సర్పరాజ, పు. వాసుకి.

सर्पिस् సర్పిస్, న. నేయి; జలము. ఒకవిధమగు చర్మరోగము.

सर्व సర్వ, వి. సమస్తము, అంతయు.

सर्वंसहा సర్వంసహా, స్త్రీ. భూమి.

सर्वजित् సర్వజిత్, పు. ఒకసంవత్సరము, యాగవిశేషము. వి. సమస్తము జయించినవాఁడు.

सर्वज्ञ సర్వజ్ఞ, పు. బుద్ధదేవుఁడు; శివుఁడు.వి.సమస్తము నెఱిఁగినవాఁడు.

सर्वतस् సర్వతస్ అ. అంతట.

सर्वतोभद्र సర్వతోభద్ర, పు. నాలుగు దిక్కులవాకిండ్లుగల రాజగృహము; వేఁపచెట్టు. [డుచెట్టు.

सर्वतोभद्रा సర్వతోభద్రా, స్త్రీ. గుమ్ము

सर्वतोमुख సర్వతోముఖ, న. ఆకాశము; జలము. పు. ఆత్మ; బ్రహ్మ; శివుఁడు.

सर्वत्र సర్వత్ర, అ. అంతట.

सर्वदा సర్వదా, అ. ఎల్లప్పుడు.

सर्वधारिन् సర్వధారిన్, పు. సంవత్సరములలో నొకటి. వి. సమస్తము ధరించినవాఁడు.

सर्वधुरीण సర్వధురీణ, పు. అన్నిబరువులను మోసెడియెద్దు.

सर्वभक्षक సర్వభక్షక, పు. అగ్ని. వి. అన్నిటిని భక్షించువాఁడు.

सर्वमङ्गला సర్వమఙ్గళా, స్త్రీ. పార్వతి.

सर्वरस సర్వరస, పు. సర్జరసము.

सर्वला సర్వలా, స్త్రీ. చిల్లకోల. తోమరము.

सर्वलिङ्गिन् సర్వలిఙ్గిన్, పు. వేదబాహ్యుఁడు, పాషండుఁడు.

सर्ववेदस् సర్వవేదస్, వి. సర్వధనము నిచ్చి విశ్వజిద్యజ్ఞము చేసినవాఁడు.

सर्वाङ्गीण సర్వాఙ్గీణ, వి. ఎల్లయవయవముల సంబంధముగలది.

सर्वानुभूति సర్వానుభూతి, స్త్రీ. తెల్లతెగడచెట్టు.

सर्वान्नीन సర్వాన్నీన, వి. అందఱియన్నమునుదినువాఁడు; అన్నిరకములయన్నమును దినువాఁడు.

सर्वाभिसार సర్వాభిసార, పు. యుద్ధమునకు సమస్తబలము నాయిత్తపడుట. [ద్ధదేవుఁడు.

सर्वार्थसिद्ध సర్వార్థసిద్ధ, పు. శాక్యబు

सर्वेश्वर సర్వేశ్వర, పు. ఈశ్వరుఁడు; సార్వభౌముఁడు.

सर्वौघ సర్వౌఘ, పు. సర్వాభిసారము.

सर्षप సర్షప, పు. ఆవాలు.

सलिल సలిల, న. ఉదకము, నీరు.

सल्लकी సల్లకీ, స్త్రీ. అందుగుచెట్టు.

सल्लाप సల్లాప, పు. పరస్పరసంభాషణము.

सव సవ, పు. యజ్ఞము; కల్లుతేట.

सवन సవన, న. యజ్ఞము; సోమపానము; స్నానము.

सवयस् సవయస్, పు. స్నేహితుఁడు. వి. సమానవయస్సుగలవాఁడు.

सवित्री సవిత్రీ, స్త్రీ. తల్లి; ఆవు.

सवितृ సవితృ, పు. సూర్యుఁడు; తండ్రి.

सविध సవిధ, పు. న. సమీపము; సమానము. వి. సమీపమైనది.

सवेश సవేశ, పు. న. సమీపము. [లము.

सव्य సవ్య, వి. ఎడమ; కుడి; ప్రతికూ

सव्येष्ठन्-ष्ठृ సవ్యేష్ఠన్-ష్ఠృ, పు. సారథి.

सस्य సస్య, న. పైరు; వృక్షాదిఫలము.

सस्यसंवर సస్యసంవర, పు. మద్దిచెట్టు.

सह् సహ్, స. క్రి. ౧. ౧౦. ఉ. ఓర్చుట; ౪. ప. తృప్తినొందుట. (సహతి, తే; సాహయతి, తే; సహ్యతి.)

सह సహ, అ. కూడ.

सह సహ, పు. వ. ఓర్పు; బలిమి.

सहकार సహకార, పు. తియ్యమామిడి.

सहचर సహచర, పు. స్నేహితుఁడు. వి. కూడఁదిరుగువాఁడు; పచ్చపువ్వులగోరింట. [భార్య; గోరంట.

सहचरी సహచరీ, స్త్రీ. స్నేహితురాలు;

सहज సహజ, వి. తోడఁబుట్టినది.

सहधर्मिणी సహధర్మిణీ, స్త్రీ. అగ్నిసాక్షికముగ పెండ్లాడిన భార్య.

सहन సహన, న. ఓర్పు. వి. ఓర్చునది. [స్నేహము.

सहवास సహవాస, పు. కూడనుండుట;

सहस् సహస్, పు. న. బలిమి; న. వెలుఁగు; వేగము. పు. హేమంతఋతువు; మార్గశీర్షమాసము.

सहसा సహసా, అ. శీఘ్రము.

सहस्य సహస్య, పు. పుష్యమాసము.

सहस्र సహస్ర, న. వేయి; అనేకము.

सहस्रदंष्ट्र సహస్రదంష్ట్ర, వి. వేయికోఱలుగలచేప.

सहस्रपत्र సహస్రపత్ర, న. తామర.

सहस्रपाद సహస్రపాద, పు. విష్ణువు; సూర్యుఁడు.

सहस्रवीर्या సహస్రవీర్యా, స్త్రీ. గఱిక.

सहस्रवेधिन् సహస్రవేధిన్, న. ఇంగువ; వేయిఁటిని వేధించునది.

सहस्रांशु సహస్రాంశు, పు. సూర్యుఁడు.

सहस्राक्ष సహస్రాక్ష, పు. ఇంద్రుఁడు.

सहा సహా, స్త్రీ. భూమి; పిన్నగోరింట; చేమంతి.

सहाय సహాయ, పు. తోడైనవాఁడు; స్నేహితుఁడు.

सहायता సహాయతా, స్త్రీ. సహాయుల సమూహము.

सहित సహిత, వి. కూడుకొన్నది.

सहिष्णु సహిష్ణు, వి. ఓర్చువాఁడు, సహనుఁడు.

सहृदय సహృదయ, వి. మంచిమనసు గలవాఁడు.

सहोदर సహోదర, పు. తోఁబుట్టిన వాఁడు.

सह्य సహ్య, న. ఆరోగ్యము; సౌఖ్యము. పు. ఒకానొకకొండ. వి. సహింపఁదగినది.

सा

सांयात्रिक సాంయాత్రిక, పు. ఓడవర్తకుఁడు.

सांयुगीन సాంయుగీన, వి. యుద్ధమునందు నేర్పుగలవాఁడు.

सांवत्सर సాంవత్సర, పు. జ్యోస్యుఁడు.

सांवत्सरिक సాంవత్సరిక, న. ఆబ్దికము. వి. సంవత్సరాంతమున జరుగునది.

सांशयिक సాంశయిక, వి. సంశయము నొందిన మనసుగలవాఁడు.

साकं సాకం, అ. కూడ, సహ.

साकल्य సాకల్య, న. సకలత్వము, అంతయు.

साकेत సాకేత, పు. అయోధ్యానగరము.

साक्षात् సాక్షాత్, అ. ప్రత్యక్షము; సమానము.

साक्षिन् సాక్షిన్, పు. ప్రత్యక్షముగ కన్నువిన్నవాఁడు.

सागर సాగర, పు. సముద్రము; ఏనుఁగుచెవియందలిమదము.

साङ्कर्य సాఙ్కర్య, న. కలయిక.

साङ्कव సాఙ్కవ, పు. జేవాది.

साङ्ख्य సాఙ్ఖ్య, న. యోగవిశేషము.

साङ्गत्य సాఙ్గత్య, న. కూడిక.

साचि సాచి, అ. అడ్డము.

सातला సాతలా, స్త్రీ. సంబరేనుచెట్టు.

साति సాతి, స్త్రీ. అవసానము; దానము; వస్త్రము.

सात्वती సాత్వతీ, స్త్రీ. ఒకకావ్యవృత్తి; శిశుపాలునితల్లి.

सात्विक సాత్త్వికి, పు. రోమాంచాదికము. వి. సత్వగుణమువలనఁ గలిగినది, తిన్నని తనము.

साद సాద, పు. నైర్మల్యము; విషాదము; శరణము; గతి.

सादिन् సాదిన్, పు. గుఱ్ఱపురౌతు; సారథి; మావటీఁడు.

सादृश्य సాదృశ్య, న. సామ్యము, పోలిక. [పేర్చుట.

साध् సాధ్, స. క్రి. గ. ప. సెఱ

साधन సాధన, న. సమకూర్చుట; ఉపకరణము; ఉపాయము; ధనము; వధము; గమనము; అనుగమనము; నివర్తనము; మగగుఱి; సైన్యము; ఋణదానము ; మృతసంస్కారము.

साधर्म्य సాధర్మ్య, న. సామ్యము, పోలిక.

